Barcode - 2020050019033
Title - 10219 upanyaasapayoonidhi
Subject - RELIGION. THEOLOGY
Author -
Language - Telugu
Pages - 503
Publication Year - 1911
Creator - Fast DLI Downloader
https://github.com/cancerian0684/dli-downloader
Barcode EAN.UCC-13
2020050019033

ఉపన్యాసపయోనిధి

Sl.no. 714

# ESSAYS

AND

# WRITINGS,

OF

*H. Brahmayya Sastri,*

COCONADA.

618
21/1911

S/No 714
Acc No 685

*Social & Religious.*

PRINTED & PUBLISHED 1
BY
N. CHALAPATI R
1911.

MANJU VANI PRESS, ELLORE.

# ఉపన్యాసపయోనిధి.

బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిలగారిచే

రచియింపఁబడెను.



నందిరాజు చలపతిరావు

"సంపాదకుఁడు"

మంజువాణీముద్రాక్షరశాల

ఏలూరు.

Rs. 1-2-0. 1911.

MADRAS.

# ఉపన్యాసపయోనిధి.

## విషయసూచిక.


| | పేజీ. |
|---|---|
| 1. గణాధిపతి. ... | 1 |
| 2. మతము. ... | 13 |
| 3. జీవన్మృతమేది? ... | 18 |
| 4. మతముయొక్క యావశ్యకత. | 50 |
| 5. హిందూమతమును, దాని ధర్మములును. ... | 60 |
| 6. హిందూమతము ఒంటెత్తు తనమునుగలిగించునదియా? | 64 |
| 7. త్రిమతములు. | 83 |
| 8. అద్వైతము, తద్విరోధులు. | 87 |
| 9. బ్రహ్మజ్ఞానము. ... | 98 |
| 10. రావుబహదర్ వీరేశలింగం పంతులుగారి యాత్మ జ్ఞానము ... | 116 |
| 11. తత్త్వమసి. ... | 132 |
| 12. ఈశ్వరమాయ. ... | 137 |
| 13. జగముసృజింపఁబడినదా? | 144 |
| 14. జగత్తుసత్యమా? ... | 153 |
| 15. ఉపమలు ... | 158 |
| 16. భ్రమరకీటన్యాయము | 164 |
| 17. ప్రమాణవిచారము | 167 |
| 18. బాలురు (విద్యార్థులు) వేదాంతము ... | 171 |
| 19. ఏకేశ్వరవాదము | 182 |
| 20. సత్యవాదిని-భగవద్గీత-వేదములు ... | 187 |
| 21. వేదములు-శ్రోత్రియులు | 210 |
| 22. జపానుదేశము-వేదాంతము | 223 |
| 23. మానవుఁడు | 234 |
| 24. యజ్ఞోపవీతరహస్యము | 239 |
| 25. శ్రీశంకరభగవత్పాదులవారు | 251 |
| 26. అభేదానందస్వామి-వేదాంతము | 264 |
| 27. శ్రీకృష్ణభగవానులవారు | 268 |
| 28. శ్రీకృష్ణమూర్తి | 273 |
| 29. శ్రీకృష్ణుఁడుజారుఁడా | 282 |
| 30. పాపశిక్షణమనుఉపన్యాస విమర్శనము | 317 |
| 31. దసరా | 381 |
| 32. భగవద్గీతనుగూర్చియితరదేశస్థులగు ప్రాజ్ఞులిచ్చిన యభిప్రాయములు | 387 |

33. క్రైస్తవులైన ప్రతాప చంద్ర మజుందారు గారు బ్రహ్మసమాజము 341
34. బ్రహ్మసమాజమతము హిందూమతమా? 351
35. బ్రహ్మమతము-ఈశ్వరవాది 364
36. క్రీస్తుమతశాఖలు 380
37. నలుఁడు-సత్యసంధత 389
39. బ్రాహ్మసామాజికులు-విగ్రహారాధనము 395
40. రామమోహనరాయలవారు 406
41. బ్రహ్మసమాజమత పరిణామము 419
42. బ్రహ్మసమాజమునందు విభేదము కలదా? 429
43. మొదటి బ్రాహ్మ్య వివాహము 451

# పీఠిక

బ్రహ్మశ్రీ. కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రిలుగారిచే నవ్వుడప్పుడు పత్రికలలో వ్రాయఁబడు నువన్యాసములను జదువుచుండు గొందఱుమిత్రులు వానియందలి విషయ విలక్షణత, భావగాంభీర్యము, యుక్తి మున్నగు ననేక సంపదలచేఁ దులదూగు వారిధోరణికిఁ బ్రీతులై నన్ననేకసారులు వారి వ్యాసముల నన్నిటిని జేర్చి యేకముఖముగాఁ బ్రచురింపుమని కోరుచుండిరి. ఇట్టికోర్కెయే నాకును జిరకాలమునుండి కలిగియుండెను గావున బ్ర. బ్రహ్మయ్య శాస్త్రులవారితోఁ బ్రస్తావించితిని. వా రందుల కంగీకరించిరి గాని తెలిపిలేనికతమున వ్యాసములను బంపలేకపోయిరి. తుదకు నేనే వారిఁకావునకుఁబోయి కొన్ని వ్యాసములను సేకరించి తెచ్చి ప్రస్తుతము మత విషయములకు సంబంధించినవి మాత్రము 472 పుటలలో పట్టినన్ని మాత్రమే ప్రథమ సంపుటముగాఁ బ్రచురించితిని.

మత సంబంధమయిన వన్నియుఁ బ్రచురించుటకు మఱియొకటిరెండు సంపుటములు పట్టును. అటు పైన ఆంధ్ర భాషావాఙ్మయమును గూర్చినవి 2, 3 సంపుటము లగును. వివిధ విషయములు మఱి రెండు సంపుటము లగును. వానిన్నిఁటిని వరుసగాఁ బ్రచురించు తలంపుతో నిదిముందుగాఁ బ్రచురించితిని.

ఇప్పటికి రమారమి 25 సంవత్సరముల కంటెఁ బూర్వ

మునుండియే బ్ర. బ్రహ్మయ్య శాస్త్రులవారు వ్యాస రచన కుఁ బ్రారంభించిరని నాతలంపు.

ఆంధ్ర దేశమునందీ కాలము మిక్కిలిముఖ్యమైనది. ఇప్పుడి ప్పుడే రాజమహేంద్రవరమునందు ఇంగ్లీషుకళాశాలస్థాపింపఁ బడియాంధ్రులకింగ్లీషు భాషాభ్యాసమునకవకాశముగలిగెను.

ఇప్పుడిప్పుడే రాజకీయ వ్యవస్థయందు హిందూ దేశము నకు శాంతిగలిగెను. చల్లని బ్రిటీషు రాజ్యాంగపు పద్ధతుల యందు సకలజనుల కిప్పుడిప్పుడే విశ్వాసము గలిగెను. హిందూరాజ్య పరిపాలకులగు హూణులును, ఆంధ్రులలోని విద్యార్థులును చేరి సాంఘిక విషయములఁగూర్చి యోజిం చి యుచితములగు క్రొత్తమార్పులను పెట్టుటకై ప్రయ త్నించిన దిప్పుడిప్పుడే.

దివ్యజ్ఞాన సమాజమువారొకచెంతను, మిషనెరీలొకచెం తను, బ్రాహ్మసామాజికులొకచెంతను తమకుదోచినవిధము గా హిందూమతమునుగూర్చి తెలిసికొనుటకు ప్రారంభించిన దిప్పుడిప్పుడే.

ఈసమయ మెల్లవిధముల సాంఘిక పరిణామమునకు దగి యుండెను. ఇట్టిసమయమందే మ॥ రా॥ రా॥ శ్రీ రావుబహా ద్దరు కందుకూరి వీరేశలింగం పంతులుగారు తమ వ్రాతల మూలమున విద్యార్థులచే సమ్మానింపబడుచుండెను.

వారు రచించుచుండు హాస్యసంజీవని మున్నగు నూతన ఫక్కిక గ్రంథరచన ఆంధ్ర జనులచే పఠింప బడుచుండెను.

వికట కవియనియు, వింత మనుజుడనియు పంతులవారిని పూర్వాచార పరాయణు లనజొచ్చిరి. స్త్రీ పునర్వివాహ ప్రయత్నమునకుఁ బూర్ణాది వేయఁబడిన దీసమయముననే. ఈకాలముననేహిందూఆచారములలో ననేకములువంతులు వారిచేఖండింపఁబడెను. అనేకాచారములు వెక్కిరింపఁబడెను.

అది యేమి చిత్రమోగాని యీకాలమున పంతులవారు హిందూ ఆచారములను ఖండించుచుండగా దివ్యజ్ఞాన సమాజమువారొకచెంతను, పాశ్చాత్యులలో ననేకు లొక్కమొగిని హిందూ ధర్మముల ప్రాశస్త్యతను గూర్చి తండోపతండములుగా గ్రంథములనుఁ బ్రచురింప సాగిరి.

మొత్తముమీద ఆంధ్రులలో హూణ విద్యాధికులకును, హూణభాషనభ్యసించు విద్యార్థులకును హిందూమతమన హేళనగా నుండెను.

విద్యార్థులకు సంధ్యావందన మందు గౌరవము తగ్గెను. జన్నిదము తీసివేయ బడకున్నను చుల్కగా చూడబడెను. హిందూమత సన్న్యాసులయందు నిరసన భావమును వారి ప్రవర్తన యందగౌరవమును నెక్కొల్పబడెను. క్రమముగా జుట్టులు కత్తిరించుకొనుట, మడికట్టుకొనకుండ భుజించుట, విగ్రహారాధనము దేవాలయములన్న హేళనయు ప్రారంభమాయెను. ఇట్లు ఆనాటికంటె నానాడు ఇంగ్లీషుభాష నభ్యసించు మన విద్యార్థులకు హిందూమత మందలి గౌరవము క్షీణించెను. పిన్నవయస్కుల హృదయములందు కొంతకా

లముదనుక మతము, దైవము లేకుండెను. క్రమముగా నిరీశ్వరవాదము తలచూపెను.

చెన్నపట్టణము నందలి ద్రావిడభాషా విద్యార్థులకుమాత్రమీ మార్పులు రుచింపలేదు. బ్ర॥ మహా॥ మహోపాధ్యాయులగు కొక్కొండ వేంకటరత్నము పంతులవారు మాత్రము ఆంధ్రదేశమందలి విద్యార్థి సంఘములో గలిగిన నీ మార్పులను హర్షింపక తమపత్రికయందు ఖండింప జొచ్చిరి. ఆపత్రిక వీరేశలింగము పంతులవారి పత్రికవలె వ్యాప్తి లేనిదగుటచేతను, భాషాశైలి కఠినముగా నుండుటచేతను కొలఁది మందిచేతమాత్రమే పఠింపబడుచు తానుపూనిన కార్యమును సంపూర్ణముగా నిర్వహింప జాలకుండెను.

అప్పటి నుండి రమారమి ఏడు ఎనిమిది సంవత్సరముల క్రిందటి వఱకును ప్రతివిద్యార్థియు తాను సంఘసంస్కర్త గాననిన నొకతప్పుగా తలంచుచుండెను.

రావు బహద్దరు వీరేశలింగము పంతులవారు స్త్రీపునర్వివాహమును జేయుటకు దీక్షబూని వానినిర్వహించుటతో నాంధ్రదేశమున నూతనశకము ప్రారంభమయ్యెను. విద్యార్థులలో కొందఱు చీలి సంఘసంస్కార మలజడిలేని దేశీయ పద్ధతితో నడుపవలెనని యానవీనశాఖ వారూహించిరి.

పంతులవారంతట హాస్యప్రసంగములు మాని మత విషయికములగు వ్రాఁతలు వ్రాయఁ జొచ్చిరి. వీరి యాంధ్రభాషా పాండిత్యమును మెచ్చుకొన్నవారుఁగూడ వీరి మతపద్ధతుల

తో నేకీభవింపరైరి. రాను రాను పంతులవారే గ్రంథమును రచియించినను ఎక్కడనూ హిందూమత ధర్మనిరసనము దగులుచునే వచ్చెను.

ఆదివఱకే హూణభాష నభ్యసించుచు, హిందూ మతమునుఁ గూర్చి శాస్త్ర శోధనలు నిరంతరము చేయుచుండు బ్రహ్మయ్య శాస్త్రులవారు హిందూమత ధర్మములను విద్యార్థులకు బోధింప మొదలిడిరి. పత్రికల కుపన్యాసముల వ్రాయఁ జొచ్చిరి. అప్పుడు కాకినాడ యందుఁ బ్రచురింపఁ బడుచున్న రాజయోగి పత్రికయందు వీరి వ్యాసములు ప్రచురింపఁబడుచుండెను. కొందఱు శ్రీ శాస్త్రులవారి వ్రాఁతల నత్యాదరముతోఁ జదువఁ జొచ్చిరి. బ్రహ్మయ్య శాస్త్రిగారు హిందూ మత ప్రాశస్త్యము వెల్లడించుటకుఁ బూనుకొనిరి. అందులకై వీరా మతమును ఖండించుచుండు బ్రాహ్మసామాజికుల యొక్కయు క్రైస్తవమత ప్రచారముల యొక్కయు వ్రాఁతలను కఠినముగా మొగమోటమిలేక ఖండించుటకుఁ బ్రారంభించిరి. ప్రాచీన హిందూమత ధర్మములను గ్రంథ రూపముగా విస్తారము ఖండించినవారు శ్రీరావుబహద్దరు వీరేశలింగము పంతులుగారగుటచేతను, వారిగ్రంథము లప్పుడు విస్తారముగాఁ జదువఁబడుట చేతను వానిని యథోచితముగా ఖండించుట తప్పనిపనియయ్యెను. ఇందువలననే బ్రహ్మయ్యశాస్త్రులవారికి వీరేశలింగము పంతులవారి వ్రాఁతలు ఖండించుటతప్ప వేరేమియుఁ బని లేదనియు, ఇంతబద్ధవైర

ముపూనుట తగదనియు హూణవిద్యాధికు లపవాదమును బ్రికటించిరి.

అంతేగాని ఒక్కరును పంతులవా రవసరానవసరముల ను పాటింపక హిందూమతము నొక్క పెట్టుగా నేలనిందించిరి ? పాశ్చాత్యపండితులలో లనేకులును, దివ్యజ్ఞాన సమాజికులలో లనేకులును గనిపెట్టిన హిందూమత ప్రాశస్త్యము ను వీరేలగనరై రి ? అని విమర్శించువారు చాలకాలముదాక లేకపోయిరి. పంతులవారి గ్రంథములలో స్వాములవారు వచ్చినచో తప్పక వారికి విధవా సంపర్కమును గలిగించుచు వచ్చిరి. ఇది ధర్మమా ? సన్న్యాసులలో మంచివారు మాత్రము లేరా ? ఉండినచో నొక్కరి సచ్చారిత్రమునైన యేల పాటించి ఒక్కగ్రంథమును వ్రాయించినారుకారు అని విచారించరైరి ?

పంతులవారు క్రమముగా మతవిషయము నందుఁ బ్రవేశించి తమకు తోచినట్లెల్ల వ్రాయుట చేతను వారివ్రాతల ను ఖండించి నంతమాత్రమున క్రైస్తవమిషనెరీల వ్రాతలును, బ్రాహ్మసామాజికులవ్రాతలును గూడఖండింపఁ బడుచుండుట వలనను శాస్త్రిలవారు వారు ప్రచురించిన గ్రంథ సంపుటముల నన్నిటిసి మిక్కిలి జాగ్రతతో పరిశీలించి ఖండనకు ప్రారంభించిరి.

సూక్ష్మ దృష్టిచే జదువువారు శాస్త్రిలవారి వ్యాసముల న్నియు పంతులవారు గాని మఱియొకరు గాని హిందూమ

తమును దూషించగా వానిని సమర్థించుటకు వ్రాసినవేగాని యీరక కూర్పని క్రొత్తగా నూతన సిద్ధాంతములను ప్రకటించుటకు వ్రాసినవి కావని తెలిసికోగలరు.

వీరేశలింగము పంతులవారు సంఘము నున్నతికి దెచ్చుటకై తాము విరుద్ధములను ననర్థదాయకములని నమ్మినవానిని ఖండించుట యావశ్యకమని తలంచిరో యట్లే బ్రహ్మయ్యశాస్త్రిలవారును హిందూ సంఘము నున్నతికి దెచ్చుటకై యేయేవ్రాత లనర్థదాయకములని నమ్మిరో వానినే ఖండించి వ్రాసిరి.

బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులవారి వ్రాతలను, వీరేశలింగము పంతులవారి ఖండనలను జూచిన వారిద్దరు బద్ధవైరము గలవారని తలంచుచుండిరి. వారిరువు రెప్పుడును కలిసిమెలసిమాట్లాడుకొనుచు నొకరియందొకరు గౌరవము గలవారుగా నున్నారు. అయినను వారియభిప్రాయముల మాత్రము పరస్పర విరుద్ధముగా నుండును. అట్లే బ్ర. బ్రహ్మయ్యశాస్త్రిలవారికి పంతులవారియందెంతో గౌరవముగలదు. ఎవరికిలేదు? అభిప్రాయములుభిన్నములై యుండుసంతమాత్రముననొకరినొకరు ద్వేషించువారనితలంపరాదు.

శ్రీపంతులవారిస్త్రీ పునర్వివాహపుస్తకమును చెన్నపట్టణము, నెల్లూరు, విశాఖపట్టణము మున్నగు ప్రదేశములలోనివారనేకులు ఖండించిరి. అంతమాత్రముచే వారెల్లరు ద్వేషులా? కారు.

బ్రహ్మయ్యశాస్త్రిగారు యుత్తమమగు సదుద్దేశ్యముతోనే

యీవ్యాసములువ్రాసిరనినాతలంపు. అంతేగాక పంతులవారితరులనుఖండించునప్పుడు వ్రాసినవ్రాతలకంటె బ్రహ్మయ్యగారు పంతులవారిని ఖండించినప్పుడు వ్రాసిన వ్రాతలెక్కువ తీక్ష్ణముగాలేవు. ఈవిషయమును విమర్శించువారు వీరేశలింగము పంతులవారు కొక్కొండ వేంకటరత్నము పంతులవారి నీతిచంద్రికను గూర్చి వ్రాసిన ఖండనమును జూచిన బోధపడును.

పంతులుగారు హిందూమతమును గూర్చి గాని శ్రీకృష్ణనిగూర్చి గాని వ్రాసినప్పటికంటె నిప్పుడు దేశకాలములయందు మార్పులుజరిగినవి. శ్రీకృష్ణుని పవిత్రచారిత్రమును విమర్శించుటకు బమ్మెరపోతనామాత్యుని తెలుగుభాగవతము చాలదని విద్యాధికులనేకులు తెలిసికొనిరి.

శ్రీకృష్ణుని గోపికలు సంస్కృతమున కుచద్వయీ భారవహాలుగారు. ఈ స్వల్పవిషయమును శ్రీపంతులవారేల గ్రహింపరైరి. సంస్కృత పాండిత్యము లేకనా, కాదు, కాదు. వారికి మొట్టమొదట శ్రీకృష్ణ చారిత్రము పవిత్రముగాదని తోచినది. ఆయూహను బలపఱచుకొనుటకైయే ప్రయత్నించిరి. అంతకంటె వేఱు కారణములేదు.

పంతులవారి యూహలలో మార్పుచెందదగిన వనేకములుగలవు. స్థాలీపులాకన్యాయమునపై విషయ ముదాహరణముగా జూపఁబడెను. ఇట్లే నూతనవిషయ పరిశోధనలవలనను, హిందూదేశమందున, ఖండాతరములయందును నీమ

ధ్యే జరిగిన శాస్త్ర శోధనలవలనను హిందూమత విషయ మై మనము తెలిసికోదగిన విషయము లనేకము లీయుప న్యాసములయందు గలిగి యుండుటచేత నేనీగ్రంథమును బ్రచురించితిని.

విద్యార్థికులీ వ్యాసములను జదివి యిందు ఖండనీయాంశ ములు గలవట్ల ఖండించి, యామోదించదగినవట్ల నామోదిం చి, సంఘమునకు మేలుచేయవలెనని ప్రార్థించుచున్నాడను.

ఈ "ఉపన్యాసపయోనిధి" యందు మనదేశమందలి పూర్వవిద్యాప్రవగల్భులగు నాంధురిలలో సాంఘిక, నీతి, మతములయందు గలిగిన చిత్రవిచిత్రములగు మార్పులనేక ములు దిక్ప్రదర్శనముగా జూపబడినవి. మన యాంధ్రదేశ మందలి విద్యార్థికులదృష్టి నాకర్షించిన బ్రహ్మసమాజమత మునుగూర్చియు, ఇండియా, జపాను, ఇంగ్లాండు, అమెరికా మున్నగు దేశములయందు గలుగుచున్న మత వేదాంత ప్ర చారమునుగూర్చియు, సాంఘిక నీతి మతవిషయములలో గొప్ప మార్పులనుగలిగించి కొంతవఱకు మనజిల్లాలనుబ్ర్బూత లూపిన రావు బహద్దరు వీరేశలింగము పంతులుగారి సాం ఘికాదిమతధర్మములనుగూర్చియు, హిందూమతమును ఖం డాంతరములయందు నాటి ప్రాచీన మహర్షుల పవిత్రవాక్య ములను పునఃప్రతిష్ఠించిన శ్రీవివేకానంద, అభేదానంద, స్వ రూపానందాది స్వాముల మహిమలనుగూర్చియు, పశ్చిమ ఖండపు నాగరకతను హిందూదేశమున గొన్నిమార్పులతో

స్థాపించిన శ్రీ రాజా రామమోహనరాయలు, ప్రతాపచంద్ర ముజుందారు, పండిత శివనాథశాస్త్రి, కాశినాథత్ర్యంబకటేలాంగు. అనీబీసెంటు, సీతానాథ తత్త్వ భూషణులవారు, జోగీంద్రచంద్రఘోషు, కేశవచంద్రసేనులు, రాయిసాలిగ్రామసాహేబుబహద్దర్. గోకులాజీగౌరీశంకరులు, పండిత గోస్వామి, బాబు సురేంద్రనాథబెనర్జీ, రమేశచంద్రదత్తు, లాలా లజపతిరాయలు, బాల గంగాధరతిలక్కు, మహర్షి దేవేంద్రనాథఠాకూరు, యమ్. యే. రామానుజాచార్యులు గారు, రఘుపతి వేంకటరత్నము నాయుడుగారు, మున్నగు దేశభక్తులనుగూర్చియు ననేకవిషయములిందు సమయోచితముగా పేర్కొనఁబడినవి.

హిందూదేశమునందు సంఘసంస్కారదీక్ష మిక్కిలిపట్టుదలతో నెరవేర్పఁబడుసమయమున వ్రాయఁబడిన పూర్వపక్షసిద్ధాంతము లిందువిషయానుసారముగా గైకొనబడెను.

ఇదిగాక, నిష్పక్షపాతబుద్ధితో మనదేశపు మతసాంఘికవిషయములను గూర్చి పశ్చిమఖండ పండితులగు మాక్షు మూలరు, నెస్లీ, పెయిను, హేజల్, ప్రొఫెసరుకాడ్డువెల్, మోనియరు విల్లియమ్సు' అబీడూబోయి, బెంజిమెన్ కిడ్డు, హక్సలీ, ప్లేటో, ఎమికార్మ్సను, ఫ్లామారియన్, కోల్బ్రూకు, సాక్రటీసు, జనకను, గ్రాంటు, వారన్ హేస్టింగ్సు, హంబోల్టు, లాసెన్, నెయిల్ అలెగ్జాండరు, డాక్టరు నికాల్సన్, ఆర్చిబిషప్పు ట్రెంచి, మెగాస్తనీసు, మున్నగువారు చేసి

నకృషియు, తేల్చిన సిద్ధాంతము లిందుదాహరింప బడియెను.

ఈయుపన్యాసములయందొక విశేషముగలదు. ఎవరిను ద్దేశించి వ్రాయఁబడునో వారివాక్యములును, తదాప్తవాక్యములును విమర్శింపబడి సిద్ధాంతముచేయబడును.

ఇందలి యుపన్యాసరచన విద్యార్థులదృష్టి నాకర్షించదగియున్నది. యుక్తి ప్రధానముగాను, పశ్చిమ ఖండవాసుల యభిప్రాయములు రెండవప్రమాణముగాను, వేదములు, ఉపనిషత్తులు, పురాణములు, బైబిలుమున్నగు ప్రాచీన గ్రంథదృష్టాంతములు మూడవ యాధారముగా గైకొనఁబడి, ఔచిత్యము సర్వత్ర పాటింపబడుచు వ్రాయబడినట్లు కాన్పించుచున్నది.

ఇవిగాక హిందూదేశమందును, ఖండాంతరములయందును ప్రచురింపఁబడుచుండు సత్యవాదిని, ఆంధ్రకేసరి, ఇండియను మెసింజరు, సాటరుడేరివ్యూ, బ్రహ్మవాదిని, సోషలు రిఫారుమరు మున్నగు పత్రికలలో వ్రాయఁబడిన వ్రాతలు సందర్భోచితముగా విమరింపఁబడియున్నవి.

బ్రిటీషు ప్రభుత్వ మహిమచే సులభ లభ్యములు గావింపబడిన సకల ప్రపంచమందలి యభిప్రాయములును యుక్తోచితముగా గైకొనబడియెను.

ఇట్టియనేక విషయములతోనుప్పారు నీయుపన్యాసములు సంఘ సంస్కరణము నం దభిలాష గలిగి దేశసేవ చేయుచున్నవారిచే జదువ దగినవిగా నున్నవి.

గ్రంథ విస్తర భీతిచే నిందు గైకొనబడిన ఆంగ్లేయ, సంస్కృత, హూణగ్రంథముల పేర్లుదాహరించలేదు. వాని నిపాఠకులాయా సందర్భములం జదువునప్పుడుచూడగలరు.

గ్రంథకర్తను గూర్చి యొకటి రెండుమాటలతో నీయుపోద్ఘాతము ముగించెదను.

బ్రహ్మయ్య శాస్త్రులవారు కేవల గ్రంథరచనతో నూరకొనక ఆర్య మతధర్మములను గూర్చి యనేక స్థలముల యందుమహోపన్యాసములిచ్చుచు నవేకస్థలములయందు సభలను స్థాపించుచు, ఆర్యమతబోధిని యను మాసపత్త్రికలో దమయభిప్రాయములను వెల్లడించుచు మిక్కిలి పాటు పడుచున్నారు. దైవము వీరికి చిరాయుర్నిరామయంబులిచ్చి రక్షించుగాక!

బ్రహ్మశ్రీ బ్రహ్మయ్యశాస్త్రులవారి ఛాయాపట మిందు ముద్రించవలెనని ప్రయత్నించితిని గాని వారి కెన్నిసారులు వ్రాసినను పంపకుండుటచేత నదివిడిచి పెట్టవలసి వచ్చినందు లకు చింతిలుచున్నాను.

క్రమముగావారి ఉపన్యాసము లన్నియు గ్రంథసంపుటములుగా బ్రచురించు నాతలంపునిర్విఘ్నముగా పరమేశ్వరుఁడు కొనసాగించుగాక.

ఇట్లు విధేయుఁడు,
నందిరాజు చలపతిరావు,
సంపాదకుఁడు.

# ఉపన్యాసపయోనిధి



"శ్లో॥ అగజాననపద్మార్కం గజాననమహర్నిశం । అనేకదం తం భక్తానా మేకదంతముపాస్మహే."

## గణాధిపతి

[కాశీనగరమందుఁగల కళాశాలయందలి విద్యార్థులచే స్థాపింపఁబడిన
హిందూమత బాలసమాజమున నిచ్చిన యుపన్యాసము.]

శ్రీమంతం బగు నీ భరతఖండమునందంతటను విఘ్నేశ్వరారాధనము విపులముగా జరుగుచున్నది. ఏనామముతోనైన నేమి గణాధిపతిని హిందువులందఱును బూజించుచున్నారని చెప్పవచ్చును. ఈయారాధనము మిక్కిలి పురాతనము. వేదములందే గణపతియగ్గడింపఁబడియున్నాఁడు. "నిషుసీదగణపతే। గణేషుత్వామాహుః" అను ఋక్కులో వినాయకుఁడు నుతింపఁబడియున్నాఁడు. "గణానాంత్వా గణపతిగ్ంహవామహే" యను యజుస్సునందుఁగూడ నీ దైవతము స్తుతింపఁబడియున్నాఁడు. కొందఱు పాశ్చాత్యులీ వేదభాగములందుఁ జేర్కొనఁబడినగణపతి. "బ్రహ్మణస్పతి" గాని వక్రతుండుఁడుగాఁడనుచున్నారు. అయ్యది యనాదరణీయము. వక్రతుండుఁడు బ్రహ్మణస్పతికంటె భిన్నదైవము కాఁడు. "శ్లో॥ విఘ్నేశ! విధిమార్తాండ। చంద్రేంద్రోపేంద్రవందిత। నమోగణపతేతుభ్యం।బ్రహ్మణాంబ్రహ్మణస్పతే॥" అని విఘ్నేశ్వరునే బ్రహ్మణస్పతిగా మనవారువర్ణించియున్నారుకదా. "తత్పురుషాయవిద్మహేవక్రతుండాయధీమహి తన్నోదన్తిః ప్రచోదయాత్" అని తైత్తిరీయోపనిషత్తులో వక్రతుండుఁడు కీర్తింపఁబడి యున్నాఁడు. పెక్కేల వినాయకోపనిషత్తని యొక యుపనిషత్తె యాతనిని గూర్చి కలదు.

గణపతిపురాణమని యొక పురాణముకూడ నీతనిగూర్చియే కలదు. మనవారెయ్యది యాచరించినను ముందుగా గణపతి నిబూజించి తీరుదురు. ఇంతవ్యాప్తియందుఁగల యీదైవత మునుగూర్చి ముచ్చటించుకొనుటకు మంచితఱితటస్థించినప్పు డేయీపావనకార్య మొనరించుట ముఖ్యకర్తవ్యముకదా.

హిందువులకుఁ బలువురు దైవతములు కలరనియు నందు లోనీవిఘ్నేశ్వరుఁ డొక్కఁడనియు నజ్ఞులు తలంచుచున్నారు. అదిసత్యము కాదు. ఏకేశ్వరారాధనమును బోధించుమతము లలో నగ్రగణ్యము హిందూమతము. "అట్లయిన నీవిఘ్నే శ్వరుఁడెవరు ?" అందురేని, ఈతఁడే పరబ్రహ్మము. ఈ తఁడే పరమాత్మ. "శ్లో॥ యంబ్రహ్మ వేదాంత విదోవదన్తి। పరంప్రధానం పురుషంతథాన్యే । విశ్వోద్గతేః కారణమీశ్వ రంవా। తస్మైనమోవిఘ్నవినాయకాయ॥" అనుశ్లోకరాజము ను ప్రతిహిందువును నక్షరములు నేర్చినదిమొదలు పఠించు చున్నాఁడుగదా. వేదాంతులెవనిని పరబ్రహ్మమని చెప్పుచు న్నారో, అన్యులు (అనఁగా సాంఖ్యాదులు) యెవనిని ప్రధా న పురుషునిగాఁ జెప్పుచున్నారో యట్టి వినాయకునకు నమ స్కారము అని దీనితాత్పర్యము. "క॥ పరవిశ్వోద్గతిహేతువు పరముఁడు పురుషుండుప్రకృతి బ్రహ్మముపరమే। శ్వరుడం చుఁ దజ్జ్ఞులెవ్వనిఁ । బరికింపుదురగ్గణాధిపతి నర్చింతున్ ॥" అని సీతారామాంజనేయ సంవాదకారుఁడు గణపతిని బరమాత్మ గావర్ణించియున్నాఁడు, ఈరీతిగా గీర్వాణకవులును నాంధ్రక

వులనుకూడ విఘ్నేశ్వరుని బరమాత్మగా వర్ణించుచుండ
గా నన్యథా భావించుటయజ్ఞతకాదా?

ఒకచో బ్రహ్మ పరాత్పరుఁడని తెలుపఁబడియున్నది. ఇం
కొకచో విష్ణువు వరమాత్మయని వ్యవహరింపఁబడి యున్నది.
వేఱొకచో శివుఁడు పరదైవతమని భాషింపఁబడియున్నది. ఇ
ప్పుడు మీరు గణపతికూడ పరబ్రహ్మమేయని చెప్పుచున్నారు.
ఇందులో నేదిసత్యమందురేని అన్నియునుసత్యములే. వీరం
దఱునుగూడనావరాత్పరుఁడే. ఆబ్రహ్మమునకే ఇన్ని పేరులు
గాని యింతమంది వేఱుదేవులులేరు. "ఏకమ్‌సద్విప్రాబహు
ధావదన్తి" అని (ఋగ్) వేదమేఘోషించుచున్నది. ఒక్కటైే
న సత్పదార్థమును (పరమాత్మను) విజ్ఞులుపలువిధములఁబిలు
చుచున్నారు. అనిదీనితాత్పర్యము ఈభావము తైత్తిరీయోప
నిషత్తువలన బాగుగాఁ దేలుచున్నది.

తైత్తిరీయోపనిషత్తులో నారాయణమను భాగములో
"అమ్భస్యపారేభువనస్యమధ్యే నాకస్యపృష్ఠే మహతోమహీ
యాన్" అనిపరమాత్మునిగూర్చిన ముచ్చట ప్రారంభమయి
నది. ఆముచ్చటలో.

"తత్పురుషాయవిద్మహేమహాదేవాయధీమహి।
తన్నోరుద్రఃప్రచోదయాత్."
"తత్పురుషాయవిద్మహేవక్రతుండాయధీమహి।
తన్నోదన్తిఃప్రచోదయాత్.

"నారాయణాయవిద్మహే వాసుదేవాయధీమహి।
తన్నో విష్ణుః ప్రచోదయాత్."

అనువాక్యములలో నావరాత్పరుఁడే రుద్రుఁడనియు వక్రతుండుఁడనియు నారాయణుఁడనియుఁ దెలుపఁబడియున్నది.

ఒక్కఁడైన భగవంతుని ఇన్నివిధములఁబిలువ నేలయందు లేని అట్లుపిలుచుటలోఁజాలసారస్యముకలదు. ఈశ్వరునకొక్క పేరునుమాత్రమేయిచ్చువారికంటెఁ బలునామముల రూపములను గలిగించువారలే యెక్కుడుజ్ఞానులైయున్నారు. ఏమన, ఈశ్వరుఁ డనంతకళ్యాణగుణపరిపూర్ణుఁడు. అట్టియనంతున కేపేరుపూర్తిగా జాలియుండును. వేవిధముల నాతని మనము వర్ణించినను నింకనునాతనిబూర్తిగా నిర్వచింపఁజాలము. అన్నిగుణములనొక్కమారె ప్రశంసింపనేరముకదా కావున ననంతగుణ పరిపూర్ణునకనంతనామములుకూడ నేర్పడుచున్నవి. ఈవిషయమై రివరెండు రాబ్సను తన "హిందూ మతమును క్రీస్తు మతముతో దానికిఁగల సంబంధమును" (Hinduism and its relation to Christianity అనుగ్రంథములోనిట్లు వ్రాసియున్నాఁడు.

"It was a fine sentiment which led the Hebrew priests of old to omit the name of Jehovah in the public worship, and substitute for it, "the incommunicable" or some such expression, for, human language can never give a name to the Supreme. All that we have been able to do has been to take some attribute

and ascribe to it the other attributes of the Diety. This will be found to be the case with nearly all the names which we employ, whether God the good, Jehovah the existent, the eternal, the Lord, Almighty, or the Supreme. All these are names which our moral consciousness testifies to us must be applicable to God; each describes only a part of his nature, but we think of it as comprehending the whole."

అనంతగుణపరిపూర్ణుఁడై యున్న భగవంతునకు మనమే పేరునొసంగినను నయ్యది పూర్తిగా నాతని దెలుపఁజాలదనియు అయినను ఏదో యొక గుణమును ప్రధానము చేసికొని భగవంతుని కీర్తింతుమనియు దీని తాత్పర్యము. కావున శివుఁడు(మంగళప్రదుఁడు) విష్ణువు (అంతటను వ్యాపించియున్నవాఁడు) బ్రహ్మ (వృద్ధికలవాఁడు) విఘ్నేశ్వరుఁడు (విఘాతములను దొలఁగించువాఁడు) మున్నగు నామములు వాడుకలోనికి వచ్చినవి. కాన నిట్టినామముల నెన్నిటిని మనము చ్చరించిన నంత భగవద్గుణవిశేషము హెచ్చుగా బోధలోనికివచ్చును. ఈవిధముగా ననంతనామరూపములు నిజముకనుగొన నిచ్ఛగల భక్తవరులచే వాడఁబడుచున్నవి.

వర్ణింపనలవికాని యవాఙ్మానసగోచరుఁడైనభగవంతుని వర్ణించుటకు భక్తులనేకనామములను గల్పించుకొనినట్లే యుపాసకుల కార్యార్థమయియే యానామముల కనుగుణములగు రూపములుకూడ విజ్ఞులచే నొసంగఁబడియున్నవి.

భగవద్గుణములను గీర్తించు శబ్దములు చదువుకొనినవారలు భగవంతునిగూర్చి తెలిసికొనుటకు సాధనములైనట్లే తదనుగుణముగా నొసంగఁబడిన రూపములును నాపరాత్పరుని అజ్ఞలు మొదలు ప్రాజ్ఞులవలనఁ దెలిసికొన సాధనములగుచున్నవి. ప్రతిమలను (Symbols) గూర్చి కార్లైల్ (Carlyle) అనుదొరవారిట్లు వ్రాయుచున్నారు.

"Of kin to the so incalculable influences of con- cealment, and connected with still greater things, is the wondrous agency of *Symbols*. In a symbol there is concealment and yet revelation; here, therefore, by silence and by speech acting together, comes a double significance and if both the speech be itself high and the silence fit and noble how expressive will their union be! Thus in many a painted Device, or simple seat emblem the commonest Truth stands out to us proclaimed with quite new emphasis. For it is here that Fantasy with her mystic wonderland plays into the small prose domain of sense and becomes incorporated therewith. In the symbol proper what we can call a symbol, there is ever, more or less distinctly and directly, some embodiment and revelation of the infinite, the Infinite is made to blend itself with the Finite, to stand visible, and as it were attainable there. By symbols, accordingly is mang uided and commanded, made happy made wretched"

భగవంతుని తెలిసికొనుటకు వాక్యమెంత ప్రధానమో యీ ప్రతిమలు (Symbols) అంత ప్రధానమని దీనివలనఁ దెలియవచ్చుచున్నది. దేవుఁడు, భగవంతుఁడు, ఈశ్వరుఁడు మున్నగుపదములు పరాత్పరుని వివిధగుణముల నెట్లు దెలుపుచున్నవో యట్లే శివ, విష్ణు, విఘ్నేశ్వరాది ప్రతిమలును జీవదయాపరుని వివిధగుణములను వ్యక్తీకరించునవియై యున్నవి. ఈవిషయముంగూర్చి బ్రహ్మసమాజ మతోద్ధారకులగు కేశవచంద్రసేనులవారిట్లు చెప్పుచున్నారు.

"Hindu idolatry is not to be altogether overlooked or rejected. As we explained some time ago, it presents millions of broken fragments of God. Collect them together, and you get the indivisible divinity. Their idolatry is nothing but the worship of a divine attribute materialized."

ఇఁక విఘ్నేశ్వరుని ప్రతిమను గూర్చి ముచ్చటించుకొందము. భగవంతుని అనంత గుణములలో విఘ్న నియంతృత్వమును బ్రధానముచేసికొని పరాత్పరుని విఘ్నేశ్వరునిగా పెద్దలు భావించిరి. విఘ్ననియంతృత్వమున కక్కఱకువచ్చు గుణవిశేషములను దెలుపురూపమునొకదానిని విఘ్నేశ్వరున కారోపించిరి. విఘ్నములను గొట్టివేయుట కై మేధావిత్వము చతురత్వము, నెమ్మది శ్రద్ధమున్నగు గుణములు ప్రధానములు. ఆయాగుణములు తదనురూపమైన రూపము విఘ్నేశ్వరు

వకు నొసంగఁబడినవి. ఇందునుగూర్చి మోనియరువిలియమ్సు దొరవారిట్లు వ్రాయుచున్నారు.

"Wnat the Ganesa or Gana-pati of the present day really represents is a complex personification of sagasity, shrewdness, patience, and self-reliance—of all those qualities, in short, which overcome hindrances and defficulties, whether in performing religious acts, writing books, building houses, making journeys or undertaking anything. He is before all things the typical embodiment of success in life; with its. usual accompaniments of good-living, plentiousness, prospirity, and peace This is the true secret of his popularity. This is why his images and shrines smeared with red paint are seen every-where, through india.

విఘ్నేశ్వరుని ప్రతిమ మేధావిత్వాదుల నెట్లుతెలుపునని ఆమోనియరు విలియమ్సుదొరవారు తమ గ్రంథమందే యిట్లువ్రాసియున్నారు. with the head of an elephant to denote shrewdness or wisdom; (గజవక్త్రముమేధావిత్వమును దెలుపుచున్నది)."Not unfrequently he is represented riding on a rat, and is always associated with images of that animal, probably as emblematical of sagacity" (మూషకవాహనము చతురత్వమును దెలుపును) "he has two wives called Riddi & Siddhi prosperity & success (అతనికివృద్ధిసిద్ధియనునిద్దఱు భార్యలుగలరు.వీరలేసంప

త్తిని జయమునుసూచించుచున్నారు) మతియొక గ్రంథరాజము నమతికొన్నిచిహ్నములనుగూర్చియిట్లువ్రాయఁబడియున్నది. His four hands indicate four kinds of prosperity అతని చతుర్భుజములు ధర్మార్థ కామమోక్షములను పురుషార్థములను దెలుపును. Holding pasam or a noose in one hand signifies that he holds *asa* or *desires* under bondage పాశహస్తుఁడగుట ఆశల వశపఱచుకొనినవాఁడని తెలుపుచున్నది Holding *ankusam* or a hook in the other hand, shows that he holds *krodham* or anger in subjection (అంకుశహస్తుఁడగుట క్రోధమును జయించినవాఁడని తెలుపుచున్నది His big belly shows that all the worlds with their manifold objects are contained in him లంబోదరత్వము సర్వలోకములనుధరించుచున్నాఁడని తెలుపుచున్నది.

కావునవిఘ్నేశ్వరుఁడే పరమాత్మ. పరమాత్మయే విఘ్నేశ్వరుఁడని తెలిసికొని సత్యమందాదరము కలభక్తులు వినాయకుని భక్తిపూర్వకముగాఁ దెలిసికొని యారాధించి కృతకృత్యులగుదురుగాక.

"శ్లో॥ యంబ్రహ్మ వేదాంత విదోవదంతి పరంప్రధానం పురుషంతథాన్యే। విశ్వోద్గతేః కారణమీశ్వరంవా। తస్మైనమో విఘ్నవినాయకాయ॥"

పరాత్పరుఁడైన వినాయకునిగూర్చి గతవత్సరమున విపులముగా వ్రాసియున్నాను గాన నీతోఁడివిషయమై యొకటి.

రెండంశములను మాత్రము వ్రాయుచున్నాఁడను. మొదటి దానిక యద్భుతవిషయము. ఆయద్భుత మేదన:—

విదేశములలోఁగూడ గణానారాధనము.

కల దనునదియై యున్నది. భగవంతుని గజవక్త్రునిగా భావించి కొలుచుట మన హిందూ దేశమునందు మాత్రమే కాక యిక్కడికిమిక్కిలి దూరముగానున్న పాతాళ దేశము లందుఁగూడ నీవివేషముకలదు. అమెరికా దేశస్థులుకూడ గణానుంగొలుతురు. ఈవిషయమై 'హిందూ సుపీరియారిటి' (Hindu Superiority) యను గ్రంధమునందీక్రిందిగా వ్రాయఁబడి యున్నది:—

"The Mexicans worshipped the figure made of the trunk of a man with the head of an elephant. The Hindus, as is too well-kuown, still worship this diety under the name of *Ganesh*. Baron Humboldt thus remarks on the Mexican deity: 'It presents some remarkable and apparently ***not accidental*** resemblance with the Hindu *Ganesh*."

(మెక్సికనులు మానవదేహమును గజవక్త్రమును గల విగ్రహము నారాధింతురు. హిందువు లిప్పటికిని నీదేవతను గణేశనామముతో నారాధించుట సుప్రసిద్ధము; మెక్సికన్దైవతముఁగూర్చి హంబోల్టు అనునాయన యిట్లువ్రాసిరి— 'ఈ దైవతము హిందూగణేశుని పోలికకొంత కలిగియున్నది. అ

పోలిక యెన్నఁ దగినదియును స్పష్టముగాఁ గాలతాళీయము కాక సమంజసమునై యున్నది.)

పై దానివలన రెండువిషయములు తెలియుచున్నవి. అందు మొదటివిషయము పలువిషయములందు విఘ్నేశ్వరారాధనము కలదనునది యైయున్నది. రెండవవిషయము తొల్లిహిందువులు పాతాళదేశమగు నమెరికాదేశమునకుఁ గూడఁ బోయియుండి రనునదియు నై యున్నది.

నేనిందుఁ జెప్పఁబోవు రెండవయంశ మేదన విఘ్నేశ్వరుఁడు పరాత్పరుఁడేకాని వేఱుకాదనునదియై యున్నది. విఘ్నేశ్వరారాధకులు విఘ్నేశ్వరుఁడు వేఱు పరాత్పరుఁడు వేఱునని తలంచుటలేదు. యూదులు దేవుని యెహోవా యనిపిలువఁగా మహమ్మదీయులు అల్లాయని పిలుచుచున్నట్లె వైష్ణవులు విష్ణునామముచే భగవంతుని నారాధింపఁగా శైవులుశివ నామముతోఁ గొలుచునట్లే గాణాపత్యులు దేవుని గణనుఁడని పిలుచుచున్నారు. వీరుగణపతిని పరాత్పరునిగా భావించిరిగాని వేఱుకాదు. వీరి మతము గీతామతముకంటె భిన్నముకాదు. ఇందునుగూర్చి మోనియరు విలియమ్సు దొరవారిట్లు వ్రాసియున్నారు.:—

INDIAN WISDOM (Page 127)

"There is a sect among the Hindus called Ganapatyas, who identify Ganapati or *Ganesa with the Supreme Being*. Their doctrines are embodied in the Ganesa-purana, but they have a poem called the

Ganeas-gita, which is identical in substanee with the Bhagavadgita, the name of Ganesa being subsistuted for that of Kristna."

(పరాత్పరుని గణేశునిగా భావించు గాణాపత్యులను శాఖయొక్కటి హిందువులందుఁ గలదు. వారి మతసిద్ధాంతము లు గణపతి పురాణమునందుఁ గలవు. ఇంకను భగవద్గీతతోఁ దుల్యమైన గణేశగీతమును వీరికిఁగలదు. ఈగీతయందు కృష్ణునకు మారుగా గణేశుని నామ మిఁబడియున్నది.)

దీనిని బట్టి గాణాపత్యులు కూడ నిక్కమైన వేదాంతము కలవారు గాని వట్టివిగ్రహారాధకులు గారని స్పష్టమగుచున్నది.

## మతము.

మతమునుగూర్చి పలువురకుఁ బలువిధములైన తలంపులు కలవు. ఇది యిట్టిదని నిర్వచించుటలోనే యభిప్రాయ భేదములు చాలకలవు. కాంటు (Kant) అను జర్మనీదేశపు జ్ఞానియొక్క యభిప్రాయములనుబట్టి మతమన నీతియగుచున్నది. ఫిచ్చి (Fichte) అను నాతనితలంపున మనుజుఁడుతన్ను తాను తెలిసికొనుటకనుకూలించునది. (అనఁగా ఆత్మజ్ఞానము)

మతమగుచున్నది. హెజెల్ (Hegel) అనునాతని యూహ ననుసరించి బంధములు లేకుండు స్వేచ్ఛయే మతమగుచున్న ది. కోముటి (Comte) అను ఫ్రెంచిజ్ఞాని మతమున మానవ సంఘముల జ్ఞానారాధనములు మతమగుచున్నవి. పెయిని (Paine) యను అమెరికాదేశపుజ్ఞాని భావనము మంచిచే యుట మతమగుచున్నది. మఱియును మోక్షమూలరుదొర వారు (Max Muller) మతమునిట్లు నిర్వచించి యుండిరి. "The potential energy which, independent of nay, in spite of sense and reason, enables man to apprehend the infinite under varying disguises" (యుక్తి కంటెను బుద్ధికంటెను భిన్నమైయుండి భగవన్మాయను దెలుపుశక్తి) అనివ్రాసియుండిరి. ఇది క్రీస్తుమతనిర్వచనము. దీనినిభక్తియ నవచ్చును. ఇంకను అరవపల్లి సుబ్బారావు పంతులువారు "Religion which may be defined as a whole view of the universe and of man's destiny in it"(విశ్వదృష్టి అందుమ నుజుని పరమార్థ మేదయి యుండునోయది) అని వ్రాసియు న్నారు. వీరిదృష్టిలో భగవంతునంగీకరింపని బ్రాడ్లా మొదల గువారుకూడమతముగలవారగుచున్నారు. ఈవిధముగాఁబలు వురు విధ విధములయిన అభిప్రాయములు గలవారయి యు న్నారు. ఇఁక మనవారు ఇవియన్నియు మతముయొక్క యే క దేశములనియు నివియన్నియు మతమున కవసరములని యు తలఁచు చున్నారు. మనవారితలంపునుబట్టి నీతియుమత

విషయమే, ఆత్మజ్ఞానమును మతవిషయమే, భక్తియు మతవిషయమే, భవబంధవిమోచనమును మతవిషయమే, సాంఘికధర్మమును మతవిషయమే, విశ్వజ్ఞానానుభవమును మతవిషయమే, ఇతరదేశములందు వీనిలోఁ గొన్ని కొన్ని కొందఱు కొందఱికి మతములయినవి. మనదేశమునం దివియన్నియును గలసి మతమయి వీనినన్నిటిని వేఱువేఱుగాఁ దీసికొనిన మతైకదేశములయినవి. అందుమూలముచేతనే మనవారుచేయు ప్రతివ్యాపారమునందును మతము ప్రధానముగాఁ గాన్పించుచున్నది. అదిచూచి దీర్ఘదృష్టి లేనివారలు హిందువులలోఁ బ్రతివిషయమును మతమే; నిలుచుట మతము, కూర్చుండుట మతము పరుండుట మతమని యాపాతరమణీయమగు నధిక్షేపణమును జేయుట సంభవించుచున్నది.

మొన్న మాపురమునందుగల కళాశాలావిద్యార్థులచే స్థాపింపఁబడిన "ఎక్స్లుసియరుసొసయిటీ" యొక్క వార్షికపు ప్రథమసభ గావింపఁబడినది. మాకళాశాలలో దేశచారిత్రముల బోధించుగురువులగు శ్రీనారాయణరావుగారు జాతిలక్షణముం గూర్చి ముచ్చటించుచుఁ బైనుదాహరింపఁబడిన భ్రమాక్రాంతమైన యభిప్రాయమునే ప్రమాణముగాఁ దీసికొని మనలో మతమతి విస్తారమైనదనియు దానఁగీడు మూడుచున్నదనియు హాస్యరసప్రధానమగు వాక్యజాలములతో నుపన్యసించిరి. అందుపై నాఁడు సభాధ్యక్షతను వహించిన శ్రీ ఆర్. వెంకటరత్నమునాయుఁడుగారీవిషయమును దీసికొని మత

మతివిస్తారమైనదనుట తప్పనియుమతమెన్నటికిని అతివిస్తార
ము కాఁజాలదనియు నయ్యది యెంతయుండినను ఇంకను ఉం
డఁదగినదియేయనియు లెస్సగానుచ్చటించిరి. మనుజుఁడొన
ర్చు వ్యాపారము లన్నిటియందును మతముండఁదగినదే యు
నిబహుసరసముగాఁబలికిరి. మఱియును వడ్రవాఁడు తనవ
డ్రపుపనిని ధర్మముతప్పకయొనరించిన నది మతమగుననియు ఉ
పాధ్యాయుఁడు మూఢులుచేయు కుత్సితవిమర్శలకుజంకక
తనపనిని దాను సత్యరతితో నొనర్చిన నది మతమనియు నె
వ్వఁడేవ్యాపారమునఁ బ్రవేశించినవాఁడా వ్యాపారమును స
ద్వృత్తితో మనఃపూర్వకముగా నొనర్చుట మతమనియు
బాగుగానుచ్చటించిరి. ఈవిషయమునే మనపెద్దలును జెప్పి
యున్నారు. అందులకే మనలోనన్నిటియందును మతమే కా
న్పించుచున్నది. ఒక పత్రికాధిపతి తాను నిక్కమగుతలంపు
తోఁ గుత్సితులెందఱెన్ని గతులనిందించుచున్నను, తన పత్రి
కను దాను నడపిన నదిమతమగును. మహాపండితులమని ఘ
నవక్తలమని విఱ్ఱవీఁగుధన్యం మన్యులెన్నిప్రేలుకొనినను అవ
సరమునుబట్టి యెవరివ్రాతలనైనను ఖనులనైనను వారిబిం
కవుమాటలకు జంకక విమర్శించుటమతము.

విమర్శకుఁడు సత్యాదరముగలిగి గుణమునుగుణమనియు
దోషమును దోషమనియు లోకమునకుఁ జూపుటమతము. ప
క్షపాతబుద్ధితో దోషమును గుణమనియు గుణమునుదోషమ
నియుఁజెప్పుట దుర్మతము. గ్రంథకర్త తనదోషములను దో

షములనియు గుణములను గుణములనియు నావిమర్శపైనంగీకరించి దోషములదిద్దుకొనుట మతము. కార్పణ్యముతో విమర్శకులఁ దిట్టుచు నెట్టయిన దోషములఁగూడ గుణములేయని తోఁపఁజేయఁ బ్రయత్నించుట దుర్మతము. పాఠశాలోపాధ్యాయుఁడు ఏగంటయందేతరగతికి నేదిపాఠమొ దానిని బాగుగా విద్యార్థులకుఁ దెలియఁబోధించుటమతము. అట్లు చేయక పిట్టకథలతోడనుఁ జెత్తమాటలతోడను, ఆత్మస్తుతి పరనిందలతోడను దంభములుకొట్టుటతోడను ముప్పాతికగంటగడపి తుది పావుగంటలోను పాఠమునెట్లెట్లో యీడ్చుచు ఏయుపాధ్యాయుఁడును ఏతరగతియందును నియమితమగు నిమిషములకంటె నెక్కుఁడుగానుండఁగూడదనియుఁ దోడియుపాధ్యాయుని ఆవలవేచియుండునట్లు చేయరాదనియు నేర్పాటుచేసికొని తనకు సాగునుగదాయని సాగునుపాధ్యాయుఁడు తోడియుపాధ్యాఁడు ఆవలవేచియుండినను గూడ నియమితకాలముకంటె హెచ్చుగా నొకతరగతిలో నిలుచుచుండుట దుర్మతము.

మతమును మతగ్రంథములను బత్రికలను విమర్శించుటకుఁబూర్వము మానవనాగరికాగ్రేసర చక్రవర్తి శిఖామణులు శ్రీనాయుఁడుగారు మున్నగు వివేకనిధులగు నాగరికులు మతముంగూర్చి చెప్పువిషయముల బాగుగా గ్రహించుకొని యాపై సద్విమర్శనములఁ గావింతురుగాక.

*

# జీవన్మతమేది?

[విజయనగరమునందలి 'ప్రోగ్రెసివ్‌యూనియను' అనుసభవారుచేసిన వార్షికోత్సవసమయమున సభాధ్యక్షతను వహించిచెప్పినవాక్యములు.]

ఇప్పుడు మనదేశమునంగల మతములలో నేదినిక్కమైన జీవన్మతమో మనము తెలిసికొనవలసియున్నది. ఏమనఁ దానుజీవించి యుండినంగదా మన కుజ్జీవనమును గలిగింపఁ గలుగును. ఇక్కాలమున మనదేశమునందు హిందూమతము, బౌద్ధమతము, క్రీస్తుమతము, మహమ్మదీయమతము, బ్రహ్మసమాజమతము మున్నగుమతములు కలవుగానివానిలో ముఖ్యముగా నెత్తుకొనందగినవి హిందూమతము క్రీస్తుమతము, బ్రహ్మసమాజమతమునై యున్నవి. ఏమనఁ బూర్తిగా బౌద్ధాదిమతములు హిందూమతములో నైక్యమునందినిర్వాణముచెందియున్నవి. మహమ్మదీయమతమును వ్యాప్తిలేక మృతప్రాయమైయున్నదనిలోకమునకు బాగుగాఁ దెలియవచ్చుచున్నది. పరికించిచూడఁ గ్రీస్తుమతమును బ్రహ్మసమాజమతమును గూడనవసానదశయందే యున్నవిగాని యైనను మొండిప్రాణము కలవగుటచే నింకను జీవించియున్నట్లు తదవలంబకులకుఁ గొంతవఱకుఁ గాన్పించుచున్నవి. కాన హిందూమతమును గూర్చియును క్రీస్తుమతమును గూర్చియు బ్రహ్మసమాజముంగూర్చియు ముచ్చటించుకొం

దము. జీవన్మృతమనఁగా నెప్పుడు సజీవమైయుండుటయేకాక సదాజీవించియుండునదియని భావము. జీవన్మృతలక్షణము లంగ్లూర్పిమాక్సుమూలరు దొరవారిట్లు వ్రాసియున్నారు.

" A religion which is not able thus to grow and live with us as we grow and live is dead already. Definite and unvarying uniformity so far from being a sign of honesty and life is always a sign of dishonesty and death. Every religion, if it is to be a bond of union between the wise and the foolish, the old and the young must be pliant, must be high and deep and broad, bearing all things, believing all things hoping all things, enduring all things The more it is so the greater its vitality, the greater the strength and warmth of its embrace.

(మనమేరీతిని అభివృద్ధిని నందుచు జీవించియుందుమో యారీతిని నభివృద్ధి నందుచు జీవింపజాలని మతము ఇదివఱకే గతించినదగుచున్నది. నిశ్చితమై మార్పుచెందని యేకవిధ్యము యోగ్యతాలక్షణమును జీవలక్షణమునగుటకు మాఱుగా నెప్పుడును నయోగ్యతాలక్షణమును మృతలక్షణమును నగుచున్నది. ప్రతిమతమును- అజ్ఞులను ప్రాజ్ఞులను వృద్ధులను బాలురను నేకీభవింపఁజేయు సంధానముగా నుండవలయు నెడ నయ్యది సులభసాధ్యమును గంభీరమును, నున్నతమును, విశాలములనైయున్నియంశములం గలిగియున్నిటిని నమ్మి యున్నిటిని నభిలషించి యున్నిటిని సహించి నిలువగలదియై

యుండవలెను. అది యెంత యీవిధముగా నుండిన నంత దానిచైతన్యాతిశయము గానవచ్చుచుండును, అంత దాని యవలంబన బలపరాక్రమములు విలసిల్లుచుండును)

పై దానినిబట్టి జీవన్మతమునకుండవలసిన లక్షణములులో తైయును సులభసాధ్యమగుట ఉన్నతమైయును విశాలమై యుండుట యన్నిటిని నమ్ముచు నన్నిటిని సహించుచు నుండుట యని తేలుచున్నది. ఈలక్షణములన్నియును నేమత మునందుఁ గలవని వెలుగాఁ జెప్పనక్కఱలేదు. ఈ లక్షణములు క్రీస్తుమతమునందుగాని బ్రహ్మసమాజ మతమునందుగాని లేవని బాలుఁడైనను దెలిసికొనంగలఁడు. ఒక్క హిందూమతము మాత్రమే యీలక్షణములన్నిటిని గలిగి యున్నదని నిష్కళంక హృదయులెల్లరు నమ్మకపోరు. ఏమన—

సులభసాధ్యమును నున్నతమునుగూడనైయుండి యజ్ఞులకుఁ బ్రాజ్ఞులకు సరిపడుట.

క్రీస్తుమత మహమ్మదీయమతాదులు అజ్ఞులకు మాత్రమే యక్కఱకువచ్చునవి గాని ప్రాజ్ఞులకుఁ బనికివచ్చునవి కావు. అయామతములందు నజ్ఞులకు సాధ్యమగు భక్తిమార్గము కొంతగలదుగాని ప్రాజ్ఞులుకోరు జ్ఞానమార్గము లేదు భక్తిమార్గమైనను విగ్రహారాధనాది సులభోపాయాదులు లేకపోవుట చేతనయ్యావి పూర్తిగా నజ్ఞులకును వినియోగించునవికావు.అంతియకాక క్రీస్తుమతాదులుధర్మవైశాల్యము లేక

సంకుచిత మార్గము కలవై యున్నవి. క్రీస్తుమతముంగూర్చి మాక్సమూలరు దొరవారే యిట్లువ్రాయించి యున్నారు:-

" It was because attempts were made from very early times to narrow and stiffen the outward signs and expressions of our faith to put narrow dogma in the place of trust and love. That the Christian Church has often lost those who might have been its best defenders and that the religion of Church has almost ceased to be what before all things, it was meant to be a rel igion world-wide love and charity"

(మన మతబాహ్య చిహ్నములను సంకుచితములును గఠినములు జేయుటకైయును భక్తివిశ్వాసముల స్థానమున సంకుచిత ధర్మములను బెట్టుటకును మొదటినుండియు ప్రయత్నింపఁ బడియుండుటచేత క్రీస్తుమతమునుండి దాని యుత్తమసంరక్షకులుగా నుండఁదగినవారు కూడ విముఖులైనారు. క్రీస్తుమతము మొదటఁ దలఁచినరీతిగఁ బ్రేమాస్పదమును ధర్మనిలయమునై జగదేకమతము గాక క్షీణించినది.)

శాటర్డేరివ్యూ (Tne Saturday Rcview) అనుపత్రిక క్రీస్తుమతమును గూర్చి యిట్లు వ్రాయుచున్నది:—

"In the presence ot the sceintific religions Brahmanism, Buddhism, Judaism and Muhammadanism it has signally failed, and there is no prospect of an eventual victory."

(శాస్త్రసమ్మతములగు హిందూమతము, బౌద్ధమతము, యూదమతము, మహమ్మదీయమతము, ముందఱ నియ్యది (క్రీస్తుమతము) విశేషాపజయము నందినది. ఇఁక జయము పొందు జాడలులేవు.)

మఱియును నింగ్లీషువారిలో గొప్పవిద్వాంసుఁడును ప్రసిద్ధుఁడును నగు లెస్లీస్టీవెను (Mr. Leslie Stephen) అనునాతఁడు క్రీస్తుమతమును గూర్చి యిట్లు వ్రాసియున్నాఁడు:—

"It has only existed during a relatively brief period of the whole Hisotory of the race, and that only among a small minority; it has broken up into numerous and utterly discordant sections, it has decayed as knowledge has increased; and a vast majority of the race has got on very well without it."

(క్రీస్తుమతము మానవచారిత్రములో మిక్కిలి తక్కువ కాలము జీవించియున్నది. అందులోను మిక్కిలి తక్కువప్రజలలో మాత్రమున్నది. అయ్యది కేవల పరస్పరవిరుద్ధములగు బహుశాఖలుగా విడిపోయినది. జ్ఞానాభివృద్ధి కలిగినకొలఁది యది నశించిపోయినది.)

ఎడింబరో కళాశాలలో ప్రొఫెసరు ఫ్లింటు అను మతబోధకుఁడైన విద్వాంసుఁడు 1887 సంవత్సరమున చేసిన యుపన్యాసములోఁ గ్రీస్తుమతమునుగూర్చి యిట్లుచెప్పియున్నాఁడు.

**"Its gains from among educated Brahmins, Buddhists and Mohammadans are few and slight; its losses**

from among scientists and thinkers of Europe are serious. It is a far more urgent problem at present how to keep the leaders of thought in Germany, France, and Britain, Christians than how to make those of Turkey, India and China, Christians, for we are certainly much more rapidly losing the former than gaining the latter."

(విద్యావంతులైన బ్రాహ్మణులలో నుండియు బౌద్ధుల లో నుండియు మహమ్మదీయులలో నుండియుఁ గ్రీస్తుమత మునకుఁ గలుగులాభము మిక్కిలితక్కువ. యూరపుదేశము లోని జ్ఞానులు శాస్త్రజ్ఞులు నగు వారిలోనుండి యీమతము నకుఁ గలుగుచున్న నష్టముమిక్కిలి హెచ్చు. కాన నిప్పుడా లోచనీయాంశమే దన తురుష్కదేశము హిందూదేశము చీ నాదేశమునందుఁ గలవారినెట్లు క్రీస్తుమతస్థులను జేయఁగ లమను దానికంటె జర్మని ఫ్రాంసు ఇంగ్లాండు మున్నగు ప శ్చిమ దేశములందలి జ్ఞానుల నెట్లు క్రైస్తవులుగా నుంచఁగ లమనునది యెక్కుడాలోచనీ యాంశముగా నున్నది. ఎందు చేతనన ఇతర దేశములలోనుండి మనకుఁగలుగులాభముకంటె మనదేశములందలి వారిలోనినష్టమే యెక్కుడుగానున్నది)

మిష్టరు మోర్టన్ ఫుల్లరటన్ (Mr. Mortonfullerton) అ నుపండితుఁడు క్రీస్తుమతమునుగూర్చి యిట్లువ్రాసియున్నాఁడు

" In both countries (i.e,, England and America) there is very little of the actual spirit of Christianity.

Jesus is the most discussed, but the least understood person in history ”

(ఉభయదేశములందును ననఁగా ఇంగ్లాండునందును అమెరికాయందును నిక్కమైన క్రీస్తుమతవిశేషము లేనేలేదు క్రీస్తునుగూర్చి చాలచర్చగలదు. ఇంకనునీ పురుషుని గూర్చియెవరును బాగుగానెఱుఁగరు)

క్రీస్తుమతముయొక్కగతి యీరీతినున్నది. దీనిజన్మదేశమగుపాలస్తైనుదేశములోనిది పూర్తిగా నశించిపోయినది. ఇదికొంతకాలము చాల విజృంభణము నందుచువచ్చినయూరపునందును అమెరికాయందును గూడఁ బైనఁజెప్పినరీతిగానశించిపోవుచున్నది. కావున నిది మృతప్రాయమే.

పై వాక్యములన్నిటినిబట్టి లోకమునలో జ్ఞానమెక్కువయైనకొలఁది క్రీస్తుమతమునందు లోకులకు (అజ్ఞులకును ప్రాజ్ఞులకునుగూడ) నమ్మకము తగ్గిపోవుచున్నదని తేలుచున్నదికదా. ఇందులకుఁ గారణము మాకృస్వమూలరుదొరవారు చెప్పిన జీవలక్షణము లిందులేకపోవుటయే. విగ్రహారాధనాదికము లేకపోవుటచే నజ్ఞులకిది సులభసాధ్యము(pliant) కాదు. లోతుగల వేదాంతము లేకపోవుటచే ప్రాజ్ఞులకు రుచింపదు. కాన నశించుచున్నది.

ఇఁక బ్రహ్మసమాజముంగూర్చి ముచ్చటించుకొందము. ఈ బ్రహ్మసమాజమనునది మూడుపాళ్ళు క్రీస్తుమతవికారమైయున్నదిగాన క్రీస్తుమతమునకుఁ బట్టినగతియే దీనికినిఁ

ట్టుచున్నది. ఇది యును క్రమక్రమముగా నశించుచున్నది. దీనికత్యల్పకాలములోనే యాయువునిండిపోయినది అవసానదశ సమీపించినది. క్రీస్తుమతము జీవించినంత కాలముజీవించు భాగ్యమైన దీనికిఁ బట్టలేదు.

బ్రహ్మసమాజమతమున కవసానకాలము సమీపించినదని నేను చెప్పుచున్నట్లుభ్రమింపవలదు. బ్రహ్మసమాజమునకు ప్రధానాచార్యులుగా నుండిన శ్రీపండిత శివనాథశాస్త్రిగారీయట్లు చెప్పియున్నారు. ఈ నడుమ కలకత్తాపురమున జరిగిన బ్రహ్మసమాజపు వార్షికోత్సవసమయమున పండితశివనాథశాస్త్రిగారే చదివినపత్రికవలన నీవిషయమంతయుఁ దేలుచున్నది వీరీపత్రికలోఁ బ్రారంభమునందువలె నిప్పుడు చదువుకొన్నవారెవరును బ్రహ్మసమాజములోఁ గలియుటలేదనియుఁ గలియకుండుటయేగాక దానినుండి విముఖులగుచున్నారనియు మున్ను తాముపన్యాసముల నిచ్చుచువచ్చిన తావుల వినవచ్చుజనములో నిప్పుడాఱవపాలైన వచ్చుటలేదనియుఁ గడువిచారముతో సెలవిచ్చిరి. ఈ మతమిట్లుక్షీణదశనందుటకుఁ గల ముఖ్యకారణములఁ గూడ వారుచూపియుండిరి. విగ్రహారాధనాదికము లేకపోవుటచేత సామాన్యజనులు బ్రహ్మసమాజము నవలంబించుట లేదని శివనాథశాస్త్రిగారే నొక్కివక్కాణించి యున్నారు. తమసమాజస్థితింగూర్చి శివనాథశాస్త్రిగారు వ్రాసినవాక్యములఁ గొన్నింటి మీయెదుటఁ బెట్టుచున్నాఁడను:—

"They (Hindus) see that religionhas not entered into our domestic & social lives as it ought to do. Brahmo families live before their eyes as if they had none to look up to & adore; they find theists living as if they were atheists; as if they were worshippers of mammon & the followers of fashion only, like any other body of worldly men and women even daily thanks giving and prayer is neglected in many of our houses...No wonder that even our educated men should turn away in disgust from our high spiritual pretensions."

[వారు (హిందువులు) మతము మన గృహముల లోను సాంఘికమార్గములలోను వలసినంత ప్రవేశింపలేదని కనిపెట్టియున్నారు. వారికన్నులయెదుట బ్రాహ్మ సామాజికవు కుటుంబములు తెలిసికొని పూజింపవలసినదే లేనట్లు నటించుచున్నవి. ఈయాస్తికులునాస్తికులుగా నున్నట్లువారు గనుగొనినారు. వీరికిని నితరైహికప్రజలకు వలెనే శృంగారమే ప్రధానమని యెంచుచున్నారు. మనయిండ్లలోఁ జాలభాగము నిత్యప్రార్థనములును వందన సమర్పణములును గూడనుపేక్షింపఁబడుచున్నవి. మనలోని విద్యాధికులు గూడ మననుండి విముఖులగుట వింతకాదు]

బ్రహ్మ సమాజ మీరీతిగా క్షీణతనందుటకుఁ గలకారణము ఉన్నతమగు వేదాంతముగాని సులభమగు విగ్రహారాధనము గానిలేకపోవుటయే. ఈమతముసులభము (pliant) మ-

గాదు గాంభీర్యోన్నతులు (High and deep) కలదియునుగాదు కాన క్షీణించిపోవుచున్నది.

వీరికున్నత వేదాంతము లేనట్లుగా బ్రాహ్మ సామాజికులే యంగీకరించి యున్నారు. సత్యవాదినిలో నిట్లు వ్రాయఁబడి యున్నది:---

"India has had Dwaita, Adwaita, Visistadwaita and other systems of philosophy, systems so clearly worked out that they have become the wonder of the world... what is then the definite faith that we offer to our brethern? what is the philosophy of our faith?"

(హిందూదేశములో ద్వైతాద్వైత విశిష్టాద్వైతాది వేదాంతములుగలవు. అయ్యవి ప్రపంచములో మిక్కిలిఅద్భుతమగు క్రమముగలవియై యున్నవి...... వానికి బదులుగా మనము మనసోదరులకొసంగు భక్తియేది? వేదాంతమేది?)

కాన బ్రహ్మసమాజము నశించుచున్నది. ఇందుగూర్చి శివనాథశాస్త్రిగారి వాక్యములనే యిటనిచ్చుచున్నాఁడను:—

"The Brahmo Samaj has neglected the masses and has mostly confined its attention to the educated classes but the question is—is it making any notable progress amongst those educated few! This is the question to which I beg to draw your attention this evening.'

\+ + + + +

"Let me bring together some signs that indicate that the theistic cause is daily losing its grounds in the estimation of the educated classes.

(బ్రహ్మసమాజము జనసామాన్యమును నుపేక్షాభావముతోఁ జూచివిద్యానిధుల మీదనే కన్నువైచియున్నది. కాని యిప్పుడు విచారింపవలసిన యంశమేదన—ఆకొద్ది పాటి విద్యానిధులలో నైననిది లెక్కింపఁ దగినయభివృద్ధిఁపందినదా యనునదియైయున్నది. ఈసాయంకాలమున నేను మిమ్ముగమనింపఁగోరు నంశమదియే)

\+ \+ \+ \+ \+ \+

("ఆస్తికమతము (బ్రహ్మసమాజమతము) విద్యానిధుల దృష్టిలోఁ గ్రమక్రమముగా క్షీణదశనందుచున్నదని చూపు సూచనముల నేను ఇటఁ బెట్టుచున్నాను")

వీరి యూహాలును సంకుచితములే కాని విశాలములు కావు. శివనాథశాస్త్రిగారిట్లువ్రాసియున్నారు. "The sectarian narrowness and unbrotherliness that we have manifested towards each other."

కాన బ్రహ్మసమాజమును నవసానదశకు వచ్చుచున్నదనుటకు సందియము లేదు.

పై వాక్యములన్నిటినిబట్టి క్రీస్తుమత బ్రహ్మసమాజ మతాదులు సామాన్యజనుల కక్కఱకువచ్చు సాధారణమార్గములు కాని ప్రాజ్ఞులకక్కఱకువచ్చు నున్నత మార్గములను

గాని కలిగియుండకపోవుటచే నుభయులకును గాక లోలో క్షీణించుచున్నవని తెలిసికొంటిమిగాన నీవిషయముం గూర్చి యిఁక హిందూమతమును విచారింతము.

హిందూమతమునందు సత్యవాదినిలోఁ దెల్పినరీతిగాలోకైకాద్భుతమై ప్రాజ్ఞులకు మనశ్శాంతిని గలిగించు వేదాంతము (జ్ఞానమార్గము)ను సామాన్యజనుల కక్కఱకువచ్చు స్థూలమార్గములగు విగ్రహారాధనాదికములును గూడఁ గలవు. హిందువుల విగ్రహారాధనము పరదేశస్థుల విగ్రహారాధనమువలె నర్థశూన్యము కాదు. సూక్ష్మమై ప్రాజ్ఞుల కానందమును గలిగించు వేదాంతము స్థూలమై యజ్ఞులకుఁగూడ గోచరమగునట్లు విగ్రహరూపమున మనపెద్దలా వేదాంతమునే బోధించియుండిరి, కావున మన హిందూదేశము నందలి జనులెల్లరు స్థూలసూక్ష్మమార్గములచే దివ్యజ్ఞానమును సంపాదించుకొనినారు.

**హిందూదేశమందలి సామాన్యజనులు ఇతరదేశములందలి సామాన్యజనులు,**

బ్రాహ్మసామాజికాగ్రగణ్యులగు శివనాథశాస్త్రిగారు తమమతము జనసామాన్యము నుపేక్షించుచున్నదని నొక్కి వ్రాసియే యున్నారుగదా. ఇఁక క్రైస్తవ దేశములందలి జనసామాన్యము యొక్కగతి యెట్లున్నది హిందూదేశము నందలి జనసామాన్యము యొక్క స్థితి యెట్లున్నదని విచారించుకొనవలెను. పురాణవిద్య నాఘ్రాణించిన వారిలోఁ బలువురు క్రైస్తవులు విశాలహృదయులై తమమతమును విచ్ఛ

లవిడిగా లోకమున వెదచల్లుచున్నారనియు నందుమూలము చే క్రైస్తవదేశమునందున్న జనసామాన్యము విశేషజ్ఞానసంపన్నమై యున్నదనియు హిందూమతస్థులు సంకుచితహృదయులై తమ మతమును బహిరంగపఱుపక దాచుటచే నిప్పటి క్రిందిజాతులు జ్ఞానశూన్యములై యున్నవనియు భ్రమపడుచున్నారు. ఇది వట్టిభ్రమ. ఈదేశపుపెద్దలే విశాలహృదయులై యుత్తమఘనమతము నెట్లుబోధించిన జనసామాన్యమునకుఁగూడ బోధపడునో యట్టి సులభోపాయములచే లోక సామాన్యమునకు బాగుగా బోధించి యున్నారు. ఇప్పటి పండితంమన్యులు కొందఱు కృతఘ్నులై యూరక మనపెద్దల నిందించుచున్నారు. జనసామాన్యముం గూర్చి పండిత శివనాథశాస్త్రిగా రేమివ్రాయుచున్నారో గనుఁడు.

The Hındus are a proverbially relgious people. *The manner in which religion has filtered down to the masses, to the lowest strata of society, is very remarkable* Stand by the side of the man who is tilling the ground with his Plough, or the poor cobbler mending your shoes and begin some conversation which drives at the fundamental truths of the religion and you are almost surer to meet with the observation "yes sir every thing happens according to the will of one sitting on high; what has been fore-ordained by him must come to pass, what are we? we are nothing life itself is vanity and so on." What a contrast does this present to the state of thinks existing

in western countries There in spite of wide-spread and ever-active systems of public ministry of religion, there are vast masses of men and women, belonging to the classes of the working poor, whom these public offices of religion do not touch, and who are drunken, disorderly, brutish and sensual; far below the level of the ordinary Indian workman."

(సర్వసాధారణముగా హిందువులెల్లరు మతప్రధానులనునది లోకోక్తియైయున్నది. సంఘములో నధమాధముల వఱకును గూడ జనసామాన్యములోనికి మతజ్ఞానమును వ్యాపింపజేసిన క్రమము మిక్కిలి వర్ణనీయముగానున్నది. నాగలితో భూమిని దున్నుకొను మానిసికడగాని మీ చెప్పులుకుట్టు బీదమాదిగవానికడగాని మీరునిలిచి యొకింతప్రసంగించిచూతురేని ఆప్రసంగము మతమునకు మూలకందములగు సత్యధర్మములలోనికిదిగును. అప్పుడు తప్పక వారు మీతో నీక్రింది వాక్యములఁ జెప్పుదురు:—

"అవునయ్యా' పైనున్న వానియాజ్ఞానుసారముగా సర్వమును జరుగును. అతఁడేర్పరచినది జరిగితీరును. మనమెవరము? మనతెక్కలేదు. ఈబ్రతుకేమిథ్య" అనిఈరీతిగా వాండ్రు భాషింతురు. పశ్చిమదేశములందున్న స్థితికిని దీనికిని ఎంతయో వ్యత్యాసముకలదు. అచ్చటమతబోధ యెంతహెచ్చుగను సదా చురుకుగను జేయఁబడుచుండినను ఈమతబోధలు దగ్గరచేరని బీదపనివాండ్ర స్త్రీపురుష సమూహములు చాలకలవు వారెల్లరు త్రాగిమత్తెక్కి, పశుప్రాయులై యిం

ద్విజులలోలున్నై యుందురు. ఇచ్చటి సాధారణపు వనివానిస్థితి కంటె నచ్చటి వాండ్రస్థితిమిక్కిలి తక్కువగా నుండును)

రావుబహద్దర్ వీరేశలింగముపంతులవారీక్రిందివాక్యము లను వ్రాయించియున్నారు:—

"ఇతర విషయములందు (విగ్రహారాధనము కాక) మన లోని పామరులు కొందరు విగ్రహారాధనలేని జాతులవారిలో ని పామరులకంటె జ్ఞానాధికులైయుండుటయు, మఱికొంద లు వారికంటె జ్ఞానహీనులుగా నుండ కుండుటయు, మన ము స్వానుభవమువలన నెఱిగియున్నాము."

హిందూపత్రికలో నిట్లు వ్రాయబడియున్నది.

"Foreigners make amost lamentable mistake when they suppose that the so-called lower classes in India are on the same level of thoughtless brutality that they find prevalent among corresponding sections of the people in other lands."

(పరదేశస్థులు తమతమ దేశములందలి పామరు లెంత జ్ఞానహీనులై పశుప్రాయులైయున్నారో యంతేజ్ఞానహీను లు పశుప్రాయులై హిందూదేశమునందలి పామరులుకూడ నున్నారని చాలా పొరపడుచున్నారు)

బాబు సురేంద్రనాథముకర్జిగారిట్లు వ్రాసియున్నారు:—

"Mentally and spiritually the average Bangalee is any day eqnal to a dozen John. Bull. Centuries of worship with the unusual amount of spirituality has

**resulted** in making **him** more **and more mentally and spiritually** powerful **than** physically."

(ప్రజ్ఞానవిజ్ఞానములు రెండిటియందును గూడ వంగదేశమందలి యొక్క సామాన్యమానవునితోఁ గూడ నెప్పటికిని నొక పుంజెడింగ్లీషువారునుగూడ సమానము కాఁజాలరు. శతసహస్రవర్షములనుండి వచ్చుచున్న యధ్యాత్మవిద్య వానినుభయజ్ఞానఘనుని చేసినది)

ఈరీతిగాఁ బ్రామాణ్యవాక్యముల నిచ్చుచుఁబోయినయెడల వేనవేలుకలవు. క్రైస్తవులే యిందులకంగీకరించియున్నారు.

ఆధ్యాత్మిక హిందూమతము (Philosophic Hinduism) అను గ్రంథములో క్రైస్తవ మతబోధకులే ఇట్లు వ్రాసియున్నారు.

"There is no sharp line of demarcation between Popular and Philosophic Hinduism. They blend into each other. Some combine the too. Even the common people are leavened, more or less, with some of the notions of philosophic Hinduism."

(లౌకిక హిందూమతమునకు నాధ్యాత్మిక హిందూమతమునకు నెన్నఁదగిన హద్దేదియునులేదు. ఒకదానిలో నొకటికలసి యున్నవి. కొంద ఉభయమును గలిపి వేయుదురు. పామరజనులుకూడ, చాలభాగము, ఆధ్యాత్మిక హిందూమతధర్మముల నెఱింగిన వారలై యున్నారు.

"So one may go into any Hindu village and ask the first peasant that he meets who God is, and he will to a certainty, receive the answer. *Jo balta hai wohi hai;* that which speaks that same is he."

(ఎవ్వరైన హిందూదేశపుపల్లెలకుఁ బోయి తమకుఁ దారసించిన యేకాపునునైనను దేవుఁడెవరు అని ప్రశ్నించినచో వాఁడు రూఢిగా నెవనినుండి వాక్కు పుట్టుచున్నదో వాఁడు అనిసమాధానము చెప్పును.)

ఇంతయేల మిక్కిలి హీనులని చెప్పఁబడిన మాలలనుగూర్చి పండితశివనాథ శాస్త్రిగారు వ్రాసినది. వినియున్నారు గదా మఱియు వీరింగూర్చి ప్రొఫెసరుకాల్డువెల్లు దొరవారు వ్రాసినది వినుఁడు:—

"As for the paraiyas and this lower castes generally in the more civilised districts of the country they are Hindus by religion, like the rest of the community. The Brahman and the paraiyas equally worship Siva and Vishnu and therefore are equally Hindus."

ఇఁక క్రీస్తుమత మన్ననో యూదియొకభక్తుని చారిత్రముం గూర్చిన మతమే యైనను గూడ పశ్చిమదేశమునందలి పామరులు చాలభాగమామతమేమో యెఱుంగక పోవుటయే గాక క్రైస్తవరో గూడ నెఱుంగరు. ఒకక్రీస్తుమతబోధకుఁడొకప్పుడు ఇంగ్లాండులోని బడికి నొకదానికిఁబోయి యచటివిద్యార్థుల క్రీస్తెప్పుడు చని పోయి నాఁడని యడుగఁగా వారెవ్వరును సమాధానము చెప్పలేక పోయిరి. అప్పుడా

గ్రామ మందలి పెద్దల నాప్రశ్నయే వేయఁగా వారు "మేము బీదవారలమగుటచే వార్తాపత్రికలను దెప్పించుకొనుట లేదు. అందుమూలముచే క్రీస్తెప్పుడు చనిపోయెనో చెప్పఁజాలమని సమాధానముచెప్పిరి. ఆగ్రామస్థులు క్రీస్తనువాడు ఆకాలమందలి ఇంగ్లాండుమంత్రియో సేనానియో మఱియేయుద్యోగస్థుఁడో యని తలంచి యట్టి సమాధానమ నిచ్చిరి. దీనివలన క్రీస్తుయెవరోకూడ సామాన్యజనులెఱుంగరని తెలుచున్నది. ఆర్యులారా! హిందూదేశము నందలి మాలలలో జ్ఞానులుకూడఁ గలరుసుఁడీ. వారినిమనవారు ఋషులనుగాఁ బరిగణించుచున్నారు సుఁడీ!

జీవన్మృతము కలిగియుండుటయేకాక స్థిరత (Enduring state) కలిగియుండవలెననిగదా మాక్స్మూలరుదొరవారు సెలవిచ్చిరి ఇఁక నీస్థిరతను గూర్చి ముచ్చటించుకొందము. ఇటదొరవారువ్రాసిన "Endure" అనుధాతువునకు రెండర్థములుకలవు. ఇది యకర్మకమయినప్పుడు స్థిరముగా నిలుచుటయని యర్థమగును. సకర్మకమయినప్పుడు సహించుటయని యర్థమగునుగాన మనమీ రెండర్థములనుఁగూడ దీసికొందము.

### చిరకాలమునిలచిన మతమేది?

లోక మందఱును నాకాల గోపాలమును బహుకాలము నుండి హిందూమతము వెలసియున్నదనియు దానిముందు క్రీస్తుమతాదుల నిన్నమొన్నఁ బుట్టినవానినిగాఁ దెల్పవలసి

యుండుననియు నిశ్శంకముగా నంగీకరింతురుకదా. ఊరకచి రకాలమునుండి భూమిపై నిలిచియుండుట మాత్రము కాదు. ఎన్ని ముట్టడులు వచ్చినను జెక్కుచెదరక నిలిచియుండవలెను. ఈధర్మములొక్క హిందూమతమునందుదక్క మఱియేయి తర మతమునందును లేవు.

కాలవిషయములో బ్రహ్మసమాజముపుట్టి యొక శతాబ్దమైన గాలేదు: క్రీస్తుమతముపుట్టి రెండుసహస్రాబ్దము లైననుగాలేదు. లెస్లీస్టీవెన్ అను [Mr. Leslie Stephen] పాశ్చాత్యపండితుఁ డిట్లు క్రిస్తుమతముం గూర్చి వ్రాసియున్నాఁడు:---

"It has only existed during a relatively brief period of the whole history of the race, and then only among a small minorty,"

[ఇతరమతములతో నెంచిచూచినభూమిపై దీనియునికిమిక్కిలితక్కువ. అందులోనుమిక్కిలి తక్కువజనులచే నవలంబింపఁబడినది]

ఇది నవీనమతమేయైనను నితరమతములతోఁ బోరు కలిగినప్పుడు నిలువఁ గలిగినదాయున నదియును లేదు. ఘనమతములు లేనికిరాత దేశములలో నిది యెంతవ్యాపించినను నుత్తమమతములు గలచోట తానే పరాజయము నందుచువచ్చినది. ఇందునుగూర్చి క్రైస్తవులే 'స్థిరవార విమర్శ' (Saturday Review) అనుపత్రికలో నిట్లువ్రాసికొనియున్నారు:—

"In the presence of the Scientific religions-Brahmanism Buddhism, Judaism & Muhammadanism—It has signally failed and there is no prospect of an eventual victory"

(శాస్త్రీయమతములగు హిందూమతము, బౌద్ధమతము, యూదమతము, మహమ్మదీయమతముముందఱనిది పరాజయమును బూర్తిగానందినది. ఇఁక నిదిజయమందు నాశయును లేదు.)

బ్రహ్మసమాజమతము నిన్నపుట్టినదనుటకు సందియమించుకయును లేదుగదా. ఇది యితరమతముల దెబ్బతగుల నక్కఱలేకయే వానిఘాటినిగనియే క్షీణింపఁజొచ్చినది. ఇట్లనూహించే నేననుచున్నానని భ్రమింపవలదు. బ్రాహ్మసామాజికాగ్రగణ్యులగు శివనాథశాస్త్రులవారీనడుమ కలకత్తాపురమున నిచ్చిన యుపన్యాసమే యీయర్థమును బోధచేయుచున్నది: ఇక్కాలంబునఁ దమబ్రహ్మసమాజముతగ్గిపోవుటకు శివనాథశాస్త్రిగారాఱేడు కారణముల నిచ్చియుండిరి. అందులో వారుచెప్పిన ఆఱవ కారణము ఈక్రిందిదైయున్నది.

"Next come the growth and development of such reactionary organisations as the Theosophical Society or Ramakristna mission."

(దివ్యజ్ఞానసమాజము రామకృష్ణమఠము నను పునరుజ్జీవకమతములు బయలువెడలుట తరువాతికారణమైయున్నది.

దివ్యజ్ఞానసమాజమును రామకృష్ణమఠమును బయలువె డలుటచేతనే తమ బ్రహ్మసమాజమతము తగ్గిపోయినదం ట. మఱియును శివనాథశాస్త్రిగారు వీనినిగూర్చియే యిట్లు వ్రాయించియున్నారు.

"So many of our educated men, who but for these associations would have looked to the Brahmo Samaj for a way of deliverance, are turning away from it."

(ముక్తికై బ్రహ్మసమాజమతములోఁ జేరఁదగువారు ప లువురీ దివ్యజ్ఞాన సమాజమును రామకృష్ణమఠమును బయ లు వెడలుటచే దీనినుండి విముఖులై పోవుచున్నారు)

లోకజ్ఞానముగల యోగ్యులెల్లరును దివ్యజ్ఞానసమాజము గాని రామకృష్ణమఠముగాని బ్రహ్మసమాజమతమును ము ట్టడించి దానినణఁచివేయఁ బ్రయత్నము చేయుటలేదని యె ఱుంగుదురుగదా. ఇఁకదీనివృద్ధి బ్రహ్మసమాజముయొక్క క్షీణతకుఁ గారణమెట్లయినది? ఏఘన మతిమును లేనియెడల నీబ్రహ్మసమాజము ప్రకాశించును. మఱియొక మతమున్న యెడల నిదియడఁగుటుననఁగా నీబ్రహ్మసమాజమునందు గలసార మంతవిశేషముగా నున్నదనుటయే.

హిందూమత మట్టిదికాదు. పరమతములెన్ని విజృంభించి తన్నుముట్టడించినను నిత్యాదిమతెంత వన్నెకెక్కుచున్నది.ఒ కప్రక్కనుండి ఖడ్గమును జేఁబూని మహమ్మదీయమతమును

నిఁక నొకచక్కనుండి శతఘ్నిని జేఁబూని క్రీస్తుమతమును మఱి యొకవైపునుండి యంతశ్శత్రుత్వము వహించి బ్రహ్మసమాజమును మఱియితర మతములనేకములును నీ హిందూమతమును ముట్టడించి పట్టిపల్లార్పఁ బ్రయత్నించుచుండినను నియ్యది చెక్కుచెదఱక దినదినాభివృద్ధి నంది అమెరికా యింగ్లాండు మున్నగు దేశములందుఁ గూడ వ్యాపించుచున్నది. హిందూమతమునందలి యీవిశేషముంగూర్చి రామేశచంద్రదత్తుగారిట్లు వ్రాయించియున్నారు.

"But in these popular and interesting accounts of the Hindu religion and customs we often miss the under-currrent of thought and philosophy which unites and holds together the people of a vast continent like India and which has enabled them to resist every outside influence, Greek or Persion, Moslem or Christian for thousands of years. For it may be truly said that in India alone we see the faiths and traditions of the long past still unbroken and still instinct with life and vitality The ancient faiths of Egypt Babylon are now things of the past and the religion of anicient Greeece and Rome leaves only in poetry and art.........Among the Hindus only the link between the present and the ancient past remains unbroken."

దీనివలన గ్రీకులును పారశీకులును ముసలిమానులును క్రైస్తవులు నెందఱు పైనుండి ముట్టడించినను గూడ నాఁడ నుండి యిప్పటివఱకు నొక్క హిందూమతముమాత్రమే ధ్రు

ధజీవముకలదై యున్నదని తెలుచున్నది. "హిందూదేశము నందుమాత్రమే చిరకాలమునుండి మతములు మతకథలు చెక్కుచెదరక యిప్పటికిని ప్రాణయుతములై జీవరసముక లిగి ప్రకాశించుచున్నవి. ఈజిప్తుదేశపు పూర్వ మతమును బాబిలోను పురాతనమతమును నిప్పుడు పూర్వవృత్తాంతము లైనవి. గ్రీసునందు రోమునందుగల చిరంతన మతములు గ్రంధస్థములుమాత్రమైయున్నవి. హిందువులందుమాత్రమే భూతవర్తమానములకు సంబంధమువిడిపోకుండ నొక్కరీతిగా వచ్చుచున్నది." అని విద్యానిధులగు రామేశదత్తుగారు పై వాక్యములలో సెలవిచ్చిరికదా. కాన జీవన్మతమొక్క హిందూమతమే.

మతసహనము.

ఇక సహనముంగూర్చి ముచ్చటించుకొందము. ఏమన:- సహనము సత్యస్థితి, ఘనదార్ఢ్యము కలచోటులందు మాత్రముండును. బలహీనమై యసత్యస్థితి కలతావుల సహనముండనేరదు. సహనముగల మతమేదన, హిందూమతమే. మతియొక్కటిలేదని చెప్పవచ్చును. ఇందునుగూర్చి రామమోహనరాయులవారిట్లు వ్రాయించియున్నారు:—

"It is well known to the whole world that no people on earth are more tolerant than the Hindus, who believe all men to be equally within the reach of Divine beneficience, which embraces the good of every religious sect and denomination."

(ప్రపంచమంతలోను హిందువులను మించిన సహనబుద్ధి కలవారు లేరనునది సుప్రసిద్ధమై యున్నది. వీరు దైవానుగ్రహమునకు నందఱు సమాన పాత్రులని నమ్ముదురు. ఇయ్యది సర్వమతములందలి మంచిని గలిగియున్నది.)

మాక్సుమూలరు దొరవారు హిందువులనుండి గ్రహింపవలసిన ధర్మములలో సహన మొకటి యని యీక్రింది వాక్యములలోఁ దెలిపియున్నారు

"Though turning in the forum and not in the forest, we may yet learn to agree to differ with our neighbour to love those who hate us on account of our religious contradictions, are at all events unlearn to hate and persecute those whose own convictions, whose hopes and fears, nay, even whose moral principles differ from our own."

దీనివలన క్రైస్తువులం దీసహనబుద్ధి లేదనియు హిందువులనుండి నేర్చికొనవలయుననియుఁ దెలుచున్నది.

నెయిబూహార్ (Neibuhr) అను నతఁడిట్లు వ్రాసియున్నాఁడు.

'The Indians are really the most tolerant nation.

[నిక్కముగా హిందువులు మిక్కిలి సహనముగల జాతి.]

మూనియర్ విలియమ్సు దొరవా రిట్లు వ్రాయించి యున్నారు.

'For Vaishnavism is, like Buddhism, the most tolerant of systems.'

(బౌద్ధమతమువలెనె వైష్ణవమతము మిక్కిలి సహానము గల మతము )

ఇట వైష్ణవమతమనఁగా శుద్ధరామానుజీయము మాత్రము కాదు. హిందూమతమనియే భావము.

అబ్బెడూబోయి మతసహానముంగూర్చి మాటలాడుచు నీక్రిందివాక్యములను లిఖించియున్నాఁడు.

"When I had to build or restore a church, it was very often from Brahmins that I obtained the site and the necessary materials."

(నేనేదైన క్రైస్తవ దేవాలయము కట్టింపఁబోయినఁదరుచుగా బ్రాహ్మణులేస్థలమును నితరసామగ్రిల నిచ్చుచుండెడివారు)

' But to return to the matter in hand, many people have attributed to narrowmindedness and intolerance the excessive care which Brahmins take to exclude strangers from their temples and religious ceremonies. For my part; I think that their only motive is to secure themselves from the approach of men who from the way in which they live, and from the clothes which they wear, are in their eyes in a perpetual state of defilement."

(తమయాలయములలోనికి తమకర్మములలోనికి యూరపియనుల రానీయకుండ బ్రాహ్మణులు జాగ్రత పడుటంగని పలువురు వారు (బ్రాహ్మణులు) అల్పబుద్ధులును మతసహానము లేనివారనియుఁ దలంచుచున్నారు. నడతనుబట్టి

యు శేషభాషలనుబట్టియును నెవరిని నపవిత్రులనుగా వారు తలంచుచున్నారో వారినిమాత్రమే తమయాలయములలోనికి రానీకుండ జాగ్రత్తపడుటయే వారియుద్దేశమని నా తలంపు.)

పవిత్రులైనవారిని బరులనుగూడ రానిచ్చుటకు బ్రాహ్మణుల కభ్యంతరము లేదని దొరవారితలంపు. అందులకొక యుదాహరణమును గూడ వారిచ్చిరి. అదియేదియన:—

"On such occasions the Brahmins themselves have sometimes invited me to enter their temple, being satisfied as to my manner of living and conduct."

(అట్టిసమయములో నానడతంగని తృప్తినంది బ్రాహ్మణులే నన్నుం దమయాలయములలోనికి రావలయునని కోరుకొనెడివారు)

హిందువులు యూరపియనులయందుం గనిపెట్టిన యపవిత్రతనుగూర్చి డూబోయిదొరవారే యిట్లు వ్రాసియున్నారు.

"How indeed, could he feel well disposed towards Europeans when he sees them give way without shame or remorse to drunkenness, which to him is a most disgusting of vices...How can he respect Europeans when he sees their wives on terms of the most intimate familiarity with their husbands, being equally intemperate and eating drinking. laughing and joking with other men and above all, dancing with them &c."

ఈవిషయమై యిన్ని ప్రమాణములేల ఈవలసివచ్చినద
న, హిందువులందు సమానము కలదనినంతన సహింపలేని
సోదరులు కొందఱు మనదేశమున నీనడుమ బయలువెడలిరి.
వీరే బ్రహ్మసమాజపుసోదరులు. లోకమునకంతకును వీరొ
క్కరు మాత్రమే హిందువులందును సమానబుద్ధి లేదని చె
ప్పఁబ్రయత్నములను జేయుచున్నారు. ఇట్లనుటచే బ్రాహ్మ
సామాజికు లెల్లరు నీపిచ్చి తలంపుకలవారైయున్నారని త
లంపవలదు. బ్రహ్మసమాజమునకు మూలపురుషులని చెప్పం
బడు రామమోహనరాయులవారు హిందువులసమానముంగూ
ర్చివ్రాసినవాక్యరత్నముల మొదటఁ జెప్పియేయున్నాను. ఇఁ
క దీనికి వ్యతిరేకముగాఁ జెప్పఁ బ్రయత్నించుచున్న బ్రాహ్మ
సామాజికులెవరన నధువాతన బ్రాహ్మసామాజిక సోదరుల
లో నొకకొందఱు. వీరిబ్రహ్మసమాజమునకు నేతత్సామా
జికులుకానిహిందువులు చేసినసాహాయ్యమునకుమితిలేదు. ఇం
దునుగూర్చి శివనాథశాస్త్రిగారిట్లువ్రాయించియున్నారు:—

"Formerly even those amongst our educated men who did not make common cause with us, would freely give in aid of our funds, would gladly make contributions on the occasions of our anniversary festivals and so forth sometimes bearing the principle shares of expenses, incurred for taking our preachers to different stations in the mofussil, but now in many stations that pecuniary aid has largely fallen off."

(ఇదివఱకు మనమతములోఁ జేరకున్నను మనదేశమందలి విద్యానిధులు స్వేచ్ఛగా మనకు మూలధనము నిచ్చియు మనవార్షికోత్సవాది యుత్సవములకు సాహాయ్య మొసఁగియుఁ జాలతోడగుచుండెడివారు. మఱియు నొకప్పుడు కర్చ్యులలోఁ జాలభాగమువారే వహించుచుండెడివారు. ఆకర్చులన్నియో మనమతబోధకగు కర్చులు; కాని యిప్పుడా సాహాయ్యము చాలతగ్గిపోయినది.)

ఈవార్తవలన హిందువులు బ్రహ్మసమాజమతము వ్యాపించుట కభ్యంతర పెట్టక పోవుటయేకాక దాని వ్యాపనమునకు ధనసాహాయ్యమునుగూడ నొసంగెడువారని తెలుచున్నదిగదా. ఇది వీరిసహానబుద్ధిని వేనోళ్ళఁ బ్రకటించు నదిగ లేదా ?

హిందువులనుండి యీరీతిగా మహోపకారము నందుచుండిన బ్రాహ్మ సామాజికులన్నియో యామేలునంతను మరచిపోయి క్రైస్తవులతోఁగలసి హిందువులు తలపెట్టిన ఘనకార్యముల కెల్ల నడ్డువచ్చుచున్నారు. హిందువులు తమలో దాము తమసంఘమును బాగుచేసికొనుటకుఁ బ్రయత్నించుచుండినారన వీరికిఁ గడుపుమంట. వీరు కాని నోర్వఁజాలరు. ఈవాక్యముల నే ననుటలేదు. నాయట్టిసామాన్యులెవ్వరును నుడువుట లేదు. అరిషడ్వర్గమును జయించినసన్న్యాసియై తనజీవితమునంతను లోకోద్ధరణార్థమై ధారవోసిన వివేకానందస్వామి యీవాక్యములనొక్కి వక్కాణించియు

న్నాఁడు. ఆవాక్యముల నీ క్రింద నిచ్చుచున్నాఁడను:—

"There are others, again, who have their own axes to grind and if anything arises in a country which prevents the grinding of their own axes, their hearts burn, any amount of hatred comes out and they do not know what to do. What harm to the Christian missionary that the Hindus are trying to cleanse their own houses? What injury will it do to the Brahma samaj and other reform bodies that the Hindus are trying their best to reform themselves? Why should they stand in opposition? Why should they be the greatest enemies of these movements? Why? I ask. It seems to me their jealousies are so bitter that no why or how can be asked there.'

(హిందువులు తమకొంపలఁ దాము బాగుచేసికొనఁ బ్రయత్నించిన క్రైస్తవుల కేమిహాని? హిందువులు తమసంస్కారము తాముచేసికొన శక్తికొలఁది పాటుపడిన దాన బ్రాహ్మసామాజికుల కేమిచిక్కు? వీరడ్డు రానేల? ఈయుద్యమములకు వీరు గర్భశత్రువులుగానేల? ఏలయని యడుగుచున్నాను. వారి యసూయయు వారి ద్వేషభావమును ఎందుకోఁ జెప్పరానంత క్రూరముగా నున్న వని నేతలఁచెదను.)

ఇందులకొక ఉదాహరణమును గూడనిచ్చెదను. మాయూరవాస్తవ్యులలో నగ్రగణ్యులగు మ॥ రా॥ రా॥ కృత్తివెంటి

పేరాజు పంతులుగారు ఔదార్యము మెఱయువేల కొలఁదిధన మును వెచ్చించి యొక దేశీయపాఠశాలను స్థాపింపఁబోవుచుండఁగా దానికెట్లయిన విఘాతములు గలిగింపవలెనని మనక్రైస్తవసోదరులును విశేషించిబ్రాహ్మసామాజిక సోదరులును విశ్వప్రయత్నములను జేసిరి. ఇట్టివనేకములు కలవు.

### అన్నిధర్మములును గలిగియుండుట.

## Bearing all things.

ఇఁక మతమునకుండవలసిన ధర్మము లన్నిటిని గలిగియున్న మతమేదో విచారింతము. అనాదినుండియున్న సహనముగల జీవన్మతమగుటచే నొక్క హిందూమతము మాత్రమే సర్వధర్మములును గలిగియున్నది. కాన విచారించిచూచిన నన్నిమతములునునిందున్నవి. ఇందునుగూర్చి వివేకానందస్వామి యిట్లు వ్రాసియున్నాఁడు:—

"My religion is one of which the Bhagavatgeeta is the offshoot, Buddhism a rebel child and Christianity is a patchy imitation."

(భగవద్గీత దేనిమొలకయైయున్నదో బౌద్ధమతము దేని దుండగపుత్రికయైయున్నదో క్రీస్తుమతము దేనియతుకులమారి యనుకృతియైయున్నదో యట్టిది నామతమయియున్నది.)

హిందూమతమునుగూర్చి మోనియరు విలియమ్సుదొరవారిట్లు వ్రాయించియున్నారు:—

"It is based on the idea of universal receptivity. It has ever aimed at accomodating itself to circumstances and has carried on the process of adaptation through more than three thousand years. It has first borne with and then, so to speak, swallowed, digested and assimilated something from all creeds, or like a vast hospitable mansion, it has opened its doors to all comers, it has not refused a welcome to applicants of every grade from the highest, to the lowest, if only willing to acknowledge the Spiritual Headship of the Brahmans and adopt caste rules."

(ఇది సమస్త మతధర్మములను గలిగి మహాసత్రమువలె నున్నదని దీనితాత్పర్యము.)

ఇప్పుడిప్పుడు బ్రాహ్మసమాజికులు గూడఁ దమది యుపనిషన్మతమనియే చెప్పుకొనఁ బ్రయత్నించుచున్నారు. ఇప్పుడిప్పుడననేల యందురేనిఁ గొంతకాలము తమది క్రీస్తుమతమనుకొనుటయే ఘనత యని వీరు తలంచుచుండిరి. ఇందును గూర్చి శివనాథశాస్త్రిగారిట్లు వ్రాసియుండిరి:—

"In point of fact, we have shown more leaning to Christ and Christianity than to Eastern ideals; some of us going so far as to call themselves disciples of Jesus'.

వాస్తవముచే మనము పూర్వపరమావధులకంటె క్రీస్తుపైనను క్రీస్తుమతముపైనను నెక్కువగా నొరిగియు

న్నాము. మనలోఁగొందఱు మిముక్రీస్తుశిష్యులమని చెప్పికొనునంతవఱకును వచ్చియుండిరి.)

కానహిందూమతమే జీవన్మతముకాని మఱియొకటి కాదని నొక్కి చెప్పవచ్చును. ఇప్పుడు క్రైస్తవమతబోధకులు కూడ వేదాంతమునే శరణుచొచ్చుచున్నారు. బ్రహ్మసమాజము వారుకూడ నుపనిషత్తులనే యాధారముగా చేసికొనుచున్నారు. ఇది లోకమంతట వ్యాపించుచున్నది. ఇంక నొకవిశేషము. దీనివ్యాప్తికై కాంతాకనకములు మూలకారణము లగుటలేదు. రాజసతామసములు ప్రధానకందము లగుటలేదు. సహజముగాఁ దనయందున్న జీవరసబలమునుబట్టి యిది లోకమునందంతటను వ్యాపించుచున్నది. దీని నొకవటవృక్షముతో మోనియరు విలియమ్సు దొరవారు బాగుగాఁ బోల్చియున్నారు. ఆవాక్యముల నీక్రింద నిచ్చుచున్నాఁడను.

"Yet Hinduism is continually growing within itself. In its tenacity of life and power of expansion it may be compared to the sacred banian-tree, whose thousand ramifications, often issuing from apparently lifeless stems, find their way into walls, undermine old buildings or themselves descend to the ground, take root in the soil, and form resh centres of growth and vitality."

(అయినను హిందూమతము తనలోఁ గ్రమక్రమాభివృద్ధి నందుచునే యున్నది. గట్టిప్రాణముకలిగియుండుటలోను విస్త

రించు వటుత్వము కలిగియుండుటలోను శాఖోపశాఖలుగా వ్యాపించి పైచూపునకు నిర్జీవముగాఁ గాన్పించు కొమ్మల నుండి తరుచుగా నూడల విడచి గోడలు మేడలు నాక్రమించి భూమిలోఁ బొదుకొని జీవాభివృద్ధులుగల పలునూతన వృక్షములుగా నేర్పడుటలో పవిత్రమైన వటవృక్షముతో బోల్పవచ్చును.)

కాన మోక్షమూలరు భట్టాచార్యులవారు సెలవిచ్చిన జీవన్మృత లక్షణములన్నియు నొక్క హిందూమతము నందు మాత్రమే పట్టినవి.

## మతముయొక్కయావశ్యకత.

"లోకములో మనుష్యప్రవృత్తికి సమస్తవిషయముల యందును యథార్థజ్ఞాన మేప్రకారముగా నావశ్యకమో యాదేప్రకారముగా మతవిషయమునందును నిశ్చయజ్ఞానసంపాదనము అత్యంతావశ్యకము."

అనియునాయాసంబుగ శ్రుతులను దిరస్కరించి వైచినట్టియు షడ్దర్శనముల నవలీలగా ఖండించి వైచినట్టియు రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులవారు లోకో

పకారార్థమై వ్రాసిన తమ "యుపన్యాస మంజరి" యందు వ్రాసియున్నారు-ఇంతియే కాక:—

"తక్కిన సమస్తవిషయముల యందును స్వానుభవమును బుద్ధిని మనమెట్లుపయోగింతుమో మత విషయంబుల యందుఁగూడ నిజమును గనుఁగొనుటకై మన యనుభవమును బుద్ధినితప్పక యుపయోగింప వలెను"

అని 'హిందూమతముల' నుశీర్షికగల యుపన్యాసమునందు వేదాదు లధమమగు శబ్దప్రమాణము లగుటవలన వాని ననుభవ విరుద్ధముగా నమ్మఁగూడదనియు స్వబుద్ధినిబట్టి కూడఁ జూచుకొనవలెననియు సెలవిచ్చియున్నారు.

ఇది మంచియుపదేశము. కావునవారు మనవిషయము నఁబడిన శ్రమకుఁ గృతజ్ఞులమై వారిచేఖండించి వేయఁబడిన మనశ్రుతిస్మృతి పురాణేతిహాసాదులఁ గొంచెము సేపటుంచి మనమనుగడకై వారు వ్రాసిపెట్టిన యుపన్యాసములఁ జదువుకొనవలసిన యవసరముగలిగినది.

వారి యుపన్యాసముల యందలి విషయములు వారికొకవేళ ననుభవాయత్తములే యైనను మనకుమఱల శబ్దప్రమాణమే యగునుగావున, వారు సెలవిచ్చినరీతి నంధపరంపరగా వానిఁ బ్రమాణములుగాఁ గొనక మన యనుభవమును బుద్ధినిఁగూడ నుపయోగించి చూచుకొనవలెను గావున వారి 'యుపన్యాసమంజరి' నిఁ బరిశీలించి చూచి నాకుఁ గలిగిన యభిప్రాయముల నా బాగును నితరుల బాగునుఁ గూడ గోరి

చదువరులచే విమర్శింపఁ బడుటకై ప్రకటించు చున్న వాఁడ- ముందు మొదటి యుపన్యాసమగు ‘మతము యొక్కయావశ్యకము’ అనుదాని యుపయోగమును గూర్చి చర్చింతము.

లోకములో మనుజునిఁ బాప కార్యములనుండి మరల్చి సత్కార్యములఁ జేయించువానిలో నగ్రగణ్యము మతమనియు నదిలేకున్న సదా పాపకార్యములనుండి మనుజులు విముఖులు గాఁజాలరనియుఁ జెప్పి;--

“అదితక్కినవానివలె ఆకాలమున సంభవించు నష్టములను మాత్రమునుచూపక పాపకార్యములను జేసినభగవంతుని యాగ్రహమునకు పాత్రమగుటవలన పరలోకమునసంభవించెడి ఘోరనరకబాధలనువిప్పిచూపి పాపమునుండి మరలించును”

అని పంతులవారు సెలవిచ్చిరి.

కావున మనము పాపులముగాక యోగ్యులముగాఁ జాతుమేనిఁ దప్పక మతము కలవారమయి యుండవలెను. ఆమతమైనను ఘోరనరక బాధలవిప్పిచూపునదియైయుండవలెను అట్లుగాకున్నఁ బాపములనుండి మరలించు పరాపవాదభయము నష్టభయము మనస్సాక్షిబోధయును నితరసాధనములతోఁ దుల్యమయినఁగాక యధమమయి నిరర్థకమై పోవును. కాఁబట్టి ఘోరనరకబాధల విప్పిచూపునను వాక్యమును జ్ఞాపకముంచుకొని యట్టిమతమునకై మనము ప్రయత్నింపవలె

ను. అట్టిమతమేది ? యనిన నెవరు దీనిని బోధించిరో వారి మతమే యైయుండును గావునఁ బంతులవారిమతమునఁ బరలోకమునందుఁ బాపులకుఁగలుగు ఘోరనరకబాధలేవా ? యట్టివి యెచట విప్పిచూపఁబడినవా కొంచెము చూచుకొనవలసిన యవసరము కలిగినదిగాన వారి ' యుపన్యాసమంజరి' లోని ' పాపశిక్షణ ' మను నుపన్యాసమున నీ విషయములుండి తీరవలయును గావున దానిఁ బరిశీలింతము;—

అందు, పరలోక మున్నదా ? లేదా ? యని శంకచేసికొని:—

" పుణ్య కార్యములను చేసిన వారికొక విధమయిన యానందమును పాపకార్యమును చేసిన వారికింకొక విధమయిన సంతాపమునుగలిగి యీ లోకములోనే శిక్షయగుచుండలేదాయని యెవ్వరైన నడిగినచో, బొత్తిగా లేదనలేనుగాని తగినంత శిక్షకలుగుచున్నదని మాత్రము నేనొప్పుకోజాలను. ఈలోకములో పాపాత్ములు కొందఱు చిరసౌఖ్యమునే యనుభవించుచుండఁగా మనము చూచుచున్నాము; పుణ్యాత్ములుకొందఱు సౌఖ్యమును పొందకుండుటయు మనమెఱిగియున్నాము. భగవంతుఁడు నిష్పక్షపాతియైనందున తప్పిదమునకుఁ దగినదండనమును చేయక విడిచిపెట్టఁడని మనకుఁ దెలియును గనుకను, దుర్మార్గులకందఱకు ఈ లోకములో తగినంత శిక్ష కలుగకుండుట మనము కన్నులార చూచుచున్నాము గనుకను, పుణ్యాత్ములకు మేలును పాపాత్ములకు కీడును గలి

గడి పరలోకమొకటి యుండకతీరదని మనము నిశ్చయింపవ-
లసియున్నది.”

అని పరలోకమును సాధించియున్నారు. కావున నీవిషయమున మన బుద్ధినుపయోగించి చూచుకొనవలయును. పాపులకిహమునందే సంతాపము కలుగుచుండి యోగ్యులకు సంతోషము కలుగుచుండిననిఁక పరలోక మక్కఱలేదని దీనివలనదేలుచున్నదిగదా. ఇఁకపరమునెట్లు సాధించిరి? (1) పాపాత్ములందఱు కష్టములనేయనుభవింపక సుఖముల నందుచుండుటయు, యోగ్యులు సుఖములనే పొందక దుఃఖములఁ గూడఁబడుచుండుటను (2) పాపాత్ములిచటనే దుఃఖముల నందుచున్నను నవిచాలకుంటను వరమవసరమని చెప్పిరి. ఇవి రెండును వరముకలదని స్థాపించుసాధనములు. ఇవి చెడిన బరమే లేకపోవును. కాని యివి నిలువనఁజాలవు. ఏలయన (1) ఇచట నూరక పాపులు కొందఱు సుఖపడుచున్నారనియును సుకృతులుఁ గొందఱు కష్టపడుచున్నారనియుఁ జెప్పిన సుఖంతులవారే ‘నీతి’ నిఁ గూర్చిన యుపన్యాసమున నిట్లు వ్రాసియున్నారు. దీనిని చిత్తగింపుఁడు:—

“ నీతిగలవాఁడే యీశ్వరానుగ్రహమునకు పాత్రుఁడయి యుభయ లోకములయందును మితిమీరిన సౌఖ్యములననుభవించును; ఎవ్వఁడైన నొకవేళ నీతినివిడిచి ధనార్జనము చేసినను, అట్టిధనమువలన నాతనికంతగా సుఖముగలుగదు; తానాధనమును గడించిన మార్గము తలపునకు వారినపుడెల్ల

నుమనస్సున నొకవిధమయిన విచారమును బుట్టించి యంత రాత్మ బాధించుచుండును యావజ్జీవమునునీతివిడువక వర్తించువాఁడొక్కఁడే లోకములో నిక్కమయిన సౌఖ్యమునను భవించును. తక్కినవారందఱును పయికిసుఖపడుచున్న వారి వలెఁ గానిపించుచున్నను మనసులోపల నిశ్చలసౌఖ్యమునను భవించువారుమాత్రముకారు.''

అని సెలవిచ్చియున్నారు మఱియును—

“దుర్మార్గుఁడు పరుల నన్యాయము చేసియు, కల్లలాడియు, హింసించియు సంపాదించిన ధనమును సుఖముగా ననుభవింప నేరఁడు, అతనిమనస్సెప్పుడును దుర్మార్గముగా ధనార్జనము చేసితివని దూషించి బాధించు చుండును, ఆమనోవిచారమును రాత్రులాతనికి నిద్రపట్టనీయదు; నిద్రపట్టునపుడు కలలోసహితము చేసిననేరములేవచ్చుచుండును; పగలు సహితము నొంటరిగానున్నప్పుడునుతీరిక గలిగియున్నప్పుడును అతఁడుతన దుష్కార్యములు తలఁపునఁబొడిచివ్యసనముగానుండును;*** సన్మార్గుఁడొకవేళ నీలోకమునందరిద్రుఁడుగాను అదృష్టహీనుఁడుగాను ఉన్నను, ధర్మదేవత యాతని మనసున కాపురముండి దుఃఖోపశమనము చేయుచుండును ***సంతోషము తృప్తియును గలుగుచుండును.''

అని “సాధువర్తన” మను దానియందును బొందుపఱచియున్నారు. కాఁబట్టి యొకవేళ గొందఱు పాపాత్ములు సుఖపడుచున్నట్లుగాన్పించినను దీనినిఁబట్టి యది పై కట్లతో

చుటయేకాని నిజముగా లోపలఁగష్టపడుచునే యుందురని స్పష్టమగుచున్నది.

అట్లనే సుజనులు కొందఱు కష్టపడుచున్నారనఁబైకట్లు తోఁచుటయేకాని మనసునందుసత్యముగా నానందమందుచునే యున్నారనవలయునుగావున పాపులందఱు నిహామునసే నిజముగాఁ గష్టపడుచున్నారనియు సుజనులు సత్యముగా సుఖపడుచునే యున్నారనియు వాక్యములవలనఁ దేలిపై వాక్యము పూర్వపక్షమగుచున్నది- విప్రతిషేధమందుఁ బర వాక్యము బలీయమగుట లోకన్యాయము- కాఁబట్టి మొదటివాక్యముకన్నఁ బరిశీలకతయెక్కుడైన తరువాత వ్రాసినయీవాక్యములే బలీయములు కావున మొదటిదానివలన లాభములేదు- ఇందువలన మొదటియుక్తినశించినది. (2)కాననిఁక దుర్మార్గులందఱును గష్టములఁ బొందుచున్ననుఁ దగినంత శిక్షను బొందుటలేదుగనుక పరలోకమవసరమనుకొనవలెను. అట్లనుటకును వీలులేదు పంతులవారు "తగినంత శిక్షకలుగుచున్నదని మాత్రము నేనొప్పుకోఁజాలను" అని వ్రాయుట కాధారమేదియుఁ గానరాకున్నది- అదిగాక యుపన్యాసమునందంతటను, "మనము" "మనము" అని వ్రాసియిట్టిచోట్ల "నేను" అనియహంభావము బంతులవారు వహించుటకుఁ గారణము తెలియకున్నది. వారితాత్పర్యము, ఈ విషయంబున నితరులు తమతోనేకీభవింపరని కాఁబోలు-అదిసత్యమే-ఈపాపమునకింత శిక్షయని ప్రమాణ మె

ఱుంగని మనము, పాపులిలోకమందుఁ బొందు శిక్షతగినంత లేదని యెట్లుచెప్పఁగలము! కాబట్టి యీ సాహసవాక్యము పంతులవారు మాత్రమేయనఁదగిన దైయున్నది. వారయిన నునిది చాలదని యెట్లుచెప్పిరో తెలియకున్నది. తెలియకపో వుటయేమి? తెలియుచునేయున్నది. వారొప్పుకొనఁ జాలక పోవుటకుఁ గారణమున్నది. పరముకలదని స్థాపించు భార ముమీఁదఁబెట్టుకొనినవారే పాపులకుఁదగిన శిక్షయిచటనేయ గుచున్నదందురేనిఁబరముగతియేమి? కావున వారట్లనవలసిన దేకానిమనము మాత్రము దానిసంధ పరంపరగా నంగీక రింపక మనబుద్ధిని అనుభవమునుఁ బట్టి పరిశీలించి చూచుకొ నవలెను. లోకములోనాత్మాయాసముకన్నను, నాత్మానంద ము కన్నను మించిన కష్టసుఖములు లేవనిపంతులవారే వ లుచోట్ల వ్రాసియున్నారు. మనయనుభవమును నట్లనేయు న్నది- వానినిఁబట్టి చూడఁగాఁ బై శిక్షయే గొప్పదని తోఁ చుచున్నది- అంతకన్న నెక్కుడు శిక్షయైన నది యతికూ్రర మైపోవును- అదియు బంతులవారి యుక్తికి భంగకారణమే. పంతులవారు పునర్జన్మమునుఁగూర్చి వ్రాసిన యుపన్యాస ములో మొదటియుక్తిలో దేవుఁడు పరమదయాళుఁడనియుఁ గఠినశిక్షల విధించువాఁడు కాఁడనియుఁ జెప్పఁబడియున్నదిక దా- పంతులవారుచెప్పిన యీశ్వరుని కరుణాళుత్వముఁ బట్టి చూచినను, అపరిమిత బుద్ధి సంపదనుఁ బట్టి పరిశీలించినను నింతకన్న నెక్కుడుశిక్ష విధించునని యెవరికినితోఁచదే! పం

తులవారికి మాత్ర మెట్లు తోఁచినదో తెలియకున్నది- కావున రెండవయుక్తికూడ నడచినది- పరలోకమువలని ప్రయోజనము శూన్య మగుటను నడికలదనుట కవకాశమే చిక్కుటలేదు.

అయ్యయో? ఘోరనరక బాధల విప్పిచూపుటమాట యుటుండ మొదటికే మోసమువచ్చినది!

పోనిందు వాదము కొఱకైనం బరలోక మున్నదనియుంగీకరింతము. అయిననుఁ బంతులవారి యుపన్యాసముల నమ్ముకొనిన లాభములేదు. వాఁ:—

"మనకు పరలోకమున శిక్షకలుగునని యాఢిగాఁ దెలిసియున్నను, మనమిటువంటి శిక్షను పొందుదుమనిగాని యిట్టి చోటనే యనుభవింతుమని గాని తెలిసికొనుటకు శక్తులము కాము"

అని స్పష్టముగా వ్రాసియున్నారు. మేలు! ఘోరనరక బాధలేవి? వాని విప్పిచూపుట యెక్కడ!? అట్టిఘోరనరక బాధల విప్పిచూపకున్న నదిమతము కాదుగదా! దానివలని ప్రయోజనమం లేదుగదా! మనమీవిషయమంను దెలిసికొనఁజాలమనఁగా మనమతమం దీనినివిప్పిచూప లేదన్నమాటయేకదా- అట్టిదిగాకున్న నీక మతమంవలని ప్రయోజనమేదనూ!! మొదట మతమం ఘోరనరక బాధల విప్పిచూపునని యెట్లు వ్రాసిరో? ఇదిపరస్పరవిరుద్ధమంకాదా? మం౦

దైన [illegible]మతము ఘోరనరకబాధల విప్పిచూపునేమో యనుకొందమనిన నాయాశయు నీమాటచే నూడినది.

మిత్రులారా! పంతులవారు చెప్పినట్లు ఘోరనరకబాధల విప్పిచూపు మతమావశ్యకమైనయెడలఁ బంతులవారి వేదములనఁగా నుపన్యాసములను నమ్మఁగొందుమేని "ఉక్కుతోకపట్టుకొని గోదావరినీదుటకుఁ" బ్రయత్నించువారమగుదుము. కాన, పంతులవారి యభీష్టమును గూడదీర్చునదియై దివ్యమగు మన పురాణమతమునకే మఱలవలయుఁదు. అందునీపాపమునకీనరకబాధయని స్పష్టముగా విప్పి చూపఁబడి యున్నది. అవియన్నియు ఘోరములైయున్నవి. కావునబంతులవారు చెప్పినహితబోధ మనసునందుంచుకొని పురాణములనేసదా చదువుకొనుచుండుఁడు. ఏలయన ఘోరనరకబాధల విప్పిచూపునవి యాగ్రంధములేకాని మఱియొకటికాదు.

మఱియునీ యుపన్యాసమున నవసరము మాలిన మాటలనేకములు కలవు. వానినన్నిటిని విమర్శింప నవసరములేదు. కాననింతటితో నీయుపన్యాసమును వదలి దీనితో సంబంధముగల 'పాపశిక్షణ' మను నుపన్యాసము గూర్చిముందుముచ్చటించుకొందము.

పాపభీతిని బుట్టించుటలో హిందూమతమును మించిన మతముమఱొండులేదు. పాపచింతనములనుండి తొలగించి భక్తులయినవారిని భక్తిరసప్రవాహములో నోలలాడించుట

లో హిందూమతమును మించినది మఱొకటిలేదు. చిత్తశుద్ధి గలిగి భక్తితో నారయువారికి జ్ఞాన సూర్యప్రభా సాహాయ్యము నిచ్చువానిలో హిందూమతమును మించినది మఱియొక టిలేదు.

# హిందూమతమును దానిధర్మములును.

ఈనడుమ రాజమహేంద్రవరములోఁ గొందఱు తాము శూరత్వము మెఱయ యజ్ఞోపవీత విసర్జనోత్సవము గావించుటయగాక రావుబహదర్ కందుకూరి వీరేశలింగము పంతులుగారంతటి వానిచేఁ నెట్టట్లోతియించి జయభేరి వాయించుచున్న సరిక్రొత్త దినములలో మతసంస్కారాదులం గూర్చి యీపురమున నొకసభ గావింపఁబడినదనియు నాడు శ్రీన్యాయపతి సుబ్బారావుపంతులవారు హిందూ సంఘమును బాగు చేయఁదలంచినవారు హిందూమతసంఘములను విడువక సంఘమునందేయుండి తగుసంస్కారముల గావింపవలెననియు హిందూమత ధర్మములలో ముఖ్యములగు కర్మయోగమును బునర్జన్మమును నంగీకరింపక పరమతధర్మములతో నిండియున్న బ్రహ్మసమాజమతము హిందూమతము

కానేరదనియు నీనడుమ హిందూజన సంస్కర్తల మనిపిం చు కొనఁదలఁచినవారు కొందఱు స్వమతధర్మములను విడిచి పరమతమని చెప్పందగిన బ్రహ్మసమాజమునఁ బ్రవేశించుట చేఁ దమ పూర్వికులకుఁ జాలభంగమును దెచ్చికొనిరనియు నొక్క వక్కాణించిరఁట.

అందుపై రావుబహాదర్ వీరేశలింగము పంతులవారు లేచి (1) "హిందూ" శబ్దమును మనపూర్వులు వాడియుం డలేదనియు దానిని నిందావాక్యముగా నుత్తరదేశస్థులు పరిగ ణింతురనియుఁ బూర్వపు ఋషులు బ్రహ్మమును గొలుచు చుండెడివారు కాన బ్రహ్మసమాజమతమే యీదేశపు మత మనియు (2) కర్మబంధము నంగీకరించునెడల వరిపంచాది నుండెడివారే కర్మమును జేయుటచే వారికాజన్మాదులు వ చ్చినవను ప్రశ్నవచ్చినఁ దగుసమాధాన ముండనేరదుగాన కర్మవాద మంగీకరింపఁదగినది కాదనియు (3) వేదము లందెచటను బునర్జన్మమునుగూర్చి ముచ్చటింపఁబడియుం డలేదు గాన నదిమనమతమునకు ముఖ్యము కాదనియు నం తియెకాక కర్మబంధమును బునర్జన్మమునుగూడ నంగీక రించుస్థితికి బ్రాహ్మసామాజికులును వచ్చుచున్నారనియు త మసహాజాపాత రమణీయోక్తులతో ముచ్చటించిరఁట. కాన నీవిషయములంగూర్చి చర్చించుట మనకిప్పుడవసరమైనది.

## హిందూసంజ్ఞంగూర్చి.

మనదేశమునకు హిందూ దేశమనియు మనమతమునకు హిందూమతమనియు సంజ్ఞ యిప్పుడందఱిచేతను విపులముగవాడఁబడుచున్నది. ఏరావుబహాదర్ గారిప్పుడీసంజ్ఞ మనకుఁ జెల్లఁగూడదని సెలవిచ్చిరోయారావుబహాదరువారే తమసొంతపావనహస్తములతో, దమశతాధికగ్రంథములలో "హిందూదేశాభివృద్ధిమార్గము" -"హిందూ మహాజనులయుపేక్ష" "హిందూమతములు" మున్నగుశీర్షికలక్రింద పెద్దపెద్దవ్యాసములను వ్రాసియున్నారు. "హిందువుడైనను మహమ్మదీయుఁడైనను క్రైస్తవుఁడైనను (సం ౩-పుట 186) అని యితరమతస్థులకంటె భిన్నులనుగా మనలంగూర్చి చెప్పవలసివచ్చినప్పుడు "హిందువుఁడు" అనివాడియుండిరి. మఱియును "హిందూమతములు" అను వ్యాసమున నుపనిషత్తుల నాధారముచేసికొని వ్రాయఁబడిన న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంసా, వేదాంతములను షట్శాస్త్రములనుగూర్చి వానిననుసరించియున్న యద్వైత, విశిష్టాద్వైత, ద్వైతములను గూర్చియు మాత్రమువీరు ముచ్చటించియుండిరి. ఇవియే హిందూమతములని (అనగా మనమతములని) యిప్పటికి వీరితాత్పర్యము. హిందూమతములలో బ్రహ్మసమాజ మతమును వీరు చేర్చియుండలేదు. ఈహిందూమతము (ఉపనిషన్మతము)ల సారమును శ్రీపంతులవారీ క్రిందిరీతి నిచ్చియున్నారు.

“ ఈచెప్పిన షణ్మతములవారును గూడ ఆత్మ నిత్యమనియు, ఇంద్రియ గోచరములగు వస్తువులకు మూలాధారములయిన యణువులు నిత్యములనియు, ఆత్మకు దేహసంబంధమున్నప్పుడు మాత్రము జ్ఞానాదిశక్తు లుండుననియు శరీరముతో జేరుటవలన నాత్మకుబంధముకలిగి శుభాశుభ కర్మలఫలము ననుభవింపవలసి వచ్చుననియు, పుణ్యపాప ఫలానుభవము స్వర్గనరకములయందలి సుఖదుఃఖములతోఁ దీఱ నీళ్ళు పోయినతరువాత కుండనంటియుండు పాచివలెనిలిచియుండుననియు, దానిననుభవించుటకై జీవుఁడు మరలమరల జన్మము లెత్తవలసియుండుననియు, అన్నివిధములయినకర్మలును జీవులకు బంధహేతువులై జన్మపరంపరను గలిగించును గనుక మోక్షమునపేక్షించువాఁడు శుభాశుభకర్మములను రోసి కాంచనమునందును కాష్ఠమునందును పుత్రునియందును శత్రునియందును సమబుద్ధిగలిగి దేనినంటించుకొనక మెలగవలయుననియు చెప్పుచున్నారు” ఈరీతిగా శ్రీవంతులవారు స్వహస్తములతోడ నుపనిషన్మతసారమయిన హిందూమతము యొక్క ముఖ్యోద్దేశమిదియని వ్రాయించి యుండియును గూడ మరల నిప్పుడు కేవలమును వాగ్వాదము నిమిత్తమై మనమతము హిందూమతము కాదనియు మనవారు బ్రహ్మమునుగొలిచెడివారుగాన బ్రహ్మమతస్థులనియుఁ బునర్జన్మమును గూర్చి వేదములందెచ్చటను దెల్పఁబడియుండ లేదనియు నేల భాషింతురో తెలియకున్నది. ఇట్టివాదము లితరులు చేసిన

"కువాద" మనియు "వృథావాగ్వాదమ" నియు నేమేమో పంతులవారు తిట్టిపోయుదురుకాని యిప్పుడా మార్గమును దామే యవలంబించిరి. శ్రీ న్యాపతి సుబ్బారావుపంతులవారు మనమతమునకు "హిందూ" సంజ్ఞయే యుత్తమమైన సంజ్ఞయని చెప్పియుండలేదు. దేనినిప్పుడందఱును హిందూ మతమనుచున్నారో దానింగూర్చి యుచ్చటించిరి. కాన నిట "హిందూ" సంజ్ఞంగూర్చి చర్చతోనేమి ప్రయోజనమున్నది.

## హిందూమతము ఒంటెత్తుతనమును గలిగించునదియా?

శ్రీపండితశివనాథశాస్త్రిగారు మొన్ననీనడుమ చెప్పినరీతిగా మనబ్రాహ్మసామాజిక సోదరులు మనహిందూమతధర్మములు మున్నగువానిని బాగుగాఁ దెలిసికొనక పశ్చిమదేశమతాదులధర్మములను బాగుగా నేర్చుకొనుట వాడుకయైయున్నది. ఈ రీతిగా హిందూమతమన నెట్టిదో యెఱుంగని బ్రాహ్మసామాజికభ్రాంతలు దానినిగూర్చి విపరీతభాషణములు చేయుచుండుటకలదు కాని యది యొక వింతకాదు. విజ్ఞులైనపండిత శివ

నాథశాస్త్రిగారు కూడ తనుమాతృమతమైన హిందూమత మును గూర్చి వింతమాటలాడుటం గనంజాలవింతయే పుట్టుచు న్నది. కాకినాడపురమునసీనడుమజరిగిన యాంధ్రదేశీయా స్తికసభలో ముచ్చటించుచు శ్రీశాస్త్రిగారు తమముఖోప న్యాసములో హిందూమతముంగూర్చి యిట్లుసెలవిచ్చిరి;—

"It has made the higher religion of India essentially anti-social."

(అది (వైరాగ్యము) యున్నత హిందూమతమును సాం ఘికధర్మవిరుద్ధము చేసినది.) అని.

ఇది అసత్యము నసంగతమునునై యున్నది. హిందూమత ధర్మములనుగాని హిందువుల పూర్వచారిత్రములనుగానిబా గుగా నెఱింగినవారెవ్వరును నిట్లునుడువ సాహసింపరు. తెలి సియుం దెలియని ప్రతిభగలబ్రాహ్మసామాజికులు మాత్ర మి ట్లు చెప్పుచుండుట వాడుకయై యున్నది. ఈయాక్షేపమునకు సమాధానము ను విద్వద్వరులగు లాలాలజపతిరాయిగారు ఇ దివఱకే యిచ్చియున్నారు. ఈసూరిపుంగవుల వ్యాసముహిం దూమతసామాజిక లక్షణము (The social genius of Hinduism) అను శీర్షికక్రింద కాయస్థ సమాచారనామక ప త్రికారాజములో (సంపుటము 10 సంచిక 4) విరాజిల్లు చున్నది. అందుహిందువుల సాంఘికధర్మములను గూర్చితె స్సగా ముచ్చటింపఁబడియున్నది. అయ్యది 24 పుటలపెద్దగ్రం

ధమై యున్నది. దానినుండి గ్రంథవిస్తరభీతిచే కొన్ని వాక్యములను మాత్ర మిచటనిచ్చుచున్నాను.

శ్రీలాలాగారు తమవ్యాసమును నీక్రిందిరీతిని ప్రారంభించిరి;—

" An idea seems to be gaining ground amongst Hindus educated on Western lines that the genius of Hinduism essentially individualistic and anti-social & that therefore no substantial reform in social life can come out of a revival of the past, and that we can only draw on the west and take light therfrom. They do not place much faith in reform on national lines and would rather go in for wholesale or bodily adoption of most at least, if not all of the social institutions of the West. "

(పశ్చిమమార్గానుసారముగా విద్యాభ్యాసము గావించుకొనిన హిందువులలో హిందూమతము ఒంటెత్తుతనమును సాంఘికధర్మవిరోధమును గలిగించు శీలముకలదై యున్నదనియు నందుమూలముంచేఁ దన్మతోద్ధరణమువలన నే ఘనసంస్కారమును సాగ నేరదనియుఁ గాఁబట్టి మనము పశ్చిమము ననుకరించి దానినుండి జ్ఞానజ్యోతిని బడయవలయుననియుఁ దలంపులు కలుగుచున్నట్లు కాన్పించుచున్నది. ఇట్టివారికి జాతిధర్మానుసారమైన సంస్కారమునందు నమ్మకము లేదు. కాన పూర్తిగాఁ బాశ్చాత్యుల సాంఘికధర్మముల నవలంబింప వీరు ప్రయత్నము చేయుచున్నారు.)

"They would rather build a new social edifice on *rationality* as distinguished from *nationality*."

(వీరు జాతిధర్మవిలక్షణమగు యుక్తిధర్మముపై నొకనూ
త్న సాంఘిక భవనమును గట్టప్రయత్నమును చేయుచు
న్నారు)

సాంఘికధర్మమూలముంగూర్చి రెండు భిన్నాభిప్రాయ
ములు పాశ్చాత్యులలోఁగలవు (1) స్పెన్సరు మున్నగు ప
శ్చిమదేశజ్ఞానులు బోధించిన సాంఘికధర్మమొకటి. ఇది ప్ర
స్తుతమున్న సంఘముయొక్క యుపయోగమును గూర్చియే
ముచ్చటించును. డార్విను బోధించినపరిణామమతము వేఱొక
టి దీనినిబట్టి యిప్పుడున్న సంఘమేకాక యింక రాఁబోవువా
రియొక్క యుపయోగమును గూర్చి యాలోచింప వలసి
యుండును. ఈమతమును బొగడుచు మిస్టరు బెంజమెను కి
డ్డుదొరవారు (Mr. Banjamin Kidd) స్పెన్సరు మతమునం ని
రసించియున్నారు. దీనినిబట్టి యిప్పుడున్న ప్రజలసంఖ్యనే లె
క్కలోనికిఁ దీసికొనక రాఁబోవు ప్రజలసంఖ్యను గూడ లె
క్కలోనికిఁ దీసికొని విధుల నేర్పాటు చేసికొనవలెను. అ
నఁగా మానవజాతినంతను లెక్కలోనికిఁ దీసికొనవలెనను
మాట దీనిని మూలముంగాఁ బెట్టుకొని లాలాగారు తమ
వ్యాసమును వ్రాసిరి. ఇంతియేగాక వీరు పశ్చిమదేశసంఘ
ములను గూర్చి యిట్లు వ్రాయించిరి:—

" The first is that there must surely be something wrong in a social system from which has developed the modern civilization of Europe, which has evoked strong and sweeping condemnation from so eminent a scholar and Scientist as Professor Huxlay."

(ప్రస్తుతము పాశ్చాత్యుల నాగరికతకు మూలమైన పాశ్చాత్యుల సాంఘికధర్మములోఁ దప్పక లోప మొకటుండి తీరవలెను. కావుననే విద్యాదక్ష హాక్స్లే యంతటివాఁడు కూడ నీ నాగరికతను నిందించి యున్నాఁడు. పండితుఁడగు 'హాక్స్లె' చెప్పినవాక్యము లివి:—)

" Even the best of modern civilizations appears to me exhibit a condition of mankind which neither embodies any further ideal nor even possesses the merit of stability. I do not hesitate to express the opinion that, if there is no hope of a large improvement of the condition of the greater part of the human family † † †, I should hail the advent of some kindly comet which would sweep the whole affair away as a desirable consummation."

(ఇప్పటినాగరికతలలో మిక్కిలి ప్రసిద్ధినందినదికూడ సుస్థిరత లేనిదియును నున్నతమైన పరమావధిలేనిదియునై యున్నది. మానవకుటుంబములోఁ జాలభాగ మభివృద్ధి కాని యెడల ఒకతోఁకచుక్క వచ్చిదీనినంతను సిద్ధిపొందింపఁ గోరెదను.)

దీనినిబట్టి పాశ్చాత్త్యుల ఘనధర్మములు నింద్యములై జాత్యభిమానపురస్కృతములై యున్నవని స్పష్టపడుచున్నదని లాలాగారు తెల్పిరి. పశ్చిమదేశసంఘములు తమలాభమును గోరియే యితరుల కెవ్వరికైన నుపకారము చేయుదురుగాని కేవల పరార్థపరత్వముతో నెన్నఁడును జేయరు. తమ సంఘము బాగుపడుటయే వీరిముఖ్యోద్దేశము. మానవకుటుంబమునకు (human family) లాభకరము గాక యొక తెగవారికి మాత్రమే లాభకర మగు నుద్యమము చచ్చుటయే మంచిదని హక్స్లెదొరవారు వ్రాయుటకుఁ గారణము పాశ్చాత్త్యుల కుమార్గములే యనవచ్చు. ఇట్టితంత్రములను ఇట్టిసాంఘికధర్మములను బాశ్చాత్త్యులనుండి గ్రహించుటకే మన సంఘ సంస్కార ప్రియులు ప్రయత్నము చేయుచున్నారు.

హిందువుల సాంఘికధర్మమిట్టిది కాదు. ప్రస్తుత కాలమున వీరు పాలితజాతి (subject race) గానుండి యుండుటచే సామాన్యబుద్ధులకు వీరిధర్మములు విశాలములుగాఁ గాన్పింపక పోయినను బాగుగా విమర్శించి చూచుకొనువారికి హిందూధర్మములందలి ఘనత బోధపడక పోదు. హిందువుల సాంఘిక ధర్మములకు మూలమొక దేశమును నొక జాతియు నుగాదు. ఒకసంఘముయొక్క యభివృద్ధియు నొక దేశముయొక్క లాభమును వీరుకోరియుండలేదు. వీరుకోరినది ఆత్మయొక్క యభివృద్ధి. వీరభిలషించినది ఆత్మయొక్కలాభ

ము నాత్మయొక్క ఘనతయున్నై యున్నవి. లోకములో నాత్మయంతటను వ్యాపించియున్నది. హిందువులందున్న యాత్మయును, మహమ్మదీయు లందున్న, యాత్మయుఁ గ్రైస్తవులందున్న యాత్మయునొక్కటియే. జీవకోటియొక్క యబనుంధమునకుఁ గారణ మాత్మయే. కావుననే హిందువుల ధర్మమిట్లు చెప్పుచున్నది.

" శ్లో॥ త్యజేదేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులంత్యజేత్।
గ్రామంజనపదస్యార్థే ఆత్మార్థే పృథివీంత్యజేత్॥"

" Sacrifice a member for the sake of the family, a family for the sake of a village, a village for the sake of a district, and even the earth for the welfare of the soul."

(కులముయొక్క బాగునకడ్డువచ్చువాఁడొకఁడుండునెడలవానిని కులార్థమై విడువవలసినది. అట్లే గ్రామమునకొక కులమడ్డువచ్చునెడల దానిని గ్రామార్థమై త్యజింపవలసినది ఆ రీతినే యొక మండలమునకు నొక గ్రామము భంగకరమైనచో నాగ్రామమును ద్రోసివేయవలసినది. ఆతీరుననే యాత్మాభివృద్ధికి భంగమువచ్చునెడల భూమినంతనైనను విడచివేయవలసినది.) అనియు దీనితాత్పర్యము. ఆత్మజ్ఞానమును బ్రధానముగఁ జేసికొని తమధర్మముల నిర్మించుకొనిరి. కావుననే హిందువులు తొల్లి తామిక్కలి యున్నత స్థితియందున్న కాలములోఁ గూడ లోకమంతటను వ్యాపించి తాము వ్యాపించిన తావులనెల్ల పీల్చి పిప్పిచేయలేదు.

మఱియును మనుజుఁడు ఋణములతోఁ బుట్టుననియు వాఁడు వానిని దీర్చికొనవలసినదనియు శతపథ బ్రాహ్మణము తెలుపుచున్నది. అదియేదియన—

"I. Verily, whoever exists he in being born is born as (owing) a debt to the gods to the Rishis to the fathers, and to men."

(మనుజుఁడు నాలుగు ఋణములతోఁ బుట్టుచున్నాఁడు. (1) దేవఋణము (2) ఋషిఋణము (3) పితృఋణము (4) మనుష్యఋణము.)

మఱియును యజ్ఞయాగాదులవలన (దేవపూజ) దేవఋణమును అధ్యాత్మ విద్యాస్వీకారము వలన ఋషిఋణమును సంతానమువలన పితృఋణమును దానధర్మముల వలన మనుజఋణమును ప్రతినరుఁడు తీర్చికొనుచున్నాఁడు. అనిశతపథ బ్రాహ్మణము నొక్కి చెప్పుచున్నది.

సంఘాభివృద్ధి కింతకంటె నెక్కుడు ధర్మమేదికావలెనో తెలియవచ్చుటలేదు. ఈవేదమంత్రము ప్రతినరుని సంసారము స్వీకరించి సంతానమును బడయవలసినదని నొక్కి చెప్పుచున్నది. దీనిననుసరించియే యొకఁడు వివాహము చేసికొనక తిరుగుచుండఁగా వానిపితరులు అధోగతి పాలగుచున్నట్లు కాన్పించినదనియు దాన నాతఁడు వివాహముంజేసికొనెననియు భారతము చెప్పుచున్నది. ఇఁక హిందూ ధర్మముల నసాంసారికము (anti-social) లనుట తప్పుకాదా? ఈ

బ్రాహ్మణమువలన ప్రతిమానవుఁడును దానధర్మములను జే సితీరవలెనని తెలుచున్నది. ఇట్టిధర్మములను బోధించు మత మం నసాంఘికమనుట మహాసాహసముకాదా ? ఈ బ్రా హ్మణమువలన ప్రతినరుఁడును విద్యాబుద్ధులు సంపాదింపక తప్పదని తెలియవచ్చుచున్నది. ఇట్టిబోధగలమతము నన్య థాభావించుట వింతకాదా.

స్మృతులు పంచఋణములను దెలుపుచున్నవి. అయిద వఋణము జంతువులు వృక్షములు మొదలగు వానిని గూ ర్చినదై యున్నది. ఇట్టి హిందూమతమును మనశివనాథశా స్త్రిగారసాంఘికమన సాహసించిరి.

ఇంకను ప్రతిమానవునకును బంచఋణములేగాక పంచ సూనములుకూడఁ గలవని మనుస్మృతి తెలుపుచున్నది.

“శ్లో॥ పంచసూనాగృహస్థస్యచుల్లీపేషణ్యుపస్కరః। కం డనీచోదకుంభశ్చ బధ్యతేయాస్తువాహయన్.

సూనము లనఁగా వధస్థానములు. ఇవి పొయిరోలు చీ పురు ఉదకుంభము సన్నికల్లునునవియైయున్నవి. వీనిమూ లముగా జీవహింస జరుగుచున్నది. కాన పంచ యజ్ఞములు మనుజుఁడు చేయవలెనని మనుస్మృతి విధించుచున్నది.

శ్లో॥ తాసాంక్రమేణ సర్వాసాం నిష్కృత్యర్థం మహ ర్షిభిః।పంచక్లప్తామహాయజ్ఞాః ప్రత్యహం గృహమేధినామ్॥

“శ్లో॥ అధ్యాపనం బ్రహ్మయజ్ఞః పితృయజ్ఞస్తు తర్పణం। హోమోదైవోబలిర్భౌతో నృయజ్ఞోతిథిపూజనమ్॥”

దీనినిబట్టికూడ నృయజ్ఞాదులు గృహస్థులకెల్ల తప్పని విధులని తెలియవచ్చుచున్నది. ఇట్టి మతము సాంఘికమతము కాదా ?

సంసారము చేయుట ప్రతిమనుజునికిని విధి. ప్రతిసంసారికిని సంఘముయొక్క స్థిరతకై సంతానముకనుటవిధి. ప్రతిసంసారికిని నృయజ్ఞమన మానవతృప్తి చేయుటవిధి. ఇది హిందువుల మతధర్మము. ఇంతకంటె సాంఘికమతము వేఱొండు కలదా ?

"శ్లో॥ దేవతాతిథి భృత్యానాం పితౄణామాత్మనశ్చయః।
ననిర్వపతిపంచానా ముచ్ఛ్వసన్న సజీవతి॥"

అను శ్లోకమువలన నీపంచయజ్ఞములు చేయనివాఁడు బ్రతికియున్నను జచ్చినవాఁడేయని తెలియఁవచ్చుచున్నది.

ఇది యిట్లుండఁ దమది సాంఘికమతమైనందులకు మనబ్రహ్మసామాజికసోదరులెక్కడు సౌహార్ద్రము గలిగియున్నారా ? లేదు. 12 తెగలుగా విడిపోయి కొట్లాడుచున్నారు. ఎక్కడు దానధర్మములు కలిగియున్నారా ? లేదు. ఇప్పుడిప్పుడు హిందువులను జూచి నేర్చికొందుమని చెప్పుచున్నారు. ఈవిషయమై శ్రీశివనాథశాస్త్రిగారే తమ యీ ముఖోపన్యాసమునందె యిట్లు చెప్పియున్నారు:—

"The Theistic Church too has not as yet fully developed its capacities in that line. All honor to other sister associations like the Arya Samaj, and the Vivekananda Mission, which are already be-

sterring themselves for active philanthropic work· Their orphanages, their asylums for the sick and poor, are standing monuments of the noble impulses that rule them. *We theists should not be behind hand in these respects.* (The italics are ours )

మన బ్రాహ్మసామాజిక సోదరులు సోదరమత సహన ముకలిగియున్నారా? లేదు. సోదరమతములపై వీరికిఁగల యసూయకు మితిలేదు. హిందువగు వివేకానందస్వామి విశ్వవిఖ్యాతినందుటకై యీతెగవారలందుచున్న దుఃఖము నకు పరిమితిలేదు ఈతెగవారాయన కపఖ్యాతి కలిగింపవ లెనని ప్రయత్నముచేసిరి. ఇప్పటికిని చేయుచున్నారు. బ్రాహ్మసామాజికులచేఁ బ్రకటింపఁబడు "న్యూఇండియా" యనుపత్రికయందే ఈదేశస్థులగు దేశాభిమానులు తలపెట్టు దేశోపకార కార్యములయెడ బ్రాహ్మసామాజికులు విముఖులై యున్నారని వ్రాయఁబడియున్నది. ఈతెగయందునుఘనులుకలరనుటకు సందియములేదు. అందఱును నొక్కరీతినే యున్నారని చెప్పసాహసించువారుండఁబోరు. దానికేమి;

హిందువుల సంఘీభావమునుగూర్చి ప్రమాణములనులాలాగారు చాల కనపఱచియున్నారు. వానిలోనుండి మరలకొన్నియెత్తిచూపుచున్నాను.

—ఋగ్వేదములో.—

"2. Assemble, speak together ; let your minds be all of one accord. As ancient Gods unanimous sit down to the appointed share.

3. The place is common, common the assembly common the mind; be so their thoughts united. A common purpose do I lay before you and worship with your general oblation.

4. One of the same resolve, and be your minds of one accord.

United be the thoughts of all that all may happily agree."—(10th Mandala-Hymn)

2 (ఏకీభవింపుడు. కలసి సంభాషింపుడు. మనస్సు నేకీభవించునట్లు చేసికొనుడు. ఏకోద్దేశము కలవారై యుండుఁడు దేవతలు తమ భాగములనిమిత్తమై ఏకీభవించి యుండెడు నట్లే (3) ఒకటే ప్రదేశము (భాష) ఒకటే సంఘము ఒకటే మనస్సు కలిగియుండునట్లు వారియూహలు వెలసియుండెను. మీకందఱకు సమానప్రయోజనము కలిగించియున్నాను. సాధారణోపాయనముతోఁబూజింపుఁడు. (4) ఒకటిగా నేకీభవించ వనిశ్చయించుకొనుఁడు. మనస్సులో నొకటే ప్రయోజనము కలిగియుండనిండు. అనుకూల్యము కలవారందఱు నొకటేతలంపుకలిగియుండుఁడు.)

దీనినిబట్టి సంఘీభావమున నుండవలసిన లక్షణములన్నిటిని హిందూమతము బాగుగా బోధించినదని తెలియవచ్చుచున్నదిగదా:—

—అథర్వణవేదములో—

I. " Agree and be united; let your minds be all of one accord. Even as the Gods of ancient days, unanimous, await their share.

2. The rede is common, common the assembly common the law, so be their thoughts united.

I offer up your general oblation; together entertain one common purpose.

3. One and the same be your resolve, be all your hearts in harmony; one and the same be your minds that all may happily consent."— Book VI. 64.

పైదానియర్థమును దీనియర్థము నొక్కటియే.

ఇట్టివాక్యముల ననేకములను శ్రీలాలాగారుదాహరించి యుండిరి. గ్రంథవిస్తరభీతిచే వానినన్నిటినిచ్చుటలేదు. తుదిని శ్రీలాలాగారిట్లువ్రాసిరి:—

" For the actual working of this spirit of unity you may study the Ramayana and the Mahabharata"

(ఈధర్మములన్నియు నాచరణములోఁ బెట్టఁబడిన వనితెలిసికొనుటకై భారతరామాయణములను జదువుకొనుఁడు) ఇవిఅన్నియు జదివినయెడల హిందువు లెంతచక్కని సంఘముగా నుండెడివారో బోధకానికి రాఁగలదు.

శ్రీశివనాథ శాస్త్రిగారొక గొప్పయుక్తి చేసిరి. అదియేదియన హిందూమతమంతయుఁ సాంఘికధర్మవిరుద్ధముగా నున్నదనకయున్నది హిందూమత మసాంఘికముగా నున్నదని వీరుసెలవిచ్చిరి. " it has made the higher religion of

India essentially anti-social" అని శాస్త్రిగారు సెలవిచ్చిరి. ఇది పెద్దకల్ల. వేదాంతము వైరాగ్యమును బోధించుచున్న దన సంఘమునుండి విడిపోవుటను బోధించుచున్న దనిభ్రమపడిరి. ఉన్నత హిందూమతమిట్టిదని తెలుపుటకు కారణము వీరిట్లిచ్చి యున్నారు:—

"To be truly religious we must turn away from society. 'Who is thy wife, who thy son' cries the Hindu sage and teaches the aspirant for religious life to seek his salvation in asceticism and renunciation of the world."

(నిక్కముగా మతస్థుండై యుండుటకు సంఘము నుండి విడిపోవలెను. 'కా తే కాంతా కస్తే పుత్రః, అనిహిందూ జ్ఞాని ఘోషించును. మతరతిగలిగి జీవింపగోరువారిని ప్రపంచమునువిడిచి వైరాగ్యముకలిగి వర్తించినంగాని మోక్షము లేదని చెప్పును.) అనిశివనాథ శాస్త్రిగారు సాహసించి పలికిరి. వీరియందు మనకెంతగౌరవముండినను హిందూమతముంగూర్చి వీరికేమియు తెలియదని యీవాక్యములు బోధించుచున్నవని చెప్పితీరవలసిన వారమగుచున్నాము.

### వేదాంతము ప్రపంచమును విడువఁగోరునా?

ఉన్నత హిందూమతము సాంఘిక ధర్మవిరుద్ధమగు వైరాగ్యమును బోధించుచున్న దనుటగొప్పతప్పు. జ్ఞానులలోఁ బరిధమగణ్యులైన జనకాదులు సంసారులు కారా? జ్ఞానవాసిష్ఠాది మహా వేదాంతగ్రంథములు విరచించిన వసిష్ఠాదులు

సంసారులు కారా? లోకమునకున్నతవేదాంతమును బోధించిన యవతారమూర్తులగు రామకృష్ణాదులు సంసారులుకారా? ఉన్నత హిందూమతమును బోధించు భగవద్గీత యెవనిధర్మమును వాఁడు చేయవలయునని చెప్పుటలేదా? శత్రుసంహారముకావించి జగము నేలవలసినదని బోధించుచున్నది. కాని దిగంబరులై యడవులపాలై పోవలసినదని బోధించుటలేదుకద మఱియును ప్రతిమనుజునికిని హిందూమతము నాలుగు ఆశ్రమముల విధించుచున్నది. అందు గృహస్థాశ్రమ మొక్కటియైయున్నది కదా శ్లో॥ శైశవేభ్యస్తవిద్యానాం। యౌవనేవిషయైషిణాం। వార్ధకేమునివృత్తీనాం। యోగేనాంతేతనుత్యజామ్॥ అనికవికులసార్వభౌముఁడగు కాళిదాసు వర్ణించినట్లుగా ప్రతి హిందువును బాల్యమున విద్యార్థియు యౌవనమున గృహస్థును వార్ధకమున మునియునైయుండవలసియున్నది. "కామిగాక మోక్షకామిగాడు" అని హిందూమతము నొక్కి చెప్పుచున్నది. కామియన యథాన్యాయముగా విషయసుఖముల ననుభవించువాడు. శ్రీమచ్ఛంకర భగవత్పాదులవారు మారుదేహమునుదాల్చి సంసార సుఖమునుగూడ ననుభవించి తీరిరను కథయున్ని ధర్మములయందును, మనుజుఁడు పూర్ణుఁడు గావలెనని హిందూమతము బోధించుచున్నదను నంశమును ఋజువు చేయుచున్నది. ధృవాది దైవసాక్షాత్కారులుకూడ సంసారముచేసియే పరమపదమునందినట్లు శాస్త్రములు మొఱలిడుచున్నవి.

హిందూమతము గృహస్థాశ్రమమును నాశ్రమములలో నెల్ల ఘనమయినదిగా వర్ణించుచున్నది ఆంధ్రకవితాపితామహుని పద్యమునిట నిచ్చుచున్నాను:—

సీ. కెలకులనున్న తంగేటిజున్ను గృహమేధి
యజమానుడంకస్థితార్ధపేటి
పండిన పెరటికల్పకము వాస్తవ్యుండు
దొడ్డిఁ బెట్టిన వేల్పుగిడ్డికాపు
కడలేనియమృతంపు నడబావి సంసారి
సవిధమేరునగంబు భవనభర్త
మరుదేశపదమధ్యమప్రపకుటుంబి
యాఁకటికొదవు సస్యము కుటుంబి

గీ. బధిరపంగ్వంధకభిక్షుకబ్రహ్మచారి
జటిపరివ్రాజకాతిథిక్షపణకావ
ధూతకాపాలికాద్యనాథులకుఁ గాన
భూసురోత్తమ గార్హస్థ్యమునకు సరియె ”

ఈరీతిగాపురాణములేగాక స్మృత్యాదులు గృహస్థాశ్రమమునే ఘనమయినదిగా వర్ణించుచున్నవి.

ఇఁక “కాతేకాంతా కస్తేపుత్రః” (నీకుభార్యయెవరు పుత్రులెవరు) అనిబోధించుటకుఁ గారణమేమందురేని అది యాత్మనుగూర్చిన విషయము. ఆత్మకు భార్యాపుత్రాదులు లేరుగదా? ముక్తినందయాత్మలు విరాజిల్లుచుండుననికదా బ్రాహ్మసామాజికులు తలంచుచున్నారు. అట్లుముక్తులైన

యాత్మలు పరలోకములో భార్యాపుత్రాది బాంధవ్యము క లిగియుండునా? అట్లుండవనియేకదా వారిసిద్ధాంతము. ఇఁక యాత్మలకు భార్యయెక్కడిది? పుత్రులెక్కడివారు? ఇదినడు మవచ్చిన యస్థిరసంబంధము. నడుమనేపోవుచున్నది. భా ర్యాభర్తలకనురాగ మేలయుండవలెను? ఇంద్రియసుఖార్థమ ని పామరులతలంపు. ఆత్మార్థమనిజ్ఞానులతలంపు భార్య భర్తనువలచును. ఎందుచేత ఆత్మసంబంధమునుబట్టి భర్త భార్యనువలచును. ఎందుచేత? ఆత్మసంబంధమునుబట్టియని యుపనిషత్తులు మొఱలిడుచున్నవి. కావున నిక్కమైన యా త్మజ్ఞానము కలవారికి వీరునావారు వీరుపరులు ననునల్పబుద్ధి యుండదు. లోకమేవారి కుటుంబముగాన శంకరుఁడు "కాతే కాంతా కస్తేపుత్రః" అనిచెప్పినాఁడు. ఇట్లుపలికినశంకరుఁడు జన సంఘమునువిడచి అడవికిఁబోయి ముక్కు మూసికొని కూర్చుండి నాఁడా? జన సంఘముల బాగును గోరి యా సేతుహిమాచలమును దిరిగి మతబోధకావించినాఁడా? స మస్తదేశములును దిరిగి జనసంఘములకు మతబోధకావించి లోకమునకు మహోపకారము చేసినాఁడు. ఇట్లె రామాను జుఁడు మధ్వుఁడు చైతన్యుఁడు రామకృష్ణపరమహంస, వివే కానందుఁడు క్రీస్తు మున్నగువారు లోకములో నాయాలు బిడ్డలను సంబంధలేశమును గలిగించుకొనక లోకమునంతను దమకుటుంబముగా నెంచుకొని యెట్టియిక్కట్టులకును జంక క ధర్మబోధకై తమజీవనముల ధారబోసినారు. ఇట్టివారు

సాంఘిక ప్రజలా? తాము కట్టుకొనిన యొకరిద్దఱు భార్యల సుఖదుఃఖముల నారయుటలో బద్ధులై లోకమున స్వేచ్ఛగా మతబోధ చేయుటలో సదాతమ కాలమును గడుపఁజాలకుండిన శ్రీశివనాథశాస్త్రి గారివంటి వారు సాంఘిక ప్రజలా? ఆత్మబోధ చేయువారు పితాపుత్రాదినీరససంబంధమును నిరసించుట యుచితమైయున్నది. ఇందునుగూర్చి శ్రీలాలా లజపతిరాయి గారిట్లు వ్రాయించినారు.

"No religion can be worth its name which does not take sufficient care of the individual. The development of the individual soul and its attainment of spiritual beatitude must be the goal of all religion. There can be no religion without this object. A religion without the teaching of spirituality is a misnomer and a lever without fulcrum. All purely Spiritual development, must from the very nature of things be individualistic, and it should be the ambition of every human being to strive after the elevation and refinement of the spirit in him and thereby secure spiritual perfection resulting in perfect bliss or (as some religions style it) salvation. No religion can, therefore, be condemned as individualistic, because it attaches great importance to the unfolding and developing of the spiritual side of men, nor can any religion be extolled as socialistic which either ignores the spirit altogether or gives it only a subordinate or secondary position."

(మతమునకు ఆత్మజ్ఞానము ముఖ్యము. అదిలేనిది మతము కాదు. ఆత్మాభివృద్ధి పూర్తిగా గోరునది సంసారబంధమును స్వభావసిద్ధముగా నిరసించితీరును. మోక్షము కావలసిన వారెల్లరు నాత్మజ్ఞానమును వృద్ధి జేసికొనవలెను గాన ఆత్మాభివృద్ధిని గూర్చి ముచ్చటించు దానిని అసంసారికమని నిందింపను రాదు. ఆత్మజ్ఞానమును ధిక్కరించుదానిని సాంసారికముఅని పిలువను రాదు. అనిదీని తాత్పర్యము.)

కావున మా చదువరు లెల్లరును హిందూమతము సాంఘికధర్మ విరుద్ధము (anti-social) గాఁదలంచుట గొప్ప తప్పని గ్రహింపవలెను. శ్రీపండితశివనాథశాస్త్రిగారు క్రీస్తుమతము నున్నగు వానిని దెలిసికొనుటలో నుసంగిన శ్రద్ధలో నొకకొంత హిందూమతమును దెలిసికొనుటలో వినియోగించిన యీతప్పటూహలు కలిగియుండకుందురు.

[ఇందీఁబడిన శ్రుతివాక్యాదుల మూలములీబడక ఇంగ్లీషు భాషాంతరీకరణలీఁబడియున్నవి.అందులకుఁ గారణమును శ్రీ లాలాగారే యిట్లుచెప్పియున్నారు. "In the above article I have relied upon the English translation of Sanscrit Texts by European scholars so that there may be no occasion for a charge of straining the words or of extorting meanings or of inventing theories of my own." ఈయూహతోడనే నేనును ఈపత్రికలో పూర్వాదులు వ్రాసిన వ్రాతలనే తీసికొంటిని.]

*

# త్రిమతములు

లోకములో ననేకమతభేదములు కలవు ఆయామతము లందు మరల ననేకావాంతర భేదములుకలవు. పరమతము లనేకావాంతర భేదములతోఁ గూడుకొనియున్నవని యధిక్షేపించుచుండు క్రైస్తవుల మతమునందుఁగూడ నూటయేబదికంటెను నెక్కుడుభేదములు కలవు. వాని యీశాఖలన్నియు నేవేవో యప్రధానవిషయములందు భేదబుద్ధిని గలిగించుకొని పరస్పర వైషమ్యముతో నున్నవేకాని యెన్నఁదగిన భేదముకలవికావు. మన హిందూమతమునందును ననవసరములగు భేదములనేకములు కలవుకాని త్రిమతములని పిలువంబడుచున్న ద్వైత, విశిష్టాద్వైత అద్వైతమతములట్టివికావు. ఇవినావశ్యమగు భేదమును గలిగి జ్ఞానముయొక్క క్రమాభివృద్ధిని తెలుపు స్వాభావిక మతశాఖలై యున్నవి.

జీవేశ్వరులకు భేదమును దెల్పునది ద్వైతము, జీవేశ్వరులకు నభేదమును దెలుపునది యద్వైతము. జీవేశ్వరులకు నొకవిధముగాభేదమును నింకనొకవిధముగానభేదమును దెలుపునది విశిష్టాద్వైతము. వీనిలో నేదిలేకపోయినను సత్యజ్ఞానము కలుగనేరదు. ద్వైతములేకున్న ప్రారంభదశయేలేదు. అద్వైతము లేకున్నఁదుదిదశయేలేదు. ఈ రెండును నుండి నడిమిదియగు విశిష్టాద్వైతమేలేకుండిన మధ్యదశయేలేదు. మధ్యది

యగు విశిష్టాద్వైతమేలేకుండిన ద్వైతాద్వైతములు సంబంధములేక పరస్పర విరుద్ధములుగాఁ బడియుండును. అట్లుగాకుండ నీవిశిష్టాద్వైతము వానిరెంటిని గలుపు గ్రంధిగా నున్నది. దీనిమూలముగాసహజక్రమ మొకటివీనియందుఁ గాన్పించుచున్నది. లోకములో జడపదార్థములును జీవపదార్థములును గలవు గదా! వీనిరెంటికి సంబంధముగలుపుచు సగము జడమై సగము సజీవమై యుండుపదార్థములు గలవు సజీవపదార్థములలో స్థావరములకును జంగమములకును సంబంధమును కలుపుచు నుభయాంశములును గల పదార్థములు కలవు. జంగమములలో సరీసృపములకును దిర్యక్కులకును గలసంబంధమును దెలుపు జంతువులు కలవు. మరల జంతువులలో తిర్యక్కులకును మానవులకును గల సంబంధమును దెలుపు వానరాది జంతువులు కలవు. ఈవానరాది సంధానజంతువుల మూలముగా లోకము యొక్క పరిణామ క్రమము తెలిసికొనుట కాధారముకలుగుచున్నట్లె సంధానమతమగు విశిష్టాద్వైత మూలముగా బుద్ధియొక్క పరిణామక్రమము తెలియవచ్చుచున్నది. నడుమ వానరము లేకున్న చతుష్పాత్తులకును ద్విపాత్తులకునుగల సంబంధము తెలియరాదు. ఈవానరముమూలముగాఁ జతుష్పాత్తు ద్విపాత్తుగా మారిన మార్గముబోధలోనికి వచ్చుచున్నది. ఈవిధముగా నొకపదార్థమే యిన్నిభేదములు గల లోకముగాఁ బరిణమించి నట్లు శాస్త్రజ్ఞులు కనిపెట్టినా

రు. అట్లనే విశిష్టాద్వైత సంబంధమును బట్టి బహు విధము లుగా గాన్పించుచున్న జీవాత్మలన్నియు నొక్క యాత్మయే యని తెలుపుటకు మంచి యాధార మేర్పడుచున్నది. ఈ మత త్రయములో నొక్కటి సత్యమైన, రెండవది యసత్యము కావలసిన యవసరములేదు. మూడును సత్యములే. పరస్పరభేదములు కలవికావు. పరస్పరసంబంధము కలవియే. అదెట్లన అవస్థాభేదమును మాత్రమే తెలుపునవికాన ద్వైతమొక్క యవస్థను గూర్చిమాత్రమే ముచ్చటించుచున్నది. అద్వైతము మఱియొక యవస్థనుగూర్చి మాత్రమె బోధించుచున్నది. విశిష్టాద్వైతము ఈ రెండిటికినిగలనడిమియవస్థనుగూర్చి మాత్రమే ముచ్చటించుచున్నది. కానమూడును సత్యములే ఈసందర్భము చదువరులకు బాగుగ బోధపడుటకై యొక యుదాహరణము నిచ్చెదము. క్షేత్రగణితములు రెండునిదాన రేఖలు స్థలము నావరింపలేవు. (Two straight lines cannot enclose a space) అనిచెప్పుచున్నవి. మరల నాగణితములే రెండునిదాన రేఖలు స్థలము నావరింపఁగలవు. (Two straight lines can enclose a space) ఒకదానికొకటి విరుద్ధములుగాఁ గాన్పించుచున్న యీరెండును సత్యములాయనిన రెండును సత్యములేయని శాస్త్రము బోధించుచున్నది. అదెట్లన స్థితిభేదమునుబట్టి. రెండు నిదాన రేఖలు స్థలమునావరింప నేరవనునది యొకస్థితిని తెలుపుచుండఁగా రెండు నిధాన రేఖలుస్థలము నావరింపఁగలవనునది మఱియొక యవ

స్థనుగూర్చి ప్రకటించుచున్నది. అవియేవియనిన వ్యక్తావ్యక్తములు (Finite and infinite states) వ్యక్తమందు ద్వైతమం చెప్పుచున్నట్లు భేదమే కాన్పించుచుండును. అవ్యక్తమునందునద్వైతమం చెప్పుచున్నట్టు అభేదమే కాన్పించుచుండును. ఈరెంటికిని నడిమియవస్థయందుఁ గొంతభేదము కాన్పించుచున్నది. కావున నేశ్రుతులు ద్వైతమును విశిష్టాద్వైతమును నద్వైతమునుగూడ బోధించుచున్నవి.

కాఁబట్టి వ్యవహారదశయందు (వ్యక్తదశలో- in finite state) జీవుఁడువేఱు ఈశ్వరుడువేఱు అని అద్వైతియును జెప్పితీరవలెను. అట్లనే పారమార్థిక దశయందు అవ్యక్తదశలో in infinite state జీవుఁడే ఈశ్వరుఁడు ఈశ్వరుఁడే జీవుఁడని ద్వైతియును జెప్పితీరవలెను. జీవుఁడెక్కడ ఈశ్వరుఁడెక్కడ పరమార్థదశలో నుభయులు నొక్కటియగుట యెక్కడ యనువారికొక లోకోదాహరణము నిచ్చెదము. మనము బొగ్గును వజ్రమును గూడఁ జూచుచున్నాము. వ్యవహారములో నీరెండుభిన్నపదార్థములైన ట్లెంచుకొనుచున్నాము. పాటవము కాంతిమొదలగు ఘనగుణములుగల వజ్రమును చాలవిలువగలదిగాను తేలిక కాంతివిహీనత మొదలగు నల్ప గుణములుగల బొగ్గును విలువలేనిదిగాను నెంచుకొనుచున్నాము. కానిపరమార్థదృష్టితోఁ జూచిన బొగ్గేవజ్రము వజ్రమే బొగ్గని తెలిసికొనుచున్నాము. సామాన్యదృష్టితోఁ జూచిన

నవి రెండును వేలువేలువస్తువులుగాఁ గాన్పించినను శాస్త్ర దృష్టితోఁజూచిన నవి రెండును నొక్కటియే.

"Although they look to be such very different substances--the precious gem and common coal Yet they are identically the same chemical element."—Science Primer.

ఈరీతినే జీవేశ్వరు లొక్కటియేకాని వ్యవహారదశలో భిన్నులే. అందఱికినిగూడ వ్యవహారదశలో భిన్నులే భేదబుద్ధి గల లోకులు వజ్రమునకు విలువనిచ్చి బొగ్గునకు మానిన అ భేదబుద్ధిగల శాస్త్రిజ్ఞులు వ్యవహారదశలో రెంటిని సమముగా జూచుచున్నారా? లేదు. ఆరీతినే అద్వైతియు వ్యవహారదశలో జీవేశ్వరులకు భేదము నంగీకరించును. కావ్రతి మతములును సత్యములు.

# అద్వైతము-తద్విరోధులు.

నిక్కమైన యద్వైతమునకు వృథాద్వేషులు బయలువెడలుచున్నారు. అద్వైతమేమి చెప్పుచున్నదో తామేమితలంచుచున్నారో కూడ నీద్వేషభావము గలవారలు తెలిసికొ

నలేక పోవుటయే దీనికి ముఖ్యకారణము. కొందఱు తాము తలంచునది కూడ అద్వైతమే యైనను దానిని గ్రహింపఁజాలక వృధా ద్వేషమును వహించుచున్నారు. ఇదివింతలలోఁ బెద్దవింత. అయినను నిట్టి విపరీత బుద్ధులు లోకమునం గలవు. ఇందులకొక యుదాహరణము నిచ్చుచున్నాఁడను.

రావుబహాదర్ కందుకూరి వీరేశలింగము పంతులవారు తమ గ్రంథములందు బోధించినది యద్వైతమతమే. అసంగతినే వారు తెలిసికొనంజాలక యద్వైతము నీక్రింది రీతిగా నధిక్షేపింపఁజొచ్చిరి:—

మిత్రులారా! మీరెవ్వఁడును బ్రహ్మలమగుదుమని కలలోను భ్రమింపఁ బోకుఁడు. పరబ్రహ్మమునకును మనకును గల తారతమ్యము పర్వతమునకును పరమాణువునకును గల యంతరముకన్నను కోటిరెట్లు హెచ్చయినదిగానుండును” ...అశక్తులమైన మనకువలెనే సర్వశక్తుఁడైన యీశ్వరునకును పనిచేయుటకై కరచరణాద్యవయవములు కావలయుననియు, మనవలెనే యాతఁడును భార్యాసంగమాది తుచ్ఛసుఖముల కాశపడుననియు భ్రమింపక ఆతఁడు నిరాకారుఁడనియు నిర్వికారుండనియు నానంద స్వరూపుండనియుఁ దెలిసికొని నిశ్చలభక్తితో నిరంతరము నాకరుణాస్వరూపుని నుపాసింప యత్నింపుఁడీ”

ఈవాక్యములవలన వీరద్వైతమతద్వేషులనియు నీ

ద్వేషమద్వైతమత తత్త్వము తెలియకపోవుటచే వచ్చిన దనియు మనము గ్రహింపవలెను ఏమన :—

తెలసియో తెలియకయో వీరును దమయుపన్యాసము లలో నద్వైతమునే బోధించినారు. అద్వైతమన నేమన "ఆవేదమునుగొనియే నిరాకారుఁడయిన యీశ్వరుఁడు కలడ నియు జీవేశ్వరులకు భేదములేదనియు నద్వైతులు సాధిం పయత్నించి యున్నారు" అనివీరు వ్రాసిన దానినిబట్టి జీవే శ్వరులకు భేదములేదని తెలుపుమతమని తేలినది. అనఁగాఁ బైనఁ బంతులవారు చెప్పినట్లుగా మనయాత్మలు దేవత్వము కలవియని తెలుపునదియని రూఢిపడినది. ఇఁక శ్రీరావుబహ ద్దరు వీరేశలింగము పంతులవారి మతమున జీవేశ్వరుల కనఁ గా మనయాత్మలకును దేవునకును నెట్టిసంబంధము కలదో విచారింతము:—

"సృష్టిపదార్థములను బట్టియు మనయాత్మ తత్త్వము నుఁబట్టియు సృష్టికర్తయైన యీశ్వరుని గుణములను పరిశీ లింపఁగా మనుష్యబుద్ధిచేతఁ దెలిసికోఁ దగియున్నంత వఱ కు మనుష్యాత్మలయందుగల లక్షణములే యీశ్వరుని యందు నుగానవచ్చుచున్నవి. కాఁబట్టి యేమనుష్యుఁడు స్థూలసూ క్ష్మశరీరధారణమునుబట్టి సగము మృగమనియు సగము దేవుఁడనియు చెప్పఁబడుచున్నాఁడు, మాంస శరీరములో మృ గత్వమును, జ్ఞానశరీరములో దేవత్వమును, కలవనుటకు సందేహములేదు." అనిశ్రీరావు బహదర్ కందుకూరి వీరే

కలింగముపంతులవారు లెన్నగా వ్రాయించియున్నారు. దీనినిబట్టి దేహవిశిష్టమైన మనుష్యాత్మ మృగత్వదేవత్వములుకలదనియుఁ దద్రహితమైన మనుష్యాత్మ కేవలదేవత్వము కలదనియు తేలుచున్నది. అనఁగా దేహవిముక్తి జెందిన మనుష్యాత్మకును బరమాత్మకును భేదములేదని స్పష్టమగుచున్నది. స్థూలదేహ రహితమైన మనుష్యాత్మను వీరిట్లు వర్ణించియున్నారు:— “అది (మనుష్యాత్మ) నిరవయవమయినదియు నిరాకారమయినదియుఁ గనుక నాశనరహితమైనది; అది స్వప్రకాశ మయినది గనుక జ్ఞానాత్మకమయినది కరుణాదిగుణవిశిష్టమయినది గనుక కారుణ్యమయమయినది ఇట్టిగుణములుగలయాత్మ సృష్టిలోని మఱియే పదార్థమునందును గానఁబడదు. ఈశ్వరుఁడొక్కఁడుమాత్రమే యిట్లాత్మ స్వరూపుడయియున్నాడు.” దీనినిబట్టి పరమాత్మయందునుమనుష్యాత్మయందును వస్తుతత్త్వమును బట్టి యేమియును భేదములేదని తేలుచున్నది

ఇంకను నీయభినవ గుణసంపన్నుని మతమున ముక్తియనేమో తెలిసికొందము. వీరు ముక్తినిగూర్చి యిట్లువ్రాయించియున్నారు:— పాపవిమోచనమునుబొంది సద్వర్తనముచే నీశ్వరునిబొంది యానందింపఁ గలుగుటయేముక్తి—అనఁగా పాపమునుండియు మృగత్వము నుండియు విముక్తులమై నిత్యానందమునుబొందుటయేముక్తి. ‘ఆత్మగుణము లన్నిటిని వృద్ధిచేసికొనుటయే ముక్తిమార్గము.’ ఈయాత్మగుణము-

లవృద్ధి యెంతవఱకు వచ్చుననిన;—“అపరిమితబుద్ధిమంతుఁడగు భగవంతుఁడు సంపూర్ణదశ నొందకుండ నాత్మలనన్నిటిని వడుమనేయుంతము నొందించుననుట కుందగు హేతువునుగానరాదు” అనివీరు వ్రాసినదానినిబట్టి చూడ సంపూర్ణ స్థితినందునని తేలుచున్నది. ఇట్లు మృగత్వముపోయి సంపూర్ణ దేవత్వమునందిన మనుష్యాత్మలకును దేవునకును భేదముండఁగలదా ? ఏవిధమగుభేదమును నుండదని బుద్ధిమంతులెల్లరు తలంపవలసినదేకదా ? ఇఁకవీరిమతసిద్ధాంత మద్వైతమును కాక మఱి దేనిని బోధించుచున్నది?

అద్వైతులు మాత్రము దేహవిశిష్టులైయున్న యీజీవులే బ్రహ్మలని బోధించుచున్నారా? అద్వైతులు పారమార్థికదశ, వ్యావహారికదశ, ప్రాతిభాసికదశ, అలీకదశ, అని నాలుగుదశలను జెప్పియున్నారు. వానిలోదుదిమూటియందును జీవేశ్వరులకు భేదమును వీరును నంగీకరించినారు. ఒక్క పారమార్థిక దశయందు మాత్రమే జీవేశ్వరులకు భేదమును వీరుచెప్పియున్నారు. కాన నద్వైతులు బోధించిన దానికిని శ్రీవారువ్రాసిన దానికిని భేదమేమియును లేదు.

చదువరులకు మఱింతబాగుగా బోధపడుటకై శ్రీవంతులవారి సిద్ధాంతముల మరల నీక్రింద నిచ్చుచున్నాను.

(1) మనుష్యునందు దేహమునుబట్టి పశుత్వమును, ఆత్మనుబట్టిదేవత్వమును గలవు. (చూ॥ సంపుటము VII పుట 8 పంక్తులు 9 మొదలు 12 వఱకు.

(2) ముక్తికాలమునకు దేహమును పశుత్వమునుబోయి దేవత్వముమాత్రమునిలుచును. చూ॥ సంపుటము VII పుట 114 వంక్తులు 11, 12,)

(3) ఈదేవత్వము భగవంతుని దేవత్వమునకంటెభిన్నమయినది కాదు (చూ॥ సంపుటము VII పుట 8 వంక్తులు 1 మొదలు 9 వఱకు)

(4) ఇది (దేవత్వశిష్ట విషయమైన యీమనుష్యాత్మ) సంపూర్ణస్థితినందును (చూ॥ సంపుటము VIII పుట 287 వంక్తులు 1, 2)

ఇంక వీరి మతమద్వైతమం కాకమఱేమగునో బుద్ధిమంతులూహించుకొందురుగాక.

మఱియును వీరుబోధించు ముక్తిని గూర్చి కొంచెము నొకింత మంచిపుచ్చు కొనవలసియున్నది. "పాపవిమోచనమునుబొంది సద్వర్తనముచే నీశ్వరునిబొంది యానందింపఁగలుగుటయేముక్తి" యనికదా వీరు వ్రాయించి యున్నారు. ఈశ్వరుని బొందుటయన నెట్టిది. అదియెట్టిదియో శ్రీవంతులవారే ఈక్రిందివాక్యములలో స్పష్టముగా తెలిపియున్నారు.

"ఈశ్వరుఁడు సకల కల్యాణగుణ సాగరుఁడు! జీవాత్మలు నీటిగల ప్రవాహములు. నదులు సముద్రమును జేరబోవునట్లుగానే మనయాత్మలును, పరమేశ్వరునిజేర సంతత యా

త్యచేయుచుండ వలెను." (సంపుటము VII పుట 115 పంక్తులు 15, 16, 17)

నదులు సముద్రమును బొందునట్లే జీవాత్మలు పరమాత్మను బొందును అని వీరేశలింగము పంతులవారు బోధించియున్నారు. అద్వైతులు చేసినబోధయు నిదియే. నదులు వస్తుతత్త్వముచేత సముద్రము కంటె భిన్నములుకావు. సముద్రములో కలసినప్పుడు తద్దైక్యమును బొందుచున్నవి. అద్వైతమును బోధించు నుపనిషన్మహా వాక్యమును నీయర్థమే బోధించుచున్నది. ఆమహావాక్యము నిటనిచ్చుచున్నాడను.

"యథా నద్యస్స్యందమానాస్సముద్రేస్తంగచ్ఛంతి నామరూపేవిహాయ"

ఈయర్థమునే శ్రీపంతులవారును వైవాక్యములలో వ్రాయించియున్నారు. ఈమహావాక్యము శుద్ధాద్వైతమును బోధించునదియైయున్నది. త్రిమతములవారునుగూడ నుపనిషత్తులకన్నిటికిని దమమతపరముగానే యర్థము చేయుచు వచ్చినను బూర్వులును నిప్పటివారునుగూడ కొన్నిమహావాక్యముల ద్వైతమును మఱికొన్ని విశిష్టాద్వైతమును నేక కొన్నిద్వైతమును ముఖ్యముగాబోధించుచున్నవని యంగీకరించి యున్నారు. ఈవిషయమై వివేకానందస్వామి వేదాంతము పైనిచ్చిన యుపన్యాసముచూచిన నన్నియు బోధపడును. ఉపనిషత్తులలో "తత్త్వమసి" యనిబోధించు ఛాందోగ్యము పూర్తిగా నద్వైతమును బోధించుచున్నదని నిష్పక్ష

పాత బుద్ధిగలవారెల్లరు నంగీకరించియున్నారు. దానియందు పంతులవారు చెప్పినట్లుగా నదులు సముద్రములోఁ గలియు నను నుదాహరణమే యీఁబడియున్నది. ఆవాక్యముల నీక్రిం దనిచ్చుచున్నాఁడను.

"ఇమానోస్సమ్యనద్యః పురస్తాత్ప్రాచ్యస్స్యందన్తే పశ్చాత్ప్రతీ చ్యస్తాస్సముద్రాత్సముద్రమేవాపియన్తి సముద్రఏవభవన్తి తాయథాత్రనవిదురియ మహమస్మీయ మహమస్మీతి" — 10 ఖండము కాన పంతులవారు తెలిసియో తెలియకయో యద్వైతమునే బోధించినారు. తెలిసియో తెలియకయో యననేల వీరిమతమద్వైతము కాదు. అయినను వీరుదానినే తుదకుఁబోధింపవలసివచ్చినది. ఏమన యుక్తిచె ప్పవలసివచ్చునెడ అద్వైతమే నిలుచునుగాని ద్వైతము నిలువదు. ఎందుచేతనన నసత్తునుండి సత్తు పుట్టదుగదా? ప్రపంచ మెక్కడినుండి వచ్చినదన నితరమతములన్నియు మూకీభావమును వహింపవలసియున్నది. అద్వైతము మాత్రమే యీప్రశ్నకు సమాధానము చెప్పఁగలదు. ఇందును గూర్చి ప్రాజ్ఞులగు మాక్సుమూలరు దొరవారిట్లు వ్రాసియున్నారు:—

"Strange as Sankara's monism may seem to us, yet the current idea that God created the world out of nothing can, strictly speaking, mean nothing else than that nothing can ever exist by the side of God, that God,

out of his own energy supplied both the meterial and the efficient cause of the world.''

(శంకరుని యద్వైతమువ మనకెంత వింతగా కాన్పించి నను భగవంతుఁడు శూన్యమునుండియే ప్రపంచమును సృజించినాఁడను లోకోక్తికి నిజము చెప్పవలసివచ్చునెడ భగవంతునికంటె భిన్నముగా నతనిముందఱ నేదియును లేదనియు భగవంతుఁడే యీప్రపంచమునకు కారణము. కార్యము నైనాఁడనియు నర్థము చెప్పి తీరవలెను.) అనఁగాఁ దానే ప్రపంచమైనాఁడన్నమాట.

ఇందునుగూర్చి జస్టిసు మహాదేవగోవింద రెనడీగారిట్లు వ్రాసియున్నారు:—

"Material creation out of rothing is an impossible conception."

(ఈప్రపంచము శూన్యమునుండి సృజింపఁబడినదని తలంచుట యసాధ్యము)

ఈవిషయమై శ్రీవీరేశలింగము పంతుల వారును నిట్లు వ్రాసియున్నారు:—

"శూన్యమునుండి యెప్పుడును నొకవస్తువుపుట్టనేరదు"

కాననిప్పుడు ప్రపంచమెట్లువచ్చినదన శూన్యమునుండి రాలేదనవలెను. మఱి దేనినుండి వచ్చినది? భగవంతునికంటె మఱియొకపదార్థము మొదట లేదుగాన నీప్రపంచమంతయును దేవునినుండియే వచ్చినదనవలెను.

ఈశ్వరునుండి వచ్చినపదార్థము ఎప్పటికిని ననీశ్వర పదార్థము గాఁజాలదుకదా ? అగుననునెడఁ బులికి మేక పుట్టునని యు మామిడివిత్తువలన పనసచెట్టు పుట్టుననియుఁ గూడఁ జెప్పవచ్చునుగదా ? అట్లు చెప్పఁగూడదని యందఱును నంగీకరించియున్నారుగాన నీశ్వరునుండి యనీశ్వర పదార్థము కలుగుననుటకు వలనుపడదు. వీని నన్నిటిని గనియేకాఁబోలు ! పాపము ! పంతులవారు నద్వైతమునుగూర్చి "శంకరాచార్యులు" అను వ్యాసములో నిట్లువ్రాయించియున్నారు.

"అద్వైతమతము యుక్తిచేత చక్కఁగానే కానఁబడినను అనుష్ఠానమునకు మాత్రమంతగా అర్హమైనదికాదు"- పుట ౯౧ సం॥ ౪ పుట పంతులవా రద్వైతము యుక్తియుక్తమేయని యంగీకరించిరి కదా. ఇఁకదీని నధిక్షేపింపఁ బోనేల ? యుక్తియననేమో శ్రీ శ్రీ పంతులవారేయిట్లువ్రాయించియున్నారు.

"ఇంద్రియములకు గోచరములైన విషయములవలన మనము పొందిన యనుభవమును దెలియని విషయములయందుఁ జొప్పించి కార్యకారణ సంబంధముతో విమర్శించినమనకుఁ దోఁచునట్టి యభిప్రాయములు యుక్తులుగాని తద్భిన్నములైన వెల్లయుక్తులు కావుగదా."

ఈనిర్వచనముబట్టి యద్వైతము యుక్తియుక్తమని పంతులవారు చెప్పిరన తమ యింద్రియములకు గోచరములై

న విషయములవలన తాము పొందిన యనుభవమును దెలి యని విషయమునందు జొప్పించి, కార్యకారణ సంబంధము తో విమర్శించి చూడఁగాఁ దమకుఁ దోఁచినట్టి యభిప్రాయము తాము బ్రహ్మలమే యని తెలిసికొనుటగా మనము తలంపవలసియుండును. ఇఁక దీనింగూర్చి పంతులవారు మ ఱియొకలాగున తలంచుటకు సందుకలదా ?

పంతులవా రద్వైతులని చెప్పుటకై నేనింతవ్రాసియుం డలేదు. శ్రీపంతులవా రేమతమునుగూడ బాగుగాఁ దెలిసి కొనియుండని సర్వతోముఖ పాండిత్యముకలవా రగుటచే వీరుచేసినసిద్ధాంతములందే కొన్నితావుల ద్వైతము మఱి కొన్నితావుల విశిష్టాద్వైతము గాన్పించుచున్నమాట నిజ ము. నిక్కము చెప్పవలసివచ్చునెడ వీరి పావన చారిత్రము ను వ్రాసిన శ్రీతోలేటి సుబ్బారావు పంతులవారుచెప్పినట్లుగా వీరి మ స్తిష్క పేటిక మతశూన్యమై నాస్తికతా నిలయమైన ను గావచ్చును. అయాసుమనకేల ? వీరువ్రాసిన సిద్ధాంత వాక్యములందే యద్వైతమతబీజములు కలవు. వానిందీసి వేయుట కెవరికినిశక్యముకాదు.

# బ్రహ్మజ్ఞానము

జ్ఞానములలో నెల్ల బ్రహ్మజ్ఞానము మిక్కిలి కఠినమైనది. ఎందుచేతననఁగా జ్ఞేయమగు బ్రహ్మము అనంతమైనది. అట్టి యపారమగు బ్రహ్మమును దెలిసికొనుటకుఁగల యాధారములు మిక్కిలి తక్కువ. ఆయున్నవైనను అల్పములు. కాన బ్రహ్మమును దెలిసికొనుట మునులకును దుర్ఘటమై యున్నది. ఎట్లనఁ జూచి తెలిసికొందుమనిన.

"నతత్రచక్షుర్గచ్ఛతి"

అని వేదములు ఘోషించుచున్నట్లుగా మనదృష్టి యచటికిఁ బోనేరదు. పోనిండు బాగుగాఁ దెలిసికొనిన విజ్ఞులు వర్ణింపఁగా విని తెలిసికొందుమనిన.

"నవాగ్గచ్ఛతి"

అని శ్రుతులు మొఱలిడుచున్నట్లుగా నచటికి వాక్కులు బోనేరవు. పోనిండు మనస్సుచే నూహింతుమనిన.

"నమనః"

అని యామ్నాయములు చాటుచున్నట్లుగా నచటికి మనస్సును బోనేరదు. ఇఁక నెట్లు తెలిసికొందుమనిన-

"నవిజానీమః."

అనినిగమంబులు ప్రకటించునట్లుగా మనముభగవంతుని

తెలిసికొనఁజాలనే చాలము. మనమెంతకాలము భగవంతుఁడు తెలిసికొనఁబడఁదగిన పదార్థముగా నెంచి మన తెలివితేటలవినియోగించి పైఁగా నాతని దెలిసికొనఁ బ్రయత్నింతుమో యంతకాలమును ఆతని మనము తెలిసికొనం జాలము. కావుననే.

"అవిజ్ఞాతం విజానతామ్"

అని ప్రాఁజదువులు వాకొనుచున్నవి. మఱియు—

"యదిమన్యసేసువేదేతి దహరమేవాపినూనం" అని ప్రామినుకులు తెలిపినట్లుగా నేను తెలిసికొంటి ననుకొనెడివాఁడు నిజముగాఁ దెలిసికొనినది చాల తక్కువగా నుండును. ఈ యభిప్రాయమును మనమత గ్రంథములుమాత్రమే తెలిపియుండలేదు. అన్ని మతగ్రంథములునిట్లె తెలుపుచున్నవి. క్రైస్తవుల బైబిలు నిట్లె నుడువుచున్నది. మహమ్మదీయుల కొరానును ఇట్లె పలుకుచున్నది. బ్రాహ్మసామాజికుల యాత్మవేదమును నిట్లె భాషించుచున్నది.

"భగవంతుఁడు మనస్సునకును వాక్కునకును అందరానివాఁడని తేటపడుచున్నది."

అని బ్రాహ్మసామాజికులు తమగ్రంథములలో వ్రాసికొనియేయున్నారు.

"No man hath seen God at any time."

(మనుజుఁడు భగవంతునెప్పుడును గనుగొనియుండలేదు) అని బైబిలు చెప్పుచున్నది.

మనమతగ్రంధములన్నియు భగవంతుఁడవాఙ్మానస గోచరుఁడని తెలుపుచున్నవి. పశ్చిమదేశమునందలి జ్ఞానులగు స్పెన్సరు మొదలగువారును అవిజ్ఞేయుఁడు (unknowable) అని బోధించుచున్నారు. ఈవిషయమై సిసిరోయనుజ్ఞానియొకచిన్నకథను జెప్పియున్నాఁడు. దానినిట నుదహరించుట యనవసరముకాదు. ఒకప్రభువు ఒకజ్ఞానినిజూచి భగవంతుడన నేమియని ప్రశ్నవేసియున్నాఁడు. జ్ఞాని యించుక యాలోచించి రేపుసమాధానము చెప్పెదననె. నాఁడు రేపు వచ్చినది. రాజామరల తనప్రశ్నమువేసినాఁడు. జ్ఞాని రేపుచెప్పెదనని యుత్తరమిచ్చినాఁడు. ఇఁకనొక రేపువచ్చినది. మరల రాజుప్రశ్నించినాఁడు. జ్ఞాని యెప్పటియట్ల రేపుచెప్పెదననియే బదులిడినాఁడు. ఈరీతిగా రేపులసంఖ్యాకములుగా జరిగిపోయినవి. నృపునకుఁ దొందరపుట్టినది. అప్పుడు జ్ఞాని తేనిఁజూచి "ఓరాజేంద్రా, నీవు మొదట ప్రశ్నవేసినప్పుడొకదినము బాగుగానాలోచించుకొనిన నీప్రశ్నకుసమాధానమీయఁగలుగుదు ననుకొంటి. అట్లాలోచించుటచే నిఁకనొకనాఁడు కావలసివచ్చినది. దానితరువాత వేఱొకనాడవసరమైనది. ఈరీతిగా నాలోచించినకొలఁది కాలము గతించుచున్నదేకాని భగవంతుఁ డిట్టివాఁడని తెలుపుటకుమాత్రము నాకుసందర్భము కుదురకున్నది. ఆలోచించిన కొలఁది విషయము దూరముగాఁ బోవుచున్నది. భగవంతునిమనము తెలిసికొనఁజాలమని తుదకు దోఁచుచున్నది" అని కడపటి

సమాధానమును జెప్పినాఁడు.

అని యాసిసిరోయను జ్ఞాని చెప్పియున్నాఁడు. చదువరులారా, బ్రహ్మవిద్య యింత కఠినమైనది కావుననే లోకులిదేమి బ్రహ్మవిద్యయాయని పలుకుచుందురు. మనలోని దక్షిణామూర్తి యుపదేశము నీభావముచే కలిగించుచున్నది. దక్షిణామూర్తి మౌనముద్రను బూని మునులకు నుపదేశము నిచ్చెనఁట.

ఇఁక మనము భగవంతుని బొత్తుగా గ్రహింపఁజాలమా యనిన సర్వమయుఁడై యున్న దేవుని నిజస్థితినంతను మనము గ్రహింపఁజాలమని పైవాదముల యర్థముగాని బొత్తుగా గ్రహింపఁజాలమని కాదు. ఎవరిబుద్ధికిఁ దగినంతవారు గ్రహింతురు. అఖండాకృతియు నఖండతేజస్సునుగల సూర్యుని మనయింద్రియములు గ్రహింపఁగలిగినంత మనము గ్రహించుచున్నాము. అహర్నిశములు మనముచూచుచున్నా మనుకొనుచున్న గ్రహగోళముల- నిజము చెప్పవలసివచ్చిన- మనము చూడలేదనియే చెప్పవలయును. వాని నిజమైనయాకృతినిగాని వర్ణమునుగాని వస్తుతత్వమునుగాని మనము కనిపెట్టియుండలేదు. సూర్యుని మనము తెల్లనికాంతికలవానిగాను జేనెడు కైవారముగలవానిగాను జూచుచున్నాము. ఇవి రెండునుగూడ సత్యములుకావు. సూర్యకిరణములందు గల వర్ణములకు పరిమితిలేదు. ఆచిత్రభానుని యాకృతి వేల

కొలఁదిమైళ్ళ వైశాల్యముకలది. సూర్యవస్తుతత్వమేదియో యెవరికిని నేటికిఁగూడ బోధపడలేదు. పలువురు పలువిధములఁ దెలుపుచున్నారు. మనకు నేత్రగోచరము లగుచున్న వానిని గూర్చి మనకుగలుగుచున్న జ్ఞానమే యిట్లుండఁగా అవాఙ్మానసగోచరునిగూర్చి మనకుఁగలుగు జ్ఞానమెట్లుండునో బుద్ధిమంతులూహించుకొనుఁడు.

ఏరీతిని సూర్యుని వస్తుతత్వమును మనము గ్రహింపలేకపోయినను మన యింద్రియములు గ్రహింపఁగలిగినంతమట్టుకు గొప్పయాకృతి కలవానిని కొద్దియాకృతి కలవానిగా గ్రహించి యాయాపదార్థములను దెలిసికొంటిమని తలంచుచున్నామో యారీతినే యపరిమితుఁడగు భగవంతుని మనబుద్ధికిఁ దగినట్లుగాఁ బరిమితిగలవానినిగా గ్రహించి ధన్యులమనుకొనుచున్నాము. మనము భగవంతుని గ్రహించితిమనిన నాతని గ్రిందుపఱచితిమనియే యర్థముకాని వేఱొండు కాదవ మనకుఁగలిగిన యీ రీతి అల్పజ్ఞానమునకును అసత్యజ్ఞానమునకును విఱ్ఱవీఁగి కొందఱు తమదేమో సత్యజ్ఞానమైనట్లు పరులదికానట్లును దామేమో భగవంతుని ఘనపఱచుచుండఁగా నితరులాతని క్రిందుపఱచుచున్నట్లును భ్రమసి వృథాగా పరమతనిందనమునుజేసి వృథా కలహములఁ బెంచుదురు.

హిందువులు భగవంతుఁడు గరుడాకృతిఁ దాల్చినట్లుగా భావించిన దానిని బరిహాసించుచు క్రైస్తవులు దేవుఁడు పా

పురపురూపమును దాల్చినాఁడని నమ్ముచున్నారు. గరుడా కృతిదాల్చుట గర్హ్యమైన పారావతాకృతిని దాల్చుట యుట్టిదికాదా ? ఇట్టివనేకములు కలవు.

ఇఁక పూర్వపు మతములన్నిటిని ద్రోసిరాజని నూతనముగా వినిర్మలమతమును గలిగించితి మనుకొను బ్రాహ్మసామాజికుల వైఖరిఁగనుఁడు. వీరు మతగ్రంథముల నమ్మరంట! ప్రపంచమే వీరివేదమఁట! ఇట్టి పరిజ్ఞాతలు హిందువులఁజేయుచున్న యాక్షేపణముల ధోరణిఁగనుఁడు:—

" ఓ మూఢజనులారా! మీరెంతకాల మింకను సర్వదయాపరుడైన పరమేశ్వరుని యారాధనమును మానివేసి మీరుసృష్టించిన కఱ్ఱదేవతలను రాతిదేవతలను బట్టుకొని దేవులాడుచుండెదరు? ఎప్పుడైన దేవతలైనవారు మనుష్యులకు రోగములు తెచ్చిపెట్టుదురా? పరులను నిష్కారణముగా బాధించుట దేవతాస్వభావమునకుఁ దగియుండునా?"

అని పరులయూహల నిరసించుటలోఁ దన యపరిమితబుద్ధి సంపదను వినియోగించిన యీమహాజ్ఞాని తనప్రపంచవేదమునుగూర్చి ముచ్చటించుచు నిట్లు వ్రాసియున్నాఁడు.

"సింహము పులి, పాము, తేలు, మొదలయిన దుష్టజంతువులను, పిడుగు మొదలయినవానినిగూడ మనకు దైవభయమును, సద్గుణములును గలుగుటకయియే, నయమును భయమును జూపి బిడ్డల సన్మార్గమునకు దింప తండ్రివంటియీశ్వరుఁడు సృజించియున్నాఁడు" మేలు వివేకనిధీ! మేలుజ్ఞా

నధురీణా! పిడుగు పాము మొదలయినవానిని జీవదయాపరు డు మనకు నీతిని బోధించుటకయిచో సృజించినాఁడుగా! అ యిన నవి పూజనీయములేకదా. మనకు నీతినిబోధింప నా లోకమునుండి యీలోకమునకు వచ్చిన యీసర్పాదులు మ నకుఁ బూజనీయములెట్లు కాకుండును? అయ్యా! ఎవరికి నీతికఅవుటకు? ప్రతివత్సరమును అవి నోటవేసికొనుచున్న యసంఖ్యాకులగు జనులకా? మిగిలినవారికా? మొదటివా రికనవారు మృతులైయెరి. ఇఁక వారికి చేయుబోధయేము న్నది? మిగిలినవారి కనపిడుగుమొత్తినవాని యవస్థనుకా చికాని పిడుగునుజూచిగానియేమినీతి గ్రహింపవలసియుండు ను? దుర్మార్గు లిట్లు నశింతురనియా? సన్మార్గులను పిడు గు మొత్తుటలేదో? ఇఁక గ్రహింపవలసిన దేమున్నది? పాము, పిడుగు, భూకంపము, ప్రళయము మొదలయినవాని నిఁ బంపి నిష్కారణముగా సన్మార్గులనుదుర్మార్గులను గూడ హటాత్తుగా నశింపఁజేయుచున్నవాఁడు దయామయుఁడెట్లు కాఁగలఁడు? జ్ఞాననిధీ! ఒక్కమారుగా నసంఖ్యాకులగు జ నుల రూపుమాపు ప్రళయముల సృజించినవాఁడు నయ మును భయమును జూపి బిడ్డల సన్మార్గమునకు దింపు తండ్రివంటివాఁడా! నయమును భయమును గలుగుటకై బి డ్డలఁజంపివేసిన తండ్రి యొచటనైనఁగలఁడా? ఎచ్చటనైననున్న వాఁడు బుద్ధిమంతుఁడని పలుకఁబడునా? ఇట్టి వివేకముగల మహాజ్ఞాని దేవుఁడుగోగములు దెచ్చిపెట్టుచున్నాఁడనిన నిఁక

పింతపడనేల ? రోగమువలన నయమును భయమునుగల్గించు చున్నాఁడనియేల చెప్పరాదు? "నరులను నిష్కారణముగా బాధించుట దేవతాస్వభావమునకుఁ దగియుండునా" యని తలంచు వివేకి నరుల నిష్కారణముగా మృత్యుముఖమున వేయుట దేవతా స్వభావమనుకొనుట వివేకమా ? లోకములో వివేకులగువారేమి చెప్పుచున్నారు ? ప్రజలను భయపెట్టి తనవశము చేసికొనవలెనని చూచువాఁడు అవివేకియుఁగ్రూరుఁడుననియు జనులకు యుక్తాయుక్తపరిజ్ఞానము కలిగించిజ్ఞానమార్గమున లోకమును దనవశము చేసికొనువాఁడువివేకియనియుఁజెప్పుచున్నారు. కానభగవంతుఁడు పిడుగు మొదలగువానిని గల్పించి ప్రజలందు భీతిని బుట్టించి తనవశము చేసికొనఁజూచుచున్నాడఁనిన క్రూరుఁడనియు నవివేకియనియుఁ దేలును.

మఱియును ఈబుద్ధిమంతుఁడు వ్రాసిన యీక్రింది వాక్యములంగనుఁడు.

"అంగహీనులును బలహీనులును స్వదోషమువలనగాక దైవవంచనము చేత పాటుపడలేకపోవుదురుగనుక అట్టివారికిదానము చేయుటయే మానవధర్మము."

దీనివలన లోకములోఁ దా మేదోషమును జేయకపోయినను అంగహీనులు బలహీనులునైనవారు పలువురు కలరనియు వారిని దైవము వంచించినాఁడనియుఁ దేలుచున్నది. ఈ వ్రాఁతవలన దైవమువంచకుఁడని తెలుపుటకేమైన సందియ

మున్నదా? లేదు. ఇఁక నిదియేటి వివేకము ? ఈ మాత్రపు తెలివికి పురాణములఁదిట్టనేల ? పరమతముల నిందింపనేల?

ప్రపంచవ్యాపారమునుబట్టి చూచిన భగవంతుఁ డవివేకి యనియు నసమర్థుఁడనియుఁ గ్రూరుఁడనియుఁ దేలుచున్నది. ప్రకృతిజ్ఞాన ధురీణుఁడగు మిల్లను తార్కికుఁడు భగవంతుఁడొక హాస్యాస్పదమగు పదార్థముగా వర్ణించియున్నాఁడు. వానికి మిల్లుగారి దేవుఁడు అని (Mill's God) పేరు. ఇఁక నొక ప్రకృతిశాస్త్రవేత్త “ లోకములో నమితమగు కీడు గలదుగాన దానిని గలిగించిన, అట్లుకాదేని, అదికలుగుచుండ నపేక్షించిన దుర్మార్గుఁడగును. సమర్థతలేకున్న శక్తిహీనుఁడగును.” అని పలికినాఁడు. కాన లోకమును భగవంతుని క్రిందుపరచుచునే యున్నదికాని వేఱుకాదు.

ఇఁక భగవంతుని దెలిసికొనుటకు నాధారమేదియనిన నాధారమున్నది. అది యేదియనిన నిశ్చలమగు భక్తి. భక్తికలిగిన వాఁడగుటచే ప్రపంచమే వేదముగా నమ్మువాఁడు ప్రపంచమునుజూచియే భగవంతుని అనంతకళ్యాణగుణపరిపూర్ణునిగా గ్రహించుచున్నాఁడు. అట్లనే భక్తిగలిగినవాఁడగుటచే దైవదత్తగ్రంథము కలదనుకొనువాఁడు దానినిబట్టి దైవమనంతకళ్యాణగుణుఁడుగా నున్నట్లు గ్రహించుచున్నాఁడు. వేదములును ప్రపంచమునుజూచి భగవంతునిమహిమను గ్రహింపవలసినదనికూడఁ దెలుపుచున్నవి.

వేదములు దైవదత్తములనినను అట్లుకాక పూర్వులయ
నుభవమును దెలుపు గ్రంధములనినను గూడఁ బూజనీయము
లే యగుచున్నవి. కావున వినిర్మలమగు భక్తి, వేదములందా
దరభావము, వివేకము ఇవియుండిన బ్రహ్మజ్ఞానము కుదురు
నేగాని కేవలభక్తిచేగాని కేవలవేదవేత్తృత్వమువలనఁగాని కే
వల వివేకమువలనఁ గాని భగవంతుని మనము తెలిసికొనఁ
జాలము.

గడచిన పత్రికలో ప్రపంచమునే తమవేదముగా నమ్ము
బ్రాహ్మసామాజికుల దైవము ప్రపంచమును బట్టి యెట్టిస్థి
తివచ్చునో తెలిపియుంటిమి కదా. ఇఁక బైబిలును నమ్ము క్రై
స్తవుల దైవమునుగూర్చి కూడ నించుక విమర్శించి చూతము.

హిందువుల దైవతముల నధిక్షేపించు క్రైస్తవుల దైవ
మునుగూర్చి రాజారామ మోహనరాయల వారిట్లు వ్రాయు
చున్నారు.

"With a view to prove the errors of the Poorans and Tuntrus, you say, that the Poorans represent god as possessed of various names and forms as possessed of a wife and children, and as subject to the senses, and to the discharge of bodily functions; from which it follows that there are many gods, that they are subject to sensual pleasure and the omnipresence of God cannot be maintained. I therefore humbly ask the missionary gentlemen whether or not they call Jesus Christ who is possessed

of the human form also the Holy Ghost who is possessed of the dove shape, the very God? (1) and whether they do not consider that Jesus christ, the very God, received impressions by the external organs, eyes &c. and operated by means of the active organs, hands &c. And whether or not they consider him as subject to all the human passions? Was he angry or not? (2) Was his mind afflicted or not? (3) Did he Experience any suffering or pain? (4) And did he not eat and drink? (5) Did he not live a long time with his own mother, brothers and relatives? (6) Was he not born, (7) and did he not die? (8 And did not the Holy Ghost, who is the very God, in the form of a dove remove from one place to another? (9) And did he not beget Jesus Christ by his intercourse with a woman? (10) If they acknowledge all this, then they cannot find fault with Poorans"

(పురాణములందును తంత్రములందును దోషముల పట్టుతలంపుతో మీరు (మిషనెరీలు) పురాణములందు దేవుఁడు వివిధములైన నామరూపములను భార్యాపుత్రులను గలిగి యున్నట్లును ఇంద్రియగోచరుఁడై దేహకృత్యములకు లోనైనట్లును; అందుమూలముచే పలువురు భగవంతులు కలరనియు వారికి కామక్రోధాదులు కలవనియు, సర్వవ్యాపకత్వమునకు భంగము వచ్చుచున్నదనియుఁ, జెప్పి పురాణములనధిక్షేపింతురు. కావున వినయపూర్వకముగా ఘనులైన మిషనెరీల నీ

క్రిందిప్రశ్నల వేయుచున్నాను. (1) మానవదేహమును దాల్చిన క్రీస్తును పావురపురూపును ధరించిన పరిశుద్ధాత్మయు నుసరియైన భగవంతుడగుదురా? కారా? (2) భగవంతుఁడేయైన క్రీస్తు నేత్రాదిజ్ఞానేంద్రియముల మూలముగా విషయగ్రహణము చేసెనని తాము తలంపరా? మఱియును హస్తాది కరణేంద్రియముల మూలముగాఁ బనిచేసెనని తమ రెంతురా? లేదా? ఆతఁడు మనుష్యవాంఛలకు లోనైనాఁడని భావింతురా? లేదా? ఆతఁడు క్రోధమును వహింపలేదా? (3) ఆతనిమనస్సు క్షోభించినదా? లేదా? ఆతఁడేదేని అనుభవమును గాని బాధనుగాని పొందెనా? (4) ఆతఁడు తినలేదా? త్రాగలేదా? ఆతఁడు తల్లి, తమ్ములు, బంధువులు, మొదలగువారితో చిరకాలము జీవింపలేదా? (6) ఆతఁడు పుట్టలేదా? గిట్టలేదా? (7) భగవంతుఁడేయైన పరిశుద్ధాత్మ పావురపురూపునంది యొకతావునుండి యింకనొకతావునకు సంచరింపలేదా? (10) ఒక స్త్రీతో సంపర్కము కలిగించుకొని యాతఁడు క్రీస్తునుగనలేదా? వీనినన్నిటిని అంగీకరించు క్రైస్తవులు ఇఁక పురాణములందుఁ దప్పెటు పట్టఁగలరు.)

ప్రకృతినిబట్టి దైవము దోషదూషితుఁడగుచున్నాఁడని మిల్లుమొదలగు క్రైస్తవులు నుడువుచున్నారు. బైబిలును బట్టి దైవము నింద్యుఁడగుచున్నాఁడని మరల రామమోహనరాయలవారు మున్నగు బ్రాహ్మసామాజికులు పలుకుచు

న్నారు. ఎవరిదోషములు వారికిఁ దెలియుటలేదు. ఎందుమూలముచేత? తమతమ మతములందు తమకు భక్తి కలదు కావున.

తమయవస్థలీరీతి నున్నను గూడ నీయుభయ పక్షముల వారును మరల హిందువుల పురాణములందున్న విషయముల నధిక్షేపించుటలోఁ దమ పాండిత్యమును సిగ్గువిడచి చూపఁబోవుచున్నారు. ఎందుచేత? స్వపక్షమునందున్న భక్తిపరపక్షమునందు లేకపోవుటచేతనే. బైబిలునందు భక్తియుండుటచే క్రైస్తవునకు పరిశుద్ధాత్మ పరపురుషుని భార్యతో సంపర్కమును గలిగించుకొని గర్భమును నిలుపుట దోషముగాఁ గాన్పించినదికాదు. బైబిలునందు భక్తిలేకపోవుటచే రామమోహనరాయలవారి కయ్యదిదోషముగాఁ గాన్పించినది. మఱియును బ్రకృతియందు జారత్వాదిదోషములు మెండుగాఁ గాన్పించుచుండినను సర్వశక్తుఁడై యుండియు దానిని నివారింపక యుపేక్షించుచున్న దైవమును దోషిగానెన్నుటకు మాఱుగా బ్రాహ్మసామాజికులు సకలసద్గుణసమేతునిగా నాతని భావించుచున్నారు. ప్రకృతియందు భక్తిలేకపోవుటచే నితరులు దానియందు గాన్పించుదోషములను బట్టి భగవంతుని దోషిగా నెన్నుచున్నారు.

అట్లయిన భక్తిఁదోషమునుగుణముగా గ్రహించునట్లుచేయునా యన నట్లుగాదు. వివేకముతోఁగూడిన నిజమైనభక్తి యేయేవిషయము నెంతవఱకు గ్రహింపవలయునో యా

నుగాబోధించును. భక్తిలేమివిషయ విమర్శనమును హద్దు దాటించును. అందుమూలముచే కువాదములు బయలువెడలును. సద్భక్తి గలిగియుండుటకును లేకుండుటకును నిదియే భేదము. అందుమూలము చేతనే ముందు భక్తిని సంపాదించుకొనవలసినదని యన్నిమతములవారును గూడఁ జెప్పుచుందురు.

బ్రహ్మజ్ఞానము కలుగుట యెట్లు? వేదములీవిషయమునఁ బరస్పరవిరుద్ధమంగాఁబలుకుచున్నవి. ఒకచోట "యతోవాచో నివర్తంతే అప్రాప్యమనసాసహ" (మనస్సుతోఁగూడ వాక్కులెవనినుండి మరలిపోవుచున్నవో అనఁగా అవాఙ్మానసగోచరుఁడు భగవంతుఁడు) అని తెలుపఁబడి యున్నది. ఇఁక నొకచోట 'బ్రహ్మవేద బ్రహ్మైవభవతి' (బ్రహ్మమును దెలిసికొని బ్రహ్మమే యగుచున్నాఁడు) అని తెలుపఁబడి యున్నది. ఇదియెట్లు పొసఁగును? అవాఙ్మానసగోచరుని దెలిసికొనుట యెట్లు? ఇదిపరస్పర విరుద్ధము కాదా యనియడిగిన నట్లు కాదు. స్థూలదృష్టిచేఁజూచిన నట్లుకాన్పించినను సూక్ష్మదృష్టిచేఁజూచిన నిందు సత్యమే కాన్పించుచున్నది. అది యెట్లనిన:—

"యతోవాచో నివర్తంతే అప్రాప్యమనసాసహ" మున్నగు శ్రుతివాక్యములు భగవంతుని ప్రకాశింపఁజేసి మనకుఁదెలియజాలు సాధనములేవియును లేవని తెలుపుచున్నవి. అట్లనమనము భగవంతుని దెలిసికొనలేమనుట కాదా?

సాధనములేనప్పుడు మనకు బ్రహ్మము సాధ్యమెట్లగునందు రేని- అట్లనఁగూడదు. లోకములో సాధనకలాపసాహా య్యము నందినంగాని మనకుఁ దెలియరాని వస్తువులుకొన్ని గలవు.అట్టితరసాహాయ్య మక్కఱలేకయే తెలియవచ్చుపదా ర్థములు కొన్ని గలవు. మొదటితరగతివాని నప్రకాశవస్తు వులనియు రెండవతెగవానిని స్వప్రకాశవస్తువులనియు వేత్తల గువారు చెప్పుదురు. అప్రకాశవస్తువులఁ దెలిసికొనుటకయి స్వప్రకాశవస్తువుల సాహాయ్య ముండితీరవలెను. లేదేని అవి గోచరింపవు. స్వప్రకాశవస్తువులను దెలిసికొనుట కితరవస్తు సహాయ మేదియునక్కఱలేదు. దీపాదికములు స్వప్రకాశవ స్తువులు, ఘటాదులు అప్రకాశ వస్తువులు.గోడలు మేడలు మొదలగువానినిఁ జూచుటకయి మనకుదీపాదికములయొక్క సాహాయ్యమవసరము అంతియకాని దీపాదికములను జూచుట కయి నితరవస్తువులతో నేదియు నవసరముకాదు. ఒకవిష యమునమాత్రమే స్వయంప్రకాశమయి యున్న జడముల వి షయమేయిట్లుండఁగా అన్ని విధములచేతనుఅంతటనుఅన్ని కా లములందును స్వయముగాఁ బ్రకాశించు బ్రహ్మమును దెలి సికొనుట కితరవస్తుసాహాయ్యమేల ? సాధనమేల ?

మనము వజ్రాదిమణులనుజూచి కాంతిగల పదార్థముల ను గొనుచున్నాముకాని నిక్కము చెప్పవలసివచ్చిన నయ్యవి స్వయంప్రకాశమాన పదార్థములుకావు. సూర్యరశ్మి మూలముగానే యయ్యవి యట్లుప్రకాశించుచున్నవి. అట్లనే

సూర్యాదులును స్వయంప్రకాశమాన పదార్థములు కారు.
స్వయముగా ప్రకాశించుచు వానినిగూడఁ బ్రకాశింపఁ జే
యువాఁడు వేఱుగాఁగలఁడు. అతఁడే భగవంతుఁడు. "నత
త్రసూర్యోభాతి నచంద్రతారకం। నేమావిద్యుతోభాన్తి కు
తోయమగ్నిః। తమేవభాన్తమనుభాతిసర్వం తస్యభాసా స
ర్వమిదంవిభాతి" (బ్రహ్మమునుసూర్యుఁడుప్రకాశింపఁజేయలేఁ
డు చంద్రతారకములును బ్రకాశింపఁజేయనేరవు. మెఱుపు
లును జేయలేవు అగ్నిమాటచెప్పెడిదేమి. ప్రకాశించుచున్న
యాతనిననుసరించియే సర్వమును బ్రకాశించుచున్నది. అతని
కాంతిమూలముగా నిదియంతయుఁ బ్రకాశించుచున్నది.) అ
నుశ్రుతిమూలముగా స్వయంప్రకాశమానుఁడొక్క భగవం
తుఁడే యనియును నాతని కాంతిమూలముగా నీలోకమంత
యుఁ బ్రకాశించుచున్న దనియుఁ దేలుచున్నది.

అట్టియైన భగవంతుఁడెందుల కందఱికిని గోచరుం డగుట
లేదు! అనిన నయ్యదిమనలోపమే. మనమొకవస్తువును దెలిసి
కొనఁ గోరినపుడు మనకును ఆవస్తువునకును నడుమగలయా
వరణము పోవలెను. అట్లుకాకున్న నయ్యది యెంతప్రకా
శమాన పదార్థమయినను దానినిమనము తెలిసికొనఁ
లము. సూర్యుఁడులోకమునంతను బ్రకాశింపఁజేయఁగలశ
కలవాఁడయివిరాజిల్లుచున్నాఁడు. అయినను మన మొకగదిలో
గూర్చుండి యుందుమేని మనమాసూర్యునిఁ జూడఁజాలము.
గదిలోనున్న మనము దేదీప్యమానముగాఁ బ్రకాశించుచున్న

సూర్యుని జూడఁగోరుదుమేని మనకును సూర్యునకును నడుమ నడ్డుగనున్న వస్తువుల యాతంకము లేకుండ జేసికొనవలెను. అప్పుడు మనము సూర్యుని జూడఁగలిగియుందుము. మనము చేయవలసినదంతియ. ఇతరపదార్థ విషయమట్టిది కాదు. మనము లోకాతీతమయిన హిమవత్పర్వతమును జూడఁదలంతుమేని మనకును ఆపర్వతమునకును నడుమనున్న యడ్డును మనము తొలఁగించుకొనినంతన కార్యము లేదు. ఆమహాపర్వతమును ప్రకాశింపఁజేయు సూర్యకాంతికూడ మనకు సహాయమయి యుండవలెను. కావున లోకమునంతను ప్రకాశింపఁజేయుచున్న సూర్యుని జూచుటకయి యావరణభంగమెట్లు కావలసియున్నదో అట్లే అఖండజ్యోతియై సర్వకాల సర్వావస్థలయందును ప్రకాశించుచున్న భగవంతుని మనము తెలిసికొనుటకు నావరణభంగము మాత్రము కావలెను. అంతియ. ఆవరణభంగమొనరించుకొని సంసారాంధువులనుండి యీవలఁబడినవారికి మాత్రమే యితరసాహాయ్యమక్కఱలేక యే భగవంతుఁడు గోచరుఁడగును అజ్ఞానావరణభంగమొనరించిన వానికాతఁడు సులభముగా గోచరుఁడగును. అదిలేనంతకాలము గోచరుఁడు కాఁడు. అజ్ఞానావరణ భంగమొనరించుకొనుపని మనచేతులలోనే యున్నది. కాన "బ్రహ్మవిద బ్రహ్మైవభవతి" మొదలయిన శ్రుతులట్లు బోధించుచున్నవి. ఇందుఁ బరస్పర విరుద్ధమేదియును లేదు.

బ్రహ్మ సామాజికులు నిట్లే తలంచు చున్నారు :—

"If the Supreme God is the wealth of our hearts how is it that we cannot see Him? What is there that stands as an intervention between us and Him? That intervention is in ourselves. Our desire and anxiety for worldly pleasure is that intervention. We are not at a distance from God in such a light; it is our selfishness and our wickedness which has thrown us from Him. This is the advice of Monotheism—enjoy the delight of God by giving up all desires of worldly pleasure and avoiding all taints of sin; if we are impure in ourselves how can there be a desire to go to that pure person."

అని మహర్షి దేవేంద్రనాథఠాకురుగారు చెప్పియున్నారు. ఈవిషయమునే పండితశిరోమణులగు శివకుమారమిశ్రులవారు ప్రయాగలో జరిగిన సనాతనధర్మ మహాసభలో నిపుణముగా ముచ్చటించియున్నారు.

# రావుబహదర్ వీరేశలింగం పంతులుగారి యాత్మజ్ఞానము.

---

శ్రీరావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగా
రులోకమును దమ్మనుకరింపఁ గోరికొనుచున్నారు. పలు
వురుపత్రికాధిపతులు శ్రీపంతులవారు మన దేశమునకు మా
ర్గదర్శకులై యున్నారని నుడువుచున్నారు. బహుజనులు
వారిని ప్రమాణముగాదీసికొనఁబోవుచున్నారు. ఇట్టివారియొ
క్కసామర్థ్య మెంతటిదో లోక మెఱింగియుండుట యావస
రముకాదను బుద్ధిమంతు లుండఁజాలరుకదా. కావున వీరి
సామర్థ్యమును గూర్చి లోకహితార్థమించుక వ్రాయుచు
న్నాఁడను. జ్ఞానములలోనెల్ల ఆత్మజ్ఞానము ముఖ్యమయినద
నియందఱును అంగీకరించియున్నారు. ఆహేతువుచేతను ఈ
లోకమునకు బహూపకారకమై యాస్తిక్యమును గలిగిం
చుచున్న విగ్రహారాధనమును బరిపరివిధముల నిందించి మి
క్కిలి దుస్సాధ్యమయిన యాత్మజ్ఞానముకలవారికి నియమిం
పఁబడిన మానసికారాధనమునుసర్వత్ర యుంచవలెనని నొ
క్కివక్కాణించుటచేతను బహుధర్మములను జక్కఁగా బో
ధించు జన్మాంతరాదులను దృణీకరించుచుండుటచేతను శ్రీ

పంతులవారికి "ఆత్మను" గూర్చి యెంత తెలియునో ముందుచెప్పెదను.

పంతులవారు విరచించిన గ్రంథములనెల్లఁ జదివిచూచినఁ బక్షపాతము లేనిబుద్ధిమంతులెల్లరు శ్రీపంతులవారికి ఆత్మను గూర్చి యేమియును తెలియకపోవుటయగాక పైఁగా విపరీతజ్ఞానముకూడఁ గలదని నిస్సంశయముగాఁ జెప్పితీరుదురు. ఏమన.

## ఆత్మయననేమి ?

శ్రీపంతులవారు "మనస్సే పరమాత్మ" (సం 9 పుట 273) అనియు "సర్వవ్యాపియై నాశరహితమైయుండెడి మనస్సే పరమాత్మ" (సం 8 పుట 274) అనియువ్రాసియుండుటచేత వీరుమనస్సు నాత్మగాఁగ్రహించినారని తెలియవచ్చుచున్నది. ఇది వింతకాదా! మనపెద్దలు మనస్సాత్మయని యెన్నండును జెప్పియుండలేదు. మనస్సాత్మకాదనికూడ నొక్కిచెప్పియున్నారు. ఇతర విషయములందేయేప్రజ్ఞలనితరదేశస్థు లెంతసంపాదించినను ఆత్మవిషయమునమాత్రమంతగా వారుపరిశోధించి యుండలేదు. ఈపరిశోధనములో మనపెద్దలే ఘనమయినపని చేసియున్నారు. ఈవిషయమును ఖండాంతరులుకూడ సంగీకరించియున్నారు. ఇందులకుఁ బంతులవారును అంగీకరించిరి. కాని యాత్మనుగూర్చి మనపెద్దలుచెప్పినదానిని గ్రహింపఁజాలక మనస్సునే యాత్మగా

వీరుతలంచిరి. ఈతలంపు పాశ్చాత్యులలోఁ గొందఱికిఁగలదు. అది వీరికెక్కుడుగా రుచించినది కాఁబోలును!

బాగుగా నాలోచించిచూచినమనస్సు నాత్మయనుట సందర్భింపదు. ఎట్లనఁ శ్రీవీరేశలింగము పంతులవారు చక్షురాదీంద్రియము లాత్మ కావనుటకీ క్రిందియుక్తిని జెప్పియున్నారు. ఏదియన "మఱియు ప్రతిదేహికిని నాహస్తము, నాకర్ణము, నాముక్కు, నానోరు, అని తానొకఁడును తనకంటె భిన్నములయిన యవయవములు పెక్కులును అను జ్ఞానము స్వభావసిద్ధముగానె పుట్టుచున్నది. ఈ యింద్రియములన్నియు ఆత్మ కుపకరణములు గానే కానవచ్చు చున్నవి కాని యవియే యాత్మలుగా నెంత మాత్రము కానిపించు చుండ లేదు" అని వ్రాయించిరి 'నా కన్ను' 'నా ముక్కు' అనినప్పుడు నేను వేఱు, కన్నుముక్కు వేఱు ననుజ్ఞానము సహజముగా కలుగుచున్నదని పంతులవారు సెలవిచ్చిరి. ఆరీతినే మనము "నామనస్సు" అని వాడుచున్నాము. కాఁబట్టి మనము వేఱును మనమనస్సులు వేఱును గావలెను. ఆత్మజ్ఞానము లేనివారుమాత్రమే నాయాత్మయందురు గాన దానిచే నేను వేఱుగను ఆత్మ వేఱుగను గ్రహింపరాదని పంతులవారు నుడివిరి. అట్లనే "నామనస్సు" అనుటయు సందు లేని అట్లనుటకు వలనుపడదు. ఏమన ఆత్మజ్ఞానుల మనుకొను పంతులవారే పలుతావుల "మనము మనమనస్సనందు" (సం 7 పుట 166)- "మనయానందము మనమనస్సు

లో నున్నది" (సం 7 పుట 255)- "మీామనస్సులయందుం చుకొని" (సం 7 పుట 260)- "నామనస్సునకిప్పుడు" (సం 7 పుట 180)"మనమనస్సులు మరలనిర్మల మగును" (సం 7 పుట 187) "మనమనస్సులలో" (సం 7 పుట 116) అని మనమువేఱు మనమనస్సులువేఱు నైనట్లుగా వ్రాసి యు న్నారు. ఇట్లు బహుస్థలములయందు వ్రాసియుండుటచే ని య్యది ప్రమాదమనుటకు వీలులేదు. పంతులవారు "నామ నస్సు" అనితమకంటె మనస్సు భిన్నమయినదిగాఁ దలంచు ట యుచితమే. ఎందుచేతనన నేత్రాదులెట్లు లవయవములై యున్నవో యట్లే మనస్సును నొక్కయవయవమై యున్న ది. నేత్రాదులు బాహ్యేంద్రియములై నమనస్సు అంతరింద్రి యము (అంతఃకరణము) అనిప్రాజ్ఞులెల్లరు నంగీకరించి యు న్నారు. శ్రీపంతులవారును ఇందులకును నంగీకరించినట్లు వారి వ్రాతలవలనఁ దెలియవచ్చుచున్నది. "ఆతఁడు నిరా కారుడగుటచేత బాహ్యేంద్రియములకు గోచరించువాఁడు కాఁడనియు కేవలమాన సైకవేద్యుఁడనియు" (సం 8 పు ట 42) అని పంతులవారువ్రాయించియున్నారు. దీనినిఁబట్టి మనస్సు అంతరింద్రియమైనట్లు తేలుచున్నది. మఱియును "ఇ ట్టిజ్ఞానమునకు త్వక్కు, చక్షువు, శ్రోత్రము, జిహ్వా, ఘ్రాణ ము అను బాహ్యకరణము లయిదును మన మనస్సును అంతఃకరణ మొకటి యు సాధనములు" (సం 8 పుట 264) అని విస్పష్టము గా మనస్సు నొక్క కర

ణము ( ఇంద్రియము ) గాఁ బంతుల వారు స్వహస్తము తో వ్రాయించి యున్నారు. ఆత్మకు సాధనమయిన యింద్రియ మెప్పుడైన నాత్మయే కాఁగలదా ? కాదు. అట్లయిన నేత్రాదులును ఆత్మలే కావలసి వచ్చునుగదా. కాఁబట్టి యాత్మ యవయవి కాని యవయవము కాదు. ఇంకను "ఆలోచన యు నుద్దేశమును ఎప్పుడును బుద్ధియొక్కయు మనస్సుయొక్కయు పనులు కాబట్టియాఁతడు ఆత్మస్వరూపుడైనట్టుస్పష్ట మగుచున్నది" (సం 8 పుట 165) అను దానివలన బుద్ధియు మనస్సును ఆత్మయైనట్లు గాన్పించుచున్నది. అట్లనుటకు వలనుపడదు. "బుద్ధినిమించిన సాధనము వేఱొకటి లేదు" (సం 8 పుట 168) "కాఁబట్టి యీశ్వరజ్ఞానమును బొందుటకు బుద్ధియు, సృష్టియు నీరెండును మాత్రమే మహాసాధనములు" (సం 8 పుట 174) అనురీతిగా పంతులవారు పలుతావుల వ్రాసి యుండుటచే మనస్సు సాధనమని వారివ్రాతల వలననేగూడఁ దెలియవచ్చుచున్నది. ఎవరికి సాధనము ? ఆత్మకు. కాన ఆత్మ వేఱు దాని సాధనమైనమనస్సు వేఱు అని చెప్పవలెను.

ఇంక మనుజుఁడు 'నామనస్సు' అని తాను వేఱును తనమనస్సు వేఱునై యున్నట్లు మాటలాడుటయు కాక తనకు మనస్సు నొక కరణముగా నెంచుటయు కాక తాను మనస్సునకొకప్పుడు లొంగిపోవుచున్నట్టు మఱియొకప్పుడు దానిని దనవశము చేసికొని నిగ్రహించుచున్నట్టు అనుభవముచేఁ దెలిసికొను

చున్నాఁడు. కావుననే మనోనిగ్రహమును జేయవలెను. మనస్సును వశపఱచుకొనవలెను. మున్నగుబోధలు విజ్ఞులు చేయుచున్నారు. తానేమనస్సయినయెడల మనస్సును దాను వశపఱచుకొనుట యెట్లు? అందేమి యర్థముండగలదు. "మనగట్టితనమంతయు దూరముగానుండి నీతులుచెప్పవఱకే సాగునుగాని మనమనస్సు నొక్కసారి యాప్రవక్కపోనిచ్చినయెడల" (సం 7 పుట 285) అనువాక్యములందు మనస్సును మానము నడుపుటనుగూర్చి శ్రీపంతులవారు ముచ్చటించి యున్నారు. "పర్వతము సముద్రమునందు తేలుటయెంతయసాధ్యమో సంసారములోనున్నవారు చక్కనిస్త్రీని చూచినప్పుడు మనస్సునునిగ్రహింపఁగలుగుట యంత యసాధ్యమని యాకవిసార్వభౌముని తాత్పర్యము" (సం 7 పుట 286) అనువాక్యములందు శ్రీపంతులవారు మనుజులు మనస్సును నిగ్రహించుటనుగూర్చి ముచ్చటించి యుండిరి. మఱియు 'మనమనస్సులు కూడ నొకవేళ చలింపవచ్చును గనుక ముందుగా చెడుమార్గమునఁ బ్రవేశించుటకవకాశ మిచ్చి యందు బ్రవేశించిన తర్వాత వానితో (మన మనస్సులతో) పోరాడి కష్టము మీఁద మరలించుటకు బ్రయత్నించుటకంటె ప్రప్రథమముననే యామార్గమును మూసివేయుట మనకయిన నెంతక్షేమకరము!" ఇట్లు మనము మనస్సులతోఁబోరాడి వానిని మనవశము చేసికొనుచున్నామను సంగతిని పంతులవారు వ్రాయించియున్నారు.

ఇఁక మనస్సులేమనమగుదుమా? కాము; మనస్సులు మనకు పకరణములు. అవిమనవశములై యున్నవి. మనస్సుమనమంత్రి. బాహ్యేంద్రియములు మనకింకరులును ఈకింకరులపై యధికారిగాను మనపెద్దకింకరునిగాను మనస్సునునొనరించుకొని మనము వ్యవహారములను నడుపుకొనుచున్నాము. మనకింకరులే మనమగుదుమా? మంత్రియే రాజై సంచరించుటయెప్పుడు? రాజువివేకహీనుఁడై నప్పుడుగదా అట్లేమనమువివేకములేనివారమై యున్నంత కాలమేగదా మనస్సాత్మగానటించుట.

మఱియును మనస్సు నాత్మయనుటయ కాక "మనోబుద్ధి చిత్తాహంకారము లాత్మనువిడుచునని చెప్పుదురు గాని యీనాలిగింటిని విడచి యాత్మయుండునని చెప్పుట జ్ఞానకర్మేంద్రియాదులగు నవయవముల నెల్లనువిడిచి శరీరముండునన్నట్లుగా నర్థములేని మాటగానుండును" (సం 7 పుట 8) అని యిఁకనొక వాక్యరత్నమును శ్రీపంతులవారు వ్రాయించిరి. దీనివలన దేహమునకు చక్షురాదీంద్రియము లెట్లో యాత్మకు మనోబుద్ధి చిత్తాహంకారము లట్టివని తేలినది. దేహమునకు చక్షురాదు లవయవములనికదా పంతులవారు నుడివిరి. కాన ఆత్మకు మనోబుద్ధ్యాదులును అవయవములు కావలెను. కాన నాత్మ యావయవములు కలదియగుచున్నది. ఇది యుచితమా? "అది నిరవయవ మయినదియు నిరాకారమయినదియుఁ గనుక నాశరహితమయినది" (సం 7

పుట 111) అనువాక్యములలో మరలనాత్మ నిరవయవమైన దని పంతులవారే వ్రాయించియుండిరి. ఇది యెట్లు పొసఁగును.

పెక్కేల ఆత్మ మనస్సుగాదు. ఈవిషయమును మన శాస్త్రములునొక్కి చెప్పుచున్నవి. "మనోపినతథా. జ్ఞానాద్యనధ్యక్షం దదాభవేత్" అని ముక్తావళి. ఇందునుగూర్చి మాక్సుమూలరు దొరవారిట్లు వ్రాయుచున్నారు.

"All this may sound very imperfect, yet it contains one important thought, that our self is neither our body nor our mind not even our thoughts, of which most philosophers are so proud."

(ఇదంతయు నసంపూర్తిగాఁగాన్పింపవచ్చును. కాని ఆత్మ మనస్సుకాదను ముఖ్యవిషయమొకటి దీనివలనఁ దేలుచున్నది.)

కావున మనస్సు విషయము (object) గాని విషయి (subject) కాదు విషయియైన యాత్మ యెన్నఁడును విషయము కానేరదు కావునఁ బంతులవారు మనస్సునాత్మగా గ్రహించుటవల్ల అది ప్రకృతికంటె వేఱేదియునులేదను నిరీశ్వరవాదులు (Materialists) చేయువాదముకాని ఆస్తికులు చేయువాదముకాదు.

పైదానినిబట్టి ఆత్మయననేమో శ్రీపంతులవారికిఁ దెలియదని బోధలోనికి వచ్చినదికదా. ఇంకనునయ్యది సుస్పష్టము

గుటకై యాత్మనుగూర్చి వారు వ్రాసియుంచిన తల్లక్షణము లనుగూర్చి విచారింతము.

### ఆత్మలక్షణములు.

"అపక్షమునను మరలమరలఁ దొల్లింటియాత్మలే జన్మించుచుండుట కవకాశము కనఁబడక క్రొత్తయాత్మలే పుట్టుచున్నట్టు స్థిరపడుచున్నది." (సం 7 పుట16) అను పంతులవారి వాక్యములవలన ఆత్మకుఁ బుట్టుకకలదని తెలియవచ్చుచున్నది. ఇంకను "ఆత్మయందేమియును భాగములు కనఁబడవు గనుక భాగములు లేనివానికి నాశనము కలుగుట యసందర్భముగనుకను ఆత్మనిత్యమైనదని యూహింపఁ దగియున్నది. (సం-8 పుట-162) అనుమాటవలనమరలనాత్మనిత్యమైనదని తెలుచున్నది. ఇది యసంగతము కదా? నిత్యమనగా నెల్లప్పుడు నుండునదియని యర్థము. శ్రీపంతులవారు (సం-9 పుట-154) లో భగవంతుఁడు నిత్యుఁడని వ్రాసిరి. అనిత్యత్వమును ఆత్మయొక్క నిత్యత్వము వంటిదేయగునా? ఒకప్పుడు పుట్టిన దానిని నిత్య మనుట యెట్లు? అదియెట్లు నిత్యము కాఁగలదు. "జాతస్య మరణంధ్రువ" మ్మనియు "పుట్టుట గిట్టుటకొఱకే" యనియు "Every beginning must have an end" అనియుఁ గోవిదులువక్కాణింతురు గదా. కాననాత్మకుఁ బుట్టుకయున్న యెడల నాశనమును నుండితీరవలెను. శ్రీపంతులవారు లోకవిరుద్ధమైన

యీతలంపును ఋజువుచేయుటకై క్రొత్తతర్కమును గూడ
దెచ్చిపెట్టిరి. అదియేదియన "లోకములోనొక్కవస్తువు నశిం
చినదనఁగా వెనుకటిరూపముచెడి, మున్ను దానియందుకూ
డియున్న యణువులెల్లను విడిపోయెననియేకాని శుద్ధశూన్యమై
నదనికాదు. మఱియులోకములో శుద్ధశూన్యమగు పదార్థ
మొక్కటియైనలేదు. తక్కినపదార్థములందువలె విడిపోవు
టకాత్మయందుభాగములులేవుకాబట్టి యాత్మనిత్యమై యుం
డునని యొప్పుకొనకతప్పదు. (సం-8 పుట-౭౮౯) అనునభిన
వతర్కమును బంతులవారు వ్రాయించినారు. వివేకనిధుల
గు సోదరులారా, పంతులవారి వాదచమత్కారము గనుండు
పై వాక్యమునందు ఆత్మయందణువులు లేవనికదా! పంతుల
వారు వ్రాయించినారు. అదివీరికెట్లు తెలిసినది? అవ మరల
వీరీక్రిందియుక్తిని చెప్పుచున్నారు. "ఆత్మనిరాకారమైనది గ
నుక అణువుల గూడికవల్ల నయినదని చెప్ప వలనుపడదు."
అని వ్రాయించినారు. నిరాకారము గాన నణువుల కూడిక
వలన నైనదికాదంట! నిరాకారమన నేమియన "జ్ఞానైకా
కారుండై చక్షురింద్రియా గోచరుండు కావున నిరాకారుండ
నియు వ్యవహరింపఁ బడును. (సం-7 పుట-2౬౩) అనివ్రా
యించిరి. చక్షురింద్రియా గోచరమైనది నిరాకారము ను
అణువులు లేనిదియును నగునుగదా! అట్లయిన వాయు
వు ఆకాశమును గూడ అణువుల కూడిక వలన నైనవి
కాక భాగములులేనివై నిత్యములు కావలసివచ్చును. ఇదియు

చిత్రమా? కాని పంతులవారి వ్రాతనిరాకర మగుచున్నది.
అది అటుండనిండు. నాశనమనఁగా అణువుల వేఱుపాటు అని
కదా వీరర్థముచెప్పిరి. మంచిది. ఇఁక పుట్టుకయనగేమి? అది
యును అణువుల కేఁలుపాటే. లోకములో పుట్టుకకు నాశన
ము కారణమును నాశనమునకుఁ బుట్టుక కారణమునై యు
న్నవి. ఒకకొవ్వువత్తి వెలిగి నశించినదనఁ బంతులవారు చెప్పి
నట్లు ఆవత్తియందుగల అణువులు విడిపోయినవని యర్థము
కాని యాయర్థ మంతటితో సరిపోలేదు. అణువులు విడిపో
యినవన నేమయినవి. నీరుగాను బొగ్గుపులుసువాయువు గా
ను పరిణమించినవి. కానకొవ్వువత్తి నాశనమైనదనఁగా బొగ్గు
పులుసువాయువు నీరును బుట్టినవనుటయే. దానినాశనము వీని
పుట్టుకకుఁ గారణమైనది. వీనిపుట్టుక దానికి నాశనమునకుమూ
లమైనది. కాననేదాత్మపుట్టినదనఁగా నేదియాత్మకుఁ బుట్టుక
ను గలిగించుచు మఱియొకటి యేదియో నాశము నందినదని
చెప్పి తీరవలెను. లేకున్న యుక్తి శూన్యమగు వాదమగు
ను. శ్రీ పంతులవారే ప్రకృతి శాస్త్రములను బుచ్చుకొని
నాశన మనఁగా అణువుల వేఱు పాటనియు శుద్ధశూన్య
త లేదనియుఁ దలంచిరో ఆప్రకృతి శాస్త్రములను బట్టి
యే పుట్టుకయు నట్టిదియేయని తెలియ వచ్చు చున్నది.
"We cannot really destroy, neither can we really
create any substance" (Chemistry Primer) మనము దే
నిని బుట్టింప లేము గిట్టింపను లేమని ప్రకృతి లక్షణమునుబట్టి

తెలియ వచ్చుచున్నదని ప్రకృతి శాస్త్రములు మొరలిడుచున్నవి. దీనిప్రకృతిశాస్త్రములు "Conservation of matter & energy" అనును- "Just as matter is neither created nor destroyed, so it has been shown that the total amount of energy is unchangeable (Chemistry by Ira Remson) అమవాక్యమువలన దేనికినిబుట్టుకయును లేదు చావును లేదని తేలుచున్నది. ఇట్లుండపంతులవారి వాదమెంత నిస్సారమో బుద్ధిమంతులూహించుకొందురుగాక. కానపుట్టుటలేనిదిగిట్టుటలేదుగిట్టుటలేనిది పుట్టుటలేదు.ఇదిపంతులవారికి తెలిసినదికాదు. పోనిండు ఆత్మనశింపదను తలంపునైనవీరుస్థిరముగాఁ గలిగియున్నారేమో యనిన నదియునులేదు "వారు చెప్పెడి రీతిని జీవించియున్నవారినావహించునను వది చచ్చి దయ్యములయిన వారియొక్క యాత్మయనియే మనవారి యభిప్రాయమై యుండవచ్చును." (సం 8 పుట ?50) అనుదానింబట్టి దయ్యము లాత్మ లేయని వీరియభిప్రాయమైన ట్లు తేలుచున్నదికదా. ఇఁక నీక్రింది వాక్యములంగనుఁడు" దయ్యములు పట్టుననుటకు మనుష్యులలోపల దూరుననియేకదా యర్థము—అట్లయినచో నెంతటి సూక్ష్మశరీరమును ధరించిన జంతువైనను నరునిలోపల జొచ్చిన మాత్రము చేతనే జఠరాగ్నిచేఁ గరగి నీరగుట ప్రత్యక్షమే కాఁబట్టి దేహధారణ ప్రభావమునఁ బిశాచములు సహితము లోనమ్రిందవలసియే యున్నది కాని బ్రతికి పీడింప బలశక్తి కలిగి యుం

డ వలసినది కాదు.” అను వాక్యములు ఆత్మలు జఠరా
గ్నిలోఁ బడిన నశించుననుతలంపు పంతుల వారికిఁ గలద
ని బోధించు చున్నవి. దేహధారణ ప్రభావముచే ననినా
ముకామా యందు లేని అదియెట్టి దేహము? సూక్ష్మ దే
హము. సూక్ష్మ దేహములనఁగా చిన్న దేహములని పంతు
లవారుతలంచుచున్నట్లున్నది. అట్లుకాదు. ఏనుఁగుయొక్క పె
ద్దదేహము వలెనే చీమయొక్క చిన్న దేహమును స్థూలమే
యైయున్నది. కాని సూక్ష్మదేహముకాదు. ఈసూక్ష్మదే
హమదాహ్యమునచ్ఛేద్యమునై యున్నది మనోబుద్ధిచిత్తా
హంకారాదులను నింద్రియ శక్తులు మున్నగు వానినిగలిగి
యుండునది సూక్ష్మశరీరము. పురుగులు (స్థూలదేహముకల
వియే) ఆహారాదుల మూలముగా దేహములోఁ బడిచావక
కడుపులో పెరిగి పిల్లలు పెట్టుచుండఁగా సూక్ష్మదేహములు
నశించునా? దానితోఁగూడిన యాత్మలు శరీరములఁబ్రవేశిం
చి జఠరాగ్ని లోఁబడి మ్రందునెడల మనదేహములందుఁ బ్ర
వేశించియున్న మనము అట్లుకావలసినదే కాన పంతులవా
రికి ఆత్మకునాశనము లేదనుజ్ఞానము కుదురుగాలేదు. ఆత్మ
పుట్టనుబుట్టదు చావను చావదని (నజాయతే న మ్రియతే)
శాస్త్రములు మొఱలిడుచున్నవి.

### పశుపక్ష్యాదులకాత్మ కలదా? లేదా?

ఇంకను ఆత్మజ్ఞానము చాలనికై క్రైస్తవుల గ్రంథములనా
ధారముచేసికొని మనపంతులవారు పశుపక్ష్యాదులందు ఆత్మ

లేదను వాదమునకు దిగిరి. "మనుష్యునకు పశుపక్ష్యాదిజంతుసామాన్యమయిన స్థూలదేహ మొక్కటియు, ఆధ్యాత్మికమయిన జ్ఞానదేహ మొక్కటియు, రెండు కానఁబడు చున్నవి." అనువాక్యములవలన పశుపక్ష్యాదులందు ఆత్మ లేదని వీరితలంపినట్లు స్పష్టమగుచున్నది. శాస్త్రములు పరిణామము వలన ప్రపంచము పుట్టుచున్నదని చెప్పుచున్నవి. శాస్త్రములనుబట్టి చూడఁగా జంతువులనుండియే మనుష్యుఁడు పరిణమించినాఁడు. అట్టిచో జంతువులందు లేనియాత్మ మనుజుని యందెట్లు కలుగఁ గలదు. ఎందుమూలముచేత మృగాదులందు ఆత్మ లేదు? ఆత్మలక్షణము లేవి? "జ్ఞానము" జ్ఞప్తి ఆనందము మున్నగునవి(సం ౨ పుట ౭౮౦) ఆత్మలక్షణములని పంతులవారు వ్రాయించి యున్నారు. జంతువులందివి లేవా? కుక్క యెంత విశ్వాసము కలది! ఎంతజ్ఞప్తిగలది! ఎంత జ్ఞానముకలది! మనము పట్టెడన్నము పెట్టిన నెంతయానందించును. అట్టిదానికాత్మ లేదా? అట్లయిన మనుజునకు లేదనియే చెప్పవలెను. అది యటుండ గర్భస్థమనుష్య పిండమునందు ఆత్మ కలదా? లేదా? ఉన్న యెడల నందు ఆనందము జ్ఞప్తి మొదలగునవి యేవి? లేనియెడల మనుష్యదేహములో నాత్మ యెప్పు డెట్లు ప్రవేశించినది? కాన నాత్మ యంతటను గలదు కాని యుపాధి భేదమునుబట్టి ఆనందము జ్ఞప్తి మొదలగునవి హెచ్చుతగ్గుగాఁ బ్రకాశించుచుండును. లోకములో పుట్టుకతోడనె కేవలమందులు (Idiots)

గానుండువారిని జూచుచున్నాము. వీరలయందు ఆత్మకలదా లేదా? శిశువులం దాత్మకలదా? లేదా? కాన నుపాధిభేదమునుబట్టి ఆత్మగుణములు వెలయుచుండుననియు ఆత్మగుణములంతగాఁ బ్రకాశింపని చోట ఆత్మ లేదనఁగొనఁగూడదనియుబుద్ధిమంతులు గ్రహింపవలెను.

మఱియును "మనయాత్మ కన్నులసాయము లేకయే వస్తువులను జూచుచు, చెవులసాహాయ్యము లేకయే శబ్దమును గ్రహించుచు కాళ్ళతోడ్పాటులేకయే నడచుచు ఆయాయవయవములయొక్క సాహాయ్యము లేకయే వానివానిపనులను నిర్వర్తించుచున్నది. దీనివలననాత్మదేహమునకంటె భిన్నమయినదనియు, ఇంద్రియములు ఉపకరణములే యనియు ఆయుపకరణములు లేకయు ఆత్మ వేఱువిధముగా వాని కార్యములను చేసికొనఁగలదనియు తేలుచున్నది" (సం 3 పుట 163) అను వాక్యములందు ఆత్మ ఇంద్రియముల సాయములేకయే తనపనిని నెగ్గించుకొనఁగలదనివ్రాసి మరల "జీవుఁడు మన చేత్రేంద్రియములకు గోచరింపనివాఁడు: జ్ఞానేంద్రియ కర్మేంద్రియ సాహాయ్యములేక యేపనిని స్వతంత్రముగాఁ జేయుసామర్థ్యమునుగలవాఁడుకాఁడు" (సం 8 పుట 230) అని పై దానికి వ్యతిరేకముగా వ్రాసియున్నారు.

ఈవిధముగాసందర్భములేనట్టియుపరస్పరవిరుద్ధములగునట్టియు నిస్సారములగునట్టియు శాస్త్రానుభవ వ్యతిరేకములగునట్టియు వాక్యములతో శతాధికగ్రంథములను శ్రీ వంతు

లవారు వ్రాయించియున్నారు. పై వాక్యములవలన వీరికి ఆత్మజ్ఞానములేదని బాగుగా బోధపడఁగలదు. ఇట్టివారెట్టిపని చేసినను జేసినవారే-ఓహిందూదేశమా, తుదకు నీగతి యెట్టిస్థితిలోనికి వచ్చినది. కట్టా! ఆత్మజ్ఞాన ధురీణులెల్లరును గతించిరి. తుదకు వట్టిప్రజ్ఞావాదములను సలుపువారు పండితులును లోకమునకు మార్గదర్శకులు గాఁజొచ్చిరి! ఇఁకమనదేశము బాగుపడుటయెట్లు? ఓవీరేశలింగప్రభృతి సోదరులారా, ఆత్మజ్ఞానమును ముందుగలిగించుకొని ఆపై మాకు మార్గదర్శకులగుఁడు. తొందరపడకుఁడు! మహాత్ములు చేయుస్తుతుల నాశింపకుఁడు. ఆప్తులవిమర్శనముల నాలింపుఁడు. మిత్రులారా, మతముముఖ్యమను తలంపుమీకుఁ గలిగినది. కదా? నిజముగా ఆత్మనుగూర్చి మీకేమైనఁ దెలియునా? అది తెలియకయే మీరుమతము నెఱింగినవారెట్లు కాఁగలరు? లోకహితముచేయవలయునను తలంపుమీకుఁగలుగుట శ్లాఘాపాత్రము- కానిఅట్లొనర్చుటకుఁ దగిన సామర్థ్యమును ముందు సంపాదించుకొనుఁడు. దేశక్షేమము నందఁగలప్రీతిచేత నే నేనుమీకీహితబోధ చేయుచున్నాను. "బాలాదపిసుభాషితమ్ము" నన్యాయముచే నానుడువుల నాలకింపుఁడు. ఆపై లోకముం బాలింపుఁడు.

# తత్త్వమసి.

వేదము "తత్త్వమసి" అనిచెప్పుచున్నది. తత్=పరమాత్మ, త్వమ్=నీవు, అసి=అయితివి (నీవుపరమాత్మవు) అనిదీనియర్థము. మానవుఁడు పరమాత్మయేయని బోధించి నఁగొందఱుసహింపఁజాలరు. దీనిని పరిహసించి ద్వేషించువారు పలువురు కలరు. ఎవరెట్లుతలంచినను వేదమీభావమును నొక్కిచెప్పుచున్నది. అపరిమిత మేధాసంపన్నులగు శంకరాదులీయర్థమునే బోధించుచున్నారు. ఈతలంపు మనదేశము వారికిమాత్రమే కలిగియుండలేదు. ఇతర దేశము లందును ఈయభిప్రాయముకలదు. బహుమతగ్రంథములఁ దఱచిచూచి నమాకున్నమూలరు దొరవారు-

"And while some of the most important doctrines of the Vedanta, when placed before us in the plain and direct language of the Vedanta-Sastra, may often seem very startling to us, it is curious to observe how, if clothed in softer language, they do not jar at all on our ears, nay, are in full harmony with our own most intimate convictions. Thus, while the idea that our own self and the divine self are identicle in nature might seem irreverent, if not blasphemous, one of our own favourite hymns contains the

prayer :—

And that a higher gift than grace
Should flesh & blood refine,
God's presence and his very self,
And essence all-divine!

This is pure Vedanta. We also speak without hesitation of our body as the temple of God, and of the voice of God within us; nay, we repeat with St. Paul that we live, and move and have our being in God, yet we shrink from adopting the plain and simple language of the Upanishads that the self of God and man is the same."

(వేదాంతశాస్త్రములో మిగుల ముఖ్యములగు సిద్ధాంతములు కొన్ని విస్పష్టమైన వేదాంతసూత్రముల భాషలో మనము వినుట తటస్థించునప్పుడవి మనకు నత్యద్భుతముగాఁ గాన్పించినను అవియే కొండొక మృదుభాషలోఁ బెట్టఁబడినప్పుడు మనచెవులకు వెగటుగానుండక పోవుటచూడ వింతగానున్నది. ఎట్లన మనజీవాత్మయు పరమాత్మయు వస్తుతత్త్వములో నొక్కటియను నభిప్రాయము మనకు నపవిత్రముగను విశేషించి దోషదూషితముగను గాన్పించినను మనయిష్ట ప్రార్థనములలో నొక్కదానిలో నిట్లున్నది. కరుణకంటె నెక్కుడు ప్రసాదము రక్తమాంసముల పరిశుద్ధము చేయుచలెను. భగవత్సాక్షాత్కారము ఆతని యాత్మలో తద్దివ్యసారమే కలుఁగుఁగాక. ఇదియే వినిర్మలమైన వేదాంతము. మనము

(పాశ్చాత్యులు) నిశ్శంకముగా మనదేహము దేవుని నిలయమని చెప్పుదుము. భగవద్వాక్యము మనకుఁ జెప్పినట్టు నుడువుదుము. అంతియేకాక సెంటుపాలుతోఁగలసి మనము భగవంతునందె నిలిచి మెలఁగి జీవించుచున్నట్లును మనయునికి యంతయు నాతని యందే యున్నట్లును బహిరంగముగా వచింతుముగాని యుపనిషత్తులలోఁ దెల్పబడినట్లుగా నసందిగ్ధముగా భగవంతుని యొక్కయు మనుజుని యొక్కయు నాత్మ యొక్కటియే యని చెప్ప నొప్పఁజాలము) అని బాగుగా నుడివియున్నారు. బైబిలులో క్రీస్తు చెప్పిన వాక్య రత్నములను గనుఁడు. "కాబట్టి ఆకాశము నందున్న మీతండ్రి పరిపూర్ణుడై యున్న ప్రకారము, మీరును పరిపూర్ణులై యుందురు" భగవంతునివలె మనుజులును బరిపూర్ణులగుట యనఁగా మనుజులు భగవంతుఁడగుటకాదా? "ప్రతిమనుష్యుని యేసుక్రీస్తునందు సంపూర్ణునిగా ఆయన యెదుట నిలువబెట్టునిమిత్తము &c" ఇట్టివాక్యము లనేకములు కలవు. "హెజెక్" అను జ్ఞాని అఖండమనస్సొక్కటియే కలదనియు నదియే పరమాత్మయనియు ఖండమనస్సులనునవి లేవనియు బోధించియున్నాఁడు. ఇది శుద్ధాద్వైతము కాదా?

**God and man should be wholly united, so that it can be said of a truth that God and man are one."**

(ఈశ్వరుఁడును మనుజుఁడును పూర్తిగా దేవుఁడు మనుజుఁడు నొక్కటియనులాగున నైక్యము నందవలయును) అ

ని థియోలాజియా జర్మనికా (Theologia Garmanica) ను డువు నిర్మలాద్వైతమును ప్రకటించుటలేదా? "God became man that we might be made God" (దేవుఁడు మానవుల దేవునిజేయు నిమిత్తము తాను మానవుఁడాయెను) అను అథనాశియను (Athanasians) వాక్యము అద్వైతమును గఱపుటలేదా? మానవుఁడు భగవత్సాదృశ్యమునందును ననుశ్రీ రామానుజులవారి బోధ అద్వైతముకాదా? అందునకేకదా రామానుజమతమునకు విశిష్టాద్వైతమను నామము వచ్చినది? కావున "తత్త్వమసి" యను మహావాక్యము ననుసరించిన జ్ఞానులునాగరికతగల సమస్త దేశములందును గలరని నిశ్శంకముగాఁ జెప్పవచ్చునుగదా. అంతియుగాక అద్వైతమతద్వేషులుకూడఁ దాము తలంచునది యద్వైతమని యెఱుంగకుండియును నాయావాలఁగొన్నిటి ని గలిగియున్నారు. భగవంతుఁడు పరిపూర్ణుఁడని చెప్పని యాస్తికుఁడులేఁడు, కాని దానిభావమునుమాత్రము మనస్సున పట్టించుకొనుటలేదు. భగవంతుఁడు పరిపూర్ణుఁడనిన సమస్తమును భగవంతుఁడే కావలయును. భగవంతునికంటె భిన్నమగు పదార్థమే యున్నయెడల భగవంతుని యందుఁ బరిపూర్ణత యెట్లు కలుగఁగలదు? ఇంకను నొకయద్వైతమతద్వేషి యిట్లువ్రాయుచున్నాఁడు. "ఈశ్వరుఁడు సకల కళ్యాణగుణసాగరుఁడు; జీవాత్మలు నీలిరసప్రవాహములు నదులు సముద్రమును జేరబోవునట్లుగానే మనయాత్మలునుపర

మేశ్వరుని జేర సంతతయాత్ర చేయుచుండవలెను.” ఇది యద్వైతముకాక యింక యేమి కాఁగలదు? ఈబుద్ధిమంతుఁడే “ఇటియభివృద్ధిని పాపపరిహారమును బొంది నిత్యానందము నకయి ప్రయత్నించుట యెల్లవారికిని సహజగుణము” అని వ్రాసినాఁడు. సర్వవిధముల నిత్యానందపదవినందువాఁడు పరిపూర్ణుఁడై యుండవలెనుగదా. ఇటనిత్యానందమనినవర్థమేమి? యీదక్షిణదేశవిద్యాసాగరుఁడు దుఃఖములేని సుఖము సుఖముకాదని వ్రాసినాఁడు, ఇఁక నిత్యానందమన నెట్టిది? భగవంతునకును దుంఖముకలదా? ఇట్టి బుద్ధిమంతులే సిద్ధాంతమును దిన్నఁగాఁ దెలిసికొననేరకయున్నిటిలోనుండి కొన్నికొన్ని వాక్యముల నిచ్చుచుందురు. ఈయపరిమిత మేధాసంపన్నుఁడే శ్రీ శంకరాచార్యులవారిని గూర్చి వ్రాయుచు “ఈమూఁడు భాష్యములందును శంకరాచార్యులవారి నిరుపమాన పాండిత్యమును బుద్ధిబలమును యుక్తినైపుణ్యమును స్పష్టముగాఁ గానఁబడుచున్నవి. అటుతరువాత శంకరాచార్యులవంటి ధీశాలి మరల మనభరతఖండమునందెవ్వఁడును పుట్టలేదు................అద్వైతమతము యుక్తిచేత చక్కఁగానే కానఁబడినను, అనుష్ఠానమునకు మాత్రమంతగా అహర్ణమైనది కాదు” దీనిచేత నద్వైతము యుక్తియుక్తమే యని తెలుచున్నదికదా. ఇఁక అనుష్ఠానమునందుఁ గష్టమున్నదని శ్రీశంకరులవారే చెప్పియున్నారు. అనుష్ఠానమునందుఁ గష్టము కాన్పించినంతన యుక్తియుక్తమైన

దానిని బుద్ధిమంతులు పరిహసింతురా? ఇప్పటి ప్రకృతిశాస్త్రములు క్రమక్రమముగా నద్వైతమును స్థాపించు స్థితికే వచ్చుచున్నవని బుద్ధిమంతులు చెప్పుచున్నారు. కావునముందుఁ దేలఁబోవునది "తత్త్వమసి" యను మహాధర్మమే యగుననుట బుద్ధిమంతుల లక్షణము. ఈయపార బుద్ధిసంపన్నుఁడింకను నిట్లువ్రాయుచున్నాఁడు. "ఇంకను జ్ఞానాభి వృద్ధియైనకొలఁదిని దేవుని కళ్యాణగుణములింకను క్రొత్తవియెవి బయలఁబడునో యెవరెఱుంగుదురు? అందువలన మనకెట్టియధికాత్మానందము కలుగునో యెవ్వరూహింపఁగలరు" ఇట్టి సంశయాత్మ జీవునకు దేవుఁడు తన సర్వస్వమును నొసంగఁడని యెట్లు చెప్పఁగలఁడు? ఎట్లద్వైతమును ద్వేషింపఁగలఁడు?

## ఈశ్వర మాయ

లోకమునంగల హానికంతకును మూలమజ్ఞానమై యున్నది అజ్ఞానదూషితుఁడగునరుఁడు మిత్రుని అమిత్రునిగాను అమిత్రునిమిత్రునిగాను యోగ్యతను అయోగ్యతనుగాను అయోగ్యతను యోగ్యతగాను యుక్తిని యయుక్తిగాను యయుక్తిని యుక్తి

గానులాభకరమైనది హానికరమైనదిగాను హానికరమైనదిలాభకరమైనదిగాను, సౌఖ్యమును అసౌఖ్యముగాను అసౌఖ్యమును సౌఖ్యమునుగాను గ్రహించుచుందురు. కావున దేశక్షేమము కోరువారులోకులయజ్ఞానమునుదొలఁగింప సాధ్యమయినంతవఱకుఁ బ్రయత్నింపవలయును. అందులో ముందు ప్రధాన విషయములందు లోకులకుఁగల యజ్ఞానమును దొలఁగించుటకు ముఖ్యముగాఁ బ్రయత్నించుట యుచితము. వేదాంతుల భూమి (Land of Philosophers) యైయున్న యీభారతవర్షమునందు మిక్కిలిప్రధానమైనది వేదాంతము. ఇది బాగుగాఁ దెలిసికొనినవారి కమితమగు సాహాయ్యము నొనర్పునదియైయున్నది. కానిలోకులు కొందఱజ్ఞానముచే నియ్యది దేశమునకు హానిని గలిగించునది యనుతలంపు నకు లోనై దానినుండి విముఖులగుచున్నారు. మఱికొందఱు వేదాంత విషయములంగూర్చి తప్పుటూహాలనంది నిజముగాఁ జెడుస్థితి కివచ్చుచున్నారు. దీనికంతకును అజ్ఞానము మూలముగాని వేదాంతము మూలముకాదు. కాఁబట్టిలోకులే వేదాంతవిషయములంగూర్చి తప్పుటూహాలఁ బడుచున్నారో యావిషయములనొక్కటొక్కటే తీసికొని విషయ విమర్శనము చేయుదము.

లోకమునుదప్పుటూహాలలోఁ బెట్టుచున్న వేదాంతవిషయములలో “మాయ” మొదటిది. నిక్కమగు వేదాంతము

"మాయ" నుగూర్చి చెప్పుచున్న దొకటియును అజ్ఞులుదానినిగూర్చి గ్రహించుచున్న దొకటియు నై యున్నది.

వేదాంతము 'మాయ' యన నేమి చెప్పుచున్న దనఁగా భగవంతునిశక్తియని తెలుపుచున్నది. అంతియేకాని లోకులు తలంచినట్లు శూన్యమనిగాని అజ్ఞానమనికాని మోసమనికానితుదకవిద్యయనికాని యర్థముకాదు. "The very word Maya never occurs in the principal Upanishads in the same sense as Avidya. It begins to show in the Svetasvatara Upanishad, which held a position of its own. This is surely an important fact, and as we now possess Colonel Jacob's concordance, we can assert it with perfect confidence. When Maya occurs once in the plural, in the Brihad, Ar. Upanished 11, 5, 19, this is really a quotation from the Rig-Veda VI, 47, 18, and shows how Maya, in the sense of Sakti, power, came to find its way into the language of the Vedanta. In compound words also, Maya generally means power, creative power, very much like Sakti" (ప్రధానోపవిషత్తులలో నెచ్చటను అవిద్యయను నర్థమున మాయ యనుపదము వాడఁబడియుండలేదు. ఋగ్వేదములో నుండి బృహదారణ్యకోపనిషత్తులో నీమాయ బహువచనముగా వాడఁబడియున్నది. ఇది వేదాంతపరిభాషలో "శక్తి" యనునర్థమున నెట్లు "మాయ" యనుపదము వాడుకలోనికి వచ్చినదో తెలియఁజేయుచున్నది. సమాసములందుఁ గూడ

మాయయన శక్తివంటిసృజించు సామర్థ్యము అను నర్థమిచ్చుచున్నది.) అని మాక్సుమూలరు దొరవారు వ్రాసియున్నారు. మాయయన శూన్యమను భావము వేదాంతమునందు లేదని కోల్‌బ్రూక్కు దొరవారు వ్రాయించియున్నారు. ఇందుకుఁ బ్రమాణముగా మాక్సుమూలరు దొరవారు నున్నగువారినిచ్చుటను జూచి మనదేశక్షేమంకరులు ఇప్పటి బ్రహ్మవాదమునకు హానులు ప్రమాణపురుషులాయని యడుగవత్తురు. ఎవరికేది యభిమాన విషయముగా నుండునో వారిని దానికి సాక్షులనుగాఁదీసికొంటకంటె యావిషయమును గూర్చి యితరులేమి తలంచుచున్నారో యది తెల్పిన నయ్యది యెక్కుడు బలవత్తరముగా నుండునుగాన విదేశస్థులును విశేషజ్ఞులును నగు నీదొరల యభిప్రాయమును ముందు తెల్పినాను. మన దేశపు ప్రాజ్ఞులును "మాయ" యన నీశ్వరశక్తి యనియే వ్రాసి యున్నారు. "Maya is the creating power of the eternal God and consiquently it is diclared by the Vedant to be eter-nal" (ఆద్యంతరహితుఁడైన భగవంతుని సర్జనశక్తిమే మాయయైయున్నది. అందుచే వేదాంతమునం దదియును ఆద్యంత రహితమని తెల్పఁబడి యున్నది.) అని రాజా రామమోహనరాయుల వారు వ్రాసి యున్నారు. "His Maya is no illusion, but a real power immanent in Paramatman which enables Him to evolve this Universe &c."

అతనిమాయ అలీకత కాదు. ఈ ప్రపంచమును బరిణమింపఁజే య భగవంతుని యందు లీనమైయున్న సత్యమైనశక్తియే) అని ఎస్. రామానుజాచారి ఎమ్. ఏ. గారు వ్రాసినారు. "Maya pertains to Brahman, and it is a real power immanent in God, with the help of which, he is able to produce the world" (మాయ బ్రహ్మసంబంధమైనది. అది భగవంతునియందు లీనమైయున్న సత్యమైనశక్తి దాని సహాయముచే నాతఁడు ప్రపంచమును సృజించుచున్నాఁడు) అని బ్రహ్మవాదియను పత్రికయందు వ్రాయఁబడియున్నది. " A power dependent for its existence on the Thing-in-self of the Universe, the power is responsible for the projection of the appearances known as mind and matter out of the " unknown " అని స్వామీ పానంద స్వాములవారును మాయ యన నీశ్వర శక్తియని తెలిపియున్నారు. నేనీవఱకు వాణభాషలోనున్న వాక్యములనే ప్రమాణముగా నిచ్చియున్నాను. మనపరార్థపరులీకాలపు బ్రహ్మవాదము వాణభాషను జరిగినగాని యీార్షసమ్మతము కానేరదాయని యధిక్షేపింతురేమో కానిండు. ఇక్కాలపు టార్యసంతతులువలువురు వాణభాషలో నున్న దానినే యెక్కుడుగా గౌరవించుచుండుటచే నీరీతిని వ్రాయవలసివచ్చినది గాని మనభాషలలో మనపెద్దలెవ్వరును నీరీగాతి వ్రాసియుండక పోవుటచేతగాదు. మనవేదాంతగ్రంథములందు 'మాయ' యనశక్తియని తెలుపఁబడియున్నది. కావుననేపైను

దహరింపఁబడిన ప్రాజ్ఞులందఱును నట్లువ్రాసియున్నారు.-సీతా
రామాంజనేయ సంవాదములో మాయనుగూర్చి యిట్లు వ్రా
యఁబడియున్నది. " తే॥ అట్టిమాయందనాదిగా-నాత్మశక్తి।
యులరునవ్యక్తమైజగ-దాదియగుచు। గలిత మృత్తికయందు
న్న-కలశశక్తి। యేర్పడకకుంభహేతువై-యెనసినట్లు॥" కుం
డగానేర్పడు శక్తిమృత్తికయందున్నట్లె యీశ్వరునందు
జగదాదియైన మాయయనుశక్తి యడఁగియున్నదని దీనితా
త్పర్యము. మఱియును నిది యవిద్యకంటె భిన్నమనియీక్రిం
దిరీతిగాఁ దెలుపఁబడినది. 'క॥ కవియనుమూలప్రకృతియు। ద్వి
విధయగును మాయయనన-విద్యయనఁగనా। ద్యవిమలసత్వా
త్మకయగు । నవిమలసత్వపరిధాన-యగునవ్యతగకా॥ మూ
లప్రకృతిమాయయనియు, అవిద్యయనియు రెండు విధములు
కలది. అందులో మొదటిదగుమాయ నిర్మలమైన సత్వగుణ
మే స్వరూపముగాఁగలది. రెండవదియగు అవిద్యమలినమైన
సత్వగుణమే ముఖ్యముగాఁ గలదియని దీనితాత్పర్యము.

మఱియును పంచదశిలో "నిస్తత్వా కార్య గమ్యాస్య
శక్తిర్మాయాగ్ని శక్తివత్" అని మాయనుగూర్చి విద్యార
ణ్య స్వాములవారు నిర్వచించి యున్నారు. మాయకు వేఱు
గా నునికిలేదు. అది ఈశ్వరునిశక్తి. అది కార్యమువలననే
తెలిసికొనఁదగినది. అగ్నియందుష్ణత యేరీతినున్నదో ఆరీతి

నే వేఱుగానుండు ఉనికిలేక యీశ్వరునందున్న శక్తి మాయ
యై యున్నది అని దీనితాత్పర్యము.

కావున "మాయ" యనఁగా వేదాంత శాస్త్రమునందు
ఈశ్వరుని శక్తియని గ్రహింప వలయును. ఈశ్వర మాయ
వలనఁ బ్రపంచము పుట్టినదనఁగా భగవంతుని శక్తివలన జ
గత్తు కలిగినదని యర్థము. భగవంతుని మాయవలన అ
నఁగా శక్తివలనఁ బ్రపంచము కలుగుచున్నదని వేదాంత
ము చెప్పుచున్నప్పుడు ఇఁక ప్రపంచమబద్ధమనికాని శూన
మనికాని యెవరనఁగలరు? మాయయను నర్థము తెలియ
నివారలు ఈప్రపంచమంతయును మాయాకల్పితమనఁగా అబ
ద్ధమం అనుతలంపును బొందిన బొందుదురుగాక నిజమైన వే
దాంతి యట్టితలంపు నెట్లుందఁగలఁడు? మాయాకల్పితమనిన
నీశ్వరునిశక్తిచేఁ గల్పింపఁబడినదని యర్థమం. మాయామయ
మనఁగా నీశ్వరుని శక్తివలన నైనదని యర్థము. మఱియును
విద్యారణ్యస్వాములవారు పంచదశిలో "శ్లో॥ శూన్యత్వ మి
తిచేచ్ఛూన్యం మాయాకార్య మితీరితం। నశూన్యంనాపి స
ద్యాదృక్తాదృక్తత్వ మిహేష్యతాం" అని వ్రాసినారు. మా
య శూన్యమనునెడ మాయా కార్యములును శూన్యమనవ
లయునుగాన మాయశూన్యముకాదు. నిస్తత్వకనుక సత్తు
నుగాదు. అనఁగా నొక సత్పదార్థము ననుసరించి యుండు
శక్తియనిభావము.

*

# జగము సృజింపఁబడినదా?

లోకమును భ్రమింపఁజేయుచున్నవానిలో "సృష్టి" యొకటి. భగవంతుఁడు ప్రపంచమును సృజించినాఁడనిన లోకులు కుమ్మరవాఁడు కుండల సృజించినట్లు బ్రహ్మాండభాండములను సృజించుచున్నాఁడని భావించు చున్నారు. సృష్టియన నేమో తెలిసికొనినవారు తక్కువగాను, దానిం గూర్చి తప్పుటూహాలంబడుచున్నవారు హెచ్చుగానునున్నారు. సృష్టియనఁ గుమ్మరవాఁడుకుండలఁజేయుటవంటిదను కొనుటచే కుండకును కుమ్మరవానికిని వస్తుతత్త్వవిషయములో సంబంధమేరీతిని లేదో యారీతినే జగత్తునకును బ్రహ్మమునకును సంబంధము లేదను తలంపుగలిగినది. కాని ప్రపంచమును బాగుగాఁ దరచి చూచినవారెవరును ఈవాదము నంగీకరించియుండలేదు. ఈకాలమున హూణులందు బయలువెడలిన ప్రకృతిశాస్త్రములు సర్వజన సమాదరణీయములై యున్నవి. వీనినిబట్టి చూచిన భగవంతుఁడు కుమ్మరవానివలె జగత్తులను సృజించుచున్నాఁడను భావము పోయి ప్రపంచ మొక పదార్థము నుండియే క్రమక్రమముగా వికారము నందుచున్నట్లు తెలినది. ఈ వాదమునువారుఎవల్యూషన్ థియరీ (Evolution theory) అందురు. దీనినింతకుపూర్వమె మహర్షులు కనిపెట్టియున్నారు. దీనినే పరిణామవాదమందు

రు. "What is parinama if not evolution" (ఎవల్యూషను కాకుండిన పరిణామమింకేమగును) అని మాక్సుమూలరుదొరవారు వ్రాసినారు. ఇంకనొకచోట "Though Ramanuja also would hardly accept our idea of creation, he teaches evolution......could our evolutionists have wished for a better ancestor? [మన (క్రైస్తవుల) సృష్టిమతమును (కుమ్మరవాఁడు కుండలు చేయుటవంటిదానిని) రామానుజుఁడును అంగీకరింపనప్పటికిని ఎవల్యూషను (పరిణామమును) అతఁడు బోధించినాఁడు. మనఎవల్యూషనిష్టులు (పరిణామవాదులు) ఇంతకంటె యెక్కుడుపూర్వునికోరఁగలరా?) అని వ్రాసిరి కావున బ్రాజ్ఞుల మతమున ప్రపంచము పరిణామము నందుచున్నదికాని సృష్టినందుటలేదు. భగవంతుఁడు ప్రపంచమును కుమ్మరవాఁడు కుండలుచేసినట్లు జేసినాడనిన కుమ్మరవానికి మట్టివలెనే దేవునకు పంచభూతములును సంసిద్ధములై యుండవలెను. వానిని సృజించినవాఁడు బ్రహ్మమునుకానేరదు. ప్రపంచము కంటె ముందు భగవంతుఁడు పంచభూతములను సృజించినాఁడనిన వాని నెందుండి సృజించినాఁడను ప్రశ్నవచ్చును. అభావము నుండియే సృజించినాడనిన శాస్త్రవిరుద్ధమగును. లోకానుభమునకు వ్యతిరేకమగును. "నాసతోవిద్యతేభావో నాభావో విద్యతేసతః" (సత్తునుండి అసత్తుపుట్టదు. అసత్తునుండి సత్తుపుట్టదు) అని మనదేశపుశాస్త్రజ్ఞులు Nothing comes out of Nothing (అ

భావమునుండియేదియునుపుట్టదు.) అనిహూణశాస్త్రజ్ఞులును
నొక్కి-వక్కాణించుచున్నారు. కావునశాస్త్ర సిద్ధమైన పరిణా
మవాదమే నిలుచునుగాని లోకసామాన్యము తలంచు సృ
ష్టి మతమునిలువఁ జాలదు.

పరిణామమంచే ప్రపంచము గలిగినదనిన బ్రహ్మమే ప్ర
పంచముంగా మారినాఁడని యర్థమగును. అభావమునుండి
భగవంతుఁడు ప్రపంచమును సృజించినాఁడనినను నిదియేభా
వము కాక తప్పదని విజ్ఞులు చెప్పుచున్నారు.

"Strange as Samkara's monism may seem to us yet the current idea that God created the world out of nothing can, strictly speaking mean nothing else than that nothing can ever exist by the side of God, that God, out of his own Energy, supplied both the material and the efficient cause of the world."
(శంకరుని అద్వైతము మనకు వింతగాఁ గాన్పించినప్పటికి అ
భావమునుండి భగవంతుఁడు ప్రపంచమును సృజించినాఁడను
లోకోక్తికి బాగుగానాలోచించి చూచిన నీప్రపంచమునకు
భగవంతుఁడె కారణమును గార్యమును నై యున్నాఁడు. అ
నఁగా జగత్తునకు నుపాదాన కారణమును నిమిత్తకారణ
మును నై యున్నాఁడనుటకంటె వేఱుభావముంకాదు) అ
ని మాక్సుమూలరుదొరగారు వ్రాయించియున్నారు. కా
వున కుమ్మరవాఁడు కుండనుచేసినట్లు ప్రపంచమును భగవం
తుఁడు చేయలేదనియు ప్రపంచమంతయు స్థభగవన్మయము

ని తెలుపు పరిణామమంమాత్రమే జరిగినదనియు సృష్టియ నినను నిదియేయర్థమనియు లోకులు గ్రహింపవలెను.

పైవాక్యములందునను నేను 'నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః' అను ప్రమాణ వాక్యమును దాహరించి 'సత్తునుండి అసత్తుపుట్టదు అసత్తు నుండి స త్తుపుట్టదు' అని నేను లిఖియించి యుండినానుగదా. అద్దా నినిఁ జూచి మదాప్తులగు మహారాజశ్రీ బాలాంతరపు సుం దర రామయ్యావంతులవారు హేళనపూర్వకముగా నీప్రశ్నములను వేసిరి. (1) ఇది (సత్తునుండి అసత్తుపుట్టదు. అ సత్తునుండి సత్తుపుట్టదు అనునది) ఏభాష్యమునను సరించిన దండాన్వయము? (2) మూలమునందున 'సతః' 'అస తః' అని షష్ఠీవిభక్తిఁజెప్పఁబడి యుండఁగా దండాన్వయ ములో పంచమ్యర్థమును జెప్పుట యెట్లు? (3) సిద్ధాంతకౌ ముదిలో విద (1) సత్తాయాం (2) జ్ఞానే (3) విచారణే (4) ప్రాప్తౌ అని 'విద' ధాతువునకు నాలుగర్థములు మా త్రమే చెప్పఁబడియుండఁగా పుట్టుటయని యర్థము చెప్పుట బ్రహ్మసృష్టికాదా? (5) శ్రీశంకరభాష్యమునుబట్టి 'అస త్తునకునికిలేదు. సత్తునకు లేకపోవుటలేదు' అని యర్థమగు చుండఁగా, సత్తునుండి అసత్తు పుట్టదు. అసత్తునుండి సత్తు పుట్టదు' అనియెట్లు వ్రాసితివి? అని ప్రశ్నించిరి కావున వీ నికి వరుసగా సమాధానముల నిచ్చుచున్నాఁడను (1) నే ను జెప్పినది భావముగాని దండాన్వయము కాదు. ఇట దం

డాన్వయమునకుఁ బ్రసక్తియే లేదు. ఇది శంకరభాష్యము ననుసరించి యీఁబడిన భావము. (2) భావము చెప్పునప్పుడు మూలమునం దేవిభక్తియుండిన నావిభక్తినే పాటింపనవసరము లేదు. భావము చెడకుండునట్లు విభక్తిని జెప్పినను జెప్పవచ్చును. 'రామస్యకార్యమిదమ్' అనుదానికి ఇది రామునికార్యమనిగాని ఇది రామునివలననైనకార్యమనిగాని ఇది రామునిచేఁ జేయఁబడిన కార్యమనిగాని ఇది రామునియొక్క కార్యమనిగాని చెప్పవచ్చును. మూలమున 'రామస్య' అని షష్ఠియుండుటచే షష్ఠిని మాత్రమే చెప్పనవసరము లేదు. (3) 'విద' ధాతువునకు ప్రాప్తి 'అనునర్థమున్నదే కావున 'పుట్టుట' యర్థము చెప్పుట తగియేయున్నది. ప్రాప్తియర్థమైనప్పుడు విద్యతే' యనురూపము రాదందురా ! అట్లయిన 'విద' ధాతువునకిన్ని యర్థములున్నవని చెప్పనేల ? 'విద్యతే' యనురూపము కలిగినప్పుడే యర్థమును జెప్పుకొనవలెనో యాయర్థమునుగూర్చియే ముచ్చటించుకొనవలెను గాని, యధికప్రసంగమేల ? 'విద' ధాతువునకు 'పుట్టుక' యనునర్థమున్నదని యెవ్వరుచెప్పినారు? అసతః=అసత్తునకు భావః=పుట్టుక నవిద్యతే=లేదు, అని చెప్పితిమనియేల గ్రహింపరాదు ? కావున బ్రహ్మసృష్టి సహజమేకదా. శ్రీశంకరభాష్యమునుబట్టి అసత్తునకునికి లేదు. సత్తునకు లేకపోవుట లేదను నర్థము కలుగుచున్నదికద. ఇఁక దానితాత్పర్యమేమన 'స

త్తునుండి అసత్తు పుట్టదు. అసత్తునుండి సత్తుపుట్టదు ' అను నదియై యున్నది.

శ్రీశంకరభగవత్పాదులవారు 'నాసతో విద్యతేభావః అను శ్లోకమునకు భాష్యమును వ్రాయుచు 'ఏవమాత్మానాత్మనోస్సదసతోరుభ యోరపి ద్రష్ట ఉపలబ్ధోంతో నిర్ణయః సత్ సదేవ అసదసదేవేతి' అను భావమును దెల్పిరి. సత్తుసత్తే అసత్తుఅసత్తే, అని శంకరులవారు చెప్పినప్పుడు సత్తునుండి అసత్తుపుట్టదు అసత్తునుండి సత్తుపుట్టదు. అని మనము చెప్పుకొనుట కభ్యంతరమేమున్నది? సత్తుసత్తేఅసత్తుఅసత్తేయని నభావమేమి? సత్తుఅసత్తుకాదు అసత్తుసత్తుకాదని తేఁకదదీనిభావము? సత్తు:అసత్తుకాదు. అసత్తుసత్తుకాదని వ్రాయక అగుధాతువును విడచి 'పుట్టుట' యనుధాతువును వాడుటకుఁ గారణ మేమందురా? రెండిటికిని భావ మొక్కటియే కనుకను నేను సృష్టినిగూర్చి వ్రాయుచున్నాను. కావునను ప్రకరణమునుబట్టి 'పుట్టుట' యనుధాతువును వాడినాను నేనీవఱకు సృష్టినిగురించి వ్రాసినదానిలో జనసామాన్యము తలంచుసృష్టి (శూన్యమునుండి సత్తుపుట్టుట) లేనేలేదనియును లోకములోఁ బరిణామము మాత్రమే జరుగుచున్నదనియు వ్రాసియే యున్నానుకదా మనపెద్దలు వాడినధాతువులునుదదనుసారముగానే యున్నవి. 'భావః' అనుశబ్దము 'భూ' అనుధాతువునుండి పుట్టినది. దానికి 'ఉండుట, యనియర్థము. ఈ'యుండుట' యనునర్థముగలధా

తువునకే లోకము పుట్టుట, యనునర్థముకూడఁ జెప్పుకొనుచున్నారు. అట్లైనఁగునఁ గలుగుట యనుధాతువును వాడఁబడుచున్నది. కావున స్థూలదృష్టిచే దేనిని బుట్టినదనుచున్నామో యదియే సూక్ష్మదృష్టిచేఁ జూచిన ఉన్నది. (వ్యక్తమయినది) యనునర్థమును మాత్రమే యిచ్చుచున్నది. కావునసృష్టిని గురించి వ్రాయునప్పుడు ప్రకరణమును బట్టిసత్తునుండి అసత్తుపుట్టదు. అసత్తునుండి సత్తుపుట్టదు. అనివ్రాయుట యనుచితముకాదు.

అద్వైతప్రతిపత్తులచే వ్రాయఁబడిన సమన్వయ భాష్యములో నీశ్లోకముంగూర్చి శంకరాదుల అభిప్రాయ మీవిధముగా నీఁబడియున్నది. 'శ్రీమచ్ఛంకరేణతదను యాయివ్యాఖ్యాతృభిశ్చయదత్రాసత్కార్యవాదస్య అవతారణకృతా సాపూర్వాపరావిచారేణ' అనియున్నది. శ్రీమచ్ఛంకరులవారును వారిననుసరించి వ్యాఖ్యానములు వ్రాసినవారును ఈశ్లోకము 'అసత్కార్యవాదము' ను గూర్చిన దనుచున్నారు. ఇదిపూర్వాపరముల నాలోచించియున్నదికాదు. అని దీనితార్పర్యము.

కాన 'సత్కార్యవాద' మననేమో 'అసత్కార్యవాద' మననేమో విచారించుకొందము: వీనికిరెండేసి భావములుకలవు. 'సత్కార్యవాద' మనఁగా సత్తునుండియేకాని కార్యముపుట్టదని యొకభావము ఇది సాంఖ్యులమతము అద్వైతులమతమునునిదియే. 'అసత్కార్యవాద' మనఁగా అసత్తు

నుండియే (శూన్యమునుండియే) కార్యముపుట్టునని యొక భావము. ఇది 'న్యాయ' మతము. ద్వైతులునుదీనినే యంగీకరింతురు. ఇఁక రెండవభావమేమన 'సత్కార్యవాద' మనఁగా కార్యమునసత్తె (అనఁగా కారణముకంటె భిన్నమైనసత్త్వముకలది) అనునది. ఇదిమరల 'న్యాయ' మతము 'అసత్కార్యవాద' మనఁగా కార్యమునసత్తు (అనఁగా కారణముకంటె భిన్నమైనసత్త్వములేనిది) అనునది. ఇదిమరలఅద్వైతులమతము. అద్వైతులు (సత్కార్యవాదము ననుసరించి) సత్తునుండియే కార్యము పుట్టునుగాని అసత్తునుండి కార్యమెన్నఁడును బుట్టదనియు (అసత్కార్య వాదము ననుసరించి) కార్యము కారణముకంటె నెన్నఁడును భిన్నముఁ గానేరదనియుఁ జెప్పుదురు. కావున సాంఖ్యులయు నద్వైతులయు సత్కార్యవాదమును అసత్కార్యవాదమును నొక్కసందర్భముకలవియె. నయ్యాయికుల అసత్కార్య వాదమును ద్వైతుల సత్కార్యవాదమును నొక్కటి. ద్వైతులు శూన్యమునుండియే కార్యముపుట్టుననియు కావున కారణముకంటె కార్యము భిన్నసత్త్వముగలదియై యుండుననియుఁ దలంతురు. అద్వైతులు కార్యకారణముల కభేదమును జెప్పుదురు. అగసాలివాఁడు 20 తులముల బంగారమునుదెచ్చి కిరీటమును చేసినప్పుడు రూపమును మాత్రమే మార్చినాఁడుగాని యంతకంటె చేసినదేదియునులేదు. పట్టి నామరూప భేదమేకాని యంతకంటె వస్తుతత్త్వమున భేద

మేదియును లేదు. అంటియే కాని కార్యమైన కిరీటమున కొక యునికియును గారణమైన బంగారమునకు వేఱొకయునికియును లేవు. ఇది సత్కార్యవాదాసత్కార్య వాదముల తత్త్వము. కావున శ్రీమచ్ఛంకర భగవత్పాదాదుల మతము ననుసరించి 'నాసతో విద్యతేభావః' అనున శ్లోకము కార్యకారణముల యునికిని దెల్పునదియే కాని అద్వైతులు కానివారు చెప్పునట్లు వట్టిదేహాత్మల యొక్క నాశిత్వా నాశిత్వములను మాత్రము తెల్పునది కాదు. ఈవిషయము శంకరరామానుజాది భాష్యములవలన స్పష్టమగుచున్నది. కార్యమెప్పుడును సత్తునుండియే పుట్టును గాని అసత్తునుండి పుట్టనేరదు. కావునను అట్టిసత్తునుండి పుట్టిన కార్యము సత్తుకంటె భిన్నము కానేరదు కావునను అసత్కార్యవాదమును జేయున ద్వైతులు 'నాసతోవిద్యతేభావః' అనుశ్లోకము అసత్కార్యవాదమును గూర్చిన దనుచున్నారని భాష్యములనించుకయైనఁ గనివినియున్నవారల కందఱకును దెలిసినవిషయమే. గీతలలో లయమునుగూర్చి ముచ్చటించు నప్పుడు 'నాసతో విద్యతేభావః నాభావో విద్యతేసతః' అని తెలుపఁబడియుండఁగా జ్ఞానవాశిష్ఠములో నుత్పత్తిప్రకరణములో నీవాక్యమే యియ్యఁబడియున్నది. ఇట్లుండ మదాత్తవరులగు శ్రీబాలాంతరపు సుందరరామయ్యపంతులవారు తామెభాష్యమును నించుకయును గ్రహింపక పై పెచ్చు 'మతవిషయముల నైనసంఘసంస్కరణ విషయము

లంతలాంఘువదృష్టితో వ్రాయకుండ బ్రహ్మయ్యగారు ప్రార్థితులు' అనిసాహసించి వ్రాయించినారు. వీరి సాహసమునకుఁ జాలసంతోషముగానున్నది. కాని నాయీవరమాప్తులు మతవిషయములనైన సంఘసంస్కరణవిషయములంతస్థూలదృష్టితోఁజూచుచు మహావాక్యములయొక్క దండాన్వయములను నేర్పుకొనుటతో మాత్రము తృప్తినందక యించుక భావవిచారమునకుఁ గూడఁగడంగుచు సహజమైన బ్రహ్మసృష్టిని వెక్కిరించి యస్వాభావికమైన విశ్వామిత్ర సృష్టిని గావింపక నాయందువహించిన యాప్తతను విడువక నాదోషముల నెత్తి చూపుచుందురుగాక యని మఱిమఱి కోరుచున్నాఁడను.

## జగత్తు సత్యమా?

*మిథ్యయనఁగా శూన్యమని యర్థము కాదనియు మాయయనఁగా శక్తియని యర్థమనియుఁ జెప్పితివికదా, జగత్తు సత్యముకాదని వేదాంతులు చెప్పుచున్నారే యిఁక శూన్యము కానిచో జగత్తు సత్యముకాదనిచెప్పుటయెట్లు అందురే

*మిథ్యనుగూర్చి జపానుదేశము—వేదాంతము అనువ్యాసమును జూడుఁడు.

ని జగము శూన్యము కాదుగాని యసత్యమైనమాట సత్యమైయున్నది. ఇంద్రియగోచరమగుచున్న ప్రపంచము సత్యము కాదనుట యెట్లందురేని, మీరుచెప్పినట్లు జగత్తు దృశ్యము గనుకనే యది తప్పక యసత్యమైయున్నది. "యద్దృశ్యం తన్నశ్యం" (ఏది దృష్టిగోచరమగునో యది నశ్యము అనఁగా నసత్యము) అని మనపెద్దలు చెప్పియున్నారు. ఈభావమును మనవారుమాత్రమే కలిగియుండలేదు. బైబిలులో "The things which are seen are temporal; but the things which are not seen are eternal" (దృశ్యములగు వస్తువులు నశ్వరములు, దృశ్యములుకానివి శాశ్వతములు) అనివ్రాయఁబడయున్నది. బాహ్యప్రపంచ మంతయు దృశ్యముమాత్రమే (phenominal world) యై యున్నదిగాని సత్యముకాదనిపాశ్చాత్యులలోని విద్వాంసులుగూడపలువురు చెప్పుచున్నారు. ప్లాటో (Plato) ఎఫిచారమస్ (Epicharmus) మొదలగు పాశ్చాత్యపండితులీ యభిప్రాయములనే తెలిపియున్నారు. కానిదృగ్గోచరమగుచున్న ప్రపంచముసత్యముకాదని యుమిథ్యయనియుననగామనకుగాన్పించుస్థితిమాత్రముసత్యముకాదుగానియయ్యది బ్రహ్మమేయనియు బోధించినదృశ్యమే సత్యమనుకొనువారుమాత్రము దానినంగీకరింపఁజాలరు.

"There are minds perfectly satisfied with things as they appear, and quite incapable of apprehending anything except what is visible & tangible. They would hardly know what is meant by anything invisable or

eternal, least of all could they bring themselves to believe that what is invisable is alone real and eternal while what is visible is by its very nature unreal or phenominal only, changeable, perishable, & noneternal"(దృశ్యపదార్థములతోఁడనేత్రృప్తినందు బుద్ధులుకలవు. ఆబుద్ధులు ఇంద్రియ గోచరముకానివాని నెంతమాత్రమును గ్రహింపఁజాలవు. వారు అనంతమనినను అగోచరమనినను నెట్టిదో గ్రహింపనేలేరు. దృశ్యముకానిదేదో యదియే సత్యమును శాశ్వతమును నై యున్నదనియు దృశ్యమంతయు దానిస్వభావముచేతనే యసత్యమనియు, మార్పుచెందునదియు నశించిపోవు నదియు నై యుండుననినను బొత్తుగా గ్రహింపఁజాలరు. అని మాక్స్ముల్లరు దొరవారు వాక్రుచ్చియున్నారు. "ఉపరిశీలనలోఁ గొందఱి మనోనేత్రములకు తమలోపలనున్న జ్ఞానతేజస్సుయొక్క మహిమచేత బాహ్యప్రపంచమే తోఁచకపోఁగా, అట్టివారు ప్రపంచము మిథ్యయనియు మనఃకల్పితమనియు మాయ యనియు భ్రమయనియు నంతట నిండియున్న జ్ఞానరూపమైన పదార్థమొక్కటియే సత్యమనియు సాధింపఁజొచ్చిరి......బాహ్యప్రపంచము మిథ్యకాకపోయినను, మానసిక శక్తులకుందర భౌతికశక్తులు పర్వతమునో పరమాణువంతయైనను కావని స్పష్టపడుచున్నది" అని యొకానొక ప్రాజ్ఞులు వ్రాయించిరి. జ్ఞానులుప్రపంచము సత్యమనుకొనుట భ్రమయనఁగా వీరలది యసత్యమనుకొనుట భ్రమయని వ్రాసిరి. వేదాంతులు కొ

హ్యప్రపంచము మిథ్యయనుకొనుటకుఁ గారణమేమి? తమలో
నున్న జ్ఞానతేజస్సుయొక్క మహిమకారణముకదా. అనఁ
గా జ్ఞాన తేజస్సుయొక్క మహిమ యెట్లు ప్రకాశించుచు
న్నదనఁగా నదికలవారిని భ్రమలో దోయుచున్న దనవ
లెను. ఇది జ్ఞానతేజస్సును మహిమయు నగునా? కాన మ
నవారు నరునిలోని జ్ఞాన తేజస్సుయొక్క మహిమచేత
బాహ్య ప్రపంచము కాన్పింపక పోవునని వ్రాయుట యుచి
తముగానే యున్నదిగాని మరల బాహ్యప్రపంచము మిథ్య
కాదనుట యుక్తియుక్తముకాదు. ఈమనవారు బ్రహ్మము
సత్యము. జగమును సత్యమని తలంచుచున్నారు. ఇదిపొ
సఁగ నేరదు. బాగుగా నాలోచించి చూచినరెండు సత్య
ములుండ నేరవు. బ్రహ్మము వినాగా జగత్తునందు సత్య
ముకలదా! కలదనిమన పండితుల వారనఁ జాలరు. జగత్తు
వినాగా బ్రహ్మమునందు సత్యత కలదా? కలదని మన
వా రంగీకరింతురు. ఇఁక జగత్తునకుఁ బ్రత్యేకముగా సత్య
తయేది? జగత్తుసృష్టి యందురా? పరిణామ మందురా? సృ
ష్టియని ప్రాజ్ఞులెవ్వరును గూడ నిప్పాదంగీకరించుట లేదు.
"The current idea that God created the world out of nothing can, strictly speaking, mean nothing else than that nothing can ever exist by the side of God, that God, out of his own energy supplied both the material & the efficient cause of the world" ఏమియు
ను లేనిదానినుండిభగవంతుఁడుజగత్తునుసృష్టించినాఁడని సా

మాన్యలోకమను దాని కర్థమేమనఁగా భగవంతునికంటె భిన్నముగా నేదియు నుండఁజాలదనియు భగవంతుఁడే యీ ప్రపంచమున కుపాదానకారణమును సమవాయికారణమునై యున్నాఁడనియు ననఁగా నతఁడే ప్రపంచముగాఁ బరిణమించినాఁడనియు భావము) అనిమాక్సుమూలరు దొరవారు వ్రాయించినారు. కావునజగత్తుభగవంతునికంటె భిన్నమను కొనుట మిథ్యయెట్లుకాకుండును? భగవంతుఁడేయిట్లయినభగవంతునందొకసత్యతదీనియందొకసత్యత యెట్లుండఁగలుగును?

" Still for every honest thinker there is and there can be one reality only. Nor can we call anything unreal unless we know something that is real and *vice versa*. Thus to the great majority of mankind what we call the phenomenal world is thoroughly real, they know nothing more real, what the Vedantist calls the phenomenal God, the Lord or Isvara, is to them the only real and true God. But the time comes when it is perceived that the phenomenal world is but phenomenal and the phenomenal deity is but phenomenal an that behind these appearances there must be something real that appears "

(బాగుగా నాలోచించిచూచిన సత్యమొక్కటికంటె హెచ్చుగామాత్రముండనేరదు. మనము సత్యమేదో దెలిసికొనువఱకును నసత్యమేదో గ్రహింపఁజాలము. ఇది తెలియువఱకు నది తెలియదు. ఈవిధముగా మనము బాహ్యప్రపంచమని దే

నినిబిలుతువో దానినే లోకసామాన్యము పూర్తిగా సత్యమయినదిగా గ్రహించును. అంతకంటె యెక్కుడుసత్యతను వారు గ్రహింపఁజాలరు. కాని యీ బాహ్యప్రపంచము వట్టి బాహ్యమేయని గ్రహించుకాలము వచ్చును. అప్పుడుదీనికిఁ గారణభూతమైన సత్యపదార్థము బోధపడును) అని మాక్స్ మ్యూలరు దొరవారు వ్రాయించియున్నారు. సత్యతయనఁగా నాశనములేని యునికి. అది జగత్తునందులేదు. పావము మనవారును ఏది కానఁబడు చుండునోయయ్యది నిత్యముకాదని వ్రాసియే యున్నారు. "కానఁబడు చుండుటచే దృగ్గోచరములగు నీసమస్తభూగోళ ఖగోళములును నెన్నడో యొకప్పుడు నశించునవియనియు సమస్త జగదంతరాత్మయగు పరమాత్మమాత్రమునాశమునొందక శాశ్వతముగా నుండుననియుంగూడఁ దేటపడుచున్నది" అని యొకచో వ్రాయించిరి. కాఁబట్టి జగము సత్యము బ్రహ్మము సత్యమునని లోకము గ్రహింపవలెను. అనఁగా జగత్తు జగత్తుకాదు బ్రహ్మమె యని తెలిసికొనవలెను.

## ఉపమలు

వేదాంతవిషయములో లోకులను భ్రమింపఁజేయుచున్న వానిలో నుపమలొకటి. వేదాంతశాస్త్రములో ఉపమలుపె

కృ_లీయఁబడియున్నవి. చదువరులకు విషయము బాగుగా బోధపడుటకై యీయువి యొసంగఁబడియున్నవి కాని వాని నేరీతిని గ్రహింపవలయునో బాగుగా నాలోచింపక కొందరు విపరీతవాదములు చేయుచుందురు. అట్టి విపరీతవాదము చేసినవారిలో శ్రీమధ్వమతోన్నాహినీ సభాప్రధానోపన్యాసకులగు శ్రీవిద్వాన్ బాలసరస్వతి మాళిగ నరసింహాచార్యులవారొకరైరని చెప్పవలసి వచ్చినందుకు విచారించుచున్నాము. వీరు రజ్జుసర్పభ్రాంతినిగూర్చికొంతవిపరీత వాదము జేసియున్నారు. దానినిగూర్చి ముచ్చటించుటకుఁ బూర్వము పమల నెట్లు గ్రహింపవలెనని వేదాంతులు చెప్పియున్నారో యావిషయముంగూర్చి ముందు ముచ్చటించు కొందము.

ఉపమలంగూర్చి శ్రీశంకర భగవత్పాదులవారు ఇట్లు వ్రాయించియున్నారు "నజల సూర్యకాది తుల్యత్వమిహోపపద్యతే తద్వదగ్రహణాత్ సూర్యాదిభ్యోహి మూర్తేభ్యః పృథగ్భూతం విప్రకృష్టదేశం మూర్తంచజలం గృహ్యతే తత్ర యుక్తస్సూర్యాది ప్రతిబింబోదయః నత్వాత్మాఽమూర్తోన చాస్మాత్ పృథగ్భూతా విప్రకృష్టదేశాశ్చో పాధయః సర్వగతత్వాత్సర్వా నన్యత్వాచ్చ, తస్మాదయుక్తోయం దృష్టాంత ఇతి, అత్రప్రతివిధీయతే యుక్త ఏవత్వయందృష్టాంతః వివక్షి తాంశ సంభవాత్ నహిదృష్టాంత దార్ష్టాంతికయోః క్వచిత్కించి ద్వివక్షిత మంశముక్త్వాసర్వసారూప్యం కేనచిద్దర్శయితుం శక్యతే సర్వసారూప్యేహిదృష్టాంత

దార్ష్టాంతిక భావోచ్ఛేద ఏవస్యాత్, నచేదం స్వమనీషికయా జలసూర్యకాది దృష్టాంత ప్రణయనం. శాస్త్ర ప్రణీతస్య త్వస్య ప్రయోజనమాత్ర ముపన్యస్యతే కింపునరత్ర వివక్షితం సారూప్యమితి తదుచ్యతే వృద్ధి హ్రాస భాక్త్వమితి" (ఉపమలు చెప్పినప్పుడు దృష్టాంత దార్ష్టాంతికములకు సర్వసారూప్యమును చెప్పఁగూడదు. అట్లయిన ఉపమయే కాకపోవును. ఉపమలెప్పుడును ఒకయంశమును జెప్పుటకే వినియోగించును. జలసూర్య దృష్టాంతమునందు సూర్యాదులకు మూర్తులు కలవు. వేఱువస్తువైన సూర్యుఁడు జలమందు ప్రతిబింబించుచున్నట్లు రూపశూన్యమై సర్వగతమునగు నాత్మ దేహములందు ప్రతిబింబించుచున్నదనుట తగదనరాదు. వృద్ధిహ్రాసములను గూర్చిమాత్రమే యీ(జలసూర్య) దృష్టాంతము. అని తాత్పర్యము.)

ఈ విషయమై మోక్షమూలరు భట్టాచార్యులవారిట్లు వ్రాసియున్నారు.

" It is interesting, however, to observe how carefully Sankara guards against the abuse of metaphorical illustrations. He knows that *Omne simile claudicat.* An illustrative simile, he says very truly, is meant to illustrate one point only, not all; otherwise it would not be a simile. He goes on to remark that the comparison of Brahman or the Highest Self, as reflected in the variety of this universe, with the sun or moon, as reflected in the water, may seem not quite admissible, because the sun

has a certain form and comes in contact with the water which is different from it and at a distance from it. Here we can understand that there should be an image of the sun in the water. But the Atmun or the Highest Self has no form, and as it is present every where and all is identical with it, there are no limiting conditions different from it. But he continues, if therefore it should be objected that the two instances are not parallel we answer. "The parallel instance (of the sun's reflection in the water) holds good, since one common feature—with reference to which alone the compari son is instituted does exist. Whenever two things are compared, they are so with reference to some particular point only which they are thought to have in common. Entire equality between two things can never be demonstrated:—indeed if it could be demonstrated there would be an end of that particular relation which gives rise to a comparison. Sankara therefore was fully aware of the dangerous nature of comparisons which have often done so much mischief in philosophical and religious discussions, by being extended beyond their proper limits"

(దీనిభావమును పైనఁజెప్పినదియే.)

మఱియును రాజా రామమోహనరాయులవారి విషయమై యిట్లు వ్రాయుచున్నారు.

"Moreover, you say the Vedant teaches that as bubbles arise from and again are absorbed in water, in like manner through the influnce of Maya the world repeatedly proceeds from, depends upon, and is absorbed into

God; and hence you infer that, according to this doctrine the reproach of God's being under the influence of Maya, attaches to the Deity. I reply that the resemblance of the bubbles with the world is maintained by the Vedant only in two respects ; 1st as the bubbles receive from water though the influence of the wind, their birth and Existence, so the world takes by the power of God, its original existence from the Supreme Being and depends upon him ; and 2ndly that there is no reality in the existence either of bubbles or of the world. When we say such a one is like a lion, we mean resemblance only in respect of courage and strength and not in every respect, as in point of shape, size &c., In like manner the resemblance of the world to bubbles, in this instance lies in point of dependence and unreality. When the similarity acknowledged in every respect we must admit, God to be an insensitive existence like a portion of water and the world as a bubble to be a small part of God moving sometimes on the surface of the Deity and again uniting with him. Those who look only after faults, may think themselves justified in alleging that in consequence of the comparison of the world to bubbles of water and of Maya to the wind, as formed in the Vedant, God is supposed to be influenced by Maya.

(వాయువుమూలముగా జలమున బుడగలుపుట్టి మరల జలమునందే యెట్లుకలియుచున్నవో యట్లె మాయామూలముగా బ్రహ్మమునందు ప్రపంచముపుట్టి మరల బ్రహ్మమునందే కలియుచున్నదని వేదాంత ముపదేశించుచున్నది గాన

బ్రహ్మము మాయావశములో నున్నట్లు మీరు చెప్పెదమందు రేని నాసమాధానమిది. జలబుద్బుదముతో ప్రపంచమును వేదాంతము రెండంశములలోఁ బోల్చుచున్నది. (1) వాయు మూలముగా జలబుద్బుదములు జలమందు నుత్పత్తిని స్థితిని గాంచినట్లె ప్రపంచమును భగవంతునిమాయ (శక్తి) మూలముగా భగవంతునందు ఉత్పత్తిని స్థితిని గలిగి యున్నది. బ్రహ్మమే యాధారముగాఁ గలిగియున్నది. అనియు (2) సత్యస్థితి జలబుద్బుదములకువలెనే ప్రపంచమునకును లేదనియుఁ దలంచుటకుమాత్రమే-మనము (సింహో మాణవకః) బాలుఁడు సింహమువలె నున్నాఁడు అనినప్పుడు బలశౌర్యముల విషయమునందే మనము పోలిక చెప్పినాముగాని అన్ని యంశములలోను రూపాకారాదుల విషయములో వలెకాదు. అట్లనేయిచ్చట జలబుద్బుదములతోఁ బ్రపంచమును బోల్చుట అన్యాశ్రయత్వ అసత్యత్వములలో మాత్రమే. ప్రత్యంశమునందును దృష్టాంత దార్ష్టాంతికములకుఁ బోలికను దెల్పుదుమేని భగవంతుఁడు జలమువలెనే జడపదార్థముగాను ప్రపంచమును ఆపదార్థముమీఁద నొకప్పుడుండి యొకప్పుడందుఁ గలియుచుండు భాగముగాను దలంపవలెను! ఎట్లయినను దప్పుపట్టవలెనను తలంపుకలవారుమాత్రమే యుపమలనుగూర్చి తప్పువ్రాతల వ్రాయుచున్నారు.

# భ్రమరకీటన్యాయము.

లోకమును భ్రమింపఁజేయుచున్న విషయములలో "భ్రమరకీటన్యాయ" మొక్కటి. కీటము భ్రమరమైరీతి నగుచున్నదో యారీతిని మనుజుఁడు దైవమగునని మనవారు చెప్పుచున్నారు. మనుజుఁడు కించిద్జ్ఞుఁడు. దైవము సర్వజ్ఞుఁడు నరుఁడు స్వల్పసామర్థ్యము గలవాఁడు. భగవంతుఁడు సర్వశక్తిసంపన్నుఁడు. ఇట్లుండఁగా నరుఁడు దైవమగుట యెట్లు సంభవించుననఁగా భ్రమరకీటన్యాయముగా మానవుఁడు దైవమగునని విజ్ఞులు చెప్పుదురు. కావున వేదాంతరహస్యార్థపేటికకునీ భ్రమరకీటన్యాయము మంచి బీగమైయున్నది. కావున దీనినిగూర్చి బాగుగాఁ జర్చించుకొన వలసియున్నది. భ్రమరము తనజాతితో సంబంధములేని యొకపురుగును దెచ్చి తనగూటిలోఁ బెట్టి దానిని భ్రమరముగాఁ జేయునని కొందఱు చెప్పుచున్నారు. మఱికొందఱిట్టిపని జరుగదని త్రోసివేయుచున్నారు. భ్రమరము విజాతీయమైన పురుగును దెచ్చి తనజాతిలోనికి మార్చుచున్నదని తలంచుట వెఱ్ఱితనమునకు సందియములేదు కాని యంతమాత్రముచే భ్రమరకీటన్యాయమును ద్రోసివేయుట యుచితము కాదు. ఎందుమూలము చేత ననఁగా కీటము భ్రమరమగుట మనము కన్నులార చూచుచునే యున్నారము. భ్రమరకీటమనఁగా సీతాకోకచిలుక. ఇయ్యదినా

మఱియొక భేదముగల గొంగళి పురుగులోనుండి పుట్టుచున్నది. గొంగళిపురుగు భ్రమరముకంటె విజాతీయమైనదిగాఁ గాన్పించినను నిజముచేనట్టిదికాదు. చూడనసహ్యముగానుండు గొంగళిపురువులు పూలపాదలపైఁ బొదలుచుఁ గనుల పండువొనర్చుచుండు సీతాకోకచిలుకల సంతతియే. భ్రమరములపిల్లలే గొంగళిపురువులు. సీతాకోకచిలుకలు చెట్లయాకులపై సన్నగ్రుడ్లను బెట్టును. ముత్తెపుపాదుములాగుననుండు నీగ్రుడ్లనుండి చిన్న పురువులుపుట్టును. వానిపై నచిరకాలములోనే రోమములు పెరుగును. ఆపై కొంతకాలమువఱకుఁ జూడనొడలు కంపించురీతి బొచ్చుతో నీపురువులు నిండియుండును. ఇవిమరలచూచ్చుకులకువేడ్కలుగూర్చు భ్రమరకీటములుగా మఱికొంతకాలములో మాఱిపోవును. కావున జూడ రోతనుపుట్టించు గొంగళీపురుగులు లోచన లోభనీయముగానుండు భ్రమరమును నొక్కజాతివియే. ఒక్క జాతివననేల గొంగళీపురువులే భ్రమరములు. భ్రమరములేగొంగళీ పురువులు. మొదటియవస్థయందు గొంగళిపురువుగానున్నవే తుదకు సీతాకోక చిలుకలగుచున్నవి. ఆరీతినే మనుజుఁడు భగవంతుడగుచున్నాఁడు. భ్రమరమునకును గీటమునకు జాతియందు భేదముకలదని సూక్ష్మదృష్టిలేనివారు తలంచినట్లె మనుజునకు దేవునకును జాతియందు భేదముకలదని దూరదృష్టిలేనివారు తలంచుచున్నారు. విజ్ఞులు నరుని దేవుని పుత్రునిగాఁ దలంచుచునేయున్నారుకదా! భగవంతుఁడు మనకు తండ్రి

లోకపిత, మనము వానిపుత్రులము. ఇందులకు శాస్త్రజ్ఞులైన వారందఱును అంగీకరించుచునేయున్నారు. ఇఁకతండ్రి దోఁకజాతియు బుత్రునిదోఁకజాతియు నగునాయని మాత్రమాలోచించు కొనఁజాలనివారు పలువురుకలరని చెప్పవలసి వచ్చినందుకుఁ జాలవిచారముగానున్నది. భ్రమరములు విచిత్రతరములైన వర్ణములుగల పక్షములుగలిగి ఎగిరి పూలపై వ్రాలి మధువానిమనోహరముగా సంచరించు నున్నతావస్థయందుండఁగా వానిసంతతియేయైన గొంగళిపురుగులు సర్వవిధములనీచస్థితియందున్నవి. ఇవివానిసంతతియని చెప్పరానంతయధోగతియందు గొంగళిపురువులున్నవి. అట్టిస్థితియందే మనుజుఁడును నున్నాఁడు. ఈతఁడుసర్వజ్ఞుఁడైనదేవునిపుత్రుఁడేయైనను దానుకించిద్ జ్ఞుఁడై యున్నాఁడు. రానురాను కీటము భ్రమరమగునట్లె మనుజుఁడు రానురాను దైవమగును, ఎందుమూలముచేతను? ఒకటియేజాతిగనుక నరుఁడు దేవుని పుత్రుడనునది వట్టియలంకారముగాని జాతిసామ్యమును దెలుపునది కాదందురేని మనుజునందు దేవత్వముకలదనియు దానినిగ్రమక్రమముగా వృద్ధిపఱచుకొనవలెననియు నద్వైతవిదోధులుగూడఁ జెప్పుచునేయున్నారు. కావున మనుజుఁడు దేవునిపుత్రుఁడనుట వట్టియలంకారము కాదని యందఱును నంగీకరింపఁదగినదై యున్నది. కాబట్టి నామరూపాది భేదములున్నను గొంగళిపురుగు భ్రమరజాతి దేయైయుండి క్రమక్రమముగా భ్రమరమెట్లగుచున్నదో యట్లె మనుజుఁడునాము

రూపాదిభేదమెంతేని ఉన్నను దేవజాతివాఁడై క్రమ క్రమముగా దేవత్వమునందు వాఁడై యున్నాఁడు. అందుచేత నే శ్రుతులు 'తత్త్వమసి' యనిబోధించుచున్నవి. 'తత్త్వమసి' యను నాప్తవాక్యమునకు లోకోదాహరణము భ్రమరముగాకీటమగుటయే.

## ప్రమాణవిచారము

ప్రాజ్ఞులగువారు శబ్దప్రమాణమనియు అనుమానప్రమాణమనియు ప్రత్యక్షప్రమాణమనియుఁ బ్రమాణమును మూఁడువిధములుగాఁ విభజించియున్నారు. శబ్దమనఁగా నాప్తవాక్యము. మనయనుభవములోలేకున్నను నాప్తులగువారు చెప్పుదానినిబట్టి నమ్ముటశబ్దప్రమాణము అక్షములనఁగా నింద్రియములు వానిమూలముగాఁగలగిన జ్ఞానముప్రత్యక్షప్రమాణజము. ప్రత్యక్షమునుబట్టి యూహకు వచ్చున ప్రత్యక్షవిషయజ్ఞానముఅనుమానప్రమాణజము. భగవంతుఁడింద్రియగోచరుఁడగుటలేదు. అయినను మనము భగవంతుని నమ్ముచున్నాము. ఎందుచేత ? ఆప్తవాక్యమైన వేదమునుబట్టి. కాఁబట్టి వేదము (మనశ్రుతులు, బైబిలు, ఖొరానుజం

దువస్త్రామొదలగునవి) శబ్దప్రమాణము. మనుజులనేకులుచ
చ్చిపోవుట మనముప్రత్యక్షముగాఁ జూచుచున్నాము. కావు
నవారుచనిపోయిరని మనము నమ్ముచున్నాము. ఎందుచేత?
కన్నులతోఁ జూచుచున్నాము కావున. కాననాచూపుప్రత్య
క్షప్రమాణము. అనేకులు చచ్చుటచూచుచుండుటచేతను నె
వ్వరును చిరకాలముబ్రతికి యుండుట చూడకుండుటచేతను
మనుజులందఱును మృతినందుట చూడకున్నను మనుజు లం
దఱు గతించువారేయని తలంచుచున్నాము. ఎందుచేత ?
పలువురు కాలముచేయుట చూచుచుండుటచేత. కావుననిది
అనుమానప్రమాణము. ఇట్టిప్రమాణత్రయములోఁ బ్రత్యక్ష
మెక్కుడని కొందఱు తలంచుచున్నారు. ప్రాపంచిక విషయ
ములలో నీయది కొంతసత్యమేకాని యతీంద్రియములగుఘ
నవిషయములలో నియ్యది సత్యముకాదు. సామాన్యవిషయ
ములలో మనకింద్రియములు కడుసాహాయ్యమొనరించిన
ను ఘనవిషయములలో మనలనింద్రియములు తత్క్షణమును
మోసపుచ్చుచునేయున్నవి. లోకానుభవశూన్యులైన ధన్యం
మన్యులు కొందఱు ప్రత్యక్షమును మించిన ఘనప్రమాణ
ములేదనియుఁ బ్రత్యక్షమునకు విరుద్ధముగా వేయిమందిచె
ప్పినను నమ్మకూడదనియు వాదింపసాహసించియున్నారు ఇ
దియనాదరణీయము. మనమందఱమునుగూడ ఆకాశమున
ల్లగానుండుటను జూచుచున్నాము. కన్నులుకలవారి కందఱి
నిగూడ ఆకాశమునల్లగాఁ గాన్పించుచున్నదికానిమనకొక్క

రికిమాత్రమే కాదు. దీనిసిబట్టి మనమేమి గ్రహింపవలసియుం డును? ఆకాశమునల్లనివర్ణ ముకలదనియా? అట్లుతలంచు వారు బుద్ధిమంతులలో నెవ్వరైననుందురా? ఆకాశమునం దునీలిమలేదనియేకదా మనమందఱము ను దలంచు చున్నా ము. సర్వజనులకును ప్రత్యక్షమయియుండు నీవిషయము ను మనమేలనమ్మకుండవలెను? ప్రత్యక్షమునకు విరుద్ధముగా మనమేలతలంపవలెను? ఆకాశమునందు నీలిమలేకున్నను న య్యదియున్నట్లు మనకు నయనముచూపుచున్నది. కావున మ నము నమ్మము. సర్వేంద్రియములలోఁ బ్రధానమగు నయ నమే మనకు నిక్కముగుస్థితిని దెలుపక మనలవంచించుచున్న ప్పుడు ఇతరేంద్రియములా యిఁక మనలను గాపాడునవి? కా ననింద్రియములు మనలను సదా వంచించుచున్నవనుమాటని క్కము. ఈవిషయమయి ఎమ్. ప్లమ్మారియన్ (M. Flammarian) అనుజ్ఞాని యిట్లు వ్రాయుచున్నాఁడు.

"We see the sun, the moon and the stars revolving as it seems to us, round us. That is all false. We feel that the earth is motionless. That is false too. We see the sun rise above the horizon; it is beneath us. We touch what we think is a solid body. There is no such thing (as a solid body) We hear harmonious sounds; but the air has only brought us silently undulations that are silent themselves. We admire the effects of light and of the colours that bring vividly before our eyes the splen-

did scenes of Nature; but in fact, there is no light, there are no colours. It is the movement of opaque ether striking on our optic nerve which gives us the impression of light and colour. We burn our foot in the fire; it is not the foot that pains us; it is in our brain only that the feeling of being burned resides. We speak of heat and cold; there is neither heat nor cold in the universe, only motion. Thus our senses mislead us as to the reality of objects round us" (సూర్యనక్షత్రాదు లుదయాస్తమయములనందకున్నను నందుచున్నట్లు కాన్పించుచున్నవి. మనము కఠినపదార్థములను తాకుచున్నామను కొనుచున్నాము అదివట్టిభ్రమ. నిజముచే కఠినపదార్థమనునది లేదు. మనము మనోహరములగు ధ్వనులను వినుచున్నాముకాని వాయువుధ్వనిలేని చలనములను మాత్రమే మనకడకుఁ దెచ్చుచున్నది. అంతియేకాని ధ్వనించునవి యేవియును లేవు. మనముప్రకృతిచిత్రములగు వివిధవర్ణములను గాంతులనుజూచి వింతనందుచున్నాము. కాని సత్యముచేనట్టి వర్ణములును గాంతులును లేవు. అయ్యవి నయనేంద్రియము యొక్క వ్యాపారము మూలముగా నట్లు కాన్పించు చున్నవి. మనము శీతోష్ణములను గూర్చి ప్రసంగింతుముకాని ప్రపంచములో నట్టివి లేవు. అది యంతయు వట్టిచలన విశేషము. ఈవిధముగా మనచుట్టును నున్న విషయములను గూర్చి మన యింద్రియములుమనలనువంచించుచున్నవి.) అని వారువ్రాసిరి. ఈతో

ష్ఠాదులను గూర్చి భాష్యములలో శ్రీశంకర భగవత్పాదులవారును నీరీతినేయసత్యములను వ్రాసిరి. ఇంద్రియగోచరములగు విషయములని మనము తలంచువానివిషయములోనేమనయింద్రియములు మనకు యధార్థజ్ఞానము కలిగింపలేకయున్నప్పు డతీంద్రియములగు భగవదాదులనుగూర్చియు విమనకేమి సాహాయ్యమొనరింపఁగలవు ? ఏమియుఁజేయఁజాలవు. కావున అతీంద్రియములగు నాధ్యాత్మిక విషయములలో నాప్తవాక్యములగు వేదములే పరమ ప్రమాణము. "ప్రత్యక్షేనానుమిత్యా వాయోనోపాయేన విద్యతే ఏతంవిదంతి వేదేనతస్మాద్వేదస్య వేదతా, అనివేదమును మనపెద్దలు నిర్వచించిరి. ప్రత్యక్షము చేతగాని అనుమానము చేతగాని ఎవని గ్రహింపఁజాలమో వానిని దెల్పునది. కావున వేదమునకు వేదమని పేరువచ్చినది. అనితాత్పర్యము. కాఁబట్టి శబ్దప్రమాణమే యుత్తమము.

# బాలుర (విద్యార్థుల) వేదాంతము

మాపురమునంగల కలాశాలావిద్యార్థులచే స్థాపింపఁబడిన "హిందూమత బాలసమాజము యొక్క సాంవత్సరికోత్సవము 1906 సెప్టెంబరులో కడు వైభవముగాజరుపఁబడినది.

నాడు సుప్రసిద్ధ విద్యాధురీణులగు శ్రీకలపటపు సుదర్శనరావు పంతులు. బి. ఏ. గారు వేదాంతమును గూర్చి మంచియుపన్యాసము నొసంగిరి. ఆతటిని సభాధ్యక్షతను వహించిన సమర్థులగు శ్రీకాదంబరి నరసింహము పంతులు బి. ఎ. గారి యుపసంహార వాక్యములును సర్వవిధముల వర్ణనీయములై యున్నవి. సభయందు వెదజల్లఁబడిన యుపన్యాస వాక్యరత్నములనెల్ల నేర్చి కూర్చితగు నుపసంహారవాక్య నాయకమణిని సంఘటింపఁజేయు సమర్థులు సభాధ్యక్షతను వహించునప్పుడుగదా సభమిగులశోభించును. నాఁడుపన్యాసమునకుఁదగునుప సంహారమునుగూర్చి సభ్యులనెల్ల నలరింపఁజేసిన సభాధ్యక్షుల వాక్యరత్నములంగూర్చి ముందు ముచ్చటించుకొనుటయు నుపన్యాససూక్తిముక్తాఫలములనుగూర్చి తరువాత ప్రసంగించుటయు నవసరమగునట్లు సభాధ్యక్షులప్రౌఢత పనిచేసినది. కాన ముందుపసంహారవాక్యములనుగూర్చి చర్చించుకొందము.

విద్వద్వరులగు సభాధ్యక్షులు బాలురకు వేదాంతబోధ తగదనియు వారికి భక్తియోగముమాత్రమే బోధింపవలెను గాని జ్ఞానయోగమును బోధింపనైతి కాదనియు కావున నాటియుపన్యాసము అమూల్యమయినదియే యైనను బాలురనిమిత్తము కూర్పఁబడిన యీసభకుమాత్రము మితిమీరినదై యుండునని లతంచుచున్నామనియు తెన్నుగా సెలవిచ్చిరి వీరుచెప్పినమాట మిక్కిలిలోతుగలమాట. అజ్ఞులకుబోక్ష

లకు నొక్కటియే మతముండగూడదని మనపెద్దల తాత్ప
ర్యము. ఇయ్యది మనమతరహస్యము. దీనినిసభాధ్యక్షులు
బాగుగాఁగనిపెట్టినారు. బాలురకు వృద్ధులకు నజ్ఞులకుఁ బ్రా
జ్ఞులకు నొక్కటియే మతము కాకూడదనియు జ్ఞానము యొ
క్క తరగతులనుబట్టి మతబోధయొక్క తరగతులు వెల
యుచుండవలెననియు నీరహస్యమును హిందువులు మాత్ర
ము కనిపెట్టిరనియు ఇతరమతములన్నియు వేఱువిధముగాను
న్నవనియు లోకములో నొకమతమైన ఈసత్యమును గను
గొని బోధించినందులకుఁ జాలసంతోషముగ నున్నదనియు
మోక్షమూలరు భట్టాచార్యులవారు వ్రాసియున్నారు. కా
నసభాధ్యక్షులు సెలవిచ్చినది లోతుగలవిషయమేకాని ప్ర
స్తుతానుకూలముగా లేదని చెప్పవలసివచ్చినందులకుఁ జాల
విచారముగానున్నది. మనయుపన్యాసకులైన శ్రీ సుదర్శన
రావు పంతులవారు బాలురకును వృద్ధులకును నొక్కటియే
మతసిద్ధాంతమును బోధింపఁబోలేదు. వేదాంతము నంద
ఱును ననుష్ఠింపవలసినదని చెప్పలేదు. అదిగాక నాటిసభ
యొక్క బాలురతోడనే కూడుకొనినదికాదు. అయ్యది వా
ర్షికపు సభయగుటచే బాలురు, వృద్ధులు, అజ్ఞులు, ప్రాజ్ఞు
లు నందఱును గూడ విచ్చేసి యుండిరి. అందఱి తోడను
నిండియున్న యాసభ యందు ముఖ్యముగా వేదాంతమే
ముచ్చటింపఁ బడఁదగినది. అయ్యది బాలురకంతగా అను
ష్ఠేయము కాకపోయినను జ్ఞేయము కాకపోలేదు. అనుష్ఠిం

వనస్థులైన వృద్ధులు తెలిసికొన నర్హులైన బాలురు, సభ యందు గలరుగాన నాడు వేదాంతమే మంచి విషయము యియున్నది. మనుజునకు గల బాల్య యౌవన వార్ధక ములను నవస్థాత్రియములో బాల్యముముఖ్యముగా నభ్యా సయోగ్యము. తక్కినవి రెండును ననుష్ఠాన యోగ్యములు. బాల్యమున నభ్యసించిన లౌకికవిద్యను ముఖ్యముగా ననుష్ఠా నము లోనికిదీసికొనిరావలసిన కాలము యౌవనము, నాడ భ్యసించిన వైదికవిద్యను ముఖ్యముగా ననుష్ఠానము లోనికిఁ దేదగినది వార్ధకము శైశవమునందు లౌకిక వైదిక విద్యలన భ్య సింపవలెను. యౌవనమందు ధర్మమునను దప్పక విషయ సుఖముల ననుభవింపవలయును. వార్ధకమున మునివృత్తి న వలంబించి వైరాగ్యమును నడుపవలెను. వార్ధకమున నవ లంబింపవలసిన వైరాగ్యమునకుఁ గూడ బీజము బాల్యము నందే నాటబడ వలయునుగాని ముదిరినతరువాత నయ్యాది క లుగగలదా! కావునఁ బ్రజలెల్లరు నాబాల గోపాలము జ్ఞా నసంపాదనము మొదటినుండియుఁ జేయవలసినదే; వైరాగ్య మునుమాత్ర మందఱు పూర్తిగా నవలంబింప వలసినదికా దు. వైరాగ్యమును బూని “తత్త్వమస్యాది” మహావాక్య ముల ననుభూతిలోనికిఁ దెచ్చుకొన వలసినదని. యందఱకు బోధింప రాదేమోకాని మతరహస్యములివి యని యందఱ కును దెలియఁజేయవలసినదే. నిక్కముగు వేదాంత మెవరికి బోధించినను హానిలేదు. నివృత్తి మార్గము సారముగా

నడచుకొనుట దుర్ఘటముగాని ప్రవృత్తి మార్గానుసారముగా నడుచుకొనుట యందఱికి సులభమే. కాన ప్రవృత్తి మార్గానుసారమైన వేదాంతముబోధ బాలురకును చేయుచుండ వలసినదే. వేదాంతము సత్యజ్ఞానమును గలిగించును. సత్యజ్ఞానమే వృత్తియందు బ్రవేశించిన నావృత్తిని బాగుగా సాగించును. ఈవిషయమై వివేకానంద స్వాములవారిట్లు వ్రాయుచున్నారు.

"These conceptions of the Vedanta must come, must remain not only in the forest, they must not only go into the cave, but they must come to work out in the Bar, and the Bench, in the Pulpit, the cottage of the poor man, with the fishermen, that are catching fish, *and Students that are studying,* They call to every man, every woman, *and child* whatever be their occupation, everywhere they must be: and what to fear? The ideals of the Upanishads! how can the fishermen and all these carry them out? The way has been shown. It is infinite, religion is infinite, none can go beyond; and whatever you do, that is very good for you. Even the least done brings marvellous results; therefore let every one do what little he can. If the fisherman things that he is the spirit, he will be a better fisherman; *if the student thinks he is the spirit, he will be a great student.* If the alwyer things that he is the spirit,

**he will be a better lawyer, and so on, and the result will be that the castes will remain for ever."**

ఈ (మత) సిద్ధాంతములు బయలువెడలి వనములలో మాత్రము నిలువవలసినవి కావు పర్వతగుహలలోనికి మాత్రమే పోవలసినవి కావు అయ్యవి సభలకు రచ్చలకు చత్వరములకు బీదలకుటీరములకును కూడ వచ్చి పనిచేయవలెను చేపలను బట్టుకొను పల్లెవాండ్రకును జదువుకొను విద్యార్థులకు కూడ నవి యావసరమె. ప్రతిపురుషునకు స్త్రీకి బాలునకుఁగూడ వార లేవృత్తియందున్నను నయ్యవి యనుసంధించును. అవిఅంతటను నుండవలెను. భయమెందుకు! ఉపనిషత్తత్వము లెక్కడ! వానినిపల్లెవాండ్రు మొదలగు వారాచరించుట యెక్కడ! అనియా? దానికి మార్గముచూపఁబడినది. అయ్యదిఅనంతము. మత మపారము. దాని నతిక్రమించి యెవ్వరు నుండఁజాలరు. అందునుగూర్చి మీరేమి యొనర్చిన నదిమీకు మంచిదియే, అత్యల్పక్రియకూడ అత్యద్భుతఫలము నొసంగును. కాన నెల్లరు తమతోఁచినమట్టుకు పనిచేయవలసినదే. నేనాత్మ స్వరూపుఁడనని పల్లెవాఁ డనుకొనిన వాఁడు మంచిపల్లెవాఁడగును. నేనాత్మస్వరూపుఁడనని విద్యార్థి యనుకొనిన వాఁడు మంచివిద్యార్థియగును &c.)

వివేకానందస్వాములవారు చెప్పిన పై వాక్యములు మిగులసముచితములయి యున్నవి. శుద్ధవైరాగ్యబోధ యందలి

మను గూడదేహోగాని యుత్తమములయిన మతసిద్ధాంతము లివియని యుండఅకును దెలిసియుండవలసినదె.

"If I had a child I would from its very birth begin to tell it "thou art the Pure one"

(నాకొక్క శిశువుండిన నాశిశువునకుఁ పుట్టినప్పటినుండి 'నీ వావినిర్మలాత్మవ'ని బోధించియుందును)అని వివేకానందస్వాములవారు నుడివిరి. మదాలస తనచంటిపిల్లను తొట్టిలోవ రుండఁబెట్టి యూచుచు "నీవేవరిశుద్ధము, నిష్కళంకము, పాపరహితము, సర్వశక్తిసంపన్నమునగు నాత్మవ" నిపాటపాడినది కాదా? నారదుఁడు ప్రహ్లాదునకు గర్భమందుండగనే తత్త్వోపదేశము చేసినట్లు గ్రంధములు ఘోషించుటలేదా! ఇంతియుకాక పితాపుత్రసంవాదాదులలో తండ్రులకు సుతులే వేదాంతబోధ చేసినట్లు పురాణములు చాటుచుండలేదా? "భృగుర్వై వారుణిః। వరుణం పితరముపససార। అధీహిభగవొ బ్రహ్మేతి" అనువేదవాక్యములలో పుత్రుఁడగు భృగువుతండ్రియగు వరుణునికడకుఁబోయి నాకుబ్రహ్మోపదేశము చేయుమని కోరినట్లు చేసినట్లును వర్ణింపఁబడియుండలేదా? ఇట్టి యుదాహరణములు వేనవేలు కలవు. వటువులుః చిన్నవయసుననేకదా బ్రహ్మోపదేశము చేయఁబడుదురు. సభాధ్యక్షులచే నాదుదహరింపఁబడిన ప్రహ్లాదుఁడు జ్ఞానియగుటయుగాక విరాగికూడనై యున్నాఁడు. "తనయందు నిఖల భూతములందు నొకభంగి సమవర్తనంబున జరుగు

వాఁడు” అనియు “విజ్ఞుఁడింతయుఁ గాని వేఱొండు లేదని యెం
త్రిలినగుచుండు నొక్కచోట” అనియుఁ జెప్పఁబడియున్న
వాక్యములను బట్టిచూచిన నాతఁడు పట్టిభక్తుఁడే కాక జ్ఞాని
యునికూడనని దెలుపుచున్నవి. అంతియగాక ప్రహ్లాదునకుఁ జిన్న
తనముననే వైరాగ్యబోధకూడ గావింపఁబడినది. అందుమూ
లముచేతనే “సంసారనివృత్తుండు” “విశ్వమందుగన్న విన్న
యర్థములందు, వస్తుదృష్టిఁజేసి వాంఛయిడఁడు” మున్నగుల
క్షణములు తెలుపఁబడినవి. పైఁగా “ చ॥ ఎల్లశరీరధారులకు
నిల్లనుచీఁకటి నూతిలోపలం ద్రెళ్ళక మీరు నేమనిమతిభ్రమణం
బున భిన్నులై పరిప। త్రిల్లక సర్వమున్న తని దివ్యకళాముయ
ముంచు విష్ణునం। దుల్లముఁజేర్చి కారదవి నుండుటమేలు నిశా
చరాగ్రణీ” అనిప్రహ్లాదుఁడు పలికినపలుకులు వైరాగ్యప్రధా
నుఁడగు పరమ వేదాంతియని బోధించుచున్నవి. సర్వజనులం
దును భ్రాతృభావమును గలిగించి సద్గుణంబుల వెలయింపఁ
జేయునది వేదాంత జ్ఞానమేకాని మఱియొక్కటి కానేరదు.
సర్వమును భగవత్స్వరూపమేయను తలంపే సర్వభ్రాతృ
భావమును (Universal brotherhood) గలిగించునని వివేకా
నందస్వామి మోక్షమూలరు భట్టాచార్యులు మున్నగువారు
చెప్పియున్నారు. ఆరీతినే ప్రహ్లాదుఁడును “అవికల్పితుఁడునని
ర్దేశ్యుండును నయిన పరమేశ్వరుండు త్రిగుణాత్మకం బయిన
తన దివ్యమాయ చేత నంతర్హితైశ్వర్యుండై వ్యాప్యవ్యాపక
రూపంబులం జేసి దృశ్యుండును ద్రష్టయు భోగ్యుండును భో

క్తయునయి నిర్దేశింపందగి వికల్పితుండై యుండు. తత్కార ణంబున నానురభావంబు విడచి సర్వ భూతంబులందును దయాసుహృద్భావంబులు కర్తవ్యంబులు" అనితోడివిద్యార్థులకును బోధించియున్నాఁడు. మఱియు "పరమాత్మ తత్త్వజ్ఞానోదయంబునం జేసి స్వపరభ్రాంతి సేయక పురుషుండు యోగావధూతత్వంబున నాత్మవికల్ప భేదంబునం గలుఁగఁగన్న విశేషంబుల భంగిం దధ్యంబనక మిథ్యయని తలంచును" అని ప్రహ్లాదుఁడు తాను బాల్యమునందే తత్త్వజ్ఞానమును పొంది తోడి బాలురకు నయ్యదియుపదేశించి కూడనున్నాఁడు. ఇంతయేల విద్యార్థులకు వేదాంతబోధ చేయవచ్చునా లేదా యను సంశయమును వారిచే నుదాహరింపఁబడిన ప్రహ్లాదుఁడే తీర్చివేసినాఁడు. విద్యార్థులయిన బాలురకుఁదాను జ్ఞానయోగమునే బోధించినాఁడు. భాగవతములో సప్తమస్కంధములో 236 పద్యము తరువాతనున్న వచనమును దరువాతి పద్యములనుజూచిన నీవిషయము తెలఁగలదు. ఆసందర్భములో నామహాజ్ఞాని "ఘనతరజ్ఞానవహ్నిచేఁ గాల్పుచ్చి కర్మవిరహితులై హరిం గనుటమేలు" అని నొక్కి వక్కాణించియున్నాఁడు. 'జ్ఞానలభ్యంబు మోక్షంబు" అనియాది పలికియున్నాఁడు. కావున ప్రహ్లాదుని భక్తి వట్టి మూఢభక్తి కాదు. వేదాంతజ్ఞానముతోఁ గూడుకొనినభక్తి. సభాధ్యక్షులు నాఁడు "మ॥ తపమున్వంశము తేజముం శ్రుతము సౌందర్యంబు నుద్యోగము। న్నిపుణత్వంబుఁ బ్రతాప పౌరుషము

లున్నిష్టాఖిలపరిజ్ఞలుగా। జపయోగంబులుఁజాలవీశ్వర భవత్సం
తుష్టికై దంతియూ। థపుచందంబున భక్తిసేయవలయుం దా
త్పర్యసంయుక్తుఁడై " అనుపద్యముఁ జదివి భక్తి యెక్కుడని
బోధించిరి. అదిసత్యమే కాని యాపద్యము నందలి " తాత్పర్య
సంయుక్తుఁడై " యను వాక్యము యొక్క సారమును విమ
ర్శించుకొనవలసి యున్నది. ఈపదములందు సభాధ్యక్షులు
ను నాదూతనిచ్చి యున్నారు. తాత్పర్యసంయుక్తుఁడై యనఁ
గా తత్వజ్ఞానియైయుండియే ప్రహ్లాదుని తాత్పర్యము. కావున
నే తాను బాలురకుఁ దత్వోపదేశమును జేసియున్నాడు. కాన
బాలురకు వేదాంతబోధ యావశ్యకర్తవ్యమని ప్రహ్లాదుని చరి
త్రమే తెలుపుచున్నది. శ్రీ శంకరులవారికి ముప్పదిరెండేండ్లు
వచ్చునప్పటికి అధీతిబోధాచరణ ప్రచారణములన్నియు నై
పోయినవి. బాల్యముననే వేదాంతము నభ్యసింపకుండిన నిట్లు
కాఁగలదా ? కాన విద్వద్వరులగు సభాధ్యక్షులు చెప్పిన ద
నాదరణీయము.

సభాధ్యక్షులు చెప్పినది హిందూమత రహస్య మంటిరే
యందురేని, అవునదిసత్యమే. తత్వజ్ఞాన సంపన్నులు కాఁజాలి
నవారికిని, కాఁజాలనివారికినిఁ దత్వోపదేశమును మాత్రమే చే
యవలసినదనిగాని మూఢభక్తినిమాత్రమే యుపదేశింప వలసి
నదనిగాని హిందూమతము బోధింపదు. భక్తి లేకుండుట కం
టె మూఢభక్తి మేలు. మూఢభక్తి కంటె తాత్పర్యసంయుక్త
మైన భక్తి మేలు అనిహిందూమతము బోధించుచున్నది. ప్రతి

మూరాధనము మొదలాత్మారాధనము వఱకు నన్ని సాధనములను హిందూమత మంగీకరించుచున్నది.

బాలురు అసిధారాసమ మనియు చెప్పందగిన రాజకీయ వ్యాపారములందుఁ బ్రవేశింపవచ్చునని యిప్పటిఘనులు నుడువుచున్నారు. అగ్నిహోత్రతుల్య మని చెప్పనొప్పు సాంఘికవ్యవహారములందు బాలురు చొరవచ్చునని యిప్పటి ప్రముఖులు పలుకు చున్నారు కానిసుజ్ఞాన దాయకమగు వేదాంతము నభ్యసింప రాదంట! మేలు! మేలు! లోకమా, యేలవేదాంతవిషయమై యీకారణము లేనిభీతి? ఏలజంకు? భయమువిడచియందఱును దగురీతిని వినిర్మలమైన వేదాంతమును దెలిసికొని బాగుపడుదురు గాక.

"ఆ॥ వినుఁడు నాదుపలుకు విశ్వసించితిరేని। సతులకైన బాలజనులకైనఁ। దెలియవచ్చుమేలు దేహాద్యలంకార దళన నిపుణమైన తపసిమతము"

అనివ్యాసుఁడుఁడు వచించిన వాక్యములనందఱుఁ దెలిసికొందురు గాక.

లున్నిష్టాంబలపరిజ్ఞలుగా। జపయోగంబులుఁజాలవిశ్వర భవత్సం
తుష్టికై దంతియునా। తపుచందంబున భక్తిసేయవలయుం దా
త్పర్యసంయుక్తుఁడై " అనుపద్యముఁజదివి భక్తియెక్కుడని
బోధించిరి. అదిసత్యమే కానియాపద్యము నందలి " తాత్పర్య
సంయుక్తుఁడై " యను వాక్యము యొక్క సారమును విమ
ర్శించుకొనవలసి యున్నది. ఈపదములందు సభాధ్యక్షులు
ను నాదూతనిచ్చి యున్నారు. తాత్పర్యసంయుక్తుఁడై యనఁ
గా తత్వజ్ఞానియైయనియే ప్రహ్లాదుని తాత్పర్యము. కావున
నే తాను బాలురకుఁ దత్వోపదేశమును జేసియున్నాడు. కాన
బాలురకు వేదాంతబోధ యావశ్యకర్తవ్యమని ప్రహ్లాదుని చరి
త్రమే తెలుపుచున్నది. శ్రీ శంకరులవారికి ముప్పదిరెండేండ్లు
వచ్చునప్పటికి అధీతిబోధాచరణ ప్రచారణములన్నియు నై
పోయినవి. బాల్యమునసే వేదాంతము నభ్యసింపకుండిన నిట్లు
కాఁగలదా ? కాన విద్వద్వరులగు సభాధ్యక్షులు చెప్పినద
నాదరణీయము.

సభాధ్యక్షులు చెప్పినది హిందూమత రహస్య మంటిరే
యందురేని, అవునదిసత్యమే. తత్వజ్ఞాన సంపన్నులు కాఁజాలి
నవారికిని, కాఁజాలనివారికినిఁ దత్వోపదేశమునుమాత్రమే చే
యవలసినదనిగాని మూఢభక్తినిమాత్రమేయుపదేశింప వలసి
నదనిగాని హిందూమతము బోధింపదు. భక్తిలేకుండుట కం
టె మూఢభక్తిమేలు. మూఢభక్తికంటె తాత్పర్యసంయుక్త
మైన భక్తిమేలు అనిహిందూమతము బోధించుచున్నది. ప్రతి

మారాధనము మొదలాత్మా రాధనము వఱకు నన్ని సాధనములను హిందూమత మంగీకరించుచున్నది.

బాలురు అసిధారాసమ మనియు చెప్పందగిన రాజకీయ వ్యాపారములందుఁ బ్రవేశింపవచ్చునని యిప్పటిఘనులు నుడువుచున్నారు. అగ్నిహోత్రతుల్య మని చెప్పనొప్పు సాంఘికవ్యవహారములందు బాలురు చొరవచ్చునని యిప్పటి ప్రబుద్ధులు పలుకుచున్నారు కానిసుజ్ఞాన దాయకమగు వేదాంతము నభ్యసింప రాదంట! మేలు! మేలు! లోకమా, యేలవేదాంతవిషయమై యీకారణము లేనిభీతి? ఏలజంకు? భయమువిడచియందఱును దగురీతిని వినిర్మలమైన వేదాంతమును దెలిసికొని బాగుపడుదురుగాత.

" ఆ॥ వినుఁడు నాదుపలుకు విశ్వసించితిరేని। సతులకైన
బాలజనులకైనఁ। దెలియవచ్చుమేలు దేహాద్యలంకార దళన
నిపుణమైన తపసిమతము "

అనివ్యాసోద్ధుఁడు రచించిన వాక్యములనందఱుఁ దెలిసికొందురు గాక.

✳

# ఏ కే శ్వ ర వా ద ము.

ఏకేశ్వరవాదము (Monotheism) మనమతమునందు లే దనియు మనమతము పలుదైవతములను దెలుపు చున్నదని యు మనమతగ్రంథము లెన్నడుఁను గని విని యెఱుంగని న వమేధావులు పలువురు తలంచుచున్నారు. అంతియకాక క్రీ స్తుమత వికారమని చెప్పఁదగిన బ్రహ్మసమాజమతిమూాల ముగా నిప్పుడిప్పు డేకేశ్వరవాదము మనదేశమున ప్రారం భమైనదని తలంచు బుద్ధిమంతులుకూడఁ బెక్కురు కలరుకా ని యీతలంపు పట్టియజ్ఞానవిలసితము. మనమతగ్రంథముల నించుకయైనం జదివియున్నవారెవరును ఇట్టివింత తలంపుల నందఁజాలరు. వేదాది పురాణాంతమునుగూడ మనమత మే కేశ్వరవాదమును జేయుచున్నదని బుద్ధిమంతులెల్లరు నెఱిం గినవిషయమేకదా. ఈవిషయమై పాశ్చాత్య పండితమండ లితలంపుకూడ నీవిధముగానే యున్నది. ఇందునుగూర్చి మెూ నియరు విలియమ్సు దొరవారిట్లువ్రాసియున్నారు.

"It is a mistake to suppose that the first introduction of Theism into India was due to the founders of the Brahma Samaj. Some of the oldest hymns of the Rig-veda are monotheistic, and all the most pronounced forms of India pantheism rest in the

fundamental doctrine, of God's unity ' there is one being and no second. Nothing really exists but the one eternal onnipresent spirit, ' was the dogma enunciated by ancient Hindu thinkers. It was a dogma accepted by the philosophical Brahman with all its consequences and corollarics. He firmly believed himself and the universe to be parts of the one eternal essence, and wrapped himself up accordingly in a kind of serene indifference to all external phenomena and circumastanceo. *Again even the ordinary Hindu who practises the most corrupt forms of polytheism is never found to deny the doctrine of God's unity.* On the contrary, he will always maintain that God is essentially one, though he holds that the one God Exhibits Himself variously and that He is to be worshipped through an endless diversity of manifestations, incarnations and material forms. "

(ఏకేశ్వరవాదము బ్రహ్మసమాజమతము తెచ్చిపెట్టినదనితలంచుటతప్పు. మిక్కిలి పురాతనములగు ఋక్కులుకొన్ని యేకేశ్వరవాదమును జేయుచున్నవి. ఈశ్వరునిఏకత్వముమీదనే ముఖ్యాద్వైతసిద్ధాంతములన్నియు నిలచియున్నవి. 'పరమాత్మ యొక్కఁడు. అద్వితీయుఁడు, సర్వాంతర్యామియగు పరాత్పరునికంటె భిన్నముగా నేదియును లేదు ' అను ధర్మమును హిందూజ్ఞానులు బోధించుచున్నారు. సర్వవిధముల నీధర్మము హిందూవేదాంతు లందఱిచేతనునంగీకరిం

వఁబడినది. తాము నీదృశ్య ప్రపంచమును గూడ నాపర మాత్మలో నేకదేశము లేయని తలంచుచున్నారు. మిక్కిలి మూఢమగు బహుదేవతారాధనము చేయువారలు కూడ భగవంతుఁడొక్కఁడేయనుటకు నెనుదీయరు. అంతియకాక భగవంతుఁడు సత్యముగా నొక్కఁడేయనియు అయినను అతఁడు బహువిధములుగాఁ బరిదృశ్యమానుఁ డగుచున్నాఁ డనియు, నాతనిబహువిధనామరూపముల, అవతారములఁ బూజింపవలెననియుఁ దలంచుచున్నారు.) ఈదొరవారువ్రా సినది సర్వవిధముల సత్యమైయున్నది.

శ్రుతులు భగవంతుఁడొక్కఁడేయని పలుతావుల ఘో షించుచున్నవి.

ఏకోవశీ సర్వభూతాంతరాత్మా (కఠోపనిషత్తు) ఏకోబ హూనామ్ (కఠ) ఏకమేవాద్వయంబ్రహ్మ (అధ్యాత్మోప నిషత్తు). ఏకోదేవో బహుధానివిష్టః (ముద్గలోపనిషత్తు). ఏక ఏవహి భూతాత్మా భూతేభూతే వ్యవస్థితః (త్రిపురా తాపిన్యుపనిషత్తు) ఏకమేవతత్పరం బ్రహ్మవిభాతి నిర్వాణం (బ్రహ్మోపనిషత్తు) ఏకోనారాయణః నద్వితీయోస్తి క శ్చిత్ (నారాయణోపనిషత్తు) దేవ ఏకోనారాయణః (సుబా లోపనిషత్తు) ఏక ఏవశివోనిత్య స్తతోన్యత్ సకలంమృషా (శరభోపనిషత్తు) ఏకోహిరుద్రో నద్వితీయాయతస్థుః (శ్వే తాశ్వతరోపనిషత్తు)ఏక ఏవాద్వయఃశివః(అత్ర్యుపనిషత్తు) ఇట్టియుపనిషద్వాక్య రత్నములు లెక్కకుమిక్కిలిగాఁగలవు.

ఏకంసత్ (ఋగ్వేదము 1-164-45) తదేకమ్ ఋగ్వేదము10-129-2. ఇట్టివాక్యరత్నములు వేదములం దనంతము లుకలవు.

జ్ఞానం పరబ్రహ్మ ఏకమేవాద్వితీయకమ్. (అగ్నిపురాణము) ఏకఏవ పరోహ్యాత్మా భగవానీశ్వరోవ్యయః (శ్రీమద్భాగవతము) ఏకోవ్యాపీ సమశ్శుద్ధోనిర్గుణః ప్రకృతేఃపరః (విష్ణుపురాణము) అస్తిదేవః పరబ్రహ్మస్వరూపీ నిష్కళశ్శివః। సర్వజ్ఞ స్సర్వకర్తాచసర్వేశో నిర్మలోద్వయం. (గరుడపురాణము) ఏక స్తద్వేద భగవాన్ ధాతా నారాయణఃప్రభుః. (మహాభారతము) సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే। అవిభక్తం విభక్తేషు తద్జ్ఞానం విద్ధిసాత్వికమ్. (భగవద్గీత) పురాణాదులం దిట్టివివేనవేలుకలవు.

ఏకోదేవః కేశవోవాశివోవా (భర్తృహరి) ఈరీతిగా కావ్యములం దనంతములగు నుదాహరణములు కలవు.

సీ॥ ఏకమైపరమైవి ♦ శోకమై సత్యమలోకమై వ్యాపకా ♦ లోకమగుచు। జ్ఞానమై జగదధి ♦ ష్ఠానమై ముక్తినిదానమై మాయావి ♦ హీనమగుచు। అందమై కేవలా ♦ నందమై సంతతాస్పందమై శ్రుతిపద్మ ♦ కందమగుచు। సారమై చిదచిదా ♦ కారమైయతినిర్వికారమైవిగళసం ♦ సారమగుచు। వెలుఁగు మెలనుల కలకలు ♦ గలుగుకొనుచు। మెలగుప్రకృతిని దగులక ♦ మిగులవెలుఁగు। వెలుగు వెలుగంగఁజేయుచు ♦ గల

యూవెలుఁగు । పరమపరిపూర్ణ నిర్గుణ బ్రహ్మ మనఘా
(సీతారామాంజనేయ సంవాదము).

ఇందునుగూర్చి సారజ్ఞులగు పాశ్చాత్యులిట్లు వ్రాయుచున్నారు.

" The pure Hindu religion recognises and admits but one God, thus defined by the Veda— 'Him who exists by himself, and who is in all, beeause all is in him. Manu annotating the Veda Says.—Him who exists by himself, whom the spirit alone can perceive, who is imperceptible to the organs of sense, who is without visible parts, eternal, the soul of all beings & whom none can comprehend.—(Jacolliot the President of the Court of Justice at Chandronagore.

" The Vedas are of paramount importance in the religious history of man. In them we find depicted in glowing colors, the religious thoughts and sentiments of a race of men, who were unacquainted with the vices and luxuries, which are almost always the accompaniments of more civilized ages. They unfold to us how the Aryan mind at first plunged in holy theistic ideas, devoted to the worship of the elements, subsequently came to follow pure theism,- & to worship the one unchangeabe and immaterial being, who is, as at were, the pevot upon which this universal frame turns'

In many places of this Veda we find passage which embody monothiestic conceptions such texts as the following frequently occur " Let ws adore supreme spirit only, whom the eye sees not, the hand feelsnot, who never dies' who is all peruading, eternal and all powerful. ' (A Summary View of the Vedas.)

" The real doctrine of the whole Indian Scriptures is the unity of the Diety " (Mr. Colebrook, the distinguished orientalist)

" Indeed, we find many hymns in tne Vedas which bring home to our mind the conviction, that monotheism is their fundamental doctrine' (Professor Max Muller.)

ఈవిధముగా బహుప్రమాణముల నీయవచ్చును.

# సత్యవాదిని-భగవద్గీత-వేదములు.

I

జర్మనీదేశపుసంస్కృత పండితులలో నగ్రగణ్యుఁడయిన ట్టియు ఋగ్వేదమును భాష్య సహితముగా మొట్టమొదట సంపూర్ణముగాఁ బ్రచురించి మనదేశమునకు మహోపకార

ము చేసినట్టియు మ్యాక్సుమూలరు దొరగారి 'తూర్పు దేశపు పవిత్రగ్రంథ పరంపర' లో బొంబయి యున్నత న్యాయసభలో న్యాయాధిపతిగనుండి సంస్కృతమునం దసమాన పాండిత్యము గలిగినవారయి కీర్తిశేషులయిన న్యాయమూర్తి కాశీనాథ త్ర్యంబక టిలాంగుగారు ఆంగ్లోభాషలోనికి భాషాంతరీకరించిన భగద్గీత ప్రచురింపఁబడియున్నది. దానికి టిలాంగుగారు గొప్పయుపోద్ఘాతమును గూడ వ్రాసియున్నారు. ఈయుపోద్ఘాతములో టిలాంగుగారిచే భగవద్గీతయొకా లవృదియను విషయము బాగుగాఁజర్చింపఁబడినది. భగవద్గీత భారతములోనిన్యాయమగు భాగమేకానికొందఱుతలంచిన ట్రిటీవలివారిచే నందుఁ జేర్పఁబడినదికాదని వీరితాత్పర్యము.
I am prepared to adhere, I will not say without diffidence, to the theory of the genuineness of the Bhagavadgita as a portion of the original Mahabharata (భగవద్గీత మూలభారతముయొక్క నిక్కమైన భాగమను తలంపును నేనును గలవాఁడనై యున్నాను.) అని టిలాంగుగారు వ్రాసియున్నారు.

ఈటిలాంగుగారు వ్రాసినదాని నాధారముచేసికొని భగవద్గీతనుగూర్చియు వేదమునుగూర్చియు వేదములను గూర్చియు 'కె' యనువారొకరు సత్యవాదినీపత్రికా రాజమునఁ గొన్నివిరుద్ధవాక్యములను వ్రాసియున్నారు. సత్యనిర్ధారణార్థమై దానినిందు విమర్శించెదను. వేదములుసమస్తవిధము

ల మొదటివిగాన ముందువేదములను గూర్చి 'కే, గారు వ్రా
సిన వాక్యరత్నములఁ బరీక్షింతము.

సామవేదము. (a)

టిలాంగుగారు భగవద్గీత యేకాలమునాటిది? యనుప్రశ్న
ను వేసికొని "It appears to me, that the work bears on the face of it very plain marks indicating that it belongs to an age prior to the systam-making age of Sanscrit philosophy, (మంచి కట్టుదిట్టములతో సంస్కృత దర్శనములు వ్రాయఁబడిన కాలమునకుఁ బూర్వపుది యని తెల్పుటకు ఆగ్రంథమందు విస్పష్టముగా మంచి ఋజువులు కలవు అని నాకుతోఁచుచున్నది)అనివ్రాసిరి. ఇందులకువారు చూపినఋజువులు చాలకలవు. అందులోమనకు మొదటఁ బరిశీలింప వలసినది సామవేదమును గూర్చిన దైయున్నది.

"Another point to note in this connection is the referenee to the Sama-Veda as the best of the Vedas (see page 88) That is a fact which seems to be capable of yielding some chronological information [ఈ (కాల నిర్ధారణ) సందర్భములో మనమాలోచింపవ లసిన విషయ మింకొకటి కలదు. అయ్యది వేదములలో సామవేదము శ్రేష్ఠమైనదని చెప్పఁబడినదై యున్నది. దీనినిబట్టికొంతకాల నిర్ణయము జేయ వచ్చును] అని టిలాంగుగారు వ్రాసిరి. " వేదానాంసామవేదోస్మి " యని భగవద్గీతలోఁ దెల్పంబడిన దానిని బట్టి గీతయొక్క కాలమును దెలి

సికొనుట యెట్లన నీసామవేదమును గూర్చిమన గ్రంథము లలో రెండువిధములయిన అభిప్రాయములుగలవు. మిక్కిలి పురాతనమైన యుపనిషదాదులందు సామవేదమునకు నితర వేదములకంటె గౌరవాధిక్యత చూడఁబడియున్నది. ఉపనిష దాదులకంటె తరువాతివియగు మనుస్మృతి ఆపస్తంబ సూత్రములు మొదలగువానియందీ సామమునకు నితర వేదము లకంటె న్యూనతకాన్పించుచున్నది. కాన "వేదానాంసా మవేదోస్మి" అనుగీతావాక్యమును బుచ్చుకొని గీతలకాలని ర్ధారణమునకు టిలాంగుగారు గడంగిరి. "For the Estimation in which the Veda has been held appears to have varied at diffrent times." (భిన్నకాలములందు భిన్నాభిప్రాయములు సామవేదమును గూర్చి కలవు. కాఁబట్టి యీవిషయమును జర్చింతము అని టిలాంగుగారువ్రాసి ఐత రేయ బ్రాహ్మణమునందును ఛాందోగ్యోవనిషత్తునందును ప్రశ్నోపనిషత్తునందును, నృసింహతాపి న్యుపనిషత్తునందు ను ఇంకను మఱికొన్ని శ్రుతులయందును సామ మితరవేద ములకంటెను ఘనమయినదిగాఁ దెల్పఁబడినదనియు రెండవ పక్షమున మనుస్మృతి ఆపస్తంబసూత్రములు మఱికొన్ని పు రాణవచనములు మున్నగువానిలో నయ్యది యితరములకం టెఁదక్కువదిగాఁ దెల్పఁబడినదనియు భగవద్గీతకూడసామ వేదమును నితరవేదములకంటె ఘనమయినదిగాఁ దెల్పుచు న్నది గాన మనుస్మృతి మొదలగువానికంటె పూర్వపుది

యును నుపనిషదాదులనాటి కాలమునందలి దనియును టిలాంగుగారు వ్రాసిరి ("Now in looking at the two classes of authorities thus marshalled, it is plain that the Gita ranges itself with those which are unquestionably the more ancient") దీనిని బట్టి టిలాంగుగారు సామవేదమునకు మొదటగౌరవాధిక్యత కలదనియుఁదరువాతతగ్గినదనియు వ్రాసిరని బాలురకైనను బోధపడకపోదు గదా టిలాంగుగారి మాటయేల బ్రాహ్మణములు నుపనిషత్తులు చెప్పినదేదో యదిస్మృత్యాదులు చెప్పిన దానికంటె పూర్వపుదియని యందఱును గ్రహింపవలసియున్నది కదా విషయమిట్లుండ 'కే' గారు దీని నేహేతువుచేతనో తారుమారుచేసి "సామవేదమున కిట్టి గౌరవము మొదటనుండియులేదు. ఆపస్తంబసూత్రములలో 1వ ప్రశ్నలో 3వ పటలములో 19, 20 ఖండికలను జూడుఁడు" అనివ్రాయించిరి. ఇదివింతకాదా? ఐతరేయ బ్రాహ్మణము ఛాందోగ్యము మున్నగునవి మొదటివా? ఆపస్తంబసూత్రములు మొదటివా? టిలాంగుగారువ్రాసినది వీరికర్థము కాలేదనుకొందమనుకొనినవీరు బి. ఏ. లఁట! కానవీరికి టిలాంగుగారివ్రాఁతయర్థము కాకపోలేదనియు మఱియేయితర కారణములచేతనో వీరిట్లువ్రాసిరనియుఁ దలఁపవలసియున్నది.

వీరుటిలాంగుగారి వ్రాఁతననుసరించి వ్రాయుచున్నట్లుకనుబడి వారువ్రాసినదానికి వ్యతిరేకముగా వ్రాయుటయుకా

క సామవేదము యొక్క ఘనతను వర్ణించిన శ్రుతివాక్యము లనీయక దాని నధఃకరించినట్లు కాన్పించుచున్న వానినిమా త్రముచూపి సంతసించుటయె కాక 'ఈయుపరిశుద్ధ వాక్యములే శ్రీకృష్ణస్వరూపమా? 16,000 గోపికాదారలు గాక గొల్లవల్లెయందలి స్త్రీజనసామాన్యమును యుక్తాయుక్తవివేచనలేక జారస్త్రీలను జేసినమహాపురుషుం డేస్వరూపమై నగావచ్చును" అనివ్రాసిన వాక్యరత్నములను బట్టి వీరిహృదయము బుద్ధిమంతులకు గోచరము కాకపోదు. ఈసందర్భమునఁ జదువరులు తెలిసికొనవలసిన ముఖ్యవిషయమేమ నటిలాంగుగారు భగవద్గీతలఁగాని వేదముఁగాని నిందింపలేదనియు గీతలను బురాతనములని తెలుపుటకై వారెత్తిన యుక్తులను దీసికొని తమయిచ్చవచ్చినట్లు మార్చి గీతలను నిందించుటకై మన 'కే' గారు మాత్రమే యుద్యమించుచున్నారనియుఁ దెలిసికొనుటయైయున్నది. 'కే' గారి హృదయ మెట్టిదైన మనకేమి గీతలలో "వేదానాం సామవేదోస్మి" యనిశ్రీకృష్ణభగవానులవారు చెప్పినదాని సారస్యమును లోకమునకు వెల్లడిచేయుదము.

"ఏషాంభూతానాం పృథివీరసః పృథివ్యా అపోరస అపామోషధయోరస ఓషధీనాం పురుషోరసః పురుషస్యవాగ్రసోవాచ ఋగ్రసఋచస్సామరసస్సామ్న ఉద్గీథోరసః" అనుఛాందోగ్యోపనిషద్వాక్యమువలన ఋగ్వేదముకంటెనుగూడ సామవేదము శ్రేష్ఠమయినదని తెలియవచ్చుచున్నది. వా

క్కునకు ఋక్కు రసము ఋక్కునకు సామమురసము సా
మమునకు ఓంకారము రసము అని పై యుపనిషత్తులో చెప్పఁ
బడినది. వీనిలో నుత్తరోత్తరము శ్రేష్ఠమైనదని భావమని
శంకరాదులు వ్రాసియున్నారు.

"తమృచో మనుష్యలోకముపనయ న్తైసతత్ర తపసా బ్రహ్మ
చర్యేణ శ్రద్ధయా సంపన్నో మహిమానమనుభవతి। అథయ
ది ద్విమాత్రేణ మనసి సంపద్యతే సో న్తరిక్షం యజుర్భిరున్నీ
యతే। ససోమలోకం ససోమలోకే విభూతిమనుభూయపున
రావర్తతే। యః పునరేత త్త్రిమాత్రేణో మిత్యేతేనై
వాక్షరేణపరం పురుషమభిధ్యాయీత స తేజసి సూర్యే సంప
న్నః। యథాపాదోదర స్త్వచావినిర్ముచ్యత ఏవంహవై స
పాప్మనా వినిర్ముక్తః స సామభిరున్నీయతే బ్రహ్మలోకం" అ
ను ప్రశ్నోపనిషద్వాక్యమువలన నితరవేదములకంటె సామ
వేదముయొక్క శ్రేష్ఠ్యము తెలుచున్నది. ఏమన ఋక్కు మ
నుష్యలోకమును బొందించుననియు సామము బ్రహ్మలోక
మునుబొందించుననియు నీయుపనిషత్తు తెలుపుచున్నదిగదా.

"ఋగ్భ్యోజాతం వైశ్యంవర్ణమాహుః। యజుర్వేదం క్షత్రి
యస్యాహుర్యోనిం। సామవేదో బ్రాహ్మణానాం ప్రసూతిః"
అను శ్రుతివలనఁగూడ నితరవేదములకంటె సామము శ్రేష్ఠ
మైనదని తెలుచున్నది. ఋక్కువలన వైశ్యులును యజు
స్సువలన క్షత్రియులును సామమువలన బ్రాహ్మణులును
బుట్టిరని దీనియర్థము.

"ఋగ్భ్యోజాతసర్వశోమూర్తిమాహుః। సర్వాగతిర్యాజుషీహైవశశ్వత్ । సర్వంతేజస్సామరూప్యఁగ్ హశశ్వత్" అను శ్రుతివాక్యములవలనఁ గూడ సామవేదముయొక్క శ్రైష్ఠ్యము తెలుచున్నది. సూర్యునిమూర్తి ఋక్కువలనను గతి యజుస్సువలనను తేజస్సుసామమువలనను గలిగినవనిదీనిభావము.

'ఋక్చవా ఇదమగ్రేసామచాస్తాం' మను నైతరేయబ్రాహ్మణమునందును సామముయొక్కమహిమము ఋక్కుకంటెగొప్పదని తెలుపఁబడియున్నది.

వీనినన్నిటినిబట్టి ప్రమాణములలో నెల్లవరః ప్రమాణమైన శ్రుతులవలన వేదములలోనెల్ల సామవేదమే శ్రేష్ఠమైనదని తెలుచున్నది. ఇఁక సామవేదము పరిశుద్ధమైనదా యపరిశుద్ధమైనదాయన "ఋచాంప్రాచీమహతీదిగుచ్యతే। దక్షిణామాహుర్యజుషామపారాం। అథర్వణామంగిరసాంప్రతీచీమహతీదిగుచ్యతే ప్రాచీనముదీచీనం దక్షిణామేధ్యం' మొదలగు శ్రుతులనుబట్టి సామవేదము మేధ్యమనియే తెలుచున్నది.

శ్రుతులన్నియు సామవేదము శ్రేష్ఠమయినదనియు పవిత్రమైనదనియుఁ దెల్పుచున్నవి. కావుననే భగవద్గీతలో శ్రీకృష్ణులవారు 'వేదానాం సామవేదోఽస్మి' యని చెప్పిరి. ఈవాక్యముగల దశమాధ్యాయముయొక్క 'శ్లో॥ యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేనవా। తత్తదేవావగచ్ఛ

త్వంమమ తే జోంశసంభవమ్॥' (విభూతికాంతి యూర్జితత్వ ముగల వస్తువులేవో యవియన్నియు నాయంశములేగా దెలిసికొనవలసినది) అనుశ్లోకమువలన సామవేద మితరము కంటె ఘనమైనదిగనుకనే వేదములలో సామవేదము నేనని శ్రీకృష్ణులవారు చెప్పియున్నారని విస్పష్టముగా గీతలవలననే తేలుచున్నది. సందర్భమంతయు నిట్లుండఁగా మన 'కే' గారు ఎక్కువప్రమాణములగు వీనినన్నిటిని పాటింపక వీని కంటె నధమప్రమాణములగు వానినిదీసికొని లోకమందఱిచే తనుగొనియాడఁబడుచున్న గీతలను దద్బోధకులను నిందింప సాహసించుట యుచితమా?

## సామవేదము II

ఇఁక సామవేదమితర వేదములకంటె తక్కువఁగాది చెప్పుచున్నట్లు గాన్పించుప్రమాణములను గూర్చి ముచ్చటించుకొందము. అమూల్యపత్రికారత్నమగు సత్యవాదినిలో 'కాని సామవేదమునకిట్టి గౌరవము మొదటినుండియు లేదు. ఆపస్తంబసూత్రములలో 1 వ ప్రశ్నలో 3 వ పటలములో, 19, 20 ఖండికలను జూడుఁడు—శ్వగర్ధభనాదాః సలావృక్యేకసృగాలోలూకశబ్దాః స్సర్వేవాదిత్రశబ్దారోదన గీతసామశబ్దాశ్చ—(19) శాఖాంతరేచ సామ్నామనాధ్యాయః (30 అనేకములగు కుక్కలు మొఱుగునపుడును అనేకములగుగాడిదలోండ్రపెట్టునపుడును తోఁడేలు కూయునపుడును నక్క

యొంటిగాఁ గూయునపుడును గుడ్లగూబ కూయునప్పుడును వీణావేణుమృదంగాదులు మ్రోయునప్పుడును రోదనధ్వనులు వినఁబడునప్పుడును సామవేద స్వరము వినవచ్చి నప్పుడును ఇతరవేదములను బఠింపఁగూడదు. ఇతరవేదములను జదువునప్పుడును సామవేదాభ్యాసము కూడదు.'

"ఇక్కడ సామవేదస్వరము కుక్కల యొక్కయు గాడిదలయొక్కయు స్వరముతోఁ బోల్పబడినది' అని 'కే' గారు బుద్ధికుశలత మీఱ వ్రాయించిరి.

కుక్కలుకూయునప్పుడును గాడిదలోండ్రపెటునప్పుడును వీణావేణుమృదంగాదులు వినవచ్చినప్పుడును సామశబ్దమువినవచ్చినప్పుడును నితరవేదపఠనము కూడదను సూత్రము ననుసరించి సామవేదము కుక్కల యొక్కయు గాడిదెల యొక్కయు స్వరముతోఁ బోల్పఁబడినదనుటగొప్పతప్పు. సూత్రక్రమమెరుంగక మన 'కే' గారిట్లు వెఱ్ఱివ్రాఁతవ్రాసిరి. 'శ్లో॥ అల్పాక్షరమసందిగ్ధం సారవద్విశ్వతోముఖమ్ అస్తోభ్య మనవద్యంచ సూత్రం సూత్ర విదో విదుః ' ॥ అనిపెద్దలు సూత్రలక్షణమును జెప్పియున్నారు. 'అల్పాక్షర' మనుటచే సూత్రమునందు విషయము సాధ్యమగునంతవఱకుఁ దక్కువ మాటలతో దెల్పఁబడును కాన సూత్రకారుఁడు తక్కువమాటలతోఁ విషయమును బోధించుటకె చూచుకొనునుగాని అశ్లీలమును ననౌచిత్యములు మున్నగు కావ్యదోషములను గూడఁ బాటింపఁడు. తక్కువ వస్తువులను నెక్కువ వస్తువులను

నొకదానిలోఁ బడవేయును. అట్లుపడవేయుట యాయావస్తువులకు సామ్యమును చెప్పుటకెంతమాత్రమును గాదు. తా నుచెప్పఁదలఁచిన విషయమును దక్కువటమాలతోఁ దెల్పుటకుమాత్రమే. ఎట్లన ఆవస్తంబుఁడుపై సూత్రములో 'శ్వాగర్ధభ' అని ప్రారంభించినట్లె వైయాకరణ సూత్రకారుఁడా పాణిని 'శ్వాయువమఘోనామతద్ధితే' యని యొకసూత్రము కూర్చియున్నాఁడు, ఇటపాణిని (శ్వా) కుక్కను (యువ)యౌవనవంతని (మఘోన) ఇంద్రుని ఏకసూత్రమున గ్రుచ్చినాఁడు. ఈవిషయమయి యొకకవీశ్వరుఁడిట్లు చమత్కరించుచున్నాఁడు. 'శ్లో॥ కాచంమణిం కాంచనమేకసూత్రే గ్రథంతి నార్యః కిము తాత్రచిత్రమ్, అశేషవిత్పాణినిరేకసూత్రే। శ్వానంయువానం మఘవానమాచే'॥ అపరిమితజ్ఞాన సంపదగల పాణిని యొక్క సూత్రమునందు కుక్కను యౌవన వంతుని ఇంద్రుని గ్రుచ్చియుండఁగా (అనఁగా హీనపదార్థములను ఘనపదార్థములతోఁ జేర్చి యొక సూత్రమునందు గ్రుచ్చియుండఁగా) స్త్రీలు విలువలేని గాజు పూసలను విలువగల మణులను బంగారు గుండ్లను నొకసూత్రమున (కుత్తుకంటున) గ్రుచ్చుట ఏమివింతయని దీనితాత్పర్యము కావున సర్వజ్ఞుఁడైన పాణిని కుక్కను యౌవనగర్వముచే నుచితా నుచితములబాగుగా నాలోచింపక యిచ్చవచ్చినట్లు సంచరించు మన యౌవనపురుషుని ఏకసూత్రమున గ్రుచ్చి యిద్దఱకును సామ్యమును గూర్చి యుండఁగా నావస్తంబుఁడు కుక్క

యొంటిగాఁ గూయునపుడును గుడ్లగూబ కూయునప్పుడును వీణావేణుమృదంగాదులు మ్రోయునప్పుడును రోదనధ్వనులు వినఁబడునప్పుడును సామవేద స్వరము వినవచ్చినప్పుడును ఇతరవేదములను బఠింపఁగూడదు. ఇతరవేదములను జదువునప్పుడును సామవేదాభ్యాసము కూడదు. '

"ఇక్కడ సామవేదస్వరము కుక్కల యొక్కయు గాడిదలయొక్కయు స్వరముతోఁ బోల్పబడినది' అని 'కే' గారు బుద్ధికుశలత మీఱ వ్రాయించిరి.

కుక్కలుకూయునప్పుడును గాడిదలోండ్రపెట్టునప్పుడును వీణావేణుమృదంగాదులు వినవచ్చినప్పుడును సామశబ్దము వినవచ్చినప్పుడు నితరవేదపఠనము కూడదను సూత్రము ననుసరించి సామవేదము కుక్కల యొక్కయు గాడిదల యొక్కయు స్వరముతోఁ బోల్పఁబడినదనుట గొప్పతప్పు. సూత్రక్రమమెఱుంగక మన 'కే' గారిట్లు వెఱ్ఱివ్రాఁతవ్రాసిరి. 'శ్లో॥ అల్పాక్షరమసందిగ్ధం సారవద్విశ్వతోముఖమ్ అస్తోభ్య మనవద్యంచ సూత్రంసూత్ర విదోవిదుః '॥ అనిపెద్దలు సూత్రలక్షణమును జెప్పియున్నారు. 'అల్పాక్షర' మనుటచే సూత్రమునందు విషయము సాధ్యమగునంతవఱకుఁ దక్కువ మాటలతో దెల్పఁబడును కాన సూత్రకారుఁడు తక్కువమాటలతోఁ విషయమును బోధించుటకై చూచుకొనునుగాని అశ్లీలమును ననౌచిత్యములు మున్నగు కావ్యదోషములను గూడఁ బాటింపఁడు. తక్కువ వస్తువులను నెక్కువ వస్తువులను

నొకదారిలోఁ బడవేయును. అట్లుపడవేయుట యూయూవస్తు వులకు సామ్యమును జెప్పుటకెంతమాత్రమును గాదు. తా నుజెప్పఁదలఁచిన విషయమును దశ్కృవటమాలతోఁ దెల్పు టకుమాత్రమే. ఎట్లన ఆవస్తంబుఁడుపై సూత్రములో 'శ్వాగ ర్ధభ' అని ప్రారంభించినట్లె వైయాకరణ సూత్రకారుఁడా పాణిని 'శ్వాయువమఘోనామతద్ధితే' యని యొకసూత్రము కూర్చియున్నాఁడు, ఇటపాణిని (శ్వ) కుక్కను (యువ)యౌ వనవంతని (మఘోన) ఇంద్రుని ఏకసూత్రమున గ్రుచ్చినాఁ డు. ఈవిషయమయి యొకకవీశ్వరుఁడిట్లు చమత్కరించుచు న్నాఁడు. 'శ్లో॥ కాచంమణిం కాంచనమేకసూత్రే గ్రథంతి నార్యః కిముతాత్రచిత్రమ్, అశేషవిత్పాణినిరేకసూత్రే। శ్వా నంయువానం మఘవానమాహ॥' అపరిమితజ్ఞాన సంపదగల పాణిని యొక్క సూత్రమునందు కుక్కను యౌవన వంతుని ఇంద్రుని గ్రుచ్చియుండఁగా (అనఁగా హీనపదార్థములను ఘనపదార్థములతోఁ జేర్చి యొకసూత్రమునందు గ్రుచ్చి యుండఁగా) స్త్రీలు విలువలేని గాజు పూసలను విలువగల మణులను బంగారు గుండ్లను నొకసూత్రమున (కుత్తుకంటు న) గ్రుచ్చుట ఏమివింతయని దీనితాత్పర్యము కావున సర్వ జ్ఞుఁడైన పాణిని కుక్కను యౌవనగర్వముచే నుచితా నుచి తములబాగుగా నాలోచింపక యిచ్చవచ్చినట్లు సంచరించు మన యౌవనపురుషుని ఏకసూత్రమున గ్రుచ్చి యిద్దఱకును సామ్యమును గూర్చి యుండఁగా నావస్తంబుఁడు కుక్క

లకరాతలతోఁ జేర్చి సామవేదశబ్దమును నొక్క సూత్రము
న గ్రుచ్చుటయేమివింత ? ఆపాణిని సూత్రమునుబట్టి ఇంద్రు
నికుక్కతోఁబోల్చిననుట యెంతతప్పగానుండునో పైయాప
స్తంబసూత్రమునుబట్టి సామవేదస్వరమును కుక్కల స్వర
ముతోఁ బోల్చినట్లుచెప్పుట యంతయుచితముగా నుండును.
సూత్రకారుఁడు ఏయే శబ్దములు వినవచ్చినప్పుడు అనధ్యాయ
నము గలుగునో తెల్పఁదలచినాఁడేకాని తాను సూత్రమున
గూర్చినవానికన్నింటికిని సామ్యమునుగూర్చుటకుఁగాదు. అ
ట్లుకాదందురేని ఆపస్తంబుఁడు వేణు వీణామృదంగాది నాద
ములనుగూడ నీ సూత్రమున గ్రుచ్చియున్నాఁడు గదా.
వానిని గూడ కుక్క కరాతలతో జేర్చెనందురా? ఎంత వెఱ్ఱి
వాఁడయిన నీసందర్భమునకైనవీణానాదమును కుక్క కరా
తలతోఁ బోల్చునా? పోల్పఁడుకావున మన 'కే' గారు సామ
వేదస్వరమును ఆపస్తంబుఁడు తనసూత్రములో దూరముగా
నుంచిన కుక్కల స్వరముతోఁ బోల్చినట్లెంచుటకంటె సా
మశబ్దమునకు నవ్యవహితపూర్వముగాఁ దెల్పఁబడిన గీతము
తోఁ బోల్చినట్లుతలంచిన నెంతబాగుగా నుండును. అభినవ
పాండిత్యవిభూషితులైన మన 'కే' గారికిట్టి మంచితలంపులు
కలుగుటెట్లు? కుక్కకరాతలు కీడుగలుగునవి మనస్సును చీ
కాకుపరచును గావున నాసమయమునందును గుడ్లగూబ మొ
దలగునవి కూయునప్పుడు అశుభసూచకము కావున నాతఱి
ని వీణావేణుమృదంగాదులును సామగానమును వినవచ్చి న

ప్పుడు మనస్సు దానియందుఁదగిలి యన్యాక్రాంతమగునుగా న నాళ్ళను రోదనాదులు వినవచ్చినప్పుడు మనస్సు చెడిపో వునుగాన నాకాలమునను అవధానచిత్తతోఁ బఠింపవలసి న వేదపఠనమును మానవలసినదని యాపస్తంబుని తాత్పర్య ము. ఎట్లయినను నీసమయము లన్నిటియందును గూడ వేద పఠనముకూడదు. కావున వీనినన్నిటిని ఆపస్తంబుఁడు ఒ క్కసూత్రమున గ్రుచ్చినాడు. కాన నాపస్తంబ సూత్రముల నుబట్టి సామవేద మితరవేదములకంటె తక్కువదిగా నెన్నఁ బడెననుట యుచితము కాదు.

ఇఁక మనుస్మృతి యందుఁ దెల్పఁబడిన దానిఁ గూర్చి ము చ్చటించుకొందము 'శ్లో॥ ఋగ్వేదో దేవదైవత్యో యజుర్వే దస్తుమానవః, సామవేదస్స్మృతః పిత్ర్యస్తస్మాత్తస్యాశు చిర్ధ్వనిః' ॥ అని చెప్పఁబడినది. సామవేదము పిత్ర్యమయినది. కావున దానిధ్వని యశుచి, యని మనువు చెప్పినాఁడు. ఈయశు చిత్వము సామవేదమునకు నైచ్యమును దెచ్చునది కాదు. ఏమన మనహిందువులు పైతృకకర్మమునే యెక్కుడు భక్తి శ్రద్ధలతో నాచరించువారనియు నప్పుడే నిజముగా నెక్కు డుశుచిగా నుండువారనియు ఖండాంతరులుగూడ గ్రహించి యున్నారు. ఏకాదశి మొదలగునవి వచ్చినప్పుడు దేవకా ర్యములనుకూడ మానియైన స్మార్తులు పితృ కార్యముల వి ధిగా నొనర్తురు. పైతృకమైన కార్యమింట జరిగినప్పుడు రజ స్వలాదులను శూద్రాదులను నింట నిలువనీయరు మడిక

ట్టుకొనని వారితో సంభాషింపరు. భోజనపాత్రాదుల నితర సమయములందువలె వీధిలోఁ బారవైవరు. పిక్కెల ఎక్కుడుశుచిగానుందురు. నాడు మ్లేచ్ఛ భాషాదులనుగూడ మాటలాడరు. కాననీయాశౌచము మాలిన్యమును దెల్పునదికాదు. సామము పరిశుద్ధమేయగుఁగాన శుభకార్యము లందుఁగూడ సామ వేదముతో నాశీర్వచించుట కలదు. యజ్ఞము లందు సామవేదముముఖ్యము 'అయజ్ఞోవా ఏషయో సామః' అని శ్రుతులు మొఱలిడుచున్నవి సామము లేనియజ్ఞ మయజ్ఞమని దీనితాత్పర్యము. సామములోఁ బైతృకకర్మములను జరుపు నప్పుడు వినియోగింప వలసినవి, కొన్ని కలవు (చూ। భారత మా సభాపర్వము) పైతృకము మృతులగు నాప్తులనుగూర్చిన కర్మము. అందుమూలముచే వానినిఁ బఠించునప్పుడు మన స్సవారి మీఁదకుఁ బోవును. అందుమూలముచె మనస్సునకు వారిసంబంధమైన వికారముకలుగును తన్మూలముగాఁ గలిగిన దీయాశౌచము. అంతియేకాని లౌకికమైన యపరిశుద్ధత కాదు. పితృకర్మములకై వినియోగించు వేద మంత్రముల న్నియు నీచములు కావుగదా. 'కే' గారు గొప్ప వ్యాసమును వ్రాసినారనిన 'రామరామ' యనఁగూడదు 'మేలుమేలు, అనవలెను. ఏమి రామశబ్దము నీచమయినదా ? అపరిశుద్ధమైనదా రెండును కావు. మనస్సునకు విచారము తట్టినప్పుడు వాడఁబడు భగవన్నామమైనది. అందుమూలముచే శుభవార్త విని నప్పు డుచ్చరింపఁజనదు. అంతమాత్రము చేమేలు, అనుశబ్దము

రామశబ్దముకంటె ఘనమయినది కాఁగలదా. రామశబ్దమన్నిటికంటె ఘనమయినది గనుకనే యాపత్సమయమున దానినుచ్చరించుట కలిగినది. అట్లే సామమన్నిటికంటె ఘనమయినదికనుకనే పైతృకకర్మములందు దానిని వాడుట కలిగినది. అన్నిటికంటె పావనమును దారకమును గనుకనే పైతృకమునకై సామవేదమును వినియోగించుట కలిగినది. సామమమేధ్యమని శ్రుతులు మొఱలిడుచునేయున్నవికదా.

## III అథర్వణవేదము.

అథర్వణవేదము కాఠకములను వేదభాగములందె తెల్పబడియుండుటను ప్రధానోపనిషత్తులందుఁగూడఁ దెలుపఁబడియుండుటను నయ్యది మిగుల ప్రాచీనమేయని గ్రహింపవలసియున్నది. అంతియకాక పాణినివ్యాకరణములో పాణిని "అథర్వణికస్యేకలోపశ్చ" అనుసూత్రములో నథర్వణవేదముతనకాలములో విపులముగా వాడుకలోనున్నట్లు వ్రాసియున్నాఁడు. కావున సర్వవిధముల అథర్వణవేదమితరవేదములవలెఁ బ్రాచీనమేకాని నవీనము కాదు.

సత్యవాదినీ ప్రతికోవవిలేఖకులగు "కె" గారు భగవద్గీతయందు శాస్త్రీయక్రమము లేదని 'టిలాంగుగారు' చెప్పినదానిని నామోదించుటయొక గొప్పవిశేషమయియున్నది. మన "కే" గారు భగవద్గీత వ్యాఖ్యాతపరంపరలోఁ గూడుకొనియుండుట యొక గొప్పలోపముగా భావించిరి. శ్రీ

కృష్ణుఁడు సుస్థిర వ్యాఘాత రహితశాస్త్రీయము చేయలేకపో యినాఁడని యధిక్షేపించిరి. టిలాంగుగారు "కే" గారివలె తలంచియుండలేదు. ఈవ్యాఘాతాభాసములు గ్రంధముయొక్కవిలువను దగ్గించునని చెప్పుటకుఁగాని తత్కర్తయొక్క లోపము నెంచుటకుఁగాని చాలువవిగా "టిలాంగు" గారు తలంచియుండలేదు. గీతలయందు నుపనిషత్తులందువలెనే శాస్త్రీయక్రమము లేదు కావున గీతలును నుపనిషత్తుల కాలమునాటివేయని వాని (గీతల) యందుఁ గాన్పించు వ్యాఘాతాభాసములను బట్టి ఋజువుచేసిరి. వ్యాఘాతవిషయములో గీతలు నుపనిషత్తులఁ బోలియున్నవనిగదా టిలాంగుగారు సెలవిచ్చిరి. ("My view is, that in the Gita and the Upanishads, the philosophical part has not been consistantly & fully worked out...It is afterwards it is at later stage of philosophical progress, that system-making arises") ఈవ్యాఘాతాభాసములనుగూర్చి టిలాంగు గారుదహరించిన 'మాక్సుమూలరు' దొరవారి వాక్యమునం దేమితెలుపఁబడియున్నదో చూడుఁడు. "There is not what may be called a philosophical system in these Upanishads. They are in the true sense of the word guesses at truth, *freguently controdicting each other, yet all tending in one direction*' ఉపనిషత్తులందు వ్యాఘాతములు కలవుగాని, యయిన నవియున్నియు నొకమార్గమునే యుద్దేశించుచున్నవి. ఉద్దేశితార్థమునకు

భంగము రానప్పుడా వ్యాఘాతములు వట్టి యాభాసములే యగునుగదా. మఱియు నింకనొకచోట "When we read the Upanishads, the impression they leave on our mind is that they are sudden intuitions or inspirations, which sprang up here and there and were collected afterwards. *And yet there is system* in all these dreams, there is a common background to all these visions" (ఉపనిషత్తులు మనము చదివినప్పుడవి సందర్భము లేనివని మనకుఁదోఁచును. కాని వానియందును గ్రమముకలదు) అనియు మాక్సుమూలరుదొరవారు వ్రాసిరి. ఆరీతినే గీతలును గొన్నితావుల విరుద్ధవాక్యములతోఁ గూడుకొనినట్లు కాన్పించినను బరికించిచూచిన నొకక్రమముకలవిగానే యున్నవి కావున వీనినన్నిటినిఁబట్టిచూచినఁ బ్రధానవిషయములో వైపరీత్యమేదియును లేదనియు మొత్తముమీఁదనొక్కటియేసంబంధముకలవియై యుపనిషత్తులును గీతలును విరాజిల్లుచున్నవనియు బాగుగాఁదేలుచున్నది. శ్రీకృష్ణులవారును స్థిరవ్యాఘాతరహితశాస్త్రమువ్రాయలేకపోయిరనిమన 'కెఁ' గారుతలంచుట గొప్పసాహసము, గీతలును (చాలవఱకు) ఉపనిషత్తులవలెనే ప్రశ్నోత్తరక్రమముగా నున్నవియేగాని శాస్త్రముగాఁ గూర్పబడియుండలేదు. ఋషులు వనమధ్యమున గూరుచుండి చర్చించుటలోఁ దేలిన విశేషములతో నుపనిషత్తులు కూడుకొనియుండినట్లె రణాంగణమధ్యమున కృష్ణార్జునులకు జరిగినప్రసంగము గీతలై యున్నది. ఇట్టికాని

యందు శాస్త్రీయక్రమ మెట్లుండఁగలదు. ప్రసంగము, ప్రసంగించు పురుషులను బట్టియుండును. ప్రశ్నించు శిష్యుఁడు బొత్తుగాఁ దెలియనివాఁడైనచో నాప్రసంగమొకవిధముగా నుండును. అతఁడు కొంత తెలిసినవాఁడైనచో నియ్యది మఱియొకవిధముగా నుండును. ప్రశ్నోత్తరబోధలోఁ బ్రశ్నించువారి ధోరణినిబట్టి బోధకుఁడెట్టివాఁడైనను కొన్నిసందర్భములు లోపింపవచ్చును. ప్రసంగవశమున సరిగా సందర్భములేనివి కొన్నివచ్చి పడవచ్చును. ప్రసంగమంతయుఁ బూర్తికాకపోవచ్చును. "సోక్రటిసు" అను జ్ఞానికిని మఱికొందఱికిని సౌందర్యమునుగూర్చి యొకసారి ప్రసంగముజరిగినది ఆప్రసంగమును గూర్చి "జానవను" (Grant) అను నతఁడిట్లు వ్రాయుచున్నాఁడు.

" We have here the first statement, crudely made of that relative theory of beauty which was adopted in modern times by Abson, Jeffery, and others" "సోక్రటీసు" అను జ్ఞాని ప్రసంగవశమున సౌందర్యమును గూర్చి కొన్ని మాటలు చెప్పెననియు వానియందుఁ గ్రమములేదని దానిని బట్టి యిటీవలివారు క్రమమగు మతమును నేర్పరచిరనియు దీనిభావము. అట్లనే కృష్ణార్జునులకు జరిగిన ప్రసంగమును దీసికొని యిటీవల శంకరాదులు శాస్త్రక్రమము నేర్పరచిరి. గీతలకుఁగూడ నుపనిషత్తులని వాడుకకలదు. కాన నీయుపనిషత్తులందు (గీతాదులందు) శా

స్త్రీయసందర్భము లేకుండఁగూర్పఁబడియున్న ఘనవిషయములనే తీసికొని శాస్త్రకారులు శాస్త్రములను వ్రాసిరి. శిష్యునకు ప్రసంగానుసారమైన బోధచేయుటయే శ్రీకృష్ణులపనిగాని దానిని పెద్దశాస్త్రముగాఁ గూర్చుటకాదు. ప్రసంగానుసారమైన హాటాద్బోధసహజమైన సృష్టివంటిది. శాస్త్రీయ క్రమమునకై యుద్యమించి చేయుబోధ క్రమోద్దేశపూర్వకముగాఁ జేయు కృత్రిమసృష్టివంటిది. ఎట్లన వనమునందు నుద్యానమునందున్న క్రమముండదు. కావున నుద్యానకారునకు వనకారుఁడు (భగవంతుఁడు) చాలఁడనియు సుస్థిరవ్యాఘాతరహితసృష్టిని చేయలేకపోయినాఁడనియుఁ జెప్పిన నెంతసరసముగనుండునో సూత్రాదులవలె గీతలు శాస్త్రీయక్రమముఁ గలవికావు కావున నియ్యవి పరిహాసపాత్రములని తలంచుట యంతసరసముగా నుండును. భగవంతుని సృష్టియం దెచ్చటఁజూచినను వ్యాఘాతపరంపరయే కాన్పించుచున్నదికదా. అయినను జ్ఞానులు సృష్టియందు వ్యాఘాతరహిత క్రమమునే చూచుచున్నారు. అట్లనేమా హృమూలలు ద్వారవారు చెప్పినట్లు ఆలోచించి చూచిన జ్ఞానులకు సుస్థిరవ్యాఘాతరహిత క్రమమేకాన్పించుచున్నది. భగవంతుని సృష్టి (వనము) యెట్లున్నదో యట్లె గీతలున్నవి. మానవనిర్మాణ (ఉద్యాన) మెట్లున్నదో యట్లె సూత్రాదులున్నవి. కావునగీతలయందలి వ్యాఘాతాభాసములు గీతలు ఉపనిషత్తులలోనివనియను మాటను బాధిచేయుటకు

బనికి వచ్చుచున్న కేకాని వానిని గ్రిందుపఱచుటకు వినియోగించుటలేదు.

భగవద్గీతనుగూర్చి యితరదేశస్థులగు ప్రాజ్ఞులిచ్చిన అభిప్రాయములు.

మనదేశమున రాజప్రతినిధిగాఁ బనిచేసిన వారనుహేస్టింగ్సుదొరవారు (Warren Hastings) గీతనుగూర్చి యిట్లు ముచ్చటించిరి.

(1) "There is in it a sublimity of conception, reasoning and diction almost unequalled" (అందుగల యూహాలు యుక్తులు రచనయు నిరుపమానములు.)

(2) హంబోల్టు (Humbolt)అనుజ్ఞాని యిట్లువ్రాయుచున్నాఁడు—

"The most beautiful, perhaps properly the only true philosohpical song that exists in any known tongue" (లోకమునంగల సుప్రసిద్ధభాషలలో నింతసత్యమైన వేదాంత గ్రంథము (గీతములు) లేదు. ఇయ్యది చాలమనోహరమైనది.)

(3) స్లెజల్ (Schlegel) అనుజ్ఞాని భగవద్గీతను లాటిను (Latin) భాషలోనికి భాషాంతరీకరించి తుదిని గీతల బోధించిన శ్రీకృష్ణునిగూర్చి యిట్లువ్రాసియున్నాఁడు—

"Whose oracular soul is, as it were, snatched aloft into divine and eternal truth with a certain and neffable delight" (అతనిదివ్యాంతరాత్మ నిక్కముగను అని

ర్వచనీయమును నగునానందముతో దివ్యమును సనాతనము ను నగు సత్యమును ఘనముగా స్వీకరించినది.)

(4) లాస్సెను (Lassen) అను జ్ఞానియు, ఈరీతినే నుడివి యున్నాఁడు

(5) గీతల నింగ్లీషులోనికి భాషాంతరీకరించిన సర్ ఏడ్విను ఆర్ నల్లుదొరవారును ఈరీతిని నుడివియున్నారు.

"So lofty are many of its declarations so sublime its aspirations, so pure and tender its piety, that schlegel after his study of the peom, breaks forth into the outburst of delight and praise towards its unknown auther "అనుడువుల యాధిక్యతయును ఆతలంపుల ఘనతయును ఆపవిత్రతయొక్క స్వచ్ఛందతయును ష్లెజల్ అనజ్ఞానిని ఆనందసాగరములో ముంచి తత్కర్తను నుతించునట్లు చేసినవి.

(6) నెయిలు అలగ్జాండరు (Nail Alexander) అనుదొర వారిట్లువ్రాసియుంచినారు. "The Noblest and purest expression of modern Hinduism" (అధునాతన హిందూ మతముయొక్క మహత్తరమయినట్టియు పావనమయినట్టియు ప్రకాశమైయున్నది.

మఱియునీదొరవారే యిట్లువ్రాయుచున్నారు.

"Rightly read, the Gita is a clear tongued prophecy of Christ" (సరిగఁ జదివినయెడల భగవద్గీతవిస్పష్టముగా నుడువఁబడిన క్రీస్తుబోధయేయగు.)

(1) పశ్చిమక్రైస్తవమతబోధకులు భగవద్గీతాపరీక్ష అను శీర్షిక క్రింద ఈవాక్యములను వ్రాసియున్నారు.

"There are some sublime descriptions of God. He is eternal, of infinite power, of unmeasured glory, omnipresent, the source of all that exist. The poem is also strongly marked by the religiousness which has always characterised the Hindus. God is seen in all things and all things are seen in God. The highest pleasures and honours of the world, even the enjoyment of Indras heaven, are considered far inferior to union with Brahma. The great object of the poem is to show how this end may be gained. As a poetical work, the Gita is noted for its beauty and sweetness."

(అందుఁగొన్ని ఘనవర్ణనములు కలవు అతఁడునిత్యుఁడు సర్వశక్తియుక్తుఁడు. అనంతమహిమాసమేతుఁడు సర్వాంతర్యామి సమస్తపదార్థములకుఁ గారణభూతుఁడు హిందువుల ప్రధానలక్షణమైయున్న మతౌన్నత్యముచే గ్రంథము విశేషముగా నలంకరింపఁబడియున్నది. భగవంతునందు సమస్తపదార్థములను సమస్తపదార్థములందు భగవంతునిఁజూపుచున్నది. భౌతికమైన సమస్తానందములును గౌరవములును ఇంద్రలోకసౌఖ్యమంనవా బ్రహ్మైక్యానందమంకంటె చాలతక్కువవిగా నెంచఁబడుచున్నవి. బ్రహ్మైక్యానందఫలప్రాప్తినందు మార్గమును దెలుపుటయే గీతయొక్క ముఖ్యో

ద్దేశమం. కవిత్వవిషయములో మాధుర్య సౌందర్యములకు గీతచాల ప్రసిద్ధికెక్కినది.)

(8) చంద్రనగరు కోర్టులో ప్రసిడెంటుపనిచేసిన జాకోలియెట్టు (Jocolliot) బైబిల్ ఇన్ ఇండియా (Bible in India) అను గ్రంథములో నిట్లు వ్రాసినాఁడు.

"But I believe in Christna, philosopher and moralist, I admire his less ons, so sublime and so pure, that later the founder of Christianity in Europe percieved that he could not do better than imitate them."

వేదాంతమును నీతినిబోధించిన కృష్ణునందు నాకునమ్మకముకలదు. ఆయన యుపన్యాసములు (గీతలు) నాకు చాల అద్భుతముగాఁ గాన్పించుచున్నవి. తరువాత బయలువెడలిన పశ్చిమదేశపు క్రైస్తవ మతస్థాపకుఁడు కృష్ణునిబోధల ననుసరించుటకంటె మఱియొకటిచేయలేదు. ఆయనబోధలంత ఘనముగను పవిత్రముగను నున్నవి.

# వేదములు—శ్రోత్రియులు.

[వెంకట సీతారామ ఘనపాఠీగారు కాకినాడ సచ్ఛాస్త్రసభయందు చదువఁబడిన యుపన్యాసము.]

చోటుచాలక ఇంగ్లీషునకు తెలుఁగు చేయలేదు.

శ్రీ వేదమూర్తులును మంధిన కాపురస్థులును అగు బ్రహ్మశ్రీ శ్రీన్వాయంభట్ల సీతారామఘన పాఠీగారు మనప్రాంతములకు విచ్చేసి యమూల్యములగు వేదావధానములను అద్భుతముగా నొనరించి వేదద్వేషము హెచ్చుచున్న యీదినములలోఁగూడ వేదపఠనమువినఁ బ్రజలకు నిచ్ఛపుట్టించుచున్నారుగాన నీతఱిని వేదములనుగూర్చియును శ్రోత్రియులనుగూర్చియును ఇంచుక ముచ్చటించుచున్నాను.

మనదేశమునంగల యాస్తికులెల్లరు వేదములను బరమప్రమాణముగాఁ జేసికొనుచున్నారు. వేదములమూలముగానే తమకు నిహపరములు రెండునుగూడ లభింపఁగలవని తలంచుచున్నారు. మనవారికి వేదవిద్యయందుఁగల గౌరవమునుగూర్చి యంతగా వ్రాయనక్కఱలేదు. అది అందఱకును బాగుగాఁ దెలిసినవిషయము మైయున్నది.

ఇప్పటి నాగరికులలో బహుభాషల బాగుగాఁ జదువుకొనిన ఘనమతులు, పాశ్చాత్యులును, మనదేశస్థులును గూడ

వేదములె సమస్తవిషయముల మనుజులపాలిటి కల్పతరువు లని తలంచుచున్నారు.

లౌకికాలౌకిక విద్యలకు రెండిటికినిగూడ వేదమే మూలము. ఇందును గూర్చి మాక్సు మూలరు దొరగారిట్లు వ్రాయుచున్నారు.

" It is at all events a problem worth considering whether, as there is in nature a South and a North' there are not two hemispheres also in human nature' both worth developing the active, combative, and political on one side, the passive maditative & philosophical on the other; and for the solution of that problem no literature furnishes such ample materials as that of the Veda, beginning with the Hymns and ending with the Upanishads" అని మాక్సుమూలరు దొరవారు చెప్పినట్లుగా లౌకికా లౌకికమర్మములను రెంటిని తెలువునది వేదముకంటె మఱియొకటిలేదు.

ఇప్పటి కాలమున మానవచారిత్రములు (Histories) ముఖ్యముగాఁ దెలిసికొనుటకే ప్రతిమానవుఁడును బ్రయత్నము చేయవలెనని బుద్ధిమంతులందఱును దలంచుచున్నారుకదా. అట్టితలంపుగల వివేకులందఱును దప్పక వేదమును జదువవలసియున్నది. వేదము మానవజాతియొక్క మూలము నంతను బాగుగాబోధజేయునదియైయున్నది. వేదమే లేనియెడల మానవ జాతియొక్క చారిత్ర మంతయును నంధకార నిమ

గ్నమైయే పోవలసియుండును. ఇట్లు నేననుటలేదు. మనజాతి వారనుటలేదు. ఖండాంతరులును మతాంతరులును గూడ ననుచున్నారు. ఖండాంతరనివాసి యగునొక మతాంతరునిచే వ్రాయఁబడిన "A summary view of the Vedas" అను గ్రంథములో నిట్లు వ్రాయఁబడి యున్నది.

"But the importance of the Vedas lies not only in their being the treasure-house of the religious feelings of the Aryans of the Vedic period, not only in their acquainting us with the gradual steps by which they advanced from polytheism to pure and unalloyed theism, but they are also interesting in as much has they fill up a chasm in the history of the world, which but for them, would have remained dark and voil, and present us with the characteristics of times which may be called the primeval age of mankind, and of whieh otherwise we could have only been able to form an indefinite estimate by means of far-fetched inferences and vague conjectures.'

పురాణకథలు ప్రతిదేశమందును గలవు. వానియొక్క నిజమైనభావము బాగుగాఁ దెలియఁకపోవుటచే లోకులు తమయజ్ఞానమును వానియందారోపించి యయ్యవి మూఢతాకృతములని తలంచుచున్నారుగాని నిజముగా నాలోచించి చూచినయెడల "A myth has generally a foundation in fact, and often conveys a deeper meaning than pe-

ople suspect" అని మాక్సుముల్లరుదొరవారు చెప్పినట్లుగా బహూపకారకమగు మంచి భావముల నిచ్చునవిగా నున్నవి. ఈగాథలను (mythology) బట్టియే మాక్సుమూలరు, బాలగంగాధరటిలకు మొదలుగాఁగల విద్వద్వరులు అనేకములగు సద్విషయములను గనిపెట్టి యున్నారు. ఇట్టియమూల్యజ్ఞానఖనుల త్రవ్వి చూపునది వేదమైయున్నది.

"the study of Mythology has assumed an entirely new character, chiefly owing to the light that has been thrown on it by the ancient Vedic Mythology of India. But though the foundation of a true Science of Mythology has been laid, all the detail has still to be worked out, & could be worked out nowhere better than in India."

అనిమాక్సుమూలరుదొరవారు వ్రాసినట్లుగా నీరహస్యములఁదెలిసికొనుటకు వేద మాధారమైయున్నది.

భూతత్వశాస్త్రము, మున్నుగాఁగల శాస్త్రములవలన మానవుఁడుతొల్లి యుత్తరదిగ్భాగమున మేరుసమీపమున నివసించెడివాఁడని తెలియవచ్చుచున్నదనియు నాదిగ్భాగము లిప్పుడు మంచుతో మునింగియుండి మానవనివాసయోగ్యము గాలేకున్నవిగావున నచ్చట మనుజులు నివసించెడివారని తెలుపుటకు సందర్భముగాని యాధారముగాని కాన్పించుటలేదని శాస్త్రజ్ఞులు సంశయాకుల మానసులై యున్నారు. వేదమునుబట్టి యాయూహకు మంచిప్రమాణాదిని విద్వద్వరుల

గుబాలగంగాధర తిలక్కుగారు "ఆర్కుటిక్కుహోము"ను గ్రంధరాజమును విపులముగా వ్రాసియున్నారు.

శబ్దశాస్త్రముయొక్క సందర్భమంతయును తెలిసికొను టకు వేదమే యాధారమైయున్నది.

"Sanscrit was the eldest sister of them all, and could tell of many things which the other members of the family had quite forgotten" అనియు "All I wish to impress on you by way of introduction is that the results of the Science of Language, whicd, without the aid of Sanscrit, woule never have been obtained, from an essential element of what we call a liberal, that is an historical education."

అనియును మోక్షమూలరు దొరగారు వ్రాసి యున్నారు.

పెక్కుల సారజ్ఞులగు పండితులందఱును వేదము నొకకల్పవృక్షముగా నెన్నుచున్నారు

" I maintain then that for a study of man, or' if you like, for a study of Aryan humanity, there is not hing in the world equal in importance with the Veds. I maintain that to every body who cares for humanity, for his intellectual developement a study of Vedic literature is indespensable; and that as an element of liberal education, it is far more inportant far more improving than the reigns of Babylonian &

Persian kings, are even they the dates & deeds of many of the kings of Judah & Israel."

అని మోక్షమూలరు దొరవారు వ్రాసియున్నారు.

ఇట్టి మహత్తరమైన వేదమును మనపూర్వులు బహుభద్రముగాఁ గాపాడియున్నారు. ఈవిషయమున శ్రోత్రియులుమిక్కిలివర్ణనీయులు "వేదమూలమిదం బ్రాహ్మణ్యం" మని పెద్దలు చెప్పుచున్నారు. "శ్రుతమువలననుశ్రోత్రియుండగు" నని పంచమవేదమగు భారతమునొక్కి వక్కాణించుచున్నది. ఈ యమూల్యమగు విద్యాధనమును కాపాడుటకు మనపూర్వులగు బ్రాహ్మణులు తమ జీవితముల ధారవోసి యున్నారు. "శ్లో॥ ఉచ్చైర్గతిర్జగతిసిద్ధ్యతిధర్మతశ్చేత్ । తస్య ప్రమాచవచనైః కృతకేతరైశ్చేత్ । తేషాం ప్రకాశనదశాచ మహీసురైశ్చేత్ । తానంతరేణనివహేత్ క్వనుమర్త్యగామిః॥" అనిభోజరాజు చెప్పినట్లుగా వేదములఁ బ్రకాశింపఁ జేయుట బ్రాహ్మణుల పనిగానున్నది. ఒక్క వేదములనే కాదు సర్వశాస్త్రములను శ్రోత్రియులు బహుశ్రద్ధగాఁ గాపాడియున్నారు.

"To them (Brahmins) also is due the credit of having preserved from destrnction all the books of history or of Science that have survived the revolutions by which the country has been so often convulsed."

అని డూబోయిఅను ఫ్రెంచిమిషనరి వ్రాసియున్నాఁడు. వే

దముయొక్క పఠనమాత్రమునకే విశేషగౌరవముల యీ యవలెనో యీక్రింది మాక్సుమూలరు దొరవారి వాక్యములు బాగుగాఁ దెలుపఁగలవు.

"Though we cannot form a clear idea how these hymns were composed, preserved & finally collected one thing is quite certain that they soon assumed a sacred character & were handed down with the most minute care. It is equally admitted by most Sanscrit scholars who have paid attention to this subject, that they were preserved till about the third century B. C. by means of oral tradition only."

మాక్సుమూలరు దొరవారు మన హిందూదేశమున లిపి క్రీస్తు పుట్టుటకు పూర్వము మూఁడవశతాబ్దమునకుఁ బూర్వము లేదని బహుయుక్తులతో సాధించియున్నారు. అంతకుఁ బూర్వము వేలకొలఁది సంవత్సరముల క్రిందటనే వేదములు పుట్టియున్నవి. కాఁబట్టి వేలకొలంది వత్సరములు లిఖితగ్రంథములు లేకున్నను సాంగోపాంగములగు వేదములను మన వారు బాగుగా రక్షించుకొనివచ్చినారు. ఇది యెంతయసాధ్యమగు పనియో బాగుగా నాలోచింపుఁడు.

"Here then we are brought face to face with most startling fact. Writing was unknown in India before the fourth century before christ, and yet we are asked to believe that the Vedic literature in its three well- defined periods, the Mantra, Brahmana & Sutra

periods, goes back to at least a thousand years before our era.

Now the Rig-veda alone which contains a collection of ten books of hymns addressed to various deities consists of 1017 (1028) poems, 10580 verses and about 153, 826 words. How were these poems composed, for, they are composed in very perfect metre and how, after hauing been composed, were the handevd down from 1500 before christ to 1500 after christ the time to which most of our best Sanscrit M S S belong?

Entirely by memory. This may sound startling... These native students learn the Veda by heart and they learn it from the mouth of their guru never from a M S S still less from my printed edition."

అని మాక్సుమూలరు దొరవారాశ్చర్యము నందుచు వ్రాసియున్నారు. ఇప్పటికిని మనశ్రోత్రియులు వ్రాతప్రతులను ముద్రితప్రతులను ముట్టకయే గురుముఖముగానే వేదమును నేర్చుకొనుచున్నారు. మనవారు లిఖితప్రతులను ముట్టనేముట్టరు. ఇయ్యది యిప్పటివారికిఁ గొందఱికిఁ బరిహాసపాత్రముగాఁ గాన్పించునుగాని యైనను నదియే ముఖ్యకర్తవ్యముగ పనియైయున్నది. దీనికిఁ గారణమును మాక్సుమూలరు దొరవారిట్లు చెప్పుచున్నారు చూడుఁడు.

" No written alphabat which we know could ever have rendered the minute Shades of pronounciation

as detailed by the authors of the Pratisakhyas, no copyists could have handed down to us so accurate a representation of the Vedic hymns as we still meet with in the memory of living Srotriyas. "

బహు నియమముతోఁ గూడుకొనిన వేదమును సరిగా వ్రాయుటయే కష్టము కాన ముఖతః వల్లింప వలసి వచ్చుచున్నది.

లిపిలేదుగావునను లిపియున్నను వేదస్వరములనేల లిపియందు వ్రాయఁజాలము గావునను వేదము ముఖతః వల్లించుటయే యవసరము. అదియే మంచిది యని మోక్ష్మూలరుదొరవారు వ్రాయించియున్నారు. మఱియును బాలగంగాధరతిలకులును దమ "ఆర్కిటిక్కుహోము" అను గ్రంథములో నిట్లువ్రాయించి యున్నారు.

"In these days of writing and printing, we have no need to depend upon memory, and consequently we fail to realise what memory, kept under the strictest discipline, is capable of achieving. The whole of the Rig-veda, nay, the Veda and its nine Suplimentary, books, have been preserved by Brahmins of Indias letter for letter accent for accent, for the last 3000 or 4000 years at least, and priests who have done so in recent times may well be credited with having faithfully preserved the traditions of the ancient home, until they were incorporated into the sacred books. These achievements of disciplined memory

may appear marvellous to us at present; but as stated above, they were looked upon as ordinary feats when memory was trusted better than books and trained and cultivated with such speoial care as to be a fathful instrument for transmitting along many generations whatever men were most anxious to have remembered. It has been a fashion to cry down the class of priests who make it their sole profession to cultivate their memory by keeping it under strict dicispline and transmit by its mean s our sacred writings without the loss of a single accent from generation to generation. They have been described, even by scholars like Yaska, as the carriers of burden and compared by others to parrots who repeat words without understanding their meaning. But the service, which this class has rendered to the cause of ancient history and religion by preserving the oldest traditions of the race is invaluable; and looking to the fact, that a specially disciplined memory was needed for such preservation; we cannot but gratefully remember the services of those whose hereditary devotion to the task, we might say, the sacred religious task rendered it possible for so many traditions to be preserved for thousands of years. Pandits might analyse and explain the Vedic hymns more or less elaborately or correctly ; but for that reason, we cannot forget that the very basis of their labours

would have been lost long ago, had the institution of priests who made disciplined memory their exclusive business in life not been existance. In the institution has outlined its necessity—which is doubtful, for the art of writing or printing can hardly be trusted to the same extent as desciplined memory in such matters,—we must remember that religious institutions are the hardest to die in any country in the world.''

అనంతమగు వేదమును పుస్తకాపేక్ష లేకయే వల్లించి జ్ఞాపకముంచుకొనుట బహుకష్టమని గ్రహింపనివారుండరుగదా అట్టిజ్ఞాపకశక్తిని వృద్ధిపరచుటకయియే వేదావధానములు పూర్వులచే నేర్పాటుచేయఁబడినవి. ఈయవధానములందు బాగుగా బరిశ్రమచేసినవారికి జ్ఞాపకశక్తి విస్తారముగానుండును. అందులకే యవధానులకు జ్ఞాపకశక్తి మెండుగానుండుట తటస్థించుచున్నది.

"It sing then speaks of the high digree of perfection to which the memory of these students attained, both among Buddhists & heretics. Such men, he says could commit to memory the contents of two volumes learning them only once."

అని మాక్స్యమూలరు దొరవారు వ్రాసియున్నారు.

"We read & memory suffers. Those who do not read remember...there are Brahmins who repeat

all their Sacred Books word for word without slip or error & have never learned to read."

అని "గోల్డెనుబటర్ఫ్లై" అనునవలయందు వ్రాయఁబడియున్నది.

కాఁబట్టి జ్ఞాపకశక్తి హెచ్చుచేయు జట, శిఖ, మాల, ఘనాద్యష్టవధానాష్టకమును బెట్టికొని చిరకాలము లిపిలేక పోయినను తరువాత గలిగినను ననువుపడునది కాకపోయినను నమూల్యమగు వేదమును సాంగోపాంగముగా శ్రోత్రియులు కాపాడుకొనివచ్చినారు. వారిలోఁ బ్రథమగణ్యులు కృష్ణా గోదావరీ తీరముల నివసించువారలు ఇతర దేశముల వారికంటె వీరు స్వచ్ఛముగాను నిష్కళంకముగను వేదము నుఖతింతురు. పూనాపురమునకు సమస్త దేశములనుండియు నుగూడ బ్రాహ్మణులు పల్వురువత్తురు. అట్టివారినందఱిని బరీక్షించిచూచి డాక్టర్ బంధార్కర్ గోదావరీ తీరస్థులను కృష్ణాతీరస్థులను మెచ్చుకొనుచు మోక్సమూలరు దొరవారికి వ్రాసియున్నాఁడు. ఈవిషయము దొరవారి హిబ్బర్టు లెక్చర్సులో వ్రాయఁబడియున్నది.

అందులో గోదావరీతీరము "సురుచిరమగునహ్యనగోత్తరమున విలసిల్లుచుండుఁ దద్దయు గోదావరితత్ప్రదేశము మనోహరము పవిత్రము మునీంద్ర యుఖలధరిత్రిగా!" అని మార్కండేయ పురాణమునందుఁ దెల్పఁబడినరీతిగా నఖిలధరిత్రియందును నతిపావనమును మనోహరమును నై యున్న

ది. అందులో మంథిన చెన్నూరు మున్నగు గ్రామములు వేదవేత్తలకు సుప్రసిద్ధములు. అందు చెన్నూరు మిగుల చెన్నారుచున్నది. అందలి శ్రోత్రియరత్నములలో నీ స్వయంభట్ల సీతారామ ఘనపాఠీగారు శిరోరత్నమై యలరారుచున్నారు. వీరిమహిమ యనంతమైయున్నది.

ఇట్టి వేదమూర్తుల మూలముగా నిష్ఫదనంత ఫలంబుల నొసంగుచున్న వేదము బహుభద్రముగా సలక్షణముగాఁ గాపాడఁబడుచున్నది. ఈదినములలో వేదవేత్తలకుఁ దగుప్రోత్సాహ మేవిధమునఁ జూచినను లేకపోవుటయు కాక పైగా నిరుత్సాహము కావలసినంత మెండుగాఁ గలుగుచున్నది.

లోకమిచ్చు ప్రోత్సాహములేకున్న విద్యలు నిలువవు. అయినను.

"There are numbers of Brahmans even now when so little inducement exists for Vedic Studies who know the whole of the Rig-Veda by heart & can repeat it and what applies to the Rig-Veda applies to many other books."

అని మోక్షమూలరు దొరవారు చెప్పినట్లుగా నెంతప్రోత్సాహము లేకున్నను పైఁగా నెంత నిరుత్సాహము గలిగింపఁబడుచున్నను నీఘనపాఠీగారివంటి మహనీయులీ యమూల్యవిద్యను గాపాడుకొని వచ్చుచున్నారు.

మనప్రాంతములందు వేదవిద్యనానాటికి సన్నగించు చున్నదని మనమెఱుంగుదుము. ఘనపాఠీగారీనడుమ నొనర్చిన

ముచ్చటలో వారిప్రాంతములందుఁ గూడ నియ్యది తగ్గుచున్నదని సెలవిచ్చియున్నారు. ఇది కడుదుఃఖకరమైన విషయము. ఖండాంతరపండితులగు మోక్సుమూలరుదొరవారు.

"Now this is the state of things at present, though I doubt whether it will last much longer and I always impress on my friends in India and therefore impress on those also who will soon be settled as civil servants in India, the duty of trying to learn all that can still be learnt from those living libraries. Much ancient sansrict lore will be lost for ever when that race of Srotryas becomes extinct."

అని మనకు హెచ్చరిక నిచ్చుచుండఁగా మన ముపేక్షించుట యుచితము కాదు.

కాన అత్యుపయోగకరంబగు వేదమును సాంగోపాంగముగ నిలువఁబెట్టుటకు దేశాభిమానులు ప్రయత్నింతురు గాక.

## జపానుదేశము-వేదాంతము

జపానుదేశము ప్రస్తుతమందుచున్న జయములను బట్టి ప్రతిప్రాజ్ఞుని దృష్టియును ఇప్పుడు తద్దేశముమీఁదికిఁ బోవు

చున్నది. ఆదేశమునకు నుదయద్భానుదేశము (The land of the rising sun) అను సార్థకనామమీఁబడియున్నది. మన యీ భరతఖండమునందుఁ బ్రకటింపఁబడుచున్న ప్రతిపత్రికయందును మన యీహిందూదేశమునకును దినదినాభివృద్ధి గాంచుచున్న యీజపానుదేశమునకును గల తారతమ్యము నుగూర్చిన చర్చలు ప్రకటింపఁబడుచున్నవి. దేశక్షేమము నారయువారందఱును నాయావ్యాసముల బాగుగాఁ జదువుకొనవలసియున్నది. తారతమ్యజ్ఞానము పురోవృద్ధికి మూలము. మనవారీవ్యాసములను జదువుటలో మరల తారతమ్యజ్ఞానముల కలవారై యుండుట యావసరము. ఏందుచేతననఁగాఁ గొన్నికొన్ని పత్రికలలో సందర్భములేనట్టియు హానికరములగునట్టియు ననవసరములగునట్టియు విమర్శనములు కూడఁ బ్రకటింపఁబడుచున్నవి. ఇందుకుఁ దార్కాణముగా నొక యుదాహరణము నిచ్చెదను.

మాకాకినాడపురమునఁ గ్రైస్తవమతబోధకులచే "రవి" యను వారపత్రికయొకటి ప్రకటింపఁబడుచున్నది. అందు "జపానుదేశమును ఇండియాదేశమును" అను శీర్షికగల వ్యాసమొకటి ప్రకటింపఁబడియున్నది. ఆ వ్యాసమునందు హిందువులైనవారలు చదువుకొని తెలిసికొని బాగుపడఁదగిన విషయము లనేకములున్నవి అది ప్రతిహిందువును జదువవలసిన వ్యాసమేకాని యందు వేదాంతమతముపై సందర్భములేని దోషమారోపింపఁబడియున్నదని చెప్పవలసివ

చ్చినందుకు కాలవిచారముగానున్నది. రవిపత్రికాధిపతులు తమకు దెలిసిన జపాను దేశముయొక్క యౌన్నత్యమును బాగుగ వర్ణించిన వర్ణింతురుగాక. హిందూ దేశముయొక్క అధోగతినిగూర్చి లెస్సగ ముచ్చటించిన ముచ్చటింతురుగాక. వేదాంతమతమేమో బాగుగాఁ దెలిసికొనకయు సందర్భాసందర్భముల నాలోచింపకయు దానిని దిరస్కరించుటమాత్రము నాకుచితముగాఁ గాన్పించుటలేదు. వారు వేదాంతమును గూర్చి వ్రాసిన వాక్యముల నీక్రింద నిచ్చుచున్నాను.

“ ఈమిగత కారణములన్నియు నటుండగా దేశము (హిందూదేశము) వృద్ధిబొందకపోవుటకు ముఖ్యకారణ మీ దేశమున ననాదిగ వ్యాపించి ‘జగన్మిథ్య’ ‘సర్వంమిథ్య’ యని బోధించు వేదాంతమేయని మాకు తోఁపఁజేయుచున్నది ఈవేదాంతము మతమనుకొను భ్రమ యీదేశమువారికి గొందఱికి గలిగియున్నది.”

ఈవ్రాఁతను బట్టిచూడఁగా నీవ్యాసరాజమును వ్రాసిన వారు వేదాంతమతము నధిక్షేపించుటయందు వహించిన శ్రద్ధ తెలిసికొనుటలో వినియోగించి యుండలేదని తోఁచుచున్నది.

పశ్చిమదేశములందు వ్యాపించియున్న క్రైస్తమతమొక పురుషుని చారిత్రము నాధారము చేసికొనియున్నదిగాని ప్రపంచము నంతయును నక్కఱకువచ్చు ‘యుక్తి’ నాధారముచే

సికొని లేదు కావున నామతగురువులు యుక్తికి మూలాధారమైన వేదాంతమునకును మూఢభక్తికి మూలాధారమైన మతమునకును సంబంధము కనిపెట్టలేక వేదాంతము మతము కాదని నిందింపఁజొచ్చిరేకాని బాగుగా నాలోచించి చూడఁగా వేదాంతమునకును సన్మతమునకును నేమియు భేదము కాన్పింపదు. ఈమాటల నేననుటలేదు. సమస్త మతముల బాగుగా నారసి చూచినట్టియు లోకజ్ఞానధురీణత దాల్చినట్టియు మంచికీర్తిపరులలోనొక్కరగునట్టియు మాక్సుమూలరు దొరవారు (Max Muller) వ్రాసియున్నారు. "What distinguishes the Vedanta Philosophy from all other philosophies is that it is at the same time a religion and a philosophy" (ఇతర దేశములందలి వేదాంతములవలెఁగాక హిందువుల వేదాంతము మతమును వేదాంతమును గూడనైయున్నది) అని వ్రాయించి యున్నారు. కావున రవి పత్రికాధిపతులు "ఈ వేదాంతమతమనుకొనుభ్రమ యీ దేశమువారికి గొందఱికిగలిగియున్నది" అనివ్రాయించుటతప్పు.

ఇఁక వేదాంతముమూలముగా హిందూదేశము క్షీణదశకువచ్చినదని సాహసించి వ్రాయుట రెండవతప్పు. ఎట్లన:

వేదాంతము "జగన్మిథ్య" యనిబోధించుచున్నమాటసత్యము. ఈబోధవలన రవిపత్రికవారు తలఁచినట్లుగాఁ బ్రజలు చెడిపోవుటకుఁ దగిన సందర్భమేదియును లేదు "మిథ్య" యననేమో వీరికిఁ దెలియకపోవుటచే కాకు భ్రమచెంది యెం

రులు భ్రమించిచున్నట్లు తలంచుచున్నారు. "మిథ్య" యనఁగా శూన్యమని భావముకాదు. శుక్తినిజూచి రజత మనుకొనుట మిథ్యాజ్ఞానము. రజ్జువునుజూచి సర్పమనుకొనుటయునట్లే. అనఁగా నొకవస్తువునుజూచి భ్రమచే దానియందుఁగల గుణముల గ్రహింపలేక తొందరపడి దానియందు లేనిగుణములున్నట్లొక జ్ఞానమును గలిగించుకొనుట మిథ్యాజ్ఞానము. అంతియేకాని లేనిప్రపంచము నున్నదానినిగా భ్రమించుట యనికాదు. వేదాంతులు కానివారందఱును ఈప్రపంచమంతయును జరామరణములతోడను ఆద్యంతములతోడను గూడుకొనిన, స్థిరములేని చరాచరమయమును నదిత్యమును అని తలంచుచుండఁగా వేదాంతులీప్రపంచమును శాశ్వతమును ఆద్యంతరహితమును వికారశూన్యమును సద్బ్రహ్మముగాఁ దలంచుచున్నారు. అనఁగా బాగుగా నాలోచించి చూడఁగా వేదాంతులే ప్రపంచమున కెక్కువగౌరవ మొసఁగుచున్నారని తెలుచున్నది. కాన 'జగన్మిథ్య' (జగత్తుపుట్టుకయును నాశనమును లేనిది. వికారము లేనిది. దివ్యమైనదియేకానిజగత్సత్యమనుకొనువారు తలంచునట్లు లొకరిచే సృజింపఁబడి నాశమునందు చుండునదియును క్షణక్షణవికారము కలదియును గాదు) అను జ్ఞానము ప్రపంచమునందు మఱింత విశ్వాసమును గలిగించునేకాని వేఱుకాదు. "జగన్మిథ్య" యనఁగా నీకాన్పించుచున్న జగత్తిప్పటలేదని తాత్పర్యము కాదు. ఆద్యంతరహితమును నవికారమునునైన జగత్తును ఆద్యంత

సహితముగాను వికారయుతముగాను గ్రహించుటయనిభావము. కొందఱీభావమును గ్రహింపనేరక "జగన్మిథ్య" యున్నఁగా జగత్తులేనిదియను తప్పుటూహనుబడి తమ యజ్ఞానముచే హానిని గలిగించుకొనుచున్నారు. దానికి వేదాంతమేమిచేయఁగలదు. ఈవిషయమంతయు గౌడబ్రహ్మానందీయాదివేదాంతగ్రంథములను జూచిన బాగుగా బోధపడఁగలదు.

'జగన్మిథ్య' యనుదాని యభిప్రాయ మేమైనను సమస్తవ్యవహారధర్మములందును నితరులగు బుద్ధిమంతులు జగత్తునుగూర్చి యెట్టితలంపు కలవారై యున్నారో అట్టి తలంపునే నిక్కమగు వేదాంతులును గలిగియున్నారుగాని వేఱుకాదు. "For all practical purposcs, the Vedantist would hold that the whole phenomenal world, both in its objective & subjective character, should be accepted as real. It is as real as anything can be to the ordinary mind. It is not mere emptiness, as the Buddhists maintain. And thus the Vedanta philosophy leaves to every man a wide sphere of real usefulness, and place him under a law as strict and binding as anything can be in this transitory life" (సమస్త వ్యవహారధర్మముల విషయమునను ఈ దృశ్యప్రపంచమంతయు సత్యమయిన దానినిగానే వేదాంతి యంగీకరించును. సామాన్యముగా లౌకికులకిది యెంత సత్యమయినదిగాఁ గాన్పించునో యంత సత్యము

యినదిగానే యెంచఁబడును. ఆదిబౌద్ధులు తలఁచునట్లు శూన్యమయినదిగాఁ దలంపఁబడదు. కావున వేదాంతము ప్రతి మనుజుని సత్యమైన ప్రయోజకునిగాఁ జేయుటకుఁ జాలినంత యవకాశమున్నది) అని మాక్సుమూలరు దొరవారు వ్రాసియున్నారు. కానవేదాంతమును బాగుగా గ్రహించినవారికది యేమిహానిని జేయును? ఏమియును హానిచేయదు. సరికదా మాక్సుమూలరు దొరవారు చెప్పినట్లుగా బహూపకారముకూడఁ జేయును. వేదాంతము ప్రతినరుని తనధర్మమును (one's own duty) తానాచరింపవలెనని తెలుపుచున్నది గాని మానుమని తెలుపుటలేదు. పూర్ణమయిన వేదాంతమును బోధించుచున్న భగవద్గీత యేమి బోధించుచున్నది? అందు శ్రీకృష్ణుఁడు అర్జునునికిఁ దుదకు నేమి బోధించినాఁడు? ఇంత వేదాంతమును బోధించి యిన్ని విధముల "జగన్మిథ్య" యని చెప్పి తుదకు నరుని శత్రుజయముచేసి రాజ్యమును సంపాదింప వలసినదని గట్టిగా బోధించినాఁడు. కావున నీవేదాంతబోధ ప్రవృత్తి మార్గమునకు నరుని బురికొలుపుచున్నదే కాని నిరుత్సాహిని జేయుటలేదు. ఇప్పుడు లోకములో మంచి నాగరికత నందిన జపాను ఇంగ్లాండు మొదలగు దేశములందలి వారు భగవద్గీతలో శ్రీకృష్ణుఁడు చేసిన బోధ ననుసరించుటచే ఘనతను గాంచుచున్నారు గాని బైబిలులో క్రీస్తుచేసిన నివృత్తిమార్గబోధ ననుసరించుటచేత కాదు. క్రీస్తు కుడిచెంపపైఁ గొట్టిన నెడమచెంప పట్టు

వలసినదని నివృత్తిమార్గమును బోధించినాఁడుగాని ప్రవృత్తిమార్గమును బోధించియుండలేదు. నేనిట్లనుటచే శ్రీకృష్ణుఁడు భగవద్గీతలో మహమ్మదీయులు తలంచినట్లు దేశములపైఁబడి యుద్ధముచేసి ప్రజానాశన మొనరించుచుండవలసినదని బోధించినాఁడని తలంపరాదు. ధర్మ సంస్థాపనార్థమైనదీయక యధర్మముతోఁ బోరాడవలసినదని నరునకుబోధించినాఁడేకాని యుద్ధ మొనరించుచుండుటయే వృత్తిగాఁబెట్టుకొనుమని బోధించియుండలేదు. కావున వేదాంత మేరీతిగా మనుజుని హీనస్థితికిఁ దెచ్చును? వేదాంతమున నేమో బాగుగాఁ దెలిసినవారెవరును దానివలన హానికలుగునని తలంపరు. బాగుగాఁ దెలిసినవారలు మాత్రమేకాదు దొరవారివలెనే వేదాంతము బహూపకారమనియే తలంతురు. మోనియరు విలియమ్సుదొరవారు మున్నగువారుకూడఁ గొన్నితావుల నిట్టి యభిప్రాయముల నేయిచ్చియున్నారు. ఇఁక వేదాంతమువలన నీతిమార్గమున కేమయిన భంగము కలుగునాయనిన నెంతమాత్రమును గలుగదు సరికదా దానికి సమస్తమార్గములకన్నను వేదాంతమార్గమే యెక్కుడు సహకారిగానుండునని విజ్ఞులుచెప్పుచున్నారు. "The Vedanta philosophy, so for from merely supplying a metaphysical explanation of the world, aims at establishing its ethics on the most solid philosophical and religious foundations" (వేదాంతము ప్రపంచ మెట్లుపుట్టినదో యా

యాధ్యాత్మికత్వమును మాత్రము బోధించునదిగాక శాస్త్రి సంబంధమును మతసంబంధమునునగు మూలములగల దృఢ మయిన నీతిని స్థాపించునదిగాఁ గూడనున్నది) అని మోక్స మూలరుదొరవారు వ్రాసియున్నారు. ఇట్టివేదాంతము హిందూ దేశముయొక్క యభివృద్ధికి భంగకరమయినదనుట యుచితమగునా? ఎంతమాత్రమును గాదు. కావున రవి వ్రతికాధిపతుల విమర్శ అన్యాయమయినదిగా నున్నది.

కానిందు జగన్మిథ్యయని బోధించు మతము దేశాభివృద్ధికి భంగకరమైనదే యగునని వాదముకొఱకైన నంగీకరింతము. అట్లయిన జపానుదేశమునందలి బౌద్ధమతమా దేశమును మఱింత హీనస్థితిలోనికిఁ దెచ్చునదియై యుండవలయును. ఏమన జపానుదేశస్థుల మతమగు బౌద్ధమతము "జగన్మిథ్య" యనుటకంటె యొకయడుగు ముందుకువేసి 'జగచ్ఛూన్య' మని బోధించునదియైయున్నది. 'It is not mere emptiness, as the Buddhists maintain' (బౌద్ధులు ప్రపంచముశూన్యమని తలంచినట్లుగాక) అని మోక్సమూలరుదొరవారు వ్రాసినదానిని చూచిన జపానువారు జగత్తు శూన్యమయినదిగాఁ దలంచువారైనట్లు తోఁచుచున్నది. మఱియును జపానుదేశస్థుల మతమునుగూర్చి లోకజ్ఞులుమిక్కిలి అనుభవముకలవారును నిదివఱకు 'హిందూ' మొదలగువార్తాపత్రికల నింగ్లీషుభాషలో బహునిపుణముగ నడిపినవారును ఇప్పుడుస్వదేశమిత్రాదియను పదపవలిత్రికను బాగుగా నడుపుచున్నవారును

నగు సుబ్రహ్మణ్య అయ్యరుగారిట్లు వ్రాయుచున్నారు:
'లోకము మాయ యనియు సంసారము దుఃఖహేతువని
యు.......నీరీతిని మనవేదాంత శాస్త్రమునందలి యంశ
ములనే యవలంబించినవారు' (స్వదేశ మిత్రలోనుండి బ్ర॥
శ్రీ. సూర్యారావుగారు చేసిన తెలుఁగు) వీని నన్నిటినిఁబట్టి
చూచిన వేదాంతము జపానుదేశస్థులను గ్రమక్రమాభివృద్ధి
లోనికిఁ దెచ్చుచున్నదని తెల్పవలయునుగదా! ఇక వేదాం
తమును నిందించుటేల? 'జగన్మిథ్య' యను బోధనుచేయు
వేదాంతమును నమ్ముకొనిన రెండుదేశములను దీసికొనివాని
యందలి తారతమ్యము నెంచుచు నందొక దేశముయొక్క
పతనమునకు వేదాంతము మూలమనుట వెఱ్ఱిమాటకాక వేఱు
కాఁగలదా? కావున రవిపత్రిక వారీపట్టున వ్రాసినవ్రాఁత వె
ఱ్ఱివ్రాఁత. సామర్థ్యములేక బోలఁబడి దేశమచ్చివచ్చినది
కాదనినట్లు మనము చేతకాక దేశమును హీనస్థితికిఁ దెచ్చి
దానికి వేదాంతము కారణమనుట యనుచితము. ఈదేశము
హీనస్థితికివచ్చుటకుఁ గారణము కాలకర్మవశమున నీదేశస్థు
లందు తగు మతాభిమానమును దేశాభిమానమును లేకస్వా
ర్థపరులై పరమతస్థులలోను ఇతరదేశస్థులలోను గలసి స్వ
మతమును స్వదేశాచారములను నిందించుకొనుచు స్వమత
మును గూర్చియును స్వదేశమును గూర్చియు నిక్కమగుజ్ఞాన
మును సంపాదించుకొనకయే వానియెడల విముఖత్వమును
వహించి పరమతములనుగూర్చియుఁ ఇతరదేశములను గూర్చి

యుఁ సత్యజ్ఞానమును సంపాదించుకొని ధన్యుల మగుకొను స్థితికి వచ్చుచుండుటయే యైయున్నది. జపాను దేశస్థులు స్వమతాభిమానమును స్వదేశాభిమానమును గలిగి మనః పూర్వకముగాఁ గ్రమక్రమాభివృద్ధికిఁ బాటుపడుచుండుటచే తనాదేశము క్రమక్రమాభివృద్ధి నందుచున్నది.

ఏది యెట్లున్నను జపానుదేశస్థుల వృద్ధినిబట్టియే మతము యొక్క ఘనతను గ్రహింపవలసియున్న యెడల "జగన్మిథ్య" యను మతము (వేదాంతము) తెలివితేటలు కలవారిని మంచియభివృద్ధికిఁ దెచ్చునను భావము కలుగుచున్నది కాని రవిపత్రికలో మనసోదరులు వ్రాసినట్లుగా నయ్యది వృద్ధికి భంగము తెచ్చునదిగాఁ దలంచుట యుచితముకాదు.

మన క్రైస్తవసోదరులు తమమతమును గూర్చి యెంత వ్రాసికొనినను జపానుదేశము నెంతవర్ణించినను మనదేశమునందలి నిక్కమయిన లోపముల నెన్నిటి నెత్తి చూపినను నేను దానినివిమర్శింపఁబోను. సందర్భములేనితావునమన వేదాంతమును దెచ్చిదానిని వృథాగాఁ దిరస్కరించిరి కావునను రవిపత్రిక బహు వ్యాప్తికలది కావునను స్వమతరక్షణార్థమై నేనింత వ్రాయవలసి వచ్చినది కావుననో మిత్రులారా, మీరు దేశక్షేమము కోరుదురేని బహూపకారకమగువేదాంతమును బాగుగాఁ దెలిసికొని 'స్వయంతీర్ణః పరాంస్తారయతి' యనినట్లు మీరు తరించి యితరులఁదరింపఁజేయుఁడు. తెలిసికొనకయే వృథాగా నిందల మోపకుఁడు. రామ

మోహనరాయలవారు వేదాంతమండన మొనర్చిరి. దానిని చదువుకొనుఁడు.

## మానవుఁడు.

జన్మములలో మానవజన్మముత్తమమని సకలమతములు శాస్త్రములుగూడ ఘోషించుచున్నవి. ఇట్టియుత్తమ మైన మానవుని గూర్చి మనముముందు తెలిసికొనవలసియున్నది. ఏల మనముమనుజునిగూర్చి తెలిసికొనవలెననిన జ్ఞానముకొఱకు. జ్ఞానమెందుకనిన మోక్షముకొఱకు. "జ్ఞానహీనస్సర్వమతేన ముక్తింనభజతి జన్మశతేన,, అని శ్రీశంకరభగవత్పాదులవారు సెలవిచ్చియున్నారు. "జ్ఞానాదేవహికైవల్యమ్మ,, ని శాస్త్రములు మొఱలిడుచున్నవి. కాన మోక్షాపేక్షకలవారికెల్లరకును జ్ఞానసంపాదన మత్యవసరము. లోకజ్ఞానపేటికకంతకును ముఖ్యమయిన బీగమే మనుజుఁడు తన్నుఁదాఁ దెలిసికొనుట.

"Know then thyself; presume not God to scan; the proper study of mankind is man."

అని పోప్పను నింగ్లీషు కవీశ్వరుఁడు వ్రాసియున్నాఁడు. మనలోఁ దన్ను దాఁ దెలిసికొనుట ముఖ్యమనినొక్కి వక్కాణింపఁ బడియున్నది. "త్వమేవ త్వాం వేద్ధయోసిసోసి" అని ప్రాఁజదువులు మొఱలిడుచున్నవి. కాఁబట్టి మనుజుఁడు మనుజుని గూర్చి తెలిసికొనుట మొదటిపని.

మనుజుఁడెట్లు వచ్చినాఁడు ? ఎక్కడనుండి యెప్పుడువచ్చినాఁడు? అని బుద్ధిమంతులెల్లరు ముందు ప్రశ్నించుకొనవలెనుగాని దీనిసమాధానము మాత్రమంతఁగా సులభము కాదు. ప్రపంచోత్పత్తిని గూర్చి యనేకమతములు కలవు. కొన్నిమతములు సర్వశక్తిసమేతుఁడగు భగవంతుఁడొకఁడు పైనుండి తనశక్తిచే శూన్యమునుండియే యీప్రపంచమునంతను సృజించుచున్నాఁడని చెప్పుచున్నవి. దీనిసృష్టిమతము (Creation theory) అందురు. భగవంతుఁడారుదినములలో నీసచరాచరమయిన ప్రపంచమునంతను సృష్టించి యేడవదినమున విశ్రాంతిని వహించినాఁడని బైబులు చెప్పుచున్నది. కొన్నిమతములు ఘనతమమయిన యీప్రపంచ మొక్కసారిగాఁగాని యేడెనిమిదిదినములలోఁ గాని కల్పింపఁబడినదికాదనియు చిరకాలానుగతముగా వచ్చుచున్నదనియు పరిణామమూలముగా (Evolution theory) కలుగుచున్నదనియుఁ దెలుపుచున్నవి. ఇవియే ప్రకృతి శాస్త్రములనఁబడుచున్నవి. కేవలమూఢభక్తికి దాసులుగాక యుక్తికిలొంగియుండు వారెల్లరును బైబిలులోని సృష్టిమతమును నిరాక

రించి క్రిమక్రమముగాఁ బరిణామమతమును స్వీకరించుచు న్నారు. లోకానుభవము హెచ్చినకొలఁది సృష్టిమతము పరి హాస పాత్రమై పోవుచున్నది. ఎంతపరిహాసింపఁ బడుచున్న ను సృష్టిమతమునందును నొకవిశేషముకలదు. పరిణామమ తము వలెనే సృష్టిమతముఁగూడ మనుజుఁడు లోకములోనికి తుదినివచ్చెనని యె చెప్పుచున్నది. బైబిలులోముందు సమస్త పదార్థములును సృజింపఁబడినతరువాత తుదిని నరుఁడు సృ జింపఁబడెనని తెలుపఁబడియున్నది. ఈమతము మనవేదము లందును గలదు. "ప్రజాపతిరకామయత ప్రజాస్సృజేయేతి" అను శ్రుతిలో సర్పములు (సరీసృపములు) పక్షులు (సపా దములు) మొదలయినవి. సృజింపఁబడిన తరువాత మనుజుఁ డు సృజింపఁబడెనని తెలుపఁబడియున్నది. పరిణామమతము ఈసృష్టిమతమునకు వన్నెపెట్టుచున్నది. సృష్టిమతముకూడ సృష్టియందొక క్రమముగలదని సూచించుచున్నదిగాన ఆ సూచింపఁబడినదానిని బరిణామమతము యుక్తియుక్తము గా వివరించి తెలుపుచున్నది. ఉపనిషత్తులందు నీపరిణామ మతమీక్రింది రీతి నీఁబడియున్నది. "తస్మాద్వాఏతస్మాదా త్మనః ఆకాశస్సంభూతః। ఆకాశాద్వాయుః। వాయోరగ్నిః। అగ్నేరాపః। అద్భ్యఃపృథివీ। పృథివ్యాఓషధయః। ఓష ధీభ్యోన్నం। అన్నాత్ పురుషః॥" సృష్టిమతములో నొక దానితరువాత నొకటిసృజింపఁ బడినట్టు తెలుపఁబడి యుం డఁగా పరిణామమతములో నొకదానినుండి యొకటిపుట్టిన

ట్లు చెప్పఁబడియున్నది. కాన సృష్టిమతము సృష్టియెట్లువచ్చినదో తెలుపుచుండఁగాఁ బరిణామమతము దానిసంబంధమును బోధచేయుచున్నది. రెండును గలసి మనుజుఁడు ప్రపంచములోనికిఁ దుదినివచ్చెననియు మొదటివానిలోనుండి పరిణమించి వచ్చెననియుఁ దెలుపుచున్నవి. మనుజుఁడు క్రమముగా జంతుజాలములో నుండియేవచ్చెనను మతమును మనపురాణములు బోధించు అవతారక్రమమువలనఁగూడఁ దెలియవచ్చుచున్నదని కోవిదులు చెప్పుచున్నారు. అవతారములలో మొదటి యవతారము చేపయని తెలుపఁబడియున్నది. చరములలోఁ జేపమొదటిది దీనింగూర్చి డాక్టరు నికోల్సను (Dr. Nicholson) దొరవారిట్లు వ్రాయించియున్నారు—

"The Lancelet presents us with the lowest type of organisation yet known in the vertebrata. The Lancelet is an extraordinary little fish, from one and a half to two inches long, which burrows in sand banks in barious seas."

దీనిని బట్టి చరములయుత్పత్తిలో చేపమొదటిదని ప్రకృతిశాస్త్రములు కూడ చెప్పుచున్నవని తెలియవచ్చుచున్నది. మత్స్యావతారముంగూర్చి పురాణములలో మొదటమిక్కిలి చిన్నచేపగాఁదోఁచినట్టు తెలుపఁబడియున్నది. భూతత్వ వేత్తలు భూమియు మొదట జలమయముగా నుండె

డిదని చెప్పుచున్నారు. ఆహేతువుచేఁగూడ మత్స్యావతారము మొదటిదై యుండవలెను.

రెండవయవతారము కూర్మము. కూర్మము చాలభాగము నీటియందుండునదియు నొక్కింత మెట్టనుండునదియునై యున్నది. కాన నిది రెండవ యవతారమైనది. ఇదిసరీసృపములలో మొదటిదిగా నెన్నఁబడుచున్నది.

“Hert again there must be manifeseation of the type of life, this time of what we call the reptile type the tortise is chosen as the typical creature.” అని ఆనీబిసెంటు దొరసానిగారు వ్రాయించియున్నారు.

మూఁడవయవతారము వరాహము. ఇప్పటికి జలమును స్థలమునువేర్పాటు అయినదిగాని బాగుగా స్థలము గట్టిపడి యుండలేదు. కాన బురదను మెచ్చువరాహావతారము తీసికొనంబడినది. చేప సదా నీటినపేక్షించునది. మెట్టనొల్లనిది కూర్మము తరుచుగా నీటియందేయుండి కొంత మెట్టనపేక్షించునది. ఇకవరాహమన్ననో మెట్టనుండి నీటినపేక్షించునది. సరీసృపముల తరువాత (అండజముల తరువాతయని చెప్పవచ్చును) చనుగుడుచు యోనిజములు పుట్టినవిగాన యోనిజములను దెలుపునది వరాహము. ఇది పశుజాతిని దెలుపునది.

దీనితరువాత కొంతపశువుగను గొంత నరుఁడుగనుండు నారసింహావతారము గలిగె. పాశ్చాత్య పండితుఁడగు డా

ర్వాను ఈయవతారమును ఓరాంగ వుటాంగు (Ourang Outang) అనినాఁడు.

ఆయవతారముతైన తరువాత మనుజుఁడు. ఇప్పటికి భూమియును గట్టిపడి సస్యాఢ్యయై మనుష్యుని వాసయోగ్యమైయున్నది. ఈమనుజుఁడైనను వామనుఁడు. అనగాఁ పాశ్రుతుఁ డన్నమాట. ఈవామనుని తరువాత మానవత్వము చేతను దేవత్వముచేతనుఘనమైన రామాద్యవతారములు తెలుపఁబడినవి.

ఈయవతారములను బట్టిచూచినను మానవుఁడు తుదిన వతరించెనని తెలియవచ్చుచున్నది.

బైబిలు భగవంతుఁడుతనయాకృతిలో మనుజునిసృజించెనని చెప్పుచుండఁగాఁ బ్రకృతి శాస్త్రములు మనుజుఁడు వానరాకృతిలో సృజింపఁబడెనని ఋజువుచేయుచున్నవి. అయ్యావారిని జేయఁబోయినఁ గోతియయ్యెననుసామెత యిటుబూతిగాఁ బట్టినది. ఇది మనుజుని దేహోత్పత్తిక్రమము.

# యజ్ఞోపవీత రహస్యము

ఈనడుమ కొందఱుబల్లిదులు యజ్ఞోపవీతమన నేమోతెలిసికొనకయే-విశేషించియుయ్యాది శాస్త్రీయమాహాత్మ్యమును జో

ధించుసూత్రమను భ్రమనుబొంది-తీసివేసి మహావీరాగ్రగణ్యులగుచున్నారని తెలియవచ్చుచున్నది. కానయీవిషయముంగూర్చి వ్రాయనివ్వ డవసరమైనది. ఈ నావ్రాసినదానిని బట్టియామహావీరులు మరలజన్నిదములచేఁ దమదేహముల నలంకరింతురను తలంపునాకులేదు. లేనిదానిని ధరించు నప్పుడయినను ధరించుదానిని దీసివేయునప్పుడయినను ఆయా వస్తువులంగూర్చి సత్యజ్ఞానమును సంపాదించుకొనుట వివేక లక్షణముగాన నుపవీతములందీసి ప్రసిద్ధినందగోరువారు కూడ ముందుదానిరహస్య మేమో తెలిసికొని యావయిత్రెంపి పారవేయుదురుగాక యనుతలంపుతో నీచిన్నివ్యాసమును వ్రాయుచున్నాఁడను. ఇందలిరహస్యము తెలిసినతరువాత మఱికొందఱు నవమేధావులు తత్క్షణముతమయజ్ఞ సూత్రములను లాగిపారవయిచినను పారవయితురుగాక. విషయమును మాత్రము బాగుగా గ్రహింపవలెనని నాప్రార్థన.

### ఉపవీతము బ్రాహ్మణత్వమును బోధించునదియా?

యజ్ఞోపవీతము బ్రాహ్మణత్వమును బోధించునది యని యెచటను తెలుపఁబడియుండలేదు, కాని బ్రాహ్మసూత్రమనుపేరుంగాంచి పాశ్చాత్యులు కొందఱుభ్రమసి దానిని బ్రాహ్మణులుధరించు సూత్రమని యర్థముచేసికొని "Brahmanical thread" (బ్రాహ్మణసూత్రము) అని దీనినివాడఁ జొచ్చిరి. మననవనాగరికాగ్రగణ్యులకే "మిషనరీ" లూ వ్రాసినవ్రాతలే యాధారముగాని మనగ్రంధములఁ దిన్నఁ

గ్రహించుకొనుట వారికెన్నండును నలవాటులేదుగావున నీ పాశ్చాత్యుల తప్పుడువ్రాతలను నాధారముచేసికొని దీనిని "Badge of brahmin hood" (బ్రాహ్మణత్వమును దెలుపువట్టా) యనిపిలుచుచు నాకారణముచే దానిని ద్వేషింప మొదలుపెట్టిరి. కానియించుకబాగుగా విషయమునుదఱచి చూచిన క్రైస్తవ బోధకుల వ్రాతలనయినం దిన్నగ్రహించుకొనరయిరి. కానపాశ్చాత్యుల యభిప్రాయములంగూడసాధ్యమగు నంతవఱకు నుందిచ్చుచు నీవిషయముంగూర్చి మనవారు వ్రాసియుంచిన యంశములనింక వ్రాసెదను.

### దీనియందు రహస్యము కలదా?

దీనిరహస్యముంగూర్చి "అబ్బేదూబోయి" యను ఫ్రెంచిమిషనరీ యిట్లువ్రాయుచున్నాఁడు— "It is composed of three strands of cotton, each strand formed by nine threads... The number three, adopted, and so to say consecrated, in this and in many other instances, is evidently used in an allegorical sense" (ఒక్కొక్క దానియందు తొమ్మిదేసిపోచలుగల మూడుకార్పాస సూత్రము లిందుఁగలవు. త్రిసంఖ్యందీసికొని యిందును నితర విషయములందువలెనే, పవిత్రీకరించి యుండుటచే నిందు రహస్యార్థ ముండుటస్పష్టము) దూబోయి చెప్పినట్లుగా నిందువేదాంతార్థము కలదని జీర్ణయజ్ఞోపవీతమునుదీసి నూతనయజ్ఞోపవీతమును ధరించునపుడు స్మరింపవలసిన మంత్రమువలనను దెలియవచ్చుచున్నది. అది యెది

యున "పవిత్రవంతం యదిజేనాజాతంతం వేదాంతవేద్యం పర బ్రహ్మమూర్తీనాం ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచశుభ్రం జీర్ణో పవీతం విసృజామి తేజః" అనుచున్నదియైయున్నది. ఇందు జన్నిదము వేదాంతవేద్యమని విస్పష్టముగాఁ దెలుపంబడి యున్నది. మఱియుదీనిని బ్రహ్మసూత్రమనుట చేతనే యిందువేదాంత రహస్యముకలదని బాగుగాఁ దెలియవచ్చుచున్నది.

ఇందలి వేదాంతార్థమేమి?

దీనింగూర్చి బహుప్రకారములఁ దెలుపఁబడి యున్నది. "డూబోయి" "I am rather inclined to believe that it refers to the three principal divinities of India— Brahma, Vistnu, and Siva."(ఇది హిందూదేశము నందలి త్రిమూర్తులగు బ్రహ్మ విష్ణు మహేశ్వరులనే బోధించు నని నేనుతలంచెదను) అని వ్రాసియున్నాఁడు. ఇదిసత్యము. ఈ మూఁడు సూత్రములనుగలపి ముడివేసి దానికి బ్రహ్మగ్రంధి యని పేరుంచుటచే నీమూఁపురునొక్కటియని తెలుపుచున్నది. సత్వరజస్తమో గుణప్రధానమయిన సృష్టి స్థిత్యంతముల ను గలిగించుబ్రహ్మమును త్రివిధముగా మనవారు గ్రహించియున్నారు. క్రైస్తవులును తండ్రి (విష్ణువు) కొడుకు (బ్రహ్మ) పరిశుద్ధాత్మ (శివుఁడు) అని భగవంతుని త్రివిధముగా గ్రహించుచున్నారు.

ఇట్లునాగరికతగల మతములందన్నిటియందును త్రివిధముగాభగవంతునిగ్రహించుటకలదు. బ్రహ్మసామాజికులును

బ్రహ్మవిష్ణు మహేశ్వర సంజ్ఞలచేఁ బిలువఁబడుచున్న సృష్టికర్త (బ్రహ్మ) స్థితికర్త (విష్ణువు) లయకర్త (మహేశ్వరుఁడు) అని వేఱువేఱు వ్యాపారములతోఁగూడిన వేఱువేఱు పేరుల తోఁ బిలుచుచునే యున్నారు. ఈమూఁడు వ్యాపారములొక్క బ్రహ్మమునుండియే వచ్చుచున్నవను రహస్యము తెలుపునది యజ్ఞోపవీతమయి యున్నది. కావుననేపరబ్రహ్మో పనిషత్తున జన్నిదముంగూర్చి యిట్లు వ్రాయఁబడియున్నది. "ఆద్యస్తరైకత్వమన మధ్యేత్రిధావృత్య బ్రహ్మవిష్ణు మహేశ్వరత్వమను సన్ధాయాద్యంతమేకీకృత్య చిద్గ్రన్థావద్వైత గ్రంథిం కృత్వానాభ్యాది బ్రహ్మబిల ప్రమాణం పృథక్పృథ క్ప్రవృత్తిక శక్తి తత్వసంబంధం త్రిగుణోపేతం త్రిమూర్తిగుణలక్షితమప్యేకత్వమాపాద్యవామాంగ సాదిదక్షిణ కట్యన్తంవిభావాద్య న్త గ్రహసమ్మేళ మేకం జ్ఞాత్వా" అని తెలుపఁబడియున్నది. అభ్యంతర సూత్రముయొక్కయు బహిస్సూత్రముయొక్కయును గూడ రహస్యమిది కావున సృష్టిస్థిత్యంతములను గలిగించుచున్న భగవంతుఁడొక్కఁడేయనియు నాతనినుండియే సర్వమును బయలువెడలుచున్న దనియుఁ దెలుపుచున్నది జన్నిదము యయున్నది.

ఇంకను బైబ్రహ్మోపనిషత్తులోఁ "పృథక్పృథక్ప్రవృత్తిక శక్తి తత్వసంబంధం త్రిగుణోపేతం" అని వ్రాయఁబడి యున్నదానినిబట్టి జన్నిదమునందుఁగల యిరువదియేడుపోచల రహస్యమును బాగుగా బోధలోనికి వచ్చుచున్నది. ఈవిషయముం

గూర్చి సీతారామాంజనేయసంవాద టీకలోనిట్లువ్రాయఁబడియున్నది.

"మలినసత్వప్రధానయగు మూలప్రకృతి తనత్రిగుణములచేత తొలుత త్రిశక్తులుగ దోఁచినవెనుక ఆత్రిగుణపరస్పరసమ్మిశ్రనమువలన నవవిధములయి పిదప ఆ నవవిధాన్యోన్యసమ్మిశ్రనముచేత సప్తవింశతివిధములై తెల్లనివస్త్రమునచిత్రములు కల్పితములయినట్లు శుద్ధపరబ్రహ్మమందు పైఁజెప్పఁబడిన యిరువదియేడు భేదములుఁగల సృష్టి గలయట్లుగఁ గనఁబడెను. మఱి పరపురుషుఁడు యీ యిరువదియేడు భేదములుఁగల సృష్టికి కారణమయిన ప్రకృతిమయమగు గాయత్రి మూఁడుపాదములును భూర్భువస్సువ యను వ్యాహృతిత్రయముతోడ ఇరువదియేడక్షరములును గలదని చెప్పి దానిని ద్విజాతులైన బ్రహ్మక్షత్రియ వైశ్యులకు తారతమ్యతచేత నుపాస్యముగా నిర్ణయించెను. మఱి గాయత్రికి మూరురూపమగు యజ్ఞోపవీతమును మూఁడు సూత్రములు గలది. అందొక్క సూత్రమునకు మూఁడేసి అంతరసూత్రములు గలవు. ఆయాంతర సూత్రములయందొక్కొక్కటికి మూఁడుమూఁడు పోగులుగలవు గాన మూఁడు పెద్దపోగులు గల ఆయజ్ఞోపవీతము ఇరువది ఏడుగలదయ్యెను. అతంతువులే ఇరువది ఏడు భేదములుగల జగత్తు. అజగద్రూపమగు యజ్ఞోపవీతమునే గాయత్రియని ద్విజాతులు ధరించి పరబ్రహ్మముద్దేశించి సర్వకర్మముల చేయవలయు."

ఇది కైవల్యనవనీతమందును గాన్పించుచున్నది. సీతా రామాంజనేయ సంవాదతాత్పర్య కారులును కైవల్యనవ నీతకారులు గలసియే ఈ విషయమును వ్రాసిరని తోఁచు చున్నది.

ఇంకను ఈజన్నిదముంగూర్చి అబ్బేడూబోయిపుస్తకము ను బ్రచురించిన బొంబాయిపుదొరవారిట్లు వ్రాసియున్నారు.

"The triple card is thus explained by one authority: It symbolizes the body, speech, and mined, It symbolizes the control of each; and therefore when the knots are tied in it, it means that the man who wear the thread has gained control over body, speech and mind" (ఒకప్రమాణగ్రంథమున యజ్ఞోపవీతముంగూ ర్చి యిట్లు వ్రాయఁబడియున్నది. అయ్యది మనోవాక్కాయ ములప్రతిమయయి యున్నది. అయ్యది యామూటిని వశవ రచుకొనుటను బోధించును కాన ముళ్ళు వేయఁబడినప్పుడు దానినిధరించిన వాఁడామనోవాక్కాయములమూటిని దనవ శమున నుంచుకొనినాడని తెలుపును)

ఇంకను యజ్ఞోపవీతముంగూర్చి మోనియరు విలియమ్సు దొరవారు తమ "Religious thought & Life in India" అనుగ్రంథములో నిట్లువ్రాయించి యున్నారు.

"If we inquire a little closely into the nature of the sacred symbol supposed to be capable of effecting so vast a transformation in human beings' codnition, we find that now as formerly, it consists of three slender cotton

threads--*white in colour to typifypurity*, and tied together in one spot by a sacred knot of peculiar construction (called *brahma-granthi*) each of the three threds also consisting of three fixed threads tightly twisted into one"

అనువాక్యములలో జన్నిదము పవిత్రతను దెలుపును అని వ్రాయంబడియున్నది. ఇదిసత్యము. జన్నిదముపవిత్రతను దెలుపును, గావుననే దీనికి "పవిత్రము" అనుపేరేవచ్చినది యజ్ఞోపవీతమునకుఁ ' పవిత్ర ' మనుపేరుగలదనుటకు—పవిత్రం=An instrument for cleansing or purifying. Such as a sieve or strainer &c. 2. Two blades of kusa grass used at sacrifices in purifying & sprinkling ghee. 3. A ring of kusa grass worn on the fourth finger on certain religious occasions. 4. *The sacred thread worn by members of the first three casts of the Hindus.*"

అను నిఘంటు వాక్యములు సాక్ష్యమిచ్చుచున్నవి. "యజ్ఞోపవీతం పరమంపవిత్ర"మ్మనికూడఁ దెలుపఁబడియున్నది.

పై వానినన్నిటినిబట్టి చూడఁగా యజ్ఞోపవీతము పవిత్రతతోడను, మనోవాక్కాయముల నియమము అనఁగా త్రికరణ శుద్ధిగాను సంచరించుచు త్రిగుణాత్మకమైన ప్రపంచమున కీశ్వరుఁ డొక్కఁడేయను తలంపుగలిగియుండు ననుటను దెలుపు ప్రతిమ యజ్ఞోపవీతమై యున్నది. దీనిం దాల్చువారు పవిత్రులై త్రికరణశుద్ధిగలిగి "ఏకంసత్" అనినమ్మువారుగా నుండవలెను. దీనికిఘనత యీవిధముగా వచ్చినది.

పవిత్రమను నామమును బట్టియే యింగ్లీషులో "Sacred thread" అను పేరు కలిగినది.

### యజ్ఞోపవీతకాలము.

ఈయజ్ఞోపవీత మనాదిగా మనపూర్వులచే ధరింపఁ బడుచున్నది. వేదములనాడును మనపెద్దలు దీనిని ధరించుట కలదు. మనుజుఁడాదిని (వేదములనాఁడు) వాయ్వాదిభూతముల ను గొలిచెడి వాఁడనియుఁ గ్రమక్రమముగా నుపనిషత్తుల నాటికి ఆవాయ్వాదిభూతము లీశ్వరుఁడు కాఁడనియు వీనిక న్నిటికి నీశ్వరుఁ డొక్కఁడు కలఁడను తలంపును ఆతఁడొక్క రుఁడను తలంపునుగలిగినవనియుఁ గొందఱు చెప్పుచున్నారు. వాయ్వాదులనే దైవముగా వేదములు తెలుపుట లేదనియు వానియందధిష్ఠించి యున్న పరాత్పరునకా వాయ్వాదిసంజ్ఞల నే వేదఋషులు కలిగించిరనియు మఱికొందఱు చెప్పుచున్నా రు. ఎట్లయిన యజ్ఞోపవీతమును ధరించునపుడు పఠింపఁ బడు మంత్రమునందు "ప్రజాపతేర్యత్సహజం" మ్మని తెలుపఁబడి యున్నట్లుగా నియ్యది యనాదిదే యైనపక్షమున నుపనిషదా దుల మతమును మాత్రమేకలిగి యుండక వేదమతమును గూడఁ గలిగియున్నదాయందు లేని సదియును గలదు.

### —నవతంతు రహస్యము—

"ప్రథమస్తంతురోంకారో। ద్వితీయోగ్నిః। తృతీయోనాగ దైవత్యః। చతుర్థోవాయుదేవతాకః। పంచమః పితృదేవత్యః

షష్ఠః ప్రాజాపత్యః। సప్తమో విష్ణుదైవత్యః। అష్టమస్సార్వ్యః। సర్వ దైవత్యో నవమః" అని సూత్రము లందు వ్రాయఁబడినది.

ఈవిధముగా జన్నిదమునందు వేదమతము, ఉపనిషన్మతముపురాణమతమునుగూడఁ గాన్పించుచుండుటచే నియ్యది మిక్కిలి పురాతనమైనదనియు పవిత్రమైనదనియు వేదవేదాంత రహస్యోపేతమైనదనియు సన్నియమమును దెలుపు యోగ్యమైన సూత్రమనియు బాగుగాఁ దెలియవచ్చుచున్నది.

కాఁబట్టియిట్టి పవిత్రమును ధరించుట నొక ఘనతగా నెంచికొనుట యుచితముగానే యున్నది.

"Brahmins, and all the other castes which have the right to wear this cord, prize it more highly and are certainly more proud of it than are many Europeans who by noble birth or great deeds possess the right to wear the *cordon* of the knightly orders."

అని దూబోయి వ్రాసియున్నాఁడు. ఉత్తమవంశంబునఁ బుట్టినవారలు తమయుత్తమ వంశత్వమును దెలుపు సూత్రము దేహమునందుఁ దాల్చుట దానినిఘనతగా నెంచికొనుటయు పశ్చిమదేశములందును గలదని దీనివలనఁ దెలియవచ్చుచున్నది. పశ్చిమ దేశములందు నుత్తమవంశమునఁ బుట్టిన మాత్రముననే ఘనతనుదెలుపుజన్నిదమును (Cordon) ధరించుట కధికారముండఁగా నదిఘనతకాఁగా నీదేశమునందు మాత్రమేలకాదు.

పైదానినంతను బట్టి జాతిభేదమును బాటించుటకై యజ్ఞోపవీతము పుట్టియుండలేదనియు నయ్యది యోగ్యముగా దైవముఖమును జూచి ప్రవర్తింపవలెనను జ్ఞాపకము జేయుపవిత్ర సూత్రమనియు నిట్టి సూత్రముల ధరించు నాచారము నాగరికులందంతటను గలదనియుఁ దెలియ వచ్చినదిగదా. ఇఁక దీనిని జాతిభేదమును దెలుపు చిహ్నముగాఁ దలంచి తీసిపారవేయుటయం దెంతవివేకముండఁగలదో బుద్ధిమంతు లూహింతురుగాక.

యజ్ఞోపవీతమును దీసివేసినంతన జాతి వైషమ్యముపోవునా? పైబంధమును ద్రుటిలోతీసివేయవచ్చునుగాని యంతమాత్రమున మనసునందలి బంధముపోవునా? ఈబహిస్సూత్రమును దాల్చుట బాహ్యాడంబరమగుచో నంతస్సూత్రమును ద్రెంపకయే బహిస్సూత్రమును ద్రెంచుట మాత్రము వట్టి బాహ్యాడంబరము కాదా. మహర్షియని పిలువంబడిన దేవేంద్రనాథ ఠాకురుగారినిగూర్చి ‘మనోరమ’ యందిట్లు వ్రాయఁబడి యున్నది. “దేవేంద్రనాథుఁడు యజ్ఞోపవీతము దీసి పారవైచి మతాంతరులతో భోజనాదికములు చేయుచుండెను కాని స్త్రీలను సభలకుఁ దోడ్కొనివచ్చుట యితరవర్ణములతో సంబంధబాంధవ్యములు జేసికొనుట మొదలగు కొన్ని కార్యముల కిష్టపడఁడయ్యె” ఈదేవేంద్రనాథుఁడు హిందూమతమును విడచి బ్రహ్మసమాజమతమునవలంబించెను. ఈయన యొక్క యోగ్యతనుబట్టి యీయన

కు మహర్షియని బిరుదమునిచ్చి బ్రాహ్మసామాజికులు తమకధ్యక్షునిగాఁ జేసికొనిరి. విశేషమైన వివేకము విశేషమైనధర్మబుద్ధిగలిగి మహర్షి యనిపించుకొనిన యీబ్రాహ్మసామాజికాధ్యక్షుఁడు కూడ యజ్ఞోపవీతరహస్యము తెలియక భ్రమపడి దానిని జాతిని దెలుపునదిగా గ్రహించి తీసివేయుటలో మాత్రము తనశూరత్వము చూపకలిగనేకాని వర్ణాంతరులతో సంబంధ బాంధవ్యములు కలుపుకొనుట కిష్టపడలేకపోయెను. అనఁగా బహిస్సూత్రమును దీసిపారవైచెనేకాని యంతస్సూత్రమును దీసిపారవేయలేకపోయెను. ఇఁకక్రోధదేవతకు బలులై తాఁబట్టిన కుందేటికి మూఁడేకాళ్ళను మనుజులు పైనుండివచ్చిన ప్రోత్సాహమును బోరును బడలేక యతిబలవంతముమీఁద దేహముపై నొకమూలఁబడి చివుకుచున్న జన్నిదపుపోచల నూడదీసిపారవైచి నంతన లాభముండఁ గలదా? అస్మద్దేశీయులారా, యివి వట్టి యాడంబరములుచుండి ?

మనస్సుపరిపక్వమై సర్వభూతము నాత్మవత్తుగాగ్రహించునిక్కమగు నాత్మజ్ఞానికి జాతిభేద ముండదుగాని తక్కిన వారికెల్లరకుండితీరును. అట్టిసాధువు లీపైపైయాడంబరములను జేయరు. బ్రాహ్మణుఁడు, యజ్ఞోపవీతియు, హిందువునైన రామకృష్ణపరమహంస కదజాతి మాలవాని గుడిసెకడకుఁబోయి వానిముంగిలినూడ్చి వానికుపచారములఁజేసి వాని దాసత్వము నపేక్షించినాడు. ఇదని golden deed అనికా

ని Heroic deed అనిగాని జను లనుకొనవలెనను తలంపాత నికి లేనేలేదు. ఈపనిచేసినంతన గర్వించి నాచేసినదిమూగగ దర్శకమగుగాక యనినుడువలేదు. జన్నిదమును దీసిపార వైచినను నుదరమునింపుకొను పనియందుమాత్రము తమ తోడి మిత్రులయెడమాత్రము తమసర్వసమత్వమును దెలిపి న దేవేంద్రనాథాదులు చేసినపనియే యుత్తమమో జన్నిద మునుదీసివేయక కడజాతివానికి దాస్యముచేసిన రామకృష్ణ పరమహంసదే యుత్తమకార్యమో లోకము గ్రహించును గాక సోదరులారానిజముగా మీరులోకహితమునుకోరునెడల బాహ్యాడంబరములను మానుఁడు. సాధు హృదయులు కం డు. మూఢలోకముయొక్క పొగడ్తనభిలషింపకుఁడు. సువి మర్శనముల నాలింపుఁడు.

# శ్రీశంకర భగవత్పాదులవారు.

శ్లో॥ "తమోబ్ధివిహరిమునిస్ఫురిత సుధాఝరీమాధురీ ధు రీణభణితాధరీ కృతఫణా ధరాధీశితుః। శివంకర సుశంకరా భిధజగద్గురోః పాయతో యశోహృదయశోధకం కలయితం నమోహ్యహం॥"

బోధకులలో నెల్ల బోధకాగ్రణియు వక్తలలో నెల్ల వక్తృశిఖామణియు కవులలోనెల్ల కవిగ్రామణియు విమర్శకులలోనెల్ల విమర్శకరత్నమును మతోద్ధారకులలోనెల్ల మతోద్ధారకశేఖరుండును యతీంద్రులలోనెల్ల పరమయతీంద్రుండును నగు శ్రీమచ్ఛంకర భగవత్పాద పూజ్యులవారి విమలజయంతిచేనీతరిపవిత్రముచేయఁబడియున్నది గాననాశంకరావతార మూర్తియొక్క పూజ్య చారిత్రముంగూర్చి యొకింత ముచ్చటించుకొందము.

భాష్యకారుల వారి పావనచారిత్రముంగూర్చి ముచ్చటించుటకు ముందు ఆయన యవతార కాలము నాటికి మతాచారములవిషయమయి మనదేశ మెట్లున్నదో యించుక చర్చింపవలసియున్నది. లోకములో ధర్మ పంకిలయామైనపుడెల్ల దివ్యపురుషులుదయించి తత్కాలానుకూలముగ ధర్మసంరక్షణ మొనరించుచుందురుగాన శ్రీభగవత్పాదులనాటికిధర్మస్థితి యెట్లున్నదో విచారించుట ప్రథమకర్తవ్యమైనది.

శ్రీశంకర విద్యాతీర్థులవారి నాటికి బౌద్ధమత ముచ్చస్థితి నుండిమరలిదారుణవైరాగ్యమునుబోధించిబోధించిపద్దు దాటివ్యాపారశూన్యత, దుష్కార్యదూష్యతలోనగు ననర్థములకు మూలమై చెడుస్థితిలోనికి వచ్చుటచే దానిదుర్ణయమును నివారించుటకై కుమారిలభట్టుమండనమిశ్రులోఁదు మొదఁగువారు బయలువెడలి వైరాగ్యమూలమైన సన్న్యాసమును నిరసించివైచి గృహస్థాశ్రమము ప్రధానముచేసి కేవలకర్మ

రతులై జ్ఞానమార్గావరోధన మొనరించి కర్మమార్గమును
మాత్రమే తెరచియుంచిరి. బౌద్ధుల జ్ఞానమార్గము మితిమీఱి
హద్దుదాటుటచే స్త్రీలు పురుషులు సంసారములఁ ద్యజించి
వైరాగ్యనటనమును బూని తుదకెందునకును గాక చెడుట,
చేతులు కాళ్ళు నోరు కట్టివేసికొని వ్యర్థాగా నెందునకును
కొఱగాని విరాగులతిశయించుటయున్నగు ననర్థములు కలుగు
టచే నివియన్నియు జ్ఞానమార్గము మూలముగా వచ్చినవని
భ్రమసి కుమారిలభట్టాదులు వైరాగ్యశత్రువులై జ్ఞానమార్గ
ము నిరోధించి కేవల కర్మమార్గరతులై తామునటించి లో
కమును నటింపఁజేయఁజొచ్చిరి. కాని వీరిమూలముగా నొక
యనర్థము తొలఁగి యింకనొక యనర్థము వాటిల్లినది. వీరివై
రాగ్యనిరసనార్థమై కేవల కర్మకాండమును బూర్తిగా
నమలుపఁజొచ్చుటచే జ్ఞానశూన్యమై మూఢ కర్మాచరణమునం
దు లోకము ప్రవేశింపఁ జొచ్చినది. లోకోద్ధరణమునకు
మూలసాధనమైన జ్ఞానవైరాగ్యములనొక్కరు (బౌద్ధులు) వి
పరీతస్థితిలోనికిఁ దెచ్చి కీడుమూడించియుండఁగా నింకనొకరు
(కుమారిలభట్టాదులు) దాని నివారణమునకై వానినణఁచి
వేసి యనర్థమునుబుట్టించిరి. ఈరీతిగా నుభయులవలననుగూ
డ జ్ఞానవైరాగ్యములు చెడుస్థితికి దేఁబడి యుండుటచేఁ ద
దుద్ధరణార్థమై శ్రీశంకర భగవత్పాదుల వారవతరించిరి. ఉ
త్తమజ్ఞానవైరాగ్యముల నిలువఁబెట్టుటయే వీరి ముఖ్యోద్దే
శ్యము. వీరికాలమువాటికి బౌద్ధమతము చాల క్షీణస్థితినం

ధినది. కుమారిలమతముచ్ఛస్థితి యందున్నది. కాననే వీరికి బౌద్ధులతోఁ గంటె కుమారిలశిష్యులతో వాదమెక్కుడైనది.

శ్రీజగద్గురువుల చారిత్రమును మనము వ్రాయుటకుఁ గలయాధారములు (1) మాధవాచార్య, ఆనందగిరి, చిద్విలాసాదులచే వ్రాయఁబడిన శంకరవిజయములు ముఖ్యములు. (2) పరమతస్థులచే వ్రాయఁబడిన మాధ్వవిజయము మణిమంజరి మొదలగునవి మధ్యమములు (3) తరువాతివి, విల్సను మాక్సుమూలరు టిలాంగు మొదలగు నాధునికులు వ్రాసినవి. మొదటివి భక్తితోఁ గూడుకొనినవి రెండవవి ద్వేషముతోఁ గూడుకొనినవి. మూఁడవవినవీనములు.

## భగవత్పాదులవారి కాలము.

ఈకాలమెప్పుడు ? భగవత్పాదులవారెప్పుడు ధర్మ సంస్థాపనవిషయమై యవతరించిరి. అనునదితరువాత విచారింపవలసియున్నది ఆచార్యులవారి కాలము విషయమై భిన్నాభిప్రాయములు కలవుగాని వీరు క్రీస్తుశకము 788 సంవత్సరమున జననమొందిరని పలువురు తలంచుచున్నారు. వీరు సూత్రభాష్యములో మగధదేశ పరిపాలకుఁడును బౌద్ధప్రభువునగు పూర్ణవర్మను పేర్కొనియుండుటచే జగద్గురువులవారు 6 వ శతాబ్దమందలివారని టిలాంగుగారు దృఢముగా వాదించియున్నారు. ఆచార్యులవారు చైత్రశుద్ధ దశమినాఁడు జననమొందినట్లు వాడుకకలదు.

### స్థానము.

ఆచార్యులవారిజన్మస్థానము మళయాళదేశములోని "కాలటి" యను గ్రామమని కొందఱును (మణిమంజరి) చిదంబరమని కొందఱును (ఆనందగిరి) వ్రాసి యున్నారు. కాని యొక్క ఆనందగిరి మాత్రమే చిదంబరమును జెప్పియుండుటచే కాలటి యేవీరి జన్మస్థానమని పలువురు బుద్ధిమంతులు తలంచుచున్నారు.

### కులము.

షణ్మత స్థాపకులైన యాచార్య పాదులవారు నంబూరి బ్రాహ్మణులు హిమవత్పర్వత ప్రాంతములందు ఆచార్యులవారిచే ప్రతిష్ఠింపఁబడిన బదరీనారాయణాలయమునవిప్పటికిని అర్చకులు దక్షిణదేశమునుండి వచ్చునంబూరిబ్రాహ్మణులగుటచే గురువర్యులు నంబూరి బ్రాహ్మణులే యై యున్నారనివివేకులెల్లరు తలంచుచున్నారు.

### వంశాదికము.

ఆచార్యులవారి తల్లి శ్రీసతిదేవి. తండ్రి విద్యాధిరాజ బిరుదాంకితుండగు శివగురుఁడు. గురువుగోవింద పాదాచార్యులు. పరమగురువు (గురునిగురువు) గౌడపాదాచార్యులు. ఆచార్యులవారు తమభాష్యములతో గురుభక్తిచాలచూపియున్నారు. పితృభక్తియును వీరికిమెండు.

ఆచార్యుల వారిజన్మమునుగూర్చి యొకవింత కథకలదు. లోకములో మహాపురుషుల చారిత్రము లన్నియు వింతలతో

నిండియుండుట కలదు. అట్లనే జగద్గురువులవారి విషయము ననునొకవింతకథ కలదు. భక్తులతమకుగల భక్తిపారవశ్యతచేదమపూజ్యగురుని దివ్యమహిమ కలవానినిగాఁదెలుపుటకై లోకసామాన్య జన్మకలవానినిగాఁజెప్పకజన్మలయందు విశేషముచూపుటకలదు. దానినాధారముచేసికొని ప్రతిపక్షులునిందించుటయు వాడుకయైయున్నది. క్రీస్తు కన్యకకుఁ బుట్టినట్టుగా బైబిలులోఁ దెలుపఁబడియున్నది. కన్యపురుషసంసర్గలేనిదిగాన నట్టికన్యకు పుట్టినవాఁడు దేవతాంశకలవాఁడనిభక్తులతాత్పర్యము. భక్తిలేనివారు దానినిమఱియొకవిధమునఁ దీసికొనియున్నారు. శ్రీశంకరుని విషయమునను భగవదంశచెప్పుటకై భక్తులాతఁడు భర్తలేని కొమ్మకు (విధవకు) దేవప్రసాదమువలన జనించెనని చెప్పిరి. దానినాధారముజేసికొని విరోధులు సతీదేవిని నిందించిరి. కాలటి గ్రామమునందుఁ గొందఱు యువతీమణులు దేవతా దర్శనార్థమై శివాలయమునకుఁ బోవుచుండఁగా కాలవితంతువైన భగవత్పాదులవారితల్లియును వారితోఁగూడఁబోయి వారు సంతానార్థమై శివునిప్రార్థింపఁగా నీసతియును వారివలెనే వైశాకోశమునకై ప్రార్థించినదనియు నందుపై శంకరుఁడనుగ్రహించి యామెకు దనదివ్యమహిమచే నాచార్యులవారు కలుగునట్లనుగ్రహించెననియు నొకకథకలదు. ఇది మూఢభక్తిచేతనో పరమశత్రువులచేనో కల్పింపఁబడినకథ. శంకరవిజయములందెచ్చటను ఈకథ ఈఁబడియుండలేదు. సరిక

డా శ్రీమదాచార్యులవారితండ్రియగుశివగురుండుజీవించియుం
డఁగనే యాచార్యులవా రవతరించినట్లు చెప్పఁబడియున్నది.
ఆచార్యులవారు గోవిందపాదాచార్యులవారితోడ విద్యచదు
వుటకై వారిదర్శనమునకు వెళ్ళినప్పుడు గోవిందపాదులు నీవె
వ్వరిబిడ్డవనియడుగఁగాఁ "కేరళబ్రాహ్మణుండగు శివగురుని
పుత్రుండను. నాతండ్రిబాల్యమునందుననే కాలధర్మమునొం
దెను. నేనునాతల్లిచేఁబెంపఁబడితిని" అనిచెప్పినట్లు చిద్విలాస
విరచిత శంకర విజయమునందును. సుస్పష్టముగా వ్రాయఁ
బడి యున్నది. శ్రీ మాధవ విద్యారణ్యకృత శంకర విజ
యము నందును వైకథలేకపోవుటయు కాక శంకరుల వార
వతరించు నప్పటికి శివ గురుఁడు బాగుగా నున్నట్లె తెలుపఁ
బడి యున్నది. "శ్లో॥ దృష్ట్వా సుతం శివగురు శ్శివవారితా
శా మగ్న్యపి శక్తి మనుసృత్య జలేన్య మాంక్షీత్ । వ్య
గ్రాణయ ద్భుమాధనం వసుధాంచ గాశ్చ జన్మోక్త కర్మ
విధయేద్విజపుంగవేభ్యః" అను శ్లోకమున శివగురుండు పు
త్రుఁడు పుట్టినప్పుడు పుత్రోత్సవము జేసినట్లు తెలుపఁబడి
యున్నది. కావున శంకర భగవత్పాదులవారు వితంతువున
కుఁ బుట్టినట్లు చెప్పుకథనమ్మనవాక్యమైనదికాదు. ఆచార్యుల
వారు పుట్టి నిషేధింపఁబడిన సన్న్యాసమును బాల్యముననే
స్వీకరించుటచేతఁ గొందఱును గురువర్యులు బోధించిన య
ద్వైత మతమునందు ద్వేషము వహించిన మాధ్వాదులు
గొందఱు ద్వేషించి నిందకొఱకై యీయసంగత కథను గ

ల్పించిరేకాని వేఱుకాదు. వితంతుపుత్రకే శ్రీ శంకరులవారు పుట్టియుండినయెడల ఆవిషయము శంకర విజయములందుఁ దెలుపఁబడియే యుండును. అట్లుపుట్టుట యొకమహాత్తుగానీ గ్రంథములందు వర్ణింపఁ బడియుండునుగాని యట్లు లేదు. జగద్గురువులవారి బాల్యమునందే శివగురుండు గతించుటచే దల్లియొద్దనే పెరిగిన వీరింగూర్చి యాకథ విరోధులచేఁ గల్పింపఁబడినది.

ఆచార్యులవారిమాత మృతినొందినప్పుడు బంధువు లెవ్వరునువచ్చిసాయము చేయలేద నువిషయమొకటి పైగాథతోఁ గలుపఁబడు చున్నది. ఇదియుచితముకాదు. స్మృతులందుఁ గలినిషిద్ధమని తెలుపఁబడినసన్న్యాసమును స్వాములవారు స్వీకరించుటచే బంధువులు మొదలయినవారు ద్వేషించిరిగాని యామెదుర్మార్గప్రవర్తనము కలదియగుటచేఁ గాదు. అట్టిదుర్మార్గప్రవర్తనమే యామెయందున్న యెడల భగవత్పాదపూజ్యులామె యందపరిమితమైన భక్తివిశ్వాసములు చూపియుండకుందురు. ఆచార్యులవారు తల్లిగారియందుఁ జూపినభక్తికి మితిలేదు. సన్న్యాసముఁను స్వీకరించి యుండియును గూడ స్వాములవారు తల్లిగారి కుపచారముచేసి యామెకు దహనాది సంస్కారములు జేసియుండిరి. ఇంటిదొడ్డిలో దహన సంస్కారములుజేయుట నంబూరి బ్రాహ్మణులందు నాచారమై యున్నది. ఇదియెట్లు వచ్చినదో చెప్పఁ జాలము. ఆచార్యులవారు తమతల్లిగారి దహన సంస్కారము నింటి

ద్రావిడులోఁ జేయుటచేత ఈయాచారము నంబూరిబ్రాహ్మణులందఱి యందును వచ్చినదనుట వెఱ్ఱిమాట. నంబూరి బ్రాహ్మణులందు నీయాచారముండుటచే నాచార్యులవారు తల్లిగారి దహన సంస్కారమును జేసియుందురుగాని యాచార్యులవారట్లు చేసియుండుటచే నాకులమువారి యందీయాచారము పుట్టియుండదు. ఆచార్యులవారి బంధువు లెల్లరువానిద్వేషింతురుగాని పూజించియుండరుగదా. ఇఁక వారిననుసరించి యీయాచారము పుట్టుటయెట్లు? శాపవశముననినదానినిప్పుడు మనము నమ్మముకదా. కావున నీకథ లెల్లనువిరోధులచేఁ గల్పింపఁబడినవి. మనమాధ్వసోదరులు విరచించిన మణిమంజర్యాదులవలన నాచార్యులవారియందు వారెంత వృథా ద్వేషము నూనిరో బాగుగాఁ దెలియఁగలదు. శంకరవిజయాదులవలన చౌలాది సంస్కారము లనుగూడ తండ్రిగారే చేసినట్లు కాన్పించుచున్నది.

శంకరవిజయములను బట్టి భాష్యకారులవారి తాతతండ్రులు విద్యాధిరాజ బిరుదాంకితులుగాఁ గాన్పించుచుండుటచేతను ఆచార్యులవారి జన్మదినమున శివగురుండు విశేషముగా భూదాన గోదానధనదానాదికము పుత్రోత్సవము గాఁ బంచిపెట్టినట్లు వర్ణింపఁబడియుండుటచే మంచి స్థితిగల విద్వత్కుటుంబమున గురువరు లవతరించిరని తెలియవచ్చుచున్నది. ఈకుటుంబమునకు శివుఁడిష్టదైవతము. అందు మూ

లఘుత్వతఁగూడఁ గొందఱాచార్యుల వారియందు ఘనద్వేష మును వహించి వీరిని పరిపరివిధముల నిందించి యున్నారు.

## విద్యాస్వీకారాదికము.

"శంకరాచార్యులవారు మిక్కిలి సూక్ష్మబుద్ధిగలవారై వేదములను, ఉపనిషత్తులను, శాస్త్రములను, అధ్యయనము జేసి యత్యల్ప కాలములోనే వానియందు సంపూర్ణ పాండిత్యమును సంపాదించిరి" అనివిరోధికోటిలోని వారుకూడ వ్రాసికొనియున్నారు. వీరిగురువులు గోవింద పాదాచార్యుల ని యిదివఱకే వ్రాసి యున్నాను. ఆచార్యులవారి పండ్రెండ వయేట తండ్రిగారు లోకాంతరగతులైరి. వీరికిప్పటికె విద్యల యందు మంచిప్రవేశము కలిగినది. ఆచార్యులవారిది స్థితిగతులుగల మంచివిద్వద్వంశమగుటను వీరువిశేషముగా సూక్ష్మబుద్ధిగలిగి బాల్యమునందే విశేషపాండిత్యము సంపాదించిన వారగుటను పలువురు దమతమ పిల్లల నాచార్యుల వారికి వివాహము జేయుటకై ప్రయత్నించిరి. తల్లిగారును తమపుత్రునకు వివాహము జేయుటకై యుత్సాహ పడుచుండఁగా నాచార్యులవారు తాము గృహస్థాశ్రమమును స్వీకరింపమనియు సన్న్యాసమునుస్వీకరించి విరతివనితాసంగము దితులమగుదు మనియుఁ దల్లిగారితోఁజెప్పిరి. ఆచార్యులవారి వాక్యములు తల్లిగారికిఁ జాల విచారమును గలిగించినవి. ఆమహా సాధ్వి మనుగడకే పుత్రుఁడొక్కఁడే యాధారము.

భర్త పరలోకగతుఁడాయె. కుటుంబముస్థితిగతులుగలది పుత్రుఁడు మంచివిద్యావంతుడు ఇట్టిస్థితులో బాలుఁడైన తనపుత్రుఁడువివాహమాడి కుటుంబరక్షణము జేయవలయునను కోరికయాసతీమణికుండుటసహజము. అందుమూలముచే తల్లిగారుపుత్రుఁడాశ్రమాంతరస్వీకారమును జేయుటకంగీకరింపలేదు. తల్లిగారినిబహువిధముల ప్రార్థించుచు నామెయంగీకారమునకై యాచార్యపాదు లెదురుచూచుచుండిరి. ఇంతలో నొకప్పుడు జననియును బుత్రుండు నొకనీటిపట్టునకు స్నానార్థమై పోయియుండఁగా నాచార్యులవారిని మొసలి పట్టుకొనినది. ఆయాపత్సమయమునఁ దల్లిగారినిఆతురసన్న్యాసము తీసికొనుటకైన నంగీకరింపుమని ప్రార్థించిరి. వారియంగీకారమును బొందిరనికొందఱును తల్లియుఁబుత్రుండును నొకనది దాటుచుండఁగా హటాత్తుగా ఆనదిపొంగినదనియు ఆప్పుడాచార్యులవారు తల్లింగని తాముసన్న్యసించుట కంగీకరించినయెడల నిద్దఱమును బ్రతుకఁగలమనియు లేకున్న నిద్దఱమును పరలోక ప్రాప్తినందుదుమనియుఁ జెప్పి అతిబలవంతముమీఁద నామె యనుజ్ఞను పడసిరనియు నొక కథ కలదు. ఎట్లయిననేమి అతిబలవంతముమీఁద తల్లిగా రనుజ్ఞయిచ్చిరని తెలియవచ్చుచున్నది. మఱియును నాచార్యులవారి వివాహార్థమై బందుగు లెల్ల తమతమ పిల్లల నిచ్చుటకై ప్రయత్నించుటకూడ యతీంద్ర జన్మంగూర్చి విపరీతమేదియును లేదనియు యతివర్యుల సన్న్యాసస్వీకారము వలన బం

ధువులెవ్వరు ద్వేషించియుండలేదనియుఁ దెలియఁజేయుచున్నది. తల్లిగారుపుత్రుని సన్న్యాసాశ్రమస్వీకారమున కంగీకరించినప్పుడు తమకుత్తరక్రియలాచార్యులవారే జరుపునట్లొడంబఱచుకొనెను. యతీంద్రులు సన్న్యాసమును స్వీకరించుటసన్న్యాసియైయుండియు మరల తల్లిగారి మరణానంతరమునవారె యుత్తరక్రియల జరపుట బంధువులందు ద్వేషమునుబుట్టించినది.

ఇట్లు సన్న్యాసమును స్వీకరించి మాతృ వందనము చేసి యీబాల యతివర్యులు గోవింద తీర్థులవారి కడకు విద్యాశాంతి చేయుటకై చనిరి. గోవింద తీర్థులకడకుఁబోయి యాయనపాదపద్మములకు మ్రొక్కఁగా నీవెవ్వఁడవని గోవిందపాదులు ప్రశ్నచేసిరి. అందుపై గురువర్యా నేను అగ్నిని కాను. వాయువునుగాను, భూమినిగాను, ఈభూతములలోనేదియునుగాను ఈసమస్తప్రపంచాంతర్యామియైనయాపరమాత్మను అనిసమాధానము చెప్పెనట. విద్యనేర్చుకొనుటకుఁ బూర్వమే యింతవివేకమును జూపుట సంభవింపదుగాన నీసంభాషణము జరిగియుండదని కొందఱు తలంచుచున్నారు. కాని యట్లుతలంచుట యుచితముకాదు. ఆచార్యులవారు మొదటినుండియు నఖండమహిమమును జూపుచునేయున్నారు. బాల్యమునందే విశేషవిద్యల స్వీకరించి బాల్యమునందే బంధువులెల్లరు ద్వేషించుచుండినను తల్లివలదనుచుండినను లౌకిక మోహములనెల్ల త్రుంచివైచి యసిధారావ్రతమైన

సన్న్యాసమునుస్వీకరించిరి. ఇట్టివారిమనస్సు మొదటినుండి యీ విశేషపరిణతిగలదని చెప్పుటకెవ్వరుజంకుదురు? గోవిందతీర్థులవారికడకు నామకముగా శాంతిచేయుటకై చనిరేకాని యద్వైతసిద్ధియంతకుఁ బూర్వమేయైనదికదా. మొన్నమొన్న మనకన్నులయెదుట విశేష మహిమనుజూపిన రామకృష్ణపరమహంసకుఁ బరమాద్వైతబోధ నెవరుచేసిరి? అతఁడు చదువురానివాఁడుగదా! ఆధ్యాత్మికజ్ఞానము బహుజన్మతపః ఫలముగానుండునుగాని యొక్కట నెవరో చదువుకొనిన వచ్చునదికాదు. అధ్యాత్మవిద్య మిక్కిలి కష్టమైనదను మాట నిజము. అది యేపూర్వజన్మతపః ఫలముచేతనో కొందఱు మహాత్ములకొరులుచెప్పకయే కలుగుటయును నిక్కము. అందుమూలముచేతనే యిట్టివాని దివ్యమహిమకలవారని లోకరహస్యవేత్తలు చెప్పుదురు. కాన నద్వైతాచార్యులగు శంకరజగద్గురువులు గోవిందయతీంద్రులకడకుఁ బోవునపుడే యద్వైతసిద్ధికలవారని చెప్పుట కెంతయుజంకఁబనిలేదు.

*

# అభేదానందస్వామి-వేదాంతము.

---

ఎన్నిక గన్న రామకృష్ణమతస్థులగు వివేకానందస్వాములవారు అమెరికా దేశమునందుఁ గలజనముల హృదయక్షేత్రముల యుక్తిహాలచే బాగుగా దున్ని స్నేహరసములు చల్లి గొలిపి వేదాంత రహస్యబీజముల బాగుగ నాటినసంగతి యందఱు నెఱింగియున్న విషయమే కదా. వారియనంతరమున తమకృషిని ఫలవంతము చేయుటకై ఏతన్మతస్థులగు అభేదానందస్వాములవారు అమెరికాదేశమునకుం జనియచట బహుశ్లాఘనీయముగాఁ గృషిచేసి వివేకానందస్వాములవారి యుద్యమము ఫలవంతమగునట్లు చేసియున్నారు. ఈయభేదానందస్వాములవారు వేదాంతవిద్యయందు స్తుతనీయమైన పరిపూర్ణ ప్రవేశము కలవారు. మృదుమధురవాగ్లహరిలో సభ్యుల నోలలాడింపఁ గల ఘనప్రజ్ఞకలవారు. వీరియమూల్యోపన్యాసములను వినుటకాదేశస్థులు చాల అభిలషింతురు. వీరిమూలముగా వేదాంతశాస్త్రమున కృషిచేయుసభలు అమెరికాదేశములోఁ జాలస్థాపింపఁబడినవి. ఆదేశస్థులకు వేదాంతమునం దభిరుచి క్రమక్రమాభివృద్ధి నందుచున్నది. ఇట్లు పూజనీయముగా జీవయాత్రజరుపుచున్న యీస్వాములవారలిప్పుడు మరలమనదేశమునకు వచ్చియున్నారు. వీరిని మనవారును బహువిధముల గౌర

పించి మార్గమధ్యమునం దచటనచట పెద్దసభలఁ గావించుచు న్నారు. వీరిప్పుడు చెన్నపురికి వేంచేసియుండిరి. అచట గడచి నసోమవారమున (16-7-06) చెన్నపురిలో నొక్క గొప్ప సభ కావింపఁబడినది. సభాభవనమును 3000 జనులలంక రించిరి. నాడు శ్రీస్వాములవారు—

వేదాంతముయొక్క సమస్త భువన సమాదరణీయత ను గురించి బహుసరసముగా నుచ్చటించిరి. వారియుప న్యాససారము సీక్రిందనిచ్చుచున్నారము.

హిందువులు సమస్తముకంటెను, మతమును అధ్యాత్మ విద్యను నెక్కుడు ఘనముగా నాదరింతురనుట నాకత్యానం దమును గూర్చుచున్నది హిందువులమైన మనకు రాజకా ర్యములును సంఘసంస్కారకార్యములును రెండవపక్షము లోనివియై యున్నవికాని యధ్యాత్మ విద్యమనకు ప్రాణమై యున్నది. ఎప్పుడుమనమధ్యాత్మ విద్యను విడుతుమో యు ప్పుడమనము గతించినవారమగుదుము. ఏమన, మనశక్తి యంతయును నాత్మతత్వమునంద యిమిడియున్నది. అనాది నుండి యిప్పటివఱకును మనధనము బ్రతుకు మనసర్వస్వ ము నధ్యాత్మ విద్యయందు నిలచియున్నవి. కానిరాజకా ర్యతంత్రములయందుగాని సంఘసంస్కార కార్యములం దుఁగాని లేవు. సత్యఋషులైన మనపూర్వులనుండి మన ముపొందిన విత్తమగుమతమును నధ్యాత్మవిద్యయు విశ్వా దరణీయములై యున్నవి. ఇది ఎల్లప్పుడును నిత్యసత్య

ములును నధ్యాత్మతత్త్వములు ననుదృఢదుర్గముల నాశ్రయముగాఁ గలదియై యున్నదిగాని దుర్బలమైన యిసుకనేల వంటి విధివిధానముల నాధారముచేసికొని యుండలేదు. ఈ విధముగా దృఢమయిన యాశ్రమమునందిన మనమతాధ్యాత్మవిద్యలు మొదటినుండియు నెన్నెన్నియాతంకములు కలిగినను వానినిలక్ష్యపెట్టక జయించుకొని వచ్చుచున్నవి. మన పెద్దలవలన మనమార్జించుకొనినమతము శాస్త్రీయమును, ఆసియాఖండమునందును, యూరపుఖండము నందును, గల బహుజాతుల నెట్లయిన నేమి నాగరికస్థితిలోనికిఁ దెచ్చినవి. మొదట హిందూదేశమునందు ఘనమైన యధ్యాత్మతత్త్వములు పుట్టి తూర్పున చీనాదేశమువఱకును పశ్చిమమున నలగ్జాండ్రియావఱకును వ్యాపించినవి. క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము బహుశతాబ్దముల క్రిందనే మనవేదాంత మతబోధకులు సత్యధర్మముల బోధించుటకై బహుదూర దేశములకుఁ గూడఁ జనియించిరి. సత్యబోధకై వారెన్నఁడుననస్త్రశస్త్రములను మందుగుండుసామానులను దీసికొనిపోయియుండలేదు. వారేచటికేగినను దయాక్షమాదులను ప్రేమాదులను గలిగించిరి. వారుసంపాదించినకీర్తి యట్టిది. మామతము తల్లినిబిడ్డను ఆలును మగనివిడఁదీయుటకునుకలహములకునుకొట్లాటకును మూలమైనదికాదనియు నెమ్మది సచ్చింత ప్రేమసౌహార్దత మొదలగు నుత్తమగుణములకు మూలమైనదని యిప్పుడు మనము బహిరంగముగానిలచి చాటవచ్చును. మన

ము నిలచినందులకే ఈవర్తమానకపు దినములలోను ఈప్రవృత్తిప్రధానపు దినములలోను గూడ మనము లోకమునకుఁజూపునది యిదియే.

వేదము దేనిని బోధించునో తెలిసికొనుటకుఁ బూర్వము వేదశబ్దార్థమును మనము తెలిసికొనవలెను. వేదశబ్దార్థము జ్ఞానము. వేదశబ్దము "విద్" అను సంస్కృత ధాతువు నుండి పుట్టినది. దానికిఁ దెలిసికొనుట యని యర్థము. వేదశబ్దము విద్ జ్ఞానే యను ధాతువు నుండి పుట్టినదిగా వున వేదాంతమనఁగా జ్ఞానావధియని యర్థము. అజ్ఞానమెట్టిది దానినిఁ దెలిసికొనుట యెట్లుఅనునవి వేదాంతముయొక్క ముఖ్యోద్దేశములు. జ్ఞానముయొక్క అంతమనఁగా ప్రకృతినిపున మింద్రియమూలముగాఁ దెలిసికొనవలసిన దానిపరమార్థమని యర్థము. ఈబాహ్యప్రపంచమంతయు దృశ్యాదృశ్యమైయున్న విశ్వములో సగపాలు. ఇఁకనొక సగపాలు కలదు. అదివిషయముకాని విషయముకాదు. దానిమూలముగానే మనమీ బాహ్యప్రపంచమును జూచిగ్రహించుకొనుచున్నాము. బాహ్యప్రపంచము వట్టివిషయము మాత్రమేయైయున్నది. ఈబాహ్యాభ్యంతర ప్రపంచములను రెంటిని నేకీభవింపఁ జేసినప్పుడ మనకు దివ్యజ్ఞానము కలుగును. అదియేనిత్య జ్ఞానము. అజ్ఞానమెచ్చట నున్నది ? ఈప్రపంచముకంటె భిన్నముగానున్నదా ? మనదేహములకంటె వతిరిక్తమైయున్నదా ? లేదు. అదివిశ్వమునం దంతటను నిండి

యున్నది. దానికావలనుగలదు. అదిఅంతటనుగలదు. మనజీవులందుఁగలదు. ఆదివ్యజ్ఞాన జ్యోతియొక్క యాభాసములే మనజీవులు. ఈప్రపంచము యొక్క యాద్యంతములా దివ్యజ్ఞానమే. ఆదివ్యజ్ఞానమునే కొందఱు మూర్తిగా భావించియీశ్వరుఁడందురు. అప్పుడుఈశ్వరుఁడు సర్వజ్ఞుఁడందురు కాని సర్వజ్ఞత్వ యీశ్వరత్వములు విడఁదీయుటకు వీలులేనివి. అతఁడు నిత్యత్వసర్వజ్ఞత్వములనుండి విడఁదీయ వీలులేనివాఁడు కావుననే వేదాంతమాతనిని "సత్యం జ్ఞానమనంతంబ్రహ్మ" అనిచెప్పుచున్నది. బ్రహ్మమునకు నామరూపములులేవు. వేదములీ ప్రపంచమునకు నాబ్రహ్మమే మూలమనిచెప్పుచున్నవి.

## శ్రీకృష్ణభగవానులవారు.

శ్రీకృష్ణభగవానులవారిని గూర్చి ముచ్చటించుటకుముందుభగవదవతారములనుగూర్చికొంత వ్రాయవలసియున్నది.

### అవతారములు.

లోకములోఁ దలిదండ్రులు తమపిల్లల యభీష్టముగాఁగ్రిందవిడచి పైనుండి కాముకనిపెట్టిచూచుచు బుడుతలు చి

క్కులలోఁ దగులుకొనక స్వేచ్ఛగా సంచరించుచున్నంతకా
లమును దాముతటస్థులైయుండి యాయర్భకులు తామం వి
డఁదీసికొనలేని చిక్కులలోఁ దగులుకొను స్థితికివచ్చినప్పుడు
తారు (తలిదండ్రులు) తక్షణమచటికి వచ్చి పుత్త్రకుల చి
క్కుల విడఁదీసి మరల వారిని స్వేచ్ఛగాఁ గ్రీడించుటకు వి
డచి తామం మరలి చనురీతిని లోకపితయగు భగవంతుఁ
డును దనసంతతులగు ప్రజల లోకంబున స్వేచ్ఛగాఁ గ్రీడిం
పఁవిడచియుండు నీకించిద్జ్ఞులు చేయు వ్యాపారములఁ బరికిం
చిచూచుచు వీరలు సామర్థ్యము చాలమిచేఁ జిక్కులలోఁ
బడిపోవుతఱిని అనఁగా ధర్మ మడుగంటి యధర్మమం ప్రబ
లుసమయమందు సాధువుల నడుగఁ ద్రొక్కి దుష్టులు
వ్యాపించు కాలమం దందునాయాచిక్కులఁదొలఁగించి లో
కమందుయథాస్థితియుండుంచుటకై భగవంతుఁడు లోకమంద
వతరించునని పెద్దలు చెప్పుదురు. శ్రీకృష్ణులవారు భగవద్గీత
లలోనిట్లు చెప్పియున్నారు. "శ్లో. పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచదుష్కృతాం। ధర్మసంస్థాపనార్థాయ సంభవా
మియుగేయుగే॥" (సాధువులనురక్షించుటకు ధర్మసంస్థాపన
ముచేయుటకు నేనుప్రతియుగమందును అవతరింతును.) ధ
ర్మసంస్థాపనార్థమై భగవంతుఁడుభూమిపై నవతరింప నేల
సర్వశక్తుఁడైన పరాత్పరుఁడు భూమిపై నవతరింపకయే ప్ర
జల యిక్కట్టులను మాన్పఁజాలఁడా! వేఱుగ యవతార మెం
త నేల? యనికొంద ఱడుగవత్తురు. సర్వశక్తుఁడైనభగవం

తుఁడుపైనుండి కాపాడుచున్నప్పుడు ప్రజలకుఁ జిక్కులే కలుగఁగూడదుగదా యిఁక చిక్కులెట్లు ప్రపంచములో గలుగుచున్నవనిన వీరేమిచెప్పఁగలరు.? లోకములోఁ బ్రజలు తామువిడదీసికొనఁజాలని చిక్కులలోఁ దగులు కొనుటయు నప్పుడు జిక్కులనెల్ల విడఁదీయఁగల మహాత్ముఁ డొక్కరుండు జనించి బహుజన సంఘములు విడఁదీయలేని చిక్కులనెల్లఁ దాను విడఁదీసి ప్రజల సుఖస్థితియం దుంచుట యును బుద్ధిమంతులందఱు నంగీకరింపఁదగినదియేకదా.

"No thoughtful student of the past records of man," says Archbishop Trench, "can refuse to ackuowledge that through all its history there has run the hope of a redemption from the evil which oppresses it; and as little can deny that this hope has continually attached itself to some single man. The help that is coming to the world, it has seen incorporated in a person. The generations of men, weak and helpless in themselves, have evermore been looking after One in whom they may find all they seek for vainly in themselves and in those around them."

అనువాక్యములో "ట్రెంచి" యను మతబోధకుఁడు పైఁజెప్పఁబడురీతినే చెప్పియున్నాఁడు. ఈవిధముగానే మారాజమహేంద్రవర బ్రహ్మసమాజకులును జిక్కులు నాలుఁగు మూలలనుండియుఁ దగులుకొనినప్పుడు వానినుండి మరలుటకు మనుష్యశక్తిచాలదనియు నట్టితఱి దైవ సాహాయ్యము

త్యవసరమనియుఁ దలంచు స్థితియందే యున్నారు. ఆపట్టణ రాజమునంగల నవనాగరికా గ్రగణ్యుల గ్రంథముల నుండి యెట్టివాక్యరత్నముల వేనవేలఁ జూవవచ్చును.

మఱియు క్రిస్టియనుకాలేజి మాగజైను (The Christian College Magazine) లో నిట్లు వ్రాయఁబడియున్నది.

"Creation and incarnation are by no means irreconcil able ideas. When God creates, he acquires existence in the objects. He creates, so that the natural universe, in a lower sense, and man in a far higher sense, become the temple of God. And if God thus becomes incanate in humanity, it follows that, where the creation of man reaches its climax, as in the case of Christ, there also must God's incarnation in man reach its climax. The crowd of divine-human ideals which the mythologies of the world have furnished, testify to this conception;......e still, the deep craving has been there—the desire to see a *humanised* God."

సృష్టియును అవతారమును నొకదానికొకటి సందర్భములేనివి కావు. భగవంతుఁడు సృజించునప్పుడు సృష్టపదార్థములలో నాతని యునికి కలిగియేయున్నది. కావున సామాన్యప్రపంచమునందు స్వల్పముగను మనుజునందు విశేషముగను దేవుని నిలయము లేయగుట తటస్థించును. ఈవిధముగా భగవంతుఁడు మానవజాతిలోని కవతరించి నప్పుడు క్రీస్తు [కృష్ణుఁడు] మొదలగువారియందు మానవత్వము పూ

తిఁ రైయెనచో నచ్చోట దేవుని యవతారమును బూర్తి కావ లెను. ప్రతిజాతివారును దమ పురాణగాథలలో దేవాంశాసంభూతులైన మానవులచారిత్రములుగలిగియుండుటచే దేవుఁడు లోకములో నవతారమెత్తుననుటకుం జాలినంత ప్రబలసాక్ష్యము కలుగుచున్నది. ప్రతిమానవుని హృదయము నందును మానుషాకృతి నందిన భగవంతుని బొంద వలెనను కోరిక కలుగుచుండును) ఈ "క్రిస్టియను కాలేజిమాగజైను" లోఁ దెల్పఁబడినరీతిగా మానవుఁడు దేవుని సజాతీయమైన మానవాకృతిలోఁ జూడఁ దలంచు చుండును గావున నేయవతారముల నమ్మమని బీరములు పలికిన బ్రాహ్మసామాజికులందుఁగూడ దదకీనమ్మకము కలిగినది. తుదికాలమున కేశవచంద్రసేనులవారు తామవతార మూర్తులమని చెప్పకొనఁజొచ్చిరి. వారిశిష్యులును వారిని బూజింపఁ జొచ్చిరి. ఎంతదూరమో పోవుట ఎందుకు మన రాజమహేంద్రవరమునందే కృష్ణాద్యవతారముల పూజలో భాగముపంచుకొనఁదగిన యవతారమూర్తులు సంఘసంస్కర్తల దృష్టిలో బయలు వెడలిరి. వీరినామమునందే గొప్ప విశేషమున్నట్లు శ్రీయుత్. వెంకటరత్నం నాయుడు ఎమ్. ఏ. గారంతటివారు చెప్పినట్లువినవచ్చుచున్నది. కావునమానవ కోటియెప్పుడును దేవసహాయతను దదవతారమూర్తిని గనఁగోరుచుండుననుటకింతయు సందియము లేదు.

# శ్రీకృష్ణమూర్తి.

ఈశ్రావణమాసము శ్రీకృష్ణపరమాత్మయొక్క పావనజన్మ దివసంబుచేఁ బవిత్రీకరింపఁబడి యుండుటచేత నాయవతార మూర్తియొక్క పూతచారిత్రముం గూర్చి యొక్కింత ఈ వత్సరముసఁగూడ ముచ్చటించుకొందము.

క్రిందటిసంవత్సరమున భగవదవతారములం గూర్చి ఈ సందర్భములో ముచ్చటించుకొనియుంటిమి కదా. ఇప్పుడు తదవతారమూర్తి యొక్క చారిత్రాంశములం గూర్చి చర్చించుకొందము.

కొందఱు క్రైస్తవాదులు శ్రీకృష్ణభగవానులు కేవల కల్పిత పురుషులనియు, విశేషించి యాతని చారిత్రము క్రీస్తు చారిత్రమునుండి గ్రహింపఁబడినదనియు నుడువను వ్రాయను గూడ సాహసించుచుండుటచేతఁ గూడ నీవిషయమిప్పు డవసరమైయున్నది.

ఈ పూర్ణావతారమూర్తియొక్క దివ్యచరిత్ర మన దేశమునం దెప్పటినుండి యెంత యెట్లు వాడుకలోనున్నదో ముందు కనుగొనవలసి యున్నది. ఇందులకై యాతని చారిత్ర ముంగూర్చి విశేషముగా ముచ్చటించుచున్న భారత భాగవతములను విడచి యితర సాధనములఁ జూచుకొందము. ఈ

విషయములో ధీరేంద్రనాథపాలుగారు హూణభాషలో నువరించిన "శ్రీకృష్ణుఁడు అతని జీవితమును బోధయును" (Srikrishna His life & Teachings) అను నుత్తమ ప్రౌఢగ్రంథము చాలసాయ మొనర్పఁగలదుగాన దానిని ప్రధానాధారము చేసికొని ముచ్చటింతము.

## గ్రంథదృష్టాంతము.

### 7 వ శతాబ్దములో.

క్రీస్తుశక మేడవ శతాబ్దమున "వాసవదత్త" యనుసంస్కృతకావ్యము సుబంధునిచే వ్రాయఁబడినదని యిప్పటి బుద్ధిమంతు లెల్లరు తలంచుచున్నారు. ఆయుత్తమకావ్యములో "శ్రీకృష్ణఇవ యశోదానందవర్ధనః" అని శ్రీకృష్ణవృత్తాంత మీఁబడినది.

### 6 వ శతాబ్దములో.

కాళిదాసు క్రీస్తుశకము 4, 6 శతాబ్దముల నడిమికాలము వాఁడందురు. ఈమహాకవి తననలోదయములో శ్రీకృష్ణ నిట్లు వర్ణించియున్నాఁడు.

"శ్లో॥ హృదయ సదాయాదవతః పాపాటవ్యాదురా సదా
యాదావతః । అరి సముదాయాదవతస్త్రి జగన్మాగా
నస్త్రరేణదాయాదవతః॥"

ఈనలోదయము కొందఱి మతముచే కాళిదాసకృతము గాకున్నది. కాన కాళిదాసకృతమని యందఱిచేతను అంగి

కరింపఁబడుచున్న మేఘసందేశమునుండి యొక యుదాహారణము నిత్తము.

"రత్నచ్ఛాయావ్యతికర ఇవ ప్రేక్ష్యమేతత్పురస్తాత్ । వల్మీకాగ్రాత్ప్రభవతిధనుః ఖండమాఖండలస్య। యేనశ్యామంవపురతితరాం కాంతిమాపత్స్యతేతే బర్హేణేవస్ఫురితరుచినా గోపవేషస్యవిష్ణోః"

క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 2 వ శతాబ్దములో

పాణిని వ్యాకరణమునకు మహాభాష్యమును చేసిన పతంజలి క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 2 శతాబ్దము నాటివాఁడందురు. ఈ భాష్యకారులవారి భాష్యములో కృష్ణుని ప్రశంస మిట్లు చేయఁబడియున్నది.

"హేతుమతిచ,, (3-1-26) అను పాణిని సూత్రము యొక్క భాష్యములో "కంసవధమాచష్టే కంసంఘాతయతి" అనియు "షష్ఠ్యమ్యధికరణేచ" (2-3-36) అను సూత్ర భాష్యములో:—"అసాధుర్మాతులేకృష్ణః" అనియును నుదాహారణములీఁబడియున్నవి.

క్రీస్తుపుట్టుటకు పూర్వము 3 వ శతాబ్దమున.

"లలితవిస్తరము" అను బౌద్ధమత గ్రంథములో 11 అధ్యాయములో శ్రీకృష్ణులవారి పేరుగ్గడింపఁబడియున్నది. ఈ గ్రంథము క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 3 వ శతాబ్దము నాటిదని పాశ్చాత్యులు వ్రాయుచున్నారు.

క్రీస్తుపుట్టుటకుఁబూర్వము 12,13వ శతాబ్దములలో.

పాణిన్యాచార్యులవారు క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 12, 13 శతాబ్దముల నాటివారని యందఱు నంగీకరించుచున్నారు. ఈమహర్షి తనవ్యాకరణములో:—

"వాసుదేవార్జునాభ్యాంవుణ్" (4-3-98)

అని వాసుదేవార్జునులపేరు నెత్తియున్నాఁడు.

పురాణములలో.

భాగవతముకాక విష్ణుపురాణమునందును, బ్రహ్మ పురాణమునందును, బ్రహ్మకైవర్తము నందును, స్కాందము నందును, వామనము నందును, కూర్మ పురాణము నందును, గూడఁగృష్ణుని పూజనీయచారిత్రము తెలుపఁబడి యున్నది. వీనిలో, విష్ణు, బ్రహ్మ బ్రహ్మకైవర్తములయందు విపులముగా నీఁబడియున్నది.

శ్రుతులలో.

ఛాందోగ్యోపనిషత్తులో "కృష్ణాయ దేవకీపుత్రాయ" అని విస్పష్టముగాఁ దెలుపఁబడియున్నది.

తైత్తిరీయమునందు "నారాయణాయ విద్మహేవాసుదేవాయ ధీమహితన్నో విష్ణుః ప్రచోదయాత్" అనిచక్కఁగా దెలుపఁబడియున్నది.

ఇంతియకాక అరణ్యకములందుఁ గూడ శ్రీకృష్ణుని పేరు కాన్పించుచున్నది.

వీనియం దన్నిటియందును గూడ శ్రీకృష్ణుఁడు పూజనీయుఁడుగను విశేషించి యవతారమూర్తిగను వర్ణింపఁబడి

నాఁడుగాని సామాన్యుఁడుగా వర్ణింపఁబడి యుండలేదు. కొందఱు బాగుగా నాలోచించి చూడక ఛాందోగ్యములో "దేవకీపుత్రుఁడైన కృష్ణుఁడు" అని మాత్రము తెలుపఁబడి యుండుటచే నప్పటికింకను అవతారమూర్తిగా భావింపఁబడుట లేదని సాహసించి వ్రాసియున్నారు. ఇది యసంగతము. తైత్తిరీయములో "నారాయణా యవిద్మహే వాసుదేవాయ ధీమహి" అని వాసుదేవుఁడు నారాయణుఁడైనట్లుగా లెస్సగా వ్రాయఁబడియే యున్నదిగదా. ఇఁక సందేహమున కవకాశమెక్కడిది?

అయినను ఇతర దేశస్థుల గ్రంథములలో నీవిషయ మెటున్నదో విచారింతము.

### ఇతరగ్రంథ దృష్టాంతము.

"గ్రీసు" దేశస్థుఁడగు "మెగాస్తెనెసు" అనునతఁడు క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 4 వ శతాబ్దమందు మనహిందూదేశము వచ్చినాఁడు. ఈతఁడు మనదేశమును గూర్చి కొంతగ్రంథము వ్రాసియుంచినాఁడు. ఈతఁడు మనదేశమందలి యొక్క దైవతమును గూర్చి ముచ్చటించి యున్నాఁడు. ఆవర్ణనమునుబట్టి యాదైవతము తప్పక కృష్ణుఁడు కావలెనని పాశ్చాత్యులు చెప్పుచున్నారు.

ఇంతయేల గ్రీకుదేశస్థుల పురాతనగ్రంథములందుఁ గూడ కృష్ణుఁడు వర్ణింపఁబడి యున్నాఁడు. విద్వద్వరులగు

బాలగంగాధర తిలకుల మతమునుబట్టి గ్రీకు వారికిని మన కును జాలసంబంధము కలదుగదా.

గ్రీకుభాషలోని పురాతన గ్రంథములలో అపొల్లో (Apollo అనుపదము గాన్పించుచున్నది. దీనినిగూర్చి "ఇండియా ఇన్ గ్రీసు ఆర్ ట్రూత్ ఇన్ మైథాలజీ" ("India in Greece or Truth in Mythology") అను గ్రంథరాజములో నిట్లు వ్రాయబడి యున్నది.

"Another Scion of this royal stock has been demonstrated to be the deified chrishna of the *Lodiue*. men (Lacedaimon) whose name was also.

(A.) Balano-z Apollonos, or Apollo.

The name Apollonos is the Greek euphonic term of A Balono-ja * name of krishna,

(* derived from "Bala" Balarama and "anoja" younger brother.)

(దైవముగా భావింపబడు కృష్ణుడు ఈ రాజవంశము యొక్క మఱియొక శాఖగానున్నాడు. ఇతనికి ఆ "బలో నోజ్" అ "పల్లోను" లేక "అపొల్లో"అని నామాంతరము కలదు.

అ 'పొల్లొనోస్' అనునది కృష్ణుని పేరగు అ 'బలానొజ*' అనుదానిని గ్రీకులు ఉచ్చారణ సౌకర్యార్థమై మార్చుకొని న పదమైయున్నది. (*అ "బలానోజ్" అనునది "బలానుజ"

అనుదానినుండి పుట్టినది. బల=బలరామునియొక్క అనుజ=తమ్ముఁడు అని దీనియర్థము.)

శాసనప్రమాణము:— ఘూర్జర ప్రభువుల తామ్రశాసనములందును నాశికాత్య్రింబకము కడనున్న శిలాశాసనమందునుకూడ కృష్ణుని పేరుదాహరింపఁబడి యున్నది. ఈరీతి శాసనము లనేకములు కలవు. ఈరీతిగాఁ గ్రీస్తుపుట్టుటకుఁ బూర్వమే సర్వవిధముల నుప్రసిద్ధుఁడై యున్న కృష్ణుఁడు క్రీస్తుయొక్క చారిత్రమునుండి కల్పింపఁబడిన కల్పితపురుషుఁడని చెప్పుటకు బుద్ధిమంతులెవ్వరయిన సాహసింతురా ?

"That there is nothing mythological in this account of Crishna will be distinctly seen; for Crishna the son of Devaki is actually named in the Chandogya Upanishod, towards the close of the third chapter as having received instruction from Ghora, a descendant of Angiras."

(కృష్ణుని చారిత్రములో నసత్యమగునట్టి పురాణగాథలేదను సంగతిబాగుగాఁ దెలిసికొనవచ్చును. ఏమన దేవకీసుతుఁడైన కృష్ణుఁడు వాస్తవముగా ఛాందోగ్యోపనిషత్తులోఁ జేర్చఁబడి యున్నాఁడు. అతఁడు అంగిరముని వంశస్థుఁడగు ఘోరునికడ వేదాంతము నభ్యసించినట్లుగా మూఁడవఅధ్యాయములో తుదిని (17 వ ఖండములో) తెలుపఁబడియున్నది.) అని ఇండియా ఇగ్రీసు అనుగ్రంథములో వ్రాయఁబడియున్నది.

కాలము:—ఇఁక కృష్ణుని కాలముంగూర్చి చర్చించుకొందము. కృష్ణుఁడు ఛాందోగ్యోపనిషత్తులో నుదాహరింపఁబడియుండుటచే నప్పటికాతఁడు సుప్రసిద్ధుఁడైనట్లు విస్పష్టమగుచున్నదికదా. ఛాందోగ్యాద్యుపనిషత్తులు క్రీస్తుపుట్టుటకుఁ బూర్వ మేడవ శతాబ్దమునాటివని మాక్సుమూలరు దొరవారు మున్నగువారు వ్రాయుచున్నారు. కాఁబట్టి యప్పటికిఁ బ్రసిద్ధుఁడని నిరాక్షేపముగాఁ దెలియవచ్చుచున్నది. ఇంకను కృష్ణార్జునులు ఇద్దఱునుగూడ పాణిని వ్యాకరణములో నుదాహరింపఁబడి యున్నారు. పాణిన్యాచార్యులవారు క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 12, 13 శతాబ్దముల మధ్యకాలమువాఁడని "గోల్డుస్టకరు" అనుపాశ్చాత్య విద్వాంసుఁడు నిశ్శంకముగా ఋజువుచేసియున్నాఁడు. కాఁబట్టి కృష్ణార్జునుల చారిత్రమప్పటికిని సుప్రసిద్ధమని తెలియవచ్చుచున్నది. మఱియును మహాభారతములో కృష్ణార్జునులు ముఖ్యులుగా వర్ణింపఁబడియున్నారు. కథకంతకును ప్రధానులు. వారులేకున్న కథయేలేదు. కాన భారతములో వీరిటీవల చేర్పఁబడిరనుటకైతికాదు. ఈభారతము క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 15, 16 శతాబ్దముల వాటిదని విద్వద్వరులగు బాలగంగాధర తిలకులు మొదలగు ఘనమతులచే ఋజువుచేయఁబడియున్నది. ఈక్రిందికారణములచే భారతయుద్ధము క్రీస్తుపుట్టుటకు, బూర్వము 15 శతాబ్దము పైదని పండితవరులు తలంచుచున్నారు.

(1) విష్ణుపురాణములో పరీక్షిత్తుకాలము కలియుగాదిగ శాబ్దము 1200 అని తెలుపఁబడియున్నది. దీనినిబట్టి భారత యుద్ధకాలము క్రీ॥ పూ॥ 1900 అగుచున్నది.

(2) విష్ణుపురాణములో నందుఁడు చంద్రగుప్తునకు 100 ఏండ్లుపూర్వుఁడని తెలుపఁబడియున్నది. "అలెక్జాండరు" కాలమువాఁడైన చంద్రగుప్తుఁడు క్రీ॥ పూ॥ 315 సంవత్సర ములనాటి వాఁడగుట నిరాక్షేపము కావున నందుఁడు క్రీ॥ పూ॥ 415 నాటివాఁడగుచున్నాఁడు. విష్ణుపురాణమునుబట్టియె నందునికంటె యుధిష్ఠిరుఁడు 1000 సంవత్సరములు పూ ర్వుఁడగు చున్నాఁడు. దీనినిబట్టి యుధిష్ఠిరుఁడు క్రీ॥ పూ॥ 1415 వత్సరములనాటి వాఁడగుచున్నాఁడు. అనగా నించు మించుగా 15 వశతాబ్దమునాటి వాఁడగుచున్నాఁడు.

(3) భాగవతమునందును, వాయు పురాణము నందును, విష్ణుపురాణమునందును గూడ జ్యోతిష సిద్ధాంతరీతిగా యు ధిష్ఠిరుని కాలమీఁబడియున్నది. దీనినీఁబట్టి చూచిన నీకాలము క్రీ॥ పూ॥ 15, 6 శతాబ్దముల నాటిదగుచున్నది.

(4) భారతయుద్ధకాలము తెలిసికొనుట కింకొక మంచి యాధారము కలదు. భారతములో భీష్ముఁడు యుద్ధరంగ ములోఁ బడిపోయినతరువాత ఉత్తరాయణము వచ్చువఱకు ను జీవించి యున్నాఁడనియు మాఘమాసములో నుత్తరా యణము వచ్చినదనియు పిమ్మట దేహమును జాలించినాఁడ నియుఁ దెలుపఁబడియున్నది. ఇప్పుడుత్తరాయణము మాఘ

మాసములో వచ్చుటలేదు. పుష్యమాసములో వచ్చుచున్నది. ఈభేదమునుబట్టి జ్యోతిషసిద్ధాంతరీతిగా లెక్కచేసిచూచిన భీష్మనిర్యాణకాలము క్రీ॥ పూ॥ 16వ శతాబ్దముననైనదని బాలగంగాధరతిలకులు ధీరేంద్రనాథపాలుగారు మున్నగు విద్వాంసులు చెప్పుచున్నారు.

ఇట్టిశాస్త్రీయ కారణములనుబట్టి చూడఁగా శ్రీకృష్ణభగవానులవారు క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 16వ శతాబ్దము వారని తెలియవచ్చుచున్నది. దీనికితరవిషయములును దోడ్పడుచున్నవి.

## శ్రీకృష్ణుఁడు జారుఁడా?

"శ్లో॥ నూతనజలధరరుచయే। గోపవధూటీదుకూలచోరాయ। తస్మైకృష్ణాయనమస్సంసారమహీరుహస్య బీజాయ॥" ముక్తావళి.

యోగీశ్వరేశ్వరుఁడైన శ్రీకృష్ణపరమాత్మ హిందువుల కెల్లను బరమదైవముగనున్నాఁడు. సకలకళ్యాణ గుణపరిపూర్ణుండగు గోపాలుండు జారుఁడని యజ్ఞులగువారు భ్రమపడుచున్నారు. ఈదురూహ మొదట పరమతస్థులకును పర-

మతస్థులననుసరించుటయే పరమధర్మముగా నెంచు స్వమతస్థులకును కూడఁ గలిగినది కాని యిదినిర్మూలము. ప్రమాణగ్రంథములెల్ల నీవిషయమున నింతయు నవకాశమునిచ్చుటలేదు. కృష్ణచారిత్రమునుగూర్చి విష్ణుపురాణము, భారతము, హరివంశము, శ్రీమద్భాగవతమును ముఖ్యప్రమాణగ్రంథములుగా నున్నవి. వీనియందన్నిటియందును యశోదాకిశోరుని పూతచారిత్రము వివరముగాఁ దెలుపఁబడియున్నది. తక్కిన పురాణములందును ఈకథకలదుగాని వాని యందన్నిటియందును మిక్కిలిసంగ్రహముగాఁ దెలుపఁబడియున్నది. కాన వానితోఁ బ్రయోజనములేదు.

పైనుదాహరింపఁబడియున్న ప్రమాణగ్రంథములగు విష్ణుపురాణాదులను నిష్పక్షపాతబుద్ధితో బాగుగా నారసిచూచిన వివేకి యెవఁడును శ్రీకృష్ణుఁడు జారుఁడని చెప్పసాహసింపఁడు. ఇట్లు తలంచుటకు మూలగ్రంథములం దెచటను నాధారములేకుండినను మూఢభక్తులు తెలియకయును వృథాశ్రుతులు గిట్టకయును పరమాత్మయొక్క పరిపూర్ణావతారమయిన శ్రీకృష్ణపరబ్రహ్మమును జారత్వముచేసిన వానినిగాఁ దోఁపఁజేయుచున్నారు.

మూఢభక్తులు యదునందనుంగూర్చిచేయు " గోపికాజారాది" స్తోత్రములనుబట్టి యాతఁడు జారుఁడని పైవారు తలంచునట్టి వర్ణనము చేసినను వారి హృదయములందుమాత్రమాదురూహ యావంతయునులేదు. వారిహృదయము

లు వినిర్మలములే. కృష్ణుని చేతలు జారత్వదూషితములు నుతలంపే వారికి లేదు. గోపాలుఁడు దైవమనియు భక్తవత్సలుఁడుగాన గోపికలఁ బరిపాలించి నాఁడనియు నింద్రియవశగతుఁడు గాని దైవముచేయుకృత్యములెల్లనుబూతములేయనియు వారితలంపు. కావునదీనికంతగా విమర్శతోఁబనిలేదు. ఇఁకవృథాశత్రుత్వమును వహించిన మహాపురుషులన్ననో కృష్ణుని గోపికాజారాదినామములతోఁ బిలుచుటలోనెంతయోదురూహకలదు. కృష్ణుఁడు నీచమైన జారత్వమును జేసినాఁడని లోకమునకుఁ దోఁపఁజేయువలయునని వీరితలంపు. వీరునవనాగరికులు. పరమతాచారపరులు కావున నే స్వమతాచారములకుఁ బనిలు శ్రీకృష్ణపరమాత్మకు వృథాశత్రువులు నేఁడేకలుగలేదు. చిరకాలమునుండికలరు. అతనిజీవితకాలములోనే పలువురుకలరు. శిశుపాలజరాసంధాదులెల్ల తత్కాలమునందున్న కృష్ణుని గర్భశత్రువులు. కానియాకాలమునాటి గర్భశత్రువులకును నీకాలమునాటి యకారణ శత్రువులకును జాలవ్యత్యాసముకలదు. ఏమనవారెంతశత్రువులైనను శ్రీకృష్ణుని జారునిగా నిందింపలేకపోయినారు. ఇప్పటిశత్రువులకన్ననో నోటికడ్డులేదు. చేతికి హద్దులేదు. ఆ కాలపువైరులు కూడఁ గని పెట్టలేని జారత్వమునుగోవిందునందువీరు నేఁడు కనిపెట్టిరి! శ్రీకృష్ణునిసమకాలికశత్రువులను గూర్చి అనీబిసాంటుదొరసాని గారిట్లు వ్రాసియున్నారు:—

"Srikrishna had many bitter enemies during his life on earth, who assailed Him with unmeasured violence, and brought many charges against Him, but none accused Him of immoral relations with women. Shishupala is a striking instance of this. In his vehement tirade against Shrikrishna in which he ranges over His life "defaming and polluting,' he does not accuse Him of any crime of this kind. It is obvious that if His contemporaries condemned His relations with the Gopis, His enemies would have made this a chief and most effective charge against him."

(ఈభూమిపై శ్రీకృష్ణునకుఁ దనజీవితకాలములోనే పలువురు గర్భశత్రువులు గలరు. వారు లెక్కలేని దౌర్జన్యముతో నాతని నెదుర్కొని యాతనిపై ననేకదోషముల మోపిరి. కాని వారెవ్వరును కృష్ణునకు స్త్రీలతో నీతిబాహ్యమగు సంపర్కమున్నట్లు నింద మోపియుండలేదు. ఇందులకు శిశుపాలుఁడు ప్రబలనిదర్శనము. మర్యాదనష్టమును గలిగించుచు కలంకమును బొసఁగించుచు శ్రీకృష్ణునిపై నీతఁడు చాల దౌర్జన్యమును జూపియున్నాఁడు. ఆనిందలలో కృష్ణునందు జారత్వనింద మోపఁబడియుండలేదు. ఆకాలపు వారిలో శ్రీకృష్ణుఁడు స్త్రీలతోఁ గూడని సాంగత్యము కలిగియున్నాఁడనునింద యాతనియందున్న యెడల నాతని శత్రువులు దానిని పెద్దజేసి యొక గొప్ప దోషముగా నాతని నిదించియుందురనుట విస్పష్టము)

ఇట్లనే ధీరేంద్రనాథపాలుగారును దమ శ్రీకృష్ణచారిత్రమునందు వ్రాసియున్నారు.

మనపూర్వగ్రంథములందు (భాగవతమందు) శ్రీకృష్ణుడు జారుఁడని తెలుపు కథలనేకములువర్ణింపఁబడియుండఁగా శిశుపాలుఁడేల జారుఁడని నిందింపలేదనియు బిసెంటుదొరసానిగారు మున్నగు నాధునికులేలజారుఁడనలేదు అనియునడుగుటవలన నేమి ప్రయోజన మని కృష్ణుని యకారణశత్రువులడుగవచ్చును గాన సమాధానము చెప్పెదము.

భారతాదులను బట్టి చూచిన కృష్ణుఁడుజారుఁడని తెల్పుట కవకాశము లేనియట్లే బాగుగా విమర్శించి భాగవతాదులను బట్టి చూచినను ఆమహాయోగి యగు కృష్ణుఁడు జారుఁడుగాఁడని తెన్నగా బోధపడును. ఇటీవలిమూఢభక్తులు తమమూఢభక్తిని బట్టి కృష్ణుని చర్యల బిచ్చిగా వర్ణించినను వాని నాధారము జేసికొని మూఢస్థారులు తమమూఢత్వముచేఁ గృష్ణుని జారునిగా నిందించినను భాగవతాదిపురాణములు మాత్రమట్టి వర్ణనమును జేసియుండలేదు. భాగవతాదు లీవిషయములో మిక్కిలి మెలకువతోనే వ్రాయఁబడియున్నవి.

పరస్త్రీనిగూడినవాఁడు గదా జారుఁడనిపించుకొనును. అట్టిపరస్త్రీ సంగమమును కృష్ణుఁడు చేసినట్లుగా మనప్రమాణ గ్రంథములందు నేనియందును లేదు. కృష్ణుఁడు గోపికలతోఁగూడిరమించి నట్లుగా భాగవతమునఁ బలుతావుల వ

ర్ణింపఁబడి యుండఁగా నాతఁడు పరస్త్రీవర్జితుఁడని నీవెట్లు చెప్పగలవందువేని నిష్పక్షపాత బుద్ధితోఁ బాగుగా విమర్శించి చూచిన భాగవతమునందు గోపికలను గూర్చియును కృష్ణునిగూర్చియును వర్ణింపఁబడిన కథ లన్నియును భక్తులగు వారికి వేదాంతమును (జీవేశ్వర సంబంధమును) కథల మూలముగాఁ దెలుపుటకు వ్రాయఁబడినవే కాని వేఱుగాదని నిశ్శంకముగాఁ దెలియఁగలదు. ఈవిషయము వివేకమూర్తులగు వివేకానందస్వాముల వారిట్లు వ్రాసియున్నారు.

" People with ideas of sex, and of money, and of fame, dubbing up every minute in the heart daring to criticise and understand the love of the Gopies! That is the very essence of the Krishna incarnation. Even the Gita, the great philosophy itself does not compare with that madness for in the Gita the disciple is taught slowly how to walk towards the goal but here is the madness of enjoyment the drunkeness of love where diseiples and teachings and teachers and books and all these things have become one even the ideas of fear and God and heaven."

(కాంతాకనకవిషయ కలిగినసదా ఎద వానిజపించుకొను వారలా గోపికల ప్రేమానుబంధమును విమర్శించువారు! అయ్యది కృష్ణావతారముయొక్క ప్రధానాంశము. గొప్పవేదాంతశాస్త్రమగు భగవద్గీత కూడ నీగాఢప్రేమతోఁ బోల్చి చూచుటకుఁ దగదు. ఏమన గీతలలో శిష్యునకు యుక్తమా-

ర్గముం గూర్చినబోధ క్రమక్రమముగాఁ జేయఁబడి యున్నవి. ఇచ్చటనన్నో గాఢానుభవమే కలదు. ప్రేమాతిశయము వెలయుచున్నది. ఇట గురువు శిష్యుఁడు బోధశాస్త్రము అన్నియును ఏకీభవించి పోవుచున్నవి. భయము, భగవంతుఁడు స్వర్గమునను వివక్షయే యుండనేరదు.

కేవల మోహాంధకారనిమగ్నులయిన వారలు కృష్ణలీలలకామతంత్రములుగా భావింతురుగాక. కేవల మోహాంధకార నిమగ్నులై యుండియుఁ బైకివేదాంతులవలెఁ గాన్పించువారు కృష్ణలీలల నిందింతురుగాక. జ్ఞానులైనవారలువాని విజ్ఞానప్రదములగు బోధలుగా గ్రహించుచున్నారు. అదియెట్లన ఇట్లు:—

శత్రుపక్షమువారలు దూషించు కృష్ణలీలల వరుసగాఁదీసికొని వానివిశేషభావమును వ్యక్తపఱచెదను.

### గోపికావస్త్రాపహరణము.

1 మొదటిది గోపికావస్త్రాపహరణము. గోపికావస్త్రాపహరణము యొక్క వేదాంత భావముంగూర్చి యిది వఱకే పెద్దలు చాలగ్రంథములను వ్రాసియున్నారు. వానిలో శ్రీమద్భాగవతమునందే (శ్రీయుతులు కట్ల రామలింగశాస్త్రులవారిచేఁ బ్రకటింపఁబడిన దానియందు) యీఁబడియున్నదాని నిందుఁ బొందుపఱచుచున్నాను:—

“ మఱియు ఈవస్త్రాపహరణ ప్రకరణములోని పరమార్థమేమనఁగా, స్వాతిరిక్త వస్తువు కలదనెడి అజ్ఞానమున్నవ్వా

డు సిగ్గు మానము అరిషడ్వర్గములు కలిగియుండును. అప్పుడు వస్త్రాచ్ఛాదనము కావలయును, బహుజన్మ సుకృతము చేత లభించిన సద్గురూపదేశమువలన "శ్లో॥ మయ్యేవస కలంజాతం మయిసర్వంప్రతిష్ఠితంమయి సర్వం లయంయాతి తద్బ్రహ్మాద్వయమస్మ్యహం" అనే బ్రహ్మజ్ఞాన ముదయించినప్పుడు స్వాతిరిక్తబుద్ధి నశించుచున్నది. అప్పుడు వస్త్రము తోడి అజ్ఞానావరణముండదు. కావున స్వాతిరిక్తబుద్ధివలనగలిగెడి సిగ్గుమానము శ్లో॥ విసృజ్యస్మయమానాం స్వాన్ దృశ్యం వ్రీడాంచ దైహికీం। ప్రణమే ద్దండ వద్భూమా వా శ్వచండాల గోఖరం॥ అను భాగవత ప్రమాణము చొప్పున స్థావరజంగమాత్మక ప్రపంచమందలి సర్వ భూతములకును ఈశ్వరభక్తిచేత నమస్కారము చేయవలయును గనుక గోపికలనెడు బ్రహ్మవిద్యాభ్యాసులు శ్రీకృష్ణుడనెడు సదాచార్యునిబోధచేత అజ్ఞానావరణమునువదలి, సర్వస్వరూపుడైన కృష్ణపరబ్రహ్మమునకు "శ్లో॥ ఏకోఽప్యా బహుధానివిష్టః ప్రత్యగాత్మస్వరూపేణ దృశ్యరూపేణచద్వయం" అను ప్రమాణముచేత ప్రత్యగాత్మస్వరూపముగా దృశ్యరూపముగా నీవే యున్నావు గనుక నీకే మేము మేమే నీవు అనుటకు సూచకముగా మనోబుద్ధులు జ్ఞానకర్మకాండములు, అనుపట్టి హస్తములతో మ్రొక్కిరని భావము."

ఇట్లనే పాలవర్తి నాగేశ్వర శాస్త్రులవారును తెలుగు భాగవతములో వ్రాసియున్నారు. ఆభావముం గూర్చి యొక్కింత చర్చింతము.

### గోపీశబ్దార్థము.

కృష్ణలీలల వేదాంతార్థమునుగూర్చి ముచ్చటించుకొనుటకుఁ బూర్వము గోపీశబ్దార్థవిచారము చేయవలసి యున్నది గాన ముందుగానట్లొనర్తము.

'గో' అనఁగా నింద్రియము. ఇంద్రియములను బాలించునది అనఁగా నింద్రియములను వశపఱచుకొనిన దని యర్థము గాన గోపియనఁగా శమాదిగుణ సంపత్తిగల బ్రహ్మవిద్యాభ్యాసుఁడర్థము. కావుననే పాలవర్తి నాగేశ్వరశాస్త్రులవారు తామాంధ్రభాగవతమున వ్రాసిన విశేషార్థములలో "గోపికలు బ్రహ్మవిద్యాభ్యాసులు" అని యర్థము వ్రాసియున్నారు.

గోపికలు బ్రహ్మవిద్యాభ్యాసు లనుటకు మఱియొక నిదర్శనము కలదు. మునులే గోపికలై పుట్టిరను పురాణగాథ యొకటి గలదు. దీనిని బట్టి గోపికలు బ్రహ్మవిద్యాభ్యాసులనుట నిర్వివాదాంశమగు.

గోపికలు ఇంద్రియముల వశము చేసికొనిన యోగీశ్వరులని తెలిసికొనినాము గాన నిఁక కృష్ణునిగూర్చి గోపికావస్త్రాపహరణ ఘట్ట మేమి చెప్పుచున్నదో కనుగొందము.

"శ్లో॥ భగవాం స్తదభిప్రేత్యకృష్ణోయోగీశ్వరేశ్వరః। వయ
స్యైరావృత స్తత్రగత స్తత్కర్మసిద్ధయే॥"

ఈశ్లోకము వస్త్రాపహరణఘట్టమునకు మొదటనే తెలు
పఁబడినది. ఇందుకృష్ణుఁడు యోగీశ్వరేశ్వరుఁడనియు భక్తి
చేఁ దన్నారాధించుచున్న గోపికల కర్మసిద్ధి కలిగించుటకు వ
చ్చినాఁడు అనియు తెలుపఁబడియున్నది- గోపికలు యోగీ
శ్వరులు' కృష్ణుఁడు యోగీశ్వరేశ్వరుఁడు.

గోపికా వస్త్రాపహరణ ఘట్టములో కృష్ణుఁడు చెప్పిన
మాటలుకూడ నయ్యది వేదాంతబోధ కాని మఱియొకటి
కాదని బోధచేయుచున్నవి. ఆవాక్యముల నీక్రింద నిచ్చుచు
న్నాఁడను.

"శ్లో॥ నమయ్యావేశితధియాం కామః కామాయకల్పతే।
భర్జితాః క్వథితాధాన్యా ప్రాయోబీజాయనేష్యతే॥"

తా. నాయం దుంచఁబడిన చిత్తముకలవారియొక్క మ
నోరథము కామాపేక్ష కలిగియుండదు. వేచఁబడి వండఁబ
డిన ధాన్యములు మరల మొలువవు కదా.

ఈవాక్యములు కృష్ణునిచే నదవ్యాతవస్త్రలని చెప్పంబడు
గోపికలం గూర్చి శ్రీకృష్ణపరమాత్మ చెప్పినవై యున్నవి.

కావున గోపికావస్త్రాపహరణ ఘట్టము వేదాంతమును
బోధించునదియై యున్నది. గోపికలనఁగా యోగులు. వస్త్ర
ములనఁగా అజ్ఞానావరణములు. అజ్ఞానావరణముపోయి ది
గంబరుఁడైనం గాని దిగంబరుఁడగు పరమేశ్వరుని భక్తుఁడు

పొందఁ జాలఁడు. కావుననే యొక క్రైస్తవ వేదాంతి "The naked soul must follow the naked "Jesus" (దిగంబరుఁడగు జీవుఁడు దిగంబరుఁడగు క్రీస్తును బొందవలెను.) అని చక్కఁగా వ్రాసియున్నాఁడు. సర్వాంతర్యామి యగు భగవంతుని కడ మనము దిగంబరులముగా నుండుటకు సిగ్గుపడ నేల? మనము బట్టలను విడుచునప్పు డక్కడ భగవంతుఁడు లేఁడే? ఇంతయేల మనవస్త్రములలో లేడా? కావున భగవంతుని ముందఱ మనము దిగంబరులమై యుండుటకు జంకుచున్నామనగా మనము భగవంతుని సర్వాంతర్యామిగా నింకను దెలిసికొనలేదనుటయే యగును. కావుననే శ్రీకృష్ణ పరమాత్మ గోపికలతో నిట్లు పలికినాఁడు:—

"సీ. శృంగారవతులార సిగ్గేల మిముఁగూడి చిన్ననాటను గో
లె బెరిగినాఁడ నెఱుఁగరే మీలోన నెవ్వఁడు నున్నాఁడ నే
నుచూడని మర్మ ముద్దికలదు"

దీనికి శ్రీనాగేశ్వర శాస్త్రులుగారి క్రిందిరీతి టీక వ్రాసిరి:-

"అహమాదిశ్చ మధ్యంచ భూతానామంత ఏవచ" అను భగవద్గీత ప్రకారమున సమస్త ప్రాణికోటియందు పరమాత్మయే మొదలు తుద మధ్యముగ నున్నాఁడు గనుక గోపికలారా యెందుకు మీరు సిగ్గుపడుచున్నారు. నేనునే తెలివి పుట్టినప్పటినుండి మీలోనె పుట్టి పెరిగియున్నానే. ఎఱుఁగరే మీలోన నెవ్వఁడు నున్నాడన్ "యత్సర్వేయత్సర్వం యదభావే యదభావః" అనెడి అన్వయ వ్యతిరేకము చొప్పున

నేనుంటే మీరుండుట. నేను లేకుంటే మీరు లేకపోవుట. నేను అనఁగా ప్రజ్ఞ, తెలివియని యర్థము. "ప్రజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్" ఇను శ్రుతిప్రకారము ప్రజ్ఞాన మనెడి నేనుంటే నే మీరుండుట. ఆప్రజ్ఞాన మనెడు నేను లేనియెడల మీరును లే కపోదురు గనుక నేను చూడని మర్మ మెద్దికలదు= నేనుస ర్వదా మీలోనుండుట మీరెఱుఁగరా- నేను పురుషుఁడు మీరు స్త్రీలు అనెడుభేదము గల్పించుకొని మీ రేమో సిగ్గుపడెదరు. (సర్వాణ్యేతాని ప్రజ్ఞానస్య నామధేయాని) అని చెప్పియు న్నట్లు యీచతుర్దశేంద్రియ వ్యాపారములకు కారణభూతుఁ డను నేనై యుండగాఁ నా యొద్దనా మీసిగ్గులు. నేను సర్వ జ్ఞుఁడనను సంగతి మీకుఁ దెలియదా?

ఈవాక్యము లన్నియునుసీగోపికా వస్త్రాపహరణ ఘట్ట ము వేదాంత బోధకయి యేర్పడిన దని విస్పష్టము చేయు చున్నవి.

ఇంకను సీసందర్భములోఁ గృష్ణు డధిరోహించిన నీపము నుగూర్చి కొంత ముచ్చటించు కొనవలసి యున్నది. ణీఞ్ ప్రాపణే అను ధాతువునుండి పుట్టిన నీపమునకు మానవ దేహమర్థము. మానవదేహమును జెట్టుగా నుపనిషత్తులుప లుతావుల వర్ణించుచున్నవి. కాన దేహమందున్న యీశ్వరు ని కడ సిగ్గుపడు నెడల నదా సిగ్గునందే యుండవలెను. ఆ తఁడు గోపికలయందుండియే యున్నాఁడు. ఇఁక అతని వల్ల నగ్నులై యుండుటకు సిగ్గేల?

క్రైస్తవయోగులు "The naked soul must follow the naked jesus" అని తలంచునట్లె మనజ్ఞానులు "శ్లో॥ విసృజ్య స్మయమానాన్ స్వాన్ దృశం వ్రీడాంచ దైహికీం। ప్రణమే ద్దండవ ద్భూమావాశ్వచండాలగోఖరం॥" అని జ్ఞాని దేహసంబంధమైన సిగ్గుమొదలగు వానిని విడువవలెనని తలంచుచున్నారు. ఆహేతువుచే గోపికా వస్త్రాపహారణఘట్టములో యోగీశ్వరేశ్వరుఁడైన కృష్ణుఁడు యోగీశ్వరులై తన్ను బొందగోరుచున్న గోపికలకు స్వాతిరిక్త వస్తువుకలదనెడి తలంపువలనవచ్చు సిగ్గునకు ముఖ్యమగు వస్త్రాచ్ఛాదనమను నజ్ఞానావరణమును దొలఁగించి కర్మసిద్ధి నిచ్చినాఁడు.

నగ్నతింగూర్చి.

నాగేశ్వరశాస్త్రులవారు చెప్పినట్లుగా స్వాతిరిక్తవస్తువు కలదనెడు తలంపున్నప్పుడు గదా సిగ్గుపాడమును దేహాద్యభిమానముతో గూడుకొని లౌకికజ్ఞానముచే నొప్పుచున్నపుడే దేవుఁడు తనకంటె భిన్నుఁడను భావమున్నప్పుడే భగవంతు నెదుట దిగంబరుఁడనుగా నెట్లుండవని తలంచుకొనుట సిద్ధించును. అట్టి జ్ఞానము లౌకికముగా నెంత మంచిదైనను నాధ్యాత్మికముగా హానికి మూలమగును. ఈయర్థము క్రైస్తవులకును మహమ్మదీయులకునుగూడ మతగ్రంథమగుప్రాతనిబంధనమందు విస్పష్టము చేయఁబడి యున్నది. ఆదాము, అవ్వయను ఆదిమదంపతులను దేవుఁడు సృజించి ఏదెను అను తోటలోఁ బెట్టినాఁడు. వారు దిగంబరులుగా నుండెడివా

రు. సదా వారికడకు వచ్చి భగవంతుఁడు వారియోగక్షేమము కనుఁగొనెడివాడు. భగవంతుఁడు తమసమీపమున నున్నను తాము దిగంబరులుగా నుండుటకు వా రెన్నఁడును సిగ్గు పడ లేదు. కాని యా తోటలో లోక జ్ఞానదాయకమగు ఫలములనిచ్చు చెట్టుకలదు. ఆచెట్టు పండ్లను దినకూడదని దైవమాజ్ఞ యిచ్చియున్నాఁడు. ఆపండు తిననంతకాలము వారు దేవునెదుట దిగంబరులై యుండుటకు సిగ్గుపడలేదు. ఇంతలో సైతాను ప్రేరణముచే వారు జ్ఞానఫలములను దినిరి. అంతకుఁ బూర్వము అమాయకులుగా నున్న ఆదిమదంపతులు జ్ఞానఫలానుభవము కలిగినది మొదలు భగవంతు నెదుట దిగంబరులుగా నుండుటకుసిగ్గు పడఁ జొచ్చిరి. ఆహేతువుచే భగవంతుఁడు యథా పూర్వముగా వారికిదర్శనమిచ్చుటకు రాఁగా నాతని యెదుట బట్టలు లేకుండ నిలుచుటకు సిగ్గుపడి యెదుటకు వచ్చుట మానుకొనిరి. అది గని భగవంతుఁడు వారిని ముందుకు రాఁ బిలచెను. 'మేము దిగంబరులమంగా నున్నాము గాన మీయెదుటకు వచ్చుటకు సిగ్గు పడుచున్నా మని వారు సమాధానము చెప్పిరి. "ఇదివఱకీసిగ్గులేదే. ఇప్పుడుక్రొత్తయేమున్నది. ఇప్పుడు సిగ్గుపడనేల జ్ఞానఫలమును తినినారా" యని భగవంతుఁ డడిగెను. తినినా మనివారు చెప్పఁగా భగవంతుఁడాగ్రహమును బొంది మీరు జననమరణముల పాలగుదురు గాక యని శపించె. తనయెదుట దిగంబరులుగా వారు నుం

చరించినంతకాలమును వారియందు బద్ధానురాగుఁడై యుండె. వారట్లుండుటకు సిగ్గుపడగనే భగవంతుఁడు వారి నన్యథా భావించి శపించె. దీనివలన నేమి తెలియవచ్చుచున్నదనఁగా సిగ్గును గలిగించు విజ్ఞానము జీవునకు జననమరణపరంపరను గలిగించును. భేదబుద్ధిని గలిగించి సిగ్గును బుట్టించని ప్రజ్ఞాన మన్ననో మోక్షము నిచ్చును. అని తెలియవచ్చుచున్నది.

కాన విజ్ఞానమను నజ్ఞానావరణమును దొలఁగించి భగవంతుఁడగు కృష్ణుఁడు యోగుల కర్మసిద్ధిని బొందిన వారినిగాఁ జేసినాఁడని గోపికా వస్త్రాపహరణ కథవలనఁ దెలియవచ్చుచున్నది.

### గోపికలు కృష్ణు నెట్లు తలంచుచుండిరి.

ఇంకను నీయర్థమే సత్యమనుటకై గోపికలు కృష్ణు నెట్టివానినిగాఁ దలంచుచుండిరో యదియును విచారింతము. గోపికలు కృష్ణుని తమ యింద్రియేచ్ఛలఁ దీర్చు యౌవనవంతుఁడైన సుందరపురుషునిగాఁ దలంచుట లేదు. మఱేమన్న పరాత్పరునిఁగాఁ దలంచుచున్నారు. ఈవిషయము భాగవతమున గోపికా గీతలయందె యిట్లు చెప్పఁబడియున్నది.

శ్లో॥ నఖలుగోపికా నందనోభవా నఖలదేహినా మంతరాత్మ
దృక్। విఖనసార్థితో విశ్వగుప్తయే సఖఉదేయివాన్ సా
త్వతాంకులే॥

(ఓయిసఖుఁడా, నీవుయశోదాపుత్రుఁడవు కావు. విచారిం పఁగా సమస్త ప్రాణులకు బుద్ధిసాక్షివి. ప్రపంచసంరక్షణము నకై బ్రహ్మదేవుని చేత ప్రార్థింపఁబడి యాదవ వంశంబున పుట్టినాఁడవు. ప్రపంచ రక్షణమునకు అవతరించిన నీకు భక్తులను కాపాడక యుపేక్షించుట యనుచితము)

ఇట్టిభక్తిగల గోపికలు నీచేంద్రియ వాంఛచేఁగృష్ణుని గూడిరనుట కంటె వింతయుండఁ గలదా?

కావున సర్వవిధముల గోపికా వస్త్రాపహరణ ఘట్టమువి నిర్మలమైన వేదాంతమును బోధించుచున్నది గానియూధులు తలంచునట్లు జారత్వబోధకము గాదు.

గోపికావస్త్రాపహరణ ఘట్టము.

గోపికా వస్త్రాపహరణ ఘట్టము యొక్క పరమార్థతత్త్వముంగూర్చి యిదివఱకు ముచ్చటించుకొని యున్నాము గాన నిప్పుడు వ్యావహారి కార్థముం గూర్చి ప్రసంగించు కొందము

గోపికా వస్త్రాపహరణ కథ మంచి వేదాంతమును బోధించునదియే కావచ్చును అయినను, ఒక సద్భావమును బోధించుట కయినను కథనుగూడ మంచిదాననే తీసికొన వలెనుగాని నీచమయిన పరస్త్రీ లోలత్వముం దెల్పు కథల మూలమునన వేదాంతమును బోధించుట? అదిహానికి మూలముకాదా? యని నవనాగరికులు ప్రశ్న వేయుదురు గాన వారికిసమాధానమును దెలుపుదము.

గోపికావస్త్రాపహరణ ఘట్టాదులు పరికించిచూచిన వ్యవహారరీతిచేఁగూడ దోష దూషితములు కావని తెలివి గలవారెల్లరును దెలిసికొన వలసియున్నది. నవనాగరికులు తమకుఁగల వృధాద్వేష కారణముచే సత్యమును గ్రహింపఁజాలక విరసులై యీకథలు కామోద్రేకపశతను దెలుపునవి యని తలంచు చున్నారుగాని యట్టితలంపునకు లోనైన వారే యవివేకు లగుచున్న సంగతిని గ్రహింప లేకున్నారు. ఏమన:—

శ్రీకృష్ణుఁడుపదియేండ్ల వయసువాఁడై యుండుటకుఁ బూర్వమే గోపికలతో వివిధగతుల విహరించినట్లు భాగవతాదులు తెలుపుచున్నవి. గోపికావస్త్రాపహరణ మయినతరువాతజరిగిన గోవర్ధన పర్వతోద్ధరణము నాటికి గోపాలునివయసు 7 ఏండ్లని భాగవతము నందీ క్రిఁది రీతిగాఁ దెలుపఁ బడియున్నది;—

"శ్లో॥ యస్సప్తహాయనో బాలః కరేణైకేనలీలయా। కథం బిభ్రద్గిరివరం పుష్కరంగజరాడివ॥

" క॥ ఏడేండ్ల బాలుఁడెక్కడ। క్రీడంగరితమ్మియెత్తు క్రియనందరముఁ జూడగిరి యెత్తుటెక్కడ। వేడుకనొకచేత నేఁడువాలఁగాగాదో॥"

దీనినిబట్టి గోవర్ధనమెత్తునప్పటికి నేడేండ్లవయసు మాత్రము కృష్ణునికిఁగలదని తెలియవచ్చుచున్నది. కావున గోపికావస్త్రాపహరణము నాటికింతకంటెను చిన్నవాఁడు. ఇంతచిన్న

వయసుకలవానికింద్రియకామముండుననిబుద్ధిగలవారెవరై నఁ దలంచుటకు నవకాశము కలదా? ఏడేండ్లబాలుఁడు గోపికలతో విహరించెనన నది కామవశమున జరిగిన దనుటకు గాని దానినిబట్టి తాముకామవికారము నందుటకుఁ గాని వివేకముగల పాఠకుల కింతయైనసందుగలదా? కావున భాగవతమున వర్ణింపఁబడిన కృష్ణలీలలన్నియును నతి బాల్యముననే వర్ణింపఁబడి యున్నవగుటచే మనభాగవతాదు లపార్థము చేసికొనుటకుఁ జదువరుల కింతయు జోటిచ్చుట లేదని సరసులు గ్రహించుకొనవలసి యున్నదిగదా. ఏడేండ్లబాలుఁడు స్త్రీలతో జారత్వము చేసినాఁడఁట. దానిని మననవనాగరికు లధిక్షేపించుచున్నారఁట? ఇందులో నేది వింత? తప్పెవరిది? దోషులెవరు? ఏడేండ్లబాలుఁడుజారత్వము చేసినాఁడని తలంచువారేకదా తప్పక నగుబాట్లకు లోనుగావలసియుండును?

కాఁబట్టిమన గ్రంథములు కృష్ణుని లీలల నధిక్షేపించుటకవకాశము రవ్వంతయైన నొసంగుటలేదని బుద్ధిమంతు లూహించుకొనఁదగి యున్నది.

అతిబాల్యమున వర్ణింపఁబడిన లీలల నన్యథాభావించుట తప్పని బిసెంటు దొరసానిగారు హీరేంద్రనాథ పాలుగారు మున్నగువారు చక్కఁగా నిదివఱకే వ్రాసియున్నారు.

ఈకాలమునాటికి నందనందనుని వయసెంతయో తెలిసి కొనియున్నాముగాన నిఁక అపహృత వస్త్రలయిన గోపికల వయస్సుంగూర్చి చర్చించుకొందము.

నాఁడపహృతవస్త్రలయిన గోపికలు సప్తహాయనముల యీడుగల కృష్ణుఁడు తమకు భర్త కావలెనని కోరుకొను చుఁ దమకోరిక సిద్ధించుట కయి కాత్యాయనీ వ్రతము చే యుటకై యీజలాశయము కడకువచ్చి వ్రతమొనరించుచు వ్రతమధ్యమందే తమచేలముల నొడ్డుననుంచి నీటిలో జల కమాడుటకు మొదలుపెట్టిరి ఈయంశము భాగవతమునందే యిట్లుచెప్పఁబడియున్నది.

“శ్లో॥ హేమంతే ప్రథమేమాసి నందవ్రజ కుమారికాః।
చేరుర్హవిష్యంభుంజానామాసంకాత్యాయనీవ్రతం॥
కాత్యాయనిమహామాయే మహాయోగిన్యధీశ్వరి। నందగో పసుతందేవి పతింమేకురు తేనమః॥”

దీనినిబట్టికృష్ణుఁడు భర్త యగుటకై యీగోప బాలికలు కాత్యాయనీవ్రతము చేయుచుండిరని తెలియవచ్చుచున్నది. ఏడేండ్లబాలుఁడగు నందకిశోరుఁడు భర్తకావలయునని కోరు కొనెడి బాలికలంతకంటె చిన్నవయసు కలవారై యుండ వలయుకదా? “అసమానార్ష గోత్రజాం యవీయసీం భా ర్యాంవిందేత” యనిమనశాస్త్రములు మొఱలిడుచున్నవిగా న కృష్ణుని భర్తగాఁగోరు గోపికలు కృష్ణునివయసు కంటె చిన్నవయసువారు కాకతప్పదు. విశేషించివీరెల్లరును నవివా

హితలగు కన్యకలుగావుననే భాగవతములో నీఘట్టమందు నీగోపికలు 'కుమారికాః' అనియు 'కుమార్యః' అనియుఁ జెప్పఁబడియుండిరి. కాఁబట్టి వరస్త్రీలు కారు వివాహముకాని చిట్టిబొట్టెలు.

ఏడేండ్లకు లోఁబడిన వయసుగల చిన్ని కృష్ణుఁడు తనకంటె చిన్నవారగు గోపబాలికలతోఁ గ్రీడించిన క్రీడలు మన నవనాగరికులకు కామవికార చేష్టలుగాఁ గాన్పించుచున్నవంట! ఇది గొప్పవింత కాదా!! ఏడేండ్లబాలురు నైదేండ్లబాలికలు కలసి వినోదార్థ మాడుకొను నాటలను బట్టి వారియందు జారత్వము నారోపించు మహానుభావుల బుద్ధి యే బుద్ధిగదా!!!

కాఁబట్టి వ్యవహారరీతిచే జూచినను గోపికావస్త్రాపహరణఘట్టమును బట్టి శ్రీకృష్ణునందు జారత్వదోషము నెంచుట కవకాశ మిసుమంతయును లేదు.

సంస్కృతభాగవతములో నీఘట్టమునందు వ్యాసభట్టారకులు గోపికల "నందవ్రజకుమారికాః" అనిబాలికలగాఁ జెప్పుటయేకాక వారి విషయములో నెచ్చటను (గోపికా వస్త్రాపహరణ ఘట్టములో కచకుచాది వర్ణనమును గూడఁ జేయలేదు, ఇదంతయు నాగోపికలు పసిబాలికలని తెలుపుటకే యిట్లు వ్యాసులవారిచే వ్రాయఁబడి యున్నదని విస్పష్టము చేయుచున్నది. అయినను జారహాస్యమును గ్రహింపఁజాల

క యిటీవలి తెలుఁగుకవులు క్రిందిరీతిగా నీగోపికల గచకు చాదికములు గలవారినిగా వర్ణించియున్నారు:—

"మ॥ రమణుల్ ప్రొద్దున నేలుకాంచి సఖులన్ రందం చునాత్మీయునా। మములన్ జేరికుచద్వయీ భరములున్ మధ్యంబులల్లాడఁగాఁ। భ్రమదోద్దామ గజేంద్ర యానలగుచున్ బద్మాక్షునిన్ బాడుచున్। యమునా తీరము చేరఁబోయిరిగ్రహీకాన్యోన్య హస్తాబ్జలై॥"

మూలమునందీ 'కుచద్వయీభరములు' లేవు అందునిందు ర్థము క్రిందిరీతిని దెలుపఁబడియున్నది:—

'శ్లో॥ ఉషస్యుత్థాయగోత్రైస్స్వైరన్యోన్యాబద్ధబాహవః। కృష్ణముచ్చైర్జగుర్యాంతిః కాళింద్యాంస్నాతుమన్వహం॥'

తెలుఁగుకవి "కుచద్వయీభరములన్ మధ్యంబులల్లాడఁగా భ్రమదోద్దామ గజేంద్రయానలగుచున్" అను పదముల మూలములో లేనివానిని దెచ్చి పెట్టినాఁడు. తెలుఁగుకవివర్ణించిన రీతిగా గోపికలు కుచద్వయీ భరాలసలై నిండు జవ్వనముననున్న యెడల బాలుఁడగు కృష్ణుఁడుమగఁడు కావలెనని కోరుకొనుట తటస్థింపఁగలదా? తెలుఁగుకవి యీ యంశము' ను విచారింపలేదు. తానును నీవేళల "గోప కుమారికలు' "కన్నియలు" అని వ్రాసియునుగూడ వారుకుచభరము కల వారినిగా వర్ణించియున్నాఁడు. స్త్రీవర్ణనము చేయునప్పు డెల్ల కుచవర్ణనము చేయుట కవుల కలవాటై యున్నది. అయి

ఖ్యానమునుబట్టి తెలుఁగుకవి యిటతలవనితలంపుగాఁగుచవర్ణ
నమును బెట్టియున్నాఁడు. సంస్కృతకవి యాసందు కూడఁ
గలిగించి యుండలేదు.

పై కారణములచే గోపికావస్త్రాపహరణఘట్టము కృష్ణుఁ
డుజారుఁడని తెలుపుట కింతయు నవకాశము కలదిగా నుం
డ లేదని సర్వవిధముల నిస్సంశయముగాఁ జెప్ప వచ్చును.

ఇఁక ఈకథ మూలముగ భక్తులు కామపరవశులై పా
డైపోయిరాయను నంశముంగూర్చి ముచ్చటించుకొందము.

పైన మనము కృష్ణలీలలు కేవలబాలక్రీడలని కనుగొని
యున్నాము. కాఁబట్టి యివి చదువరుల హృదయములం
దు గామవికారమును నంకురింపఁజేయఁజాలవు. భక్తులెల్లరు
నీకథ భక్తిరసప్రధానమయినదిగా గ్రహించుకొనుచున్నా
రుగాని కామతంత్రముగాఁ దలంచుటలేదు. భక్తులు కాని
వారికి దూష్యముగాఁదోఁచిన తోఁచుఁగాక. భక్తులకట్లుతోఁచు
టలేదు. భక్తియున్నప్పుడీనీచోహలు తోఁచవు. అదిమిక్కిలి
పావనమైనది. అదిచెడిన నాపిమ్మట నేదితోఁచినను దోఁచవ
చ్చును. ఇందులకుఁ దార్కాణముగా శ్రీరావుబహదరు కం
దుకూరి వీరేశలింగము పంతులవారి చారిత్రము నేయుదా
హరణముగాఁ దీసికొందము. శ్రీపంతులవారు వృద్ధులయిన
తరువాత నేమతముకగిగియుండినను యౌవనమధ్యమునను
న్న కాలములో నీగోపికాజారుఁడే యిష్టదైవతముగాఁ గ
లిగియుండిరి. వీరు 25 ఏండ్లవఱకు చాతనమునసున్న కాలములో

రసికజనమనోరంజనమను నొకశృంగార ప్రబంధము నొన
రించి దానిని గోపికావస్త్రచోరున కంకిత మొనరించిరి. అందుఁ
దమయిష్టదైవతమగు గోపీజనవల్లభుని చర్యలలో వస్త్రాప
హరణలీల నీక్రిందిరీతిగా వర్ణించి తమయిష్టదైవతమునిట్లు
స్తుతియించి యున్నారు.

"క॥ పొన్నగున్న నెక్కి గొల్లపువ్వుబోండ్లతోడుతఁ । వ
న్నెమీఱఁ జేతులెత్తి వల్వ్వరొక్క చెల్వ్వనఁ । జన్నుమీఱ మొ
క్కుచున్నఁ జేలలియ్యనంచునాఁ । డన్నవంతు గెల్చుకొన్నయ
ట్టిదిట్టవేలుపా॥"

ఈ వీరేశలింగ కవిగారు గోపాలశతకమును గూడ విర
చించియుండిరఁట! ఆపుస్తకము మాత్రమచ్చుపడలేదు! ఈరీ
తిగా గోపాలు నిష్టదైవతముగాఁ బెట్టుకొని గోపాంగనాదు
కూలచౌర్యము నొకగొప్ప స్తవనీయ కార్యముగాసమ్మ చ
రించిన శ్రీలింగకవిగారు "యథా దేవ స్తథా భక్తాః" అను
న్యాయమున-దాము విగ్రహారాధనమను వ్యాసములో వ్రాసి
నదాని-ననుసరించి తామింతయైన నింద్రియవశగతులయిపో
యిరా? లేదని మనమెఱుఁగుదుము. లింగముగారివంటి కృ
ష్ణభక్తులు లోకములో వేనవేలుకలరు. వారెవరును శ్రీకృష్ణ
చరిత్రమునుబట్టి చలితమనస్కులయిపోలేదు. బుద్ధిహీనులో
క కొందఱు తమకు సహజముగానున్న దుర్గుణములనుబట్టి
కృష్ణలీలల నొకసాకుగాఁ బెట్టుకొని చెడిపోయినఁ బోవచ్చు

ను. అంతమాత్రముచేత మనము కృష్ణభక్తులు దుర్వృత్తి కలవారై యుందురని తలంపరాదు.

శ్రీవీరేశలింగం పంతులుగారు శ్రీకృష్ణుని వస్త్రాపహరణాది లీలలనమ్మి వానిని భక్తితో స్మరించుకాలములో వీరు ప్రాజ్ఞులుగాని యజ్ఞులుగారు 25 ఏండ్లవయస్సుగలదు. వారి విద్యాసంస్కారము పూర్తియైనది పెద్దగ్రంథకర్తలయినారు. ఇట్టియున్నతస్థితియందుండియునుగూడ కృష్ణలీలల భక్తితో వర్ణించియుండిరి! అదిపాపచింతనమందునా? కాదు. పనిర్మలమయిన భక్తితోడనే. భక్తియున్నంతకాలమును కృష్ణుని కళ్యాణగుణములు కలవానినిగానే యెంచి తత్పాదభక్తులయియుండిరి. ఆకాలమునందు జారత్వముదోషముకాదను తలంపు వీరికిఁగలదా? లేదు. ఇప్పుడెంతపరిజ్ఞానమున్నదో యప్పుడును నంత పరిజ్ఞానము కలదుగాన జారత్వము దూష్యము కాదను తలంపు వారికింతయులేదు? అయినను జారుఁడనిపిలువఁబడు కృష్ణునేల యిష్టదైవతముగాఁ గొలిచిరి? భక్తికాలములోఁ గృష్ణుఁడు జారత్వముచేసినట్లు వారుతలంచి యుండలేదు. అప్పుడీ లీలలన్నియు కళ్యాణ కార్యములుగానే కాన్పించినవి. కావున దీనినిబట్టియే భక్తులగువారి హృదయములందు కృష్ణలీలలను గూర్చి పాపచింతనమేయుండదనియు వారికి కృష్ణుఁడు పరమాత్మయను తలంపుండునే కాని జారుఁడను భావముయుండదనియు లీలలన్నిటిని నిష్కళంకములగు దైవకార్యములుగా వారుతలంతురనియు మన

ము గ్రహించుకొనవలసియున్నది గాన కృష్ణుని నిక్కముగు భక్తితోఁ గొల్చినను వస్త్రాపహరణాదుల గీర్తించినను హానియింతయులేదు. భక్తిచెడినవారు చెడుట సహజమేకదా.

గోపీవస్త్రాపహరణముం గూర్చి యిదివఱకు ముచ్చటించుకొనినాము గాన ఇఁక రాసక్రీడం గూర్చి చర్చించుకొందము.

రాసక్రీడం గూర్చి ప్రసంగించుకొనుటకుఁ బూర్వము మరల గోపికలతోఁ గృష్ణుఁడు చేసిన లీలల నెట్టివానినిగా మన పూర్వులు చెప్పినారో దానిని బాగుగాఁ జర్చించుకొందము.

శ్రీకృష్ణ కర్ణామృతములోఁ గృష్ణలీలలీరీతిని వర్ణింపఁబడియున్నవి.

“ శ్లో॥ పరమిమ ముపదేశమాద్రియధ్వం నిగమ వనేషు నితాంతచారఖిన్నాః । విచినుతభవనేషువల్లవీనా ముపనిషదర్థ ములూఖలేనిబద్ధమ్॥ ”

వేదములను నరణ్యములందు సదా సంచరించుటచేత బడలిన మహావిద్వాంసులారా, నాయుపదేశమును వినుఁడు. ఉపనిషదర్థము గోపికల గృహములయం దులూఖలబద్ధమై యున్నదిగాన దానికై వారిగృహముల వెతకికొనుఁడు. అని దీనితాత్పర్యము.

దీనినిఁబట్టి గోపికాగృహములందుఁ గృష్ణుఁడు చేసిన లీలలన్నియును ఉపనిషదర్థమును (వేదాంతమును) బోధించునని మనపూర్వులు గ్రహించుకొనియున్నారని స్పష్టమగుచున్నది.

## కృష్ణుఁడెవరు?

ఇఁకకృష్ణుఁడెవరో మరలఁ జర్చించుకొందము. కృష్ణునిఁగూర్చి గోపాల తాపన్యుపనిషత్తు ఇట్లు చెప్పుచున్నది.:—

"ఓం॥ సచ్చిదానందరూపాయ కృష్ణాయాక్లిష్టకారిణే। నమో వేదాంత వేద్యాయ గురవే బుద్ధిసాక్షిణే॥ మునయోహవై బ్రాహ్మణమూచుః। కఃపరమో దేవః కుతో మృత్యుర్బిభేతి। కస్యవిజ్ఞానేనాఖిలంవిజ్ఞాతంభవతి। కేనేదం విశ్వంసగ్ సరతీతి। తదుహోవాచ బ్రాహ్మణః కృష్ణోవై పరమం దైవతం। గోవిందాన్మృత్యుర్బిభేతి। గోపీజన వల్లభజ్ఞానే నైతద్విజ్ఞానంభవతి॥"

కృష్ణుఁడు పరాత్పరుఁడనియుగోపీజనవల్లభుని చారిత్రమును దెలిసికొనిననఖిలవిజ్ఞానమును గలుగుననియుదీని తాత్పర్యము.

దీనినిబట్టి కృష్ణుఁడు పరమాత్మయనియుగోపీజన వల్లభత్వము సమస్త విజ్ఞానత్వమును గలిగించుననియుఁ దెలియవచ్చుచున్నది.

## గోపికలెవరు?

ఉపనిషత్తులనుబట్టి గోపీజనవల్లభుఁడెవరో తెలిసికొనినాముగాన మరలనుపనిషత్తులను బట్టియే గోపికలెవరో తెలిసికొందము. ఈవిషయమై శ్రీకృష్ణోపనిషత్తులో నిట్లు చెప్పఁబడియున్నది.

"ఓమ్॥ శ్రీమహావిష్ణుగ్ సచ్చిదానందలక్షణగ్ రామచంద్రం దృష్ట్వా సర్వాంగసుందరం మునయో వనవాసినో వి

స్మితా బభూవుస్త్రగ్ హాసో చనోద్యవద్యమ వతారాన్తే ౯ క్యం తే ఆలింగామోభవంతమితి। భవాన్తరే కృష్ణావ తారే యూయం గోపికాభూత్వా మామాలింగథ॥"

దీనింబట్టిమంనులే గోపికలైరని విస్పష్టమగుచున్నది.

కృష్ణుఁడు వేదాంతవేద్యుఁడగు పరమాత్మ- గోపికలు తదైక్యముఁగోరు మునులు. కృష్ణలీల లుపనిషదర్థములు. అని మనపూర్వులు వ్రాసిన గ్రంథములను బట్టి తెలియవచ్చుచున్నది. ఇఁక కృష్ణలీలల నెట్టివానినిగా గ్రహించుకొనవలెనో బుద్ధిమంతు లూహించుకొందురుగాక. ఇటుపై రాసక్రీడ యొక్క వేదాంతార్థవిచారమునకుఁగడంగుదము. ఉపనిషత్తులు కృష్ణుఁడు వేదాంతవేద్యుఁడనియు గోపికలువేదాంతులనియు గోపికావల్లభత్వము సమస్తవేదాంతపరిజ్ఞానమును గలిగించునదియనియుఁ జాటుచున్నప్పుడు రాసక్రీడ యొక్క వేదాంతార్థమును గూర్చి మనము ముచ్చటించుకొనుట సహజమేగదా.

## రాసక్రీడ.

స్త్రీలును పురుషులును గలసి నృత్యగానములతో నాడునాట రాసక్రీడ. కృష్ణుడును గోపికలును గలసి శరదాత్రులలో రాసక్రీడ గావించిరి. ఒకానొక పూర్ణిమానిశియందుఁ బండువెన్నెలకాయుచున్న తఱి నేడేండ్లబాలుండగు గోపాలుండు యమునానదీతీరంబున నిలచి మురళీగానమును గావింప నందవ్రజమునందలి గోపికలు మోహితలై తల్లులు,

తండ్రులు, అన్నలు, తమ్ములు, అత్తలు, మామలు, పతులు, సుతులు, ఇండ్లు, వాకిళ్ళు, నన్నియును విడిచి కృష్ణునియం దుననే బద్ధానురాగలై యితరమునంతను రోసి వానినేకూడ తలంచి యొందరు వారించుచున్నను నిలువక కృష్ణుని జేరి తమతో గ్రీడింపఁగోరుకొనిరి. కృష్ణుఁడును వారి యనన్యభక్తిం గని కరుణించి వారితోఁగలసి నృత్యముచేసి వారికి ముక్తినిచ్చె. గోపికలెందరైన తానును అందరు కృష్ణులయి సుందరుల కవలియెడలం దానును దనకవలియెడల సుందరులును జేజరిల్ల నొకమండలముగా నిలచి క్రీడఁ గావించె. నడుమ నిద్దఱుస్త్రీలు నిలచి వీణలవాయించుచుండ వారినడుమకూడఁ దానిలచి తానుమురళినూదుచుండె. ఇదిరాసక్రీడ. ఇక దీనివేదాంతార్థమును దెలిసికొందము.

రాసక్రీడ యెందులకై చెప్పఁబడినది.

రాసక్రీడ యెందులకుఁ దెల్పఁబడినదో యీ యంశమును వ్యాఖ్యాత మొదటనే తెల్పియున్నాఁడు.

ఆవాక్యముల నీక్రింద నిచ్చుచున్నాఁడను.

"శ్లో॥ భగవానపితారాత్రీః శరదోత్ఫుల్లమల్లికాః। వీక్ష్య రంతుంమనశ్చక్రే యోగమాయా ముపాశ్రితః॥"

ఇదిమూలములో రాసక్రీడా ఘట్టమునకు మొదటనున్న శ్లోకము. ఈశ్లోక వ్యాఖ్యానములో శ్రీధరాచార్యుల వారీక్రిందిరీతిని వ్రాసి యున్నారు:—

"శ్లో॥ బ్రహ్మాదిజయ సంరూఢ దర్పకందర్పదర్పహా। ॥

యతి శ్రీపతిర్గోపీ రాసమండలమండనః॥ భగవానితి॥ ననువిప రీత మిదంపరదారాది వినోదేన కందర్ప జితత్వ ప్రతీతేః- నైవం- యోగమాయాముపాశ్రిత 'శ్లో॥ ఆత్మారామోప్యరీ రమత్-సాక్షాన్మన్మథ మన్మథః॥ ఆత్మన్యవరుద్ధ సౌరత ఇ త్యాదిషు స్వాతంత్ర్యాభిధానాత్ తస్మాత్ రాస క్రీడావి డంబనం కామవిజయాఖ్యాపనాయే త్యేవతత్వం-కించ శృంగా రకథాపదేశేన విషయతోనివృత్తిపరేయం॥

(రాసక్రీడ కృష్ణుఁడు కామజయ మొనరించినాఁడని తె లుపునదియైయున్నది. ఇది విపరీతము కాదా? పరదారాది వినోదమును తెలుపు రాసక్రీడ కామనిగ్రహమును దెలుపున ది యెట్లుకాఁగలదందురేని అట్లనఁదగదు. "యోగమాయా ముపాశ్రితః" అనియు "ఆత్మారామో వ్యరీరమత్" అని యు "సాక్షాన్మన్మథమన్మథః" అనియు ఆత్మన్యవరుద్ధ సౌర తః "అనియుచెప్పినమాటలను బట్టికృష్ణునందు స్వాతంత్ర్య మంకలదని కాన్పించుచున్నది గాని కాము వశగతుఁడైనట్లు కాన్పించుటలేదు. కావున రాసక్రీడావిడంబనముంకామవిజ యాఖ్యాపనమంనకే యనునదియే తత్వమైయున్నది. మఱి యు శృంగారకథ యను మిషమీద చెప్పిన నివృత్తి మార్గ మంగాని యిదికేవల శృంగారప్రధానమగు కథకాదు.)

కృష్ణుఁడు మురళి నూదగానే యానాదమును విని గోపిక లెల్ల తన్మయత్వము నంది యనన్యభక్తితోనాతని జేరిరని రా

సక్రీడకు ముందుఁ జెప్పఁబడియున్నది. ఈమురళీనాదము యొక్క వేదాంత భావముం గూర్చి సీతారామాంజనేయ సంవాదములో నిట్లుచెప్పఁబడియున్నది—

"సీ. సలలితేంద్రియగోపికలు పరప్రీతిచేఁ
జనుదెంచి తనుబొంది సంతసింప
బ్రహ్మదండిలతావి భాస్వదాధారాది
కపికావళి మహాపికాస మొందఁ
బ్రస్ఫుటీకృతపటు స్ఫుటకుండలీంద్రుఁడ
త్యానందకరముగా నాడుచుండఁ
బొందుగాభ్రూమధ్య బృందావనమ్మునఁ
గోపాలమూర్తి

గీ. విమలమానస పవనహస్తములచేతఁ
దనసుషుమ్నా మురళిలీలఁదాల్చిమధుర
గానమునరించెననఁగ నోంకారమలఘు
వేణునాదస్వరూపమై వెలయునంత॥"

కృష్ణుఁడను పరమాత్మ యోంకారనాదమను మురళీగానమును జేయఁగా గోపికలను మునులు తన్మయత్వము నంది యాపరమాత్మం గూడి యానందించిరని రాసక్రీడవలన మనము తెలిసికొనవలెను. కృష్ణుఁడను పరమాత్మను బొందుటకు దారేషణ పుత్రేషణ ధనేషణాదు లేవియును పనికిరాక పోవుటయే కాక దానికభ్యంతరములుకూడనై యుండును. కా

వీనన్నిటిని విడచి పరమాత్మయందు మాత్రమే చిత్తముంచిన వారికి మాత్రమే మోక్షములభించును. అని రాసక్రీడ తెలుపుచున్నది.

శ్రీకృష్ణుఁడు జారుఁడు కాఁడని భారత భాగవతములనుబట్టి కనుంగొనియున్నాము. జలక్రీడ రాసక్రీడ మున్నగునవి వినిర్మలవేదాంతములు బోధించు పావనగాథలని తెలిసికొనియున్నాము. కాన నిఁక రాధా మాధవులం గూర్చి చర్చించుకొందము.

రాధాకృష్ణులంగూర్చి ప్రజలకుఁ జాలతప్పు టూహాలుకలవు. అవియన్నియును గ్రంథములను దిన్నఁగఁజదువుకొనకపోవుటచే వచ్చిన విపత్తులు. రాధంగూర్చిన గాథలు భారత హరివంశ విష్ణుపురాణములం దెచ్చటను లేవు. ఈవిషయమై విపులముగా ముచ్చటించుచున్నది. బ్రహ్మవైవర్తపురాణము ఈపురాణమునందు రాధాకృష్ణులం గూర్చి చాలతప్పుటూహాలున్నట్లు పెక్కురు తలంచుచున్నారు. బాగుగాఁబరికించిచూచిన నీపురాణమును రాధాకృష్ణులం గూర్చి మంచి యూహాలనే బోధించు చున్నదని చెప్ప వచ్చును ఎమనః——

### రాధయెవరు?

బ్రహ్మవైవర్తపురాణమును రాధనుగూర్చి మంచిరహస్యములనేబోధించుచున్నది. ఈశ్వరునిశక్తియే యీశ్వరభార్యగా మన గ్రంథములందు వర్ణింపఁబడియున్నది. వ్య

ష్టికి విద్యయావసరముగాన బ్రహ్మకు పత్నిగాఁ జెప్పఁబడినది పాలనమునకు లక్ష్మి ముఖ్యము. కావున విష్ణువునకు లక్ష్మి జాయగా బోధింపఁబడినది. లయమునకు శక్తి ప్రధానము కాఁబట్టి పార్వతి శివుని ద్వారగా వ్యక్తీకరింపఁబడినది. ఈశ్వరశక్తియేమాయ ఆమాయయే యీశ్వరసహధర్మిణి ఆ యీశ్వరమాయయే రాధ. కావున నీమె బ్రహ్మవిషయమున సరస్వతి విష్ణువిషయమున లక్ష్మి శివునివిషయమునఁ బార్వతి ఇట్లు బ్రహ్మకైవర్తపురాణమే తెల్పుచున్నది.

### బ్రహ్మకైవర్తపురాణము-రాధ.

బ్రహ్మకైవర్త పురాణమున రాధ లక్ష్మి యైనట్లుగా నీ క్రిందిరీతిని దెలుపఁబడియున్నది:—

"చ. అనవరతంబు నెవ్వనిపదాంబురుహంబులు యోగివర్యుల
ధ్యాననిమిత్తములుగ మునీశ్వరులు ధ్యానము చేసియు నేర్పు
పెంపునం, గనుఁగొనఁజాల రవ్వనజనాభునిపక్షమువందు
బ్రీతితో, ననుదినముగ వసించు జగదంబకు నీకు నమ
స్కరించెదగ"

అని బ్రహ్మ రాధను స్తుతించియున్నాఁడు. ఇందు రాధ సాక్షాల్లక్ష్మిగా వర్ణింపఁబడియున్నది.

మఱియును నాగ్రంథమునందే శ్రీకృష్ణ భగవానులవారు రాధం గూర్చి యిట్లు ముచ్చటించి యున్నారు:—

"నేను సర్వంబున కాత్మనగుటంజేసి యేనులేకున్న నన్నియు శవమాత్రంబులై యుండు నాత్మసంపర్కంబునఁ బ్రాణంబులు శక్తిసంపన్నంబులై యుండునయ్యాత్మ ప్రాణంబులంబరి

త్యజించి చనినశక్తులన్నియు నతనితోడం జనునన్నిటియందు పరమాత్మనైన యేనొక్కరుండఁ బ్రవర్తింపుచుందుదునై నను దేహంబులు పృథగ్విధంబులై యుండుటం జేసి యెవ్వాండు భుజించు వానికే తృప్తిగలుగుంగాని సర్వదేహులకుతృప్తికలుగనేర దేను బరిపూర్ణతముండ నగుటం జేసి పృథగ్విధంబులయిన జీవంబుల యందును, సర్వప్రాణుల దేహంబులందును గోలోకంబునందును రాసమండలంబునందును నిండియున్నవాఁడ. రాసేశ్వరియగు రాధ శ్రీదామ శాపంబున శత వర్షంబులు నన్ను సందర్శించుటకు క్షమయై యుండు రుక్మిణి తదీయాంశాసంభూతయగుఁ దక్కినపత్నులును గోపాలికలును దదీయ కళామాత్రలగుదురు.

దీనిం బట్టి రాధ మహాలక్ష్మియని బుద్ధిమంతు లెల్లరును దలంపదగి యున్నదిగదా. మఱియు నికనొకచక్కి నుద్ధవుండు రాధ నీక్రింది భంగి స్తుతియించియున్నాఁడు;-

'సీ. అరుదార వైకుంఠ-మందుమహాలక్ష్మి
యనుసరస్వతియునై - యొప్పుదీవు
పొనసి స్వర్గైశ్వర్య-ములకధిష్ఠాత్రివై
యలరారు కమలాల-యాంగివీవు
పొలుపారఁ బద్మనా-భునిమనోహారిణి
వైనపద్మాదేవి-వరయనీవు
ఘనతమహావిష్ణు-జనయిత్రివై వేడ్కఁ
దనరారునలపరా-త్పరవునీవు

సింధుకన్యవీవు క్షితితలంబునమర్త్య
లక్ష్మివీవు భోగిలక్ష్మివీవు
విష్ణుమాయయైన వైష్ణవీసతివీవు
సకలరూపవైన ప్రకృతివీవు"

దీనింబట్టి రాధిక యాదిశక్తియని లెస్సగా తెలియవచ్చుచున్నది.

మఱియును పార్వతీదేవి రాధంగూర్చి యిబ్భంగిని వచియించి యున్నది:—

"చ. తిరముగ సర్వదేవతల తేజమునన్ మును నే జయించి సం,
గరమున శుంభముఖ్యులగు కబురారులన్ వధియించి పిమ్మటన్,
గురుతరబుద్ధి దక్షునకుఁ గూతురనై యటు వెన్క సీతభూ,
ధరసుతనై వరించితిని దప్పక శంభునిని దువంపునన్"

సీ. యోగీంద్రవర్య నీయోగమాయను నేను,
గోరి నీయాజ్ఞ వైకుంఠమందు।
హరికిదక్షిణభాగమందు లక్ష్మియు వామ,
పార్శ్వమందల సరస్వతియు నగుచు।
పొనసి శ్వేతద్వీపమున సింధుకన్యనై,
సతికి నారాయణ స్థానమందు।
మునుకొని గోలోకమున రాధనై పంచ,
ప్రకృతిరూపంబులఁ బరగుచుందు।

విను మది పరమేష్ఠి యొద్ద సావిత్రి నేను,
అమరమాతను నేను గశ్యపుని యొద్ద
నిన్ని రూపంబులను దాల్చి యింపు మెరయ,
వెలయుదే నొక్క తెను జగద్విశ్రుతముగ. "

దీనినిబట్టి మహాశక్తియే రాధ యని విశద మగుచున్నది. ఈరాధ విష్ణువిషయమున సాక్షాల్లక్ష్మియే కాని వేరు కాదు. కావుననే లక్ష్మీసహస్రనామములలో రాధయను నామము గూడ కలదు. కావున రాధాకృష్ణులు లక్ష్మీ నారాయణులే కాని వేఱుకాదు. ఈయంశము బ్రహ్మకైవర్తపురాణమువల ననే విస్పష్టమగుచున్నది. ఇఁకఁగృష్ణుఁడు రాధికాలోలుఁడగుటలోఁ దప్పేమికలదు?

రాధాశబ్దార్థము బ్రహ్మకైవర్తపురాణమునందె రాధచేతనే యీక్రిందిరీతి నొసంగఁబడియున్నది:—

" రా " శబ్దంబు మహా విష్ణు రోమకూపంబులం గల విశ్వంబులందు వర్తించు " ధా " శబ్దంబుమాతృవాచకంబేని విశ్వంబుల కెల్ల దల్లిని మూలప్రకృతి నగుటంజేసి వారిచేత బుధులచేత రాధయని సమాఖ్యనైతి."

ఎవ్విధంబునఁ జూచినను రాధ లోకమాత యగు మహాశక్తిగాని వేఱుకాదు. ఈమె లోకపిత యగు కృష్ణుని భార్య. ఇఁక నీవిషయమున వ్యభిచారదోష మెట్లుండఁగలదు?

# పాపశిక్షణమనునుపన్యాసవిమర్శనము.

మతమునుగూర్చి రా. బ. కం. వీరేశలింగముపంతులవారు వ్రాసిన యుపన్యాసమును విమర్శించి తుదిని "పాపశిక్షణము" అను నుపన్యాసమును ముందు విమర్శించెద నని వ్రాసియుంటిని కాన నిప్పుడట్లొనర్తును.

ఈయుపన్యాసమునఁ బంతులవారు పాపులకుఁ బరలోకమున భగవంతుఁడు గలుగఁజేయు శిక్షలనుగూర్చి కొంత ముచ్చటించిరి.

వీరి యుక్తులను బట్టిచూచినఁ బరలోకమే లేకపోయినదని యిదివఱకే కనుగొనియుంటిమికదా. కానఁ బరలోకమునశిక్షగలుగుటయను మొదటి విషయమేపొసఁగనేరదు. అయిననువాదమునకొఱకు పరలోకమునంగీకరించి తరువాతి విషయముల విమర్శింతము.

ఈ యుపన్యాసమునందు పాపశిక్షణమునుగూర్చి ముచ్చటించిరికాని ముందుపాపమననేమో తెలుపరైరి. పాపమునకుఁ గలుగుశిక్షనుగూర్చి తెలిసికొనుటకుఁ బూర్వము పాపమననేమో తెలిసియుండవలెనుగదా. కావున వీరి మతమునఁ బాపమననేమో ముందుఁ దెలిసికొందము. వీరు 'పాప' మననేమో యిందుఁ జెప్పకపోయినను 'జన్మాంతర' మను నుపన్యాసమున దీనిఁగూర్చి యిట్లు వివరించియున్నారు. " భగవంతుఁడు సర్వసముఁడుగదా పూర్వజన్మమే లేనియెడల నీ

లోకములో పాపమును, మనుష్యాదులయందు కోపములను బాధలను నెందుకుఁ జేసెనని యాక్షేపణము చేయవచ్చును. పాపమనెడిది యొకటి ప్రత్యేకముగా లేదు.- వెలుతురు యొక్క యభావమే ప్రకారముగాఁ జీకటి యనఁబడునో య దేప్రకారముగా పుణ్యము యొక్క యభావమే పాప మగును-" అని పాపమనునది లేదనియుఁ బుణ్యాభావమనియు నుడివిరి. కావున భగవంతుఁడు దీనిసృజింపలేదు- సృజించిన సర్వకారుణ్యుఁడెకాకపోవును- ఈయుక్తినిఁజెప్పి పంతులవారు భగవంతునిదయాళుత్వమునకు భంగము గలుగకుండఁజేసిరి ఇఁక పుణ్యము నెందుకుసృజించినాఁడనిన, దానినొనర్చుజనుల రక్షించుట కని తత్క్షణమే వీరు బదులు చెప్పెదురు. దీని భావమును జదువరులు చక్కగా గ్రహింపవలెను. పాప మొనర్చిన వారిని శిక్షించుటకుఁ బాపమును బుణ్య మొనర్చిన వారి రక్షించుటకుఁ బుణ్యమును నొనర్చెనని చెప్పక పైఁగా నట్లు చెప్పిన దయాళుత్వమునకు లోపము వచ్చునని యెంచి పాపమనుదానిని సృజింపనేలేదనియు రక్షించుటకుఁ బుణ్యమును మాత్రము సృజించెననియుఁ జెప్పుచున్నారు- అనఁగా భగవంతుఁడు రక్షణోపాయము నాలోచించుచు రక్షించుచుండుటయే స్వభావముగాఁ గలవాఁడుకాని శిక్షనువిధించువాఁడుకాఁడని తెల్పుచున్నారు-కనుకనే "మనమే భగవదాజ్ఞనుమీఱిపాపులమయికొన్ని బాధలకు లోనగుచుండుము" అని పైదానిక్రిందనేవ్రాసినారు- దీనిచే బాధలు మనము తెచ్చుకొనినవికాని భగవంతుని వలన క

చ్చునవి కావని తెలుచున్నదికదా- ఇట్టిచో భగవంతుఁడు పరలోకమునఁ బాపుల శిక్షించుననఁ జనునా? దీనిలోపము చదువరుల హృదయముల నాటుటకై యొక లౌకికోదాహరణముని చ్చెదను;—మనదొరతనమువారు మనలరక్షించుతలంపుతోఁ గొన్ని పరీక్షల నేర్పరచినారు-అందు కృతార్థులైన వారి నుద్యోగాదు లిచ్చి రక్షింప నెంచియున్నారు- కానివానియందుఁ జేరని వారిని శిక్షించుటకుఁగాదు. కావున నట్లు కృతార్థులైనవారి సాధ్యమగునంతవఱకు రక్షించుచున్నారుకాని చేరనివారి శిక్షించుటలేదు- కాని మనమేమన తెలివితక్కువచేఁ బరీక్షలం జేరక యుద్యోగాదులనంది సుఖించుటలోనగు వాని బొందలేకయుఁ బైఁగా సొమ్ము వమ్ము చేసికొనియుఁ గష్టములకుఁ బాలగుచున్నాము- అట్లగుటకు మనమే కారణముకాని దొరతనమువారు కారుగదా. అట్లనే పాపవిషయమునను జెప్పవలెను- కానఁ బుణ్యరక్షణమను నువన్యాసమును వ్రాయవలయును గాని పాపశిక్షణమని వ్రాయదగదు- ఏలయనఁ బుణ్యాత్ములను మాత్రమతఁడు చేకొనునుగాని పుణ్యాభావులవేఱుగ శిక్షింపఁడు-శిక్షించునేని, ఆబాధమనము తెచ్చుకొనినదికాక భగవంతుని మూలమున నైనదగును-అట్లుకాదని పైనవ్రాయఁబడియే యుండెను.

అతఁడు రక్షింపకపోవుటయే శిక్షయందురా? అట్లయిన రక్షణాభావము శిక్షణమనియు, నాపై సుఖాభావము దుఃఖమనియు నుడువవలెను. ఇట్లనవచ్చునా! నేటివఱకును గ

ల బుద్ధిమంతులందరు వీనిని ద్వంద్వములు (opposites) అను చున్నారు. కాని మొదటివాని యొక్క యభావములు రెండవవియనుట లేదే. ఏలన నీరెండునుగాని స్థితులుగూడ నున్నవి. అట్టిస్థితులులేవు పుణ్యము యొక్క యభావము పాపము తప్పక యగునందురా? నుంచిది.

భావపదార్థమునకే గుణమును దానింబట్టి పరిమాణమును నుండునుగాని యభావపదార్థమున కుండనేరవుగదా? ఇంక పాపములో హెచ్చుతగ్గులను దెల్పుటయెట్లు? సామాన్యమగు వాక్పారుష్యమువలన వచ్చిన పాపమును బుణ్యాభావమే. గురుహింసవలన వచ్చిన పాపమును బుణ్యాభావమే. రెండును నభావపదార్థములే యగుటచేత వానికి గుణముండదు కావున వానివలని ఫలముండజనదు. ఉన్నను రెంటికి భేదముండదు ఏమనఁ బాపమభావమగుటచే హెచ్చు తగ్గులు లేకపోవుటచేత. అమావాస్యనాడు ముబ్బువట్టిన చీకటి హెచ్చుగాను నాకాశము నిర్మలముగ నున్నప్పుడు తక్కువగాను నుండుటలేదా యట్లే పాపమును హెచ్చుతగ్గులు గలిగియుండునందురా? అట్లనఁజనదు. ఏలనఁ జీకటియందు తారతమ్యమును వెలుగునుబట్టి వచ్చినది. నిర్మలాకాశముగల యమావాస్యనాటి రాత్రియందు మనకంటికిఁ దగినసాహాయ్యమీయలేని వెలుఁగు మాత్రముండుటచేఁ దానిఁ జీకటియనినాము. ముబ్బువట్టిననాటిరాత్రి దానికన్నను వెలుగుతగ్గియుండుటచె దానిని హెచ్చు చీకటియనినారము-కా

బట్టి యారాత్రులందుఁగలవెలుగునందుగల హెచ్చుతగ్గులను బట్టి చీఁకటిని నట్లంటిమే కాని వేఱుకాదు. అట్లనే పాపవిషయమునను ననవచ్చునంచు రేని వాక్యా రుష్యమునందు భగవంతునిఁదృప్తునిఁజేయఁ జాలినంతకంటెఁ దక్కువగాఁ బుణ్యము న్నదనియుగురుహింస యందంతకన్నను తక్కువగాపుణ్యము కలిగినదనియుఁ నందుమూలమున రెంటికిని భేదభావము గలిగినదనియుఁజెప్పవలెను. అనఁగాగురుహింసాదులు స్వల్పాతిస్వల్పమగు పుణ్యకార్యములేయనవలయును. ఇంతవింతకలదా?

మఱియు బుణ్యపాపములు రెండును లేనియవస్థలు గూడ గలవు. ఒకబాలుఁడు పుట్టఁగనే మృతిఁబొందును. వీనిఁబాపియనవలెనా? పుణ్యాత్ముఁడనవలెనా? పునర్జన్మము లేదు గదా వీనికి శాశ్వతపుణ్యలోకమువచ్చునా? శాశ్వతనరకలోకమువచ్చునా? పుణ్యలోకమేవచ్చునెడ నట్టిచావే యుత్తమము. “ మన కెప్పుడును కొన్ని లోపములుండక తప్పదు ” అనిపంతులవారువ్రాయుచున్నారు. కాఁబట్టిమనములోకము నజీవించినకొలఁదిఁ బాపులమగుచుందుము- కానఁ బుట్టఁగనే చచ్చుటమంచిది. కాఁబట్టిమనకు శాశ్వతస్వర్గము లేకపోయినను నిఁకనయినఁ బుట్టఁగనే శిశువుల జంపుచుందుమేని వానికయిన నదిసులభముగ లభ్యమగునుగదా! ఇదితగునా? నరకమే వచ్చుననిన నేనేరములు జేయుట యెట్టిదో యెఱుంగని శిశువును ఘోరనరకమందుఁ బడవైచుట న్యాయమెట్లగును. ఇది ఘోరముకాదా?

ఇంకను నభావమంచు భావ ముండదుకదా హింసయం దుభావముండునా? అహింసయందుభావముండునా? హింసయందేకదా- కాననిట పాపముయొక్క యభావము పుణ్యమగుచున్నదికాని దీనియభావమది యగుటలేదే- ఇదియెట్లుపొసఁగును? ఇట్లే గర్వనిగర్వాదుల నెంచుకొనవలెను.

ఈరీతిగా నాలోచించి చూచిన నీయభినవతర్కము దోషదూషిత మగుచున్నది కాఁబట్టి పంతులవారికి ముందు పాపమననేమో తెలియదనవలెను- పాపమననేమో తిన్నగ నెఱుఁగకపోయినను దానిఁగూర్చి పెద్దయుపన్యాసమిచ్చిరి. ఈ దినములయందలి చమత్కారమేయిది. పెక్కులపంతులవారి మతమును బట్టి చూచినం బాపమేలేదు. దానికి భగవంతుఁడు శిక్షించుటయులేదు- అయినను బాపమనునదియొకటి కలదనియు దానికిభగవంతుఁడు పరలోకమున శిక్ష విధించునని యు నెంచి తర్వాత నీయుపన్యాసమును విమర్శింతము.

పాపులనుదేవుఁడు శిక్షింపనేలయని శంకజేసికొని పంతులవారు, రాజుదోషుల శిక్షించునట్లే లోకోపకారము కొఱకై శిక్షించునని సమాధానము చెప్పుకొని యట్లైన రాజుముందుగా శాసనమునుజేసి దానివెల్లడించి తరువాతశిక్షించునుగదా, యట్టిశాసనమును దేవుఁడు గూడఁజేసెనాయనిశంకచేసికొని మనస్సాక్షియను శాసనమును జేసెనని చెప్పిరి. ఈ మనస్సాక్షి మతమును వేలకొలఁది మహాబుద్ధిమంతు లంగీకరింపలేదు- వారినందఱినిఁ జిత్తచాంచల్యము కలవారిగా వీ

రు పరిగణించిరి- దానికేమి- ఈశాసనమెప్పుడును ధర్మబోధ చేయుచుండునా? యనిన సదా చేయుచుండు ననిదీని యందును నీతినిగూర్చిన యుపన్యాసమునందును జెప్పినను మతమునుగూర్చిన యుపన్యాసములో "పాపకృత్యములకుఁ జొరఁబడి అన్యాయముగా ధనార్జనాది తుచ్ఛలాభములను పొందరుచిమఱిగిన తరువాత మనస్సాక్షి హితోపదేశమును చేయుటమానుకొనును" అని వ్రాసియున్నారు- రెండుసారులు తనబోధ వినకంతమాత్రమున గోపించి యుదాసీనతను వహించు; అనఁగా బలహీనమగు శాసన మదేటి శాసనము? ప్రభుశాసన మట్లుండవచ్చునా? ఇట్టి బలహీనమగు శాసనమునుజేసిన దేవుఁడు న్యాయవాదియు వివేకియు నెట్లగును? కావునిది న్యాయమగు శాసనమేకాదు.

అదిగాక న్యాయము చేనిది ప్రభుశాసనమేకాదు. దండనీతి (penal code) యనునేమో యెఱుఁగక పంతులవారు దీనిని దండనీతిగాఁ దలఁచిరి. దండనీతి లేనిదే శిక్షింపఁదగదు. దండనీతి ప్రభు సమ్మతమై యనఁగా నధికారమును జూపునదియై యీపాపమునకింత శిక్షయని శిక్షయొక్క వివరమును దెల్పునదియై యుండవలయును. మనస్సాక్షియట్టిదండనీతికాదు. దీనిబోధమిశ్రసమ్మితమయి యున్నది. అది కొంతసేపుపాపకార్యములఁజేసిన శిక్షయగును జుమాయని నీతిని బోధించుచుండునుగాని యీపాపమునకింతశిక్ష యీరీతి శిక్షయని బోధింపదు. కావునిది నీతిశాస్త్రముగాని దండనీతిగాదు. కా

వున దేవుఁడు పాపులనుశిక్షించు నెడ ముందుగా దండనీతిని (penal code) చేయకుండ శిక్షించుచున్నాఁడు కావునఁగ్రూ రుఁడును మూర్ఖుఁడును నగుచున్నాఁడు. ఇదితగునా?

అవుఁగాక మనస్సాక్షినే దండనీతియుందము. అట్లనినను దేవుఁడు పాపులనీలోకమందు శిక్షింపక మనల నందఱిని నె వ్వఁడో పరలోకమునకుఁ గొనిపోయి నూరేండ్లకిందట మన ముచేసినపాపమునకక్కడ నితరలోకులకుఁ దెలియకుండ ఏదోశిక్షను విధించుచుండుటచేత నాతఁడు తప్పక మూర్ఖుఁ డునుదుష్టుఁడును గావలయును- మనపంతులవారు జన్మాంత రమను నుపన్యాసములో "దండార్హుఁని నుత్తముఁడయిన ప్రభువుచేయుశిక్ష యెవ్వఁడుదోషి తానీనేరమును జేయఁబట్టి తనకీశిక్ష గలుగుచున్నదని తెలిసికొని ముందట్టి యపరాధ మును జేయుటకు వెఱచిబుద్ధితెచ్చుకొని బాగు పడుటకును, అట్టిదుర్మార్గులకుఁ గలుగుచున్న దండనమునుజూచి యితరు లు తామెన్నఁడునట్టి యకార్యకరణమునకు సాహసింపకపాప భీతులై యుండుటకును, అనుకూల మయినదిగా నుండును; అనియు "అట్టి (అందఱకును దెలియనట్టి) శిక్షవలన దోషి యైన బుద్ధితెచ్చుకొని పశ్చాత్తాపపడి తన ప్రవర్తనమును క్ర మపఱుచుకొనుటకును వీలుకలుగదు. ఇతరులు సాధువర్త నము గలిగిమెలంగుటకును ప్రోత్సాహముకలుగదు." అని యును మిగుల లెస్సగ సెలవిచ్చినారు. ఇట్టిలోకోపకారక మగుశిక్షనువిధింపమిచే భగవంతుఁడుపగదీర్చుకొనుతలంపు క

లవాఁడును గూ్రరుఁడును నగు నని నుడివిరి. మంచిది వీరు 'పాపశిక్షణ' మనుదానియందు నెటుపాపులకు భగవంతుఁడు శిక్షవిధించునని చెప్పిరి ? మన మీలోకమున చేసిన పాపములక న్నిటికి నీలోకయాత్ర, అయిపోయినతర్వాత పరలోకము లోనికిఁ గ్రమ క్రమముగా మనలను గొనిపోయి యచటనే దోశిక్షవిధించునని చెప్పఁబడియున్నది. అట్లయిననీశిక్షలోకో పకారకముగనున్నదా? దోషితాను మొదటదోషముచేయఁ గానే తగినశిక్షనుబొందిన ముందాదోషము చేయకుండ జాగ్రత్తపడునుగదా యట్లుచేయక వాఁడీజన్మమున మొదటినుం డిచివరవఱకు దోషములుసేయుచువచ్చిన నన్నిఁటిని జూచి యూరకుండి జన్మాంతమున నెప్పుడో యేదోశిక్షను విధించిన వాని కేమిలాభము. వాఁడుప్రవర్తనమును జక్కఁపఱచుకొ నుట కవకాశమేది? దోషి యేశిక్షను బొందు చున్నాఁడో యెక్కడ యెప్పుడు పొందుచున్నాఁడో యితరులకుఁ దె లియనట్లు శిక్షవిధింపఁబడుచున్నదా? లేదు. అట్లయిన నితరు లుతామెన్నఁడు నట్టి యకార్య కరణమునకు సాహసింపక పాపభీతులగుటకు నవకాశమేది? లేదు. కాబట్టి యేయుక్తి ని జెప్పి పంతులవారు పునర్జన్మమున దుర్వాసనను జెప్పఁ బ్రయత్నించిరో యాయుక్తిచేతనే పాపమునకుఁ బరలోక మున శిక్షగలుగుననుటకుగూడ నుద్వాసనమగుచున్నది కాని పాపము పంతులవారు దాని గ్రహింపలేకపోయిరి.

అన్యాయముచేయఁగానే శిక్షనువిధించిన దోషియుందు తన ప్రవర్తనమును దిద్దుకొనుటకు ననుకూలముగ నుండునుగదా. భగవంతుఁడట్లుచేయకుండుటకుఁ గారణమేమి? ఈప్రశ్నను బంతులవారువేసికొని యొక సమాధానరాజమును జెప్పిరి. అదేదియన;—"ఈలోకములో మనజీవితకాలము మనముయుక్తముగాఁ బ్రవర్తింతుమోలేదోపరీక్షించుటకై యేర్పఱిచిన గడువేకాని మఱియొకటికాదు. మనలనుశోధించుకాలములోనే శిక్షింప నారంభించినయెడల మనస్వాతంత్ర్యమునకును సౌఖ్యమునకును భంగముకలుగును." అని నుడివిరి. సర్వజ్ఞుఁడును మహావివేకియునగు భగవంతుఁడు స్వల్పజ్ఞానమునుగలుగంజేసి కొన్నిమానవకీటముల సృజించి యవియెట్లు తిరుగునోచూడవలెనని తలఁచుననుట న్యాయమా? మనములోకమునసెట్లు నడుచుకొందుమోయదితానుముందే యెఱుఁగునుగదా యిఁకఁ బరీక్షయేటికి? మనకుగడువొసఁగనేల? పోనిందు గడువొసంగినాఁడు. ఈగడువుమనకెందుకొసఁగినాఁడు? మనముస్వేచ్ఛగా మసలుకొనుటకు. అట్లయిన మనము స్వేచ్ఛానుసారముగా నడచిన మరలమనలశిక్షింపనేల? మనస్వేచ్ఛకు భంగము గలుగునను భయమున దేవుఁడు నడుమకలుగఁజేసికొనఁడని పంతులవారు నుడువుచున్నారు. అట్లు మనస్వేచ్ఛకు భంగము రాఁగూడదని తలఁచు భగవంతుఁడుతుదిని శిక్షవిధించుటయెట్లు? అట్లు శిక్షించిననది స్వేచ్ఛయెట్లగును? పంతులవారికి స్వేచ్ఛయన

నేమో తెలియనట్లున్నది. మనము మనబాలకుల "నేడుమీ యిష్టమువచ్చినట్లు మసలుకొండ" నిచెప్పి దానిఁబట్టి వారుచదువుకొనక గోళీలనాడుకొనిన మఱునాడువారిఁబిలచి నిన్నచదువుకొనకయాడనేలయని పట్టుకొనిశిక్షించిననది బాగుగనుండునా? వారికి స్వేచ్ఛ నిచ్చినవారమగుదుమా? ఇంతయేలపాపము పంతులవారు మన జీవితకాలము పరీక్షించుటకేర్పడిన గడువని యిక్కడనిష్కర్షగాఁజెప్పినను జన్మాంతరమను నుపన్యాసములో మఱల మఱియొకలాగున వ్రాసియేయున్నారు. అందు;—లోకమందు బాధలనెందుకు భగవంతుఁడు గలిగించెనని ప్రశ్న చేసికొని స్వపక్షమునుజెప్పి "భగవంతుఁడుమనలను లోకమునఁ బరిశోధనకయి పుట్టించినాఁడనువారిమతమున" అని యీమతము మఱియొకరిదైనట్లువ్రాసిరికావున వీరిమతము మనజీవితకాలము పరీక్షకేర్పడినదనుట కాదనిదీనివలనఁ దేలుచున్నది. మఱియు నాయుపన్యాసమందే "ఈజన్మము పరిశోధనముకొఱకో మన యభివృద్ధికొఱకో యేర్పఱుపఁబడినదేకాఁబట్టి" యనినుడివిరి. దీనినిఁబట్టివీరికీవిషయము సందియముగానున్నట్లు తేలుచున్నది. వీనిలో దేనినమ్మము. చూచితిరా పంతులవారి వేదమెట్లున్నదో?

ఇంతయేల దేవుఁడు న్యాయవంతుఁడయినచో పాపకార్యముజరిగినతరువాత శిక్షించుటకన్న నది జరుగకుండ నేల వారింపఁడు! కొంచెమూరక్షక భటుల యాలోచనము తగిలెఁ

గాఁబోలు. ఆరక్షక భటులు జనులు తెలియకకూడని తావుల మూత్ర విసర్జనాదులఁ జేసిన వారట్లు చేయబోవుచుండఁ జూచియు ముందువారింపక యూరకుండి వారట్లాచరించిన తర్వాతఁబట్టుకొందురు. భగవంతుఁడును వీరిజాతిలోనివాఁడని తోచుచున్నది. చూచిచూచి యుం దేల నివారింపఁడు? ఈప్రశ్నకుఁ బంతులవారు సమాధానతల్లజము నొకదానిఁజెప్పిరి. ఏదియన;—"ఈప్రశ్నకు వేఱుమాటలతో మనుష్యునకుపాపకార్యములను జేయ స్వాతంత్ర్యమేలయిచ్చినాఁడని యర్థమగును. అనఁగా పశువులవలె మనలనేలచేయ లేదని తాత్పర్యమేర్పడును" అనిచక్కఁగానుడివిరి. కాని తామన్న మాటలకు వేఱుమాటలతో నేమియర్థమగునో యాలోచించుకొనరైరి. మనలభగవంతుఁడు పాపకార్యము లొనరింపకుండనేల వారింపఁడనుదానికి వేఱుమాటలతో మనల భగవంతుఁడేల పశుతుల్యులఁ జేయ లేదని యడుగుట యర్థమగునేని దీనికి వేఱుమాటలతో మనముపాపకార్యములఁ జేయుచేని పశుతుల్యుల మగుదుమనియర్థమగును. ఇదిన్యాయమా? "ఓసర్వకారుణ్యా! ఓభక్తవత్సలా! భక్తులమయిన మాప్రార్థనలాలించి మాహృదయము లెప్పుడును నీధ్యానమునందే తగిలి యుండునట్లును సత్కార్యాచరణమునందే యాసక్తములై యుండునట్లును జేయుము" అని 'హిందూమతములు' అను నుపన్యాసాంతమున భగవంతుని వీరు ప్రార్థించిరికదా దీనిభావమేమి? దీనికివేఱుమాటలతో "ఓసర్వకారుణ్యా! ఓభ

క్తవత్సలా! మనుష్యస్వాతంత్ర్య శూన్యులగాను బళుతుల్యులగాను జేయుమని యర్థముకాదా? మఱియు 'భగవద్విషయికధర్మములు' అనుదానితుదిని;—"మనమిప్పుడు మనఃపూర్వకముగా నీశ్వరునారాధించి మనకు భగవద్భక్తియుసద్గుణరక్తియు కలుగునట్లనుగ్రహింపఁ బ్రార్థింతము" అని వ్రాసిరి. వీనికివేఱుమాటలతో మనస్వాతంత్ర్యమును జెడఁగొట్టుటకును మనలఁ బళుతుల్యులఁ జేయుటకును బ్రార్థింతమని భావముకాదా? ఇహపరసుఖములను దానియందును నిట్లనుడివిరి. వేఱుమాటలతో దీనియర్థమేమి? "పాపశిక్షణమను నుపన్యాసాంతమున మనము సదా నీతివర్తనముఁ గలిగియుండుటకుఁ బ్రయత్నింపవలయునని నుడివిరి. దీనికి వేఱుమాటలతో మనకు జీవదయాపరుఁడు పాపమొనరింప నిచ్చిన స్వాతంత్ర్యమును బోఁగొట్టుకొందమనియర్థమా? ఈ నూతన వేదమునుగల్పించుటకుఁ బంతులవారికీ పిచ్చియుక్తులెక్కడనుండివచ్చినవో! ఏధర్మమార్గానుసరణ బుద్ధినిమాకుఁగలుగఁజేయుము భగవంతుఁడాయని పంతులవారుప్రార్థించుచున్నారో యాధర్మమార్గానుసరణబుద్ధిని భగవంతుఁడగు సర్వకారుణ్యుఁడైయైనయెడల ననంతకల్యాణ గుణుఁడైయైనయెడల ముందే యెందులకొసంగినాఁడుకాఁడు? ఎందులకుఁ బాపకార్యములఁజేయ నిచ్చుచున్నాఁడని ప్రతిపక్షులడుగఁగా దానినిఁదిన్నఁగ గ్రహింపఁజాలక పంతులవారు దీనికివేఱుమాటలతోఁ బళుతుల్యుల నెందుకుఁజేయలేదని యా

దుగుటయగుననిరి. అట్లయినఁదమప్రార్థనలన్నియుఁ బశుతు ల్యులఁజేయఁ గోరుటలుకావా?

భగవంతుఁడు సర్వస్వతంత్రుఁడై యుండెఁగదా వానికిఁ బాపకార్యములఁ జేయువలసివచ్చుచున్నదా? అట్లుచేయక పోవుటచే వాని స్వాతంత్ర్యమునకు భంగము వచ్చినదా? అట్టియోగ్యతయు బుద్ధికుశలతయు మనకేల నుండఁజనదు? మనకుభయ ప్రమాదాదులెట్లువచ్చినవి? భగవంతుఁడు కలుగఁజేసెనా? వానియంతట నవియేవచ్చినవా? అతఁడుకలుగ జేసినటులఁ జేయనేల? అట్లుచేయలేదేని నవియెట్లువచ్చినవి? ఇంతయేల, స్వేచ్ఛయనఁగా సత్కార్యా చరణమున నున్న దానికే స్వేచ్ఛయనవలెనుగాని దుష్కార్యవిషయమున స్వే చ్ఛయనరాదు- సత్కార్యవిషయమున స్వేచ్ఛయుండిన మ నము పశుతుల్యులము కాము- యుక్తముగా నడచినప్పుడె మనము పశువులకన్న నధికులమగుదుమని పంతులవారే ప లు చోట్లవ్రాసినారు.

మనమల్పబుద్ధులముగాన లోపములుండకతప్పదని పంతు లవారు జన్మాంతరమను నుపన్యాసమున నుడివిరి. ఈ యు ల్పబుద్ధిత్వమెవరివలనఁ గలిగినది భగవంతుని వలననేగదా. అట్లయినమనకు సదాసత్కార్యాచరణమునే చేయజాలినం తబుద్ధినొసంగక లోపములపాలగు నల్పబుద్ధినొసంగి యుందు చేసహజముగా మనములోపములఁ జేసినవందులకుఁ గోపిం చి శిక్షించుట భగవంతునకుఁ దగునా?

పెక్కేల, వెట్టియుక్తులతో నీ యుపన్యాసము నిండి యున్నది. దీనినిఁ జదువుకొనిన లేని వివేకము కలుగుటకు మాకు గా నున్నదికూడ నూడునని నొక్కి వక్కాణించుచునీనిస్సారమగు నుపన్యాసమును విమర్శించుట నింతటితోఁ గట్టిపెట్టి దీనితో సంబంధము గల "భగవద్గుణము" లను నుపన్యాసమును ముందు విమర్శింతము.

# దసరా.

ఈసమయము దసరాపండుగచే ప్రజలకానందమును గూర్చినదగుటచే నీయుత్సవముంగూర్చి యొక్కింతిముచ్చటించుకొనుట యనగత్యము కాదు. దసరా యనుపదము దశాహ (ర్) పదమునుండి పుట్టినదని కొందఱు తలంచుచున్నారు. కొందఱు దశరాత్రభవమని యోచించుచున్నారు. దశాహశ్శబ్దభవమైనచో పదిదినములని గాని పదియవదినమని గాని యర్ధమగును. దశరాత్ర పదభవమనుచో పదిరాత్రులని యొండె పదియవరాత్రియని యొండె భావమగును. వడిపదులైననేమి పదిరేలయిననేమి పదిదినములపండుగయని రెండర్ధములవలనను గూడఁ దేలుచున్నది. ఈయాశ్వయుజమాసారంభమున పదిదినములవఱకు నవహోరాత్రములు భగవచ్ఛక్తినారాధించుటకు మనపెద్దలేర్పాటు చేసియుండుట

చే నీపావనదినములకీ పేరులువచ్చినవి. సృష్టిస్థితిలయముల ను బట్టి యీశ్వరశక్తి మనకు మూడువిధములుగా వ్యక్తమ గుచున్నది. సృష్టించుశక్తికి సరస్వతి యనియు రక్షించు శక్తికి లక్ష్మియనియు లయింపఁజేయు శక్తికిఁ గాళియనియుఁ బేరులీయఁబడియున్నవి. కావున నీత్రివిధ శక్తులును నీదిన ములలో నారాధింపఁబడుదురు. ఆయుధాదిపూజలచే శక్తి (కాళీ) పూజయు, పుస్తకపూజచే సరస్వతీ పూజయు నాభ రణాదిపూజచే లక్ష్మిపూజయు నిప్పటికిని జరుగుచున్నదని బు ద్ధిమంతులెల్లరు నెఱింగియున్న సంగతియేకదా. వీనిలో శ క్తిపూజ ప్రధానముగాఁ బెద్దలచేఁజేకొనఁబడినది. విద్యా ర్థులు తాము నేర్చిన విద్యలఁ బెద్దలకుజూపి వారిమెప్పునందు టకై యీదినము లేర్పాటుచేయఁ బడినవి. ఇప్పుడీదినముల లో జరుగుచున్న యాచారమునుబట్టిచూడఁ బూర్వకాలము నందు బడులలోఁ జదువను వ్రాయను నేర్పుటయకాక బ్రా హ్మణాది సమస్తవర్ణముల బాలురకునుగూడ విలువిద్యగూ డ నేర్పఁబడెడిదని తెలియవచ్చుచున్నది. అందులకే యీ దినములలో దేశీయపాఠశాలలలోఁ జదువుకొను విద్యార్థు లెల్ల విల్లమ్ము బద్దలఁదాల్చి గృహస్థులిండ్లకు వచ్చుట యా చారముగా నున్నది. విల్లు (ధనస్సు) అమ్ము (బాణము) కాఁగా విల్లమ్ములైనవి. పూర్వకాలమునందు విద్యార్థులు విల్లమ్ముల దాల్చివచ్చిన తమహితులగు గృహస్థులముందు

తాము నేర్చిన విలువిద్యనుజూపి బహుమతుల నందుచుండె డివారు. కావున నావిద్యకివి ప్రోత్సాహదినములు. పూర్వపు విద్యార్థులు విల్లమ్ములఁదాల్చివచ్చి తమ శ్రేయస్సుఁగోరువారి పాదములపై నమస్కారబాణములను వేసి విలువిద్యలో దమ నేర్పును జూపెడివారు. ఇప్పుడు విల్లమ్ములు బద్దలఁదాల్చి వాని యందుంచఁబడిన పూలనైనఁ దాము వేయఁదలచినవారిపై వేయలేకున్నారు. ఇప్పుడువిల్లమ్ముల దాల్చుట వట్టివినోదముగా మాత్రము మారినది. అదియును నిప్పుడురూపుమాయు చున్నది. ఇదిశరత్కాలసమయమగుటచేఁ బూర్వపురాజులు దండయాత్రలకు నీకాలమును వినియోగించెడివారు. మఱియును విద్యార్థుల వ్యాయామవిద్యా ప్రదర్శనములకును నీదినములు నిర్ణయింపఁబడియున్నవి. ఈమాసము (అశ్వయుజము) నందలి దేవీనవరాత్రములలో విల్లమ్ములు, బాణములు, ఖడ్గములు, మల్లవిద్యలు మున్నగు వాని ప్రదర్శనములకేర్పాటు చేయఁబడినది. కావుననే ఈదినములలోఁ బెద్దలును చిన్నలును గూడజెట్టిపట్టులు పట్టుట బాణాలుత్రిప్పుట కత్తులుసాముచేయుట మున్నగునవి జరుగుచున్నవి. ఈమాసమునందలి తద్దులలోవిద్యార్థుల శరీరవ్యాయామమునకునక్కఱకువచ్చునవ్వనపట్టె మున్నగుక్రీడ లేర్పాటుచేయఁబడి యున్నవి. ఈతద్దినాఁడు బాలురిరుతెగలుగానేర్పడిపలువిధములగు క్రీడలుసల్పుదురు. ఇవివిద్యార్థులకుమ

గ్గ పెద్ద లేర్పఱచిన ఆటలు (Sports). ఇందలి యుద్ధాలే కక్షు లు (Matches) ఈమాసారంభము బాలురకు శస్త్రకులు వినియోగించు నేర్పును హెచ్చించుట వినియోగింపబడియుండ గా నీమాసాంతము (దీపావళి) బాలురకు నాగ్నేయాస్త్రము ల (Fire arms) చేపట్టివినియోగించు నేర్పును గలిగించుటకై వినియోగింపబడుచున్నది. వేయేల ఈశరత్కాల మంతయు బాలురయు యౌవనవంతులయు వ్యాయామ క్రీడలకై యే ర్పాటుచేయుబడినది. ఇప్పటికిని స్వదేశ సంస్థానములగు మైసూరు ట్రావెన్కూరు మున్నగుతావులలో విద్యార్థులచే నీది నములలో క్రీడప్రదర్శనములు గావింపింతురు. జనవరి పండు గులలోఁ బాశ్చాత్యులేర్పాటు చేసిన స్పోర్ట్సు (Sports) యొక్క వినియోగ మెట్టిదియో వీనివినియోగము నట్టిదియే.

నవరాత్రములలో త్రివిధశక్తినిబూజించు క్రమముసుకే తియనురాజు చారిత్రమునందువర్ణింపఁబడియున్నది. నవరా త్రములలోను మొదటి మూడుదినములందును శక్తినిమధ్య దినములు మూడిటియందును శ్రీని తుదిదినములు మూడిటి యందును విద్యను నారాధింపవలెనని సుకేతిచరిత్రమునందుఁ జెప్పఁబడియున్నది. విజయదశమినాడన్ని యునుండును. మూ డుమూళ్ళు తొమ్మిదిదినములుచేయ సామర్థ్యములేనివారలు మూలానక్షత్రము మొదలు మూడుదినములుమాత్రమే త్రివి ధశక్తులను బూజింపవచ్చునని చెప్పఁబడియున్నది. ఈత్రివిధ

శక్తిని బూజించుటలో నుత్తరదేశస్థులు శక్తిపూజాప్రధానులుగాను పశ్చిమదేశస్థులు శ్రీపూజాప్రధానులుగాను దక్షిణదేశస్థులు విద్యాపూజాప్రధానులుగాను నున్నారు. కావుననే యీదినములలో వంగదేశమునందుఁగాళీపూజయుఘూర్జరాదిదేశములందు ధనపూజయు ద్రావిడదేశములందు సరస్వతీపూజయు ను ముఖ్యముగాజరుగుచున్నవి.

ఈనవరాత్రములు విలువిద్యను ప్రదర్శించుదినములనియిదివఱకువ్రాసియున్నాను. విలువిద్యకు మనదేశమున ప్రధానులు రామార్జునులుకావున రామాయణవీరులగు దాశరథులయు భారతవీరులగు పాండవులయు వీరత్వజ్ఞాపకార్థమై యీదినములలో రామలీలోత్సవమును శమీదర్శనోత్సవమును గావింపఁబడుచున్నవి. మఱియును రాముఁడు లంకమీఁదకును బాండవులు కౌరవులమీఁదకును దాడివిడలుటయీవిజయదశమినాఁడే జరిగినది. అర్జునుఁడు తనరథహయములను నీదసరాలో స్వయముగా నలంకరించియుండుటచే నిప్పటివారీ సమయమున నశ్వాలంకారముచేయుచున్నారు. ఈదినములలో గుఱ్ఱములనలంకరించు నాచారము మనతావులనంతగాలేదుగాని యితరదేశములందు హెచ్చుగాఁ గలదు. అర్జునుఁడు తన నిరుపమాన ధనుర్విద్యానైపుణ్యమును జూపినయుత్తరగోగ్రహణ యుద్ధమునకు ముందు శమీదర్శనము చేసినాఁడు. వీరత్వప్రధానమగు నేతన్మహాసమయజ్ఞాపకార్థ

మై యిప్పుడుమనవారు జమ్మికొట్టుదురు. కొన్ని దేశములం దీదినములలో శమీదర్శనముచేసి శమీపత్రములదాల్చుటవా డుకగానుండఁగా మఱికొన్నితావుల పలాశపత్రములఁ దా ల్చుట వాడుకగానున్నది. ఈతావులు ధనపూజాప్రధానము లగుతావులు. పలాశము బంగారునకు ప్రతియంట. అందు చే వారావత్రములను దాల్చుచున్నారు.

ఈత్రివిధశక్తులును ప్రజలకునఖిలసౌఖ్యములును గలిగిం చుఁగాక.

“శ్లో॥ విద్యావివాదాయ ధనంమదాయ, శక్తిః పరేషా మపిపీడనాయ। ఖలస్యసాధోర్విపరీతమేతత్ జ్ఞానాయ దా నాయచరక్షణాయ॥”

అని పెద్దలుచెప్పియున్నారుగాన నీత్రివిధశక్తులును ఖలు లందులేక సాధువులందుననే వెలయుగాత.

ఈదినములలో లోకసామాన్యముచేయు భేతాళోత్సవ మును వీరారాధనమునే సూచించుచున్నది. ఈకోటి భేతా ళోత్సవదర్శనార్థమై మూమండలకరగ్రామములు ప్రసిద్ధు లునగు అపీడారవారు భార్యాసహితముగా విచ్చేసి యుత్స

వమును చిత్తగించి రాత్రియంతయును నుత్సవమును జరుపుకొనుటకు సెలవొసంగిరి. గ్రామస్థులెల్లరు వీరికిఁ గృతజ్ఞులై యున్నారు.

## భగవద్గీతను గూర్చి యితర దేశస్థులగు ప్రాజ్ఞులిచ్చిన యభిప్రాయములు.

మన దేశమున రాజప్రతినిధిగాఁ బనిచేసిన వారను హేస్టింగ్సుదొరగారు (Warren Hastings) గీతనుగూర్చి యిట్లభిప్రాయము చ్చాటించిరి.

(1) "There is in it a sublimity of conception, reasoning and diction almost unequalled (అందు గల యూహలు యుక్తులు రచనయు నిరుపమానములు).

(2) హంబోల్టు (Humbolt) అనుప్రాజ్ఞాని యిట్లు వ్రాయుచున్నాడు:—

«The most beautiful perhaps properly the only true philosophical song that exists in any known tongue (లోకమునంగల సుప్రసిద్ధభాషలో నింత సత్యమయిన వేదాంతగ్రంథము (గీతములు) లేదు. ఇత్యాదిచాలమనోహరమయినది.)

(3) ష్లెజిల్ (Schlegel) అనుజ్ఞాని భగవద్గీతను లాటిను (Latin) భాషలోనికి భాషాంతరీకరించి తుదనిగీతలబోధించిన శ్రీకృష్ణునిగూర్చి యిట్లువ్రాసియున్నాడు;-

« Whose oracular soul is as it were, snatched aloft into divine and eternal truth with a certain and ineffable delight (అతని దివ్యాంతరాత్మ నిక్కముము అనిర్వచనీయమునునగు నానందముతో సర్వమును సనాతనమును నగుసత్యమును ఘనముగా స్వీకరించినది.)

(4) లాసెను (Lassen) అనుజ్ఞానియు, ఫైరీతినే నుడివియున్నాడు.

(5) గీతల నింగ్లీషులోనికి భాషాంతరీకరించిన సర్ ఎడ్విను ఆర్నల్డుదొరవారును ఈరీతిని నుడివియున్నారు;—

"So lofty are many of its declarations so sublime its aspirations, so pure and tender its piety, that schlegel after his study of the peom, breaks forth int the outburst of delight and praise towards its unknown author" (అనుడువుల యాధిక్యతయును ఆతలంపుల ఘనతయును ఆ పవిత్రత యొక్క స్వచ్ఛందతయును స్లెజల్ అనజ్ఞానిని ఆ నంద సాగరములో ముంచితత్కర్తను నుతించునట్లు చేసినవి.

(6) నెయిలు అలగ్జాండరు (Nail Alexander) అనువా రిట్లువ్రాయించినారు "The Noblest and purest expression of modern Hinduism" (అధునాతన హిందూ మతము యొక్క మహత్తరమయినట్టియు పావన మయినట్టియు ప్రకాశమైయున్నది.

మఱియు నీదొరవారే యిట్లువ్రాయుచున్నారు.

"Rightly read the Gita is a clear tongued prophecy of Christ," (సరిగఁ జదివినయెడల భగవద్గీత విస్పష్టముగా నుడువఁబడిన క్రీస్తుబోధయేయగు).

(7) పచ్చిక్రైస్తవమతబోధకులు భగవద్గీతాపరీక్ష అను శీర్షిక క్రింద ఈవాక్యములనువ్రాసియున్నారు.

"There are some sublime descriptions of God. He is eternal, of infinite power, of unmeasured glory, omnipresent, the source of all that exists. The poem is also strongly marked by the religiousness which has always characterised the Hindus. God is seen

in all things and all things are seen in God. The highest pleasures and honours of the world, even the enjoyment of Indras heaven, are considered far inferior to union with Brahma. The great object of the poem is to show how this end may be gained. As a poetical work, the Gita is Noted for its beauty and sweetness.

(అందుఁగొన్ని ఘనవర్ణనములుకలవు. అతఁడు నిత్యుఁడు సర్వశక్తియుక్తుఁడు. అనంతమహిమా సమేతుఁడు. సర్వాంతర్యామి. సమస్తపదార్థములకుఁ గారణభూతుఁడు. హిందువులప్రధానలక్షణమైయున్న మతౌన్నత్యముచే గ్రంథమువిశేషముగా నలంకరింపఁబడియున్నది. భగవంతునందు సమస్తపదార్థములును సమస్తపదార్థములందు భగవంతునిజూపుచున్నది. ఘౌలికమైనసమస్తానందములును గౌరవములును- ఇంద్రలోక సౌఖ్యముసహా- బ్రహ్మైక్యానందముకంటె చాలతక్కువవిగా నెంచఁబడుచున్నవి. బ్రహ్మైక్యానందఫలప్రాప్తినందుమార్గమును దెలుపుటయేగీతయొక్క ముఖ్యోద్దేశము. కవిత్వవిషయములో మాధుర్యసౌందర్యములకు గీత చాలప్రసిద్ధికెక్కినది).

(8) చంద్రసగరుకోర్టులో ప్రెసిడెంటుపనిచేసిన జకోలియట్టు (Jocolliot) బైబిల్ ఇన్ ఇండియా (Bible in India) అను గ్రంథములో నిట్లువ్రాసినాఁడు.

"But I believe in Christna, philosopher and moralist. I admire his lessons, so sublime and so pure, that later the founder of Christianity in Europe percieved that he could not do better than imitate them."

వేదాంతమును నీతినిబోధించిన కృష్ణునందు నాకునమ్మకముకలదు. ఆయనయుపన్యాసములు (గీతలు) నాకుచాల అద్భుతముగాఁ గాన్పించుచున్నవి. తరువాత బయలువెడలి నపశ్చిమదేశపు క్రైస్తవమతస్థాపకుఁడు కృష్ణునిబోధలనను సరించుటకంటె మఱియొక్కటిచేయలేదు. ఆయానబోధలంత ఘనముగను బవిత్రముగను నున్నవి.

# కీర్తిశేషులైన ప్రతాపచంద్రముజుందారు గారు బ్రహ్మసమాజము.

---

ఆ 1905 మే నెల 25 దినమున మన భరతఖండ వాస్తవ్యుఁడును నత్యుత్తముఁడును, సజ్జనమాన్యుఁడును బ్రహ్మసమాజమతమున కూతకర్తయునై తనజీవితమంతయుఁ దాను ద్రికరణశుద్ధిగానమ్మి యనుష్ఠించినధర్మాచరణప్రవృత్తికై వినియోగపరచిన ప్రతాపచంద్రముజుందారుగారు కీర్తిశేషు

లగుటంబట్టి బ్రహ్మసమాజమతమునకు ముఖ్యోజ్జీవనాధార ముగతించెనని చెప్పవలసివచ్చినది. ఈసత్పురుషుఁడు మృతి నొందుటకుఁ బూర్వమే బ్రహ్మసమాజమతము నానాటికిక్షీణదశకువచ్చుచుండుటఁ దెలిసికొని యందునుగూర్చి యనేకసారులు ముచ్చటించుచువచ్చెను. కొలఁదికాలము క్రిందట నౌన్నత్యదశయందుండి విద్యాధికులచే సన్మానింపఁబడుచు వచ్చిన యీమతసంఘము క్షీణింపమొదలుపెట్టుటకుదీనియంతస్సారరాహిత్యమే ముఖ్యకారణమని తలపవలసియున్నది. ఈ మతావలంబకులలో నిప్పుడు మిగిలియున్నవారిలో సన్యోన్యాభిమానతయు, గౌరవలాఘవములును కార్యశూరత్వమించుకయు లేకుండుటయు మనవారందరు నెఱిఁగియే యున్నారు. ప్రతాపచంద్రముజుందారు గారు జీవించియున్నకాలములో నీసామాజికు లైకమత్యమువహించి పనిజేయుచువచ్చిరి కాని యిప్పుడు పూర్తిగా విడిపోయి తామాచరింపఁ గంకణముఁ గట్టికొనిన మతధర్మములకు విరుద్ధముగాఁ బ్రవర్తించుచుఁ గ్రమక్రమముగా హిందూ మతాభిమానులగుచున్నారనుటకు సందియములేదు. ఈ నూతనమత మీరీతిగా హిందూమతములోఁ గలసిరూపు మాయుటకారంభమయినది. ఇప్పటికించుమించుగా ఏబదిసంవత్సరములకుఁ బూర్వమంకురించి యింతయుచిరకాలములోనే తనకు మాతృకయగు హిందూమతమున సంగమించుటకు గారణములనించుక యోచింపవలసియున్నది. బ్రహ్మసమాజమత

యీవిధముగా క్షీణించుచుండుటందరు నెఱిఁగియున్నయంశ మేయైనను కొద్దికాలములో భరతఖండవాస్తవ్యు లందరు నుబ్రహ్మ సమాజమతావలంబకులగుదరనికొందరువాక్చూరులుద్ఘోషింపుచున్నారు. కర్మమార్గమును నిరాకరించిజ్ఞానమార్గానుసరణముగా మతధర్మములననుష్ఠింపవలయునని బోధింపుచు హిందూమతవిరుద్ధములగు నితరమతధర్మముల నాత్మమతధర్మములుగా బరిగణించు మత మెన్నటికిని జనసామాన్యుల కాదరణీయము కానేరదు. మతధర్మములను మానుషధర్మములను మతచారిత్రములను జక్కఁగాఁ దెలిసికొనగల్గినవారెవ్వరు నిట్టిమతము సర్వజనాదరణీయ మగునని తలఁపరు. హిందూమతమునందు కర్మానుష్ఠాన మెక్కుడై దానిస్వభావౌన్నత్యము జనులకగోచరముగా నుండుటంబట్టియు క్రైస్తవమతప్రాగల్భ్యము నానాటికివ్యాపించుచుండుట చేతను క్రయిస్తవులయందును మహమ్మదీయులయందును మూఢులగుకొందరు హిందూమతమనఁగా విగ్రహారాధనమేయనితలంచునట్లుమనవారుగూడ దలంచుచుండుటవలనను రామమోహనరాయఁడు హిందూమతమందలి కర్మమార్గమునుత్యజించి కేవలజ్ఞానమార్గానుసరణముగా బ్రహ్మసమాజమతమను నొకనూతనమతమును స్థాపించెను. ఈసందర్భమున విగ్రహారాధనము మతమున కవసరమగునా కాదాయని చర్చింపఁబనిలేదు. ఈనడుమ అనేకులగు మహనీయులీవిషయమును గూర్చిచర్చించియేయున్నారు. అయినను

విగ్రహారాధనాదికర్మానుష్ఠానము మతమునకెట్లుముఖ్యమో కొంచెమాలోచింతము. మనయభిప్రాయములనితరులకుద్యోతకము జేయుటకు శబ్దమేరీతిని యావశ్యకమో మతధర్మములను జనసామాన్యులకు బోధపరుచుటకు విగ్రహారాధనాదికర్మానుష్ఠానమంతయవసరము. మృత్స్వరూపవికారమగు భాండమునకును కేవలపదార్థమాత్రమగు మృత్తికకునుగల పదార్థస్వరూప వికారసంబంధమే కేవల మతధర్మమునకును తదనుష్ఠాన సాధనములకును గలదనియెన్నవలెను. కవిహృదయమున నెట్టియభిప్రాయములున్నను శిల్పకారకుడు తానెంత నేర్పరియైనను దనయభిప్రాయమునుగాని నిపుణత్వమునుగాని సర్వజనవిదితముగా బద్యములవలనను శిల్పరచనయందును బ్రకటింపకుండినచో బ్రపంచమునకించుకయు గోచరము కానేరదు. మతధర్మములనుండి తన్మతధర్మసూచకములగు కర్మలను భేదింపశక్యముకాదని మతశాస్త్రములెన్నియో ఘోషించుచున్నవి.

విగ్రహారాధనము దూష్యమని మానుకొనిన మతములవారు సహితము మతగ్రంథములు మొదలగు మరియొక పదార్థములను పూజించుచునేయున్నారు. కానికేవలమును భగవన్నిర్మిత పదార్థములను బూజింప మానుకొనలేరు. ప్రపంచమునందుగల పదార్థములుకొన్ని మనుష్యనిర్మితములుగా మనకగుపించుచున్నను కేవలము భగవన్నిర్మితములనియే తలపకవీలులేదు. క్రైస్తవ మతస్థాపకుడగు క్రీ

స్తునుగూర్చియు నాతఁడుబోధించిన మతధర్మములను గూర్చి యుఁ జెప్పుచున్న బైబిలుగ్రంథమును మహమ్మదీయ మత స్థాపకుఁడగు మహమ్మదుచేబోధింపబడిన తన్మతధర్మములుగ లకురానుగ్రంథమును గురునానకుచేస్థాపింపఁబడిన సీక్కుమత గ్రంథమును ఆయామతములవారికిఁ అమృతసార పట్టణము నదేవాలయమున బూజింపఁబడుచున్నది. మహమ్మదీయులు ను సంస్కారిక క్రైస్తవ మతావలంబకులును తమతమమ తోద్ధారకుల గోరీలచుట్టును దీపములను వెలిగించి వారిఖన నస్థానములను నతిపవిత్రములుగా బరిగణించుచు దైవప్రార్థ నమునకొక మతసమ్మతమగు గ్రంథము నుపయోగించుచు కేవలము విగ్రహారాధనముఁ జేయుచున్నను హిందువులకం. టె నతనికృష్టభావమైన విగ్రహారాధనమును జేయుచునే యున్నారు. కావున ఆకార రహితుఁడును, నిర్గుణుఁడును, నిర్వికారస్వరూపుడును అగు భగవంతుని సాకారరూపమై నపదార్థచిహ్నములచే బూజింపవలెనను మనోవాంఛయెట్లు నిర్మూలము జేయఁబడఁగలదు? మనోవికారమును మొద లంట రూపుమాపుకొనఁగల్గి నిర్మలజ్ఞానపరులై భక్తిపరవ శులగు మహానుభావులు కొందరుమాత్రమే విగ్రహారాధనా దిసాధనము లవసరములేకయే భగవంతునారాధింపఁగలరు కాని జనసామాన్యులకది యులవడనేరదు. జనసామాన్యుల కు విగ్రహారాధనాది సాధనములవసరము. అట్టిసాధనము లులేకపోయినచో వారుకేవల జ్ఞానమార్గానుసరణముగ మ

తానుష్ఠానపరులు ఆవేశసమయమున కానేరరు. కార్డినల్ ల్యామెర్ అను నాంగ్లేయజ్ఞాని చెప్పినవిధముగా భక్తికిఆచారములే ముఖ్యాధారములయియున్నవి.

బ్రహ్మసమాజమతస్థాపకులగు రామమోహన రాయలును దేవేంద్రనాథటాగోరును వేదములను నిరాకరింపకఁ దమమతము హిందూమతముయొక్క శాఖయేయనియు, నువనిషద్బోధకమనియుఁ బరిగణించిరి. వీరిరువురునుకూడ వేదచోదితమును ఆర్షమతమునుగాని హిందూమతధర్మములను మాత్రమే నిరాకరించిరిగాని హిందూమతము కేవలదూష్యమనియు గౌరవార్హమైనది గాదనియు బోధింపకఁ గారణాంతరములవలన హిందూమతమునఁ జేరినదురాచారములనుమాత్రమే ఆర్షమతవిరుద్ధములని ఖండించిరి. తరువాతఁ గేశవచంద్రసేను బ్రహ్మసమాజమతము సర్వమతధర్మసారమనియుఁ గేవలవివేకపరిజ్ఞేయ ధర్మబోధకమగు మతమనియు బోధించుచు దనమతమును సిద్ధాంతపఱచుటకు సకలమతగ్రంథములును సాధనములుగా నంగీకరించెను. పిమ్మట బ్రహ్మసమాజమతస్థులలో నాదిబ్రహ్మసమాజికులనియు సాధారణబ్రహ్మసమాజికులనియు రెండుతెగలేర్పడినవి. ప్రప్రథమమున రామమోహనరాయలుచేతను దేవేంద్రనాథటాగోరుచేతను స్థాపింపఁబడినదియే ఆదిబ్రహ్మసమాజము. తరువాతనవీనముగా నేర్పడినదియే సాధారణబ్రహ్మసమాజము కొంతకాలమయినతరువాతఁ గేశవచంద్రుఁడు

మోజెసును, జీససున్ను, మహమ్మదుమనువు, నారదుఁడు మొదలగు మతస్థాపకులందఱు నీశ్వరాంశా సంభూతులేయనియు వీరందఱుఁ దత్తత్కాలానుసరణమయిన మతధర్మములను బోధించుటకవతరించిన మహానుభావులనియు వారు బోధించిన మతధర్మముల సారమొక్కటియేయనియు నాయామతము లన్యోన్యవిరుద్ధములుగావనియు నుద్ఘోషించి బోధించుచు భక్తియోగానుష్ఠానపరుఁడయ్యెను. అన్ని మతధర్మములను జేరియున్న నవీనమతమెప్పటికి సామాన్యజనాదరణీయముగాక నన్ని మతములవారికిని హాస్యాస్పదముగాఁ బరిణమించుననుటకు సందియములేదు.

అట్టిమతమొక విధమైన మతముగాఁగొందఱిచే నెన్నఁబడినను అనుష్ఠానయోగ్యము మాత్రముగాదు. ఏమతమైనను దన్మతావలంబకుల పూర్వచారిత్రములకును, నాగరికతకును, వివేకజ్ఞానసంపత్తికిని దగియుండుట యత్యావశ్యకము. అట్లుగానిచో నది వ్యాప్తముగాకఁ ద్వరలో నశించిపోవును. మోజెసును మహమ్మదును బోధించిన మతధర్మము లెంత మంచివియైనను, ఎంతఅనుష్ఠానయోగ్యములైనను సామాన్య హిందూజనులకుమాత్రమవి హిందూమతేతరులు బోధించిన ధర్మములని బోధించినఁ గొంచెమైనను రుచింపనేరవు. హిందూమతాభిమానులుగాని క్రీస్తుపేరును మహమ్మదుపేరును జెప్పి హిందువులకు మతబోధచేయుటకంటె వెఱ్ఱిపని మఱియొకటిలేదు. ఈముఖ్యకారణముచేతనే సకలమతధ

ర్మసారములని చెప్పఁబడు మతములన్నియు నీరీతినే యను ష్ఠానయోగ్యములును సామాన్య జనాదరణీయములును గాక నచిరప్రచురములై నశించుట సంభవించుచున్నది. రామకృష్ణపరమహంసవంటి జ్ఞానుల కన్నిమతములును అనుష్ఠాన యోగ్యములై యొక్కటియేయైనను సామాన్యజనులకుమాత్రమట్లు కానేరవు. అట్టి మహానుభావులగు జ్ఞానులన్ని మతగ్రంథములను సమానగౌరవబుద్ధితోడఁ జదివి యూదుమతము, క్రైస్తవమతము, మహమ్మదీయమతము, బౌద్ధమతము మొదలగు స్థూలదృష్టికిఁ బరస్పరవిరోధములుగాఁ గనుపించు మతములన్నియు నొక్కేధర్మమును బోధించునని తెలిసికొని ఆయామతధర్మములనుఁ దమలోఁ గనుగొనిఁ యంగీకరింపఁగలుగుదురు. అట్టిజ్ఞానము సామాన్యజనులకు మాత్రమలవడదు. మహాత్ముల కనుష్ఠానయోగ్యమగు ధర్మములు మూఢుల కెంతమాత్రమును బోధపడవు.

బ్రహ్మసమాజమతము క్షీణించుటకుఁ బైనరెండు వాస్తవమైన ముఖ్యకారణములు జెప్పఁబడినవి. కాని మహానుభావులగు జ్ఞానులును వేదాంతులునుమాత్రమే మతమును క్షీణించుననిగాని నశించుననిగాని యెంచరు. రామమోహనరాయలు జీవించియున్న కాలమున హిందువుల కనుష్ఠానయోగ్యములగు గొన్ని హిందూమతధర్మములు కేవలము ననాదరణీయములై యుండుటయు మహమ్మదీయుల ప్రభుత్వముక్షీణించి యాంగ్లేయుల పరిపాలనమారంభమయి క్రై

స్తవమతబోధ వ్యాప్తమగుచుండుటయు, వేద చోదితము
లగు నార్షమతధర్మము లెట్టివో హిందువులకు జక్కఁగాఁ
దెలియకుండుటయు హిందూమతము కేవలము బాహ్యాడం
బరములచేతను బలువిధములగు కర్మలచేతను మూఢభ
క్తియుక్తమగు దురాచారములచేతను బ్రచ్ఛన్నమై కొంకువ
డిన స్వభావౌన్నత్యము గలిగియుండుటయుఁ దటస్థమగు
టచే నాతఁడప్పుడీ బ్రహ్మసమాజమతమును బోధించెను. ఆ
కాలమున హిందువులలో మూఢభక్తియు బాహ్యాడంబరవేష
ములును బ్రబలెనుగాని హిందూమతము క్షీణదశయందుం
డెననిగాని యార్షమతమడుగంటెననిగాని, హిందూమత
ధర్మము లనాదరణీయములయ్యెననిగాని యెంతమాత్రము
దలఁపరాదు. ఈవిధముగాఁ బ్రపంచమందుగల అన్నిమత
ములునుగూడ మూఢభక్తిజనితమగు దురాచారములచేతను
కేవల బాహ్యాడంబరవేషములచేతను దమతమ యోగ్యత
కొంకానుకప్పును హానిగలిగియుండుటయు నట్టిసమయమున
హిందూమతమునకు బ్రహ్మసమాజమతమువలెనే ఆయామ
తములను బరిశుద్ధిచేయుటకుఁ గొన్నికొన్ని మార్పులు చేయఁ
బడుచుండుటయు మతచారిత్రముల నెఱిఁగినవారికిఁ దెలియ
నియంశముగాదు. మతాభిమానులకు బాహ్యాడంబరమత్యా
వశ్యకమనియు మతాచరణమునకు మూఢభక్తిజనితమగుదు
రాచారము లనుష్ఠానయోగ్యమగు ధర్మములనియుఁదలఁచు
చు హిందూమతము గేవలము కర్మమార్గానుసరణమై దూ

వ్యాపించిన యారాధనలకు లోఁబడియుండుటయు మతమనగా నాచారమేయనియు, మతధర్మములనగా బాహ్యాడంబరములనియు నెంచఁబడుచుండుటయు సంభవించుటచే నీబ్రహ్మసమాజమతస్థాపన కవసరమప్పుడుగలిగినది. తరువాత రామకృష్ణ పరమహంసగారి చేతను వివేకానందులు, అనిబెస్సాంటు మొదలగువారిచేతను హిందూమత ధర్మములను జక్కగాఁ దెలిసికొనఁగలిగిన మనవారందఱును గారణాంతరములవలన హిందూమతమునఁ జేరిన దురాచారములను నిరాకరించి యార్షధర్మ మతానుసరణముగా హిందూమత మవలంబించుచుండుటచే రామమోహనరాయలు బ్రహ్మసమాజమతస్థాపనవలన బోధించిన పరిశుద్ధాస్తిక ధర్మములు హిందూమతధర్మములేయనిగు ర్తెఱిఁగి వాటిననుష్ఠించుచున్నారు. హిందూమత మితరమతములనుండి నేర్చుకొని యవలంబింపవలసిన నూతనధర్మము లేమియును లేవు. హిందూమతమునలేని యుత్తమధర్మములు గాని పరిశుద్ధాచారములు గాని యేయితరమతమందునుగానరావు. బ్రహ్మసమాజమతము క్షీణదశకు వచ్చుటవలనఁ గేవలజ్ఞానమార్గానుసరణమై సామాన్యజనులకనుష్ఠానయోగ్యము గాని మతము చిరకాలమభివృద్ధి నొందనేరదను నంశము విశదీకరించుచుఁ దానేమతమునుండి శాఖాయమానముగా వెలువడియెనో అట్టిమతమయిన హిందూమతమునఁ గ్రమక్రమముగాసంగమించి యంతరించుచు హిందూమతోత్కృష్టతనుజగద్విదితము చేసిచాటించుచున్నది

# బ్రహ్మసమాజమతము హిందూమతమా?

శ్రీమదార్యమతబోధినిలోఁ బ్రచురింపఁబడుచున్న "కీర్తిశేషులైన ప్రతాపచంద్రముజుందారుగారు- బ్రహ్మసమాజము" అను శీర్షికగల వ్యాసమును నేను వ్రాయుచున్నానని భ్రమపడి మదాప్తులగు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు దురాగ్రహావేశపరవశులై "ఆర్యమతబోధినిబ్రహ్మసమాజము" అను శీర్షికక్రింద నేవేవో యవ్యక్త మధురాలాపములను జేసిరి. వీరి తెలివితేటలనుబట్టి ప్రత్యుత్తరమవసరము లేకపోయినను వీరియాశ్రయమునుబట్టి యించుకసమాధానము నిచ్చుచున్నాను. బ్రహ్మసమాజమతము నిక్కముగ హిందూమతమంట ! ఇది పెద్దబొంకు. ఏమన (1) ఈవఱకును హిందూదేశమునందుఁ బుట్టిన ప్రతిమతమును పునర్జన్మవాదము నంగీకరించుచున్నవి. జీవునకుఁ బునర్జన్మము కలదని చెప్పనిమతములు భరతఖండమున నెన్నఁడును బుట్టియుండలేదు. ఇందులకు రావుబహాదరు కందుకూరివీరేశలింగంపంతులువారి గ్రంథపరంపరయే సాక్ష్యమిచ్చుచున్న ది. చూడుడు "ఈవిషయమున (జన్మాంతరవిషయమున) నన్యదేశీయుల మతములెల్లను భిన్నాభిప్రాయములు కలవిగానున్నను మనదేశమునందున్న మతములన్నియు నైకకంఠ్యముగా జీవాత్మకు జన్మపరంపర కలదనియే ఘోషమిచ్చుచు

న్నవి" ఇట్లుండ జన్మపరంపర నంగీకరింపని బ్రహ్మసమాజ మతము హిందూమత మెట్లు కాగలదు. క్రైస్తవ మతస్థుల నేకులు పునర్జన్మవాదము నంగీకరింపరు. వానిననుసరించి నదీమతము. ఇట్టిదానిని పరిశుద్ధహిందూమతమనుట యజ్ఞానము చేతనైనఁ గావలెను. లేకున్న మోసపుతలంపు నైనను గావలెను. (2) హిందూమతములన్నియు పశుపక్ష్యాదులందును శిలాపర్వతాదులందునుగూడ నాత్మ కలదని చెప్పుచున్నవి. ఈనడుమ "బోసు" గారు లోహములకుఁ బ్రాణము కలదని కనిపెట్టి" నాపూర్వులు గంగాతీరమునఁ జిరకాలము క్రిందఁ గనిపెట్టినదానిని నేడు నేను దెలిసికొను స్థితికివచ్చినందుకు సంతసించుచున్నానని చెప్పిన వాక్యములు మీ కెల్లరకు జ్ఞప్తియందుండియే యుండవచ్చును "శిలాపర్వతాది జడపదార్థములయందాత్మయుండునని చెప్పెడుమనవారి సిద్ధాంతము" అని రా॥ బ॥ వీరేశలింగము పంతులవారి వ్రాతవలన శిలాపర్వతాదులందును పశుపక్ష్యాదులందును జీవు నంగీకరించుట హిందూమత లక్షణమని బాలుఁడైనను గ్రిహింపఁగలఁడు. మనుష్యులందు మాత్రమే యాత్మ కలదని క్రీస్తుమతము. ఈమతము ననుసరించి బ్రహ్మసమాజ మతమును మనుష్యులందుమాత్రమే యాత్మ నంగీకరించుచున్నది. ఇది యిఁక హిందూమత మెట్లుకాఁగలదు? ఇఁక మావీరభద్రరావుగారికిఁ దెలివి తేట లెట్లుండఁగలవు? (3) కర్మయనాదియనునవి హిందూమతములు "కర్మయనాదియని యు

_క్తిరహితముగా మనవారు (హిందువులు) తమసిద్ధాంతము ను సమర్థింపజూతురు" అను పంతులవారి వాక్యములీయ ర్థమును బోధించుచున్నవి. క్రైస్తవులు కర్మయనాదియని యంగీకరింపరు. వారిననుసరించి యీ బ్రహ్మసమాజమత మును జగత్తునకు గర్మకును నాదికలదని యంగీకరించును. ఇది హిందూమతమెట్లు కాఁగలదు. మా వీరభద్రరావుగారి వ్రాతలందు సత్యమెట్లుండఁగలదు. (4) స్వల్పబుద్ధి కలవా రికై (యోగులుకానివారికి) ప్రతిమార్చనమును విధించునవి హిందూమతములు. ప్రతిమార్చనము జ్ఞానుల కనవసరమని యు నజ్ఞులకు నవసరమనియు హిందూమతములు ఘోషించుచున్నవి. అంతియేకాని ప్రతిమార్చనమును బొత్తుగా ద్వేషించుటలేదు. క్రీస్తుమతము ప్రతిమార్చనమును ద్వేషించి నిందించుచున్నది. దానిననుసరించి యీ బ్రహ్మసమాజమత మును ప్రతిమార్చనమును ద్వేషించి యజ్ఞులకును బనికిరాదని చెప్పుచున్నది. ఇఁక ఇది హిందూమతమెట్లు కాఁగలదు. మా వీరభద్రరావుగారి వాక్కు లనృతము లెట్లుగాకుండఁగలవు. బౌద్ధులు జైనులు తుదకద్వైతులును గూడ విగ్రహారాధ నము నంగీకరించిరని బుద్ధిమంతులందరు నంగీకరించిన విష యమేకదా ? (5) కర్మయోగ, భక్తియోగ, జ్ఞానయోగా దుల నంగీకరించినవి హిందూమతములు. భక్తియోగమును మాత్రమే విలక్షణ మార్గముగా నవలంబించినది క్రీస్తుమ తము. దానిననుసరించి కేవలభక్తియోగమును మాత్రమే

యంగీకరించినది బ్రహ్మసమాజమతము. ఇది హిందూమత మెట్లు కాఁగలదు? మా వీరభద్రరావుగారు సత్యసంధు లెట్లు కాఁగలరు? (6) హిందూమతములన్నియు దేవునం దు మాతృభావమునుగూడఁ జెప్పుచున్నది. క్రీస్తుమతము దీ నిద్వేషించుచున్నది. బ్రహ్మసమాజమంతియు. ఇది హిందూమ తమెట్లు కాఁగలదు? మావీరభద్రరావుగారి వ్రాఁత బొంకె ట్లుగాకుండఁ గలదు? (7) హిందూమతము లాత్మను అవయ విగాను మనస్సును అవయవముగాను దెల్పుచున్నవి. క్రైస్త వాదిమతము లాత్మనుగూర్చి తిన్నఁగా బోధింపక పోవుటయు కాక మనస్సునే యాత్మగా భావించుచున్నవి. వాని ననుస రించి బ్రహ్మసమాజమతమును మనస్సేయాత్మయనిబోధించు చున్నయది. మనస్సే యాత్మయని రావుబహద్దర్ కందుకూరి వీరేశలింగం పంతులవారు తమ గ్రంథములో వ్రాసి పెట్టి రి. ఇట్టిది హిందూమతమెట్లు కాఁగలదు. మా వీరభద్రరా వుగారిమాట బూటకములమాట యెట్లుకాకుండఁగలదు? ఎంచఁబోయిన నిట్టి వనేకములు కలవు. ఈవిధముగాఁ బ్ర ధానవిషయములందుననే హిందూమతములను విడచి క్రీస్తు మతమును బ్రహ్మసమాజ మతము శరణు జొచ్చుచున్నది. అంతియగాక సామాన్య విషయములందుఁ గూడ నియ్యది హిందూమతాచారములనువిడచి క్రీస్తు మతాచార ములనే యవలంబింపఁబొల్పడుచున్నది. చూడుఁడు. శవములను రు ద్రభూమికిఁ దీసుకొనిపోవు విధమునందు మార్పు పెట్టనెంచి

శ్రీవీరేశలింగము పంతులవారు బసవరాజు గవర్రాజుగారి శిశువు చనిపోగా శవము పట్టెడగిన పెట్టెనొకదానిని జేయించి యందులో నాశిశు కళేబరమును భద్రము చేసి మూతకు మేకులు బిగించి దానిని దీసుకొని పోవుటకై యొకగుర్రపు బండికై ప్రయత్నము చేసి అట్టిది దొరకకపోగా సామాన్యపు బండిలో పెట్టుకొని తీసికొని పోయి రుద్ర భూమిలో బ్రాతి పెట్టక గవర్రాజుగారి తోటలోఁ బూడ్చివచ్చిరి. ఇది క్రైస్తవుల ననుకరించుట కాదా? దైవప్రార్థనము చేయుటలో హిందూ మతము ననుసరింపక క్రైస్తవపద్ధతుల ననుసరించి ప్రార్థనామందిరములను స్థాపించుకొనుచున్నారు. ఇది క్రైస్తవుల ననుకరించుట కాదా? ఏతన్మతస్థులు క్రైస్తవులవలె జుట్టులకత్తిరించుకొనుచున్నారు. ఇది క్రైస్తవుల ననుకరించుట కాదా? అందులకే కదా బ్రహ్మసమాజ మనఁగాఁ "జుట్టు కత్తిరింపుల మత" మనువారను వాడుక వచ్చినది? బ్రహ్మ సమాజ మతము క్రీస్తుమతము ననుకరించునది గావుననే కదా బ్రహ్మసమాజ మతబోధకులుగా నుండగోరువారు ఇంగ్లాడు వెళ్ళి యచ్చట నేర్చునందుచున్నారు? గ్రంథ విస్తరభీతిచే నీవిషయ మంతటితో గట్టిపెట్టి బ్రహ్మసమాజ మతమును క్రైస్తవమత వికారముగా నెవరెవరు చెప్పియున్నారనగా:—

సుప్రసిద్ధములగు మతములనెల్ల బాగుగాఁ బరికించిన విజ్ఞులును రాగద్వేషాదిపక్షములతో నవసరములేని సన్న్యాసులు

నగువివేకానంద స్వాములవారు బ్రహ్మసమాజికులనుగూర్చి యిట్లు వ్రాసియున్నారు.

"What harm to the Christian Missionary that the Hindus are trying to cleanse their own houses? what injury will it do the Brahma Samaj and other reform bodies that the Hindus are trying their best to reform themselves. Why should they stand in opposition? why should they be the greatest enemies of these movements? why? I ask. It seems to me that their hatred and jealousy are so bitter that no why or how can be asked there."

(హిందువులు తమ్ముఁదాము బాగుచేసికొనఁబ్రయత్నించినదానకై క్రైస్తవమిషనరీలకేమిహాని? హిందువులు తమ్ముదాము సంస్కరించుకొనఁ బ్రయత్నించిన దానఁబ్రహ్మసమాజికులకును నితరసంఘ సంస్కర్తలకును నేమిహాని? వీరేలయభ్యంతరపెట్టవలయును? వీరేల యీయుద్యమములకు ఘనశత్రువులు కావలెను? అదేలయని యడుగుచున్నాఁడను. వారల గిట్టనితనమునకును మాత్సర్యమునకును అకాండతాండవమైన గమనిక కలదని తలంచెదను.)

పై వాక్యములనుబట్టిచూచిన హిందువుల మనుకొనువారికి క్రైస్తవులవలెనే బ్రాహ్మసామాజికులును గర్భశత్రువులై హిందువుల బాగునుజూచి యోర్వజాలనివారలై యున్నారని బాలునికైనను బాగుగా బోధపడఁగలదుగదా. ఈ వాక్యములు సర్వవిధముల సత్యములగుచున్నవి.

"సత్యమేవజయతినానృతమ్" ముండకోపనిషత్తు.

అవసరమునుబట్టి బ్రహ్మసమాజ మతమునకును హిందూమతమునకుంగల భేదమును నేమిదివఱకే విపులముగాఁ జూపియున్నాము. దానినంతను జదివి యీశ్వరవాది పత్రికాధిపతిగారు కారణమును దెలుపకయే యధఃకరింప బ్రయత్నము చేయుచుఁ దమది యుపనిషన్మతమనియుఁ దమదియే నిక్కమైన హిందూమతమనియుఁ జెప్పసాహసించిరి. మతమునకు బ్రధానమైనది యాత్మజ్ఞానము, ఈవిషయముననే వీరుపనిషన్మతము నంగీకరించుటలేదు. ఎట్లన, ఆత్మనిత్యము అనఁగా నుత్పత్తియు నాశమును లేనిదియని యుపనిషత్తులు ఘోషించుచున్నవి. బ్రాహ్మ సామాజికులన్ననో యాత్మకు నాశములేదుగాని యుత్పత్తికలదని చెప్పుచున్నారు. ఆత్మకుఁ బునర్జన్మముకలదని యుపనిషత్తులు చాటుచున్నవి. బ్రాహ్మ సామాజికులాత్మకుఁ బునర్జన్మము నంగీకరించుటలేదు. ఉపనిషత్తులు కర్మమనాదియని చెప్పుచున్నవి. బ్రాహ్మసామాజికు లీసిద్ధాంతము నంగీకరింపక పోవుటయేకాక యధిక్షేపించుటకుఁగూడ సాహసించుచున్నారు. ఉపనిషత్తులు జగదుత్పత్తికిఁగారణము పరిణామమని చెప్పుచున్నవి. బ్రాహ్మ సామాజికులు దీనికి సృష్టికారణమని చెప్పుచున్నారు. అనఁగా అభావమునుండియే భగవంతుఁడీజగత్తును గల్పించినాఁడని చెప్పుచున్నారు. ప్రధానాంశములలోనే భేదములిట్టివనేకములుకలవు. ఈసిద్ధాంతములన్నిటియందును బ్రాహ్మసా

మాజికులు క్రైస్తవుల ననుసరించిరిగాని యుపనిషత్తుల ననుసరింపలేదు. తాముహిందువులము కామని యిదివఱకే జెప్పుకొనినారు. తాము క్రీస్తుమార్గము ననుసరించుచున్నామని నొక్కివక్కాణించియున్నారు. ఈవాక్యముల నన్నిటిని ఇప్పటి బ్రాహ్మసామాజికాగ్రగణ్యులగు పండితశివనాథశాస్త్రిగారే వ్రాసియున్నారు. ఇట్టివారు తమది యుపనిషన్మతమనుటకు సాహసించిన నింతకంటె వింత వేఱొండుండఁగలదా.

### క్రీస్తుమతము హిందూమతమేలకాదు.

క్రీస్తుమత వికారమైన బ్రహ్మసమాజమతము వేదమతమైనచోఁ గ్రీస్తుమతము మాత్రము వేదమతముకాదా! ఏలకాదు. ఈ విషయమై యిదివఱకే క్రైస్తవులు గ్రంథములువ్రాసియున్నారు. వారాగ్రంథములలోఁ జెప్పినవాక్యములనీక్రింద నిచ్చుచున్నాము. "క్రీస్తుమతమునకును హిందూమతమునకునుండు సంబంధము" అనుగ్రంథములో క్రైస్తవులిట్లువ్రాసిరి:—

"ఈయజ్ఞమున కింతయాధిక్యమెందువలన కలిగినదంటే సామవేదములోని తాండియమహాబ్రాహ్మణములో"

"ప్రజాపతిర్దేవేభ్యఆత్మానంయజ్ఞంకృత్వాప్రాయచ్ఛత్"

"అనగా, ఈజగత్తునకు సృష్టికర్తయు, రక్షకుడును అ

యినట్టియు సృష్టికిపూర్వమే కలిగినపురుషుడును విశ్వకర్మ యను అయ్యున్న ఆప్రజాపతి తనను తానే యాగపశువుగ నర్పించుకొనెను"

"సోకామయమత మేధ్యంమఇదంస్యాత్ ఆత్మన్యనేనస్యామ్"

"అనగా బృహదారణ్యకమను ఉపనిషత్తు" ప్రజాపతి గొప్పయజ్ఞము చేయుటకుఁదలఁచి యజ్ఞమునకుతగినశరీరము నాకుకలుగునుగాక. అందులోనే నేనవతరింతునుగాక. అని యు"

"తస్మాత్సర్వదైవత్యంప్రోక్షితం ప్రాజాపత్యమాలభంతే। యాజ్ఞికా ఏనంఏషవా అశ్వమేధః"

"అనగా యాజ్ఞికులు అశ్వమేధయాగమును చేయునపుడు సాక్షాత్తు ప్రజాపతినే అనగా సర్వేశ్వరునే వధించినట్లు అర్పించిరి. అనియు"

"శతపథబ్రాహ్మణము ప్రజాపతినిగురించి ఆయన సగముమర్త్యుడనియు, సగము అమర్త్యుడనియు చెప్పి

"తస్యహప్రజాపతేరర్థమేవమర్త్యమాసీనర్థమమృతం"

అని యున్నదనియు మొదలయిన సంగతులుచెప్పి తుదినిట్లు క్రైస్తవులు సిద్ధాంతీకరించిరి.

"ప్రజాపతి తననుతానే యాగపశువుగ నర్పించికొనిన సంగతి విషయము యిదివఱకు చెప్పినవి యావత్తును దేవుఁడును మనుజుఁడును మనకుసాక్షాత్తు యిమ్మానుయేలును

మర్త్యుఁడును అమర్త్యుఁడును, మనకొఱకై తనను దేవునికి పరిమళ వాసనార్థకమైన కానుకగను యాగపశువుగను అర్పించుకొనినవాడును ఇదివరలో చేయబడిన యాగార్పణలు అన్నియు ఎవనియొక్క సూచనలును ప్రతిబింబములును అయ్యున్నవో అట్టివాఁడును తనమరణమువల్ల అనఁగా తనను యాగపశువుగ అర్పించుకొనినందువల్ల మృత్యువును జయించి సువార్తద్వారా ప్రాణమును అమరత్వమును వెలుతురులోనికి తెచ్చినవాఁడును, అయినబయిబిలులోని క్రీస్తువివరణకు ఆశ్చర్యముగ పోలియున్నది. వేదములో చెప్పియున్న ప్రజాపతి లక్షణములన్నియు క్రీస్తుప్రభువునుగురించి పయిన చెప్పఁబడినవర్ణనకు ఆశ్చర్యముగ సమీపించుచున్నవి కనుకనే క్రీస్తుమతమునందలి రక్షణార్థమైన పరమరహస్యములను ఆశ్చర్యముగ దృఢపరచుచున్నవి. ”

ఈవిధముగ శ్రుతులును శ్రుత్యంతములును క్రీస్తుమతమును బోధించుచున్నట్లె బ్రహ్మసామాజ మతమునుగూడ బోధించుచున్నవి. ఆహేతువుచే క్రీస్తుమతము హిందూమతమగుచో బ్రహ్మసామాజమతమును హిందూమతమేయగును. కానిందు దాననేమియు హాని లేదు. ఇదివఱకు “మేము హిందువులముకాము క్రీస్తుశిష్యులము” అని భావించుకొనిన బ్రాహ్మసామాజిక సోదరులిప్పుడు హిందువులమేయనియు దమది యువనిషన్మతమేయనియుఁ జెప్పుకొనుచున్నందులకు మేమును సంతసించుచున్నాము. ఇదివఱకే హిందూమతము

న కనేకశాఖలుగలవు. ఇప్పుడిదియొక నూత్నపల్లవమైనచో హిందూమత మహావృక్షము శాఖోపశాఖలుగా నిట్లు వ్యాపించుచున్నందులకు హిందువైనవాఁడెవ్వఁడు సంతసింపఁడు? సంతసించునుగాని యిది బదనికగాని శాఖకాదు. అందులకై విచారింపవలసియున్నది.

## పురాణమతమువేఱా?

"మేము హిందూమతమని చెప్పునప్పుడు సామాన్యజనాదరణీయమైన పౌరాణికహిందూమతమనియు బ్రహ్మమతమని చెప్పునప్పుడు ఉపనిషద్బోధితమైనయుత్తమహిందూమతమనియుగ నునింపఁగోరుచున్నాము" అనియీశ్వరవాదిపత్రికాదిపతులు వ్రాయించిరి. దీనివలనఉపనిషద్ బోధితమైన హిందూ మతమువేఱును పురాణబోధితమైన హిందూమతమువేఱును నైయున్నవని వీరి తాత్పర్యమైనట్లు స్పష్టమగుచున్నది. ఇదితప్పుటూహ. ఉపనిషన్మతమే పురాణమతము. పురాణమతమే యుపనిషన్మతమునైయున్నవి. ఇందులకుఁ బ్రమాణముల నిక్రిందనిచ్చుచున్నాము.

1 శ్లో॥ ఇతిహాసపురాణాభ్యాంవేదార్థముప బృంహయేత్।
భిభేత్యల్పశ్రుతాద్వేదోమామయంప్రహరిష్యతి॥ "
వసిష్ఠస్మృతి.

2 శ్లో॥ వేదోపబృంహణార్థత్వాత్ పురాణంవేదఏవహి।
వేదోపాంగవిధిత్వేనపురాణంవేదఏవచ॥ "
పంచరత్నవ్యాఖ్య.

3 "శ్లో॥ యద్వేదాత్ప్రభు సమ్మితాదధిగతంశబ్దప్రధానాచ్చిరం। యచ్చార్థప్రవణాత్పురాణవచనాదిష్టం సుహృత్సమ్మితాత్ "

ప్రతాపరుద్రీయము.

4 శ్లో॥ పురాణభారతవచనానాంవేదరూపత్వేనప్రామాణ్యం నిర్వివాదం।పురాణంపంచమోవేదః భారతంపంచమో వేదః ఇతితయోర్వేదత్వోక్తేః॥ "

సాహిత్యరత్నాకరము.

వీనియందన్నిటియందును పురాణము వేదమతమును బోధించునని చెప్పఁబడియున్నది కాని యుపనిషన్మతమును బోధించునని లేదందురేని, అట్లనఁదగదు. వేదమునందలి కర్మకాండ జ్ఞానకాండములలోఁ గర్మకాండమును బోధించునవి ధర్మశాస్త్రములు జ్ఞానకాండమును ప్రధానము చేసికొనినది పురాణము. ఇందులకు ప్రమాణము:—

"శ్లో॥ ప్రాయేణపూర్వభాగోర్థో ధర్మశాస్త్రేణకథ్యతే। ఇతిహాసపురాణాభ్యాం వేదాంతార్థఃప్రకాశతే॥"

శ్రీధరకృతరామాయణవ్యాఖ్య.

కానపురాణములు వేదార్థమును బోధించుననఁగా నుత్తరభాగమగు నుపనిషత్తుల బోధించునని భావము. ఇట్లు హిందువులుమాత్రమే చెప్పియుండలేదు. బ్రాహ్మసామాజికులును వీనినిగౌరవించుచున్నారు.

రాజా రామమోహనరాయలవారు.

"The Pooranas &c. agreeable to the Vedant represent God in every way as incomprehensible and without form" (భగవంతునిగూర్చి పురాణములు వేదాంతాను సారముగానే బోధించుచున్నవి)

కేశవచంద్రసేనులవారు.

"The road is clear enough; it lies through your numerous Puranas & Epices. Never were we so struck with the divinity of the eclectic method as when we explored the gloomy regions of mythological India"

(పురాణము మంచిమార్గమని యీవాక్యములు బోధించుచున్నవి. అనఁగా వేదాంతమనుటయే)

సీతానాథతత్వభూషణులవారు.

"Behind us is a glorious past illumined by the teachings of the srutis, the Brahmanas, the Upanishads, Buddhism, the smritis the Puranas and the Tantras"(ఉపనిషదాదులవలెనే పురాణములు లోకమును ప్రకాశింపఁ జేయుచున్నవని దీనితాత్పర్యము).

ఇందునుగూర్చి రోమేషుచంద్రదత్తుగారి వాక్యములనుగూడ నిటనిచ్చుచున్నాము.

"Both Vedic Hinduism and Puranic Hinduism recognise one great God the all-pervading Breath the

universal Soul of the universe" (ఉపనిషన్మతమునుపురాణమతమును నొక్కటియేయని దీనితాత్పర్యము) ప్రాజ్ఞులెల్లరు నిటుచెప్పుచుండఁగాఁ బురాణమతమువేఱనియు ఉపనిషన్మతము వేఱనియుఁ జెప్ప నీశ్వరవాది పత్రికాధిపతిగారు సాహసించుచున్నారు. కానిందు వారీవిషయమునఁ జెప్పినది యంతయు నైనతరువాత సత్యనిర్ధారణార్థమై వారివ్రాత నుచితరీతిని విమర్శించుచున్నాము.

## బ్రహ్మమతము—ఈశ్వరవాది.

ఈశ్వరవాదియను పత్రికారాజమును బ్రకటించు మాసోదరులు తమ 1906 నవంబరు సంచికలో నుమ్ముంగూర్చి యిట్లనుగ్రహపూర్వకముగా వ్రాయించియున్నారు.

"ఆర్యమతబోధినిపత్రికాధిపతులవంటి పండితులుసహితము బ్రాహ్మమతముజాత్యుకత్తెరింపులమతమనియు క్రైస్తవమతముయొక్క యవతారాంతరమే యనియు, మొదలగునపనిందల నారోపించుచుండ జనసామాన్యమునకీవిషయము గోచరముగా నుండెననుట యథార్థమని మనమందర మామోదింపవలసినదేగదా" అని.

ఇదివ్రాసిన మాసోదరులు మాయభిప్రాయమును బాగుగా గ్రహించి యుండలేదని చెప్పవలసి వచ్చినందులకుఁ జింతిల్లుచున్నారము. హిందువులమైనమేము పరమతముల వృథాగా నిందింపము. నాస్తికత హెచ్చుచున్న యీకాలములో ఆస్తికతకై పాటుపడు మతము దేనిని జూచినను మాకు పరమానందము. భగవదారాధనమును బోధించు బ్రాహ్మమతము నింద్యమని మాతలంపెంతమాత్రమునుగాదు. హిందూమతముయొక్క మొదటి ధర్మము పరమతసహనముకలిగియుండుట. ఈవిషయమున హిందువులను మించినవారులేరని ప్రాజ్ఞులగు నన్యమతస్థులెల్లరు నంగీకరించియే యున్నారు. హిందువుల మతసహనమునుగూర్చి బ్రహ్మసమాజమతమునకు మూలపురుషుండగు రాజా రామమోహనరాయలవారిట్లువ్రాసియున్నారు.

"If is well-known to the whole world, that no people on earth are more tolerant than the Hindus who believe all men to be equally within the reach of Divine beneficence."

(దైవానుగ్రహమును లోకులెల్లరు సమానముగా గ్రహింపఁగలరని నమ్ముహిందువులకంటె నెక్కుడుసహనముగలవారు లోకములోలేరని యందఱకును దెలిసినవిషయమే.)

ఇట్లే ఖండాంతర పండితులుకూడా వ్రాసి యున్నారు. బ్రహ్మసమాజపు మూలపురుషుఁడు చెప్పినట్లుగా నియ్యది యందఱును అంగీకరించిన రాద్ధాంతాంశమే గాన దీనింగూ

ర్చి గ్రంథవిస్తరము చేయనవసరములేదు.

మహమ్మదీయులు క్రైస్తవులు బ్రాహ్మసామాజికులు మనిపూని హిందూమతమును అధిక్షేపించుచుందురు గావున స్వమత రక్షణార్థమై హిందూమతస్థులు పరమతము లందలి లోపముల నెత్తిచూపుచున్నారేకాని దుర్వృత్తితోఁగా దని మాసోదరులును తలంపవలెను.

మా బ్రాహ్మసామాజిక సోదరులు తమది పరిశుద్ధాస్తిక మతమనియు నున్నతమతమనియుఁ జెప్పికొనుటతోఁ దృప్తి నందక పరమతములఁ బరిపరివిధముల నిందింపుచున్నారు గాన నీనూత్నమతముయొక్క పరిశుద్ధత యెట్టిదో యౌన్నత్య మెట్టిదో యించుక లోకులకు బోధలోనికిఁ దెచ్చుచున్నార ము. మేము బ్రహ్మసమాజమనిన జుట్టుకత్తెరింపుల మతమ నినుదువలేదు. బ్రాహ్మసామాజికులే తమ సత్యవాదినిలో బ్రహ్మసమాజ మతమనిన లోకులు జుట్టుకత్తెరింపుల మ తముగాఁ దలంచుచున్నారు అని వ్రాసికొనియున్నారు. ఆ విషయముననే మేముదహరించితిమి. మేమీ యపవాదమును నేయలేదు. లోకములో నిదివరకే యీయపవాదముకలదు. ఇదియూరక పుట్టలేదని మేముచెప్పి యున్నమాట సత్యము. ఆకారణముల నీక్రింద నిచ్చుచున్నారము.

౧. ఈ బ్రహ్మసమాజమతమున కెవి ధర్మములని యె చ్చటను జెప్పబడి యుండలేదు. బ్రహ్మ సమాజమత ధర్మ ములేవియనినఁ దెలుపు గ్రంథమేదియు లేదు. ఈవాక్యముల

న మేమనుటలేదు. బ్రాహ్మసామాజికులే తమలోదామను కొనుచున్నారు. ఈనడుమ హేమచంద్రసర్కారువారు మా గ్రామమువిచ్చేసినపుడు వాదమువారితోటనొక సభజరిగినది. ఆసభలో నీపురవు బ్రాహ్మసామాజికులొకరు మనమతధర్మము లివియని తెలుపు గ్రంథమేదియును లేకపోవుటచే నిర్యాదిబాగుగా బోధలోనికివచ్చుటలేదు. కాబట్టి యీలోపమును నివారింపవలెనని చెప్పియుండిరి. 'సత్యవాదిని' అను బ్రాహ్మ సామాజిక పత్రికలో నిట్లువ్రాయబడి యున్నది.

"We are dissatisfied with the existing faiths; we are dissatisfied with the existing philosophies. What is then the definite faith that we offer to our brethren? What is the philosophy of our faith."

(ఇదివరకున్న భక్తులనీూదను వేదాంతములమీద మనకు నమ్మకముపోయినది. ఇక మనము మనసోదరుల కిదమిద్ధమని చూపినభక్తిమార్గమేది? వేదాంతమేది?)

2. మతధర్మములందు నిరూపణ నియామకములు లేకపోవుటయకాక యిదివరకున్న నియమములన్నియుఁ దీసివేయబడుట హద్దులేక పంచరింప గోరువారెల్లరు జుట్టును కత్తిరించుకొనుటకును యిచ్చవచ్చినట్లు తినుటకు ననువు పడునని యిందుప్రవేశింపఁ జొచ్చిరి. ఇదియును మేముకల్పించి నదిగా జదువరులుతలంపరాదు. బ్రాహ్మసామాజికాగ్రణులగు ప్రతాపచంద్రముజుందారుగారు వ్రాసిన కేశవచంద్రసేనులవారి జీవితములో నిట్లువ్రాయఁబడియున్నది.

"perhaps an ecoentric character joined the Brahma Somaj more for the free eating than the practice of religion there"

(బ్రహ్మసమాజ మతమునందు మతధర్మముల ననుష్ఠించుట కంటె స్వేచ్ఛగా తినుటకై దుందుడుకు మానసులు బ్రహ్మసమాజమునఁ బ్రవేశింపఁ జొచ్చిరి.) జుట్టులు పీకికొని నంతన జన్నిదముల ద్రెంచికొని నంతన యది మతానుష్ఠానము కానేరదు. స్వేచ్ఛగా నందరుఁ గలసితినుట మతానుష్ఠానము కానేరదు. పై గ్రంథమునందేమరల నిట్లువ్రాయఁబడియున్నది.

"Enthusiastic Christian Missionaries, official philanthrophists, and immature ethnic philosophers of all kinds, looked with complaence for the approaching or actual downfall of caste. 'Idolatry, they said, was doomed. And so indeed it was. But no one gave a moment's reflection to the question whether the doom of caste and idolatry wuold not at the same time mean the doom of the fine old national character.

ఇఁక లోకులీమతమును జుట్లుకత్తిరింపుల మతముగా దలంచుటలో నేమిదోసమున్నదో యాలోచింపుఁడు. లోకము జోలి మనకేందులకు. ఈమతము యొక్క పరిశుద్ధాస్తికతను గూర్చియు నౌన్నత్యముం గూర్చియు ముచ్చటించుకొందము

## 11. శాఖలు.

1. లక్షలకొలది కాలములనుండి ప్రసిద్ధములై యున్న

హిందుమతము మున్నగు వానియందుగల శాఖాభేదముల బరిహాసించుచున్న యీమతముపుట్టి యొకశతాబ్దమైనఁ గాలేదు. ఇట్టిస్థితియందుగల యీమతమప్పుడే బహుశాఖలుగా విడిపోయినది. 1. మూలబ్రహ్మసమాజము 2. ఆదిబ్రహ్మసమాజము 3. సాధారణ బ్రహ్మసమాజము 4. హైందవబ్రహ్మసమాజము 5. నూత్నవిభాగ బ్రహ్మసమాజము 6. దేవసమాజము 7. వైష్ణవబ్రహ్మసమాజము 8. వేదబ్రహ్మసమాజము 9. దక్షిణహిందూబ్రహ్మసమాజము 10 ప్రార్థనాసమాజము 11. ఆస్తికబ్రహ్మ సమాజము అని పదునొకండు శాఖలు కలిగినవి. ఇదివరిశుద్ధత! ఇది యౌన్నత్యము.

### శాఖలందు బరస్పరద్వేషము.

హిందూమతమునంగల శాఖలలో బరస్పర ద్వేషములు కలవని పరిహాసించు మనబ్రాహ్మసామాజిక సోదరులలో బరస్పరద్వేషములు మెండుగా గలవు. నూత్న విభాగ బ్రహ్మసమాజము (New despensation) నందుగలలోపముల నెంచుచు సాధారణబ్రహ్మ సామాజికాగ్రణులగు పండిటు శివనాథశాస్త్రిగారు పెద్దపొత్తమువిరచించి చక్కనియక్కరములతో నచ్చొత్తించి ప్రచురించియున్నారు. ఈసాధారణ బ్రహ్మసామాజమునందుగల దోషముల నెత్తిచూపుచు మరల నూతనవిభాగ బ్రహ్మసమాజిక శ్రేష్ఠులగు ప్రతాపచంద్ర ముజుందారుగారొక పెద్దగ్రంథమును లెస్సగా ముద్రింపించి ప్రచురించిరి. ఇందు మూర్ఖాది బిరుదావళులు కూడ

దమసోదరుల కొనసాగబడియున్నవి. ఘనోద్యమములువేనికిని వీరెల్లరు నేకీభవింపరు. వీరందరును గలసి యొకకలాశాలను స్థాపించుట దుస్సాధ్యమని ఇండియన్ మెస్సెంజరు అను బ్రాహ్మసామాజిక పత్రికలో నిట్లు వ్రాయఁ బడియున్నది.

'And the few among us who might be said to possess that knowledge had hardly any common philosophy to teach. . Even if they had a common creed, they had no common body of arguments or evidences in which they agreed. We may add that even if we may have a small number who held a common philosophy of Brahmaism, they cannot be brought together and to conduct a college made'

(మనలో వేదాంత జ్ఞానము కలవారు మిక్కిలితక్కువ. వారిలోనైనను బోధించుటకు సర్వసాధారణమైన వేదాంతములేదు. అందఱికి సమాన ధర్మములు కొన్ని యున్నను యుక్తిప్రమాణములలో నందఱు నేకీభవింపరు. బ్రాహ్మసామాజపువేదాంత మొక్కటి యొకకొందఱి కున్నదనినను వారు అందరు కలిసికళాశాలను స్థాపించునట్లుచేయుట దుర్ఘటము.)

ఐకమత్యా భావముతోడను అంతః కలహములతోడను: నిండియుండిన యీబ్రహ్మసమాజము యొక్క పరిశుద్ధాస్తికతయు నౌన్నత్యమును నిట్టివై యున్నవి. ఐనను దమ సోదరుల కు హిందువులందు నైకమత్యములేదని పరిహాసించు బ్రా

హ్మసామాజికపు సోదరులు 'హిందూమహాజనసభ' మున్నగు ప్రహసనములను వ్రాసి వాసింగాంచియున్నారు. ఎవరిమో ముఖారికి గాన్పింపదుగదా!

ప్రకృతి నారాధించుట.

పోనిందు శాఖలలో నంతఃకలహము లుండినను వీరియారాధనములోఁ పరిశుద్ధాస్తికతయు నౌన్నత్యమును నున్నవే మోయనిన నవియు నున్నవే. తమహిందూసోదరులు అగ్నినారాధింతురనియు నుదకముఁబూజింతురనియు హేళనముచేయువీరు అగ్నినారాధించు వారుగను జలాదులను బూజించు వారుగను నున్నారు. ఈ క్రిందియంశము చదువరులసంశయ నివారణము చేయఁగలదు.

కేశవచంద్రసేనులనువారగ్నిని ఆరాధించిహోమము వేల్చిరి. అగ్నిలో సమిధలనుంచి యాజ్యహోమముజేసియగ్నిని ట్లు స్తుతించిరి.

'O thou blazing Agni (fire) great, great art thou, great among the forces of creation. We shall honor thee and magnify thee because of thy greatness & majesty. Thou art not God. We do not adore thee but in thee dwells the Lord, the Eternal Inextinguishable Flame, the Light of the Universe, the ineminent Fire, Fire of fire whom fire doth reveal & glorify. O thou brilliant Agni, in thee we hold our Resplendent Lord'

(ఓ దివ్యదగ్ని నీవుమిక్కిలి ఘనుఁడవు. సృష్టిలో ఘనుఁడవు. మేము నినుగౌరవించి ఘనపరచెదము. ఎందుచేతనన నీఘనతను నీయాధిక్యతను బట్టి. నీవు దేవుఁడవుకావు. నిను బూజింపముకాని నీయందు అవిచ్ఛిన్నానంతజ్యోతియు నున్నట్టియు అగ్ని యెవనిమహిమల వ్యక్తీకరించునో యట్టియగ్నులలో నగ్నియైనట్టియు ప్రభువు నీయందు నివసించుచున్నాఁడు. ఓప్రకాశమానాగ్ని మాప్రకాశించుచున్న ప్రభువును నీలోఁ జూతుము )

ఇదియగ్నినారాధించుటకాదా ? అవును. ‘ అగ్ని నీవు దేవుడవుకావు. నీయందున్న దేవుని మేము పూజింతు ’ మని నాఁడు గానది యగ్నినిబూజించుట కాదందురేని దీనింగూర్చి బ్రాహ్మసామాజికులగు పండిత శివనాథశాస్త్రులవా రిటు వ్రాసి యున్నారు గనుఁడు.

‘It is a common remark with intelligent idolaters, that in bowing before the idol they do not worship it, but they worship God who as an Omnipresent Being resides in it. Does not Mr. Sen follow the same argument when he offers his thanks givings to fire or water and says ‘thou art not God, but in thee dwells the lord. Is not such practice half way to idolatry?

(వివేకులగు విగ్రహారాధకులు తాము విగ్రహముకడ మ్రొక్కుటలో నావిగ్రహమును బూజించుట లేదనియు సర్వాంతర్యామియై యందు నిలిచియున్న దేవునే పూజించుచున్నామనియుఁ జెప్పుట సర్వసామాన్యము. సేనుగారు తాము

అగ్నికిని ఉదకమునకును వందనములను సమర్పించి 'నీవుదే వుఁడవుకావు. నీయందా ప్రభువు నివసించియున్నాఁ' డనుట లోఁబైరీతి వాదమునే చేయుచుండలేదా? ఇదియుసగపాలు విగ్రహారాధనముకాదా?)

ధ్వజారోహణోత్సవము.

బ్రాహ్మసామాజికశ్రేష్ఠులగు కేశచంద్రసేనులవారు తమ సామాజికులతోఁ గూడి ధ్వజారోహణమును గావించి ఆరతులను వెలిగించి చేతపట్టుకొని దానిచుట్టును దిరిగి కరతాళములు తట్టుచు సంగీతములు పాడుచునాడుచుఁ బూజసలిపిరి. అప్పుడు సేనుగారు ఇట్లుపలికిరి.

'Behold the flag of the New Dispensation!' The silken flag is crimson with the blood of martyrs. It is the flag of the Great king of Heaven and Earth the one Supreme Lord &c.'

(నూత్నవిభాగ సమాజముయొక్క ధ్వజమును జూడుఁడు. ఈపట్టు పెక్కుమ ఘనకార్యముల నిమిత్తమై తమజీవితముల నిచ్చినవారిరక్తముచే సిక్తమై రక్తమై యున్నది. ఇది భూమ్యంతరిక్షముల ప్రభువగు పరాత్పరుని ధ్వజమైయున్నది మొ॥)

ఇదియును విగ్రహారాధనమే యని శివనాథశాస్త్రిలవారు వ్రాసియున్నారు.

ఇంతయేల విగ్రహారాధనము పూర్తిగాఁ ద్యజింపఁ దగి నదికాదని సేనులవారు చెప్పియేయున్నారుకదా !

('Hindu idolatry is not to be altogether overlooked or rejected')

ఇది బ్రాహ్మసామాజిక మతముయొక్క పరిశుద్ధాస్తిక తయు నౌన్నత్యమును.

నరుని దేవాంశజునిగాఁ బూజించుట.

కేశవచంద్రసేనులవారిని దైవసములనుగా భావించి తచ్ఛిష్యులుపూజించిరి. ఈవిషయ మిదివఱలో నార్యపాతబోధినిలో వాయఁబడియేయున్నది. ఇది బ్రాహ్మసామాజము యొక్క పరిశుద్ధాస్తికతయు నౌన్నత్యమును.

రాసక్రీడ.

కేశవచంద్రసేనులవారును వారిమతస్థులునుగలసి గోపికలనడుమను గోపాలుఁడునిలిచి రాసక్రీడచేసినట్లుగా నాట్యముచేసిరి.

కృష్ణలీలలఁబాడుచు నాట్యముచేయుట.

ఈ బ్రాహ్మసామాజికులలో పండిత్ బి. ఆర్. గోస్వామి అనునతఁడొక్కఁడు కలడు. ఈతనిని ప్రతాపచంద్రముజుందారుగారును నుతించిరి. సాధారణబ్రహ్మసమాజపు మూలపురుషులగు శివనాథశాస్త్రిగారును నుతించిరి. వీరిం

గూర్చి శివనాథశాస్త్రిగారు వ్రాసిన వాక్యముల నీక్రిందని చ్చుచున్నాము.

'He was one of the first who raised thier voices against the conduct of Mr. Sen in connection with the marriage of his daughter. He has since that time lent his valuable services to the cause of the Sadharan Brahma Samaj. This man's name has become a house-hold word in the districts of Eastern Bengal, and acts as a spell to awaken the drooping spirit of many a Brahmo's heart.'

(సేనుగారి పుత్రికావివాహ సందర్భములో నాతని నడతకు వ్యతిరేకముగా మాటలాడిన వారిలో గోస్వామియొకఁడు. అప్పటినుండియునతఁడు సాధారణ బ్రహ్మసమాజము విషయమై యమూల్యమైన పనిచేసినాఁడు. పూర్వ బంగాళా దేశమునంగల జిల్లాలలోఁ బ్రతిగృహమునందును నీతనిపేరు వాడుకలోనున్నది. క్షీణతనందుచున్న బ్రతిబ్రహ్మసమాజికుని హృదయమును మంత్రమువలె నీతనినామము పుష్టికరము చేయుచుండెను.)

ఇట్టి గోస్వామిగారు చేసినపనులు యిండియను మెస్సెంజరు అను బ్రాహ్మసామాజిక పత్రికలో నిట్లు వ్రాయఁబడియున్నవి.

(1) Pandit Goswami celebrated the Advaita or Dhulot festival in a Vaistnava form with Vaistnava Songs and Vaistnava observances (2) obscene Vaistnava songs were sung on this occasion (3) female bairagis danced with the males on this occasion (4) Ganja was distributed

to some of the sanyasis assembled on the occasion (5). Pandit Goswmi joins in un-Brahmic ceremonies such as the Brahmanical Upanayana, performed by his disciples (6). he holds & acts on the principle let every one continue to believe what he does he will in time attain truth.'

1. పండితుండగు గోస్వామి విశిష్టాద్వైతోత్సవముల వైష్ణవమతరీతిగా నొనర్చినాఁడు. వైష్ణవులు పాడుపాటలు ను పూజలును ఇందుపయోగింపఁబడినవి. 2. ఈసమయమున నపవిత్రములైన వైష్ణవ కీర్తనములు పాడఁబడినవి. 3. ఇత్తఱి విరాగిణులు (స్త్రీలు) పురుషులతోఁ గలసి నాట్యముచేసిరి. 4. ఇక్కాలమున నచటికి వచ్చియున్న బైరాగులకు గంజాయి పంచిపెట్టఁబడినది. 5. తనశిష్యులచే జరపఁబడినట్టియు బ్రహ్మసమాజ విరుద్ధములగునట్టియు నుపనయనాదికములు జరుపుటలో గోస్వామి యేకీభవించినాఁడు. ఎవరి యిష్టానుసారముగా వారు నడచినదుదకు సత్యమును గనుగొనఁ గలరని గోస్వామి చెప్పి పనిచేసినాఁడు.)

వీనినన్నిటిని బట్టిచూచిన హిందువులందు మూఢములైన కృత్యములని వేనిని బ్రాహ్మసామాజికులు నిందించుచున్నారో వానినే తమ బ్రాహ్మసామాజికాగ్రగణ్యులును నొనర్చుచున్నారని స్పష్టపడుచున్నదిగదా. ఇది బ్రహ్మసమాజమతముయొక్క పరిశుద్ధాస్తికతయును నౌన్నత్యమును.

ఇఁక నీపరిశుద్ధాస్తికోన్నత మతమునగలవిశేష మేమని న ఒక్క హిందువులందుఁ గల విగ్రహారాధక కృత్యములనే

గాక క్రైస్తవులు మహమ్మదీయులు మున్నగువారి విగ్రహారాధక కృత్యములుకూడ నిందుఁ బ్రవేశించినవి. క్రైస్తవులవలె మోక్షస్నానము చేయుట మహమ్మదీయులవలె చంద్రరేఖను పూజించుట మున్నగు క్రియలు జరుపఁబడినవి. ఇది బ్రహ్మసమాజమతముయొక్క పరిశుద్ధాస్తికతయు నౌన్నత్యమును.

హోమములు ధూపములు దీపములు నైవేద్యములు ధ్వజారోహణములు మొదలగునవి హిందువులలోని యల్పబుద్ధులకున్నను వీరికిని గలవుగాని హిందువులలో జ్ఞానులకుసమస్తలోకపూజ్యమైన వేదాంతముకలదు. ఇట్టి వేదాంతము మన బ్రాహ్మసామాజిక సోదరులకు గలదా? లేదు. లేదు. ఏమ్మాత్రికిని లేదు. ఈవిషయమై సత్యవాదిని యిట్లు నుడువుచున్నది.

'India has had Dwaita, Adwaita, Visistadwaita and other systems of philosophy, systems so clearly worked out that they have become the wonder of the world. We may say, philosophy is not religion, true, dut we cannot but admit that philosophy is the *rational* of faith. We are dissatified with the existing faith we are dissatisfied with the existing philosophies. What is then the definite faith that we ofier to our brethren? What is the philosophy of our faith? If we say, when these questions are put to us 'Pray, & the truth will be revealed to you & you will be able to realise it more & more, we will be only doing injustice to the intellectual advancement we have received and setting a priem upon the intelligonce of others.'

హిందూదేశములో ద్వైతాద్వైత విశిష్టాద్వైతములు మఱి యితరవేదాంతములును కలవు. ఈవేదాంతములు ప్రపంచములోనికెల్ల సత్యద్భుతములని చెప్పఁదగినవి. మనము వేదాంతము మతముకాదని చెప్పవచ్చును. సత్యమే; కాని వేదాంతము మతముయొక్క ధర్మశాస్త్రమని చెప్పవచ్చును. ఇప్పుడున్న భక్తిమార్గములందు మనకు నమ్మకముఁపోయినది. ఇప్పుడున్న వేదాంతములందుమనకువిశ్వాసములేదు. ఇఁక మనసోదరులకు మన మొసంగిన భక్తిమార్గమేది? మన మునమ్మిన వేదాంతమేది? ఈప్రశ్నలు మనల వేసినప్పుడు, ప్రార్థింపుడు సత్యము మీకుబోధపడును. క్రిమక్రిమముగా మీరు తెలిసికొనఁగలరు. అని మనము సమాధానము చెప్పుదుమేని మనము పొందినజ్ఞానమునకు మనమన్యాయము చేసినవారమగుదుము.)

కావున మనబ్రాహ్మసామాజిక సోదరులకు నున్నతమయిన వేదాంతములేదు. అగ్నినారాధించుట ఉదకమునుబూజించుట ధ్వజములకు ధూపదీపనైవేద్యములను బెట్టుట రాసక్రీడలు జలక్రీడలు సలుపుచు సభలో నుచ్చరించరాని కృష్ణలీలలఁబాడుట గంజాయి భంగు మొదలగువానిని వినియోగించుట మనుజులు దేవతలుగా పూజించుట పాడిప్రార్థనములుగావించుట యిట్టి సామాన్యకృత్యములుమాత్రమే వీరికిఁ గలవు. మఱియు చిలుకూరి వీరభద్రరావుగారనువారు ప్రకటించిన ప్రకటనమునుబట్టి యీ బ్రాహ్మసామాజికులం

దర్థములేనిశాస్త్రార్థములుకలవని తెలియవచ్చుచున్నది. అయిన ను యిదిపరిశుద్ధాస్తికమతము యున్నతమతమునై యున్నది.

స్వేచ్ఛగా తినవచ్చునను తలంపున నిందు కొందఱు చే రుదురని బ్రాహ్మసామాజికులే వ్రాసియున్నారుకదా. ఇం క కృష్ణాపత్రికలో వల్లూరు సూర్యనారాయణరావు బి. ఎ. బి. ఎల్. గారిట్లు వ్రాసియున్నారు చూడుఁడు.

"ఇది (అందఱును గలసిభుజించుట) మనచేరఁగా దేని మ నమందరము బ్రాహ్మమతము పుచ్చుకొనిన మంచిదని తోఁ చుచున్నది" అని వ్రాయించిరి. దీనినిఁబట్టి స్వేచ్ఛగా దిన ని చ్ఛకలవారు బ్రాహ్మసమాజమున గలియవలెనని తేలుచు న్నది. వీరికి ముక్తిప్రధాన వేదాంతము లేదుగాని భుక్తిప్ర ధానవేదాంతము కలదు కాఁబోలును. అయినను నిది పరిశు ద్ధాస్తికమతమును నున్నతమతమునై యున్నది. ఎవరిమత ము వారికట్లు కాన్పించుట వింతకాదు. అందులకు మనసోద రులగు ఈశ్వరవాది పత్రికాధిపతిగారు లోకమునకు బోధలో నికివచ్చుటకై తమమతధర్మముల బ్రకటింతుమని వ్రాయిం చినారు. ఇదిచాలమంచిపనిగా తలంచుచున్నాము. సత్యము బ్రకటించినందులకు మాసోదరులు మాపైఁ గోపించకుందు రుగాక. తమమతముతమకు పరిశుద్ధమును నున్నతము నైన ట్లే యితరులకును దమతమ మతములు పరిశుద్ధములు ను న్నతములునని గ్రహించుకొందురుగాక.

సర్వేజనాస్సుఖినోభవన్తు.

# క్రీస్తుమతశాఖలు.

## LIST OF RELIGIOUS SECTS IN ENGLAND.

మనదేశమునకు మతబోధ చేయుటకై వచ్చు క్రీస్తు మతబోధకులును వారిననుసరించి మనదేశపు బ్రాహ్మ సమాజీకులు మొదలయిన వారును మనలో మతశాఖలు చాలగలవనియాక్షేపించుట కలదు. ఇట్టివారలయొక్క మతస్థితి యెట్లున్నదో మనవారికందరికిని దెలియుటకై ఇంగ్లాండు నందుగల క్రీస్తుమతశాఖలఁబట్టి నిందుక్రింద నిచ్చుచున్నాము. ఈ శాఖలు 154 గలవు. వారినివీరును వీరినివారును జంపుకొనుటకూడగలదు. ముందుపత్రికలో బ్రహ్మసమాజ మతభేదములకూడనిచ్చుచున్నాము.

1 The Advent Christians;

2 The Apostolics;

3 The Armenians, who, contrary to the Calvinists believe that Christ saved all men by his death;

4 The Baptists, who deny that Baptism should be received before the Christian has arrived at years of discretion and made a profession of faith;

5 The Baptized Believers;

6 The believers in Christ, or Christians who believe that their prayers alone can influence the decrees of Divine Providence;

7 The believers in the Divine Visitation of Joanna Southcott, prophetess of Exeter;

8 The Benevolent Methodists;

9 The Bible Christians, or Bryanites, a sect founded in 1815, by William O'Bryan, and who receive the Communion seated;

10 The Bible Defence Association;

11 The Blue Ribbon Army, whose followers drink no alcoholic drink;

12 The Brethren, who practise no rites and have no ministers; they baptize one another. According to them, to preach the Gospel is to deny that the Saviour's work is finished;

13 The Calvinists, who deny the real presence;

14 The Clavinistic Baptists, who find the opinions of Wesley too Armenian;

15 The Catholic Apostolic Church;

16 The Christians, owning no name but the Lord Jesus.

17 The Christians, who object to be otherwise designated;

18 The Christian Believers;

19 The Christian Brethren;

20 The Christian Disciples;

21 The Christian Eliasites;

22 The Christian Israelites;

23 The Christian Mission;

24 The Christian Teetotalers;
25 The Christian Temperance Men;
26 The Christian Unionists;
27 The Christadelphians;

28 The Anglican Church, itself divided into High Church, Low Church, and Broad Church;

29 The Adherents of the High Church, otherwise the ritualists, adopt the confessional and grand ceremonies in imitation of the Roman Catholics. they do not recognise the authorty of the Pope, and can therefore receive the financial support of the state. The Low Church affects an almost Calvinistic austerity, and is very much akin to Dissent. The broad Church party does not believe in hell, and counts, amongst its clergy some of the most illustrious names of England. The late Dean stanley was the brightest ornament of the Broad Church;

30. The Church of Scotland,
31. „ Scotch Free Church;
32. „ Church of Christ;
33. „ „ of the People;
34. „ „ of Progress;

35. The Congregationalists, who appoint their own ministers, aad have no settled form of prayer;

36. The Countess of Huntingdon's connexion, who adopt, the Church of England prayer-Book.

This sect was founded in the eighteenth century by Lady Selina Shirley Countess of Huntingdon;

37. The Covenanters, a sect founded in the sixteenth century, when the Protestant Church was thought to be in danger;

38. The Coventry Mission Bend;

39. „ Danish Lutherans;

40. „ Disciples in Christ;

41 The Disciples of Jesus Christ-Sect founded by Mr. Thomas Campbell, who proposed to set aside all questions of dogma, and to establish the unity of the Church of the Saviour;

42 The Eastern Orthodox Greek Church;

43 The Eclectics;

44 The Episcopalian Dissenters;

45 The Evangelical Free Church;

46 The Evangelical Mission;

47 The Evangelical Unionists, founded in Scotland in 1840 by *Mr* James Morrison, who proclaimed the greatest sin to be a want of belief that Christ has by His death, saved all men, past present or unborn;

48 The followers of the Lord Jesus Christ;

49 The Free Catholic Christians Church;

50 The Free Christians;

51 the Free Christian Association;

52 „ Free church;

53 „ Episcopal Free Church;

54 „ Free church of England;
55 „ Free Evangelical Christians;
56 „ Free Grace Gospel Christians;
57 The Free Gospel and Christian Brethren;
58 The Free Gospel Church;
59 The Free Gospellers;
60 The Free Methodists;
61 The Free Union Church;
62 The General Baptists;
63 The General Baptists new connexion;
64 The German Evangelical Community
65 The Strict Baptists;
66 The German Lutherans;
67 The German Roman Catholics;

63 The Glassites, a sect founded in Scotland, in the eighteenth century, by John Glass, into which members are admitted with a holy kiss;

The followers of Jhon Glass abstian from all animal food that has not been bled;

69 The Glory Band;
70 The Greek Catholic Church;
71 The Halifax Psychological society;

72 The Hallelujah Band, whose services consist entirely of thanksgiving;

78 The Hope Mission;

74 The Humanitarians, who deny the divinity of the saviour;

75 The Independents;

76 The Independent Methodists;

77 The Independent Religions Reformers;

78 The Independent Unionist;

79 The Inghamites, follwers of Mr. Benjamin Ingham, son-in-law of the famous Countess of Huntingdon;

80 The Isrælites;

81 The Irist Presbyterian Church;

82 The Jews;

83 The Lutherans, who contrary to the Calvinists, believe in the real presence,

84 The Methodist Reform Union;

85 ,, Missionarics;

86 ,, Modern Methodists;

87 ,, Moravians;

88 ,, Mormons;

89 ,, New castle Sailor's Society;

90 ,, New Church;

91 ,, New Connexion General Baptists;

92 ,, New Wesleyans;

93 ,, New Jerusalem Church

94 ,, New Methodists;

95 ,, Old Baptists;

96 ,, Open Baptists;

97 ,, Order of St, Austin.

98 ,, Orthodox Eastern Church;

99 „ Particular Baptists.

100 „ Peculiar People, who trust in Providence to cure them of all ills:

101 „ Plymouth Brethren;

102 „ Polish Protestant Church;

103 „ Portsmouth Mission.

104 „ Presbyterian Church in England founded by the Puritans;

105 „ Presbyterian Baptists;

106 „ Primitive Congregation;

107 „ Primitive free Church;

108 „ Primitive Methodists;

109 „ Progressionists;

110 „ Protestant Members of the Church of England

111 „ Protestant Trinitarians;

112 „ Protestant Union;

113 „ Providence;

114 „ Quakers;

115 „ Ranters, whose worship consists in jumping and clapping of hands;

116 „ The Rational Christians.

117 „ Reformers;

118 „ Reformed Church of England;

119 „ Reformed Episcopal Church;

120 „ Reformed Presbyterians or Covenanters;

121 „ Recreative Religionists;

122 „ Rrvivalists;

123 „ Roman Catholics;

124 „ Salem Society;

125 „ Sandemanias, who are identical with Glassites. Mr. Robert Sandeman having been the most fervent follower of Mr. Glass;

126 „ The Scotch Baptists;

127 „ Second advant Brethren' who wait for the second coming of the Messiah;

128 Secularists, who believe that the affairs of this world should be thought of before those of the next and that religion cannot pretend to the monopoly of what is good and moral;

129 The Separatist who hold their goods at the disposition of brethren in distress and refuse to take oath

130 the Seventh day Baptists:

137 „ Shakers, a sect founded by Ann Lee, who had a divine revelation, wherein it was revealed to her that the lust of the flesh was the cause of the depravity of man;

132 The Soceity of the New Church;

133 „ Spiritual Church;

133 „ Spiritualists, who believe they have intercourse with the spirits of the other world;

135 The Swedenbrogians, a sect founded by Emmanuel Swedenborg in 1688;

136 The Temperance Methodists;

187 ,, Trinitarians;

138 ,, Union Baptists;

189 ,, Unionists;

140 ,, Socinians, or Unitarians who reject the doctrine of the Trinity, and deny the divinity of Chirst, they differ but little from the Humanitarians;

141 The Unitarian Baptists;

142 ,, Unitarian Christians;

143 ,, United Christian Church;

144 ,, United Free Methodist Church;

145 ,, Unitcd presbyterians;

146 ,, Universal Christians whose belief is, that God will one day call all Christians to himself, whether then have heen good or bad in this world; that sin does not go unpunished but is punished in this life

147 The welsh Calvinists;

148 ,, Welsh Presbyatrians;

149 ,, Welsh Wesleyans;

150 ,, Wesleyans;

151 ,, Wesleyan Methodists;

152 ,, Wesleyan Refromers

153 ,, Wesleyan Reform Glory Band;

154 The Working Man's Evangelistic Mission.

# నలుఁడు, సత్యసంధత.

ఈ నడుమ బడిపిల్లలు కొందఱు సమాజము నొకదాని నేర్పఱచుకొని యందు వాగ్ధోరణి కుదురుటకై యొక్కొక్క విషయమునే తీసికొని చర్చించుకొనుచుండిరి. ఒకనాటిసభలో సత్యముఁగూర్చి చర్చించుకొన నిశ్చయించుకొని బ్రహ్మసమాజమతస్థుఁడగు తమయుపాధ్యాయుని నాడు సభాధ్యక్షత వహింపఁ గోరికొనిరి. దయాస్వరూపు డనంబడు నా యుపాధ్యాయుని యధ్యక్షతమీఁద నాటిసభ బాగుగాజరిగినది. విద్యార్థులు ప్రసంగవశమున నలుని నిత్య సత్యవ్రతుఁడని కొనియాడిరి. బాలుర ప్రసంగములైనతరువాత సభాధ్యక్షుఁడగు నాబ్రాహ్మ సామాజికాగ్రణి లేచితన యుపసంహార వాక్యములలో "బాలుడు నలుఁడు సత్యవ్రతుఁడనినుడివెనుకాని యదితప్పు. ఋతుపర్ణుని కడఁకాతఁడు పోయినప్పుడు తనపేరును దాచుకొని తాను బాహుకుఁడని బొంకినాఁడు కాన నలుడుఁ సత్యవ్రతుఁడు కాఁడు" అని గంభీరనాదముతోఁబలికెను. ఇది పెద్దవిపరీతము. ఇట్టి విపరీతవాక్యములు పాఠశాలోపాధ్యాయుని నోటనుండి వచ్చినవికావుననునయ్యవి విద్యార్థులముందరఁ బలుకఁబడినవి కావునను నీపలుకుల నొకింత విమర్శించుట యవసరమైనది.

న్యాయవిరుద్ధముగా నొరులకు హానినిగాని తనకు లాభము నుగాని యేవాక్కులు కలిగించునో యావాక్కుల నరుఁడు దుర్వృత్తితోఁ బలికినప్పుడే యసత్యమగునుగాని లేకున్న గానేరవు. అట్టు కానిచో లోకమున సత్యసంధులే లేరని చెప్ప వలసివచ్చును. మనమే యేవిషయముల ఘనమైనవిగా నెంచు చున్నామో వానినే నిందింపవలసివచ్చును. ఎట్లన.

(1) ఏదుర్వృత్తియును లేక లోకమునానందింపఁ జేయవ లయునను తలంపుతోఁ గవీశ్వరుఁడు రమ్యతరములగు కావ్య ముల విరచించుచున్నాఁడు. కావ్యములందు అలంకారార్థ మైయున్నవి లేనట్లు లేనివియున్నట్లును జమత్కరింపఁ బడు చుండును. ఇట్టి కవులను అనృతవాదులని నిందించు వెంగలు లుండఁజాలరుగదా.

(2.) నీతికోవిదులు లోకమునకు బాగుగా నీతిబోధించు మంచితలంపుతోఁ గథలనువ్రాసి యందు మయూరములు రాజ్యములు చేసినవనియు మరాళములు దౌత్యము నడపె వనియుఁ జెప్పుదురు. ఇట్టి వారి నసత్యవాదులని నుడువుమూ ర్ఖులుండరుగదా.

(3) గురువు విద్యార్థికిఁ దనతప్పు బాగుగానాటి రోష ము తెచ్చుకొని బాగుపడవలెనను తలంపుతోఁ "స్టుపెడ్డు ఆసు" మూర్ఖపుగాడిదె యని తూలనాడును. మనుజుని మనుజుఁడనక "ఆసు" (గాడిదె) అనినాఁడుగాన నాతఁడస త్యవాదియగుచున్నాఁడను నజ్ఞుఁడుండఁడుగదా.

(4) ప్రౌఢులమనుకొనువారు తమ ప్రౌఢత్వమును జూపుటకై యన్యాపదేశముగా భూషణదూషణంబులఁ గావించుచుందురు. ఇట్టివారు సత్యవాదులుగాఁ బరిగణింపఁబడుదురా.

(5) హాస్యముకొఱకై (మృదుత్వము తప్పకయే) పరనులు అనృతము లాఁడుచుందురు. వీరసత్యవాదులు కాఁజాలరుగదా? ఇట్టివనేకములుగలవు. ఇవియన్నియు నసత్యములుకావు. ఎందుచేత? పలికినవానియందు దుర్వృత్తిలేదుగాన. ప్రతివిషయమునకును వృత్తిప్రధానము. వృత్తినిబట్టియే దోషాదోషము లేర్పడుచుండును. కాన నలుఁడు ఋతుపర్ణునికడఁ దాను నలుండనని చెప్పక బాహుకుండనని చెప్పుటలో నతనివృత్తియేమి? దుర్వృత్తితో దానులాభము నందవలయునను దలంపునంగాని ఋతుపర్ణునకు నష్టముకలిగింపవలెనను తలంపునఁగాని యట్లుపలికెనా? లేక మఱియొక కారణమేదైనంగలదా? ముందు విచారింపవలెను. నలుఁడు తాను బాహుకుఁడనని చెప్పుకొనుటలో దుర్వృత్తియేదియును లేదు. తానుధనకనక వస్తువాహనాదులనెల్లఁగోల్పోయి రాజ్యముపోఁగొట్టుకొని తుదకు రూపముకూడఁజెడి హీనస్థితిలో నున్నాఁడు గావునను హీనస్థితి యందున్నను దన పూర్వపు గొప్పతనమును జెప్పుకొని బ్రదుకక యప్పటికిందగిన వృత్తిని దేనినో బూని జీవనమును గడుపఁ దలంచెను గావునను దనపేరు దాచికొని మఱియొకపేరు ఋతుపర్ణునితోఁ జెప్పినాఁడు. అది ఋతుపర్ణున కేవిధమగునష్టమును గ

లిగింపలేదు. తనకు ననుచితమగు లాభమును గలిగింపలేదు. అట్లుగాక తానునలుండనని నిజమేచెప్పినచో ఋతుపర్ణుఁ డెన్నటికిని అతనిని తనకింకరునిగాఁ దీసికొనఁడు. ఏపని చేయఁ జెప్పకయే యన్నవస్త్రము లిచ్చుటకు యత్నించును. అట్లుచెడి యొకనికడఁజేరి బ్రతుకుటకంటె యేదోయొక వ్యాపారము చేసికొని బ్రదుకుట యుచితముకదా. కాన నలుఁడట్లు చేసినాఁడు.

అట్లుకాదనియు నెన్నఁడును మాఱుపేరు పెట్టుకొనంగూడదనియు నట్లుమారుపేరును బెట్టుకొనుట యసత్యమునుదోషమునగునందురేని లోకములోని వివేకులలో సత్యవాదులుందురనుటకే యైతికాదు. ఇది మా బ్రాహ్మసామాజిక సోదరులకు బోధపడుటకై బ్రాహ్మసామాజికులలో నుండి నే యొకటి రెండుదాహరణము లిచ్చెదము.

(1) రాజా రామమోహనరాయలవారు బ్రహ్మసమాజమతమునకు మూలపురుషులు. వీరిని ధర్మస్వరూపులనుగా లోకులు భావించుచున్నారు. నీతిమంతులలో జాలఘనులు ఇట్టిపూతచారిత్రులు తమశిష్యులగు చంద్రశేఖరదేవులఁ పేరు పెట్టుకొని కొన్నివ్యాసములను వ్రాసియున్నారు. ఇందునుగూర్చి రామమోహన రాయలవారి గ్రంథములలో వానిని బ్రకటించిన వారిచే నిట్లువ్రాయఁబడి యున్నది.

"It was written by Raja Rammohon Roy, though as he did on many other occasions, he put the name of his

disciple Chundra Shekhur Dev as the author. we have the authority, of Babu Chundra Shekhur Dev himself for this statement. Ed."

(పలుమారు తాను చేయుచు వచ్చినట్లు ఇదివ్రాసినది తనశిష్యుఁడైన చంద్రశేఖరదేవుఁడైనట్లుగా నాతనిపేరుంచిన ను దీనిని రాజారామమోహనరాయలవారే వ్రాసిరి. దీనికి బాబూ చందిరశేఖరదేవువారే సాక్ష్యము.)

దీనినిబట్టి రామమోహనరాయలవారి నమృతవాదు లన వలసియుండునేమో మా బ్రాహ్మసామాజికపు సోదరులాలో చించుకొందురుగాక, ఇదిమాఱుపేఱు పెట్టుకొనుటకాదా?

(2) ఈప్రాంతములందలి బ్రాహ్మసామాజికపు సోదరులలో రావుబహదర్ కందుకూరివీరేశలింగము పంతులవారుప్రథమగణ్యులుకదా. ఈమహాపురుషులు కొక్కొండవెంకటరత్నము పంతుల వారి విగ్రహతంత్రముపై విమర్శ వ్రాసి దానిని అ॥ క॥ అనుఒకగుణాగుణప్రదర్శి నీమాఁజిమఁడు వ్రాసినట్లు విమర్శాంతమునఁ గనుపరచిరి. అంతియకాక విమర్శనములో "వీరేశలింగముగారు" వీరేశలింగముగారు" అని వాడుకొనుటచే నీవిమర్శనమును మధ్యవర్తులెవరో వ్రాసినట్లు లోకమునకుఁ దోచకపోదు. అట్లే చాలకాలము తలంచుచుంటిమి. ఇంతలో నీనడుమ శ్రీ త్రిలోలేటి సుబ్బారావుగారిచే వ్రాయఁబడిన శ్రీ పంతులవారి పూతచారిత్రము బయలువెడలినది. అందీవిమర్శనము పంతులవారే వ్రాసి

న్నట్లు తెలుపఁబడియున్నది. అటుపిమ్మట శ్రీ పంతులవారి సంపుటములు వెలువడినవి. అందుననిది కానవచ్చుచున్నది. ఇది మారుపేరు పెట్టుకొనుట కాదా?

కాన మాబ్రాహ్మసమాజికపు సోదరులు పరులపరిహసింపఁబోవునప్పుడు తమమతముయొక్కయు తమమతోద్ధారకులయొక్కయు స్థితిగతులెట్టివో ముందాలోచించి చూచుకొని మాటలాడుచుందురుగాక,

నలుని నిత్యసత్యవ్రతముయొక్క మహిమను బరీక్షించుటకే యింద్రాదులాతనినే తమకు దూతగా దమయంతికడ కనిపిరి. దమయంతియందు చిరకాలమునుండి మోహముకలిగి యామెను వివాహమాడు ఘనాశతో నలుఁడు స్వయంవరమునకు బోవుచున్నాఁడు. లోకములో కాంతాకనకములవిషయమైన మోహమెట్టిదియో యెల్లరెఱింగిన విషయమే. ఈసందర్భముననే యెంతటి నీతిమంతుడైనఁ బడిపోవుట; కాన నీవిషయముననే దేవతలు నలుని విమర్శకులోఁబెట్టిరి. కానియాతఁడు మోహపాశములచే బంధింపఁబడక తనసత్యమును యథాన్యాయముగా నడిపినాఁడు కానియచట కపటకృత్యమేదియును జేయలేదు. ఈవిషయమీతని సత్యసంధతను వేవిధములఁ జాటుచున్నది. కాన నలుఁడు గ్రంథములోఁ దెలుపఁబడినట్లుగా నిత్యసత్యవ్రతుడనుటకు దెలిసినవారెవరును వెనుదీయరు.

మా బ్రాహ్మసామాజికపు సోదరులలోఁ గొందఱికి దేశాభిమానము మితిమించుటచే నీదేశపు పెద్దలనిన వీరికి దలనొప్పి; ఈదేశపు పురాణపురుషులనిన వీరికిఁ గడుపు మంట. ఈదేశపు టాచారములనిన వీరికి హృదయశల్యము. ఈదేశపు వ్యవహారములనిన వీరికి కంఠపాశము. ఆహా! ఏమి దేశాభిమానము! సత్యసందర్భములో విద్యార్థులు ఏబుల్లుదొరవారినో హార్గుహారవారినో యుదాహరణముగానిచ్చిన ఆ విద్యార్థులు చెప్పినదానిని బహువిధములఁ గొనియాడియుందురు. ఇదియా దేశాభిమానము!! "సత్యమేవజయతి"

## బ్రాహ్మసామాజికులు—విగ్రహారాధనము

మాపురమునఁ గొంతకాలము నుండి బ్రాహ్మసామాజికుల యుద్బోధినకరించి ప్రార్థనసమాజము నొకదాని నేర్పఱచుకొనిన సోదరులు కొందఱు కలరు వీరు జూలై నెల 28 తేది ఆదివారమునాడు తమ సమాజపు సాంవత్సరికోత్సవమును సాగించుకొనిరి. ఎవరికిష్టమగు మార్గమునవారు దైవారాధనము చేసికొనుటకు సర్వస్వాతంత్ర్య

ములను కలిగియున్నారని బుద్ధిమంతులెల్లరును నంగీకరింపక పోవుగదా. కావున బ్రాహ్మసామాజికుల ననుకరించిన యీసోదరులొనర్చుకొనిన యత్యాక్రమమునుగూర్చి నేనేమియు వ్రాయఁబోనుగాని వీరు తమహద్దును దాటి తమ మాతృమతస్థులు హిందువులు చేయు నర్చావిధిని వెక్కిరించి యుండుటచే వారిబాగునుగోరి వారి నిస్సారాక్షేపణముల యసంగతత్వమును వారికిందుమూలముగా బోధలోనికిఁ దెచ్చుటకుఁ బ్రయత్నించెదను.

వీరు భగవంతుని హరిహరాదినామములతోఁ బిలువనివారేయైనను హిందూసోదరుల ననుకరించి హరికథలను బెట్టుకొనియున్నారు. కాని హిందువులు రామదాసు మున్నగు హరిభక్తుల పావనకథలను జెప్పుకొనుచుండఁగా వీరు రాజా రామమోహనరాయలు మున్నగువారి వారి చారిత్రములను హరికథలుగాఁ జెప్పుకొనుచున్నారు. ఈసందర్భముననైనఁ దమ హిందూసోదరుల ననుకరించినందులకుఁ జాలసంతోషముగానే యున్నది. కాని విగ్రహారాధనము చేయు హిందూసోదరుల మనస్సులు నొవ్వవలెనను ఘనమయిన తలంపుతో నీ రామమోహనరాయలవారి హరికథలో నసంగతప్రసంగములు చాలఁజేర్పఁబడి యున్నవి. విగ్రహములను విగ్రహారాధనమును విగ్రహారాధకులను బరిహసించుటతో నింపఁబడి శ్రీరామమోహనరాయలవారి కథ విలక్షణమైన హరికథగా నొనర్పఁబడియున్నది. విష్ణుపరముగాని

హారికథలీరీతినుండుట యొకవింత కాదుగాని విగ్రహారాధన ము నీరీతిగా బొత్తుగాఁ బరిహసించుటమాత్రము మనసోద రుల కుచితముగాదని నా తాత్పర్యము.

విగ్రహారాధకులగు హిందువులును "ప్రతిమాస్వల్పబుద్ధీ నాం। సర్వత్రవిదితాత్మనామ్" అనియే చెప్పియున్నారు. కాన బుద్ధిహీనుల యుపయోగార్థమై విగ్రహారాధనము బో ధింపఁబడినదని మనము గ్రహించుకొనవలెను. ఆత్మజ్ఞాన ము లేనివారలు నిరాకారుఁడైన భగవంతుని జూచుట మిక్కి లి దుర్ఘటము. అది యోగులకుగాని సాధ్యముకాదు. ఇందులకు బ్రాహ్మసామాజికులనే యుదాహరణముగాఁ దీ సికొందము.

ఈ బ్రాహ్మసామాజిక సోదరులు దైవమునకు కరచర ణాదులు లేవు. కాఁబట్టి యాతనికిఁ గరచరణాదులఁ బెట్టుట యనుచితమని వాదింతురు. మంచిది. ఆత్మజ్ఞానసంపన్ను లట్లు తలంపవలసినదేకాని విగ్రహారాధకులకంటె నెక్కుడు జ్ఞానసంపదలేనివారు కూడ నట్లు తలంచుట తగదు. మన ప్రాంతముల రామమోహనరాయలవారి తరువాత రామ మోహనరాయలంతవారు శ్రీరావుబహద్దర్ కందుకూరి వీరే శలింగము పంతులవారని విందుము. వీరు విగ్రహముల ను ముట్టడించుటలోఁ దమ శూరత్వమునంతను జూపిన పో టు బంటులు. ఇట్టి వీరాగ్రేసరులకుఁగల యాత్మజ్ఞాన ముంగూర్చి నేనిదివఱకే వ్రాసియున్నాను. ఇట్టివారలా భ

గవంతుని రూపములేని యాత్మపదార్థముగాఁ దలంచుట! అది కలలోనివార్తకాదా! భగవంతునికి రూపములేదని పలుమాఱువ్రాయుచు వచ్చిన వీరిగ్రంథములందుఁగల యీ వ్రాతలైఖరిం గనుఁడు:—

"దైవముఖమును జూచి సత్యము పలుకుచో జంకనేల?" (సంపుటము 8 పుట 238)

"జడియక దైవముఖమును జూచి పనిచేయువాఁడు" (సంపుటము 8 పుట 25)

దేవుని ముఖమునుజూచి నిశ్శంకముగా సత్యమును బోధింపవలయును" (సంపుటము 8 పుట 354)

"కనుక దైవముఖమును జూచి యసత్యముతోఁ బోరాడువాఁడు (సంపుటము 8 పుట 384)

మున్నగు తావులందు దైవమున కొకముఖమున్నట్లురావుబహద్దరుగారు వర్ణించియున్నారు. మఱియును పండితశివనాథశాస్త్రిగారు 'With the hand of God' (భగవంతుని చేతితో) అని వ్రాయించియున్నారు. ముఖము, హస్తములు చరణములును భగవంతునికిలేవుగదా! వీరిట్లు భగవంతుని ముఖములనియు, కరములనియుఁ, జరణములనియును దువనేల? ఇది విగ్రహములేనిభగవంతుని విగ్రహముగలవానినిగా భావించుట కాదా! మేము నిజముగా దైవమునకు ముఖమును గరచరణాదులును గలవను తలంపున నట్లు వాడియుండలేదు. ఊరక యలంకారముగ నట్లు మాటలాడితి

మందురా? అట్టియున కరచరణాదులు వాస్తవముగా లేకుం
డినను నలంకారార్థమై భగవంతుని ముఖమనియు నీశ్వరు
ని కరములనియు వాడుటవలని ప్రయోజనమేమి? అసత్యమై
న యలంకారమును వాడనేల చదువరులకు నలంకారయు
క్తముగాఁజెప్పిన బాగుగా మనసునునాఁటును గానన్ట్లు చె
ప్పితిమందురా? అట్లయిన వేఱుమాటలతో మీరుచెప్పినదాని
కర్థమేమగుననఁగా లోకులుకరచరణాదులు లేనివానినిగూర్చి
ముచ్చటించునప్పుడుకూడ ఉన్నట్లు వర్ణించిన బాగుగా గ్ర
హించి మనసునంటఁ బట్టించుకొనఁ గలుగుదురుగాన నిట్లు
చెప్పితిమని యర్థమగును. అది సత్యమే. అలంకారములు చె
ప్పఁబోవునంశమును దృఢపరచుటకే యక్కరకు వచ్చును.
బ్రాహ్మసామాజికు లలంకారార్థముగా నెట్లు దైవమునకు
ముఖాదులున్నట్లు వర్ణించుచున్నారో యట్లే హిందువులు అ
లంకారార్థమయియే భగవంతునికిఁ గరచరణాదు లుంచుచు
న్నారు, "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణోరూపకల్పన"
మ్మని వీరుచెప్పియున్నారు. అనఁగా నలంకారార్థమై (జను
లకు బాగుగా దైవమహిమ బోధలోనికి వచ్చుటకై) నిరా
కారుఁడగు భగవంతునికి గరచరణా ద్యాకారములు గల్పిం
చుచున్నాము అని చెప్పియున్నారు. 'హస్తము' అనుపదము
ను ☞ అను సంజ్ఞయును నొక్కటియే భావము నిచ్చునుగ
దా. కాన 'హస్త' మనుపదమును వాడువారును ☞ అ
ను సంజ్ఞను వాడువారును దుదకు నొక్కటి కారా? దీనిక

లన మానవమాత్రులెల్లను నిరాకారుఁడగు భగవంతునికి నాకారమును నారోపింపక యుండలేరని బోధలోనికి వచ్చుచున్నది.

మహర్షి దేవేంద్రనాథఠాకురువారు.

ఈమహర్షిగారి తండ్రిగారుమిక్కిలి శివపూజా ధురంధరులు. ఒకశివరాత్రినాఁడు బాలుఁడైయున్న తమ పుత్రకుని వెంటఁబెట్టుకొని శివాలయమునకు బోయి లింగసన్నిధానమునయుండి జాగరణము చేయుచుండిరఁట. నాటిరాత్రిజాగరణమునకై వచ్చిన భక్తులు చాలగలరు. అప్పటికి బాలకులైయున్న దేవేంద్రనాథులవారికిని జాగరణములందును విగ్రహములందును భక్తిచాలాకలదు. కొంతరాత్రి యగుపటికి జాగరణము చేయుచున్న భక్తులెల్లరుఁ గనుమూసి కునుకఁజొచ్చిరి. ఒక్క దేవేంద్ర నాథులవారు మాత్రము నిదురలేక శివలింగమునందు దృష్టినుంచిచూచుచుండిరి. ఇంతలోనొక్క యెలుకపిల్ల మెల్లగాలింగముపైకెక్కి యందుభక్తులచేనర్పింపఁబడియున్న యక్షతలఁ దినఁజొచ్చినది. ఆయెలుక తనపై కెక్కినను దేవుఁడు దానిని తొలగించుకొనలేకపోయెను. అది చూడఁగా నీమహర్షిగారికి దివ్యజ్ఞాన మొకటి కలిగినదఁట! అదియేదియనఁ 'దనదేహముపైకెక్కిన యెలుకపిల్లనైన తోలుకొన సామర్థ్యములేని యీదేవుఁడు లోకము నెట్లురక్షింపఁగలఁడు? ఈవిగ్రహమునందు దైవమేయున్న యెడల ఈ మాత్రపుసామర్థ్యము కలిగియుండఁడా? కాననిందు దైవ

ములేఁడు, అనుమహాజ్ఞానము కలిగినదఁట! నాఁటినుండియు వీరు విగ్రహావిరోధులైరఁట!! మేలు! బ్రహ్మసమాజిక సోదరులారా!! మేలు!!! ఇంతజ్ఞానసంపద మీకున్నందులకు మీరు విగ్రహారాధనమును మానవలసినదియే. అన్నలారా! మీయాత్మజ్ఞానమీరీతిని భాసిల్లుచున్నది!

సర్వజ్ఞతాశోభితులగు సోదరులారా! శివలింగముపై నెలుకపిల్లయెక్కి శిరమునంగల బియ్యపుగింజలఁ దినుచుండిన నా దైవమా యెలుక నేలఁద్రోసివేయవలెను? దానియందాత్మలేదా! మీవలెనయ్యదియును దేవునిపుత్రిక కాదా? ఎవరిబిడ్డలు వారికి ముద్దుగారా? పైవారికన్నులకు కురూపులుగాఁగాన్పించు బిడ్డలనెత్తికొని తలిదండ్రులానందముతో నాటలాడించుచుండఁగా మనముచూచుటలేదా? మీజాతికాదు మీబిడ్డకాదు కనుక మీకు ఎలుకపిల్ల రోతగాఁగాన్పించినఁ గన్నతండ్రియగు భగవంతుని కట్లే కాన్పించునా? లోకములో బిడ్డలనుగన్న యేజనకుఁడు తనముగ్ధశిశువుతన దేహముపైని నెగఁబ్రాకి తనహస్తమునందో మస్తమునందోఁగల పదార్థములఁ దినుచుండిన నొడలు మఱచి యానందింపఁడు? అట్లేతన ముగ్ధశిశువగు నెలుకపిల్ల తనదేహముపై కెక్కి తనయందుఁగల తండులములను దినుచుండినప్పుడు ఆదేవుఁడు సంతోష పరవశుఁడై యున్నాఁడు గానిలేకున్న నాయెలుకపిల్ల నప్పుడే త్రోలివేయునుగాన సోదరులారా! ఆలింగస్వరూపుఁడగు దైవము మూషకమును నాడు త్రోలివేయకపోవుట

కు గారణము వాత్సల్యముకాని యసమర్థతకాదు. అదిమీ బాలకుఁడెఱుంగలేక యాలింగ మసమర్థతకలదనితలంచినాఁడు అన్నలారా! మనుజుఁడు దైవమున కెట్టిపుత్రుఁడో యెలుకయు నట్టిపుత్రుఁడే. మనుజునందెట్టి యాత్మకలదో యెలుకయందును నట్టియాత్మగలదు. మీ కాత్మజ్ఞానమునున్న; మీకుమాత్రమే యాత్మకలదనియు మీరుమాత్రమే భగవంతుని పుత్రులమనియు మిగిలిన సర్వప్రపంచమును మీసితయగు దేవుఁడు మీనిమిత్తమై సృజించినాడనియుఁ దలంచు మహాజ్ఞానము మీకుంగలదు. ఇట్టియహంభావముగల మీరు విగ్రహారాధనమును నిందించుట యొకవింతకాదు. మీమహర్షి దేవేంద్రనాథఠాకురువారికి ప్రతిమానవుఁడునువచ్చి యున్ని నీళులు తలపైఁబోసి యున్ని తండులములను మీఁదఁజల్లుచుండఁగాఁ గదలక మెదలకయున్న విగ్రహామును జూచినప్పుడు అందుచైతన్యములేదని తోఁచలేదు. తమజాతికంటెభిన్నజాతి దగునెలుకవచ్చి బియ్యమును దినుచున్నప్పుడు దానిని త్రోలకపోవుటచే నప్పుడు జ్ఞానోదయమయినది. అన్నలారా! కోపింపకుఁడు, శ్రీఠాకురుగారికి నప్పుడీ యజ్ఞానోదయమయినదిగాని జ్ఞానోదయముకాలేదు. ఏమన తనవంటి ఆత్మస్వరూపమగు మూషకమునందు భిన్నభావమును నసహిష్ణుతయుఁబుట్టినవి. తనజాతి మానవులువచ్చి లింగముపై బియ్యమువేయుచుఁ దీయుచునుండినంతసేపును లింగమునందు మఱియొక భావము ఠాకురుగారికిఁ

గలుగలేదు. విజాతీయమైన యెలుకవచ్చి బియ్యమును దీసి నప్పుడుమాత్రమే యభిప్రాయము మారినది. ఇదివివేక మా! శ్రీవీరేశలింగముపంతులువారు విగ్రహారాధనము కూడదని తెలుపుటకై శ్లో॥ అహంసర్వేషు భూతేషు భూతాత్మావస్థితస్సదా। తమవజ్ఞాయమాంమర్త్యః కురుతేర్చావిడంబనమ్॥ యోమాంసర్వేషు భూతేషుసంతమాత్మానమీశ్వరం। హిత్వార్చాం భజతేమౌఢ్యాద్భస్మన్యేవజుహోతిసః॥ అను భాగవతశ్లోకముల నుదాహరణముగా నిచ్చిరి. ఇందుఁజెప్పఁబడినరీతిగా ఠాకురుగారికి సర్వభూతముల యందును దైవముకలఁడనుతలంపే యున్న యెడల నెలుకపిల్ల నట్లలుసుగాఁదలంపకపోదురుగదా? తండులములు మనుజునికొఱకు సృజింపఁబడినవా? మూషకములకొఱకా? మనుజుని కొఱకైనచో వానినిహరించు మూషకములను సృజింపనేల? ఇది మనుజునకేమిలాభమును గలిగించుచున్నది? ఇంటనున్నతండులముల నెత్తుకొనిపోవుచున్నవి. పైగామహామారీమొదలగువానిని గలిగించుచున్నవి. ఇట్టివానినేల భగవంతుఁడు సృజించినాఁడు? వీనికన్నిటికిని దగుసమాధాన మీయఁగలిగినప్పుడే మనము ఆత్మజ్ఞానులమగుదుముగాని ఆత్మయాత్మయని కేకలువేసినంతన మనమాత్మజ్ఞానులముగాము. సమస్తప్రపంచమునందును ఆత్మను గాంచినప్పుడే యాత్మజ్ఞానులమగుదుము.

రాజా రామమోహనరాయలవారు.

దేవతార్చనమునకై వీరితోటలో నొక బ్రాహ్మణుఁడు పూవులుకోయఁగా వీరుచూచి యాబ్రాహ్మణుని యుత్తరీయమును లాగుకొని కొంతసేపటికొసంగి "యిదినీకొసంగినందులకు నాయందుఁ గృతజ్ఞుఁడవై యుండుము" అని రాయలవారు పలికిరంట! అదివిని యాబ్రాహ్మణుఁడు నాయుత్తరీయమును నాకిచ్చుట యొకయుపకారమా? నీయెడ నిందులకై యేల కృతజ్ఞుఁడనై యుండవలెనని పలికెనంట! అందుపై రాయలవారు నీయుత్తరీయమును నీకిచ్చుటయొకవిశేషము కానియప్పుడు భగవంతునివగు నీపుష్పములను భగవంతునకే యర్పించుటవిశేషమెట్లు కాగలఁదు? అతఁడు సృజించినపదార్థముల నాతని కొసంగుటవలనఁ బ్రయోజనమేమి?

అని రాయలవారు పరిహసించి రంట!!! అట్లైన భగవంతునకు మన మేదియు నర్పింప నవసరము లేదు గదా? "ప్రాణములను శరీరములను భగవదాజ్ఞాకైంకర్యాదుల కర్పింప" వలెననికదా మనబ్రాహ్మసామాజిక సోదరులుచెప్పుదురు. అవిమాత్రము భగవంతునివికావా! అన్నియు భగవంతునివైనప్పుడు మనదేమున్నది? మనదేదియులేనప్పుడు మనము చేయుటయున నర్థమేమి? కానన్నియు క్త్రివలననారాధనమే యవసరము లేకపోవును. పుష్ప ఫలాదులు భగవంతునివిగనుకనే వానినివాని కర్పించుట .పరులవితీసికొనివచ్చి

భగవంతునికర్పించుట దోషమగునుగాని గుణము కాదు. భగవంతుఁడు సృజించినపదార్థముల మన మనుభవింపఁ బోవునప్పుడు వానిని దేవునికి నివేదించి తీసికొనుచున్నాము. అనఁగా భగవంతుఁడా! యిట్టిరమ్యవస్తువుల నీవు సృజించినావు. ఇవినీవిగాని నావికావు. అయినను నీవుకరుణమీఱ నాకు విడిచినావుకానఁ గృతజ్ఞతమీఱ నీకు నివేదించినేననుభవించుచున్నానని పత్రపుష్పాదుల నర్పించుటయందలి సారస్యముగాని నావియగువీనిని నీవుతీసికొని ప్రత్యుపకారము చేయుమని తెలుపుటకుగాదు. హిందువగువాఁడు సర్వమును భగవద్దత్తముగావున దేనిననుభవించినను భగవంతునికి నివేదింపక భగవంతుని స్మరింపక యనుభవింపఁడు. దీనివలన కృతజ్ఞత బాగుగావృద్ధియగును. దీనిని రామమోహనరాయలవారు కనిపెట్టజాలక వెట్టియాక్షేపణమునుజేసిరి. బాలురు చదువుకొను పరశీయగ్రంథములలో నొక మనోహరమగు కథకలదు. ఒకబాటసారి యెడారిలో నతికష్టమువిూద నొకనీటిపట్టును గని యందలి జలములను గ్రోలి వాని మాధుర్యమున కానందించి వానిని దమయేలికకు నదరుగాఁ దీసికొనిపోవనెంచి యొకతోలుతిత్తిలోఁ బోసి తీసికొనివచ్చి రాజునకర్పించెనంట. రాజాజలముల నొకింతగ్రోలి యత్యానందభరితుఁడై వానిని జలములను జాల పొగడెనంట. అదిగనిసభ్యులు కూడ నాజలములఁ ద్రాగఁబోగా రాజుగారునివారించి యాతఁడావలకుఁ బోయినతరువాత నా నీళులు కంపు కొ

ట్టుచున్నవి కావున మిమ్ముఁ ద్రాగవలదని నివారించితి నని పలికెనంట. అట్లయిన వానిని స్తుతించితి రేమన, నీళులు కంపు కొట్టుచున్నను వానిభక్తి చాల వినిర్మలమై యున్నది. తనకు మహోపహారముగాఁ గాన్పించినవస్తువు తనయేలికకూడ ననుభవింపవలెనను సచ్చింత వానికిఁ గలిగినది. అట్టిభక్తుని మనమ నొచ్చునట్లు మనము చేయఁగూడదు. అందుమూలముచే నానందించితినని రాజు బదులుచెప్పెనంట. దైవారాధనమును నిట్టిదియే. దైవమునందు మనకుఁగల భక్తి కాతఁడు మెచ్చునుగాని మనమర్పించిన వస్తువుయొక్క యమూల్యతాధికతలను బట్టి కాదు. అవితనకుఁ గొఱఁత యగుటచేత గాదు.

## రామమోహనరాయలవారు.

ఈతఁడు వంగదేశము నందలి రాధానగరమునందు జనించి నవీన హిందూదేశ నిర్మాణమునకు శంకుస్థాపనము చేసిన మహనీయుఁడు. ఇతఁడు ఏకేశ్వరారాధనమునకై బ్రహ్మసమాజమును స్థాపించినను యిప్పటి బ్రహ్మసమాజములలోఁ కేశవచంద్రునివలె హిందూమతమునకు విరోధియుఁ గాఁడు. వీరుస్థాపించిన బ్రహ్మసమాజ మతమునకును ఇప్పటి బ్రహ్మసమాజమునకును హస్తిమశకాంతరము గలదు. ఇప్పటి విద్యాధికులగు బ్రహ్మసమాజికులలోఁ కేశవచంద్రుఁడు విదేశీయ విద్యామహిమచే అలవఱచుకొన్న మహాపండితు లగుటచే

తన స్వదేశమన్నను, స్వమత మన్నను, స్వధర్మ మన్నను విశ్వాసము లేనివారయి, పరధర్మమునకు బానిసీండ్రయ్యును దానికినిమారగులై విశ్వామిత్రకల్పితంబైన త్రిశంకుస్వర్గమునబోలె నడుమఁ దలక్రిందుగా వ్రేలాడుచు హిందూస్థానములో హిందూమత మనుపేరు లేకుండఁ జేయవలెనను దురూహతోను పాశ్చాత్యులవలె మంత్రపఠనము చేయుచున్నారు. ఇటువంటివారు గాక రామమోహనరాయలు హిందూమతముయొక్క యున్నతికై కృషిచేసినవాఁడు. సంస్కృతభాషాపాండిత్యమునం దధికుండగుటవలన నుపనిషత్తుల నెల్ల నభ్యసించి వానిని దేశభాషలలోనికిని ఆంగ్లేయభాషలోనికిని భాషాంతరీకరించి యున్నారు. ఇతఁడు హిందూమతద్వేషి కాకపోవుటచేతనే బ్రాహ్మసామాజికులే గాక విద్యాధికులయిన హిందువులనేకులు సాంవత్సరికోత్సవముల యందు వీరు మనదేశమునకుఁ జేసిన యుపకార కార్యములనుగూర్చి బహుభంగుల శ్లాఘించుచున్నారు. నేఁడు వీరి సాంవత్సరికోత్సవ దినమగుటవలన వీరిజ్ఞాపకార్థముగ మావర్తికయందు వీరి యుత్తమ చారిత్రమును ప్రశంసించుచున్నారము. వీరు మతసంస్కారకార్యము లాచరించునపుడు వేదములనుండియు, హిందూమతగ్రంథములనుండియు ప్రమాణములను జూపకయే పనియు చేసియుండలేదు. వీరుహిందూవేదాంత మతమునం దభిమానముగలవారై పరమతములను ద్వేషింపక ఆయామతములలోని సత్యసారమును గూడ గ్రహించుచు వచ్చిరి. కాని వీరెప్పుడును స్వమతగ్రంథముల నిరాకరింపలేదు. స్వదేశవేషభాషాదుల మరువలేదు. వీరుసీమకు బోయినప్పుడు నహితము తమదేశీయ పద్ధతులను విడనాడలేదు. ఇక్కడనుండి రెండుఆవులను, వంట బ్రాహ్మణునిగూడఁ గొనిపోయెను. యజ్ఞోపవీతమును సహితము విడిచిపెట్టలేదు. ఎందుచేతననగా తలలు బోడులు చేసికొన్నంతమాత్రమునఁ దలపులు పోఁజాలవనియును, జందెములు త్రెంపుకొన్నంతమాత్రముచేత రాగద్వేషాదులు పోఁజాలవనియును ఆయనకుఁ జక్కగాఁ దెలియును. జాతిద్వేష

ములులేవని చూపుట బాహ్యవేషములచేతగాక మనస్సునందు విడిచి పెట్టుటయే ఆర్యధర్మమని రామమోహనరాయల వారియుద్దేశము. ఇప్పటిబ్రహ్మసామాజికులలోఁ గొందరివలె స్వదేశవేషభాషాదులను విడిచిపెట్టినట్లని ఇంగ్లీషు దొరలు కావలెనని ఆయన తలంపుగాదు.

ఇప్పటి కళాశాలలయందుఁ గఱపఁబడుచుండిన విద్య మనలఁ బాడుచేయుచున్న దొకవిధముగాఁ గాదు. వేయివిధములుగానున్నది. అయినను మనదేశీయులింకను తమగాఢనిద్రనుండి కన్నులు దెఱచినవారైనను లేవ శక్తిలేనివారై పడియున్నారు. ఈరామమోహనరాయలు ఇప్పటిసంస్కర్తలవలె అహంకారమును, అహంభావమును, స్వార్థపరత్వమును, గలిగియుండలేదు. ప్రతిపక్షమువారు తన్నవమానపఱిచినప్పుడు సహితము ఈమహానీయుఁడు తనశాంతిమును విడిచిపెట్టి ఇప్పటిసంస్కర్తలవలె చిందులు త్రొక్కినవాఁడు కాఁడు. అతఁడు చేసినదానియందు హిందువులకుఁగాని హిందూమతమునకుగాని అవమానకరమైన దొక్కటియు లేదు. అతని వ్రాతలయందును గ్రంథములయందును హిందూమతమునుగాని హిందూగ్రంథములనుగాని హిందువులనుగాని అవమానించి దూషించుపరుషవాక్యములు మాకొక్కడను గానిపించలేదు. తప్పులెన్నువారు తమతప్పులెఱుంగరన్నట్లుగా ఇప్పటిక్రైస్తవ మిషనరీల పాదధూళియే పరమపావనమైనదని వారిమార్గముచే యవలంబించి ముందుమీదఁ ద్రోలెడి యీగవలెనే తమజన్మకాలమంతయు విపక్షమతదోషా రోపణకధనమునందే వెళ్ళబుచ్చునట్టి పద్ధతికలవాఁడుగాక రామమోహనరాయలువారు పరమతములలోని సుగుణకదంబమునంతయు నెత్తిచూపినవాఁడు. భర్తలను పోగొట్టుకున్న అనాధకాంతలను బలాత్కారముగాఁ గొనిపోయి భర్తల శవములతోఁగూడ చితులపైఁ బెట్టి తగులఁబెట్టు ఘోరదురాచారమును మాన్పి స్త్రీజనలోకమునకు

ఇంతింతనరాని మహోపకారమును జేసినవాఁడు. స్త్రీలదుస్థితిని నివారింపఁ జేయుటకై ప్రామాణిక గ్రంథములనుండి దృష్టాంతములను జూపుచు హిందువులలో నున్నతాభిప్రాయములు పుట్టునటులఁ జేసెను. రాజనీతియొక్క మూలదుంపను అనఁగా మన గమ్యస్థానమును మొట్టమొదట సూచించినవాఁడీ మహానుభావుఁడేయని బహుజనులెఱుంగరు. అధికారుల ఆదరణమే మహాఘనముగ నెంచుకొనియిప్పటి సంస్కర్తలవలె ఆత్మగౌరవమును విడిచి స్వార్థపరుఁడై స్వధర్మమును మరచివర్తింపలేదు. అంతరాత్మ బోధ మనునది మన యిప్పటి సంస్కర్తలకు సంఘమతసంస్కార కార్యములయందే గన్పట్టును గాని రాజ్యాంగ విషయములందు గన్పట్టదు. ఈరామమోహనరాయలకో సమస్తవిషయములయందు గన్పట్టును. సమస్తవిధములచేతను మనకీతఁడు మార్గదర్శియగుచున్నాఁడు. హిందూమతము శత్రువులచే నలుప్రక్కల ముట్టడింపఁబడిదురవస్థపొందుకాలమున ఈరామమోహనుఁడు పెట్టనికోటగానుండి సంరక్షింపఁగలిగినవాఁడు. తూర్పున రామమోహనరాయలును, పశ్చిమోత్తరంబున దయానంద సరస్వతీ స్వామియు, ఇటీవల వివేకానందస్వామి మొదలగువారును తలయెత్తియడ్డుపడకుండినయెడల ఆంగ్లేయభాషాక్రాంతమైన హిందువిద్యాధిక ప్రపంచము పందొమ్మిదవ శతాబ్దమునందు క్రైస్తవమత భూయిష్ఠమయి పోయియుండును. కాఁబట్టి హిందువులెల్లరును రామమోహనరాయలకుఁ గృతజ్ఞత చూపవలసినవారగుచున్నారు. ఆచంద్రతారార్కముగ ప్రతిసంవత్సర మీదేశభక్తుని జయంతి మహోత్సవమును హిందువులాచరించుచు కీర్తనీయులగుదురుగాక!

ఈసందర్భమున పూర్వాచారపరాయణులను అందు ముఖ్యముగా బ్రాహ్మణులకు నేనుచేయు విజ్ఞాపన మేమనఁగా ఆర్యులారా! మనదేశమునకు శత్రువులయినవారు హిందూజాతులలోని తరగతులలో ఎక్కువతక్కువ భేదములు కల్పించి మతవైషమ్యములు పెంపుచేసి లాభమును బొందఁబయత్నిం

చుచున్నారు. మీరు కాలోచిత సంస్కారములకు లోఁబడక మూర్ఖులై ఈ పరిణామకాలమునందు ఉపేక్షాపరులైయుందురేని మీరును మీమతమును కొంతకాలములో నంతరించిపోవుదురు. ఇది ప్రకృతి సిద్ధమైన సత్యము; నమ్ముడు ముమ్మాటికిని నమ్ముడు; జాగ్రత ! జాగ్రత!

సర్వేజనాస్సుఖినోభవంతు.

'ఆంధ్రకేసరి.'

ఆ 1907 సం॥రము సెప్టెంబరు నెల శ్రీరాజా రామమోహనరాయలవారి జన్మదినోత్సవములచే వాసిఁగాంచినదికాన నీఘనునిఁగూర్చి యొకింత యివ్వాడు ముచ్చటించుకొనుట కడు సముచితమై యుండును.

రామమోహనరాయలవారు బ్రాహ్మణోత్తములగు రమాకాంతరావుగారనువారి పుత్రులు. తల్లిగారిపేరు తారణిదేవి. వీరు మూర్షిడాబాదు జిల్లాలోని రాధానగరమునందు 1774 క్రీస్తుశక వత్సరమున మేనెలలోజన్మించిరి. రమాకాంతరావుగారు మొగలాయి చక్రవర్తులకడ నుద్యోగములు చేసినవారగుటచే రామమోహనరాయలవారు చిన్నతనమునుండియు పారసి అరబ్బి మొదలగు తురకభాషల నభ్యసించిరి. వీరితండ్రిగారు విష్ణుభక్తులగుటచే వీరు భాగవతాది సంస్కృతగ్రంథములను గూడ బాగుగాఁ జదువుకొని వీరు సహజముగా మతాభినివేశము కలవారగుటచే తురుష్కభాషల నేర్చినప్పుడే యాభాషలందలి మతగ్రంథములగు ఖొరాను మొదలగువానిని గూడ చూచియుండిరి. మొదటినుండి

యుభిన్నమతగ్రంథములు చూచినవారగుటచే లోకమునం దలి వివిధమతముల రహస్యములఁ దెలిసికొనవలెనను నిచ్ఛ వీరికి బుట్టినది. వీరు భాషాంతరములపై విశ్వాసములేనివారై యేయేమతగ్రంథము లేయేమూలభాషలలో నున్నవో యా యాభాషలనేర్చికొని యాయాగ్రంథములఁ జదువుచువచ్చిరి. కానసంస్కృతభాషను నేర్చి యుపనిషత్తులను పాళీభాషను జదువుకొని బౌద్ధుల త్రిపీటకమును తురుష్కభాషను నేర్చికొనిఖొరానును హీబ్రూభాషను నేర్చికొని క్రైస్తవుల ప్రాతనిబంధనమును గ్రీక్కుభాషను నేర్చికొని క్రొత్త నిబంధనమునుబఠించిరి.

### వేదాంతమునందు వీరికిఁగల యభిమానము

ఈరీతిగా నన్నిమతముల బాగుగాఁ జదివిచూచిన యీ పండిత శిఖామణికి హిందూవేదాంతముతోఁ దుల్యమయినది మఱియొకటి కాన్పింపలేదు.

'.Ye the was accustomed to assert that he had found nothing in the works of any other Country, Asiatic or European, equal to the scholastic philosophy of the Hindus''

(పూర్వోత్తర ఖండములలోని యేదేశమునందును గూడ హిందూవేదాంతముతోఁ దుల్యమైన గ్రంథము నేను జూ

డలేదని యాతఁడు నొక్కి చెప్పుచుండెడివాఁడు) అని హోనియరు విలియమ్సు దొరవారు వ్రాయించియున్నారు.

### జాతిమతాచారములు.

వీరెన్నఁడును స్వజాతి మతాచారములను విడిచినవారు కారు. వీరు నిర్భయముగాఁ దమకుఁ దోఁచినది చేసిన కార్యశూరులు. ఇట్టివీరు జన్నిదములను దెంచుకొనలేదు. కులమును విడువలేదు. వీరు స్వదేశక్షేమార్థమై యింగ్లాండునకుఁబోయి యచటనే పరలోకప్రాప్తులైరి. వీరు శాంతించువఱకునుగూడ వీరి దేహమును జన్నిదమలంకరించుచునే యున్నది. వీరు సీమకుఁ బోవునప్పుడు కులము చెడకుండుటకై యొక బ్రాహ్మణునిగూడ వెంటఁబెట్టుకొనిపోయిరి. ఈ యంశములం గూర్చి హోనియరు విలియమ్సు దొరవారిట్లు వ్రాసిరి.

"His death took place at Bristol on September 27 th 1833. He died a Hindu in respect of external observances; his Brahman servant performed the usual rites required by his master's caste, and his Brahmanical thread was found coiled round his person when his Spirit passed away. In all his Anti-Brahmanism continued a Brahman to the end"

(ఈయనమరణము ఇంగ్లాండులోని బ్రిష్టల్ పురమున 1833 సం॥ సెప్టెంబరు 27 తేదీని సంభవించినది. బాహ్యా చార విషయములలో నీతఁడు హిందువుగానే గతించినాఁడు. ఈతని బ్రాహ్మణభృత్యుఁడు తనయజమానుని కులాచారా నుసారముగా నితని కుత్తరక్రియలు జరిపినాఁడు. ప్రాణ ప్రయాణ సమయమునందీతని దేహమునఁ జుట్టఁబడి జంద మె పొడగట్టుచునే యున్నది. ఈతఁడు బ్రాహ్మణ విరోధ మెంత చూపినను దుదివఱకును బ్రాహ్మణుఁడుగానే యుం డినాఁడు.)

ఈతఁడు బ్రాహ్మణతావిరోధియనిన కులమక్కఱలేద నియు గోత్రమవసరములేదనియునుఁ దలంచినవానినిగా భా వింపఁగూడదు. ఈతఁడు తనజాతిపోవునను భయముననే గద యింగ్లాండునకుఁ దనతోఁగూడ బ్రాహ్మణునివెంటబెట్టు కొనిచనినాఁడు. ఇంగ్లాండునందలి వంటల కలవాటుకల వాఁడుకాడుగాన బ్రాహ్మణునిగూడఁదీసికొనిపోయినాఁడేకాని కులముపోవునను భయమునఁ గాదందురేని ఈదేశమునుం డిరామమోహనరాయలువారు గోవులనుగూడ సీమకుఁ దీసి కొనిపోయియుండిరి. ఇంగ్లాండులో ఆవులులేవా? వాని పాలు వీనిపాలవలె రుచికలిగియుండవా? మ్లేచ్ఛులకడను న్న గోవులపాలు త్రాగఁగూడదను తలంపుండుట చేతనేగ దా వ్యయప్రయాసలకోర్చి యిక్కడినుండి గోవులనుగూడ

రాయలవారు తీసికొనిపోయిరి! ఇంతకంటె నెక్కుడు ఛాందసులుండఁగలరా ?

ఈతఁడు కేనోపనిషత్తును భాషాంతరీకరించి దాని పీఠికలో జాతినిగూర్చి యిట్లు వ్రాసియుండెను.

"The chief part of the theory and practice of Hindooism, I am sorry to say, is made to consist in the adoption of a peculiar mode of diet, the last aberration from which is punished exclusion from his family and friends. Murder, theft, or perjury, though brought home to the part by a judicial sentence, so far from inducing loss of caste, is visited with no peculiar mark of infamy."

దీనినిబట్టి జాతికి వన్నె పెట్టుటకై శీలముకూడ నుండవలెనని వీరి తలంపుకాని జాతినే త్యజింపవలెనని వీరి భావము కాదు.

### వీరివేదాంతమెట్టిది.

వీరివేదాంతము అద్వైతముతో సంబంధించినదై యున్నది. ఇందునుగూర్చి మోనియరువిలియమ్సుదొరవారె యిట్లువ్రాసిరి:—

"The alleged purity of his monotheism was liable to be adulterated with pantheistic idias."

మొత్తముమీఁదవీరిని విశిష్టాద్వైతులనుట కడుసమంజసము. వీరికిభక్తిజ్ఞానములు రెండింటియందుఁగూడ విశ్వాసము

కలదు. " He exemplified in his life that Jnan (true wisdom) and Bhakti (love of God) went together " (భక్తిజ్ఞానములు రెండింటికిని యీతని జీవితము గుఱియైనది.) అని జోగేంద్ర చంద్రఘోషుగారు వ్రాసిరి.

ఇక్కాలమున హిందూమత విరుద్ధమతమును గల్పించుకొనిన బ్రాహ్మసామాజికులీతనిని తమమతమునకు మూల పురుషునిగా నెంచికొనుచున్నారుగాని యది వట్టిభ్రమ. ఈతనికి బ్రహ్మసమాజమువంటి క్రొత్తవిపరీతమతమును గల్పించుట యుండిచ్చలేనేలేదు. ఇందునుగూర్చి మోనియరు విలియమ్సుదొరవారిట్లు వ్రాసియున్నారు.

"He was careful to make the members of the new society understand that he had no idea of founding a new sect or new system, or even a new Church in the ordinary sense of the word.

వేదములందు వీరికిఁగల యభిమానము.

వీరికి వేదములందు మిక్కిలి ప్రమాణబుద్ధికలదు. వేదములు దైవదత్తములని వీరి యభిప్రాయము. వేదములు దైవదత్తములుకాన నిర్దుష్టములని రామమోహనరాయలవారును నయ్యవి నిర్దుష్టములు కావున దైవదత్తములని దేవేంద్రనాథఠాకురుగారును దలంచిరి. అని మాక్సుమూలరు దొరవారు వ్రాసియున్నారు. వీరు వేదమతమునకై వేదమందిరము నొకదానిని స్థాపించిరి.

## బ్రాహ్మణులనుగూర్చి వీరికిగల యభిప్రాయము.

రామమోహనరాయలవారికి బ్రాహ్మణులు వేదసంరక్షణార్థమై పరమేశ్వరునిచే సృజింపఁబడిరనియు వారే వేదములను బఠింపవలెననియుఁ దలంపుగలదు. ఇందునుగూర్చి మోనియరువిలియమ్సు దొరవారిట్లు వ్రాసిరి.

"At the same time, he never quite abandoned the idea of an order of men ordained by God to be special teachers of divine truth. It is said that the meeting house of the Samaj had a private room open only to Brachmans, where special readings of the Vada were condueted by them.

ఇట్లనుటచే వీరు స్త్రీశూద్రులు జ్ఞానార్హులు కారని తలంచిరని యెన్నఁగూడదు. అందఱికిని వేదాంతజ్ఞానమవసరమని వీరితలంపు.

## ఈతని సంస్కారమెట్టిది?

రామమోహనరాయలవారు కొన్నివిషయములలో సంస్కారముల పెట్టినమాట నిజము. సహగమనమును మాన్పించినవారు వీరే. విగ్రహారాధనముపై దండెత్తినవారు వీరే. కాని వీరేసంస్కారములను బెట్టినను శాస్త్రములఁ బరిశీలించి వాని క్రమమునను సరించుతలంపుకలవారై సౌహార్దముతోఁ గూడుకొనినరీతిని నెమ్మదిగాఁ గలిగింపనెంచిరి. ఇందునుగూర్చి మోనియరువిలియమ్సు దొరవారిట్లు వ్రాసిరి.

"and in truth, Ramamohan Roy's attitude towards his national religion continued that of a friendly reformer, even to the end of his life a reformer who aimed at retaining all that was good and true in Brahmanism, while sweeping away all that was corrupt and false."

### ఈతని దేశాభిమానము.

ఈ మహాపురుషుని దేశాభిమానమునకు మితిలేదు. పరులు స్వదేశమునుగాని స్వజాతినిగాని దూషించిన నీతఁడు సహింపలేదు. ఈతని సంస్కారము మతవిషయము నందును సంఘవిషయమునందును రాజకీయవిషయమునందును గూడ సమముగా నడచినది.

### గాయత్రియందుఁగల భక్తి.

ఈతనికి గాయత్రియందుఁ జాల భక్తివిశ్వాసములు కలవు. దానినిగూర్చి విపులముగా వ్రాసియున్నాఁడు. ఈతని కితర మతములయందును విశేషము గౌరవముకలదు. క్రీస్తునం దీతనికిఁ గల భక్తివిశ్వాసములకు మితిలేదు. ఏవిధముననఁజూచినను నిప్పటిబ్రహ్మసమాజమునకును నీతని మతమునకును సంబంధ మించుకయును గానరాదు. ఈతఁడుబ్రహ్మసమాజమనుపేర ప్రార్థనామందిరము నేర్పఱచుట మాత్రమొకటి జరిగినది. ఈతఁడు 1828 సంవత్సరముననొక ప్రార్థ

నామందిరమును స్థాపించెను. అందు నీ క్రింది యారాధనము జరిగెడిది.

'The service was divided into four parts, recitation of Vedic texts; reading from the Upanishads; delivery of a Sermon; and singing Hymns.'—Monier Williams.

(ఆరాధనము నాలుగు భాగములుగా విభజింపఁబడినది. (1) వేదమంత్ర పారాయణము, (2) ఉపనిషత్పఠనము, (3) ధర్మోపదేశము, (4) సామగానము.

ఇప్పటి సంస్కర్తారంమన్యులు కొందఱు సంఘసంస్కరణమగు వఱకును రాజకీయసంస్కరణము వలను పడదని వాదించుచున్నారు. ఇట్టివిచ్చితలంపు రామమోహనరాయలవారి కెన్నఁడును లేదు. సంఘసంస్కరణముతో సంబంధములేకయే రాజకీయ సంస్కరణము కావచ్చునని యాతని దృఢనిశ్చయము. ఇప్పుడు దేశీయమహాసభవారు కోరుసంస్కారముల కన్నిఁటికి పునాదివేసిన వాఁడు రామమోహనరాయలవారే. ఈతఁడు జాతిమతాచారములను విడువకయే యనేక సంస్కారము లొనర్చినాఁడు. మరల మోనియరు విలియమ్సు దొరవారు వ్రాసిన యీ క్రిందివాక్యము నుదాహరించుచు నీతని చారిత్రసంగ్రహమును ముగించుచున్నాము.

'In the eyes of the law he always remained a Brahman. He never abandoned the Brahmanical thread.'

## బ్రహ్మసమాజమత పరిణామము.

మన హిందూమతస్థులకు క్రైస్తవమతస్థుల సమావేశమయినతరువాత మనవారు వారి భౌతికవైభవమును దిలకించి తన్మతబోధకులు తమ క్రియైహికవిశేష మంతయుఁ దమ మతము మూలముగాఁ గలిగినదని చెప్పు బోధనువిని మఱియు ను వారిభాగ్యరేఖంగని మనలోసామాన్యులు పలువురామతమునందు మొదటఁ బ్రవేశించుచు వచ్చిరి. వారికంటె బుద్ధిమంతులగువారు కొందరు కేవలమును ఆమతమునందుఁ బ్రవేశింపక యారీతిమతము నొకదానినిదాము కల్పించుకొని దానితోఁ దృప్తినొందుచు వచ్చుచుండిరి. ఈదిగువవారే బ్రాహ్మసామాజికులు. వీరిమతము క్రీస్తుమతవికార మనినే నిదివరకే వ్రాసియున్నాను. క్రీస్తు మతము యుక్తిశూన్యమై కేవల మూఢభక్తిప్రధానమయిన సామాన్యమతము. కాన వీరి బ్రహ్మసమాజమును మొదటనిట్టిదియే. ఉన్నత

మగు వేదాంతము వీరియుభయులకును గూడ లేదు. కాన నా త్మజ్ఞాన ముభయులకును సున్న. బుద్ధిమంతులగు వారిట్టిమ తమునందు మొదటఁ దెలియక ప్రవేశించినను జ్ఞానాభివృద్ధి యైనకొలఁదిఁ దన్మతముతోఁ దృప్తినందఁజాలక మరలహిం దూమతములోనికి వచ్చుచున్నారు. అట్లిదివరకే వచ్చినవా రు వివేకానందస్వామి స్వామి, రామకృష్ణానందులు మున్న గువారు. వీరెల్లరు బాల్యమున నాప్రార్థనామందిరముల భా గ్యముం గాంచియును నాభోగ్యముంగనియును తన్నిరంత రకృషింజూచియును భ్రమజెంది యామతమునఁ బ్రవేశించి నవారలే. రానురాను లోకానుభవమును దదీత్రితిగా జ్ఞాన మును నతిశయించినకొలఁదిని యుక్తి తెలిసినకొలఁది నాయ ల్పమతము వారికి సరిపడక మరల నున్నతమగుతమత్రొల్లింటి హిందూ మతములోనికే చేరుచువచ్చిరి. ఇటీవల కలియుచు న్న వారు బాబు విపినచంద్రపాలుడుగారు మున్నగువారు. పం డితమండలాఖండలుండును వక్తృశిరోభూషణుండును సుధీమ ణియుశూరాగ్రేసరుండును నగు విపినచంద్రపాలుఁడుగారు మి క్కిలిఘనమగు హిందూవేదాంతమును బాగుగాఁ దెలిసికొని నపిమ్మట తమ బ్రహ్మసమాజమతమును విడచియిప్పుడుహిం దూమతములందు బహిరంగముగాఁ బ్రవేశించిరి. మఱియు ను హిందూమతమును మించిన మతము లేదనివారు నొక్కి వాదించుచున్నారు.

శ్రీజిత్బాలుగారు మున్నగువారివలె తన్మతమును విడిచిన వారిమాట యటుండఁగా నింకను అభిమానముచే ఆమతముసుపట్టుకొని వ్రేలాడుచున్నవారిలో బుద్ధిమంతు లెల్లరును అద్వైతమతసాంప్రదాయముల చేకొనుచున్నారు. మొదటినుండియును బ్రాహ్మసామాజికు లద్వైతమతద్వేషులును కేవలద్వైతమత ప్రధానులుగ నుండియున్నారు. ఇప్పుడు యీ హెచ్చైనకాలఁది జ్ఞానాభివృద్ధియైన పిమ్మట కేవల క్రైస్తవ ద్వైతమునుండి మరలి మరల ఘనాద్వైతమును శరణుజొచ్చుచున్నారు. ఈవాక్యములు నేననినవికావు. బ్రాహ్మసామాజిక తల్లజుండును అఖండపాండిత్యధురీణుండును సగుసీతానాథ తత్త్వభూషణులవా రిట్లువ్రాయించి యున్నారు. వీరువ్రాయించిన యీక్రింది వాక్యములు సాధారణ బ్రాహ్మసామాజికుల ప్రధానపత్రికయగు 'ఇండియను మెసెంజరు' నుండి యెత్తివ్రాయఁబడి యున్నవి. ఆపత్రికలో సీతానాథతత్త్వభూషణులవారి వాక్యములు 'సాధారణ బ్రహ్మసమాజ మెట్లువృద్ధినొందినది' అనుశీర్షికక్రింద ప్రధానవ్యాసముగా నీఁబడియున్నవి. ఇఁక సీతానాథతత్త్వభూషణులన్ననో యీవాక్యముల 'బ్రాహ్మసామాజికవేదాంత' మనునముద్రిత గ్రంథమునందువ్రాయించియుండిరి. (చూ॥మీపత్రికలు)

"It was nothing short of a change of the old Intuitional Dualistic Theism of the Maharshi and the

Brahmananda into an argumentative form of Theism with a distinct tendency to Monism."

(మహర్షిదేవేంద్రనాథులయొక్కయు బ్రహ్మానందులవారియొక్కయు అవిచారపూర్వోపలబ్ధ పురాతన ద్వైతాస్తిక మతమునుండి విస్పష్టముగా నద్వైతవాదమును జేయుచున్న యుక్తిప్రధాన రూపాస్తికమతముగా బ్రహ్మసమాజము మాఱుచున్నదనుటకు లోపములేదు)

"The old dualism of God and the world, and God and man, as distinct realities, the dualism on which the old form of Brahmaism insisted in various shapes, is, in a manner, dead and has given place to a doctrine of unity in difference."

(దేవుఁడును ప్రపంచమును, మనుజుండును దేవుండును వేఱువేఱు సత్యములని బోధించునట్టియుఁ బురాతన బ్రహ్మసమాజమునకుఁ బలువిధముల మూలాధార మగునట్టియు ప్రాతద్వైతమతము, ఒకవిధముగా వచ్చినది. దానితావున భిన్నతలో నేకత్వము ప్రవేశించినది.)

అద్వైతమతమువైపునకు బ్రహ్మసమాజము మరలిన దనుటకు మూఁడువిధములగు ఋజువులు కలవని సీతానాథతత్త్వభూషణులవారు వ్రాయించియున్నారు.

(1) పండితులగు శివనాథశాస్త్రిలవారి ధర్మోపన్యాసములలో నాలంకారికముగా బోధింపఁబడియుండుట. ఇప్పుడు సాధారణ బ్రహ్మసమాజకర్తలజులగు శివనాథశాస్త్రిలవారు తాముచేయు ధర్మోపన్యాసములలో అద్వైతమతమును బోధించుచున్నారట! ఇందునుగూర్చిసీతానాథతత్త్వభూషణులవారిట్లు వ్రాయించియుండిరి;—

"Pandit Sastri does not argue much, but in his *Baktrika Stabok* and his essay on *Isvar achetan Saktiki Sachetan Purush* it is seen what high place he assigns to argument in matters religious, His monistic tendency is also unmistakably seen in his oft-repeated assertion that to say there is any other reality than God is to limit God's infinitude, and in the doctrine taught in the first series of his *Dharma-jivan* that tke human soul is a part or aspect of the Divine Spirit."

(పండితశాస్త్రిగారు హేతువాద మంతగాఁ జేయులేదు గాని వారువ్రాసిన వక్తృక స్తబకమునందును 'ఈశ్వరుఁడు అచేతనశక్తికి సచేతనపురుషుఁడు' అను నుపన్యాసమునందును మతవిషయమున యుక్తికెంతఘనత నిచ్చిరో బోధపడఁగలదు. ఈతఁడు తఱచుగా వాడుచుండు 'భగవంతునికంటె సత్యమైనపదార్థ మింకొక్కటి కలదనుట భగవంతునియనంతత్వమునకు హద్దునేర్పఱచుటయగు' ననియు

ను వీరువ్రాసిన ధర్మవిజయ సంగ్రహములలో మొదటిభాగములలో వీరు 'మనుష్యాత్మ పరమాత్మలో నొకభాగము' అని చేసినబోధయును వీ రద్వైతవాదప్రవణులై యున్నార ని నిశ్శంకముగాఁ దెలియవచ్చుచున్నది.)

దీనివలన శివనాథశాస్త్రులవారు భగవంతునికంటె స త్యపదార్థము వేఱొండులేదని వాదించుచున్నారను మాట స్పష్టమగుచున్నది. ఇంతకంటె వేఱుగా నద్వైతముకల దా? ఇదికేవలాద్వైతమేకద. అద్వైతమతసారమును మన పెద్దలు శ్లోకార్ధములోనిట్లు తెల్పియున్నారు.

"శ్లో॥ శ్లోకార్ధేన ప్రవక్ష్యామియదుక్తం గ్రంథకోటిభిః
బ్రహ్మసత్యంజగన్మిథ్యాజీవోబ్రహ్మైవనాపరః॥"

శివనాథశాస్త్రులవారు చెప్పినదియు నిదియే. వీరు బ్రహ్మ కంటెసత్యపదార్థము వేఱొండులేదనిరి. అనఁగా బ్రహ్మస త్యము జగన్మిథ్యయనిరనుటయేకదా. వీరుమనుష్యాత్మ పర మాత్మలోనొకభాగమేయనిరి. అనఁగా జీవుఁడు బ్రహ్మమే వేఱొండుకాదనుటయేకదా.

(2) సాధారణ బ్రహ్మసామాజమతమద్వైతమతబో ధలోనికి దిగుచున్నదనుటకు రెండవ ఋజువేదన బాబునగేం ద్రనాథచటర్ జీగారి గ్రంథములని సీతానాథతత్త్వభూష ణులవారు వ్రాయించియున్నారు. ఇందుగూర్చి తత్త్వభూష ణులవారిట్లు వ్రాయించియున్నారు:—

"I need hardly add that the tendency to Monism is even more distinct and pronounced in Babu Nagendra Nath Chatterji's works than in those of Pandit Sastri. In the second volume of his *Dharmajijnasa* he clearly recognises the truth of Idealism and in the third volume of the same book in his lecture on *Anatmavader Ayauktikata* he admits the essential unity of the universal and the individual soul,"

(పండితశివనాధశాస్త్రి వ్రాతలకంటె బాబునగేంద్రనాధచటర్జిగారి వ్రాతలందు అద్వైతమతాభిముఖత హెచ్చుగాఁ గాన్పించుచున్నదని నేను వేఱుగఁ జెప్పనక్కఱలేదు. ఛటర్జిగారు వ్రాసిన 'ధర్మజిజ్ఞాస, అనుగ్రంథములో రెండవసంపుటములో నీతడు స్పష్టముగా నద్వైతవాదము నంగీకరించినాఁడు. మఱియును మూఁడవ సంపుటములో 'అనాత్మవాదాయుక్తికతా' అనువ్యాసములో జీవాత్మయు పరమాత్మయు నొక్కటియని యంగీకరించియున్నాఁడు)

(3) మూఁడవఋజువు బాబుహీరలాల్ హాల్ గారు మున్నగువారు వ్రాసినగ్రంథములఁట.

ఈపై కారణములనుబట్టి మొదట బ్రహ్మసమాజము పోయి క్రమక్రమముగా అద్వైతమతము దానిలోపున వ్యాపించినట్లు తెలియవచ్చుచున్నది.

ఈరీతిగా నద్వైతమతము బ్రహ్మసమాజములో వ్యాపించుచుండుట నొకఘనతగా సీతానాథ తత్త్వభూషణుల వారీక్రింద వాక్యములలో వ్రాయించియున్నారు.

"To me it is the most tangible proof of the growth of the Brahma Samaj from childhood to maturity."

(బ్రహ్మసమాజము బాల్యమునుండి యౌవనదశకు వచ్చినదని చెప్పుటకిది ప్రకటమైన నిదర్శనముగా నాకుఁ గాన్పించుచున్నది.)

మొదట దేనినితోసివేయుటకై యీబ్రాహ్మసామాజికులు ప్రయత్నించిరో యదియే తుదకు వీరికి శరణమగుచున్నది. బ్రహ్మసమాజమతములోని వృద్ధఘటములనుగూర్చి తత్త్వభూషణులవా రిట్లువ్రాసియున్నారు.

"I have seen Brahmas of long standing and of recognized Spiritual eminence losing hold of their most cherished beliefs in the course of an hour or so when the frail basis on which they stood has been clearly shown to them.'

(బహుకాలమునుండి బ్రాహ్మసామాజికులైయుండి మెన్నఁదగిన యాత్మజ్ఞానము కలవారెల్లరును నొకటిరెండు గంటలు ప్రసంగించి చూచినంతన తామెంతనశ్వరమైన యాధారము కలిగియున్నారో తెలిసిన తరువాత తామెంతయో

విశ్వాసముతో నమ్మిననమ్మకములను క్రమక్రమముగా విడ నాడుచున్నారు.)

ఈ సమాజములోని జనసామాన్యమును గూర్చియు వట్టిమాటల మూటలైన పండితంమన్యులను గూర్చియు భూషణులవా రిట్లువ్రాసిరి.

"I speak indeed of the more thoughtful among the members of the Samaj, those who have the power of understanding these matters and of dealing with them; and not of the unreflective mass, or of those who, though educated in an outward sense, take no living interest in religious and philosophical questions and no part in theological discussions. In so far as there is theological system in the samaj—and I admit that for a considerable percentage of members there is no such system—I think the prevailing system is what I have already characterised as Argumentative Theism with a distinct tendency to Monism, while there is a residuem which has not gone in along the advancing tide, but for which the old Intuional Dualistic Theism is still living. Criticisms, more or less of an uninformed and dogmatic nature, are sometimes levelled by the latter party against the new and growing creed."

(ఈ విషయములను బాగుగా నాలోచించి పనిచేయ సామర్థ్యముకలవారింగూర్చి ముచ్చటించుచున్నాను. అంతియె

కాని పూర్వాపరజ్ఞానములేని జనసామాన్యముంగూర్చి గాని పైకిచదువుకొనిన వారివలె కాన్పించుచు మతవిషయమైనట్టి గాని వేదాంతవిషయకము లగునట్టిగాని యంశములందును బ్రహ్మజిజ్ఞాసావిషయమునంగాని పనివూని శ్రద్ధవహింపనివా నింగూర్చిగాని నేనుముచ్చటించుటలేదు. బ్రాహ్మసామాజికు లలో మూఁడువంతులు బ్రహ్మజిజ్ఞాస లేదని నేనంగీకరింతు గాని అదిగల బుద్ధిమంతులలో తప్పక యుక్తిప్రధానమైన అద్వైతము వ్యాపించుచున్నది. మిగిలిన వారిలో ప్రాఁత యవిచారపూర్వద్వైతమే నిలచియున్నది. ఈప్రాఁతపద్ధతి వారలు దినదినాభివృద్ధినందుచున్న యీక్రొత్తమతముపై తె లియని విమర్శలఁ గావించుచుందురు.)

కావున నిర్మలసత్యజ్ఞానహీనులై వట్టిమాటల మూటలై న పండితమానులింకను ప్రాఁతమతమునే బట్టుకొని ప్రేలఁ దుచు నర్థశూన్యములైన ధర్మోపదేశములతో కాలముఁ బు చ్చుచున్నారు. జ్ఞానులెల్లరు సారవంతమైన యద్వైతమత మునకు వచ్చుచున్నారు. కొందఱు కృష్ణలీలలఁ బాడుచు భక్తిప్రపత్తిని జూపుచున్నారు. మఱికొందఱు హోమా దులను జేయుచు కర్మఠులగుచున్నారు. ఇఁకకొందఱు జీవే శ్వరులకు నభేదము గనిపెట్టి జ్ఞాన ప్రధాను లగుచున్నారు. వేఱొకకొందఱు విగ్రహతత్త్వము గ్రహించి యవి జ్ఞానదా యకములని బోధించుచున్నారు.

కాన హిందూమత విరుద్ధమగు తొల్లింటివిదేశీయ బ్రహ్మసమాజము నశించి తత్సామాజికులలో హిందూమతము నామాంతరముతో బ్రవేశించు చున్నదని చెప్పఁగొనవచ్చును.

ఈనడుమ మాపురమునకు విచ్చేసి ప్రార్థనాసమాజమందిరములో బ్రహ్మసమాజ మతసారముంగూర్చి యుపన్యసించిన బ్రదరు గోటేటి కనకరాజు బి, ఏ, గారు సీతానాథతత్త్వభూషణులవారి పుస్తకమును జదువుకొందురుగాక. కనకరాజుగారద్వైతముకంటె బ్రహ్మసమాజము భిన్నమనియు ప్రార్థన ప్రధానము గాఁగలదనియు నుడివియున్నారు. వీరి వాదమును శ్రీసీతానాథతత్త్వభూషణులవారి గ్రంథములే పూర్వపక్షము చేయుచున్నవి.

## బ్రహ్మసమాజమునందువిశేషముకలదా?

ఇక్కాలమున క్రైస్తవులగుపాశ్చాత్యుల బలపరాక్రమములును విద్యావివేకములును మిగుల నున్నతస్థితినంది లోకమున కచ్చెరువు గలిగించుచున్నవి. పాశ్చాత్యులు తమబ

లపరాక్రమములచే వశపఱచుకొనిన దేశములకెల్ల క్రైస్తవ మతబోధకులు పోయి తమజాతులకుఁ గలిగిన యాధునత యంతయుఁ దమక్రైస్తవమతము మూలముగాఁ గలిగిన దని బోధించుచుందురు. మతమునకును నైహికోన్నతికిని నం తగా సంబంధము లేకున్నను ప్రవాదవశమున ప్రథమమున బుద్ధిమంతులు కూడఁ గొందఱీబోధను విని మోసపోయి త ద్వికారము నందుచుండిరి. అట్టిబోధకు వశమగువారు మన దేశములో పాశ్చాణవిద్యను జదువుకొనినవారిలోఁ గొందఱు కలరు. వారిచే స్థాపింపఁబడినది బ్రహ్మసమాజమతము. వీరు క్రీస్తుమతపద్ధతుల ననుసరించి తమమతము నేర్పాటుచే సికొనిరి. మొన్న పండిత శివనాథశాస్త్రిలవారు సెలవిచ్చిన ట్లుగా 'మేము క్రీస్తుననుసరించువారమనియు హిందువులము కా' మనియు చెప్పకొనువారు పలువురువీరిలోబయలువెడలి రి. లోకానుభవము కలిగినకొలఁది మతవిషయమునందుఁబ్రవే శమును సంపాదించినకొలఁది మరల నీబ్రాహ్మసామాజికులు క్రమక్రమముగాఁగ్రీస్తుమతమార్గమునుండి మరలి హిందూమ త పద్ధతినే యనుసరించుచున్నారు. ఇందులకు దివ్యజ్ఞాన స మాజమువారు శ్రీపరమహంస రామకృష్ణ మతమువారును హిందూమతమునంగల విశేషముల లోకమునకు వ్యక్తపఱచుటచేఁ గలిగిన మార్పు ముఖ్య కారణము. ఈ మా ర్పు పశ్చిమ దేశములందె కలుగుచున్నది. అందుమూల

ముచే బ్రహ్మసమాజమునందుఁగూడ మార్పుకలిగినది. ఈమ
తమును హిందూమతముపై పున కిప్పుడుమరలినది. ఇది క్రీస్తు
మతముతో నేకీభవించి నంత కాలమును హిందూమతముకం
టె విలక్షణమైనదిగా నున్న దనుటకు సందియము లేదు కాని
యిప్పుడు హిందూమతముతో నేకీభవింపఁ జూచుచున్నది.
కాననిఁక నిందు హిందూమతముకంటె వైలక్షణ్యమేమున్న
దనుశంక కలుగుచున్నది. దానికి సమాధానముగా బ్రహ్మ
సామాజికులు తమ ఇండియన్ మెస్సెంజరు పత్రికలో
(1904 సం॥ అక్టోబరు 23 తేదీని వెలువడినదానిలో) ప్రధా
నవ్యాసమునందే ఇట్లువ్రాసియున్నారు:—

"Though there is nothing new in its conception of God and Eternity, Brahmoism has introduced a new ideal of religious life in India. From time immemorial the Hindu Sages had a very sublime conception of God. It is wonderful to see how western thouht in its varied march from Aristotle to Spencer has repeated the problems and speculations which absorbed the mind of the Indian sages and at various stages came to the same conclusions, which are well-known to the students of the western philosophy and Theology. It is no exaggeration to say that the latest theories of Spencerian Agnosticism, Monotheism, Immanence, and

modern speculations of almost every shade were anticipated by the Indian philosophers many centuries ago. The conception of God, universe and the human soul which is predominant throughout the Upanishads has for depth, subtlety, sublimity not yet been excelled anywhere. Brahma Jnana is the ancient heritage of the Indian mind. But the Indian religions of all shades held that *Brahma Jnana* was monopoly of the Ascetics alone. If any one wanted to have *Brahma Jnana* he must give up society and retire to the forest. So long as a man remained in society he was required to confirm to the social customs ceremonies and tradition, which however were admitted to be useless and even false, but neverthless men must not dispense with them in the name of Brahma Jnana, which was only fit for the Ascetics. What the Brahmo Samaj has done is that it has brought down this *Brahma Jnana* from the forests and the pages of Shastras to the daily common life of every man and woman.......''

భగవంతుని గూర్చియును ఆనంతత్వమును గూర్చియును క్రొత్త యూహాను దేనిని తెచ్చిపెట్టకపోయినను బ్రహ్మసమాజమతము హిందూదేశమునందలి మతజీవికకుఁ గ్రొత్తపరమావధిని దెచ్చిపెట్టినది. అనాదినుండియును హిందూ ఋషులు భగవంతునిగూర్చి మిక్కిలి ఘనమైన పరిజ్ఞానముకలవా

రై యున్నారు. 'అరిస్టాటిల్' కాలము మొదలుకొని 'స్పె
న్సరు' కాలమువఱకు పలువిధములయిన గమనికలు గలిగి
న పాశ్చాత్యుల యూహలు హిందూఋషులయొక్క మతోద్దే
శముల ననుసరించి యుండుటయును పలుతావులపాశ్చాత్యు
లందలి తత్వశాస్త్రజ్ఞులకును మతజ్ఞులకును బాగుగా దెలసి
బాగుగా దెలిసిన ఫలితార్థములకే హిందువులు వచ్చుచుం
డుటయును చూడ నాశ్చర్యము కలుగుచున్నది. స్పెన్సరుచే
బోధింపఁబడిన సంశయాత్మతయు ఏకేశ్వరత్వమును, అంత
ర్భావితయు మరియు సర్వవిధములగు నధునాతన భావము
లును బహుకాలము క్రిందనే హిందూ వేదాంతులచేఁ గని
పెట్టఁబడియున్నవి. ఉపనిషత్తులందంతటను భగవంతునిగూ
ర్చియు, ప్రపంచమును గూర్చియు, మనుష్యాత్మను గూర్చి
యుఁజెప్పఁబడిన భావములు లోతునను, నేర్పరితనమునను
ఘనతయందును విచారించిచూడ లోకములో నెచటనునిం
తటివి లేకున్నవి. బ్రహ్మజ్ఞాన మనునది యనాదిగా హిందు
వుల మనస్సులకు సహజముగ గలిగినదై యున్నది. కాని అ
న్నివిధములగు హిందూమతములును బ్రహ్మజ్ఞానము యతు
లకుమాత్రమే సాధ్యమని చెప్పుచున్నవి. ఎవనికయిన బ్ర
హ్మజ్ఞానము కావలెననిన సంగపరిత్యాగము చేసి యడవు
లకుఁ బోవలయును. మనుఁజుడు సంఘములోనున్నంతకాల
ము సాంఘికపద్ధతులకు నాచారములకు నామ్నాయముల

ను బద్ధులై యుండవలయును. ఈయాచారవ్యవహారములు నిరుపయోగములు నసత్యములు నని యంగీకరింపఁబడెను గాని యైనను వీనినాచరింపవలెను. బ్రహ్మజ్ఞానము పేరుచెప్పి వీనిని విడువరాదు. అదియోగులకుమాత్రమే యుక్తము. ఇఁక బ్రహ్మసమాజము చేసినదేమనగా నడవుల నుండియు తాళీదళసంపుటప్రకరకాంతారముల నుండియు నీబ్రహ్మజ్ఞానమును దీసికొనివచ్చి ప్రతిమానవునకును ప్రతిమానవతికిని నిత్యసంసారికకృత్యములందే దీనిని లభ్యముచేయుట.)

పై దానినిబట్టి భగవంతుని గూర్చియు మనుష్యాత్మను గూర్చియుఁ బ్రపంచమును గూర్చియు హిందువులు తెలిసికొనినంత మఱియెవరును తెలిసికొనియుండలేదని బ్రాహ్మసామాజికుల యభిప్రాయమైనట్లుగా స్పష్టమగుచున్నది కదా. ఇఁక వీరు సరిక్రొత్తమతమును గలిపించుకొననేల యన దానికిఁ గారణమును వీరిట్లు చెప్పియున్నారు. అదియేదియన హిందూమతము ప్రపంచములో నితరులెవ్వరును గనిపెట్టని బ్రహ్మజ్ఞానమును బోధించినను అది యతులకుమాత్రమే సాధ్యమనియు దానినిసంపాదించుకొనుటకు నడవులకుఁ బోవక తప్పదనియు బోధించుచున్నదంట! ఇఁక తమబ్రహ్మసమాజమనిననో ప్రతిగృహమునకు స్త్రీపురుషుల కెల్లరకును నతిసులభసాధ్యముచేసి వేయుచున్నదంట! ఇందులో హిందూ

మతముకంటె భిన్నమును విశేషించినదియుఁ గూడనై తమ మతము విరాజిల్లుచున్నదఁట!

బ్రాహ్మసామాజికుల కెంత వేదాంతపరిజ్ఞానము కలదో లోకమెఱుంగనిదికాదు. తాము నప్పుడప్పుడు తమకు వేదాంతము లేదని చెప్పుకొనుచునే యున్నారు. ఇట్టివారడవులలోనున్న వేదాంతమును గ్రామములలోని సంసారములలోనికిఁ దెచ్చినారనుట యెంతచమత్కారమైననగునుగదా!

హిందూమతమునయతులకుమాత్రమే బ్రహ్మజ్ఞానము లభ్యమగుచున్నదా;

అది యటుండనందు. హిందూమతము సంసారమువిడచి యతులై యడవుల నివసించు వారికేగాని బ్రహ్మజ్ఞానము కలుగదనిబోధించుచున్నదనుట మొదటికల్ల. బ్రహ్మజ్ఞానులలో నగ్రగణ్యుఁడగు జనకుండు సంసారి యగుటయే కాక దేశపరిపాలనము నెత్తిపైనున్న రాజుకూడ నై యున్నాఁడు. బ్రహ్మజ్ఞానులలోఁ బ్రథమగణ్యుఁడగువసిష్ఠుఁడు సంసారి, బ్రహ్మజ్ఞానులలో శిరోభూషణ మగుయాజ్ఞవల్క్యుఁడు పెద్దసంసారి. ఇతని కిద్దరి భార్యలు కలరు. వారలకు వేదాంతము నుపదేశము చేసినాఁడు. వేదాంతపరిజ్ఞానము యొక్క యవతారమూర్తియగు శ్రీకృష్ణుఁడు దొడ్డసంసారి. ఇతఁడొక గొప్పసంసారికి యుద్ధసమయమున నీవేదాంతమును నుపదేశించినాఁడు. ఇంతయేల పరమవేదాంతులగు ఋషులెల్లరును పృథుసంసారభారధూర్వహులు. ఇట్టి యుదాహరణము ల

నేకములు కలవు. సంసారియగు యాజ్ఞవల్క్యుఁడు కుటుంబియగు జనకునకు బ్రహ్మజ్ఞానమును బోధించె. గృహస్థుఁడగు జానశ్రుతికి గృహమేధియగు రైక్వుఁడు బ్రహ్మజ్ఞానమును గలిగించె. భువనభర్తయగు రామునకు శాస్త్రజ్ఞుండగు వసిష్ఠుఁడు బ్రహ్మజ్ఞానముకలిపె. కులపతియగు పార్థునకు యదుమానుఁడగు కృష్ణుఁడు బ్రహ్మజ్ఞానోపదేశము కావించె. శాపగుప రిక్షిత్తునకు బ్రహ్మజ్ఞానము శ్రీశుకులవలన సంపాదితమయ్యె. ఇట్టియుదాహరణములు వేనవేలు కలవు. బ్రాహ్మసామాజికులు మనమతగ్రంథములు చదువరు. మనమతచారిత్రముల నభ్యసింపరు. క్రీస్తుమతగ్రంథములఁ జదువుకొని దాని చారిత్రముల ననుసరించి మనమతమును విమర్శింతురు. క్రీస్తుమతమునుండి బయలువెడలిన ప్రోటెస్టెంటు మతమునుబట్టి వారుచేయువాదము ననుసరించి మనమతములోనికి వీరీవాదమును దెచ్చిపెట్టిరంతియేకాని మన మతమును దెలిసికొని కాదు. మనమతమును దెలిసికొనిన వీరీ పిచ్చివ్రాతను వ్రాసియుండరు. మనహిందూమతము యతులమాత్రమే బ్రహ్మజ్ఞానమున కర్హులనియు దానిని సంపాదించుటకు నరణ్యములకుఁ బోవలయుననియు నెచ్చటను జెప్పియుండలేదు. ఈసంగతిని పాశ్చాత్యులు గూడ గ్రహించిరిగాని మన బ్రాహ్మసామాజికులు గ్రహింపలేకపోయిరి. సరస్వత్యవతార మనఁదగిన అనీబిసెంటు దొరసానిగారు శ్రీకృష్ణుఁ డర్జునునకు

బ్రహ్మజ్ఞానమును బోధించెఁగాన బ్రహ్మజ్ఞానమునకు గృహస్థులుకూడ నర్హులని తెలుచున్నదని వ్రాసియున్నారు. శ్రీ మాక్సుమూలరు దొరవారు సంసారులై యుండియు బ్రహ్మజ్ఞానమును సంపాదించినవారిని సాంసారికవ్యాపార నిమగ్నులై యుండియు బ్రహ్మజ్ఞానమును సంపాదింపవచ్చుననినవారిని గూడ, నెప్పటివారినోగాక, యిప్పటివారి నిచ్చియున్నారు. చదువరుల యుపయోగార్థమై యీసంగతుల నిటనిచ్చుచున్నాఁడను.

రాయి సాలిగ్రామ సాహెబు బహదర్.

ఈ బ్రహ్మజ్ఞాని పశ్చిమోత్తర పరగణాలలో పోస్టుమేష్టరు జనరల్ పనిచేసిన గొప్పగృహస్థుఁడు ఈతఁడు చిన్నప్పటినుండియును వేదాంతమునం దభిరుచి కలవాఁడు. ఈతఁడొకజ్ఞానికడ బ్రహ్మజ్ఞానోపదేశము నంది యాతనికి సదా దాస్యము చేయుచుండెడివాఁడు. ఈతఁడు వ్యాపారపరిత్యాగము చేయుదునని గురువుతోఁ జెప్పినప్పుడెల్ల గురువు వలదని వారించుచుండెడి వాఁడు. ఇందునుగూర్చి మాక్సుమూలరు దొరవారు వ్రాసినవాక్యము నీక్రింద నిచ్చుచున్నాఁడను.

" After some time the pupil wished to retire from the postal service, but the Saint would not allow it. When he was appointed Post Master General of the North-west he fell upon his knees before the Saint

and begged his permission to retire and enter soul and body into the true spiritual life, but the Saint once more refused, saying that the discharge of his official duties would in no way interfere with his spiritual progress. Accordingly he left Agra, and for many years held his new post at Allahabad, as it is said, with great success having introduced many reforms and useful changes in the Postal Department,"

(కొంతకాలమైనతరువాత శిష్యుఁడు (రాయిసాహెబు) తపాలా యుద్యోగమును మానుకొన దలంచెనుగాని గురు వంగీకరింపలేదు. పశ్చిమోత్తర పరగణాలకు పోస్టుమేష్టరు జనరల్ పనియైనప్పుడు మరల నాతఁడు గురువుపాదముల పైఁబడి తానుద్యోగమును మానుకొని పూర్తిగాఁ గాల మునంతను సధ్యాత్మతత్త్వవిచారమునందే గడపుటకు ననుజ్ఞ నిమ్మని వేడుకొనఁగా మరల గురువు తిరస్కరించెను. నీబ్రహ్మజ్ఞానాభివృద్ధికి నీయుద్యోగవ్యాపార మడ్డురాదని గురువు చెప్పెను. ఇందుపై నాతఁడాగ్రా విడచి క్రొత్త యుద్యోగమునకై అలహాబాదునకుఁ జనెను. అచ్చట నుపయోగకరములగు పలుమార్పులను గలిగించి తనయుద్యోగమును మిక్కిలి జయప్రదముగా నొనరించెను.) దీనినిబట్టి మనగురువులు బ్రహ్మజ్ఞానమునకు సంగపరిత్యాగ మవసరము లేదని

యు లౌకికవ్యాపారములు కూడ దీనికి భంగకరములు కావ నియు బోధించుచున్నారనియే తెలుచున్నదిగదా.

గోకులాజీయును గౌరీశంకరుడును,

వీరినిగూర్చి మాక్సుమూలరు దొరవారిట్లు వ్రాయుచు న్నారు:—

"Read the account that has lately been published of two native statesmen, the administrators of two first-class states in Saurastra, Junagadh and Bhavnagar, Gokulaji and Gauri Sankara, and you will see whether the Vedanta is still a moral and a political power in India or not."

(సౌరాష్ట్రమందలి ఒకటవతరగతి సంస్థానములగు జూన ఘాడ్డు, భవనగరములను బరిపాలించెడు గోకులాజీ యొక్క యు గౌరీశంకరుని యొక్కయుం గొప్పగాం బ్రకటింపంబడి న చారిత్రములను జదువుండు. హిందూదేశములో నీతికి ని రాజకీయశక్తికిని వేదాంతము మూలాధారముగా నున్న దను సంగతిని మీరు గ్రహింపంగలరు.)

గోకులాజీ.

ఈతని చారిత్రమునుగూర్చి దొరవారిట్లు వ్రాసిరి:—

"His chief interest in life, in the midst of a most successful political career, was the 'Vedanta.' A little

insight, we are told, into this knowledge turned his heart to bigher objects, promissing him freedom from grief, and blessedness, the highest aim of all. This was the turning point of his inner life when the celebrated Vedanti anchorite, Rama Bava, visited Junagadh. Gokulaji became his pupil. When another anchorite, paramahamsa Sakkidananda, passed through Junagadh on a piligrimage to Girner Gokulaji was regularly intiated in the secrets of the Vedanta. He soon became highly proficient in it, and through the whole course of his life, wheather in power or in disgrace, his belief in the doctrines of the Vedadta supported him, and made him in the opinion of English statesmen, the model of what a native statesman ought to be".

(జయప్రదముగా రాజకీయవ్యాపార నిమగ్నుఁ డగునితనికి తనజీవితములో మిగులప్రియమైనది వేదాంతము. ఒకెంత పరిజ్ఞానమితనికిందుఁగలుగగనేసుఖదుఃఖములనుండి విముక్తిగలిగి యత్యున్నత విషయములఁ దెలిసికొన మనసుపుట్టినది. ఇతని జీవితములో మార్పునకిది మొదటిమెట్టు. వేదాంతులలో సుప్రసిద్ధుఁడగు రామబావాజీ యనువైరాగి జూనాఘాడ్డువచ్చినప్పుడితఁడాతని శిష్యుఁడైనాఁడు. సచ్చిదానందపరమహంస యనుమఱియొక యోగి యచటికి యాత్రకుఁబోవుచు వచ్చినప్పుడు గోకులాజీ యాతనియొద్ద

వేదాంతరహస్యములను విధియుక్తముగా నేర్చికొనెను. పిమ్మటనాతఁడు విశేషజ్ఞుఁడాయెను, తరువాత నతనికి జీవయాత్రనడుపుటలో వేదాంతము అధికారము చెల్లించుట యుండెననుసరె యుపమానమందైననుసరె యమితసాహాయ్యమునొసంగెను. మఱియునింగ్లీషువారి దృష్టిలోఁగూడ నీతఁడు దేశీయపరిజ్ఞాతలలోఁ బరమావధిగా నెంచఁబడుచుండెను)

ఇట్టి యుదాహరణము లనేకములు గలవు. గ్రంథవిస్తరభీతిచే నింతటితో విరమించుచున్నాఁడను. దీనినిబట్టియే బ్రాహ్మసామాజికులు వ్రాసినది తప్పని బుద్ధిమంతులకుఁ దోఁచక పోదని తలంచెదను.

రామకృష్ణ పరమహంసవాక్యములు.

మఱియును రామకృష్ణపరమహంస యేమిచెప్పుచున్నాఁడో గనుండు.

" (381) Those who live in the world and try to find salvation are like soldiers that fight protected by the breast-work of a fort, which the ascetics who renounce the world in search of a God are like soldiers fighting in the open field. To fight from within the fort is safer than to fight in the open field."

(ప్రపంచధర్మమందుండి ముక్తిని సంపాదింపఁగోరువారు కోటలోనుండి యుద్ధముచేయు యోధులవంటివారు. బ్రహ్మ

జ్ఞానమునకై ప్రపంచమును విడుచు యతులు బహిరంగ ముగా యుద్ధరంగమున నిలచి యుద్ధముచేయు యోధులవం టివారు. బహిరంగముగా యుద్ధరంగమున నిలచి యుద్ధ ముచేయుటకంటె కోటలోనుండి యుద్ధముచేయుట క్షేమ కరము.

ఇఁక బ్రహ్మసమాజికులు వ్రాసినది సత్యమెట్లుకాఁగల దు. సాధనచతుష్టయ సంపన్నులకేగాని బ్రహ్మజ్ఞానముగలు గదనియు సాధనచతుష్టయములలో నిహాముత్రఫలభోగవి రాగమొక్కటనియు వేదాంతగ్రంథములు బోధించుటలేదా యందు లేని అట్లుబోధించుచున్న మాటసత్యము. ఇహాముత్ర ఫలభోగవిరాగము కలవారికేగాని బ్రహ్మజ్ఞాన మలవడదనిన మాటయును సత్యము. జ్ఞానులైనవారలు ప్రపంచమునందు నంటియు నంటనియట్లుందురు గానిసంసారనిమగ్నులై యుండ రు. ఇందునుగూర్చి రామకృష్ణపరమహంస యిట్లువ్రాసి యున్నాఁడు.

" (65) The wind carries the smell of the sandal wood as well as that of ordure, but does not mix with either. Similarly a perfect man lives in the world, but does not mix with it"

(వాయువు చందనపరిమళమును మలియొక్క దుర్గంధము నుగూడ వహించును. కాని వీనిలో నేనితోడను గలసిపోదు.

ఆరీతినే జ్ఞాని ప్రపంచమున నివసించియు నందు నిమగ్నుఁడు కాఁడు.)

ఈరీతి వైరాగ్యమును ఘనమతము లన్నియు బోధించు చునేయున్నవి. ప్రతిమతమునందును వట్టిమాటల మాటలు గాక జ్ఞానమును సంపాదించినవారెల్లరును కేవలలౌకికవ్యాపారనిమగ్నులుగాక ప్రపంచమునందుంటియు నంటనియట్లే యున్నారు. ఎవరిమాటయో మనకేల బ్రాహ్మసామాజికుల లో జ్ఞానులనిపించుకొనినవారీయవస్థకేవచ్చిరి. ఇందుకుదాహరణములఁ దీసికొందము.

మహర్షి దేవేంద్రనాథ ఠాకురు.

బ్రాహ్మసామాజికులలో మహర్షి దేవేంద్రనాథటాకురు చాలగొప్పవాఁడని యందఱును నంగీకరింతురనుటకు సందియములేదు. ఇతఁడు మూలపురుషుఁడని కూడఁజెప్పవచ్చును. ఈతనినిగూర్చి ప్రతాపచంద్రముజుందారుగారిచే "ఇండియన్ 'మెస్సెంజరు' లో 'The Patriarch of the Brahma Samaj" "బ్రహ్మసమాజప్రధానజనకుఁడు" అనుశీర్షికక్రిందనిట్లు వ్రాయఁబడియున్నది.

"His experience is very great and manifold, his culture is of very high order, his services to the Brahmo Samaj are unrivalled in their way. Ram Mohuna Roy founded the Brahmo Samaj in 1831, and died only two years afterwards in England. Maharshi Devendra Nath

then a very young man and master of great wealth took up and safe gaurded the Samaj as no one did, gave it a creed, gave it an organisation, a form of worship, an imposing local habitation, a printing press which issued a vernacular journal of great influence.

దీనినిబట్టి దేవేంద్రనాధుఁడే బ్రహ్మసమాజమునకు ముఖ్యజనకుఁడని బోధపడఁగలదు. ఇఁక నీబ్రాహ్మసామాజిక మహర్షి తనచారిత్రమునుతాను జెప్పికొనిన మాటలఁ దీసికొందము.

" Since you came here three months ago, my communication with the external world has been much diminished. I see things much less and hear much fewer words. But that is no loss to me. As my dealings with the external worlds are decreasing, my Yoga with the internal world is rapidly increasing. No effort on my part is now required for communion. I sit by myself and onjoy this company."

(మీరు మూఁడుమాసములక్రిందనన్ను జూచినప్పటినుండియు నేను బాహ్యప్రపంచముతో సంబంధమును జాల తగ్గించుకొనినాను. నేనిప్పుడు చూచు విషయములును వినుమాటలును జాల తక్కువకాని యిదినాకొక నష్టముకాదు. బాహ్యప్రపంచముతో నాసంబంధము తగ్గినకొలఁది నాభ్యంతర ప్రపంచములో నతిశీఘ్రముగా నాయోగము వృద్ధినందుచున్నది. నేనిప్పుడైక్యానుసంధానమునకై యింతగాఁ బ్రయ

త్నము చేయనక్కఱలేదు. నేనేకాంతముగాఁ గూర్చుండి యీకూటము (సమాధి) ననుభవించుచున్నాను.)

ఇది యతిత్వముకాదా ? ఇంతకంటె వైరాగ్యము హెచ్చుగానుండఁగలదా ? ప్రపంచమును విడిచిపెట్టిన తరువాత తనకు నైక్యానుసంధానమున కెక్కువ యవకాశము కలిగినదని యీమహర్షి చెప్పుచున్నాఁడే. ఇట్లుండ బ్రహ్మసమాజము సంసారమే భగవద్యోగసాధనమని బోధించుచున్నదనుట కల్లగాదా ?

ఇంకను నీబ్రహ్మసమాజమహర్షి యిట్లు చెప్పినాఁడు:—

"Now I have become quite useless to the world, I have now very little to connect me with the world.

(ఇప్పుడు నేను బ్రపంచమునకు నిరుపయోగినైనాను. ఇప్పుడు నాకుఁ బ్రపంచముతోఁగల సంబంధమత్యల్పము)

ఇట్టి పలుకులు పలికినవాఁడు యతిగాక సంసారియా? ఇఁక బ్రహ్మసమాజము సంసారమే మోక్షసాధనమని తెలుపుచున్నదనుట యెట్లు? మఱియు నీ బ్రాహ్మసామాజిక యతి యిట్లు చెప్పియున్నాఁడు.

" I am living the life of a recluse " (నేను యతినైయున్నాను) ఇట్టి బ్రహ్మసమాజము సంసారము విడువనక్కఱలేదని చెప్పునది ? అట్లనుట పెద్దవింత కాదా !

ఈఠాకురుగారిచరిత్రము పవాదీబాబాచరిత్రవంటిది.

## కేశవచంద్రసేనుఁడు.

ఈతఁడుగూడ సంసారమందుండినను గుమ్మరపురుగు వాటముగా నంటియునంటని యట్టుండి యతిలక్షణములు కలవాఁడై యే కాలముగడపినాఁడు. ఈతనిగూర్చి మాక్సుమూలరుదొరవారిట్లు వ్రాయించియున్నారు.

"The life of Keshub Chunder Sen also, though he was a married man and travelled much and moved in the world, was a life of extreme self-denial, as much as that of any Paramahamsa."

(కేశవచంద్రసేనుఁడు గృహస్థుఁడై యుండి బహుసంచారముచేసి ప్రపంచములోనివాఁడుగా మసలినను అతని చారిత్రము పరమహంసలవలె వైరాగ్యోపేతమైనదియే) ఈతని చారిత్రము గోకులాజీచారిత్రమువంటిది. తుదకీతఁడు పరమహంసశిష్యుఁడైనాఁడు. కావున సాధనచతుష్టయసంపన్నుఁడేగాని బ్రహ్మజ్ఞానమున కర్హుఁడుగాఁడని బ్రాహ్మసామాజికులగు దేవేంద్రనాథాదుల చారిత్రములవలనఁగూడఁ దెలియవచ్చుచునే యున్నదిగాని యిప్పటి సాధారణ బ్రాహ్మసామాజికులు తలఁచినట్లుగా సంసారలోలురకు లభ్యమగునని తెలియవచ్చుటలేదు.

సాధనచతుష్టయ సంపన్నుఁడు గృహస్థుఁడైనను బ్రహ్మజ్ఞానమున కర్హుఁడని శంకరాది హిందువులెల్లరును ద

లంబియే యుండిరి. శ్రీశంకరవిజయావతారికలో నిట్లువ్రాయఁబడియున్నది:—

"ప్రాభాకరాదిశిష్యాణాం జగద్గురుకృతతత్త్వోపదేశేన సాధన చతుష్టయసంపన్నానాం గృహస్థానామపి బ్రహ్మవిద్యాధికారోఽవరీవర్త్తత ఇతి విశదీకృతః"

(ప్రాభాకరాదిశిష్యులకు జగద్గురువులు తత్త్వోపదేశము చేసియుండుటచేత సాధనచతుష్టయసంపన్నులగుచో గృహస్థులకుఁగూడ బ్రహ్మవిద్యాధికారము కలదని విశదమగుచున్నది.)

కావుననిప్పటి బ్రాహ్మసామాజికులు హిందూమతము బ్రహ్మజ్ఞానమును యతులకుమాత్రమే విధించుచున్నదనియుఁ దమ బ్రహ్మసమాజమతము సంసారులకు బోధించుచున్నదనియు వ్రాసినదంతయుఁతప్పు. వారిమతగురువుల బోధవారికి బోధకాలేదు. కనుకనే యీక్రిందివాక్యములను వ్రాసి యున్నారు.

'The Bramho Samaj claims that the highest knowledge of God is not only attainable in society, but that our homes and societies are the only places where that knowledge of God can be realised in all its depth and sublimity, that there is not a more sacred sanctuary for communion with God than our common place daily life."

(బ్రహ్మసమాజము సంసారమే యత్యున్నతమగు బ్రహ్మజ్ఞానమును గలిగించుననియు బ్రహ్మజ్ఞానముయొక్క ఘనతయును లోతును గ్రహించుటకుఁ దగుతావులు మనగృహములును మనసంసారములును మాత్రమే యైయున్నవనియును మన సాంసారిక జీవికకంటె భగవంతునితో నైక్యానుసంధానమును గలిగించుపవిత్ర దేవాలయము మఱియొకటి లేదనియు బోధించుచున్నది) యని సాధారణ బ్రహ్మసమాజికులు వ్రాయించియున్నారు. ఇదియసత్యమని వారిమతోద్ధారకులగు మహర్షి దేవేంద్రనాథఠాకురువారే సెలవిచ్చియున్నారుగదా. ఆవాక్యముల మరల నిచట నిచ్చుచున్నాఁడను:—

"As my dealings with the external world are decreasing my yoga with the internal world is rapidly increasing. No effort on my part is now required for communion."

కాన దేవేంద్రనాథ మహర్షి యైక్యానుసంధానమునకు (for communion) సంగపరిత్యాగము మంచిదని చెప్పియుండగానీసాధారణ బ్రాహ్మసామాజికులు ఈషణత్రయమునకును మూలమగు సంసారమే (There is not a more sacred sanctuary for communion with God than our common place daily life) ప్రధానమని విరుద్ధముగాఁ జెప్పియున్నారు. ఇదితమ మతోద్ధారకుల యనుభవమునకును బోధకునుగూడ విరుద్ధముకదా.

బహ్మజ్ఞానమునకు సంసారుల గృహములుమాత్రమే (Homes and societies are *The only places* where that knowledge of God can be realised in all its depth and sublimity) ప్రధానస్థలములని చెప్పుట లోకవిరుద్ధముకాదా! హిందూ మతోద్ధారకులగు శంకర రామానుజ మధ్వాదులు సంసారులు కారు. బౌద్ధమతస్థాపకుఁడగు బుద్ధుఁడు సంసారికాఁడు. విశేషించి బ్రహ్మజ్ఞానమునకై సంసారపరిత్యాగము చేసినవాఁడు. క్రీస్తుమతకర్తయగు క్రీస్తుసంసారికాఁడు. మహమ్మదీయమత మూలపురుషుడగు మహమ్మదు సంసారికాఁడు. జైనమతోద్ధారకుఁడగు జినుఁడుచైతన్యమతోద్ధారకుడగు చైతన్యుఁడు మున్నగువారు సంసారులుకారు. ఆర్యసామాజోద్ధారకుఁడగు దయానంద సరస్వతీస్వామి సంసారికాఁడు, ఇంతయేల వీరిబ్రహ్మసమాజమునకు నుద్ధారకుడగు మహర్షి సంసారికాఁడు. పైఁగా సంగ పరిత్యాగము బ్రహ్మజ్ఞానమునకు మూలమని చెప్పి యట్లు చేసిన వాఁడు. పెక్కులేల నీరీతిగా లోకమునంగల సర్వమతోద్ధారకులును, బ్రహ్మసమాజముతోఁగూడ, బ్రహ్మజ్ఞానమునకు సంగపరిత్యాగము ప్రధానమని చెప్పుచుండఁగా నీసాధారణ బ్రహ్మసమాజికులు సంసారమాత్రమే బ్రహ్మజ్ఞానమును గలిగించునని వాదింపఁబూనుట వింతలలోఁ బెద్దవింతయని బాలురు సహితము గ్రహింపవచ్చునుగదా. వీరు చెప్పునదియే నిజముగు నెడలఁ బైనఁజెప్పఁబడిన పెద్దలందరును దేవేంద్రనాథుఁడు

మొదలు శంకరునివఱకును బ్రహ్మజ్ఞానశూన్యులనియే చెప్పవలసివచ్చును. ఇది పెద్దవిశేషముకాదా? ఇదియే యీబ్రహ్మసమాజమునందున్న గొప్పవిశేషము! హిందూమతము సంసారియు సాధనచతుష్టయ సంపన్నుఁడైన బ్రహ్మజ్ఞానమును సంపాదించుకొనవచ్చునని చెప్పుచున్నది. ఈబ్రహ్మసమాజమన్ననో సంసారిమాత్రమే బ్రహ్మజ్ఞానమును సంపాదింపఁగలడని చెప్పుచున్నది. బ్రహ్మజ్ఞానమునకు సంసారము మాత్రమే సాధనమైనచో నాపరబ్రహ్మము భార్యయును ఆకైలాసము కడుపును గావలసివచ్చును.

వీరు సంసారమే బ్రహ్మజ్ఞానమూలమనుటకుఁ గారణము లేకపోలేదు. ఈసాధారణ బ్రహ్మసమాజమునందు బ్రహ్మమునుగూర్చి లోతైన యూహలు లేవని సీతానాథతత్త్వభూషణులవారే యిట్లు వ్రాయించియున్నారు.

"The old dualism of God and the world, and God and men as a distinct realities, the dualism on which the old form of Brahmoism insisted in various shapes, is in a manner dead and has given place to a doctrine of unity in difference. I speak indeed of the more thoughtful among the members of the Samaj, those who have the power of understanding these matters and of dealing with them and not of the unreflective mass or of those who, though educated in an outward sense, take no living interest in religious

and philosophical questions and no part in theological discussions. In so far as there is a theological system in the samaj and I admit that for a considerable percentage of members there is no such system. I think the prevailing system is what I have already characterised as Argumentative theism with a distinct tendency to Monism."

దీనినిబట్టి నిక్కమైన బ్రహ్మజ్ఞానశూన్యులై యాధ్యాత్మ విషయములయందు రుచిలేక వట్టిసాంఘికమతము కలవారలు బ్రహ్మసమాజములోఁ బలువురు కలరని బోధపడుచున్నది. ఇట్టివారికి సంసారమేసమస్తమునగుట వింతకాదు.
ఈరీతిగా బ్రహ్మసమాజము నందుఁగల క్రొత్తదేదియు విశేషముకాదు. ఇందుఁగల విశేషమేదియుఁ గ్రొత్తదికాదు.

## మొదటి బ్రాహ్మ వివాహము.

ఈశకములోఁ గ్రొత్తగాఁ గొన్ని సంవత్సరములక్రింద బ్రాహ్మ్యమతమను క్రీస్తుమతవికారమొక్కటి బయలువెడలినదని యార్యమతబోధిని తెలిపియేయున్నదికదా.

"The Hindu reformation inaugurated by Ramamohan Roy was the first reformation due to Christian influence, and to the diffussion of European ideas through English education."

అని మోనియరు విలియమ్సుదొరవారు వ్రాసినట్లుగాఁ బాశ్చాత్యుల యాచారముల నవలంబించిన దీనవమతము.

### బ్రాహ్మ్య వివాహశాసనము.

ఈయభినవమతస్థులు ఇంగ్లీషు దొరతనమువారిని బ్రార్థించి యొక వివాహ శాసనమును బుట్టించుకొనిరి. ఈశాసనము 1872 క్రీస్తుశకసంవత్సరమున మార్చి 22 తేదీని నిర్మాణముచేయఁబడినది. ఇప్పటి బ్రాహ్మలు తాము హిందువులమేయని చెప్పుకొనఁ బ్రయత్నించుచుండినను, ఈవివాహశాసనము వీరు హిందువులుకారని రూఢిచేయుచున్నది. ఏమన, నీశాసనమిట్లు ప్రారంభింపఁబడియున్నది.

"Whereas it is expedient to provide a form of marriage for persons who do not profess the Christian, Jewish, *Hindu*, Mahammadan, Parse, Bhudhist, Sikh, or Jain religion, and to legalize certain marriage the validity of which is doubtful, it is here by enacted" &c.

(క్రైస్తవులుగాని, యూదులుగాని, హిందువులుగాని, మహమ్మదీయులుగాని, పార్సీలుగాని, బౌద్ధులుగాని, సిక్కులు

గాని, జైనులుగాని కానివారల వివాహములు సంశయాస్పదములుగాక శాస్త్రీయములగుటకై యీశాసనము పుట్టింపఁబడినది.)

ఈశాసనముయొక్క ప్రారంభవాక్యములే యీబ్రాహ్మసామాజికులు హిందువులుకారని తెలుపుచున్నవికదా.

ఈశాసనముతెచ్చిపెట్టిన క్రొత్తయాచారము.

ఈశాసనము మన యీకర్మభూమియం దెన్నఁడునులేని క్రొత్తయాచారమును వివాహ విషయములోఁ దెచ్చిపెట్టినది. ఇందునుగూర్చి మోనియరు విలియమ్సు దొరవారుకూడ నిట్లువ్రాసియున్నారు.

"The Act, in fact, introduced for the first time the institution of civil marriage into Hindu society. It sanctioned matremonial union without any necessary religious ceremonial."

(ఈశాసనము, వాస్తవముచే, హిందూసంఘములోనికి నూతనముగా లౌకికవివాహమును దెచ్చిపెట్టినది. ఏవిధమగు మతసంస్కారమును నక్కఱలేకయే వివాహానుబంధము నీశాసనము స్థాపించుచున్నది.)

మనదేశమునం దెన్నఁడును నీవఱకును ఇట్టి కేవల లౌకిక వివాహములు లేవు. ఈ బ్రాహ్మలే క్రొత్తగా దీనిని దెచ్చిపెట్టిరి. ఈ శాసనమును బుట్టించిన వారు సాధారణ బ్రహ్మసమాజమునకు మూలపురుషులగు కేశవచంద్రసే

ములవారు. ఈశాసనము పుట్టఁగూడదని హిందువులును బ్రాహ్మసామాజికులలో నితరశాఖలవారును గూడ వాదించిరి. ఈశాసనము నధిక్షేపించుటకు రెండుకారణములు గలవు. (1) చిరకాలమునుండి పవిత్రమైన మతసంస్కారముగానున్న వివాహసంస్కారమును కేవల లౌకికమైన యొడంబడికగా మార్చివేయుట (2) పరమతస్థులగు నింగ్లీషు దొరతనముచే హిందువుల యాచారములందు మార్పును బెట్టించుట ఈరెంటిని బ్రాహ్మలు పలువురధిక్షేపించిరి. ఇంకను అధిక్షేపించుచున్నారు.

"It was violently opposed not only by the crthodox Brakmans but by the more conservative Theists."

అని మోనియరు విలియమ్సు దొరవారు వ్రాసిన దానిని బట్టి పూర్వాచార పరాయణు లయిన బ్రాహ్మలు కూడ నీశాసనము నధిక్షేపించిరని తెలియ వచ్చు చున్నది కదా. 1906 సం॥లో మతాంతరులగు (పార్సి) డి॥ ఇ॥ వాచాగారు కీర్తిశేషులగు టిలాంగుగారిని గూర్చిమెచ్చుకొనుచు సాంఘికాచారములలో శాసనములను బుట్టించుటను గూర్చి యిట్లుముచ్చటించిరి.

"Hence he had no sympathy with the social quack who were so eager to have certain questions of Hindus social life settled all in a trice by legislation."

ఏమైన నేమి హిందూసంఘమున కంతకును గూడ విరుద్ధముగాఁ గాన్పించు నీలౌకిక వివాహశాసనము నొకదానిని మనబ్రాహ్మలు 1872 సం॥ నఁ బుట్టించుకొనిరి. ఈశాసనమునకు 1872 సం॥ పు 3 వ శాసనమని పేరు.

ఈవివాహముల "రిజిష్టరు" చేయుటకై "రిజిష్ట్రారు" ఒకడు దొరతనమువారిచే నియమింపఁబడును. వాని పేరు "గెజెటీ" లోఁ బ్రచురింపఁబడును. అతఁడు బ్రాహ్మల వివాహములను "రిజిష్టరు" చేయుచుండును.

ఈలౌకిక శాసనము పుట్టినను బ్రాహ్మసామాజికులందఱును నీశాసనప్రకారముగా వివాహముల జేసి కొనుటలేదు. ఇందునుగూర్చి మోనియరు విలియమ్సుదొరవారిట్లు వ్రాసియున్నారు.

"Singularly enough too, even to this day, some Hindu Theists continue to prefer being married according to Brahmic rites, without availing themselves of the Act. There appers to be a dislike to the Registrar, as if he were required to take the place of the minister of religion whereas he simply witnesses the contract between the bride and bridegroom and listen to the words by which they bind themselves to matrimonial union, some theists also object to the categorical repudiation of the Hindu religion which must precede the performance of the civil marriage

**considering that because they are Brahmas they are not therefore un-Hinduized.**

(విశేషించి కొందఱు బ్రాహ్మ్యులిప్పటికిని ఈశాసనము నువాడుకొనక బ్రాహ్మ్మధర్మ ప్రకారమే వివాహముల నొనరించుకొనుచున్నారు. 'రిజిష్ట్రారు' చేయువలసినపని వధూవరుల ఒడంబడికను గనిపెట్టుచు వారు వివాహానుబంధమును గూర్చి చెప్పుకొనుమాటల వినుటమాత్రమే యైనను తమవుకోహితుని స్థానమును యీరిజిష్ట్రారుపుచ్చుకొను చున్నట్లుగా నీతనితఱుందనిష్టము పుట్టుచున్నది. మఱికొందఱు బ్రాహ్మ్యులు తాము బ్రాహ్మ్యులైనంతన హిందువులు కాకుండ లేదని యెంచిహిందూమతధర్మమును బోనాడుటకిష్టపడకున్నారు. ఈశాసనప్రకారముగా వివాహములు చేయునెడ హిందూమతసంబంధము పూర్తిగాఁబోయి కేవలలౌకిక వివాహము మాత్రమగుచున్నది. ఇది వారికిష్టములేదు.)

దీనినిబట్టి యీశాసనము హిందూమతాచార విరుద్ధముగామాత్రమే కాక యదివఱకున్న బ్రాహ్మమతాచారవిరుద్ధముగా కేవలలౌకిక వివాహమైయున్నదనియు నీశాసనప్రకారముగా వివాహముచేసినయెడ హిందూమతముతో నింతయు సంబంధముండదనియుఁ దేలుచున్నది. ఇచటి బ్రాహ్మ్యులు వివాహము మతవిషయమైన పవిత్రకార్యమని (Sacrament) యుపన్యాసపీఠములందు నిలచినప్పుడు చెప్పుదురుగాని వీరి

శాసనము దొరవారు చెప్పినట్లుగాఁ కేవలలౌకికవ్యాపార మాత్రమగుచున్నది.

ఈశాసనానుసారముగా బ్రాహ్మ్యవివాహముల రిజిష్టరు చేయుటకై యీసంవత్సరమే రావుబహద్దరు కం. వీరేశలింగము పంతులవారు "రిజిష్ట్రారు" గాదొరతనము వారి "ఫోర్టు సెంటుజార్జిగజిటీ" లో బ్రచురింపఁబడిరి. ఇట్లు "రిజిష్ట్రారు" గా నియమింపఁబడిన తరువాత నీయేఁడు అక్టోబరు 18 వ తేది ఆదివారమునాఁడొక బ్రాహ్మ్యవివాహము కూడ వీరిచేరిజిష్టరు చేయఁబడినది. ఈవివాహము రాజమహేంద్రవరమున శ్రీపంతులవారియింటనే జరిగినది.

వధువు హితకారిణీసమాజమను పేరుగల రాజమహేంద్ర పురస్థ వితంతు శరణాలయమునందలి యొకవితంతుబాలిక, వరుఁడు రావుబహదరు వీరేశలింగముపంతులవారి పోష్యవర్గములోఁజేరిన పి॥ వెంకటసుబ్బారావను బాలుఁడు.

మోనియరువిలియమ్సుదొరవారు చెప్పినట్లుగా రిజిష్ట్రారు పని కేవలలౌకిక సాక్షిగా నుండుటయేకాని పురోహితుడుగానుండుట కాకుండినను ఇట శ్రీపంతులవారు పురోహితత్వమును గూడ సాగించిరట.

"Mr Veeresalingam himself officiated as Minister." అని ఇండియను మెస్సెంజరులో వ్రాయఁబడియున్నది.

హిందూవివాహాచారము అర్థశూన్యమైన క్రియలతోఁగూడినదనియు నయ్యది విగ్రహారాధకమనియు నిరసించి వీరుబ్రా

త్తగా యుక్తియుక్తముగాఁ గల్పించుకొంటిమని చెప్ప వీరి యాచారములుకూడఁ దుదకు హిందువుల యాచారమునే స ర్వవిధములఁ బోలియున్నవి. వీరివివాహమును శాసనప్రకా రముగా లౌకికతంతుగా నడపక హిందూమత ప్రకారము గా వేదమంత్ర యుతముగా వైదికాచారములతోడనే కొన సాగించిరి.

హిందూవివాహములందుఁ బ్రిధానతంత్రములు నాలుగు. అయ్యవి కన్యాదానము, మంగళ సూత్ర ధారణము, పాణి గ్రహణము, సాప్తపదియునై యున్నవి. ఈనాల్గుతంత్రములు నుకూడ యథావిధిగా నీవివాహమున జరుపఁబడినవి.

### 1 కన్యాదానము.

శాసనానుసారముగా జూచిన వట్టిరిజిష్ట్రారుగా నుండవ లసిన వీరేశలింగము పంతులవారలిట కన్యాదాతలు కూడ నై యుండిరి. ఇందునుగూర్చి ఇండియను మెస్సెంజరిట్లు వ్రా యుచున్నది.

"The Minister said to the bridegroom. This girl adorned with virtues and decked healthy and amiable, O learned youth, desiring the welfare you both, I persent to you.,,

దీనినిబట్టి హిందూవివాహములందు కన్యాదాత దానము నిచ్చుచు శ్లో॥ కన్యాంసాలంకృతాంసాధ్వీం। సుశీలాయను

ధీమతే । ప్రియతోయంప్రియచ్ఛామిధర్మకామార్థసిద్ధయే॥'
అని చదువుశ్లోకమునే వీరనుజదివి కన్యను వరునకిచ్చిరని స్ప
ష్ట మగుచున్నది. పైనమన్న "This girl adorned ect." అను
వాక్యములీశ్లోకార్థమునే యిచ్చుచున్నవి. వస్త్రాదికమును దా
నముచేసినట్లుగా కన్యనుగూడ దానముచేయుట యాయని
యు కన్య వరునిబొందుటకుఁ దనకుఁదానే స్వతంత్రురాలని
యుఁ జెప్ప వీరు హిందువులవలెనే కన్యాదానము నెట్లుచేసి
రో తెలియకున్నది. ఇదిదానము కానియెడల సాలంకృత
యైన యీకన్యను నేను నీకిచ్చుచున్నానని వీరెట్లుచెప్పిరో తెలి
యకున్నది. శాసనానుసారముగా వీరిపనియేదియన వధూ
వరులన్యోన్యమర్పించు కొనుచుండఁగాఁ దామునాక్షిగా నుం
డుట.

(Whereas he simply witnesses the contract between the bride and bridegroom and listens to the words by which they bind themselves to matrimonial union)

తమమతానుసారముగా వధువు స్వతంత్రురాలై తన
కుదానే వరున కర్పించు కొనవలెనుగదా! యిచట నీతఁడు
నేనిచ్చు చున్నాననుటలో సారస్యమేమున్నది? హిందువుల
లో స్త్రీస్వతంత్రురాలు కాదు. కాన కన్యాదాతలు జనకా
దులగుచున్నారు. ఇటవీరికి కన్యాదానము చేయుట కధికార
మెక్కడిది. ఈపిల్లను దాము పెంచి యుండుటచే నిందొక
వేళ ప్రత్యేకముగా దమకు సత్వముండినదనిన ననవచ్చును.

ఏబ్రాహ్మ్యా వివాహ మయినను వీరీమంత్రమును జదువుదురా? అదిపాసంగ సేరదుకదా? కానహిందువులయాచారమునే వీరంథ ప్రాయముగా ననుస రించిరని తెలు చున్నది. ఇదియే కాబోలు వీరు చేసిన ఘన సంస్కారము ! పోలు! బోలు!!

### పాణిగ్రహణము.

ఇందును గూర్చి ఇండియను మెస్సెంజ రిట్లు చెప్పు చున్నది.

"The bridegroom then touching the brides right hand said " Love gave to love, love is the giver, love the receiver with love I accept you, I accept you for the accomplishment of virtue and the acheivement of happiness. I shall not leave you."

ఇదియును వైదిక వివాహము ననుసరించియే యున్నది. వరుడువధువు కుడిచేయి పట్టుకొనెనట? కుడిచేయి యేల పట్టుకొనవలెను? యెడమచెయ్యి యేల పట్టుకొన రాదు? హిందువులకు వారి సూత్రకారులు కుడిచేయి పట్టుకొన వలెనని విధించియున్నారు "సూ॥ అథాస్యై దక్షిణేన నీచా హస్తేన దక్షిణ ముత్తానగ్ం హస్తంగృహ్ణీయాత్" అనిసూత్రము. దీనిని బట్టి యీబ్రాహ్మ్యలును హిందూ సూత్రకారుల పద్ధతినే యనుస రించిరని తెలియవచ్చుచున్నది. అనఁగా సరిగాహిం

దూవివాహ ధర్మమునను సరించిరని తెలుచున్నది. మఱియు ను హిందువులు పాణిగ్రహణ సమయమునఁ జదువు మంత్రములనేజదివిరి. అవియేవియన:—"కామఃకామాయ కా మో దాతా కామః ప్రతిగ్రహీతా కామగ్ం సముద్రమావిశకా మేనత్వాప్రతిగృహ్ణామి" Love gave to love &c. వాక్యములీమంత్రార్థమునే యిచ్చుచున్నవి. దీనినిబట్టి వీరుదక్షిణ హస్తముతీసి కుడిచేయిపెట్టువారేకాని వేఱుకాదని తోచుచున్నది.

—:మంగళసూత్రధారణము:—

ఇందునుగూర్చి ఇండియను మెస్సెంజరు పత్రిక యిట్లు చెప్పుచున్నది;—

" The bridegrom tied the *Mangalasutram* a golden coin with the letters of *Brahma Kripahi Kevalam* to the bride's neck saying ' this auspicious string the symbol of my love. I tie to your neck, O prosperous one walk the path of virtue with me.'

దీనినిబట్టి వరుఁడు మంగళసూత్రమును వధువు మెడలో "శ్లో॥ మాంగళ్య తంతునానేనమమజీవన హేతునా। కంఠెబధ్నామిసుభగేత్వం జీవశరదాంశతమ్" అని హిందువులు చదువు శ్లోకమునేచదివి కట్టినాఁడని తెలియువచ్చుచున్నది. This auspic^Ous string etc" వాక్యములీశ్లోకభావమునే యిచ్చుచున్నవి.

ఈ దినములలో నవనాగరిక ఫక్కికి బంగారు బిళ్ళలను ముంజేతులకుఁ గట్టుకొనుట వాడుకయై యున్నది. ఆరీతిగా జేతికైనఁ గట్టింపక వీరీబంగారు నాణెమును సూత్ర బద్ధము చేసి మెడలోగట్టించుటకుఁ గారణమేమి? హిందువుల యాచారము మెడలోఁ గట్టుటగాన వీరును నటులాచరించిరి.

హిందువులందీ యాచారము కలుగుటకుఁ గారణ మేమన హిందూమతప్రకారముగా స్త్రీకివివాహ ముపనయనము గానున్నది. "స్త్రీణాముపనయస్థానేవివాహంమనురబ్రవీత్" అని వ్యాఘ్రపాదుఁడు చెప్పియున్నాఁడు.

"Marriage is to them the substitute for regeneration"

అనిమోనియరు విలియమ్సుదొరవారు వ్రాసియున్నారు.

స్త్రీకి వివాహమే యుపనయనము గాన వటువునకువలెనే వధువునకును వివాహకాలమున మౌంజీబంధనము నడుమునఁ జేసి యజ్ఞోపవీతస్థానీయముగా మెడలో మంగళసూత్రమును వేయుదురు. తెలిసినవారీమంగళసూత్రమును నవతంతువులతోఁ గూర్తురు. వటువున కుపనయకాలమున నవతంతుధారణము చేయుటవంటిదే వధువునకుఁ బరిణయకాలమున వేయు నవతంతుయుత మంగళసూత్రము. సన్న్యాసి యుపవీతమును విసర్జించినట్లె విధవసూత్రమువిసర్జించును. స్త్రీకి విధవాత్వము సన్న్యాసము. ఇఁకఁ బురుషుల మెడలందుండు

యజ్ఞోపవీతములు విగ్రహారాధకములని నిందించి వానిని దీసి వేయుచున్న యీ బ్రాహ్మలు స్త్రీలమెడలలో యజ్ఞోపవీత స్థానీయమగు మంగళసూత్రమును గట్టించుట కేమికతమో తెలియరాకున్నది. పురుషుని మెడలోని సూత్రము విగ్రహారాధకమైనచో స్త్రీమెడలోని సూత్రముమాత్ర మెట్లు విగ్రహారాధకముగాదో బోధపడుటలేదు. పురుషుని మెడ సూత్రము లేకుండ నెట్లుండగూడదో స్త్రీమెడయును సూత్రము లేకుండ నట్లుండఁగూడదు. ఇది హిందువులకుఁ బవిత్రసూత్రము. అట్లనే బ్రాహ్మలకును నిది (స్త్రీలపట్టమాత్రము) పవిత్రసూత్రమును బ్రతిమయయును నైయున్నదఁట! వీరును " This auspicious string." అని చెప్పుచున్నారు. ఇది యంధప్రాయముగా హిందువుల యాచారము ననుసరించుటకాదా?

## బంగారు పుస్తెను గట్టుట.

హిందువులు మంగళసూత్రమునందొక బంగారుపుస్తెను దగిలింతురు. అదిచూచి వీరును నొకపుస్తె నీసూత్రమునఁ దగిలించిరి. హిందువులు బంగారుపుస్తెను సూత్రమునఁ దగిలించుటకొక సాంప్రదాయముకలదు. పూర్వకాలమునందొ పాలయును చిన్నది రోగపీడితురాలై వివాహముకాక భక్తితో నింద్రునారాధింపఁగా నాతఁడు కరుణించి యరుగచ్ఛిద్రమందు సువర్ణమునుంచి దానిగుండ మంత్రోదకము నామెతలపైఁ జల్లి యాసువర్ణమును ధరింపఁజేసి యామెను సూ

ర్యవర్చస్సుతోఁగూడి యారోగ్యముగలదై యుండునట్లు చే
సెనఁట. అందుపై నాపె వివాహయోగ్యురాలయినది. కావున
నిప్పుడుగూడ భూసురేంద్రులు యుగచ్ఛిద్రమునందు సువ
ర్ణమునుంచి మంత్రోదకమును వధువుతలపైఁ జల్లి యారో
గ్యము కలుగవలెనని దీవింతురు. దీనివలన వధువునందేమైన
రుగ్మతలున్నఁబోవునని వారినమ్మకము " ఖేనసః ఖేరథః ఖేయు
గస్యశచీపతే- అపాలామింద్రతిః పూత్వ్యకరత్సూర్యవర్చ
సం " అనుమంత్రముచే సువర్ణమును(పుస్తెను) మంత్రిం
చియామంత్రోదకమును వధువుపైఁజల్లి వధువుమెడలోఁ ద
గిలింతురు. మంత్రపూతమైన బంగారుపుస్తెను దేహమునఁ
దాల్చిన నారోగ్యప్రదమని హిందువులతలంపు కావున వారు
బంగారుపుస్తెను గట్టించుచున్నారు. ఈబ్రాహ్మలుమంత్ర
ముల నమ్మువారుగారుకదా. బంగారును దాల్చుట యారో
గ్యప్రదమని తలంచువారుకారు గదా? ఇఁక వీరుకూడ హిం
దువులవలెనేబంగారుపుస్తె (Gold coin) వధువుమెడలోఁ గ
ట్టించిరననిందేమియర్థముండఁగలదు. ఇది యంధప్రాయము
గాఁ బూర్వాచారము ననుసరించుట కాదా? ఆపుస్తెపై
'బ్రహ్మకృపాహికేవల' మ్మని చెక్కించిరఁట. ఇదియొక క్రొ
త్తవిశేషము. ఈవిధముగా వీరు పూర్వాచారమునకు వన్నె
పెట్టినందులకు సంతోషముగానేయున్నది. కాని దానిభా
వమేమో కొంచెమువ్యక్తపఱచిన బాగుగనుండును. ఈబం

ధము బ్రహ్మకృపవలన గలిగినది గాని కేవలమానుష యత్నము గాదని సూచించుటకాబోలును. అట్లయిన సమంజసమేకదా. హిందువుల తలంపును వివాహబంధము దైవాయత్తమనియేకదా.

సప్తపది.

హిందువుల వివాహము లందువలెనే యిందును సప్తపది కూడఁ గలదఁట! స్మృతులన్నియు వివాహమునకు సప్తపది ముఖ్యమని చెప్పుచున్నవి. ఇట్టి ప్రధాన కర్మమును హిందువులవలెనే యీబ్రాహ్మలుఁకూడ నాచరించిరంట! ఇందునుగూర్చి ఇండియను మెస్సెంజరిట్లు చెప్పుచున్నది.

"The Minister then performed the *Saptopada* and explained the meaning to the audience. The bridegroom holding the hand of the bride marched seven steps saying "my desire for God, my desire for sacrifice, my desire for fame, my desire for virtue," the bride "my desire for prosperity, my desire for issue, my desire for wealth."

దీనినిబట్టి వేదమంత్రయుతముగా సప్తపదియును యీబ్రాహ్మవివాహములో జరుపఁబడినట్లు తెలియ వచ్చుచున్నది. సప్తపదినిగూర్చి ముందు విరివిగా వ్రాయఁబోవుచున్నాను. కాన నిందు నీవిషయమై యింతటితోఁ గట్టిపెట్టుచు

న్నాను. శ్రీవీరేశలింగం పంతులవారేమో సప్తపదియర్థ మును సభవారికి బోధించిరఁట, ఆచేసినబోధ యేదో యె చటను బ్రకటింపఁబడినట్లు కానరాదు. అది యందఱును వి నఁదగిన యంశము గానముండైన దానిని బ్రకటింతురని న మ్మెదను.

ఈ విధముఁగా బ్రధానాంశములలో నీబ్రాహ్మవివా హము హిందూవివాహమును బోలియున్నదని తెలియవచ్చు చున్నదిగదా. ఇంతేయేగాక లౌకికాదియితరవిషయములం దును వీరు హిందూవివాహముల ననుసరించిరి. అదియెట్లన.

### హారములు వేయించుట.

హిందువులు పాణిగ్రహణానంతరము వధువుచేవరుని మెడ నువరునిచే వధువుమెడను బుష్పమాలికలను గర్పూరపుదం డలను వేయింతురు. ఈవేడుకను వీరును సాగించిరి. ఇందును గూర్చి మెస్సెంజరుపత్రిక యిట్లుచెప్పుచున్నది.

"The bridegroom and the bride then garlended each other.

### ఆశీర్వచనము.

హిందువులు వివాహానంతరము వేదవేత్తలచే వేదోక్తాశీ ర్వచనములఁ జేయింతురు. వీరును అట్లే కావింపించిరి. సం ఘసంస్కర్తలలో సాధారణబ్రాహ్మలు లౌకికులు. వీరు

వేదములఁ బాటించువారుకారు. ఆర్యసామాజికులు వైదికు లు వీరు వేదములఁ బాటించువారు. వేదములఁ బాటించుసం ఘసంస్కర్తలగు ఆదిపూడి సోమనాథరావుగారను నార్య సామాజికులాశీర్వాదమును జేసినట్లుగా మెస్సెంజరిట్లు చె ప్పుచున్నది.

"Mr. A. SomanadhaRao offered Prayers to bless the happy couple with long life and prosperity."

ఆ సభలో సోమనాథరావుగారు వేదవేత్తలుగాన వీరా శీర్వాదము చేయుట సమంజసముగ నున్నది.

మంగళారతి.

తరువాత హిందువులందు జరుగునది మంగళారతి. ఇది యనునిటఁ గావింపబడినదంట! ఇందునుగూర్చి మెస్సెంజరి ట్లుచెప్పుచున్నది.

"Then the *Mangalarati* hymn was sung heartily by the ladies"

ఆరతినిగూర్చి రావుబహదరు వీరేశలింగము పంతులువా రిచే సరిచూడఁబడిన బ్రౌణ్యనిఘంటువులో నిట్లువ్రాయఁబ డియున్నది.

"ఆరతి_An offering of lights or of waper turmaric and chunam waved over a diety or over any individual to take of the supposed ill effects of the evil looks."

దీనినిబట్టి దృష్టిదోషపరిహారార్థముగా హిందువులు మంగళారతి నిత్తురని తెలుచున్నది. ఈ బ్రాహ్మలకును దృష్టిదోషమునందు నమ్మకముకలదా? లేకున్న హిందువులవలె వీరును మంగళారతి నిచ్చుటలో విశేషమేముండఁగలదు.

కట్నములు.

తరువాతిది గొప్పవిశేషము. అది యేదియన కట్నములు. ఇవికూడదని ఇదివఱకు శ్రీశ్రీశ్రీ రావుబహదరు వీరేశలింగముపంతులువారు మున్నగు మహామహులు పెద్దపెద్దవ్యాసములు వ్రాసియున్నారు. ఇందునుగూర్చి వివాహవ్యయము లను శీర్షికక్రింద శ్రీవీరేశలింగముపంతులవారిట్లు వ్రాసిరి. "ఈయాచారముతోడనే వివాహసమయములయందు బంధువులు కట్నము తెచ్చెడి యాచారముకూడపోవలయును." అయినను శ్రీవీరేశలింగముపంతులవారింట జరగిన యీవివాహమహోత్సవము కట్నములు చదివించు మహావైభవము నందియే శోభించినది. ఇందునుగూర్చి మెస్సెంజరుపత్రిక యిట్లువ్రాయుచున్నది.

"The young Raja of Pittapur with his usual liberality presented the bridegroom with a pretty gold watch and chain, and the bride with a gold ring set with diamond and saphire worth about Rs. 300. There were presents from others also among whom Mr. R. Venkataratnam Naidu Garu M. A., L. T., Principal of the Pittapur Raja's College Coconada presented Rs. 15. The young Zamindar of Kapileswarapuram

Rs. 25 and B. V. Jogayya, District Court Shirastadar Vizagapatam, a pair of clothes to the married couple "

దీనినిబట్టి యాభరణములను వస్త్రములను రొక్కము నుగూడ కట్నముగాఁ బలువురచేఁ జదివింపఁబడినట్లు తెలి యవచ్చుచున్నది. ఈకట్నములనుగూర్చి కూడ ముందు విరి విగా వ్రాయుదును.

శ్రీవీరేశలింగముపంతులువారు కట్నములు మున్నగువా నిని గూర్చి వివాహవ్యయములను శీర్షికక్రింద నిట్లువ్రాయుం చియున్నారు.

" మనలోని చదువుకొన్నవారందఱును జేరి వివాహాదిశు భకార్యములయందు సాధ్యమయినంతవఱకట్టి వ్యయముల ను తగ్గించుటకయి ప్రయత్నించి ముందుగా తామట్లుచేసి చూపి యితరులచేత చేయింపవలయును."

తమలో చదువుకొనినవారు పలువురుచేరినదీ వివాహము. తమపెద్దతనము మీఁద సాగినది. కాన నితరులకు దారిచూ పుటకై యీచదువుకొనినవారందఱును బంగారు గడియార ములను రత్నోర్మికలను వస్త్రములను మున్నగువానిని ఈ ప్రాంతములందు జరిగిన యీప్రథమబ్రాహ్మ్య వివాహము నందు కట్నముచదివించి యిందుమూలముగా నితరులకు దా రిచూపిరి కాఁబోలు !!!

ఇది బ్రాహ్మ్యసామాజికుల విగ్రహారాధనములేని నిష్క ళంకమగు యుక్తివిరుద్ధముగాని బ్రాహ్మ్యవివాహమంట!

ఇది రాజశాసన శాసితలౌకిక వివాహమంట! ఏమిచిత్రము! హిందువుల వివాహమునకును దీనికిని భేదమేమియో తెలియకున్నది. వారు ప్రధానముగా జరుపుకన్యాదానము, పాణిగ్రహణము, మంగళసూత్రధారణము, సప్తపది మున్నగునవి యన్నియును నిందునుగలవు. ఇఁక హిందువుల వివాహసంస్కారము విగ్రహారాధకమయినచో దానిననుసరించిన వీరి బ్రాహ్మ్యవివాహమెట్లు విగ్రహారాధకముగాదో యూహింపశక్యముగాకున్నది. ఒకవేళ వీరు సప్తపద్యాదికముల హిందువులుతలంచు భావమునఁగాక వేఱు భావమున వాడితిమందురేమో యననట్లనేఁదగదు. ఏమన నీవిషయమై సాధారణబ్రహ్మసమాజ మూలకందమగు పండిత శివనాధ శాస్త్రిగారిట్లు చెప్పియున్నారు.

"It is our strong and mature conviction, that the first thing necessary for the successful propagation of a new faith is a position of honest and manly independence. There is such a thing as honesty of expression which religious teachers should not forget. To make rather free use of the forms and phrasealogy of others, in a novel and arbitrary sense of our own, is to inflict upon them a grievous injustice, and to envelop our real ideas and doctrines in a cloud of doubt and suspicion, which cannot but be injurious to the cause of propogation"-The new dispensation &c.

దీనినిబట్టి యొకతెగవారు వాడుకొనుపదముల నింకనొ
తెగవారు తమ యిచ్చవచ్చినట్లు వాడుకొనుట యనుచిత
మనియు హానికరమనియు బాగుగాఁ దేలుచున్నదిగదా. ఇఁ
ఈబ్రాహ్మలుసప్తపద్యాదుల నెట్లువాడుకొనిరి. వీరు
గహోరాధకులునగ్నినారాధించు వారునుగారా? అభినవార్థ
మైనమొదలఁ దమమూల పురుషుఁడగు శివనాథశాస్త్రిగారు
చేసిన యాక్షేపమిచటతగులదా? బుద్ధిమంతులు బాగుగానూ
హించుకొందురుగాక.

ఇదివఱకు బోసుగారు బ్రాహ్మలనుగూర్చి యిట్లువ్రాసి
యున్నారు.

"Have been imitators from beginning to end, have opied the terms and the meanings attached to them y infidel writers, without study, thought or discrimination."

ఈయాక్షేపము నుండి మనబ్రాహ్మసోదరులు తప్పించు
నుట యెట్లోవారే సెలవియ్యవలెను.

జీవదయాపరుఁడు లోకములో జ్ఞానాభివృద్ధిఁ గావించు

10219